సమావేశము – IV
వాల్యూం – I
నెం. 5

వెల : రూ.195–00
19 డిసెంబర్, 2024
గురువారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

I.	సభా సమక్షంలో ఉంచే పత్రం	...	01
II.	ప్రభుత్వ బిల్లులు	...	01
III.	ప్రశ్నోత్తరాలు	...	02
IV.	స్వల్పవ్యవధి చర్చ :	...	36
	1. రాష్ట్ర రుణాలు – స్వల్ప వ్యవధి చర్చ		
V.	ప్రభుత్వ బిల్లులు :	...	99
	1. 2024, హైదరాబాదు మహానగర పాలక సంస్థ (సవరణ) బిల్లు – ప్రవేశపెట్టుట, పరిశీలన మరియు ఆమోదం.		
	2. 2024, తెలంగాణ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు – ప్రవేశపెట్టుట, పరిశీలన మరియు ఆమోదం		
	3. 2024, తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లు – ప్రవేశపెట్టుట, పరిశీలన మరియు ఆమోదం.		
VI.	వాయిదా ప్రతిపాదనలు	...	150

తెలంగాణ శాసన సభ
ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎన్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎన్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
		శ్రీ సి.కె.వినోద్‌కుమార్
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీ ఆర్.రమణయ్య
		శ్రీ సిహెచ్.నాగరాజు
		శ్రీ పి.వెంకటేశం
		శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్
		శ్రీ పి.వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(నాలుగవ సమావేశం - ఐదవ రోజు)

గురువారము, డిసెంబర్ 19, 2024

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER:- Please resume your seats. All the papers included in the Agenda are deemed to have been laid on the Table of the House. There is one announcement.

PAPER LAID ON THE TABLE.

1. "A copy of the 8th Annual Report of the Telangana State Forest Development Corporation Limited, for the year 2022-2023, as required under Section 394 (2) of the Companies Act, 2013.

ANNOUNCEMENT

MR.SPEAKER:- I am to announce to the House that the following Bills will be taken up for consideration and passing by the Assembly today, the 19th December, 2024 and the amendments to the Bills will be received upto 11.a.m. today.

GOVERNMENT BILLS:

1. The Telangana Municipalities (Amendment) Bill, 2024.
2. The Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2024.
3. The Telangana Panchayat Raj (Amendment) Bill, 2024.

మిస్టర్ స్పీకర్:- మనము ఇంతకు ముందు ఎన్నోసార్లు ఈ సభలో చెప్పడం కూడా జరిగింది. బులిటెన్‌ను కూడా విడుదల చేసుకోవడం కూడా జరిగింది. మనం చేసుకున్న రూల్స్ మనమే violate చేసుకునే పద్ధతిలో ఈరోజు అసెంబ్లీ హాలులో విపక్షాలు చేస్తున్నందుకు వారికి మరొకసారి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్లకార్డ్సు గానీ, స్లోగన్స్ గానీ, వెల్‌లోకి రావడం వంటివి మంచి ప్రాక్టీస్ కాదు. మనం తయారు చేసుకున్న రూల్స్ మనమే violate చేసుకున్నట్లు అవుతుంది. దయచేసి ఎవరన్నా ప్లకార్డ్సు తీసుకొని వస్తే బయటికి పంపించాలని తెలియజేస్తున్నాను. ఇప్పుడు ప్రశ్నోత్తరాల సమయం. ప్రశ్న నెం.620.. నకిరేకల్ నియోజకవర్గంలో పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువ పనులు.. గౌరవనీయులు నీటి పారుదల శాఖా మంత్రిగారూ..

LAQ No.620 (31)

PILLAIPALLY - DHARMA REDDY CANAL WORKS IN NAKREKAL CONSTITUENCY

Sri Vemula Veeresham:- Will the Minister for Irrigation be pleased to state:

a) Whether it is a fact that the tenders have been called for Pillaipally and Dharma Reddy Canal works in Nakrekal Constituency;

b) If so, the stage at which the said works stands at present;

c) The time by which, the said works will be completed;

d) The number of acres to which, irrigation water will be provided through the said canals?

HON'BLE MINISTER FOR IRRIGATION AND COMMAND AREA DEVELOPMENT (MI) DEPARTMENT (SRI N.UTTAM KUMAR REDDY):- (a) No Sir.

b) The Government have accorded administrative approval for an amount of Rs.123.98 crores to the balance work estimate of "Restoration of Dharmareddypally Canal in Yadadri Bhongir District and Nalgonda District". The Government have also accorded administrative approval for an amount of Rs.86.22 cores to the balance work estimate of "Restoration of Pillaipally Canal in Yadadri Bhongir District and Nalgonda District.

c) The above two works will be completed within 2 years.

d) Total ayacut proposed to be irrigated under Dharmareddypally Canal is 17,787 acres, out of which 3788 acres in Bhongir Constituency and 13999 Acres is in Nakrekal Constituency.

Total ayacut proposed to be irrigated under Pillaipally Canal is 22,500 acres, out of which 5655 acres is in Bhongir Constituency, 3321 acres is in Munugode Constituency and 13524 acres is in Nakrekal Constituency.

శ్రీ వేముల వీరేశం:- అధ్యక్షా, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి ఈ రెండు కెనాల్స్ మా నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల అధ్యక్షా. దశాబ్దాల తరబడి ఈ రెండు కెనాల్స్‌కు సంబంధించినటువంటి ప్రాంత ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురు చూసిన సందర్భం అధ్యక్షా. ఇది నిత్యం ఒక ఒడవని ముచ్చటిలాగానే ఉండేది. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలన వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు మూసీ ఆయకట్టు క్రింద ఉండే కెనాల్స్‌ను పూర్తి చేస్తామని చెప్పిన తరువాత ఇరిగేషన్ శాఖ గౌరవ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు యుద్ధ ప్రాతిపదిక మీద పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కెనాల్స్‌ను పూర్తి చేసే బాధ్యత నాది అని దాదాపుగా మూడు సార్లు రివ్యూ మీటింగ్స్‌ను పెట్టి స్వయంగా భువనగిరికి వచ్చి రివ్యూ మీటింగ్స్ నిర్వహించి, ఈ రోజు జీఓ ఇచ్చి నిధులు కేటాయించినందుకు మా నియోజకవర్గ ప్రజల తరఫున, అదే విధంగా భువనగిరి, మునుగోడు నియోజక వర్గాల ప్రజల తరఫున వారికి శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నాను.

10.10 ఉ. అధ్యక్షా, ఎందుకంటే, ప్రభుత్వం అధికారంలో రాగానే నేను యుద్ధ భూమి నుండి వచ్చానని కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు స్వయంగా చెప్పారు. యుద్ధ భూమిలో ఉండే రిస్క్‌ను చూశాను, ఈ ప్రజల రిస్క్‌ను కూడా చూస్తున్నాను. నీళ్ళను అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చి, కెనాల్స్‌కు నిధులు కేటాయించక ముందే ప్రజల్లో ఒక విశ్వాసాన్ని నింపారు. డిపార్ట్‌మెంట్ మొత్తాన్ని కూడా అలర్ట్ చేసి, నిధులు కేటాయించి రెండు కెనాల్స్‌ను అనుసంధానం చేసి మా నియోజకవర్గంలో ఇప్పటి వరకు 20 నుండి 25 చెరువులు నింపారు. ఇదొక చరిత్ర అని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. ఈ రోజు జీవో వచ్చింది. ఈ జీవోలో నిధులు వచ్చాయి. టెండర్లు ఎప్పటిలోగా పూర్తి అవుతాయి, ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారు? ఈ టెండర్ ప్రాసెస్‌కి, పనులు పూర్తి కావడానికి ఎంత సమయం పడుతుంది? మీరు ఎప్పటిలోగా ఆ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవెరుస్తారని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

దీనికి అనుబంధంగా మరో రెండు ప్రశ్నలు మంత్రి గారిని అడుగుతాను. అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వంద కోట్ల రూపాయలతో మంజూరైంది. ఇప్పటి వరకు దాన్ని కదిలించిన దాఖలాలు లేవు. అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు టెండర్‌కు సంబంధించిన పనులు ఏ స్టేజ్‌లో ఉన్నాయి? ఉంటే ఎప్పటిలోగ పూర్తి చేస్తారు? అసలు దానికి నిధులు ఉన్నాయా ఉంటే, ఎప్పటిలోగ పూర్తి చేస్తారో మంత్రి గారిని వివరించాల్సిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

ఈ మధ్యనే ముఖ్యమంత్రి గారు, గౌరవ ఇరిగేషన్ మంత్రి గారు మరియు మా జిల్లా మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నగారు బ్రాహ్మణవెల్లెంలలోని ప్రాజెక్టుకు వచ్చినప్పుడు రూ.35 కోట్ల నిధులు విడుదల చేస్తూ జీవో ఇచ్చారు. అక్కడ లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్, మెయిన్ కెనాల్‌కు సంబంధించిన పనులు పూర్తి కావాలని, దాదాపు కొంతమేరకు మెయిన్ అప్రోచ్ కెనాల్స్ పూర్తి కావాలంటే, అదనంగా ఇంకొక రూ.70 కోట్ల పై చిలుకు నిధులు కావాల్సిన అవసరం ఉంది. అవి ఎప్పటిలోగా విడుదల చేస్తారు, ఇచ్చే ఆలోచన ఉంటే ఎప్పటిలోగా ఇస్తారు? ఎప్పటిలోగ టెండర్లు పూర్తి అవుతాయి?

ఎంత ఆయకట్టుకు నీళ్ళు ఇస్తారో గౌరవ మంత్రి గారిని తమ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను.

దీనితో పాటుగా మా జిల్లా అంటేనే ఒక వివక్షకు గురి అయ్యింది. మా జిల్లాలో దాదాపు దశాబ్దాల తరబడి సొరంగ మార్గం, డిండి ప్రాజెక్ట్, శివన్నగూడెం ప్రాజెక్ట్లన్నీ అసంపూర్తిగా ఉన్నాయి. వీటన్నింటిని పూర్తి చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? మీరు కమిట్మెంట్తో ఉన్నారు. మీరు చేయాలనే విశ్వాసంతో ఉన్నారు. మీ కమిట్మెంట్కు, మీరు చేస్తున్న ప్రయత్నానికి జిల్లా ప్రజలు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. వీటి మీద పూర్తి వివరణ ఇవ్వవలసిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్రెడ్డి (గౌరవ రహదారులు, మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు):- థాంక్యూ స్పీకర్ సార్. ముందుగా గౌరవ మంత్రివర్యులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మా సొంత మండలంతో పాటు భువనగిరి, నకిరేకల్ నియోజకవర్గంలో పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో 2004లో ఒక కోటి అరవై లక్షల రూపాయలతో ప్రారంభించడం జరిగింది. 2009లో నేను మంత్రిగా ఉన్నప్పుడు రూ.26 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఆ తరువాత టెండర్ పిలిచి గత ప్రభుత్వంలో ఆ పనులు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. నేను మంత్రిగా వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

నేను ఒకటే కోరుతున్నాను. హైదరాబాద్ నుండి వచ్చే డ్రైనేజ్ వేస్ట్ వాటర్ అయినా, మా ప్రజలకు వేరే ఆల్టర్నేట్ లేదు. వ్యవసాయం చేసుకోవాలంటే, కొండపోచమ్మ, బస్వాపూర్ నుండి చిట్యాలకు అలైన్మెంట్ ఫిక్స్ చేయడం జరిగింది. ఇటు గుండ్రాంపల్లి నుండి చౌటుప్పల్కు చేయడం జరిగింది. కానీ, ఇది కొండపోచమ్మ వరకే ఆగిపోయింది. బస్వాపూర్ నిండలేదు. అది వస్తే మాకు గోదావరి నీళ్ళు వచ్చేవి. మా పరిస్థితి ఏమిటంటే, మూసీ డ్రైనేజ్ నీళ్ళతో వ్యవసాయం చేస్తే, ఆ విధంగా పండించుకున్న పంటను తినే పరిస్థితి లేదు. ఆ బయట అమ్ముకొని మళ్ళీ వేరే మార్కెట్ నుండి పంటను కొనుగోలు చేసి వాడుకునే పరిస్థితి ఏర్పడుతోంది. ఆ మూసీ నీళ్ళ కోసమే ఇంత పోరాటం చేశాము. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు మూసీని ప్రక్షాళన చేయాలని అనుకోవడమనేది చాలా సంతోషకరమని తెలుపుతున్నాను.

మా ప్రాంతంలో ఎక్కడ బోరు వేసినా కూడా వెయ్యి ఫీట్ల లోతులో వేసినట్లైతే ఎల్లో కలర్లో వాటర్ వస్తోంది. తమ ద్వారా గౌరవ మంత్రి గారికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి బ్రాహ్మణవెల్లెంల గాని, ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం 70 శాతం కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి చేస్తే.., మా దురదృష్టమో, మా కర్మనో గానీ మేము ఆ ప్రాంతంలో పుట్టినందుకు.., క్రింద ఫ్లోరైడ్, పైన మూసీ నీళ్ళు. పూర్తి చేస్తారని ఎన్నోసార్లు కాళ్ళ, వేళ్లా పడి బ్రతిమిలాడినా కూడా కనికరం లేదు, మానవత్వం లేదు. సొరంగాన్ని పండబెట్టారు. బ్రాహ్మణవెల్లెంల ఈ 11 నెలల్లోనే మంత్రి గారు, డిప్యూటీ సీఎం గారు, సీఎం గారు వచ్చి నీళ్ళు వదలడం జరిగింది. రెండు రోజుల క్రితమే రూ.37 కోట్లు ల్యాండ్ అక్విజిషన్ కూడా రిలీజ్ చేశారు. వచ్చే వారం మరో రూ.35 కోట్లు ఇచ్చి లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ కూడా పూర్తి చేస్తామని మంత్రులందరూ హామీ ఇచ్చారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలవలు చాలా ముఖ్యమైనవి. మా గౌరవ సభ్యులు వీరేశం గారు చెప్పినట్లు, కనీసం మూసీ నది ప్రక్షాళన అయ్యే వరకు బస్వాపూర్ కాలవను పనులు పూర్తి చేసి అలైన్మెంట్ కూడా ఫిక్స్ అయ్యింది. బస్వాపూర్ కాలవను నింపితే, భువనగిరితోపాటు గోదావరి నీళ్ళతో వ్యవసాయం చేసుకోవాలి. ఈ డ్రైనేజ్ నీళ్ళతో వ్యవసాయం చేయడం కాదు. దీనిని కృష్ణా నదిలో కలిపి ఫ్రెష్ గోదావరి వాటర్లాగా అయ్యే విధంగా సీఎం గారు ప్లాన్ చేస్తున్న ఆలోచన చాలా మంచిది. దీనివల్ల మా నల్లగొండ ప్రజలకు ఇంకా మేము 60,70 సంవత్సరాలు బ్రతకగలమనే ఆశ ఏర్పడింది. పదేళ్ళ కాలంలో రూ.7 లక్షల కోట్లు తెచ్చి, నల్లగొండ జిల్లాలో 70 శాతం పూర్తైన ప్రాజెక్టులను పక్కన పెట్టారు. అందుకే మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పి.., ఎక్కడా డిఫర్ రాలేదు. ఎక్కడో ఒకచోట రెండు, మూడు వేలతో ఏకలింగం గెలిచారు. మేము 60, 70 వేల మెజారిటీతో గెలిచాము. (ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం) ఎందుకంటే, వాస్తవాలు చెప్పాలి. నామినేషన్ వేసిన ప్రతి ఎమ్మెల్యే 60, 70 వేల మెజారిటీతో గెలవడం జరిగింది. నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు భారతదేశంలో సౌత్ ఇండియాలో 5 లక్షల 75 వేల

ఓట్లతో గెలిచాడంటే, మా ప్రజలు గత ప్రభుత్వం మీద ఎంత కసిగా ఉన్నారో, ఇదే ఒక ఉదాహరణ అధ్యక్షా. అందుకే మీ ద్వారా మా మంత్రిగారిని, ఫైనాన్స్ మినిస్టర్ గారిని, గౌరవ ముఖ్యమంత్రి గారిని గ్రీన్ ఛానల్‌లో నల్లగొండ జిల్లా అంటే ప్రపంచ పటంలో ఫ్లోరైడ్ నీళ్ళు, మూసి నీళ్ళతో దుర్భరమైన పరిస్థితిలో బ్రతుకుతున్న జిల్లా అని తెలుపుతూ, మీ ద్వారా వీరందరికీ రిక్వెస్ట్ చేస్తున్నాను. మా మంత్రులందరూ కూడా సహకరించండి. 40 లక్షల ప్రజల జీవితాలను కాపాడాలని పిల్లాయిపల్లి, ధర్మారెడ్డితోపాటు గోదావరి నీళ్ళు గంధమల ప్రాజెక్టు పైన మల్లన్నసాగర్ కడుపునిండా 50 టీఎంసీల నీళ్ళు దాచిపెట్టుకున్నారు. కోట్లు ఖర్చు పెట్టి రిజర్వాయర్ కట్టారు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను రైతుల గురించి మాట్లాడుతున్నాను. గంధమల రిజర్వాయర్ ఒక మూడు నెలల్లో పూర్తి అయ్యే పనిని టెండర్లు పిలిచి క్యాన్సిల్ చేశారు. సింగూర్‌కు రూ.4 వేల కోట్లు పెట్టి పైకి తీసుకుపోతున్నారు. నల్లగొండ జిల్లా వాళ్ళం ఏం పాపం చేశాము? గంధమల రిజర్వాయర్ రూ.8 వేల కోట్లతో ఒకటిన్నర టీఎంసీల కెపాసిటీతో లక్షా యాభై వేల ఎకరాలకు ఆలేరు నియోజకవర్గంలో నీళ్ళు వచ్చాయి.

మిస్టర్ ఛైర్మన్:- ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- మా మంత్రులందరికీ, గౌరవ ముఖ్యమంత్రి గారికి, డిప్యూటీ సీఎం గారికి, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి మిగతా మంత్రులకు తమ ద్వారా తెలిపేదేమంటే, మా జిల్లాకు అండగా ఉండి సహకరించాలని చేతులెత్తి నమస్కరిస్తూ మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు:- గౌరవ స్పీకర్ గారికి దయచేసి.. పెద్దలు పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు స్పీకర్‌గా పనిచేసిన వాళ్ళు కూడా చాలా మంది ఉన్నారు. Cabinet is a collective decision నేను చాలా సంవత్సరాల నుండి ఈ సభలో ఉన్నాను. మంత్రి లేచి ఇంకొక మంత్రిని ప్రశ్నలు అడిగే సంస్కృతి ఉండదు. ఎందుకంటే, Cabinet అనేది ఒక collective decision. మంత్రి అనేది ఒక పోర్ట్‌ఫోలియో చూసినా అన్ని శాఖలకు సమానమైన బాధ్యతను మంత్రి కలిగి ఉంటాడు. మిమ్మల్ని కోరేదేమంటే, మీరు కూడా ఇట్లా ఒక మంత్రి లేచి ఇంకొక మంత్రిని ప్రశ్నలు అడగడానికి అవకాశమిస్తే, అసలు ప్రశ్నోత్తరాల సమయం యొక్క మీనింగే మారిపోతుంది. దయచేసి లేని సంస్కృతిని తీసుకురావద్దు. మంత్రి అనే వాళ్ళు కేబినెట్‌లో మాట్లాడుకోవచ్చు Government is a collective decision. ఇట్లా మినిస్టర్లు లేచి అడిగే సంస్కృతి ఉండదు.

రెండవ అంశం ఏమిటంటే, గతంలో కూడా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మంత్రిగా ఉన్నారు. మరీ, వారి హయాంలోనే మూసీ ఈ విధంగా జరిగింది. మీరు మంత్రిగా ఉన్నప్పుడు సరిగ్గా చేసి ఉంటే ఈ పరిస్థితి ఎందుకు వచ్చేది? (మైక్ కట్ చేయడం జరిగింది.)

10.20 ఉ. **శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**:- అధ్యక్షా, గౌరవనీయులు హరీష్‌రావు గారికి చెబుతున్నాను. ఇరవై సంవత్సరాలుగా ఉన్న హరీష్ రావు గారిని అడుగుతున్నాను. మీకు ఎల్.పి లీడర్ లేడు, నువ్వు డెప్యూటీ లీడర్‌వా, శాసన సభ్యునివా? క్వశ్చన్ అవర్‌లో నిన్న కూడా నువ్వు మైకు తీసుకున్నావు. మా స్పీకర్ మంచివాడు కాబట్టి నీకు మైకు ఇచ్చిండు. ఏ హోదాలో నువ్వు అడుగుతున్నవు? ఏ హోదాలో నువ్వు మాట్లాడుతున్నవు?

(బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

ఒక్క నిమిషం సార్, ఇది చాలా ముఖ్యమైనది. తెలంగాణ ప్రజలకు తెలియాలి సార్. తెలంగాణ ప్రజలకు ప్రతిపక్ష నాయకుడు సంవత్సర కాలంగా సభకు రాకపోవడం, ఈ సభనే కాదు, తెలంగాణ ప్రజలని అవమానపరిచినట్లుగా ప్రజలందరూ అనుకుంటున్నారు. ఈయన డెప్యూటీ లీడరా సార్, కార్యాలయంలో ఏర్పాటు చేశారా? ప్రతిసారీ ఈయనకు ఎందుకు ఇస్తున్నారు? అంటే మిమ్మల్ని అనడం లేదు. ఆయన అడిగే హక్కు లేదు. ఆయన మామూలు ఎమ్మెల్యే మాత్రమే. అందుకనే నేను చెబుతున్నాను. నా బాధతోని, నల్గొండ ప్రజల ఆవేదనతోని, ఫ్లోరైడ్, మూసీ నీళ్ళ వల్ల ప్రజలు చచ్చిపోతున్నారు. పేదు వాళ్ళు సార్. డబ్బులు లేవని హైదరాబాద్‌కు వచ్చారు. డబ్బులు లేని దళితులు, గిరిజనులు నల్గొండలో చనిపోతున్నారు. వీళ్ళకు అంత కనికరం లేదు. ఎస్ఎల్‌బిసి

సారంగాన్ని 70 శాతం పూర్తి చేశాము. ఇరిగేషన్ మినిస్టర్‌గా ఉండి ఒకసారి కూడా సారంగం చూడడానికి రాలేదు. నల్గొండ గురించి కానీ, నా గురించి కానీ మాట్లాడే హక్కు లేదు అధ్యక్షా. ఆయన ఒక గౌరవ శాసన సభ్యుడు మాత్రమే. డెప్యూటీ లీడర్ కాదు, ఎల్‌పి సెక్రటరీ కాదు, వాళ్ళకు లీడర్ లేదు, వాళ్ళా సార్ మాట్లాడేది?

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, ఈ రాష్ట్రాన్ని అతి ఎక్కువ కాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ. ఈ రోజు మూసీ వల్ల నల్గొండ ప్రజలు బాధపడుతున్నారంటే దానికి ప్రథమ ముద్దాయి కాంగ్రెస్ పార్టీనే. ఎందుకంటే ఈ రాష్ట్రాన్ని ఎక్కువ కాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ. మీరేమి చేశారని మమ్మల్ని మాట్లాడుతున్నారు. ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్–టూ పనులు పూర్తి చేసి కాళేశ్వరం జలాలను నల్గొండ జిల్లా, తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రజలకు అందించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షా. అధ్యక్షా, ఒక రోజు చర్చ పెడదామంటే పెట్టండి. కాంగ్రెస్ పాలన ఏమి చేసిందో, మేమేమి చేశామో తెలుస్తుంది. జరుగుతున్నది క్వశ్చన్ అవరు. ప్రశ్నకు సూటిగా ఆన్సర్ చెబితే పది ప్రశ్నలు వచ్చే అవకాశముంటుంది. ప్రతి రోజు మూడు, నాలుగు ప్రశ్నలకే సభా సమయం అయిపోతోంది కనుక దయచేసి ఒక్కొక్క ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పే విధంగా చూడండి. మంత్రులు లేచి రాజకీయ ప్రసంగాలు చేస్తే మేము ఇంటరప్ట్ చేయవలసి వస్తుంది. దానికి అవకాశమివ్వద్దని మేము కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- తప్పకుండా..

శ్రీ కూనంనేని సాంబశివరావు:- అధ్యక్షా, ఈ ప్రశ్నోత్తరాల సమయం చాలా కీలకమైనది. కానీ ఉద్దేశ పూర్వకంగానే ఈ ప్రశ్నోత్తరాలని ఒకటి రెండు ప్రశ్నలకే పరిమితం అయ్యే విధంగా, సందర్భం ఉన్నా, దానికి సంబంధించి రిలేటెడ్‌గా ఉన్నా, అన్ రిలేటెడ్‌గా ఉన్నా, వేరే వేరే అంశాలన్నీ జొప్పించి దాన్ని పెద్ద ఇష్యుగా చేస్తున్నారు. ఇందులో వారి పాత్ర, వీరి పాత్ర అని కాదు. మా కాలంలో మేము గొప్పగా చేశాం, వారి కాలంలో వారు చేశారు. ఇది ప్రతిపక్షం వారికి కూడా వర్తిస్తుంది. ఎందుకంటే నిన్నంతా మనం చూశాం. ఒక్క అంశం పైనే అర్థ గంట జరుగుతుందా సార్. ఇలా జరుగుతుంటే మిగిలిన సభ్యుల హక్కులు కోల్పోయినట్లే కదా. మేమిచ్చిన ప్రశ్నలు రావు కదా. మీరు ఆరు నిమిషాలు సమయం కేటాయించారు. ఒక రెండు మూడు నిమిషాలు ఎక్స్‌ట్రా ఉంటుంది. ఇంకా ఎక్స్‌ట్రా చర్చించాలని అనుకోండి, దానికి స్పెషల్ నోటీస్ ఇవ్వమనండి, కాల్ అటెన్షన్ నోటీస్ ఇవ్వమనండి, అనేక రూపాలు ఉన్నాయి. ఆ పద్ధతిలో రమ్మనండి సార్, ఆ విధంగా దయచేసి మీరు కంట్రోల్ చేయండి సార్, థ్యాంక్యూ.

మిస్టర్ స్పీకర్:- తప్పకుండా..

శ్రీ రామ్ రావు పవార్:- నాకు మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు థ్యాంక్యూ అధ్యక్షా, మా ముథోల్ నియోజకవర్గంలో గోదావరి బ్యాక్‌వాటర్ నీళ్ళతోనే.., 2013లో బరమేశ్వర్ లిఫ్ట్ ఇరిగేషన్ శాంక్షనై అది పాత ప్రభుత్వంలో 2019లో పూర్తైంది. అది 80కోట్ల ప్రాజెక్టు. అది దాదాపు ఆరు వేల ఎకరాల హెక్టారు ఆయకట్టు. ఇంతవరకు గత పాలకుల నెగ్లిజన్స్ వల్ల ట్రాన్స్‌ఫార్మర్స్, ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డు అన్ని దొంగతనమై అక్కడ ఇంతవరకు మొదలు కాలేదు. దయచేసి మీ ద్వారా ఆరు వేల ఎకరాల హెక్టారు ఆయకట్టుకు తొందరగానే ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేర్ చేయించి, మా రైతులకు న్యాయం చేయాలని ఉత్తమన్నను కోరుకుంటున్నాను. అదే విధంగా, మా దగ్గరున్న గడ్డన్నవాగు ప్రాజెక్టు 14వేల ఎకరాలకు ఆయకట్టు ఉన్నది. సిసి లైన్స్ పూర్తిగా లేకుండా కేవలం 5వేల ఎకరాలకే నీరు పారుతుంది. దయచేసి 50కోట్లతో సిసి లైన్సను పూర్తి చేసి మా రైతు సోదరులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాను. అలాగే గోదావరి బ్యాక్ వాటర్‌లో 28 ప్యాకేజీను 2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు ఇనాగురేషన్ చేశారు. ఆ ప్రాజెక్టు ఇంతవరకు పూర్తి కాలేదు. దాదాపు 50వేల ఎకరాలకు, మా రైతు సోదరులకు న్యాయం జరుగుతుంది కాబట్టి దయచేసి అది పూర్తి చేయాలని ఉత్తమన్నను కోరుకుంటున్నాను.

అదే విధంగా, మా నియోజకవర్గంలో చిన్న, పెద్ద ట్యాంకులు 310 ఉన్నాయి. మిషన్ కాకతీయ తరఫున 120

ట్యాంక్స్ మాత్రమే రిప్లేస్ అయ్యాయి. ఇంత వరకు 190 ట్యాంక్స్ పెండింగ్‌లో ఉన్నాయి. దాన్ని తొందరగానే రిప్లేస్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. గత గుండెగావ్ చిన్న సుద్దవాగు, పల్సీకర్ రంగారావు ప్రాజెక్టు, అలాగే గుండెగాంలో రిహాబిలేటేషన్ విలేజ్ ఉంది. మన పిసిసి అధ్యక్షులు ఉత్తమన్న ఉన్నప్పుడు అది, 2018లో రాహుల్ గాంధీ గారు వచ్చినప్పుడు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. ఇంతవరకు అది పూర్తి కాలేదు. గుండెగావ్ రిహాబిలేటేషన్ సెంటర్ తొందరగా పూర్తి చేయాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుకుంటున్నాను. పిప్రీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పైలట్ ప్రాజెక్టు క్రింద తీసుకున్నారు. దానికి సంబంధించిన జీఓను విడుదల చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా, జ్ఞాన సరస్వతి మాత దేవాలయం గురించి మీకందరికీ తెలుసు. ఈ దేవాలయం భారతదేశంలో ఒకటే ఒకటి ఉంది. ఆ దేవాలయానికి గత ప్రభుత్వం ఎస్‌డిఎఫ్ తరఫున 50 కోట్లు నిధులు మంజూరు చేసింది. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 42 కోట్ల రూపాయలు రిటర్న్ అయ్యాయి. 2027లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయి. ఆ దేవాలయం శిథిలావస్థలో ఉంది. దయచేసి అది కూడా పూర్తి చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. డోనర్స్ కకోట్ల రూపాయలు ఇవ్వగలిగి.., గర్భ గుడి శిథిలావస్థలో ఉంది. దానికి డోనర్స్ కూడా రెడిగా ఉన్నారు. అది డోనర్స్‌కు కూడా అలాట్‌మెంట్ చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని మరియు మంత్రిగారిని కోరుకుంటున్నాను.

అదేవిధంగా విద్యకు సంబంధించి, మన గత ప్రభుత్వం 38 మెడికల్ కాలేజీలు వచ్చాయని నిన్న చెప్పడం జరిగింది. కానీ మెడికల్ కాలేజీ వచ్చిన తరువాత కూడా ఇంతవరకు బి.ఎస్సీ అగ్రికల్చర్ కాలేజీలు మూడు నాలుగే ఉన్నాయి. దయచేసి ప్రతి జిల్లాలో ఒక బి.ఎస్సీ అగ్రికల్చర్ కాలేజీ ఇవ్వాలని మంత్రివర్యులను కోరుకుంటున్నాను. మా దగ్గర రిసెర్చ్ సెంటర్‌కు 60ఎకరాల ల్యాండ్ ఉంది. దానిలో బి.ఎస్సీ అగ్రికల్చర్ కాలేజీ ఓపెన్ చేస్తే బాగుంటుంది. అక్కడ ఇండస్ట్రీస్ లేవు. మా రైతు సోదరులు వ్యవసాయ పంట మీద ఆధారపడి ఉంటారు. దాని కోసం మాకు బి.ఎస్సీ అగ్రికల్చర్ కాలేజీ ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. అలాగే హాస్పటల్‌ను 100 బెడ్ల నుంచి 150 బెడ్లకు అప్‌గ్రేడ్ చేయాలని కోరుకుంటున్నాను. మాట్లాడటానికి అవకాశమిచ్చిన అధ్యక్ష్యుల వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ మందుల సామేల్:- గౌరవనీయ అధ్యక్ష్యుల వారికి ధన్యవాదాలు. నాకు ఒక వ్యవహారం గుర్తుకు వస్తుంది అధ్యక్షా. మా మాదిగోళ్ళల్లో అట్టుకులం చిన్న వాళ్ళు ఉంటారు. బాగోతులు ఆడడం వాళ్ళ వృత్తి. బాగోతులు ఆడే సమయంలో వేషగాళ్ళు తక్కువ ఉంటారు. తక్కువుంటే ఒక వేషం విడిచి ఇంకొక వేషం, ఇంకొక వేషం విడిచి ఇంకొకటి కడతారు. ఒక్కడు మూడు వేషాలు కడతారు. కనుక వీళ్ళు గత ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు. రోజుకో వేషం వేసుకొని వస్తున్నారు. మరి మీరు ప్రజలకు ఏమి చేశారో చెప్పాలి.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

మంత్రులుగా చేశారు, ఎమ్మెల్యేలుగా చేశారు. ఇసుక దోపిడి గాళ్ళు, భూ దోపిడి గాళ్ళు, సర్వం దోచుకున్నారు. ఈ రోజు వచ్చి వేషాలేసి, ఎంత మంది ఆటోవాళ్ళను మీ ఇళ్ళల్లోకి రానిచ్చారు, ఎంత మంది ఆటోకార్మికులను మీ ఇళ్ళల్లోకి రానిచ్చారు, ఎంత మంది రైతులను కాపాడారు? మీరు పచ్చగుడ్డ వేసుకొని, ఈ రోజు రైతు వేషం వేసుకొని, అంతా నాటకాలు అడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న మీద మాట్లాడండి.

ఆటో డ్రైవర్ల మీరు. ఏ ఆటోలో కూర్చున్నారు మీరు. ఆటోలో పక్కపక్కన కూర్చొని పరుగులు తీయడం, ఇదేమి చక్కదనమండి? ఒక సభను కూడా మీరు ఇక్కడ డిస్టర్బ్ చేయాలి, ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైంది మీకు? మీరు ఏనాడు కూడా రైతుల కోసం మాట్లాడలేదు.

10.30 ఉ. ఏనాడు కూడా మీరు ఆటో డ్రైవర్‌ల గురించి మాట్లాడలేదు. ఆర్టీసీ కార్మికులు 34మంది

చనిపోయిన తరువాత దాని మీద మీ ఇష్టం వచ్చిన రేట్లు పెంచి, మీ ఇష్టం వచ్చిన ఆటోలను తీసుకువచ్చారు. ఎవరినుండీ మీ ప్రభుత్వం కాపాడింది? రోజు మొత్తంలో రోజుకో వేషం వేసుకొని, రోజుకో డ్రామా చేస్తున్నారు, డ్రామాలు బంద్ కావాలి.

మిస్టర్ స్పీకర్:- సామేల్ గారూ, ప్రశ్నకు సంబంధించి మాట్లాడండి.

శ్రీ మందుల సామేల్:- నీటి పారుదల శాఖామాత్యులు గౌరవ ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా దగ్గరున్న బూనగడ్డ కాలువకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేశారో ఎక్కడ చేశారో కానీ మట్టి ఐతే త్రవ్వి అవతల పడ్డారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మేము మా ఉత్తమ్ కుమార్ రెడ్డిగారికి బూనగడ్డ కాలువ గురించి అప్పీలు చేయడం జరిగింది. వారు 267 కోట్ల రూపాయలతో 98 కిలోమీటర్లు పూర్తి చేయడానికి బడ్జెటు కేటాయించి టెండరు ప్రక్రియ కూడా పూర్తయ్యింది. అందుకోసం వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా కేతిరెడ్డి కాలువ 40,50 యేండ్ల నుండి రెండు మండలాలకు, తుంగతుర్తి మండలాలకు కలుస్తుంది. కానీ ఆ కాలువను ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు. దాదాపు ఆ కాలువ కింద 150 ఎకరాలు సాగు అవుతుంది. ఈ కేతిరెడ్డి కాలువకు కూడా దాదాపు 13 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు గౌరవ ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నాకు అవకాశం వచ్చింది ఒక్క నిమిషం అధ్యక్షా. ఎర్రబాటు దొరలు, నూతన్‌కల్ మండలంలో అరవైయేండ్ల క్రితం 2034 ఎకరాల భూమిని చిన్న, సన్నకారు రైతులు వారి దగ్గర నుండి కొనడం జరిగింది. కానీ అరవైయేండ్లుగా ఇప్పటివరకు పట్టా లేదు ఏం లేదు, ఎక్కడ లేదు కానీ భూకబ్జాలో వారే ఉన్నారు. దయచేసి చట్టం మారింది ధరణి మారింది, భూమాత సిస్టం వస్తుంది కాబట్టి దాంట్లో ఆ రైతులందరికీ పట్టాలివ్వవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే దాదాపు 2600ల ఎకరాల భూమి ఆ రైతుల చేతిలో ఉండి వారే కబ్జాలో ఉన్నారు కనుక అవస్థ పడుతున్నారు. అది నా నియోజకవర్గంకు సంబంధించిన విషయం కాబట్టి గౌరవనీయులు రెవెన్యూ మినిస్టరు గారు దృష్టి పెట్టి ఆ రైతులకు పట్టాలివ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు మంత్రిగా వారు 7 నియోజకవర్గాలకు భువనగిరి పార్లమెంటులో మీటింగ్ పెట్టి మీ యొక్క రిక్వైర్‌మెంట్‌లు ఏమున్నాయని ఆరోజే వారు అడిగారు. మేము ఆనాడే వారికి చేతికిచ్చి దండం పెట్టి రిక్వెస్టు చేశాము. దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్‌లో మా జనగాం నియోజకవర్గంలోనే ఎక్కువ భాగం వస్తుంది. మంత్రిగారికి మిగిలిపోయిన ప్యాకేజీ-8,ప్యాకేజీ-7, ప్యాకేజీ-2 లకు సంబంధించి కొద్దిగా భూమి దాదాపు 3400 ఎకరాలలో 2972 ఎకరాల భూమిని ప్రొక్యూర్ చేశారు. 430 ప్యాకేజీ-8 లో ఉన్నది ప్యాకేజీ- 7లో ఐతే కేవలం 36 ఎకరాలు, ప్యాకేజీ-2 లో 33 ఎకరాలు మొత్తం కలిపి 499 ఎకరాలు మనం ప్రొక్యూర్ చేసుకుంటే దానికి సంబంధించిన డబ్బులు కూడా 178 కోట్ల రూపాయలు మాత్రమే. ఆరోజే మీకు ఒక లెటరు రూపంలో విన్నవించుకున్నాము. ఇవి చేసినట్లయితే మా జనగాంకు మా కింద ఉన్న ఆలేరుకు సంబంధించిన వారు బీర్ల ఐలయ్య గారు వచ్చేసి తపాసుపెల్లి ఓపెన్ చేసి నీళ్లు తీసుకుపోవడం జరిగింది.

మా దగ్గరనే దాదాపు 484 చెరువులుంటాయి. ఆ చెరువులు మొత్తం నిండాలంటే కొద్దిగా భూసేకరణ , అదేవిధంగా ఆ కొద్ది డబ్బులు వచ్చినట్లయితే మాకు మా తరువాత ఆలేరుకు సంబంధించి రెండు మండలాల వారు కూడా నీళ్లు తీసుకుపోవచ్చు. మా దగ్గర మొత్తం నిండకుండా ఆలేరు మండలం వారు తీసుకుపోవడం వల్ల మాకు వారికి ఘర్షణ వైఖరి వస్తుంది. దయచేసి మీ ప్రభుత్వం ఇవ్వాల్సిందని కోరుతున్నాను.

178 కోట్ల రూపాయలు ఇంత పెద్ద ప్రాజెక్టులో అది 499 ఎకరాలకు సంబంధించినది అయితే మిగిలినది

కాలువలు చేసుకుంటాము ఇది మొదటిది. ఇక రెండవది 484 చెరువులకు సంబంధించి సిస్టమ్ మొత్తం నింపడానికి సిద్ధంగా ఉన్నది. ధర్మసాగర్ నుండి గండిరామారం, తపాసుపల్లి చెరువులు నింపుకుంటే ఈ యాసంగికి సంబంధించిన నీళ్లకు సంబంధించి ఈ చెరువులకు నీళ్లు తప్పనిసరిగా వస్తాయి. అక్కడ సిస్టం రెడీగా ఉన్న అక్కడున్న అధికారులు పట్టించుకోవడం లేదు. నాలుగు పంపులుంటే ఒక్క పంపు ఒక్క రోజులో సగం రోజు అట్లా పంపు ఆన్ చేస్తున్నారు. దయచేసి మీరు అన్ని పంపులను ఆన్ చేపిస్తే ఇప్పుడున్న సిస్టం ఉన్నట్లయితే 484 చెరువులలో మెజారిటీ చెరువులు నిండుతాయి. రెండవది నేను ఇంతకుముందు చెప్పిన విధంగా అతి తక్కువ 178 కోట్ల రూపాయలు మీరు కేటాయించినట్లయితే 499 ఎకరాలు ప్రొక్యూర్ చేసినట్లయితే మాకు, మాతోబాటు కింద ఉన్న ఆలేరు ప్రాంతానికి కూడా పూర్తిగా నీళ్లు వస్తాయి కాబట్టి మీరు వెంటనే శాంక్షన్ ఇవ్వాల్సిందిగా, శాంక్షన్ ఇచ్చి ఉన్నది రిలీజ్ చేసి ఫండ్ ఇప్పించాల్సిందిగా స్పీకరు గారి ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కుంభం అనిల్‌కుమార్ రెడ్డి:- అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఇది కొన్ని దశాబ్దాల కల. మా భువనగిరి నియోజకవర్గం సంబంధించి అటు ఆలేరు కానీ ఇటు మునుగోడు కానీ, నకిరేకల్ గానీ, తుంగతుర్తి గానీ ఈ ఐదు నియోజకవర్గాలకు సంబంధించిన బునాదిగాని కాలువ, పిలాయిపలి, ధర్మారెడ్డి కాలువలకు సంబంధించి కాంగ్రెస్ హయాంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గారు ఈ కాలువలను శాంక్షన్ చేయడం జరిగింది. అప్పుడే 30,40 శాతం పనులు కూడా పూర్తయినవి. తరువాత ఉమ్మడి పాలనలో ఎవరూ పట్టించుకోని పరిస్థితి కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన గత పదేండ్లలో దాన్ని పట్టించుకున్న నాథుడు లేడు. అక్కడికి సంబంధించిన ప్రజాప్రతినిధులు కూడా ఏనాడు ఆ కాలువల గురించి అడుగలేదు. ఇక్కడ పాలకులు అక్కడకు పోయి కూడా చూడలేదు. నిధులు ఇవ్వాలి కానీ ఎలక్షన్ ముందు చాలా మాటలు చెప్పారు. అధికారంలోకి వచ్చాక మా ప్రాంత కాలువలను పట్టించుకున్నదే లేదు.

మా ప్రాంత రైతాంగం మూసీనది నీళ్లతో వ్యవసాయం చేస్తున్నారు. మూసీ మురికి నీళ్లపై ఆధారపడ్డాం. వేరే నీళ్లు లేవు. నీళ్లు వస్తే అంతకంటే మించింది లేదనుకుంటారు. నీళ్లతో వ్యవసాయం చేసి బతికేవాళ్లం. అలాంటిది ఆ కెనాల్స్ పూర్తిగాక నీళ్లు రాని పరిస్థితి ఉంది. వారు అడుగలేదు, ఇవ్వలేదు మేము వచ్చాక నేను గానీ, వీరేశం గారు గానీ, ఐలయ్య గారు, ఓ పక్క సామేలు గారు, రాజ్‌గోపాల్ గారు, మేమందరం కలిసి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాం. గౌరవ ఇరిగేషన్ మినిష్టరు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లాం. మేము పదే పదే వారి దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా వారు అనేక సందర్భాలు రివ్యూ మీటింగ్ పెట్టి రివ్యూలో కూడా వారే ప్రజా పాలనలో, వారే స్వయంగా భువనగిరికి వచ్చి అనాజీరం దగ్గర వచ్చి రివ్యూమీటింగ్ పెట్టి చీఫ్ ఇంజనీర్, ప్రజాప్రతినిధులందరితో, రైతులతో నేరుగా కలిసి సమస్య తెలుకొని అక్కడికక్కడే పునాది కానీ, కాలువకు 269కోట్ల రూపాయలను శాంక్షన్ చేసినందుకు వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా పిలాయిపల్లి, ధర్మాపురం కాలువల మీద కూడా దృష్టి పెడుతామని చెప్పారు. దానికి సంబంధించి కూడా నిన్ననే ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు జీ.ఓ. ఇవ్వడం .. భట్టి విక్రమార్కగారు ఫైనాన్స్ కన్‌సెంట్ కూడా ఇవ్వడం జరిగింది. గౌరవ ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు చేసినందుకు మా ప్రాంత ప్రజలు ఎప్పుడు కూడా కృతజ్ఞతలుగా ఉంటామని సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

ఈరోజు ఈ మూడు కాలువలకు సంబంధించి బునాదిగాని కాలువ దాదాపు ఒక ఇరవై వేల ఎకరాలు, పిలాయిపల్లి ఇరవై వేల ఎకరాలకు 86వేల కోట్ల రూపాయలు శాంక్షన్ కావడం, ధర్మారెడ్డి కాలువకు సంబంధించి 126 కోట్ల రూపాయలు శాంక్షన్ కావడం దాదాపు ఈ మూడు కాలువలకు కలిపి 500కోట్ల రూపాయలు శాంక్షన్ అవ్వడం నిజంగా చాలా సంతోషపడుతున్నాము. మా ప్రాంత కల సాకారం అవుతుందని మాకు నమ్మకం కలిగింది. ఈ రోజు సభాముఖంగా మంత్రిగారిని అడుగుతున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా శాంక్షన్ చేసింది కానీ నిధులు ఇవ్వలేదు.

కాబట్టి మేమడిగేదేమంటే ఈరోజు శాంక్షన్ అయిన వాటికి త్వరతగతిన నిధులు కేటాయించి ఈ కాలువ పనులు ఎంతలోపల పూర్తి చేస్తారని ఈ సందర్భంగా అడుగుతున్నాము.

10.40 ఉ. అలాగే మా ప్రాంతానికి సంబంధించిన ఇంకొక సమస్య ఉంది. బస్వాపూర్ ప్రాజెక్ట్‌కి సంబంధించి హైవే మీద కెనాల్ క్రాసింగ్ ఉంది. ఆ హైవే క్రాసింగ్ చేస్తే ఆ నీళ్లు కిందకు రావడానికి వీలు అవుతుంది. లేకపోతే ఆ బస్వాపూర్ ప్రాజెక్టు నీళ్లు కిందకు పోవడానికి వీలు కాదు. బస్వాపూర్ ప్రాజెక్ట్ కింద ఉన్నటువంటి ఊర్లు మునిగిపోయాయి. ఆ గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలను అంతకువుందు ఉన్నటువంటి పాలకులు పట్టించుకోనటువంటి పరిస్థితి. అక్కడి గ్రామాలన్నీ మునిగిపోయాయి. నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ, అక్కడి భూ నిర్వాసితులకు ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదు. కాబట్టి, అక్కడి భూ నిర్వాసితులకు నష్టపరిహారం మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందజేస్తేనే అక్కడి ప్రజలు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసే అవకాశం ఉంటుంది. అది దాదాపు రూ.2,000కోట్ల ప్రాజెక్ట్. అలాగే అక్కడి మెయిన్ కెనాల్ దాదాపుగా పూర్తి అయింది. దానికింద సోమారం–నాగిరెడ్డి పల్లి మధ్యన ఉన్నటువంటి హైవే క్రాసింగ్ వద్ద కూడా పనులు చేయాల్సి ఉంది. అట్లాగే డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ కూడా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిమీద కూడా గౌరవ మంత్రివర్యులు ప్రత్యేకమైన దృష్టిపెట్టాలని కోరుతున్నాను.

అధ్యక్షా, గొప్పలకు వెళ్లి పెద్ద ప్రాజెక్టులు నిర్మించాలనే ఆశతో వేల కోట్లు పెట్టి దండుకునే కార్యక్రమం కాకుండా. మా దగ్గర ఉన్నటువంటి ప్రాజెక్టులే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడైతే పెండింగ్ ప్రాజెక్టులున్నాయో.. అటువంటి వాటిని కొద్ది నిధులతోటి ఎక్కువ ఆయకట్టు తీసే కార్యక్రమం ఈరోజు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో చేపడుతున్నందుకు హర్షిస్తున్నాను. అలాగే బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాలువలు పూర్తయితే మా ప్రాంతం మొత్తం సుభిక్షమవుతుందని తెలియజేస్తూ ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- అధ్యక్షా, నా పక్క నియోజకవర్గమైన మానకొండూరు నియోజకవర్గంలో కల్వల ప్రాజెక్ట్ ఉంటుంది. దాని కింద ఉన్నటువంటి వీణవంక మరియు జమ్మికుంట మండలాలు నా నియోజకవర్గంలో ఉంటాయి. ఆ మండలాల్లోని ఐదారు వేల ఎకరాలకు సాగునీరు వచ్చే ప్రాజెక్ట్ అది. ఆ ప్రాజెక్ట్ జూలై 2023లో తెగిపోవడం జరిగింది. దానిని తిరిగి పునరుద్ధరించేందుకు కలెక్టర్ గారిని కలసి రూ.70కోట్లతో డిపిఆర్ చేయించి సాగునీటి శాఖకు పంపించడం జరిగింది. సాగునీటి శాఖా మాత్యులు అన్ని నియోజకవర్గాలకి వందల కోట్లు మంజూరు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. కాబట్టి, దయచేసి మా నియోజకవర్గానికి కూడా ఖచ్చితంగా రూ.70కోట్లు మంజూరు చేసి ఆ కల్వల ప్రాజెక్ట్ పూర్తిచేస్తే రైతులందరికీ లాభం అవుతుందని తెలియజేస్తూ, ధన్యవాదాలు.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, నా జిల్లా ఆదిలాబాద్‌లోని కొరాటా–ఛనాఖా ప్రాజెక్టుకు రూ.1,500 నుండి రూ.1,600కోట్లతో దాదాపుగా 90శాతం నిధులు ఖర్చు పెట్టి, ఆ ప్రాజెక్ట్ పూర్తి కావడానికి చివరి దశలో ఉన్నది. దీని గురించి నేను మొదటి సమావేశంలోనే మంత్రివర్యులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఏ ప్రభుత్వం చేసినా అది ప్రజల సొమ్ము ఆ ప్రభుత్వం చేసింది అనుకుంటాం. మీరు భేషిజాలకు పోకుండా మిగతా 10శాతం నిధులు విడుదల చేస్తే నా నియోజకవర్గంలో దాదాపు 65,000 ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంది. అందుకని, మిగతా పది శాతం పనులు కూడా పూర్తి చేస్తే మీ చేతుల మీదుగానే ప్రారంభోత్సవం చేయవచ్చు.

మా ఆదిలాబాద్ జిల్లా వెనకబడ్డ ప్రాంతం. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకే నిధులు వెళ్తుండేవి అనుకునేవాళ్లం. అలాగే, ఇప్పుడు మన రాష్ట్రంలో మూడు జిల్లాలకు మాత్రమే పోతున్నట్లు రాష్ట్రప్రజలు అనుకుంటున్నారు. కాబట్టి, మిగతా జిల్లాలను కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మంత్రివర్యులు మాట ఇచ్చారు. కాబట్టి, మీద్వారా వారికి ప్రత్యేకమైన విజ్ఞప్తి చేస్తున్నాను. మిగతా

సభ్యులకు మంత్రివర్యుల దగ్గరకు ఎప్పుడైనా వెళ్లి చెప్పుకునే అవకాశం ఉంటుంది. అధ్యక్షా, మాకు మాత్రం మీద్వారా చెప్పేటువంటి అవకాశం మాత్రమే ఉంటుంది. దయచేసి మంత్రివర్యులు ఈ విషయం మీద స్పష్టంగా సమాధానం చెప్పాలని కోరుకుంటున్నాను.

శ్రీ బీర్ల ఐలయ్య:- ధన్యవాదాలు అధ్యక్షా, మా ఉమ్మడి నల్గొండ జిల్లాకి బున్యాదిగాని కాలువ, ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాలువలకు ఒక పెద్ద మనస్సుతోటి సాగునీటి శాఖామాత్యులు మా ఆలేరు జగదాత ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు కేటాయించినందుకు వారికి రెండు చేతులు జోడించి మా ప్రజల పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గతంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టినటువంటి ప్రాజెక్టుల ద్వారా మా ఆలేరుకు నీళ్లు వచ్చేదున్నా గానీ అక్కడి తపాసుపల్లి గానీ, నవాబుపేట ప్రాజెక్టుల ద్వారా పదేళ్ల నుండి ఒక చుక్క నీరు కూడా రాలేదు. అటు ఖమ్మం, ఇటు నల్గొండ కొట్టుకుపోయినప్పటికీ మా ఆలేరులో మాత్రం తాగునీటి కొరకు సమస్య ఉంది. సాగునీటి శాఖామాత్యులు మా ఆలేరు, భువనగిరి ప్రజలపట్ల దయ ఉంచి మల్లన్నసాగర్ గానీ, కొండపోచమ్మ సాగర్ గానీ... సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు చెప్పినట్లుగా తపాసుపల్లి నుండిగానీ, నవాబుపేట నుండి గానీ నీళ్లు వదిలి సుమారు వంద చెరువులు నింపారు. ఆ చెరువులు నింపినందుకు మంత్రివర్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అయినప్పటికీ ఇవి శాశ్వతమైన ప్రాజెక్టులు కాదు. కానీ, మాకు గంధమల్ల ప్రాజెక్టు కడితేనే శాశ్వతంగా ఎనిమిది మండలాలతోపాటు, ఇక్కడ మందుల సామెల్ గారి నియోజకవర్గంలోని మోత్కూరు, తుంగతుర్తి వరకు నీళ్లు పోతాయి. మనది ప్రజా ప్రభుత్వం కాబట్టి, దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారి సహకారంతో మరియు సాగునీటి శాఖామంత్రివర్యుల సహకారంతో గంధమల్ల ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తే ఆ ప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుంది.

అలాగే అసంపూర్తిగా మిగిలిపోయిన కాలువలు ఏవైతే ఉన్నాయో, వాటిని గనుక పూర్తి చేస్తే రాజాపేట మండలం వెనకబడ్డ మండలం. అక్కడున్నటువంటి ఎనిమిది కిలోమీటర్ల కాలువ పనులు గనుక పూర్తి చేస్తే దానిద్వారా అక్కడున్నటువంటి 12 చెరువులు నిండుతాయి. దానివల్ల మాకు తాగునీటికి, సాగునీటికి ఇబ్బంది లేకుండా ఉంటుంది. కాబట్టి, దయచేసి మన ప్రజా ప్రభుత్వంలో ఆ మిగిలిపోయిన కాలువ పనులను పూర్తి చేస్తే మా ఆలేరు సస్యశ్యామలం అవుతుంది. ఇప్పటికే మా ఆలేరు ప్రజలు మా ఉత్తమన్న గారిని ఒక దేవుడిలాగా కొలుస్తాము. ఎండకాలం కూడా గోదావరి నుండి ఆలేరు రైతులకు నీళ్లు ఇచ్చి, నాకు ఆలేరు రైతుల కాళ్లు కడిగే అదృష్టం కల్పించినందుకు సాగునీటి శాఖామాత్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. బున్యాదిగాని కాలువ, పిలాయిపల్లి కాలువలకు నిధులు కేటాయించినందుకు మా ఆలేరు ప్రజల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆది శ్రీనివాస్:- అధ్యక్షా, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా నా నియోజకవర్గంలోని ఖాజూర్ నగర్ ప్రాజెక్ట్, జందూ ప్రాజెక్ట్ మరియు జోగాపూర్ చెరువులకు ముందు జాగ్రత్తగా ఈ నెలాఖరు నుండి సాగునీరు అందించాలని సాగునీటి శాఖామాత్యులకు తెలియజేస్తున్నాను. ప్యాకేజ్-9లో మలక్‌పేట్ రిజర్వాయర్ ఉంది. దాని కెపాసిటీ 2టిఎంసీలు ఉంటుంది. అందులో ఇప్పటికే ఒక టిఎంసి నీటిని నింపడం జరిగింది, మరో టిఎంసి నీటిని నింపితే చుట్టుపక్క రైతులకు సాగునీరు మరియు భూగర్భ జలాలు పెరిగేందుకు దోహదం చేసినవాళ్లం అవుతాం. కాబట్టి, మలక్‌పేట్ రిజర్వాయర్‌కి మరో వన్ టిఎంసి నీటిని అందించాలని మీద్వారా మంత్రివర్యులను కోరుకుంటున్నాను.

కనిగోట సూరమ్మ ప్రాజెక్ట్ పనులు ఇప్పటికే ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దానికింద కుడి, ఎడమ కాలువలకు సంబంధించిన పనులు కూడా ప్రారంభించవలసి ఉంది. జగిత్యాల జిల్లా కలెక్టర్ గారు పిఎన్ కూడా వేయడం జరిగింది. కుడి, ఎడమ కాలువల కింది భూములు కోల్పోయిన ప్రజలకు వెంటనే నష్టపరిహారం చెల్లించి కుడి, ఎడమ కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చొరవ తీసుకోవాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి (గౌరవ నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి, ఆహారం మరియు పౌరసరఫరాల శాఖామాత్యులు):- అధ్యక్షా, గౌరవ సభ్యులు వేముల వీరేశం గారు, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, హరీష్‌రావు గారు, రామారావ్ పాటిల్ గారు, మందుల సామేల్ గారు, పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు, కుంభం అనిల్‌కుమార్ రెడ్డి గారు, పాడి కౌశిక్ రెడ్డి గారు, పాయల్ శంకర్ గారు, బీర్ల ఐలయ్య గారు మరియు ఆది శ్రీనివాస్ గారు, ఈ గౌరవ సభ్యులందరు కూడా సప్లిమెంటరీ క్వశ్చన్స్ అడగడం జరిగింది. నేను జవాబు చెప్పడంతో సహా వారు అడిగిన విషయాలకి సాగునీటి శాఖ నుండి లిఖితపూర్వకమైన జవాబు వస్తుందని సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.

ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ పూర్తి చేయడంలో చాలా చోట్ల ల్యాండ్ అక్విజిషన్ కొంత సెన్సిటివ్‌గా, కొంత సమస్యగా ఉంది. ల్యాండ్ అక్విజిషన్‌లో ప్రభుత్వం చేపట్టే చర్యలతో సహా, స్థానిక శాసనసభ్యులుగా వారి సంపూర్ణ సహకారం కూడా అవసరముందని నేను మీద్వారా వారికి మనవి చేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారి అనుమతితో ఉమ్మడి నల్గొండ జిల్లాకి బున్యాదిగాని, పిలాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువ మంజూరు కావడం చాలా సంతోషకరం. గౌరవ ఆర్థికమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క గారు ఆర్థిక పరమైన అనుమతులు ఇచ్చి వారు సహకరించారు. ఈ మూడు కాలువల ద్వారా, మూసీ నదీ జలాల ద్వారా సుమారు 60,000 ఎకరాల ఫ్లోరైడ్ మరియు కరవు ప్రాంతాలకు నీళ్లు అందడం చాలా సంతోషకరం. గత ప్రభుత్వంలో కూడా ఈ ప్రయత్నం జరిగింది. వాస్తవంగా కూడా కొంత పనులు జరిగినప్పటికీ, కొన్ని పనులు మిగిలిపోయాయి. ఆ మిగిలిపోయిన పనులను చాలా అత్యవసరంగా భావించి, ఈ బున్యాదిగాని, పిలాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువ మూసీ నదీ జలాలతో 60,000 ఎకరాలకి నీళ్లు ఇవ్వబోతున్నామని ఉమ్మడి నల్గొండ జిల్లా శాసనసభ్యులందరికీ హామీనిస్తున్నాను. ఈ మూడు కాలువల పనులు రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. ఒకవేళ ఉమ్మడి నల్గొండ జిల్లా శాసనసభ్యులందరూ ల్యాండ్ అక్విజిషన్ అంశంలో సహకరిస్తే తప్పనిసరిగా ఈ పనులన్నీ ఒకే సంవత్సరంలో పూర్తి చేస్తామని సభాముఖంగా హామీనిస్తున్నాను.

10.50 ఉ. ఈరోజు ప్రశ్న ఏమేంది, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు, గౌరవ ముఖ్యమంత్రి గారి అనుమతితో ఉమ్మడి నల్గొండ జిల్లాకి బునాదిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువ మంజూరు కావడం చాలా సంతోషం. గౌరవ ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క గారు ఫైనాన్షియల్ కాంకరెన్స్ ఇచ్చి సహకరించారు. ఈ 3 కాలువల ద్వారా మూసీ నదీ జలాల ద్వారా సుమారు 60 వేల ఎకరాలకు, ఈ ఫ్లోరైడ్ ప్రాంతం, ఈ కరువు ప్రాంతాలకి నీళ్ళందడం చాలా సంతోషకరం. గత ప్రభుత్వంలో కూడా ఈ ప్రయత్నం జరిగింది. వాస్తవంగా కొంత పని జరిగి, ఆ పని ఆగిపోయింది. ఇప్పుడు మళ్ళీ ఆ పనులు మేము చేపట్టాం. ఇది చాలా అత్యవసర పనులుగా భావించి, వార్ ఫుటింగ్‌లో... నేను ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలందరికీ అస్యూరెన్స్ ఇస్తున్నాను. ఈ మూడు కాలువలు, బునాదిగాని కాలువ, పిల్లాయి పల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువల ద్వారా మూసీ నదీ జలాలతో 60 వేల ఎకరాలకు నీళ్ళివ్వబోతున్నాం. అఫీషియల్‌గా మేము రెండేళ్ళలో ఈ మూడు కాలువలనీ పూర్తి చేస్తామని ప్రకటిస్తున్నాం. కానీ, మీరందరూ ల్యాండ్ ఎక్విజిషన్‌లో కోఆపరేట్ చేస్తే, తప్పనిసరిగా ఈ పనులన్నీ ఒక సంవత్సరంలో పూర్తి చేస్తావని సభాముఖంగా మీ అందరికీ హామీ ఇస్తున్నాను.

అదేవిధంగా, మూసీ పునరుజ్జీవంపై ఈ మధ్య కొంత విమర్శలు కూడా వినడం జరిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు మాత్రం ఈ మూసీ పునరుజ్జీవం కావాలి, తప్పనిసరిగా మూసీలో అదనంగా నీళ్ళు వస్తే ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఎంతో మేలు జరుగుతుందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

అదేవిధంగా, వీరేశంగారు అయిటిపాముల లిఫ్ట్ గురించి కూడా అడిగారు. అయిటిపాముల లిఫ్ట్ హోల్డ్ అప్... ల్యాండ్ ఎక్విజిషన్ విషయంలో మీ కోఆపరేషన్ అవసరం. తప్పనిసరిగా మీరు కోఆపరేట్ చేస్తే, ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఆల్‌రెడీ టెండరు పూర్తయ్యి ఏజెన్సీకి అలాట్ అయ్యింది. కానీ, ల్యాండ్ ఎక్విజిషన్ పూర్తి కానందువల్ల పనులు ఆగి ఉన్నాయి. మీరు కూడా కోఆపరేట్ చేస్తే, తప్పనిసరిగా అయిటిపాముల లిఫ్ట్ ని ఇమ్మీడియెట్‌గా టేకప్ చేస్తామని తెలియజేస్తున్నాను.

బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు విషయంలో గౌరవ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి స్వంత గ్రామానికి ఆ బేస్ ఉంది. పది, పదిహేనేళ్ళ నుండి వారు ఈ ప్రాజెక్టు మీద కృషి చేస్తున్నారు. గత నెలలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు మరియు మేమందరమూ పోయి అక్కడ ఆ పంప్స్‌ని స్విచ్ ఆన్ చేయడం జరిగింది. అదేవిధంగా, ఈ బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు పనులు రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొదలయ్యాయి. సరే, అనేక రాజకీయ కారణాల వల్లనో, ఇతర కారణాల వల్లనో పదేళ్ళుగా ఆ పనులు పూర్తి కాకుండా ఆవిధంగానే ఉన్నాయి. మొన్న ముఖ్యమంత్రి గారు, ఉపముఖ్యమంత్రి గారు, అందరూ కూడా ఉమ్మడి నల్గొండ జిల్లాకు వచ్చి ఈ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును అన్నివిధాలుగా పూర్తి చేస్తామని బహిరంగ సభలో అస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ కూడా ముందుకు పోతుంది. అక్కడ హోల్డ్‌అప్‌లో ఉన్న ల్యాండ్ ఎక్విజిషన్‌కి ఈమధ్యనే రూ.37 కోట్లు విడుదల చేయబడింది. మరొక రూ.22 కోట్లు ఈ వారంలో విడుదల చేస్తున్నాం. మరో రూ.13 కోట్లు ఒక వారం, పది రోజుల్లో విడుదల చేసి ఈ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేయడానికి... ముందు మెయిన్ కాలువలు పూర్తి చేయడానికి అవసరమైన ల్యాండ్ ఎక్విజిషన్ కొరకు సుమారు రూ.70 కోట్లను ఈమధ్యనే మేము విడుదల చేసిన విషయం కూడా నేను మనవి చేస్తున్నాను.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో కూడా మా ప్రభుత్వం వచ్చిన తరువాత, రివైజ్డ్ ఎస్టిమేట్స్ తయారు చేసి, రూ.4650 కోట్ల రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కి కేబినెట్ ఆమోదం తెలియజేయడం జరిగింది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వర్క్‌లను యుద్ధ ప్రాతిపదికన మేము చేబట్టాం. ఆ టన్నెల్ బోరింగ్ మిషన్ స్పేర్‌పార్టులు అమెరికాలో తయారవుతాయి. అవి వేగవంతం చేయడానికి ప్రభుత్వం తరఫున గౌరవ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు అక్కడ కూడా విజిట్ చేయడం జరిగింది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వర్కులను రెండేళ్ళలో పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కమిట్ అయి ఉందని మరోసారి ఈ సభ ద్వారా నేను మనవి చేస్తున్నాను.

డిండి ప్రాజెక్టుకు వాటర్ సోర్స్ విషయంలో కూడా అనేక సంవత్సరాలుగా చర్చలు జరిగి, అది ఆగి ఉంది. ఈ నెల రోజుల్లో డిండి ప్రాజెక్టు వాటర్ సోర్స్ గురించి ఒక ఫైనల్ నిర్ణయం తీసుకుని ముందుకు పోతామని నేను మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ రామ్‌రావ్ పవార్ గారు మాట్లాడుతూ, వారి నియోజకవర్గంలో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు, ఎలక్ట్రికల్ ప్యానెల్స్ దొంగలించబడి ఆ స్కీమ్ మొత్తం నిరుపయోగంగా ఉందని తెలిపారు. నేను గౌరవ సభ్యులందరికీ ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌లో వాస్తవంగా.... గతంలో ఇవన్నీ కూడా ఐ.డి.సి. క్రిందకు వచ్చేవి. సరే, అది రైటో రాంగో..., గత ప్రభుత్వం టెరిటోరియల్ జ్యూరిస్‌డిక్షన్ పెట్టి, ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, మైనర్ ఇరిగేషన్, మీడియం, మేజర్‌లను మెర్జ్ చేసి జిల్లాకొక సీఈ ని పెట్టారు. కొన్ని సందర్భాలలో, కొన్ని విషయాలలో ఈ సిస్టమ్ ఫెయిల్ అవుతోంది. ఈ చిన్న చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు సరియైన సెక్యూరిటీ లేక సరియైన ఓ అండ్ ఎమ్ లేక రాష్ట్రంలోని చాలా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ దెబ్బతిని ఉన్నాయి. మేము రాష్ట్రంలో మినీ, స్మాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌ను ఒక ప్రత్యేక డ్రైవ్‌గా చేపట్టాం. దానిలో భాగంగా, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ, ఆర్థిక శాఖను చూస్తున్న గౌరవ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గార్ల సహకారంతో, ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు సరియైన మెయింటెనెన్స్ ఉండాలన్న ఉద్దేశంతో, మేము అదనపు ఇంజనీర్ల రిక్రూట్‌మెంటే కాదు..., ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో గత పదేళ్ళలో ఒక్కరు కూడా రిక్రూట్ కాలేదు. మేము 700ల మంది అసిస్టెంట్ ఇంజనీర్లను రిక్రూట్ చేయడమే కాకుండా, 180 మంది లస్కర్లని, ఫైనాన్షియల్ శాంక్షన్ తీసుకుని, రాష్ట్రంలో ఉన్న అన్ని స్మాల్ అండ్ మినీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను ఎవరో ఒక వ్యక్తి మ్యాన్ చేసే విధంగా సిస్టమ్‌ని ఏర్పాటు చేస్తున్నాం. మీ మీ నియోజకవర్గాలలో ఈ విషయంలో మరింత డిపార్ట్‌మెంట్ సహకారం కావాలంటే దయచేసి మీరు సంబంధిత చీఫ్ ఇంజనీర్‌ను అడగండి.

సభ్యులు రామ్‌రావ్ పవార్ గారికి నేను చెప్పేదేమంటే, ఈసారికి మేము ట్రాన్స్‌ఫార్మర్లు ఎలక్ట్రికల్ ప్యానెల్ అవన్నీ మేము చేయిస్తాం, కానీ, మీరు ఒక ప్రజాప్రతినిధిగా, అక్కడి రైతు సంఘాలు కొంత బాధ్యతగా ఆ స్కీములని మెయింటెయిన్ చేస్తే బాగుంటుంది. ఆ స్కీముల యొక్క సెక్యూరిటీగానీ, మెయింటెనెన్స్ గానీ, ఈ మారుమూల ప్రాంతాల్లో ప్రతీ చిన్న లిఫ్ ఇరిగేషన్‌కి గవర్నమెంటే సెక్యూరిటీ ఏర్పాటుచేయాలంటే, వీలుండదు. నేను మిమ్మల్నేమీ తప్పుబట్టడం లేదు. నా నియోజకవర్గంలో కూడా ఈ ట్రాన్స్‌ఫార్మర్లు ఎలక్ట్రిక్ ప్యానెల్‌లు దొంగలించబడడం గతంలో జరిగాయి. దానికి మనం కొంత కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీగా, డిపార్ట్‌మెంట్ పరంగా ఏమి చేయాలో అది చేస్తాము. మీరు కూడా ఒక ప్రజాప్రతినిధిగా చేపట్టి ఆ రైతులని రెస్పాన్సిబుల్ చేస్తే బాగుంటుందని మీకు మనవి చేస్తున్నాను. రామ్ రావ్ పవార్ గారు మరొక ప్రాజెక్టు గురించి కూడా చెప్పారు. తప్పనిసరిగా మేము చేపడతాం.

పాయల్ శంకర్ గారూ, నేను ప్రత్యేకంగా మీది ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే, మీరు ప్రాజెక్టుని మేము కేటగిరీ-ఎ క్రింది ప్రయారిటైజ్ చేసుకున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ ఉపముఖ్యమంత్రి గారు, మేమందరం కలిసి ఏం నిర్ణయం చేశామంటే, గతంలో ఇరిగేషన్ మీద చాలా ఖర్చు చేసి, చాలా తక్కువ ఆయకట్టు వచ్చింది. ఇదేమీ రాజకీయ విమర్శ కాదు. ఇది వాస్తవం. ఇది ఫ్యాక్ట్. గత పదేళ్ళలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చుపెడితే, ఆయకట్టు వచ్చింది చాలా తక్కువ. ఇప్పుడు మేము లిమిటెడ్ రిసోర్సెస్‌తో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు ఎట్లా ముందుకు తీసుకుపోవాలనే విధంగా ముందుకుపోతున్నాం. మీరు చెప్పిన చెనాక-కొరాట ప్రాజెక్టు మా కేటగిరి-ఎ ప్రయారిటీలో ఉంది. తప్పనిసరిగా అతిత్వరలో వార్ ఫుటింగ్‌లో మీ ప్రాజెక్టుని పూర్తి చేస్తామని సభాముఖంగా మీకు మనవి చేస్తున్నాను.

అదేవిధంగా మందుల సామేల్ గారు చెప్పిన విషయాలను కూడా నోట్ చేసుకున్నాం. పల్లా రాజేశ్వర రెడ్డి గారూ, మీరు దేవాదుల ప్రాజెక్టు మీద..., నేను దేవాదుల ప్రాజెక్టును స్వయంగా విజిట్ చేశాను. వియ్ ఆర్ కమిటెడ్ టు కంప్లీట్ ది దేవాదుల ప్రాజెక్ట్. గత పదేండ్లలో దేవాదుల ప్రాజెక్టు ఇంకా వేగవంతంగా జరగవలసి ఉండె. చాలాచోట్ల ల్యాండ్ ఎక్విజిషన్ కూడా ప్రాబ్లమ్యాటిక్ అవుతుంది.

స్పీకర్ సార్, మీద్వారా సభ్యులకు నేనొక విషయం మనవి చేస్తున్నాను. ఒక ప్రాజెక్టు conceptualise చేసినప్పుడు, ప్రాజెక్టు మీద ఎక్స్‌పెండిచర్‌తో సహా అప్పుడే ల్యాండ్ ఎక్విజిషన్ చేస్తే, కొంత రీజనబుల్ ఖర్చులో పనులు పూర్తవుతున్నాయి. కానీ, హెడ్ వర్క్‌లు, తతిమా వర్క్‌లన్నీ ముందు చేసుకుని ల్యాండ్ ఎక్విజిషన్ చివరికి వదిలేస్తే..., ఆ ప్రాజెక్టు మొదలు పెట్టినప్పటి నుండి ఈరోజుకి పదేళ్ళు దాటుతుంది. ఈ పదేళ్ళలో భూముల... ల్యాండ్ ఎక్విజిషన్ కాస్ట్ పదిరెట్లు, వంద రెట్లు పెరుగుతుంది. అది వాస్తవ పరిస్థితి. మరి సభ్యులందరూ కూడా ఈ విషయాన్ని గమనించి, తప్పనిసరిగా ల్యాండ్ ఎక్విజిషన్‌లో మీ సంపూర్ణ సహకారం కావాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను.

11.00 ఉ. కౌశిక్ రెడ్డిగారు చెప్పిన విషయం తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకొని స్టడీ చేసి దానికి రిప్లై ఇస్తాం. అదే విధంగా కుంభం అనీల్ రెడ్డిగారు చెప్పిన విషయాల్లో బస్వాపూర్ ప్రాజెక్టుకు గత ప్రభుత్వం పనులు మొదలుపెట్టి land acquisitionకు రూపాయి కూడా ఇవ్వలేదు. దానికి ఒకే చోట R & Rకి land acquisition కి వంద కోట్లు అవసరముంటే మా ప్రభుత్వం వచ్చిన తరువాత 50 కోట్లు విడుదల చేయడం జరిగింది. మరో 50 కోట్లు త్వరలో విడుదల చేసే ప్రయత్నం చేస్తున్నారు. అదే విధంగా సభ్యులు చెప్పినట్టు ఆ ప్రాజెక్టు కాల్వలు ఒక దగ్గర హైవేను క్రాస్ చేయాలి, ఆ విషయం కూడా కాంప్లికేటెడ్‌గా ఉంది. అది కూడా మేము పరిశీలన చేస్తున్నామని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

పిప్రీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కూడా ఈ ప్రభుత్వం ప్రయారిటైజ్ చేసి, హయ్యస్ట్ ప్రయారిటీలో పెట్టుకోవడం జరిగింది. పిప్రీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కూడా వార్ ఫుటింగ్‌లో మేము పూర్తి చేస్తామని చెప్పి మనవి చేస్తున్నాను.

గంధమల్ల రిజర్వాయర్ గురించి చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. గంధమల్ల రిజర్వాయర్ విషయం అక్కడ

స్థానిక గ్రామస్తులు పెద్ద ఉద్యమం చేస్తున్నారు. ఆ ప్రాజెక్టు చేయడానికి మాకు ఆసక్తి ఉన్నా, land acquisition మేజర్ ప్రాబ్లంగా ఉంది కాబట్టి, ఆ గంధమల్ల రిజర్వాయర్ యొక్క ప్రాజెక్ట్ కెపాసిటీ 1.5 TMCకి తగ్గించి, సబ్‌మర్జెన్స్ తగ్గించి, land acquisition రిక్వైర్మెంట్ తగ్గించి, ముందుకు పోతున్న విషయం కూడా ఈ సభ ద్వారా ఆ ప్రాంతం వాళ్ళందరికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా, గడ్డన్నవాగు ప్రాజెక్టు లైనింగ్ విషయంలో కూడా...నేనొక విషయం మీకందరికీ అషూరెన్స్ ఇస్తున్నాను. ఏ ప్రాజెక్ట్ అయినా అన్ని ప్రాజెక్టులు చాలా systematicగా, hydrologic clearance , నీళ్ళు సరిపడ ఉండాలి, అదే విధంగా, కాస్ట్– బెనిఫిట్ బి.సి. రేషియో కూడా చాలా పగడ్బందీగా examine చేయడం జరుగుతుంది. కాస్ట్– బెనిఫిట్ రేషియో లేనిదే ఏ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం లేదు. నీరు అందుబాటులో ఉండాలి. Land acquisitionకి లోకల్స్ సహకరించాలి. అదే విధంగా కాస్ట్, బెనిఫిట్ రేషియో కూడా మనకి సూటబుల్‌గా ఉండాలని చెప్పి నేను మనవి చేస్తున్నాను. దేవాదుల విషయంలో 178 కోట్లు విడుదల చేయాలని సభ్యులు అడిగారు. దేవాదుల ప్రాజెక్టు విషయంలో land acquisition కానీ, ప్రాజెక్టు వర్క్స్ విషయంలో గానీ రిపీటెడ్‌గా రెవ్యూ చేయడం జరిగింది. అది ఏ విధంగా పోవాలో మేము ఫైనలైజ్ చేస్తాం. తప్పనిసరిగా అది ముందుకు పోవాలనే ఆలోచనతోనే ఉన్నాం. దేవాదుల కిందున్న స్టేషన్ ఘన్‌పూర్ కాల్వలలోకి నవాబ్‌పేట్‌కు ఫీడ్ చేసేది, ఈ కాల్వకి ఈ మధ్యనే రూ.160 కోట్లు మంజూరు చేసి, టెండర్లు పిలవడం జరుగుతుంది.

ఆది శ్రీనివాస్‌గారు అడిగిన మలక్‌పేట్ రిజర్వాయర్ చేపడుతాం. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయంలో అన్ని విధాలుగా పెండింగ్ వర్క్స్ చేస్తాము. నీటి విడుదల గురించి కూడా సభ్యులు చెప్పింది నోట్ చేసుకొని తగిన విధంగా స్పందిస్తానని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

సభ్యులు అడిగిన కొన్నింటికి నేను రెస్పాన్స్ ఇచ్చాను. కౌశిక్ రెడ్డిగారు చెప్పిన కాల్వల ప్రాజక్టు విషయంలో కూడా మేము పరిశీలన చేసి మళ్ళీ మీకు తెలియజేస్తాము. కుప్టి ప్రాజెక్టు కూడా పూర్తి చేయడానికి ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పి నేను మనవి చేస్తున్నాను. తప్పనిసరిగా చేస్తాం...

అదే విధంగా, ఆది శ్రీనివాస్‌గారు బీమల ప్రాజెక్టు విషయంలో రూ.1 కోటి 60 లక్షల విడుదల కోసం అడుగుతున్నారు. తప్పనిసరిగా అది పరిశీలన చేసి సమాధానం చెబుతామని మనవి చేస్తున్నాను.

స్పీకర్ సార్ నేను ఫైనల్‌గా సమ్మరైజ్ చేసేదేమిటంటే, ప్రస్తుతం ఇరిగేషన్ శాఖ అన్ని విధాలుగా బలపరచడానికి ఈ ప్రభుత్వం పూర్తి ట్రాన్స్‌పరెన్సీతో, కమిట్‌మెంట్‌తో ముందుకు పోతున్నాం. ఈ ప్రభుత్వంలో అన్ని శాఖల్లో ఇరిగేషన్ శాఖకి అత్యంత ప్రాధాన్యతతో ముందుకుపోవడం జరుగుతుంది. నేను ముందు చెప్పినట్లుగా గత పదేండ్లుగా అసలు రిక్రూట్‌మెంట్ జరుగలేదు, శాఖ బలహీనపడింది, మేము వచ్చిన తరువాత 700 మంది అసిస్టెంట్ ఇంజనీర్లని ఇరిగేషన్ శాఖకి రిక్రూట్ చేయడం జరిగింది. మీరందరూ సంతోషిస్తారు. ఈ 700 మందిలో వంద మంది IIT నుంచి NIT నుంచి ఇరిగేషన్ శాఖకి ఇప్పుడు రిక్రూట్ చేయబడ్డారు.

కాల్వలు, లిఫ్టులు మ్యాన్ చేయడానికి 1800 మంది లష్కర్లను కూడా ఈ మధ్యనే ఆర్థిక మంత్రి సహకారంతో శాంక్షన్ ఇస్తే రిక్రూట్ చేయడం జరుగుతుంది.. ఈ విధంగా అన్ని విధాలుగా ఇరిగేషన్ శాఖను బలపరిచి రాష్ట్రంలో ఇరిగేషన్ ముందస్తుగా ఉండేటట్లుగా మేము సంవత్సరానికి 30 లక్షల ఎకరాల కొత్త ఆయకట్‌కి నీళ్ళు ఇవ్వడానికి ముందుకు పోతున్నామనే విషయం నేను మనవి చేస్తున్నాను. ధన్యవాదాలు.

ధరణిలో పెండింగ్ దరఖాస్తుల స్థితి

ప్రశ్న నెం.486(32)

సర్వశ్రీ పాయల్ శంకర్, ప్రశాంత్ రెడ్డి వేముల, గంగుల కమలాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కె.పి. వివేకానంద్, కౌశిక్ రెడ్డి పాడి:- గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ధరణి పోర్టల్‌కు సంబంధించి అనేక సంవత్సరాలుగా కలెక్టర్ స్థాయి నుండి సిసిఎల్ఎ వరకు దరఖాస్తులు పెండింగ్‌లో వున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, క్లియరెన్సు కోసం పెండింగులో వున్న దరఖాస్తుల సంఖ్య ఎంత; ఆ వివరాలేమిటి ;

ఇ) ఎప్పటిలోగా అట్టి దరఖాస్తులను పరిష్కరించడ మవుతుంది?

గౌరవ రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖామాత్యులు (శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి) (అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, మంత్రిగారికి నేనడిగినటువంటి ప్రశ్న ఏమిటంటే, ఈ రాష్ట్రంలో ధరణిలో పెండింగ్‌లో ఉన్నటువంటి అప్లికేషన్లు ఎన్ని? ఏయే స్థాయిలో ఆ అప్లికేషన్లున్నాయో చెప్పవలసిందిగా మంత్రిగారిని అడిగాను. నిన్న మంత్రిగారు భూ భారతీ బిల్లు ప్రవేశపెడుతూ చాలా విషయాలు దానిలో స్పష్టంగా చెప్పారు. ప్రత్యేకంగా భూమితో మనిషికి ఉన్నటువంటి బంధం భూమి లేనిది మనిషిజీవితమే లేదనేది మంత్రిగారు స్పష్టం చేశారు. దాంట్లో పూర్తిగా వాస్తవం ఉన్నది. ప్రశ్న దానికి రిలేటెడ్ కాకపోయినప్పటికీ ఈ ధరణిలో పడ్డటువంటి కష్టాలు అన్నీ, ఇన్నీ కావు. సరే, కొత్తగా ప్రభుత్వం భూ భారతీ అని పేరు మార్చింది, పేరు మారుస్తే సరిపోదు, చాలా ప్రయత్నాలు చేసినట్లు అనిపిస్తుంది, కానీ, ఇంకా చేయాల్సింది చాలా ఉన్నది. ధరణి ప్రవేశపెట్టినటువంటి పరిస్థితి ఎంత విచిత్రకరంగా ధరణి పని చేసిందంటే, బాల నాగమ్మ అనే నాటకం ఉన్నది, దానిలో చిలుక ప్రాణమంతా కూడా మాయల ఫకీరు చేతిలో ఉంటుంది. మాయల ఫకీరు ఎక్కడున్నా కూడా చిలుకకు ఎట్లా చెబితే అలా అడుతది. అందరికీ అర్థం కాదు. ఈ చిలుక ఏందీ.. మాయల ఫకీరు కనిపిస్తలేడు.. కానీ చిలుక మాత్రం మాయల ఫకీరు చెప్పినట్టే ఆడుతున్నదని అక్కడ చూసే వాళ్ళకందరికీ అనిపిస్తుండేది. ఈ ధరణి కూడా భూమి ఆదిలాబాదులో ఉంటుండేది, హైదరాబాదు నుంచి అది ప్రొహిబిటెడ్‌లో ఉండాలా? లేదా ఇంకొకదానిలోకి పోవాలా అనేది ఇక్కడికెల్లే మొదలవుతుండేది. ఇక్కడున్నటువంటి మాయల ఫకీరు ఎట్లా ఆడిస్తే అలా ఆడుతుంది ఆ ధరణి. కానీ, అక్కడున్నటువంటి పట్టేదారు, నా పట్టా భూమిది, నా తాత ముత్తాతల నుండి వచ్చిన ఆస్తి, నేను దీనిని అమ్ముకుంటానంటే మాత్రం ఆ ధరణి ఒప్పుకోకపోతుండేది. ఎప్పటివరకైతే మాయలఫకీరు ఇషారా రాకపోతుందో, ఎక్కడ వరకైతే మాయల ఫకీరు చిలుకకు చెప్పడో, అప్పటి దాకా రైతు తన పట్టాలో ఉన్నటువంటి సొంత భూమిని కూడా అమ్ముకోలేనటువంటి పరిస్థితిలో ధరణి ఉండేది అధ్యక్షా.

11.10 ఉ. అధ్యక్షా, సామాన్య రైతు వ్యవసాయం విడిచిపెట్టి గ్రామం నుండి మండల కేంద్రానికి రావాలంటేనే ఇబ్బంది.. పోనీ అష్టకష్టాలు పడి మండల కేంద్రానికి వస్తాడు. మండల కేంద్రానికి వస్తే ఆ తహసీల్దారు.. నా దగ్గర ఏమీ లేదు, ధరణి వచ్చిన తరువాత అంతా పైనేపై అధికారి దగ్గరనే ఉన్నదని అంటుండె. ఇతనికి ఇంకా పైన అధికారి ఎవరంటే ఆర్.డి.ఒ., ఇక ఆర్.డి.ఒ దగ్గరకు పోతుండె రైతు. ఆర్.డి.ఒ చెపుతుండె.. ఈ కంప్యూటరు, ధరణి వచ్చిన తరువాత నా దగ్గర ఏమీ లేదు ఇంకా పైకి పోండి అంటే ఇగ మళ్ళా జిల్లా కలెక్టరు దగ్గరకి ఆ రైతు పోతుండె. జిల్లా కలెక్టరు నా దగ్గర మిగతా అధికారాలు ఉన్నాయి కానీ ఈ ధరణికి సంబంధించిన అధికారాలు నా దగ్గర లేవు అంటుండె. ఎక్కడకి పోవాలి సారు అని ఆ రైతు జిల్లా కలెక్టరుని అడిగితే, ఇది హైద్రాబాదులో సిసిఎల్ఎ అనే ఆఫీసు ఉంటది. ఆ సిసిఎల్ఎ అనే ఆఫీసుకి పోతే అక్కడొక చిలక ఉంటది, మాయల ఫకీరు చెపితే ఆ చిలక పనిచేస్తది అంటే ఈ రైతుకు అర్థం కాక సంవత్సరాల పాటూ తిరిగీతిరిగీ, అర్థపావుసేరు పనికి కోట్ల రూపాయల విలువ చేసే భూమిని లక్షల రూపాయలకు అమ్ముకుని రైతులు ఇబ్బంది పడినటువంటి సంగతి మనందరికీ తెలుసు.

అధ్యక్షా, తమరిద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వాలు చట్టాలు ఎన్ని చేసినా కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి. అధికారాలు మన చేతిలోనే పెట్టుకోవద్దు. అందరికీ అధికారాలు పంచినప్పుడే పరిపాలన సౌలభ్యంగా ఉంటదని చెపుతున్నారు.

ఎన్ని ఘోరాలు జరిగాయంటే, ఒకపట్టాదారు దగ్గరికి వెళ్ళి నీ చేనుని, నీ పొలంని నాకు ఇంత ధరకు నువ్వు అమ్మాలి అని అంటే.. నేనెందుకు అమ్మాలి, నా తాత తండ్రుల నుంచి వచ్చిన ఆస్తి, నేను అమ్మను అంటే, నువ్వు ఎట్లా అమ్మకుండా ఉంటావో నేను చూస్తా మా మాయలపకీరు చిలక హైద్రాబాదులో ఉంటారు, దాన్ని నేను ధరణి పోర్టల్‌లో ప్రొహిబిటెడ్ లిస్టులో పెట్టిస్తా అని వార్నింగ్ ఇచ్చి పోతే, వార్నింగ్ ఇచ్చిన రెండు గంటల తరువాత ఆ రైతు రిజిస్ట్రేషన్ ఆఫీసుకి వెళ్ళి చూస్తే నీది ప్రొహిబిటెడ్ లిస్టులో ఉన్నది, నీది నిషేధిత జాబితాలో ఉన్నది నువ్వు అమ్ముకోలేవు అని ఆ రైతుకు చెపితే పెండ్లి పెట్టుకున్నటువంటి ఆ రైతు ఏడ్చుకుంటూ రిజిస్ట్రేషన్ ఆఫీసు నుంచి బయటకు వచ్చి, ఏ వ్యక్తి అయితే బ్లాక్‌మెయిల్ చేశాడో, ఏ వ్యక్తి అయితే అర్ధపావు ధరకు నువ్వు అమ్మాలి అని అన్నాడో అతని దగ్గరకు వెళ్ళి రైతు బ్రతిమిలాడి ఆ భూమిని అమ్ముకున్నటువంటి సందర్భాలు జరిగినాయి అధ్యక్షా.

అధ్యక్షా, ధరణి పోర్టల్‌లో 50,60 సంవత్సరాల నుంచీ వ్యవసాయం చేసుకుంటున్నటువంటి రైతులు, గతంలో సాదాబైనామీల మీద కొన్నటువంటి ఆ భూములని ఈ ధరణి వచ్చిన తరువాత, కొందరు దేశ్‌ముఖ్‌లు కావచ్చు, కరణాలు కావచ్చు, మిగతా కొందరు దొరలు కావచ్చు, నక్సలైట్ల భయంకు మారుమూల గ్రామాల నుండి బ్రతుకుదెరువు కొరకు హైద్రాబాదు వచ్చినటువంటి వాళ్లు, తిరిగి వందలవేల ఎకరాలు వాళ్ళ చేతిల్లోకి పట్టాలు వచ్చిన తరువాత, 50,60 సంవత్సరాలుగా సాదా బైనామీల మీద 500 రూపాయలకో 1000 రూపాయలకో ఎకరం కొనుక్కున్నటువంటి ఆ రైతులు.. వీళ్ళకు పట్టాలు వచ్చిన తరువాత అనాధలుగా మారారు. కూలీలుగా బ్రతకడానికి హైద్రాబాదు వచ్చిన వాళ్ళు పట్టాదారులుగా మారారు. పట్టాదారులు కావలసినటువంటి రైతులు అదేగ్రామంలో కూలీలుగా మారారు.

మీద్వారా రెవెన్యూ శాఖ మంత్రిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో ఆ రకంగా ఉన్నటువంటి తప్పులను మీరు ఇప్పుడు కొత్తగా ఈ భూ భారతిలో చాలా స్పష్టంగా అన్ని విషయాలు జిల్లా లెవెల్లో కూడా చర్చ జరిగింది. ఆ చర్చల్లో కూడా నేను పాల్గొన్నాను. కానీ మీ ద్వారా నేను రెవెన్యూ శాఖా మంత్రిగారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. గత ప్రభుత్వం ఏ రకంగానైతే మాయల పకీరు చిలుకా వ్యవహారం చేసిందో, మీరు పెట్టినటువంటి బిల్లులోకూడా ఒక క్లాజు ఉంది అధ్యక్షా. ట్రిబ్యునల్స్‌ని ఏర్పాటుచేసే వరకు సిసిఎల్‌ఏనే దీనికి సర్వస్వం అని ఉంది. మీరు ఆ క్లాజ్‌ని.. ఎందుకంటే తరువాత చర్చలో చెప్పాలి అనుకున్నాం కానీ సందర్భానికి అనుసంధానంగా ఉన్నది కాబట్టి నేను చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. గత ప్రభుత్వం కూడా ధరణి పెట్టేటప్పుడు ఒక మాట చెప్పింది అధ్యక్షా. తప్పులు ఎప్పుడు జరిగినా కూడా, తప్పులు ఎక్కడ జరిగినా ఏ అధికారి చేసినా మీకు అప్పీళ్ళకు అవకాశం ఉన్నది అని చెప్పారు. ఆరేడు సంవత్సరాలు గడిచిపోయాయి అధ్యక్షా. ఎక్కడా కూడా ట్రిబ్యునల్స్ ఏర్పాటు.. అన్నా నా ప్రశ్న మొదటిసారి వచ్చిందే.. దండం పెడతా అన్నా. మీ ప్రభుత్వం., అన్నా మీ ప్రభుత్వానికి సలహాలు చెపుతున్నాం, సూచనలు ఇస్తున్నామన్నా.

అధ్యక్షా, ధరణి వల్ల పూర్తిగా ఏదో చెడు జరిగిందని కూడా నేను చెప్పను. అక్కడున్నటువంటి లోపాలు మాత్రమే చెపుతున్నాను. నేను ధరణిని పూర్తిగా పనికిరాని చట్టం అని కూడా చెప్పను. అక్కడున్నటువంటి లోపాలు చెప్పేటువంటి ప్రయత్నం చేస్తున్నాను. నేను మీద్వారా రెవెన్యూ శాఖామంత్రిగారికి ఆ విషయం ఎందుకు స్పష్టం చేస్తున్నామంటే సిసిఎల్ఏ అనేది ప్రభుత్వం చేతిలో ధరణి పోర్టల్ వచ్చిన తరువాత ఈ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ పదవికి కూడా లేనటువంటి విలువ సిసిఎల్ఏకి వచ్చింది. హైద్రాబాదు, రంగారెడ్డి జిల్లాలకు ఆనుకుని ఉన్నటువంటి మండల తహసీల్దార్లకు, జిల్లాకలెక్టర్లకు కూడా లేని విలువ తహసీల్దార్లకు వచ్చింది. వందలవేల కోట్ల రూపాయలు మనం అనేక సందర్భాలలో పేపర్లల్లో చూశాము, పోస్టింగు వచ్చిన మూడు నెలలకే ఒక తహసీల్దారు ఆదాయం 480 కోట్ల రూపాయలు. ఇక్కడ లేకుంటే ప్రక్క రాష్ట్రాలలో ఉన్నటువంటి చుట్టాల పేర్ల మీద భూములు మార్చుకున్నటువంటి పద్ధతి కూడా మనం చూశాము.

అధ్యక్షా, ఏ రాష్ట్ర రాజధానికి కూడా ఈ దేశంలో ఉన్నటువంటి ఏ రాష్ట్రరాజధానికి కూడా వేల ఎకరాలు, లక్షల

ఎకరాలు ప్రభుత్వ భూవములు లేవు. అది మనం చేసుకున్నటువంటి పుణ్యమో ఏమో, ఈ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు మాత్రమే లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. ఇప్పటికీ కూడా ప్రభుత్వం సరైన రీతిలో వ్యవహారం చేస్తే ప్రభుత్వం ఆధీనంలో ఉన్నటువంటి ఆ భూములను రక్షించుకుంటే లక్షల కోట్ల రూపాయలు రాష్ట్ర రాజధానికి ఆనుకుని ఉన్నాయి అధ్యక్షా.

నేను మీద్వారా రెవెన్యూ శాఖా మంత్రిగారికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నేనే స్వయంగా సిసిఎల్ఏ కార్యాలయానికి వెళ్ళాను అధ్యక్షా. 20 మంది రైతులను తీసుకుని వెళ్ళాను. కరెక్షన్లు ఉన్నాయంటే నాలుగు సార్లు జిల్లా కలెక్టరు కార్యాలయం నుంచి వచ్చాయి. అక్కడకి వెళ్ళాలి మళ్ళీ కరెక్షన్లు చేసి పంపాలి. ఇక్కడకు వచ్చిన తరువాత 20 మంది రైతులను పట్టుకుని నేను లోపలికి వెళ్ళాను. సార్ మీ దగ్గరకు అవి వచ్చాయి, అవి తొందరగా క్లియర్ చేస్తే బాగుంటది అంటే సహజంగా సిసిఎల్ఏ దగ్గర ఆ లైను ఎట్లా ఉంటదంటే.. ఒక్కొక్క ఎకరం క్లియరు చేస్తే 50 కోట్లు, 60 కోట్లు. ఆ సార్లు ఏమనుకున్నారు, ఎం.ఎల్.ఏ వెమ్మట బెట్టుకుని వచ్చాడంటే ఇదేదో మూడు నాలుగొందల కోట్ల విషయం అయి ఉండొచ్చు, ఇంత తొందరగా క్లియరు చేస్తే కుదరదు అనుకున్నారో ఏమో నేను నాలుగుసార్లు వెళ్ళాను సార్. అందుకే నేను మీద్వారా గౌరవ రెవెన్యూ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను., జిల్లా కలెక్టర్ల స్థాయిలో సమస్య పరిష్కారం చేసే దిశగా ప్రయత్నం చేయండి. అందులో ఇంకో క్లాజు పెట్టారు. సద్భావనతో పనిచేసే అధికారులకు రక్షణ కల్పించాలని పెట్టారు. 100 శాతం. ఈ ప్రభుత్వం ప్రజల కొరకు పనిచేస్తున్నటువంటి అధికారులకు ప్రభుత్వం పూర్తిగా రక్షణ కల్పించాల్సిందే. అంత మాత్రాన వాళ్ళ మీద దావాలు వేయడానికి వీల్లేదు అని క్లాజ్ ఏదైతే పెట్టారో ఆ క్లాజ్‌ని తొలగించే విధంగా ప్రయత్నం చేయాలి.

చివరిగా, ఒ.ఆర్.సి., పి.ఒ.బి. ఒ.ఆర్.సి (ఆక్యుపెన్సీ రైట్ సర్టిఫికెట్) జిల్లా కలెక్టర్లే ఇచ్చారు. సహజంగా నాకు తెలిసినంతవరకు జిల్లా కలెక్టర్లు ఇచ్చే దానికన్నా ఎక్కువగా విలువైన కాగితం ఇంకొకటి ఏదీ ఉండదు. నిజాయితీతో పనిచేసేటువంటి అధికారి ఆ కాగితమే గొప్పది అనుకుంటారు. జిల్లా కలెక్టర్లు ఇచ్చినటువంటి ఆ ఒ.ఆర్.సి సర్టిఫికెట్లు పి.ఒ.బిలో పెట్టారు, వాటిని వెంటనే పి.ఒ.బి నుంచి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇది పేదలకు సంబంధించినది. అస్సైన్‌మెంటు చిన్నది సార్. తండ్రికి అస్సైన్‌మెంట్ జరిగింది సార్. తండ్రికి 25 సంవత్సరాల వయస్సు ఉన్నపుడు అస్సైన్‌మెంటు జరిగింది. తరువాత తండ్రికి 70 సంవత్సరాల వయస్సు వచ్చింది. వ్యవసాయం చెయ్యలేడు, బ్యాంకుకు పోలేడు, ముగ్గురు కొడుకులు ఉన్నారు. తండ్రి అధికారి దగ్గరకు వెళ్ళి ప్రభుత్వం నాపేరు మీద ఐదెకరాల పట్టా ఇచ్చింది, నా ముగ్గురు కొడుకులకు దాన్ని పంచండి అంటే అస్సైన్‌మెంటు రూల్స్ ఏమి చెపుతున్నాయంటే అస్సైనీ చనిపోయిన తరువాత కానీ ఆ కొడుకుల మీద, వారసుల మీద ట్రాన్స్‌ఫర్ కాదు. తండ్రి వ్యవసాయం చేసే పరిస్థితి లేదు. అస్సైనీ అమ్ముకుంటా అనడం లేదు. తన వారసులకు, కొడుకులకు, బిడ్డలకు ఉన్న ఐదెకరాలని పంచి ఇస్తా, వాళ్ళ పేర్ల మీద రాసి ఇస్తానంటే ఆ నిబంధనలు అడ్డు వస్తున్నాయి కాబట్టి, నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను వెంటనే ఆ నిబంధనలు దీనిలో మార్చి అస్సైనీ తన వారసులకు ఎప్పుడైతే ఇవ్వాలనుకున్నా గూడా ఆ భూమినిచ్చే విధంగా వెసులుబాటు కల్పించాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

చివరిగా, ఒకటే నిమిషం సార్. 1970 కన్నా ముందు ఏజెన్సీ ప్రాంతంలో సాగుచేసుకుంటున్నటువంటి ఏ కులంవారికైనా సరే, వాళ్ళకి పట్టాలు ఇచ్చే ప్రయత్నం చేయండి. ఏజెన్సీ ప్రాంతంలో ఎందరో ఎస్టీలు.. వారి జీవన విధానం చాలా అధ్వాన్నంగా ఉంది. 60,70 సంవత్సరాల నుండీ అక్కడ భూమి సాగుచేసుకుంటున్నా కూడా 1/70 అనే చట్టాన్ని చూయించి, వాళ్ళకు పట్టాలు ఇచ్చే ప్రయత్నం చేస్తలేరు.

11.20 ఉ. అధ్యక్షా, ఆ చట్టం ఏం చెబుతుందంటే ఎవరైతే సాగు చేసుకుంటారో, ఏ కులానికి చెందిన వ్యక్తికి అయిన సరే, పట్టా ఇవ్వొచ్చని చట్టం చెబుతున్నది కాబట్టి, ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించే విధంగా ప్రయత్నం చెయ్యాలని

విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి గ్రామానికి ఒక అధికారిని ఇస్తామని చెప్పారు. ఒక గ్రామంలో అరవై సర్వే నెంబర్లు మాత్రమే ఉంటాయి, మరొకగ్రామంలో 600 సర్వే నెంబర్లుంటాయి. కాబట్టి ఆ extent కి తగ్గట్లు మీరు అధికారులను నియమిస్తే బాగుంటుంది. ప్రభుత్వానికి గొప్ప ఇంటెలిజెన్సు వ్యవస్థ మన VRA వ్యవస్థ. ఇది ఈరోజు ఉన్నది కాదు, దాదాపు 250 సంవత్సరాల నుండి ఈ VRA వ్యవస్థ అనేది ఉన్నది. ఈ VRA వ్యవస్థను మనం కాపాడుకోవాలి. మీ పోలీసు ఇంటెలిజెన్సు వాళ్లు కూడా అంత క్షుణ్ణంగా సమాచారం ఇవ్వరేమో. కాని ఆ VRA వ్యవస్థఎంత గొప్పది అంటే గ్రామంలో ।వ చిటుక్కుమన్నా కూడా ప్రభుత్వానికి సమాచారం ఇచ్చేటటువంటిVRA వ్యవస్థని మీరు కాపాడతామని చెప్పారు. దాదాపు 4 వేల మంది ఎటువంటి ఉత్తర్వులు లేకుండా, రోడ్ల మీద తిరుగుతున్నారు కాబట్టి వాళ్లని పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినమీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, నిన్న గౌరవ మంత్రివర్యులు శీనన్నగారు ఒకగొప్ప మాట చెప్పారు. భూమే వారి జీవితం అన్నారు. చాలా సంతోషం సార్. ఈరోజు పాయల్ శంకర్‌గారు చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కలెక్టర్ నుండి సిసిఎల్ఏకి వచ్చినవి పెండింగ్‌లో లేవు అని చెప్పారు. లేదు, ఉన్నాయి. ఈరోజు తప్పుడు సర్వే నెంబర్లు పడినాయనో, లేకుంటే మా భూమి ప్రభుత్వ భూమిలో చూపించారనో కల్టర్‌గారికి ఎమ్మార్వో గారు TM 33 Module లో సబ్మిట్ చేస్తారు. TM 33 Module ని కలెక్టర్‌గారే సాల్వ్ చెయ్యాలి. ఈ భూమి, as per MRO రికార్డు ప్రకారము ఆ వ్యక్తికి చెందినదని చెబుతారు. కాని TM 33 module లో కలెక్టరుగారు వందలు, వేలల్లో దరఖాస్తులు సిసిఎల్ఏకి పంపించారు. సిసిఎల్ఏగారి దగ్గరున్న ఆ పెండింగ్ దరఖాస్తులను తొందరగా క్లియర్ అన్నా చేయండి, లేకపోతే కలెక్టర్‌గారికి అధికారం ఇచ్చి, వారికి ఆన్ లైన్‌లో వచ్చే విధంగా చేయమని నేను కోరుతున్నాను.

అదే విధంగా ORC గురించి కూడా చాలా ముఖ్యమైన అంశం, దీనిని నోట్ చేసుకుని అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను అధ్యక్షా. భూమి అనేది వారి జీవితం అన్నప్పుడు, 40, 50 సంవత్సరాల నుండి దున్నుకున్న భూమి నాదో, కాదో అని కలెక్టర్‌కి అప్పీల్ చేసుకుంటే, కలెక్టర్‌గారు ఈ ORC సర్టిఫికెట్ ఇస్తే, దానికి తిరుగులేదు. ఆ పట్టా హోల్డర్‌ను రాజకీయ కక్షతోటి, వ్యక్తిగత కక్షతోటి బ్లాక్‌మెయిల్‌తో ప్రెజర్ చేసి, దానిని ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో పెట్టించారు. దానిని క్లియర్ చేయాలంటే those who are having the POB, those who are having the ORC వారిని POB నుండి రిలీజ్ చేయమని ప్రతి కలెక్టర్‌కి డైరెక్షన్ ఇవ్వమని కోరుతున్నాను, ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న కలెక్టర్లే ORC లు ఇచ్చారు. ఆ ORCలను మళ్లీ POB ల నుండి రిలీజ్ చేయమని సిసిఎల్ఏకి డైరెక్షన్ ఇవ్వమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (గౌరవ రెవిన్యూ మరియు గృహ నిర్మాణ మరియు సమాచార మరియు పౌర సంబంధాల శాఖా మాత్యులు):- అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులు శంకరన్న కొన్ని అనుబంధ కొశ్చెన్లు అడిగారు. కొన్ని కనెక్టివిటీ లేనివి కూడా అడగడం జరిగింది. వారు ఏవైతే అడిగారో,ఏదైతే మాట్లాడారో అవన్నీ కూడా నగ్నసత్యాలు. యథార్థం. నిన్న ధరణికి సంబంధించిన అంశం 2020 ఆర్వోఆర్ చట్టాన్ని ప్రక్షాళన చేసే బిల్లుని అసెంబ్లీలో తమరి సమక్షంలో ప్రవేశపెట్టి, దాని మీద సుమారుగా 1 గంటా, 20 నిమిషాలు సుదీర్ఘంగా నిన్న నేను మాట్లాడ్డం జరిగింది. ఈరోజు గౌరవ సభ్యులు శంకరన్న మాట్లాడిందాంట్లో దానికి సంబంధించిన కొన్ని అంశాలు మాట్లాడారు. టైం ఎక్కువ తీసుకోకుండా వివరిస్తాను, ఎందుకంటే ఇది రెండో కొశ్చెనే. చాలామంది సభ్యులు వెయిట్ చేస్తున్నారు కాబట్టి దీన్ని ప్రొలాంగ్ చేసే ఉద్దేశం లేదు కాబట్టి శంకరన్న అడిగిన వాటిలో చాలా రీజనబుల్‌గా, ప్రభుత్వం చేయవలసినవి ఉన్నాయి. గత ప్రభుత్వం అనక తప్పడం లేదు కాబట్టి, గత ప్రభుత్వం అని అంటున్నాను. ఈ బిల్లు సభ ఆమోదం పొందిన తరువాత నేను గాని, గౌరవ ముఖ్యమంత్రిగారు గాని, నా సహచర మంత్రులుగాని, సభలో ఉండే సభ్యులందరం గతంలో రెవెన్యూ వ్యవస్థ ఏదైతే అస్తవ్యస్తంగా మారిందో, దానిని సరిదిద్దే దానిలో భాగంగా, ఈ సభలో ఉన్న మనందరి మీద ఆ బాధ్యత ఉంది.

ఈ బిల్లు చట్టం రూపంలోకి మారిన తరువాత మనం మన నియోజక వర్గాల్లో తప్పకుండా ప్రయాణం చేద్దాం, ప్రజలతో మమేకమవుదాం, ప్రభుత్వం దగ్గరకు, అంటే హైదరాబాద్‌కి వాళ్లు వచ్చే పరిస్థితి రాదు. అదే రకంగా పవర్స్ అన్నీ డీసెంట్రలైజేషన్ చేయడం జరిగింది. ORCకి సంబంధించి రెండు అంశాలు శంకరన్న గాని, కమలాకరన్నగాని అడిగారు. దానికి సంబంధించి కూడా స్పెసిఫిక్‌గా ఒకసారి పరిశీలన చేస్తాము. అయితే కమలాకరన్న అడిగిన దాంట్లో జెన్యూన్ ఉన్న కేసులు కొన్ని ఉన్న మాట వాస్తవం. అదే రకంగా నేను మంత్రి అయిన తరువాత నా దృష్టికి వచ్చినవి కొన్ని ఉన్నాయి. ఎప్పుడో పాత తేదీతో, బోగస్ ORCలతో, కొంతమంది, కొన్ని ప్రాంతాల్లో, నేనిప్పుడు అఫీషియల్‌గా అనౌన్స్ చేయలేను గాని, సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా ఇదే సభలో మీ ముందు పెడతాను. ఆ కారణం చేత కొన్ని ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో ఉంటే ఉండొచ్చు, స్పెసిఫిక్ కేసులు,ఏదన్నా జెన్యూన్ ఉన్నవి ఉంటే, మా దృష్టికి వస్తే,ఏ భేషజాలు లేకుండా, అది ఏ రాజకీయ పార్టీ అయినా, ఒక రెవెన్యూ మంత్రిగా అధికారులను ఆదేశించి వాటన్నిటిని క్లియర్ చేయడం జరుగుద్ది.

ఇక శంకరన్న చెప్పినట్లు ఈ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమే అవుతున్నది. నిన్న కూడానేను చెప్పాను. మళ్లీ అదే తిప్పి తిప్పి చెప్పి, టైం కిల్ చేయడం బాగుండదు. మళ్లీ క్వుల్ ఆఫ్ అవర్స్ తరువాత దాని మీద డిబేట్ ఉంది. అందులో మీరు చెప్పే వాటికి ఆన్సర్ చేస్తాను, ఇప్పటికే ఇది రెండో కొశ్చెను. గంటన్నర టైం అయింది. గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- కొశ్చెన్ నెం. 546.

గిరిజన మరియు అటవీ శాఖ అధికారుల మధ్య భూ వివాదాలు

ప్రశ్న నెం.546(33)

శ్రీ కె. మదన్ మోహన్‌రావు:-గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని గిరిజన ప్రజలు, అటవీ శాఖ అధికారుల మధ్య తరచుగా వివాదాస్పదంగా ఉన్న అటవీ భూములతో సరిహద్దులను పంచుకుంటున్న వ్యవసాయ భూముల సమస్యకు సంబంధించి ఏదైనా సర్వేను నిర్వహించి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందా.

ఆ)అయితే, ఆ వివరాలేమిటి.

ఇ) ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి?

రెవెన్యూ శాఖ మంత్రి(శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి):- (అ) సర్వే కోసం ఎటువంటి ప్రతిపాదన లేదు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. మదన్ మోహన్ రావు:- అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు మీకు ముందుగా ధన్యవాదాలు. సార్, ఈ కొశ్చెన్ between Revenue Department and Forest Department Sir. ఇక్కడ అటవీ శాఖ మంత్రిగారు కూడా ఉన్నారు. రెవెన్యూ మంత్రిగారు కూడా ఉన్నారు. ఇది overall మొత్తం State issue. ఫారెస్టు మరియు రెవెన్యూ అటాచ్ అయి ఉన్న నియోజక వర్గాలు చాలా ఉన్నాయి. రెవెన్యూకి, ఫారెస్ట్‌కి మధ్యన differences వలన చాలామంది రైతులు, చాలామంది ఎస్టీలు, ఆదివాసీలు, లంబాడీలు ఇబ్బంది పడుతున్నారు సార్. అయితే ప్రత్యేకంగా నా నియోజక వర్గం ఎల్లారెడ్డి గురించి చాలామంది ఇక్కడ ఫారెస్టు ఉంది సార్, అంటూ తమ సమస్యలు నా దృష్టికి తీసుకువస్తున్నారు. కొన్ని ఉదాహరణలు ఇస్తాను. ఎందుకంటే ఈ సమస్యను ఫారెస్టు మంత్రిగారు మరియు రెవెన్యూ మంత్రిగారు కలిసి చర్చించుకుని,రిసాల్వ్ చేయాలని కోరుతున్నాను. ఎల్లారెడ్డి నియోజక వర్గంలో రాజంపేట మండలం ఉంది సార్. ఇంతకుముందు 30 సంవత్సరాల క్రింద అటవీ భూముల సరిహద్దులని అనుకుని ఉన్న వ్యవసాయ భూముల్లో బీసీ సామాజిక వర్గం ప్రజలు వ్యవసాయం చేసుకుంటున్నారు. వారికి ROFR పట్టాలు జారీ చేయడం జరిగింది. కాని ఇన్నేళ్లుగా వారిని అటవీ శాఖ అధికారులు

ఇబ్బందిపెడుతున్నారు సార్. వాళ్లను ఖాళీ చెయ్యమని చెబుతున్నారు. 30 సంవత్సరాల నుండి వాళ్లు కల్టివేట్ చేసుకుంటున్నారు.

రెండో అంశం సార్. అక్కడే రాజంపేట మండలంలో ROFR క్రింద కొందరు గిరిజన రైతులని కూడా అటవీ శాఖ వాళ్లు ఇబ్బంది పెడుతున్నారు. అలాగే నాయుడుపేట మండలంలో లింగంపల్లి, తాండూరు గ్రామాల్లో 600 ఎకరాలు. ఇంతకుముందు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో LRUP, అంటే Land Records Updation Programme చేపట్టారు. దానికి ముందు వరకు పాస్‌బుక్కులు ఉన్నాయి. అయితే ఈ LRUP Programme తరువాత కొత్త పాస్ పుస్తకాలు రావలసి ఉంది.

11.30 ఉ. కొత్త పాసుబుక్కులివ్వాలి కానీ ఇవ్వడం లేదు. అక్కడ 600 ఎకరాలలో చాలా పేద కుటుంబాలు, చిన్న చిన్న రైతులు, సన్నకారు రైతులు, పేద రైతులున్నారు. వారికి ఇప్పుడు పాస్‌బుక్కులు రాలేదు. ఇది చాలా సమస్యగా ఉందని కలెక్టర్ గారి దగ్గరకు వెళ్లడం జరిగింది. వారికి రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ రావడం లేదు. వారికి పాస్‌బుక్కులివ్వాలని వ్యవసాయ శాఖ వారిని అడిగితే అటవీ శాఖ వారు ఇబ్బంది పెడుతున్నందున ఇవ్వడం లేదని తెలిపారు. మరొక గ్రామంలోని సర్వే నెం. 627 గౌరారం గాంధార్ మండలంలో 370 ఎకరాలలో కూడా LRUP సమస్యే ఉంది. ఇక్కడ లింగంపేట మండలంలో లక్ష్మి అనే మహిళ మొన్న సూసైడ్ చేసుకుబోతే ఆపాము. అది కూడా RoFR క్రింద పట్టాపుస్తకాలకు సంబంధించినదే. నా నియోజకవర్గంలోని ఎక్కపల్లి తండా, లింగుపల్లి పేట వంటి వాటి సమస్యలు గురించి చెప్పుకుంటూ పోతుంటే చాలా సమస్యలున్నాయి అధ్యక్షా. అక్కడ మా కొలీగ్, మా భూపాల్‌పల్లి ఎమ్మెల్యే గారు కూడా అదే చెబుతున్నారు. వారికి కూడా ఫారెస్ట్, రెవెన్యూ సమస్యలున్నాయి. ఇక్కడ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారు కూడా ఉన్నారు. ఈ సమస్య అందరికీ సంబంధించినది. పొద్దున లేస్తే ఎమ్మెల్యేలుగా అక్కడికి వెళ్లి మేము రెవెన్యూ అధికారులతో మాట్లాడితే అది అటవీ శాఖ వారిది అంటారు. ఫారెస్ట్ వారికి ఫోన్ చేస్తే వీరిది అంటారు. ప్రత్యేకించి మా కామారెడ్డిలో ఫారెస్ట్ వారు న్యూసెన్స్ చేస్తున్నారు. ఎందుకంటే వీరికి పట్టాపాస్‌బుక్కులిచ్చారు. ఎందుకిచ్చారు సార్, దేని గురించి ఇచ్చారు? పేదవారికి భూమిని ఎందుకు ఇస్తారు సార్? పని చేసుకోవడానికే కదా ఇచ్చేది. వ్యవసాయం చేసుకొని బ్రతకడానికే కదా ఇచ్చేది. బోరు వెయ్యవద్దు, ట్రాక్టర్ నడపవద్దు అంటే ఎలా సార్? నా నియోజకవర్గం పూర్తిగా రూరల్ ప్రాంతానికి చెందింది. 98 శాతం పూర్తిగా వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తారు. వారికి అది తప్ప ఇంక ఏమీ లేదు. సూసైడ్స్ చేసుకుంటున్నారని ఎన్నిసార్లు మాట్లాడినా ఫారెస్ట్ శాఖ వారు ఏం చేయడం లేదు. దీనికి పరిష్కారంగా ఇది ముఖ్యమైన అంశం కాబట్టి, మేము ఈ సభద్వారా ఎమ్మెల్యేలను, ముఖ్యమంత్రిగారిని, రెవెన్యూ మంత్రిగారిని, ఫారెస్ట్ శాఖ మంత్రిగారిని కూడా కలిసి రిక్వెస్ట్ చేస్తున్నాము. ఈ సమస్య 20,30 సంవత్సరాల నుండి నడుస్తున్నది. దీనికి సొల్యూషన్ రావాలంటే.., ఎందుకంటే బోరు వేసుకోనిది వారు బ్రతకలేరు. ప్రత్యేకించి నా నియోజకవర్గంలో ఇరిగేషన్ వసతులు లేవు. బోరు లేనిది బ్రతకలేరు. గత ప్రభుత్వంలో పట్టాలిచ్చారు కానీ పాస్‌బుక్కులివ్వలేదు. చట్టం చేయలేదు. బోరు వేసుకోవద్దు అంటారు. బోరు వేసుకోనిది ఎందుకు సార్ అది? వ్యవసాయం చేయని భూమిని ఏం చేసుకుంటారు. గిరిజనులు, లంబాడీలు చిన్న ఇల్లు కట్టుకుంటామంటే కూడా కట్టుకోనివ్వడం లేదు. మా దగ్గర కాయితు లంబాడీలున్నారు. వారు బీసీ వర్గానికి చెందుతారు. వారు కూడా 30,40 సంవత్సరాల నుండి వారు సమస్యలను తీసుకొస్తున్నారు. నేను అడిగేదేమంటే, ROFR క్రింద ఇచ్చిన భూములకు రెవెన్యూ మరియు అటవీ శాఖ అధికారులు కలిసి పూర్తి సర్వే చేస్తేనే గానీ దీనికి పరిష్కారం రాదు సార్. దీనిలో పార్ట్స్ వైజ్‌గా, పీసెస్ వైజ్‌గా జరుగుతున్నాయి. ఈ సమస్య పోవాలంటే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అని చెబుతున్నాము పేదలకు న్యాయం జరగాలంటే....., నేను పూర్తిగా పేద ప్రజల గురించి మాట్లాడుతున్నాను. వంద శాతం ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల దగ్గర గిరిజనులు ఎక్కడ ఉంటారో వారు కొన్ని ఇండ్లు కట్టుకున్నారు. ఆ ఇండ్లను కూడా ఆపడం జరిగింది. I am requesting the Hon'ble Speaker, before I conclude, please instruct that this survey has to

be completed. I don't know what is the technicality for issuing the G.O. I am an MLA Sir. On behalf of the Government I am requesting you Sir. దీనిని సర్వే చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతూ, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ నేనావత్ బాలూ నాయక్:- ధన్యవాదాలు అధ్యక్షా. అటవీ శాఖ అధికారులు మరియు రెవెన్యూ శాఖ అధికారులకు సంబంధించి భూముల విషయంలో అనేక సమస్యలున్నాయి. ఇంతకు ముందు శాసన సభ్యులు మదన్ మోహన్ రావు గారు చెప్పినట్లు, దాదాపు 40,50 సంవత్సరాల నుండి తండాలలో మంచినీటి సమస్యతో జీవిస్తున్న ప్రాంతంలో అటవీ అధికారులు బోరు కూడా వేయనీయడం లేదు. దానికి నేను ప్రత్యక్ష సాక్షిని అధ్యక్షా. మా దగ్గర కంబాలపల్లి తండాలో బోరు వేయనీయకపోతే వారి పట్టా ల్యాండ్ నుండి మూడు కిలోమీటర్ల దూరంలో వేసుకోవలసి వచ్చింది. అదే విధంగా ఒకరైతు 60,70 సంవత్సరాల నుండి సాగుచేసుకున్న భూమిని అది మాది అని ఫారెస్ట్‌వాళ్లు రానివ్వడం లేదు. అదే విధంగా ఫారెస్ట్ వాళ్లు తీసేసిన భూమి ఎక్కడ ఉందో కూడా వాళ్లకి చూపించడం లేదు. ఎందుకంటే మనం ROFR పట్టాలిచ్చాము. పట్టాలు కలిగిన రైతులను కూడా ఈరోజు ఫారెస్ట్ అధికారులు చాలా ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉంది. నా నియోజకవర్గంలో కంబాలపల్లి, పాగిళ్ల, నల్లచెరువుల, చిత్యాల, నల్లగట్టు, నంబాపురం వంటి గ్రామాలలో ఫారెస్ట్ అధికారులతో అనేక సమస్యలున్నాయి. తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి, అటవీ శాఖ మంత్రిగారికి, రెవెన్యూ మంత్రిగారికి ఈ అటవీ సమస్యను పరిష్కరించకపోతే అక్కడున్న లంబాడీలకు కనీసం బోర్లు వేసుకునే పరిస్థితి ఉండదని తెలియజేస్తున్నాను. ఈ సమస్య గత 60,70 సంవత్సరాలుగా అక్కడ జీవించి పట్టాభూములున్న వారిని అక్కడికి రానీయ్యకుండా ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. కావున ఈ సమస్యను పరిష్కరించాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని, అటవీ శాఖ మంత్రిగారిని, రెవెన్యూ మంత్రిగారిని తమరి ద్వారా ఈ సభ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. పాల్వాయి హరీష్ బాబు:- రెవెన్యూ శాఖ మధ్యలో ఉన్న వివాదాస్పద భూముల విషయానికి సంబంధించిన ప్రశ్నకు అనుబంధంగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన అధ్యక్షులవారికి ధన్యవాదాలు. సిర్పూర్ నియోజకవర్గం, పెంచికల్ పేట మండలం, కొండపల్లి గ్రామంలోని 119 సర్వే నెంబర్‌లో మా తల్లిగారు పాల్వాయి రాజ్యలక్ష్మిగారు ఎమ్మెల్యేగా 2002-2004 మధ్యలో 2000 ఎకరాల అసైన్డ్ భూములకు పట్టాలిచ్చాము అధ్యక్షా. పూర్తిగా అసైన్డ్ భూమి ఎక్కడా వివాదమే లేదు. 2014 వరకు వారికి ఎటువంటి ।కు చింతా లేదు. ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వారి వెంట పడ్డారు. నానాయాగీ చేసి, ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టారు. ఫారెస్ట్ ల్యాండ్ అని వారికి కొత్తగా పట్టా లొచ్చాయి. అన్ని హక్కులున్నాయి వారికి. పూర్తిగా వారిని ఇబ్బంది పెట్టి చెట్లు నాటే కార్యక్రమం చేశారు. మేము 2001లో పెద్ద ఎత్తున నిరసనకు దిగాము. అక్కడ నిరాహార దీక్ష చేశాము. 10 రోజులు నిరాహార దీక్ష చేస్తే మమ్మల్ని బలవంతంగాలాక్కుపోయి నాతోపాటు 60 మంది రైతులనుకూడా 40రోజులు రిమాండ్ చేశారు. ఈరోజు ఎంత దారుణమంటే ఒక్కటే రోజు ఒకే సమయంలో రెండుపోలీస్ స్టేషన్స్‌లో నా మీద అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారు. ఎంత దారుణమంటే ఈ పోడు భూముల శాపనార్థాలు తగిలి వీళ్లు పదవీచ్యుతులైయ్యారు. ఆదిలాబాద్ నుండి కొత్తగూడెం వరకు పోడు రైతులు ఎక్కడెక్కడ ఉన్నారో ఆ ప్రాంతాలో వీరికి ఓట్లు రాలేదు, సీట్లు రాలేదు. ఎందుకంటే పోడు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు సభలోనే ఉన్నారు. పోడురైతుల మీద వేలాది కేసులు పెట్టారు. దయచేసి పోడు రైతుల మీద పెట్టిన అక్రమ కేసులన్నింటిని విత్‌డ్రా చేసుకొని వారికి స్వాంతన చేకూర్చవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వివాదాస్పద భూముల సమస్యలను పరిష్కరించడానికి శక్తి వంచన లేకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు రావాలని, ఇప్పుడు కూడా ఫారెస్ట్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. చాలామంది రైతుల్ని ఇబ్బంది పెడుతున్నారు. కాబట్టి, అటవీ శాఖా మంత్రివర్యులు కూడా

ఫ్లోర్‌లోనే ఉన్నందున అత్యుత్సాహం ప్రదర్శించే అధికారులను కట్టడి చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

డా. కవ్వంపల్లి సత్యనారాయణ:- నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. చాలా విషయాలు మాట్లాడాల్సింది ఉన్నందున నిన్నటి నుండి అడుగుతూ ఉంటే ఇప్పుడు ఇచ్చినారు. నిన్న ఒక గంట ఇరవై నిమిషాలు మన రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రులు సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చారు. 1973లో దళితులకు అసైన్డ్ ల్యాండ్స్ ఇచ్చారు. ఆ దళితుల భూములను వీళ్లు రకరకాల పేర్లతో హరితహారం, క్రీడా ప్రాంగణాలు, స్మశాన వాటికలు వంటి వాటికి తీసుకోవడం జరిగింది. వాటి గురించి చెప్పలేదు. వాటిని తిరిగి ఇచ్చేయాలని కోరుతున్నాము. 1958లో మా మానకొండూరు నియోజకవర్గంలో గన్నేరువరం మండలంలో చొక్కారావు పల్లి గ్రామం ఉన్నది. 1958 నుండి వారికి 163 ఎకరాలకు పట్టాభూములున్నాయి. వాటిని మొన్న ధరణీని తీసుకొచ్చిన తరువాత అందులో ప్రొహిబిటెడ్ ల్యాండ్ క్రింద పడేశారు. నేను, అప్పుడున్న సిసిఎల్ఏ కమీషనర్ గారికి, అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులకు చాలా మందికి చెప్పినప్పటికీ పెడచెవిన పెట్టడం జరిగింది. నేను ఎన్నికైన తరువాత ప్రిన్సిపల్ సెక్రటరీ గారి దగ్గరికి మళ్లీ వెళ్లి చెప్పడం జరిగింది. రెవెన్యూ మంత్రిగారికి నేను విజ్ఞప్తి చేసేదేమంటే ఆయన సుదీర్ఘకాలం రెవెన్యూ సెక్రటరీగా ఉన్నారు, సిసిఎల్ఏ కమిషనర్‌గా ఉన్నారు. నేను మా కలెక్టర్ దగ్గరికి వెళ్లి ఈ భూముల విషయంలో ఏం చేద్దామని అని అడిగినప్పుడు, ఆమె ఒక లెటర్ ఇచ్చి మీరు సిసిఎల్ఏ దగ్గరికే వెళ్లాలని చెప్పారు. అది163 ఎకరాల పట్టా భూమి అని ఆమె క్లియర్ కట్‌గా ఇచ్చారు.

11.40 ఉ. ఆమె క్లియర్ కట్‌గా పట్టా భూమి అని ఒక లెటర్ ఇచ్చారు. ఇది 1958వ సంవత్సరం నుండి ఉన్నది. 163 ఎకరాల భూమి రైతులదేనని ఎన్ని సార్లు చెప్పినా కూడా వినే నాథుడు లేడు. ఏ విధంగానైతే ఈ రోజు పోడు భూముల గురించి శాపం తగిలిందో, మా గ్రామాల్లో ఎవరికైతే 1973లో వందల ఎకరాల అసైన్డ్ ల్యాండ్‌లకు పట్టాలిచ్చారో వాటన్నింటిని హరితహారం పేరిట అదే విధంగా క్రీడా ప్రాంగణాల పేరిట, స్మశాన వాటికల పేరిట దళితులకు భూమి లేకుండా పట్టాలిచ్చిన ల్యాండ్‌లను గుంజుకున్నారు. దయచేసి ఆలోచించి ఈ ల్యాండ్లను తిరిగి ఇవ్వాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. చొక్కారావుపల్లిలో మా కలెక్టర్ గారు ఒక రిపోర్టు ఇచ్చారు. ఇది మీరందరు కూడా వినాలి. Survey No.873 of Chokkaraopally hamlet of Ganneruvaram Revenue Village and Mandal is recorded as…. On verification of pahanis for the year 1958-59, 1974-75, 1983-84, 1992-93 in Survey No. 873 the total extent is Ac.163.39 Guntas and classified as Ac.157.23 Guntas as Patta and Ac.626.16 Guntas as Banjar. దయచేసి మా మంత్రి గారికి మీ ద్వారా తెలియజేసేదేమంటే, అప్పుడున్న కమిషనర్ గారు, ఇప్పుడున్న రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ గారు సుదీర్ఘకాలం ఆయన అనుభవాన్ని అంతా రంగరించి అప్పుడు ధరణీ పోర్టల్‌ను చేశారు. మా కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన కొత్త ఆర్ అండ్ ఆర్ చట్టం భూమాతను కూడా దయచేసి ధరణీ లాగా కాకుండా సమస్యను పరిష్కరించాలని తమ ద్వారా కోరుతున్నాను. థాంక్యూ సార్.

డా. భూక్యా మురళీనాయక్:- ధన్యవాదాలు అధ్యక్షా. మహబూబాబాద్ నియోజకవర్గం గూడూరు మండలంలోని మట్టెవాడ, నెలవంచ, కొంగరగిద్ద ఈ 3 గ్రామాలు ఏజెన్సీ ప్రాంతాలు. అక్కడ గత 40 సంవత్సరాలుగా పోడు భూముల్ని చదును చేసుకొని సాగు చేసుకునే ఆదివాసి గిరిజన బిడ్డలు ఉన్నారు. వారి పొలాలకు కరెంట్ సప్లై లేక ఇబ్బంది ఏర్పడుతోందని, కరెంట్ డిపార్ట్‌మెంట్‌కు పవర్ కావాలని వారు దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది. కరెంటు డిపార్ట్‌మెంట్ వారు పవర్ సప్లై కోసం శాంక్షన్ చేయడం లేదు. అయితే గత 4 సంవత్సరాలుగా అటవీ శాఖ వారు అక్కడున్న రేంజర్ మరియు డీఎఫ్ఓ వారిద్దరూ మీరు పర్వే షాపులో గనుక దీనిని అప్‌లోడ్ చేయగలిగితే, మీకు కరెంట్ సప్లై చేస్తామని అంటున్నారు. అక్కడున్న కరెంట్ డిపార్ట్‌మెంట్ ఏడీ గారిని, డీఈ గారిని అడుగుతుంటే, పర్వే షాపు గురించి మాకు అంతగా

తెలియదని అంటున్నారు. ఇదే విధంగా నేను ఎమ్మెల్యేగా ఎన్నికై ఏడాది దాటుతోంది. ఎన్నికైన నెల నుండి వారి వెంట పడుతున్నాను. ఈ రోజు వరకు వారు పర్వేష్‌పులో అప్‌లోడ్ చేయలేదు. మీరు పర్వేష్‌పులో అప్‌లోడ్ చేయిస్తే, వారం పదిరోజుల్లో కరెంట్ సప్లై చేస్తామంటున్నారు. కాని, అక్కడున్న ఫారెస్ట్ అధికారులు పర్మిషన్ ఇవ్వడం లేదు. కరెంట్ డిపార్ట్‌మెంట్ వారు పర్వేష్‌పులో అప్‌లోడ్ చేయలేకపోతున్నారు. ఇప్పటికీ గూడూరు మండలం మొత్తం ఏజెన్సీ ప్రాంతంగా ఉంది. అక్కడున్న మట్టెవాడ, కొంగరగిద్ద, నెలవంచ గ్రామాల వారు చేస్తున్న వ్యవసాయానికి కరెంట్ సప్లై లేకపోవడం చాలా బాధకరమైన విషయమని తమ ద్వారా తెలుపుతున్నాను. గౌరవ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులకు, కరెంట్ డిపార్ట్‌మెంట్ అధికారులకు పర్వేష్‌పులో అప్‌లోడ్ చేసి, వెంటనే వారికి పవర్ సప్లై ఇవ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, నిన్న నారాయణపురం గురించి గౌరవ రెవెన్యూ శాఖామాత్యులు మాట్లాడటం జరిగింది. అక్కడ గౌరవ ముఖ్యమంత్రి సలహాదారుడు వేమ్ నరేందర్ రెడ్డి గారు, మా జిల్లాలో ఉన్న కాంగ్రెస్ అధికారులందరం 2022లో నారాయణపురం గ్రామంలో పెద్ద మీటింగ్ పెట్టి అక్కడున్న రైతుల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. అయితే అప్పుడున్న మాజీ సర్పంచ్‌ను, ఎంపిటీసీలను సకాలంలో రెవెన్యూ శాఖ నుండి వన్-బి రికార్డులు తీసుకున్నారు. కానీ, దానికున్న సలహాలు సూచనలు అక్కడున్న ఎమ్మార్వో ఆఫీసులో ఇవ్వకపోవడం వల్లనే ఆలస్యం అయ్యిందని గ్రామస్థులు చెబుతున్నారు. అందుకే నారాయణపురంలో ఉన్నటువంటి ఆరు సర్వేనంబర్లను సరిదిద్ది వెంటనే, అక్కడున్న మన పట్టా కాలంలో అడవీ అని ఉన్న దానిని తీసేసి గ్రామస్థుల పేరు వచ్చే విధంగా చేయాలని తమ ద్వారా కోరుకుంటున్నాను.

అదే విధంగా, గత 5 దశాబ్దాలుగా సీతానగరం గ్రామంలో కాస్తు మరియు పట్టేదారి కాలంలో అబ్దుల్ అజీజ్ అనే ఒక నిజామ్‌కు సంబంధించిన పేరే వస్తుంది. గూడూరు మండలం సీతానగరంలో కూడా ఇదే 1360 ఎకరాలకు సంబంధించి ఒక సమస్య కూడా ఉంది. వెంటనే ఆ సమస్యను పరిష్కరించి ఆ రైతులకు పట్టాలివ్వాల్సిందిగా మీ ద్వారా గౌరవ రెవెన్యూ శాఖామాత్యులను కోరుకుంటున్నాను. నాకు మాట్లాడేందుకు గొప్ప అవకాశం కల్పించినందుకు మీకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ జానంపల్లి అనిరుధ్‌రెడ్డి:- అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. నా నియోజకవర్గం జడ్చర్లలోని నవాబ్‌పేట్ మండలంలో ఫతేపూర్ మైసమ్మ టెంపుల్ అడవీ ప్రాంతంలో ఉన్నందున డెవలప్‌మెంట్ చేసుకోలేకపోతున్నాము. అయితే, ఈ ల్యాండ్స్ స్వాపింగ్ కోసం డిఎఫ్ఓ గారు ప్రపోజల్ పంపించారు. అదే విధంగా కలెక్టర్ గారు కూడా ఐదెకరాల ల్యాండ్ వేరే దగ్గర ఇచ్చి ఈ ల్యాండ్ దీనికి అలాట్ చేయాలని ప్రపోజల్ పంపిచడం జరిగి త్వరలోనే ల్యాండ్స్ స్వాప్ చేసి అలాట్ చేస్తే అక్కడ అభివృద్ధి పనులు చేసుకోగలుగతామని, ల్యాండ్ అలాట్ చేయాలని కూడాఉంది. దేవాదాయ శాఖ మంత్రి గారికి, రెవెన్యూ మినిస్టర్ గారికి రిక్వెస్ట్ చేస్తున్నాను. నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మరొక్కసారి ధన్యవాదాలు.

శ్రీ తూడి మేఘా రెడ్డి:- అధ్యక్షా, ధన్యవాదాలు. వనపర్తి నియోజకవర్గంలో ఫారెస్ట్‌కు సంబంధించి 3, 4 ఇష్యూస్ ఉన్నాయి. గతసారి వనపర్తిలో బైపాస్ రోడ్డు కోసం ఫార్మేషన్ రోడ్డు చేసి ఉన్నారు. మళ్ళీ రోడ్డును కంటిన్యూ చేయాలంటే, దానిలో ఫారెస్ట్ అధికారులు సర్వే చేయకుండా పెండింగ్ పెడుతున్నారు. దీనిపై గౌరవ మంత్రి గారు ఎంక్వైరీ చేసి, సర్వే చేయించి ఫారెస్ట్‌కు క్లియరెన్స్ ఇవ్వాలని కోరుతున్నాను. దీనితోపాటు ఖాన్ చెరువు కెనాల్‌లో ఒక 600 మీటర్లు ఫారెస్ట్ ల్యాండ్ ఉంది. అది కూడా ఫారెస్ట్ అధికారులు లాక్కున్నారు. దానికి ఆల్టర్‌నేట్ ల్యాండ్ కూడా ఇచ్చారు. అది కూడా త్వరగా క్లియర్ చేసినట్లైతే, 8 వేల ఎకరాలకు కొత్త ఆయకట్టుకు పోతుంది. కెనాల్ ఆగిపోయింది. దీనితో పాటు ఖాసీంనగర్ రోడ్డు చిన్న ఫారెస్ట్‌కు వంద మీటర్లలో ఉందని ఒక బ్రిడ్జ్ ఆపివేశారు. రోడ్డు కూడా ఆగిపోయింది. ఫారెస్ట్ మినిస్టర్ గారు దీనిని పరిశీలించాల్సిందిగా కోరుతూ, దానితోపాటు వనపర్తిలోని నాగవరం, శ్రీనివాసపూర్‌లో స్మశాన వాటిక కోసం

రెవెన్యూ అధికారులు ల్యాండ్ ఇస్తే, ఫారెస్ట్ అధికారులు మాది అని.., ఆ స్మశాన వాటిక కూడా యూజ్‌లో లేదు. వీటిని పరిశీలించాలని తమ ద్వారా ఫారెస్ట్ మినిస్టర్ గారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. మనోహర్ రెడ్డి:- అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు. అటవీ శాఖామాత్యులను కోరేదేమంటే, ఇంతకు ముందే తెలియజేయడం జరిగింది. తాండూరు నియోజకవర్గంలో బషీరాబాద్ మండలంలో మరియు నీళ్ళపల్లి జలాల్‌పూర్ మండలంలో మన తెలంగాణ, కర్ణాటక సరిహద్దులో చాలా ఇబ్బంది వస్తుంది. ప్రతి సంవత్సరం పంటల వేసుకునే సమయంలో అక్కడున్న గిరిజనులు విత్తనాలు వేస్తున్నారు. వారు విత్తనాలు వేసిన తరువాత కర్ణాటక రైతులు వచ్చి పంటను చెడగొట్టడం జరుగుతోంది. ఈ విధంగా చేయడం వల్ల పోలీసు కేసులవుతున్నాయి. గతంలో ఒకసారి మంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళ్ళడం జరిగింది. మంత్రి గారు అధికారులతో రెవ్యూ పెట్టి మాట్లాడినప్పటికీ, ఆ సమస్య పరిష్కారం కాలేదని, దయచేసి తమ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఈ సమస్యలను సర్వే చేయించి మన తెలంగాణకు ఎంత వస్తుందో, కర్ణాటకకు ఎంత వస్తుందో క్లియర్ చేయాలని కోరుతున్నాను. అలాగే వికారాబాద్‌లోని పులుసు మామిడి, నాగసముద్రం, మదనపల్లి వంటి చాలా గ్రామాల్లో ఫారెస్ట్ ఇష్యూలు ఉన్నాయి. వీటన్నింటిని పరిష్కరించవలసిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతూ, రోడ్ల విషయానికి వస్తే ఇనుగుర్తి నుండి తట్టెపల్లి వరకు ఇదివరకే మంజూరై ఉన్నాయి. ఫారెస్ట్ సమస్య వల్ల కొద్దిగా.... (మైక్ కట్ చేయడం జరిగింది)

శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:- అధ్యక్షా, తమరి ద్వారా సుమారు 8 మంది సభ్యులు రెవెన్యూ, ఫారెస్ట్ బార్డర్ డిమార్కేషన్ చేసే దానిలో, అదే విధంగా పోడు భూముల పట్టాలిచ్చిన దానిలో ఫారెస్ట్ వాళ్ళు ఇన్వాల్వ్‌మెంట్ అవుతున్నారనే సమస్య గురించి, అదే విధంగా కొన్ని మేఘా రెడ్డి, మనోహర్ రెడ్డి గారు, మదన్‌మోహన్ రెడ్డి గారు, బాలు నాయక్ గారు, పాల్వాయి హరీష్ గారు, కవ్వంపల్లి సత్యనారాయణ గారు, మురళీనాయక్ గారు, అనిరుద్ రెడ్డి గారు, వీరు అడిగిన వాటిలో ఎక్కువ రెవెన్యూ ఫారెస్ట్ బార్డర్‌కు సంబంధించిన అంశాలు గెట్టు ఫారెస్ట్ వారు రెవెన్యూలో చూపిస్తుంటారు, రెవెన్యూ వాళ్ళు ఫారెస్ట్‌లో చూపిస్తున్న మాట నిజం. ఇది ప్రతి జిల్లాలో, అనేక అడవి ప్రాంతాల్లో ఈ సమస్య వస్తున్న మాట వాస్తవం. ఇప్పుడు 8 మంది సభ్యులు అడిగారు. ఇక్కడున్న వాటిలో సుమారు రాష్ట్రంలో 30 నుండి 35 నియోజకవర్గాల్లో ఇటువంటి సమస్య ఉన్న మాట నిజం. ఈ మధ్య గౌరవ శాసన సభ్యులు సాంబశివ రావు గారి కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ మండలంలో రేగళ్ళ అనే గ్రామంలో కూడా ఇదే సమస్య ఉంది. ఎప్పుడో తరతరాల నుండి గిరిజనులు, గిరిజనేతరులు ఆ భూమిని సాగు చేస్తున్నారు. ఆ భూమి పట్టా భూమని వీళ్ల క్లెయిమ్ చేస్తున్నారు. వెనక ఉన్న భూమి అక్కడొక దొరలది. ఇది మాది అని ఎప్పుడు పంట వేసుకున్న వచ్చి ఆ పంటను డిస్టర్బ్ చేయడం, ఆ పంట వేసుకునే సమయంలో గొడవ చేయడం జరుగుతుంది.

11.50 ఉ. గౌరవ సాంబశివరావు గారు మరియు స్థానిక రైతులందరూ నేను రెవెన్యూ మంత్రి అయిన తరువాత ఈ బాధను వెళ్ళబుచ్చుకోవడం జరిగింది. ప్రత్యక్షంగా కలెక్టర్ గారికి ఆదేశిస్తే సుమారు 426 ఎకరాలు భూమి, అది ఫారెస్ట్ ల్యాండ్ కాదని, అది ప్రభుత్వ భూమని అంటే ఆనాడు అది దొరల భూమే, దాన్ని మనం ఇవ్వచ్చని ఫైనల్‌గా మనం తేల్చడం జరిగింది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా అనేక రెవెన్యూ గ్రామాల్లో గౌరవ సభ్యులు చెప్పింది చాలా పాయింట్ మీదగా నోట్ చేసుకున్నాను. తప్పకుండా ఏ శాసన సభ్యులైతే బౌండరీలోని ఏ విలేజెస్‌లో అయితే డిస్ప్యూట్స్ ఉన్నాయో మీ లెటర్ హెడ్ మీద ఇచ్చినట్లైతే తప్పకుండా దాన్ని..., గౌరవ ముఖ్యమంత్రి గారితో కూడా గతంలో నేను, సురేఖక్క ఇద్దరం కూర్చొని చర్చించాం, వారు సూచించారు. ఇటువంటి సమస్య నా జిల్లాలో, నా నియోజకవర్గంలో కూడా ఉన్నది. తప్పకుండా దీన్ని పరిష్కరించాలని సూచించడం జరిగింది. రాబోయే రోజుల్లో..., ఇక్కడ ఇంకొక సమస్య కూడా ఉన్నది అధ్యక్షా. ముఖ్యమంత్రి గారు కూడా నాకు క్లియర్‌గా చెప్పారు. రాష్ట్రంలో యధార్థంగా 890 మంది సర్వేయర్లు ఉండాలి. ఇందిరమ్మ రాజ్యం ఏర్పడే

నాటికి 242 మంది సర్వేయర్లు ఉన్నారు. అన్ని మండలాల్లో సర్వేయర్లు షార్ట్‌ఫాల్ ఉన్న మాట నిజం. దీని మీద ఈ రాష్ట్రంలో వెంటనే, వీలైనంత తొందరలో ఒక వెయ్యి మంది సర్వేయర్లనైతే మనం ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరమున్నదని గౌరవ ముఖ్యమంత్రి గారు సూచించారు. రాబోయే రెండు మూడు నెలలలోపు ఈ సర్వేయర్లను ఫిల్ చేస్తే ఏవైతే ఈ బౌండరీ ఇష్యూలు ఉన్నాయో సహచర శాసన సభ్యులు చెప్పినట్లుగా మండలాల సైజ్‌ను బట్టి ఒక సర్వేయరా లేదా ఇద్దరు సర్వేయర్లను అపాయింట్ చేసి తప్పకుండా న్యాయంగా అడిగే.., అంటే గ్రామాల్లో సమస్య కూడా అంతే ఉన్నది. ఎప్పుడైతే ఆవిట పడుతుందో అప్పుడు ఫారెస్ట్ వాళ్ళు వచ్చి వీళ్ళు వేసిన పంటను దున్నేస్తారు. పోడు భూముల పట్టాలున్నా కూడా నీ పోడు భూమి ఇక్కడ లేదు, అక్కడెక్కడో ఉందని అంటాడు. సమస్య ఉన్న మాట నిజం. తప్పకుండా ఈ భూ భారతి చట్టం, అదే రకంగా 2024లో ఏదైతే చట్టం కాబోతుందో తమరి సమక్షంలో ఈ చట్టంతో పాటు, డిస్ప్యూట్ ల్యాండ్ బౌండరీస్‌ను ఫిక్స్ చేయడంతోబాటు, సభ్యులు మనోహర్ రెడ్డి గారు చెప్పినట్లు అంతర్రాష్ట్ర డిస్ప్యూట్స్ కూడా ఉన్నవి. ప్రత్యక్షంగా ఆ బార్డర్‌లోని గ్రామాలకు వెళ్ళినప్పుడు కర్ణాటక బార్డరు ప్రాబ్లమ్ ఉన్న మాట నిజం. అది గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి కూడా తీసుకువెళ్తే వెంటనే అక్కడి సిఎస్‌తో మాట్లాడారు. ఆ సమస్య మీద కూడా పరిష్కార మార్గంగా అక్కడి వాళ్ళు కూడా పాజిటివ్‌గా ఉన్నారు. స్టేట్ బార్డరు డిమార్కేషన్ చేసే విషయంలో కూడా గతంలో విస్మరించినా, ఈ ప్రభుత్వం ఈ సమస్యలన్నింటినీ శ్రద్ధతో ప్రజల కష్టాలు పడకుండా ఉండే విధంగా ఈ ఇందిరమ్మ ప్రభుత్వంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సభలో ఉన్న సభ్యులందరికి తమరి ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

LAQ No.381 (34)

PROBLEMS OF RATION DEALERS

Sri Vemula Veeresham:- Will the Minister for Irrigation & Command Area Development, Food and Civil Supplies be pleased to state:

a) The number of Ration Shops existing in the State;

b) The commission being paid to those dealers;

c) Whether it is a fact that these Ration Shop dealers are requesting to enhance their commission and also to pay month –wise salaries to them;

d) If so, the measures to be taken by the Government in this regard?

HON'BLE MINISTER FOR IRRIGATION & CAD, FOOD AND CIVIL SUPPLIES (SRI N.UTTAM KUMAR REDDY):- (a) There are 17,256 Ration Shops functioning in the State.

b) At present commission @ Rs.140/- per quintal is being released to the FP shop dealers every month.

c) Yes, the Ration Shop Dealers have requested to enhance their commission @ Rs.300/- per quintal and represented to grant Honorarium of Rs.30,000/- per month to Rural area FP Shop Dealers and Rs.35,000/- to 40,000/- per month to Urban area FP Shop dealers but not salaries.

d) (i) Honorarium for FP Shop Dealers involves financial implication on the Government. The file has been circulated to the Government to take a decision in the matter.

(ii) The FP Shop Dealers margin has been increased from Rs.70/- to Rs. 140/- per quintal w.e.f. October 2023.

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- థ్యాంక్స్ సార్, ముందుగా ఈ ప్రశ్నోత్తరాల అంశానికి సంబంధించి ఒక చిన్న సూచన మీ దృష్టికి తీసుకురాదలచాను. మా లాంటి చిన్న పార్టీల వాళ్ళు, లేదా కొత్త సభ్యులు అడిగే ప్రశ్నలకు అవకాశమిచ్చి పెద్దలు, మాజీ మంత్రులు వేసే ప్రశ్నలను మాత్రం అవసరమైతే వేరే ఫామ్‌లో వచ్చే విధంగా చేస్తే టైం సేవ్ అవుతుంది. ఇప్పుడు ఇందులో నేషనల్ కాంట్రాక్టర్స్ ఇష్యూ ఉంది. దానికే గంట, రెండు గంటలు పడుతుంది. అట్లానే ఇంకొక అంశం.

అందువల్ల నేను వేరే దురుద్దేశంతో కాదు, షార్టు డిస్కషన్ లేదా వేరే ఫామ్స్‌లో వాళ్ళు వస్తే మా అందరికి అవకాశముంటుంది, ఈ ప్రశ్నోత్తరాల సమయం సజావుగా జరుగుతుందని నా విజ్ఞప్తి సార్.

అలాగే మంత్రి గారికి నేను ధన్యవాదాలు చెప్తూ అన్ని సప్లిమెంటరీ క్వశ్చన్ ఫామ్‌లోనే..., ఉదాహరణకు నేను ఒకటి వారి దృష్టికి తీసుకువస్తాను. ఒకటి ప్రజాపంపిణీ వ్యవస్థను రద్దు చేస్తూ, కేంద్ర ప్రభుత్వం దీనికి బదులు డైరెక్ట్ క్యాష్ ట్రాన్స్‌ఫర్ అనే స్కీమ్‌ని తీసుకురావాలనే ఆలోచన జరుగుతున్నది అంటున్నారు ఇది వాస్తవమా? రెండవది, గతంలో తొమ్మిది రకాల వస్తువులు ఇచ్చేవారన్నట్టు నాకు గుర్తు ఉంది. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మధిరలో ఒక్క రూపాయకు కేజీ బియ్యం అని ప్రకటన చేయడానికి మా జిల్లాలోని మధిరలో పబ్లిక్ మీటింగ్ పెట్టారు. దానికి మమ్మల్ని కూడా పిలిచారు. అప్పుడు నేను సరదగా ఒక మాట చెప్పాను. సార్ మీరిచ్చేది ఒక్క మనిషికి ఒక్క రూపాయే కదా, రెండు రూపాయలున్న కేజీ బియ్యాన్ని రూపాయకు తగ్గించారు. దానికి బదుల అన్ని సరుకులు కలిపి ఒక ప్యాకెట్ రూపంలో ఇస్తే బాగుంటుంది కదా అని చెప్పాను. అప్పుడే వారు తొమ్మిది రకాల సరకులకు హామినిచ్చి, తొమ్మిది రకాల వస్తువులు ప్రతి బెనిఫిషియరీకి పంపించే విధంగా చేశారు. ఇప్పుడు చివరకు బియ్యం ఒకటే మిగిలి ఉంది. అందులో కేంద్ర ప్రభుత్వ వాటా కొంత, రాష్ట్రప్రభుత్వం వాటా కొంత ఉన్నది. ఏదేమైనా సరే నేను మీ ద్వారా మంత్రి గారికి, ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. పాత స్కీమ్‌ను పునరుద్ధరించాలని కోరుతున్నాను, ఆ ఆలోచన ఉన్నదా?

మూడవది, ఇంకా కొన్ని ఇంపార్టెంట్ అంశాలున్నాయి. ఈ రోజు అన్ని కూడా కల్తీ జరుగుతున్నాయి. కొద్దిగా స్టాండర్డ్ మార్క్ అంటే ఆగ్‌మార్క్ వంటివి జోడించి ఈ ప్రజాపంపిణి వ్యవస్థను బలోపేతం చేసే ఆలోచన ఏమైనా ఉందా అని నేను వారిని మీ ద్వారా అడుగుతున్నాను.

అదే విధంగా, ఈ చౌక దుకాణాల్లో ఇచ్చే బియ్యం సన్న బియ్యం కాకపోవడం వల్ల, వాటిని ఎవరూ వాడకుండా ఒక్కరూపాయకిచ్చే బియ్యాన్ని బయట మార్కెట్‌లో దాదాపు ఏడు నుంచి పది రూపాయలకు అమ్ముకుంటుంటే, వాళ్ళు దాన్ని రీసైక్లింగ్ చేసి మరలా పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ లాంటి చోటికి దాదాపు 40 నుంచి 50 రూపాయలకు వాళ్ళు అమ్ముతుంటే, అక్కడి నుండి వాళ్ళు ఇతర చైనా లాంటి దేశాలకు కూడా ఆ బియ్యాన్ని పంపిస్తున్నటువంటి విషయం మంత్రిగారి దృష్టిలో ఉందా? అటువంటిది ఏ విధంగా జరుగుతున్నది? రెండవది, ఇప్పుడు తక్కువ వింటున్నాను. గతంలో మిల్లర్స్‌కి మనం లెవీ క్రింద వేసేటటువంటి ధాన్యాన్ని పట్టించి ఆ బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వకుండా టన్నులు టన్నులు మిల్లర్స్ దగ్గరే ఉండేటటువంటి వార్తలు చదివాను. ఇప్పుడు కూడా అటువంటిది ఏమైనా జరుగుతుందా. దానికి మంత్రిగారు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా, ఆఖరుగా ఇంకా ఎక్కువ ప్రశ్నలు వేసి మిమ్మల్ని ఇబ్బంది పెట్టను. ఎందువల్లంటే మా మంత్రిగారెమో భోళా శంకరుడు. ఇందాకు చూసాను. నేను కూడా ఒకటి అడుగుతే బాగుండేదే అనిపించింది. అడిగింది అడిగినట్లుగా 'యస్' అంటున్నారు. నల్గొండ జిల్లా మంత్రులంతా అదే భోళా శంకర్లలాగే అనిపిస్తుంది. వాస్తవం. మా జిల్లా వాళ్ళేమో చాలా జాగ్రత్తగా మా భట్టీ గారైతే మరీ జాగ్రత్తగా ఉంటారు.

12.00 మ. ముఖ్యమంత్రిగారు కూడా అడిగింది నో అనరు. మా జిల్లాకు కూడా అది రావాలని కోరుకుంటున్నాను. సరే చివరగా మీ ద్వారా కోరేదేమంటే అసలు ప్రశ్నలో రేషన్ డీలరుకు వారు ముప్పై వేలు, ఎంత అడిగినా సరే కనీసం ఐదు వేల రూపాయలైనా మీరు ఇస్తామని అప్పుడు హామీ ఇచ్చారు క్వింటాకు కమీషన్ మూడు వందలని హామీ ఇచ్చారు అది అమలు చేస్తున్నారా? కేరళ, తమిళనాడులో ఐతే 18వేలు పైగా ఇస్తున్నారు. అదేవిధంగా దిగుమతి హమాలీ, కంట్రోల్ ఇటువంటి వారి చార్జీలు ఇంతకుముందు ప్రభుత్వమే భరించేది. అది మీరు భరిస్తారా? అలాగే ఇందిరమ్మ ఇళ్లకు అవకాశం కల్పిస్తారా ఇవన్నీ అడుగుతూ చివరి ప్రశ్న ఈ రాష్ట్రంలో గత ప్రభుత్వానికి , ఈ ప్రభుత్వానికి తేడా ఏంటంటే గత ప్రభుత్వంలో రేషన్‌కార్డులు ఎప్పుడు ఇచ్చారో తెలీదు కొన్ని ఇచ్చి ఉంటే నేను నా మాట వెనక్కితీసుకుంటాను నాకు తెలిసి గత ప్రభుత్వంలో రేషన్‌కార్డులు ఇవ్వలేదు.

(కొంత మంది బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఏమో అమ్మా నా దృష్టికి రాలేదు అందుకే అంటున్నాను. ఒకవేళ వచ్చి ఉంటే నా మాట వెనక్కి తీసుకుంటాను పొరపాటైంది. ఎందుకంటే నా నియోజకవర్గంలో ఎప్పుడూ మా జనమంతా రేషన్‌కార్డులు, పెన్షన్లు మాకు రాలేదు రాలేదని ఇదే గోల. ఇస్తే ఓకే, సంతోషం ఎన్ని అవసరమో అన్ని ఇచ్చారా లేక కొన్ని ఇచ్చారా? కొన్ని ఇస్తే మిగిలిన వాళ్లకి ఇబ్బందే కదా? నేను సంఖ్యతో నిమిత్తం లేకుండా రాజశేఖర్ రెడ్డి గారిని ఆదర్శంగా చేసుకొని వారు ఏ స్కీం తీసుకున్నా దాన్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్లేవారు. హౌసింగైనా సరే, పెన్షన్‌లైనా, రేషన్ కార్డులైనా ఏ స్కీమైనా ఉన్నతస్థాయికి తీసుకువెళ్లేవారు. ఆవిధంగా మా భోళాశంకరుడైన ఉత్తమకుమార్‌రెడ్డి గారు రేషన్‌కార్డులు అందరికి ఇస్తున్నారా? ఏ తారీఖున ఇస్తున్నారు అనే విషయం ఈ సభలో ప్రకటిస్తే మేము సంతోషిస్తామని తెలియజేస్తూ మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, రేషన్‌షాప్ డీలర్ల గురించి మీద్వారా గౌరవ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిగారికి నాయొక్కమనవి ఏమంటే వాళ్లకు కమీషన్ పెంచాలని నా మనవి. ఇప్పుడు 140 రూపాయలు పర్ క్వింటాకు ఉంది. దాన్ని 300 పర్ క్వింటా చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా గోధుమలు 13 రూపాయలు పర్ క్వింటా ఇస్తున్నారు. దాన్ని కూడా రైస్‌కు ఏవిధంగా అయితే 140రూపాయలు ఇస్తున్నారో గోధుమలకు కూడా దాని ప్రకారం చేయాలని నా విజ్ఞప్తి. కేవలం 55శాతం కార్డులకు మాత్రమే ఈ గోధుమలు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి దానిపైన కూడా దృష్టిపెట్టాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. వీరి యొక్క ఇబ్బందులు....ఎందుకు పెంచాలంటే వీరు ఒక జీవో ఇచ్చారు. హమాలీలకు గవర్నమెంటు పే చేస్తుందని అందులో ఉన్న కన్ఫ్యూజన్ వల్ల ప్రతి 50కిలోల బ్యాగ్‌కు 8 రూపాయలు అంటే ప్రతి క్వింటాకు 6 రూపాయలు ఈ రేషన్‌కార్డు డీలర్లు హమాలీలకు చెల్లించాల్సిన పరిస్థితి వస్తుంది. అదే విధంగా సప్లయ్ చేయడంలో లీకేజెస్, షార్టేజెస్ వల్ల ప్రతిసారి 50కిలోల బ్యాగుకు 49, 48, 47 కిలోలు రావడంతో వారు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గన్నీబ్యాగ్ ఒక్కటి 520 గ్రాములు బరువు ఉంటుంది. దాన్ని పరిగణనలోకి తీసుకోకుండా వీరు గన్నీ బ్యాగు 50 క్వింటాల లెక్కన పంపడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈపాస్ మిషన్స్ , స్టేషనరీ మెయిన్‌టేనెన్స్ వీటన్నింటికి కూడా కేంద్రప్రభుత్వం 21 రూపాయి పర్ ట్రాన్‌జాక్షన్ 2016 నుండి ఇవ్వాలని ఒకమ్యాన్‌డేట్ ఇచ్చింది. అప్పటి నుండి కూడా వీరికి ఆ సొమ్ము గిట్టుబాటులోకి రాలేదు. అదేవిధంగా గన్నీ బ్యాగ్స్ చినిగిపోవడం, బెంగాల్ రాష్ట్రం నుండి ఇంకా ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకొనే పరిస్థితి ఉండడం మూలాన దీనికి బదులు మనం ఒక మనిషికి 6 కిలోలు ఇస్తాం కాబట్టి మల్టిపుల్స్ ఆఫ్ 6 కిలోల బ్యాగ్‌ను సూపర్‌మార్కెట్‌లో ఏవిధంగా అయితే ఇస్తారో అలా చేయడం మూలాన ఈ సమస్యను కూడా అధిగమించవచ్చని నా మనవి. Third Party Authentification. కంటి ఆపరేషన్ అయిన వారికి ఐరిస్ కరెక్ట్ రావడం లేదు. ఇంట్లో పని చేసే వాళ్లకు ఈ వేలిముద్ర సరిగా రికార్డ్ కాకపోవడం వల్ల కూడా కొందరికి రావడం లేదు వారిని గుర్తించి ఈ Third Party Authentification ఇవ్వడం మూలాన వారికి బెన్‌ఫిట్ అవుతుంది. ఇంకొక విషయం OTP సదుపాయం కొన్ని కార్డులకు అంటే ఇద్దరు ఉన్న కార్డులకే ఇస్తున్నారు. ఇద్దరు లేక ముగ్గురు ఆ పైన ఉన్న వారికి ఈ OTP సదుపాయం కల్పించడం మూలానా ఈ యొక్క 5శాతం ఎక్కడైతే మిస్ అవుతున్నామో బెనిఫిట్‌లు తీసుకునే వారు ఎవరైతే ఉన్నారో వారందరికి ఇది ఉపయోగపడుతుంది. ఇంకొకటి గౌరవ ముఖ్యమంత్రిగారు భవిష్యత్తులో సన్నబియ్యం పంపిణి చేయాలనుకుంటున్నారు కాబట్టి ఇది ఇంప్లిమెంట్ చేయగల్గితే వారందరికి బెన్‌ఫిట్ అవుతుందని నా యొక్క మనవి. అదేవిధంగా కాంగ్రెస్ మానిఫెస్టోలో ప్రతిషాప్‌కు ఐదువేల రూపాయలు ఇస్తామని చెప్పారు. దాన్ని 25వేల రూపాయల నుండి ముప్పై వేల రూపాయలు ప్రతి షాప్‌కు మెయిన్‌టేనెన్స్ రూపంలో ఇస్తే చాలా బాగుంటుందని నా మనవి. ఇంతకుముందు సహచర సభ్యులు అడిగినట్లు ఇన్‌క్రీజింగ్ షాప్స్ ఎందుకంటే కార్డులు పెరుగుతున్నవి, తెల్లరేషన్ కార్డులు ఇవ్వబోతున్నాము కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకొని కొత్త రేషన్‌షాప్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కంప్లీట్ చేయండి.

శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి:- ఒక్క నిమిషం అధ్యక్షా, ఇంతకుముందు వేరే కమోడిటీస్ అమ్ముకోవడానికి విలేజ్‌మాల్ అని 2012లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఒక జీవోను తీసుకువచ్చారు. దాన్ని మళ్లీ అమలు చేయాలని కోరుకుంటున్నాను. ఇంతకుముందు వీరికి 500కోట్ల రూపాయల డ్యూస్ పెండింగ్ ఉన్నాయి. అప్పుడు డి.డి ద్వారా కడుతుండేవారు. ఇప్పుడు ఈ-చలాన్స్ కడుతున్నారు. కాబట్టి ఇబ్బంది లేదు. పూర్వం డిడి ద్వారా కట్టినప్పుడు కొన్ని డబ్బులు ఇవ్వకుండా ఉండడం వల్ల గవర్నమెంటు దగ్గర మిగిలిపోయినవి వాటిని వారికి చెల్లించాల్సిందిగా కోరుతున్నాను ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ వాకిటి శ్రీహరి :- రేషన్‌షాప్‌కు సంబంధించిన ప్రశ్న మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. చాలా విషయాలు సభ్యులు చెప్పారు కాబట్టి నాది ఒక చిన్న సూచన. మక్తల్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్ట్ ప్రకారం రెండు, రెండు గ్రామాలకు కలిపి ఒకటే రేషన్‌షాప్ ఉంటుండేది. ఆ రేషన్‌షాప్ డీలర్‌ను పిలిపించి మాట్లాడి ఆయననే రెండు గ్రామాలకు పోయి వేసే విధంగా ప్రయత్నం చేశాం, కొంత సక్సెస్ అయ్యాము. దాని తరువాత ఆరేషన్ షాప్ డీలర్లకే అడిషనల్ చార్జీలు ఇస్తూ అవకాశం ఇచ్చాము. ఈ విధంగా ప్రతి నియోజకవర్గంలో దాదాపు 70 నుండి 80 రెండు గ్రామాలకు కలిపి ఒక్కటే రేషన్ షాప్ ఉంటుంది. కాబట్టి మిగతా అన్నీ సదుపాయాలు ఇస్తున్నాం కాబట్టి ఇవ్వవలసిన అవసరం కూడ ఉంది. ఇది కూడా రెండు గ్రామాలకు కలిపి ఒక డీలరే ఉంటాడు. ఒక డీలరుకు రెండు గ్రామాలుంటాయి. ఆ డీలరే అక్కడకుపోయి వేసే అవకాశం కల్పిస్తే అక్కడ నుండి ఒకరోజు కూలీ మాని వారు ఆ ఊరికి పోయి వేసుకొచ్చే ప్రక్రియ కొంత సునాయాసమవుతుంది. అదేవిధంగా వారు కూలీకిపోయే పరిస్థితి తగ్గుతుంది. దయచేసి రేషన్‌షాప్ డీలర్ల పరిస్థితి గతంలో చాలా గంభీరంగా ఉండేది. ఇది వచ్చిన తరువాత కొంచెం ఇబ్బందికరంగా ఉంది. అన్ని వసతులు కల్పిస్తూ ఆ రేషన్‌షాప్ డీలరే రెండు ఊర్లకు సంబంధించి ఒక డీలరే ఉంటే ఆ డీలరే రెండు గ్రామాలకు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాను.

12.10 మ. అధ్యక్షా, రేషన్ షాప్ డీలర్లకు గతంలో గంభీరంగా ఉండేది. ఇప్పుడు వాళ్ల పరిస్థితి చాలా ఇబ్బంది కరంగా ఉంది. కాబట్టి, అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ఒక రేషన్ షాప్ డీలరే రెండు గ్రామాలకు సంబంధించి ఒక దగ్గరే ఉంటే, ఆ రెండు గ్రామాలకు కూడా తానే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి:- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి పిడిఎస్ సిస్టాన్ని మార్చి డైరెక్ట్‌క్యాష్ ట్రాన్సఫర్ సిస్టమ్‌ని తీసుకువచ్చే ఆలోచనలో ఏమైనా ఉందా అని గౌరవ సభ్యులు కూనంనేని సాంబశివ రావు ప్రశ్నించడం జరిగింది. మా ప్రభుత్వం అటువంటి ఆలోచన ఏమీ చేయలేదు. కేంద్రం ఏమి ఆలోచన చేస్తుందో మాకు ఐడియా లేదు. Essential commodities లో additional items గురించి ప్రస్తావించారు. దీనిపై ప్రభుత్వమైతే ఫైనల్ నిర్ణయం ఏమీ తీసుకోలేదు. తదుపరి దీనిపై ఒక ఆలోచన చేసి ఒక నిర్ణయం తీసుకుంటాం. అదేవిధంగా రేషన్ డీలర్స్‌కి ఇన్స్యూరెన్స్ విషయంలో ప్రభుత్వం ఒక ఆలోచన చేస్తుంది. ఈ illegal PDS trading అనేది జరుగుతున్న మాట వాస్తవం. ఎందుకంటే, ఇప్పటివరకు మనం ఏదైతే రేషన్‌లో ఇస్తున్నామో అవి కోర్స్ గ్రెయిన్స్ దొడ్డు బియ్యం. దాని వాడకం తక్కువై, అవి బ్లాక్ మార్కెట్‌లోకి వచ్చి రీపాలిష్ అయి రకరకాలుగా జరుగుతోంది. ఇటువంటి ఇల్లీగల్ ప్రాక్టీసెస్ తగ్గించడానికి, బిపిఎల్ కుటుంబాలందరికీ కూడా సరైన రైస్ ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారు, కేబినెట్ తీసుకున్న ఒక విప్లవాత్మకమైన నిర్ణయం ప్రకారం మేము ఇంకో నెల, రెండు నెలల్లో ఇప్పుడు ఏదైతే ఒక్కొక్కరికీ ఆరు కిలోల బియ్యం ఎవరికైతే ఇస్తున్నామో, అవి ప్రస్తుతం దొడ్డు బియ్యం ఇవ్వడం జరుగుతోంది. దాన్ని మొత్తానికి మొత్తంగా అందరికీ కూడా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని నెల, రెండు నెలల్లో ప్రారంభించబోతున్నాము.

అదేవిధంగా రైస్ మిల్లర్స్ గానీ, ట్రాన్స్‌పోర్టర్స్ గానీ పిడిఎస్ రైస్ మీద వ్యాపారం చేయడం, ట్రాన్స్‌పోర్ట్ గానీ, రీపాలిష్ చేసి రీవర్క్ చేస్తే వారిమీద చాలా కఠినమైన చర్యలు తీసుకుంటున్నాము. ఈమధ్యనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో పిడిఎస్ వ్యాపారం చేస్తున్నటువంటి ముగ్గురి మీద పిడి యాక్ట్ బుక్ చేసి జైలుకు పంపించడం జరిగింది.

అదేవిధంగా యాభై కిలోల బస్తాలో యాభై కిలోల బియ్యం ఉండడం లేదని మరో సభ్యుడు ప్రశ్నించడం జరిగింది. వాస్తవానికి కొన్నిచోట్ల ఇలా జరిగింది. అందుకోసమే మేము కొత్తగా తీసుకున్న నిర్ణయంలో అన్ని ఎమ్మెల్యేస్ పాయింట్స్‌లో వే బ్రిడ్జ్ పెట్టే ప్రక్రియను ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలో ఎన్ని బిపిఎల్ కుటుంబాలు ఉన్నాయో, ఎంతమందికి ఎలిజిబిలిటీ ఉందో వారందరికీ ఈ సంక్రాంతి తరువాత రేషన్ కార్డులు ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయించడం జరిగింది.

వీటికి కమీషన్ అంశాన్ని గౌరవ సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గారు ప్రస్తావించడం జరిగింది. ఆ అంశాన్ని తప్పనిసరిగా పరిశీలన చేస్తాం. అలాగే సప్లై చైన్ లీకేజీ విషయంలో చాలా కఠినంగా ఎక్సైజ్ చేస్తున్నాము. సప్లై చైన్‌లో లీకేజీ రావడం వల్ల మిల్లర్లు ఇబ్బంది పడకూడదనే ఆలోచనతో we are trying to control the supply chain leakages. గన్నీ బ్యాగ్స్ 500 గ్రాములు ఉండే మాట అడిగారు. అది already taken into consideration. అలాగే ట్రాన్స్‌పోర్టేషన్ మరియు ఇతర ఛార్జీలకు కేంద్ర ప్రభుత్వం రూ.21/- ఇస్తుంది. అది డీలర్లకు ఇవ్వడం లేదని సభ్యులు ప్రశ్నించడం జరిగింది. ఆ అంశాన్ని కూడా తప్పనిసరిగా పరిశీలిస్తాము. రేషన్ షాపులను కూడా పెంచాలనే అంశాన్ని ప్రస్తావించడం జరిగింది. ఇప్పుడు మేము తీసుకున్న నిర్ణయం మేరకు.. గత ప్రభుత్వంలో 4,000 కొత్త తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డాయి. అటువంటి ప్రాంతాల్లో ఎక్కడెక్కడైతే వయబులిటీ ఉంటుందో, అక్కడక్కడా కొత్త రేషన్ షాప్స్ ఇస్తాము. కానీ, మా అనుభవంలో ఏమిటంటే మరీ ఎక్కువ రేషన్ షాప్స్ ఇచ్చినా, ఉన్న వాళ్ల దగ్గర రేషన్ తగ్గిపోయి వయబులిటీ కావడం లేదు. అందుకనే, ఎక్కువ రేషన్ షాప్స్ ఇవ్వడానికి మాకు సమస్య ఏమీ లేదు. కానీ, రేషన్ షాప్ ఎవరికైతే ఇస్తామో వారికి వయబులిటీ ఉండే విధంగా చూసుకోవాలి. కాబట్టి, ఆ అంశాన్ని పరిశీలన చేస్తున్నామని మనవి చేస్తూ, సభాపతి గారికి ధన్యవాదాలు.

MR.SPEAKER:- All the remaining Questions i.e. Question Nos. 486(32), 602(35), 418(36), 399(37), 464(38) 436(39) and 568(40) are deemed to have been answered. The Question Hour is over. The House is adjourned for Tea Break.

LAQ No.486 (32)

STATUS OF PENDING APPLICATIONS OF DHARANI

Sarvasri Payal Shanker, Prashanth Reddy Vemula, Gangula Kamalakar, Palla Rajeshwar Reddy, K.P. Vivekanand and Kaushik Reddy Padi:- Will the Minister for REVENUE be pleased to state:

a) whether it is a fact that applications are pending from Collector level to CCLA for the last several years relating to Dharani Portal;

b) if so, the number of applications pending for clearance; the details thereof ;

c) the time by which those applications will be cleared?

HON'BLE MINISTER FOR REVENUE, HOUSING AND I&PR (Sri Ponguleti Srinivasa Reddy):- (a) No Sir.

b) Does not arise.

c) Does not arise.

L.A. Q.No.602(35)

FREE BUS TRAVEL SCHEME FOR WOMEN

Smt. Matta Ragamayee, Sarvasri Balu Naik Nenavath, Aadi Srinivas, Yennam Srinivas Reddy, Chikkudu Vamshi Krishna, Dr. T. Ram Mohan Reddy and Sri Jatoth Ram Chander Naik:- Will the Minister for Transport be pleased to state :

a) whether it is a fact that the Government is implementing Free Bus Travel Scheme for Women in the State;

b) if so, the number of women beneficiaries who have utilized the said scheme till now;

c) the quantum of expenditure incurred by the Government towards implementation of Free Bus Travel Scheme to Women in the State?

HON'BLE MINISTER FOR TRANSPORT AND BC WELFARE (Sri Ponnam Prabhakar):- (a) Yes Sir.

b) As on date 117.27 Crore Women beneficiaries have utilized the Mahalakshmi Scheme.

c) As on date 117.27 Crores Women Passengers have availed this Scheme and saved Rs.3949.90 Crores towards transport charges which

will be reimbursed to the Corporation by the State Government.

L.A.Q. No.418 (36).

PAYMENT OF BILLS TO CONTRACTORS.

Sarvasri Thanneeru Harish Rao, Guntakandla Jagadish Reddy, Prashanth Reddy Vemula, Gangula Kamalakar, Kotta Prabhakar Reddy and Anil Jadhav:- Will the Minister for (Finance & Planning) be pleased to state :

a) whether it has been brought to the notice of the Government that the small contractors are facing problems due to delay in payment of bills in the state;

b) the manner in which the payments are being made to them; whether these payments are being made on seniority basis;

c) the number of contractors whose bills are less than Rs.1.00 crore are pending; the quantum of amount to be paid to them; the action plan for payment of the same and the time by which the said bills will be cleared?

HON'BLE DEPUTY CHIEF MINISTER, FINANCE&PLANNING AND ENERGY (SRI MALLU BHATTI VIKRAMARKA):- (a) Bills are being paid on monthly basis, depending on ways and means position.

(b). The policy / procedure of payments is same from 2014 onwards and there is no change.

(c) Bills as on 30.11.2024

No. of Bills	: 5,822
Quantum of amount	: Rs.907.14 crore

Depending on the ways and means position of the Government, bills will be cleared expeditiously.

LAQ.No.399 (37)

BONUS FOR FINE QUALITY PADDY

Sri Balu Naik Nenavath, Dr. T.Ram Mohan Reddy and Sri Malreddy Ranga Reddy:- Will the Minister for Food and Civil Supplies be pleased to state:

a) whether it is a fact that the Government is encouraging the farmers to grow Fine Quality Paddy (Sanna Vadlu) in the State;

b) Whether it is also a fact that Government has announced bonus to the farmers in the State who grow Fine Quality Rice;

c) If so, the quantum of amount going to be disbursed to the farmers, as bonus;and

d) the time by which the said bonus amount will be paid to the farmers?

HON'BLE MINISTER FOR IRRIGATION & CAD, FOOD & CIVIL SUPPLIES (SRI N. UTTAM KUMAR REDDY):-(a) Yes Sir.

b)T he Government announced bonus to the farmers who grow and sell their Sannarakam Paddy at Paddy Purchase Centers;

c) As on 17.12.2024, a quantity of 16.41 LMTs of Sannarakam paddy was purchased from 2.92 lakh Farmers worth Rs.820.42 Crores @ Rs.500/-per quintal. Further, the Government is geared up to procure the entire Sannarakam paddy to be arrived at the PPCs.

d) Payments of MSP and bonus are being paid simultaneously to the farmers.

L.A.Q.No.464(38)

ARTISANS AS JUNIOR LINEMEN IN POWER COMPANIES

Sarvasri Devireddy Sudhir Reddy, Katipally Venkata Ramana Reddy and Kunamneni Sambasiva Rao:- WILL THE DEPUTY CHIEF MINISTER (ENERGY) be pleased to state :

a) the number of Artisans working in Electricity Department;

b) whether it is a fact that the services of 23,000 Artisans have been regularized by the previous Government;

c) whether it is also a fact that they are continuing as Artisans only; if so, whether the Government will consider them to upgrade as Junior Linemen as per their educational qualifications by regularizing their services;

d) the quantum of amount being spent for the same per month; the quantum of additional amount to be paid due to regularization of their services?

DY. CHIEF MINISTER, FINANCE & PLANNING and ENERGY (SRI MALLU BHATTI VIKRAMARKA):- (a) Sir, 19,490 Artisans are presently working in the Electricity Department.

b) Yes Sir.

c) Yes Sir, Power utilities are giving 20% weightage to Artisans in regular recruitment of Junior Linemen.

d) Sir, Rs. 76.43 Crore per month is spent on their salaries.

Does not arise.

LAQ No.436 (39)

DEVELOPMENT OF TEMPLES

Sri Ilaiah Beerla:- Will the Minister for Endowments be pleased to state :

a) whether there is any proposal with the Government to sanction funds for the development of temples in the State;

b) if so the details thereof;

c) whether the Government will provide funds to the pending projects of YadagiriguttaTemple;

d) if so, the details?

HON'BLE MINISTER FOR ENVIRONMENT & FORESTS AND ENDOWMENTS (SMT. KONDA SUREKHA):- (a) Yes Sir.

b) Appended as Annexure-I.

c) Yes Sir.

d) Appended as Annexure-II.

ANNEXURE-I OF STARRED LAQ NO.436 OF CLAUSE (b)

DEVELOPMENT OF TEMPLES

Government has sanctioned an amount of Rs.404.78 Crores towards the development of major temples in Telangana State.

MA & UD - VTDA / KUDA

1. Sri Raja Rajeshwara Swamy Vari Devasthanam, Vemulawada

a) For the development of the temple an amount of Rs.76.00 Crores was sanctioned.

b) For construction of Annadana Satram an amount of Rs.35.25 Crores was sanctioned.

c) An amount of Rs.20.00 Crores was sanctioned for the development of Sri Baddi Pochamma Ammavari Temple and for Gudicheruvu modernization.

2. Sri Bhadrakali Ammavari Devasthanam, Warangal.

a) For providing Mada Streets an amount of Rs.30.00 Crores was sanctioned from Special Development Fund and from the Funds of KUDA.

b) Mada Streets work is under progress.

Under Special Development Fund (SDF)

3. Sri Seetharamachandra Swamy Vari Devasthanam, Bhadrachalam.

a) For land acquisition an amount of Rs.60.20 Crores was sanctioned by the Government as part of the development of the temple.

4. Sri Laxmi Narasimha Swamy Vari Devasthanam, Kodavatancha, Jayashankar Bhupalpally District:

a) An amount of Rs.12.15 Crore was sanctioned for the development of the temple for (13) works.

5. Sri Ramalingeshwara Swamy Vari Devasthanam,Snanala Laxmipuram, Wyra,Khammam District.

a) For construction of Kalyana Vedika, Abishekha Mandapam and Guest Houses an amount of Rs.3.20 Crores was sanctioned.

6. Sri Maruthi Mandir, Salabathpur, Kamareddy District :

a) For construction of Kalyana Mandapam, Prakara Mandapam and Compound Wall an amount of Rs.6.70 Crores was sanctioned and works are under progress.

7. Sri Venkateshwara Swamy Devasthanam, Narsimhulupeta, Mahabubabad District:

a) Construction of Arch Gate, Prakara Mandapam and Guest Houses an amount of Rs.1.00 Crore was sanctioned by the Government and the works are under progress.

8) Sri Sivalayam, Gandhasri (V), Mudigonda (M), Khammam District:

a) For the development of the temple (5 Works) an amount of Rs.2.00 Crores was sanctioned.

9. Sri Yogananda Laxmi Narasimha Swamy Temple, Yedavalli (V), Mudigonda (M), Khammam District :

a) For the development of the temple (14 Works) an amount of Rs.4.745 Crores was sanctioned.

R&B Funds

10. Sri Laxmi Venkateshwara Swamy Vari Devasthanam, Kurumurthy,Mahabubnagar District:

a) An amount of Rs. 110.00 Crores was sanctioned for laying the ghat road and for the development of the temple.

Under Common Good Fund (CGF):

a) Sanctioned (33) works with estimated cost of Rs.33.38 Crores.

ANNEXURE-II OF STARRED LAQ NO.436 OF CLAUSE (d)

YADAGIRIGUTTA DEVELOPMENT WORKS

- Gold Plating to Sri Swamy Vari Vimana Gopuram with 63 Kgs. of Gold and the Gold plating work is under process.
- Establishing Veda Patashala with estimated cost of Rs.43.79 Crores in Acres.17.35 Gts.
- Providing Dormitory Hall at Up-Hill.
- Provided Battery Cars for Senior Citizens and Physically challenged persons.
- Lactation Rooms (Feeding Rooms).

AN AMOUNT OF RS.200 CRORES SANCTIONED TO YTDA FOR THE FOLLOWING PENDING PROJECTS:

S. No	Name of the work	Amount
1	Construction of Retaining Walls Foundation for Prahari & Gopurams related civil works to YadagirigutlaTemple(Original)	
2	Construction of Retaining Walls Foundation for Prahari& Gopuram related civil works to Yadagirigutta Temple Sub Letting)	
3	Construction of Retaining WallsFoundation for Prahari& Gopuram related civil works to YadagiriguttaTemple(60.C)	17,74,08,249
4	Construction of Retaining Walls Foundation for Prahari & Gopurams related civil works to Yadagirigutta Temple(60.C)	
5	Providing Water Supply Drainage &Plumbing works for Garbha Gudi & Prakaram for Yadadri Temple at Yadadri Bhongir District	1,05,51,828
6	Balance work for the construction of Brahmotsavam area flooring at Sri Lakshmi Narasimha Swamy Temple in Yadadri Bhongir District	8,49,354
7	Providing Internal Works for Archaka kitchen CCTV room at Shivalayam premises at SLNSD in Yadadri, Yadadri, Bhongir District.	11,83,892

8	Supplying and Providing of Die Cast Aluminium - LM 6, Grade Decorative Type railing and mandapams of queue line bramosthavam area of Yadadri Temple Yadagirirgutta in YadadriBhongir district	1,92,02,687
9	Providing of SS Railing for walkways around Retaining walls near elephant panels at SLNSD atYadadri	57,60,040
10	Filling fine sieved sand in between Garbhagudisanctorian cave, strong room wall, Garbhagudi elevation wall of Sri Lakshmi Narasimha Devasthanam in Yadagirigutta in Yadadri Bhongir Dist.	9,13,388
11	Construction of retaining walls foundation for prahari gopuram and other related civil works at Yadadgirigutta temple (V&M) in Nig Dist Sub-work providing coving to the junctions of stone masonry and RCG sky lights Gopuram dog house etc., located on the roof of main temple in the premises of SLNSD at Yadadri in Bhongir Dist.	19,86,860
12	Providing micro drip Irrigation lawns, shrubs and trees in and around Yadadri temple Yadagirigutta in Yadadri Bhongir district	3,22,48, 122
13	Providing approach road from Mainentrance arch to Bus bay area of Entry & Exit roads at SLNSD' in Yadagirigutta, in Yadadri – Bhongir district	25,63,878
14	Construction of Vishranthi Mandapam Toilets Blocks and Sri Vari metlu at Sri Lakshmi SwamyDevasthanam Yadadri Bhongir District	1,77,65,977
15	Providing RCC Precast Concrete UShape drain with lid at uphills bus bay area at SLNSD in Yadadri, Yadadri Bhongir district	18,00,000
16	Supply and Fixing of fiber Glass Reinforced polymar and covers for Yadadri at Yadadri Bhongir District	12,67, 169
17	Providing plastering Granite Stone exterior gradeTexture Painting & Retaining Walls of LPG Station and R.W of Shivalayam(Balance work of South side, North Side and East Sides, Yadadri Bhongir District.	12,52,439

18	Balance civil works for commandcontrol room and other works at 484 m and 487 m level on north side bus bay Devasthanam yadadri - Yadadri Bhongir District	1,56,00,000
19	Providing grante stone exterior grade texture painting to retaining walls of alternate road, Exit steps, Vishnu Pushkarini, Q-Complex, Laddu Building (East side), and ornamental works surroundings of Lift Foyer for SLNSD temple at Yadagirigutta, in Yadadri Bhongir district	47,36,613
20	Construction of Retaining wall and forming approach road to electrical panel room and LPG Gas station situated at South side of SLNS temple in Yadadri BhongirDist 3rd Call	1,18,21,702
21	Providing plastering and granite stone exterior grade texture painting to North, East Retaining wall, J Wall Extension, Sri Vari metlu and for Galigopuram of SLNSD temple, in Yadagirigutta, Yadadri - Bhongir district.	2,83,99,781
22	Providing Sandblasting for Namalagundu for Sri Lakshmi Narasimha Swamy Devasthanam at Yadadri, Yadadri-Bhongir District.	9,60,000
23	Construction of Deekshaparula Accommodation building at Sri Laxmi Narasimha Swamy Devasthanam, Yadadri Bhuvanagiri District	1,35,59,621
24	Construction of Kalyanakatta Building at Yadaani, Yadadri-Bhuvanagiri District.	
25	Construction of Kalyanakatta Building at Yadadri, Yadadri-BhuvanagiriDistrict APDSS 60(C).	3,36, 14,975
26	Providing ornamental elevation work to kalyanakatta building at SLNSD YadadriBhongirDist (2nd Call) Construction of Electrical Substation building in 47	43,52,208 1,15,91,459
27	Acres at down hill of SLNSD at Yadadri, Yadadri - Bhongir District.	
28	Formation of Internal roads in the Ring road layouts between Temple hillock, Ring road and Gandi Chervu Bund at Yadagirigutta in Yadadri Bhongir District.	7,75,88,396

29	Construction of Sri Sathya Narayana Vratha Mandapam building at SLNSD Yadadri, Yadadri-Bhongir District	6,24,09,379
30	Construction of ownership shops (65 Nos) at down hill of SLNSD at Yadadri, Yadadri-Bhongir District	10,39, 11,152
31	Construction of Devasthanam Bus Pranganam in 47 Acres at Downhill of SLNSDYadadri, YadadriBhongiri district	6,79,80,573
32	Construction of ownership shops (105 Nos) at down hill of SLNSD at Yadadri, YadadriBhongiri district	15,61,69,552
33	Construction of Devasthanam Shops in 47 Acres at down hill of SLNSD at Yadadri, YadadriBhongiri district	5,55 1,93,068
34	Construction of Retaining Wall along the toe of the temple hillock behind the Vrathamandapam Building and substation buildings at downhill layout at Yadadri, Yadadri-Bhongir District.	5,72,47,793
35	Construction of Retaining wall along the toe of the temple hillock behind the anna prasadam building and devasthanam shops building at downhill layout at Yadadribhongir District.	5,56,66,955
36	Formation of Internal road at North East side of down hills between Ring Road & Link Road along with other civil works at Yadagirigutta in YadadribhongirDistrict.	1,81,53,867
37	Preliminary Development of parking areas at downhill layout at SLNSD Yadagirigutta in Yadadri	1,58, 17,815
38	Bhongir District Ornamental Elevation works for Satyanarayana swamy vratha mandapam down hill layout SLNSD	95,73,616
		107,95,02,403
39	Towards Land Acquisition to the District Collector	111,00,00,000
	Total	**218,95,02,403**

LAQ No.568(40)

FINANCIAL ASSISTANCE TO AUTO DRIVERS

Sarvasri Kalvakuntala Taraka Rama Rao (K.T.R), Prashanth Reddy Vemula, Talasani Srinivas Yadav, Kaushik Reddy Padi, Maganti Gopinath, K.P.Vivekanand and Madhavaram Krishna Rao:-

a) whether any Auto Drivers committed suicides in the State;

b) If so, the measures being taken by the Government to support the families of the deceased Auto Drivers;

c) whether it is a fact that the Government has promised to give financial assistance of Rs.1000 per month to each Auto Driver in the State;

d) if so, the quantum of financial assistance given so far to the Auto Drivers; if not, the time by which the said assistance will be given;

e) the other measures being taken by the Government for the welfare of Auto Drivers in the State; the details thereof?

Minister for Transport and BC Welfare (Sri Ponnam Prabhakar):- (a) No Sir.

b) Does not arise.

c) Under consideration

d) Does not arise.

e) Tax exemption is granted for three wheeled Contract Carriages for passengers Auto rickshaws and 100% Road Tax and Registration Fees exemption for Electric Three wheeled Goods Vehicles.

MR.SPEAKER:- Now, tea break.

(Then, the House was adjourned at 12.16 P.M. for Tea Break)

1.50 మ.

****

(తేనీటి విరామానంతరం సభ మధ్యాహ్నం గం.01.57 ని.లకు పునఃప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

****

మిస్టర్ స్పీకర్:- రాష్ట్రరుణాలపై స్వల్ప వ్యవధి చర్చ. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారూ..

రాష్ట్ర రుణాలు – స్వల్ప వ్యవధి చర్చ

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (గౌరవ ఉప ముఖ్య మంత్రి – ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- అధ్యక్షా, రాష్ట్రరుణాలు దానిపైన స్వల్ప వ్యవధి చర్చ. ఈ రాష్ట్రమేర్పడిన దగ్గర నుండి ఇందిరమ్మ రాజ్యం వచ్చేంత వరకు రాష్ట్రంలో జరిగినటువంటి అప్పులు, ఖర్చులు, అలాగే మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దానికి సంబంధించినటువంటి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ 2023లో శ్వేతపత్రాన్ని ఈ సభలో పెట్టడం జరిగింది.

2.00 మ.

దానికి సంబంధించినటువంటి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు వివరిస్తూ 2023లో శ్వేత పత్రం సభలో పెట్టడం జరిగింది. ఆ పత్రంలో చాలా స్పష్టంగా ఏ విషయాన్ని కూడా దాయకుండా సాధ్యమైనంత వరకూ మాకున్నటువంటి సమాచారం మేరకు పూర్తి స్థాయిలో రాష్ట్ర ఋణ భారాన్ని రూ.6,71,757 కోట్లుగా నిర్ధారించి స్పష్టంగా సభ ముందు ఉంచాం. దాంట్లో రాష్ట్ర ప్రభుత్వం నేరుగా చేసినటువంటి మార్కెట్ ఋణాలకు సంబంధించి రూ.3,89,673 కోట్లకు సంబంధించి వివరించాం. అట్లాగే SPVs కార్పొరేషన్ ఒక గ్యారెంటీనిచ్చి చెల్లించే ఋణాలకు సంబంధించిన సమాచారం కూడా రూ.1,27,208 కోట్లుగా శ్వేతపత్రంలో పొందుపరిచాం. ప్రభుత్వ గ్యారెంటీతో కార్పొరేషన్ తీసుకున్న ఋణాలు కార్పొరేషన్లే చెల్లించే అంశాన్ని కూడా స్పష్టంగా దాంట్లో పొందుపరిచాం. రూ.95,462 కోట్లు వాటిని చూపించడం జరిగింది. గ్యారెంటీ లేకుండా వివిధ కార్పొరేషన్ తీసుకున్న ఋణాలు రూ.59,414 కోట్లుగా, మొత్తంగా రూ.6,71,757 కోట్లుగా ఆ శ్వేతపత్రంలో స్పష్టంగా చూపించడం జరిగింది. గత సంవత్సరం ఈ రాష్ట్రప్రభుత్వం ఏం చేసింది అనే అంశాలతోబాటు ఈ శ్వేత పత్రంలో మేము చూపించిన అప్పులు సక్రమంగా లేవు, సభనూ, ప్రజలను తప్పు దోవ పట్టించారు. అంతేకాకుండా, గత సంవత్సర కాలంగా మీరు అప్పులు ఎక్కువగా చేశారు. చేసిన అప్పులతో ఏమీ ఆస్తులు సృష్టించలేదు. ఏమీ చేయకుండా తెచ్చిన అప్పులన్నింటినీ దుబారా చేశారని చాలా ఆందోళన చెందుతూ గౌరవ సభ్యులు, ఆర్థిక శాఖామంత్రిగా పని చేసినటువంటి మిత్రులు హరీష్ రావుగారు చాలా ఆందోళన చెందుతూ

సభలో, సభ బయట కూడా చాలా పెద్దయెత్తున మాట్లాడుతూ వచ్చారు. దీనికి సంబంధించి రాష్ట్రప్రజలకి ఆనాడు ఏ రకంగా ఐతే శ్వేత పత్రానికి సంబంధించిన సమాచారం ఇచ్చామో, ఆ ఇచ్చిన సమాచారం తప్పని చెప్పి వారు కొన్ని ఆర్.బి.ఐ.కు సంబంధించిన రిపోర్ట్ తీసుకొని వచ్చి చూపిస్తా ఉన్నారు. ప్రజలు కూడా నమ్మే ప్రమాదం ఉంది. ఎందుకంటే, ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లుగా చూపించడం వారికి వెన్నతో పెట్టిన విద్య. అందుకే వాస్తవ విషయాలు రాష్ట్రప్రజలకు తెలియాలనే ఆలోచనతోనే 'రాష్ట్ర ఋణాలు– స్వల్ప వ్యవధి' లో ఈ రాష్ట్ర ప్రభుత్వమే ముందుకు వచ్చి చర్చ మొదలు పెట్టింది. శ్వేత పత్రంలో ఏం చూపించాం అనేది చెప్పదలచుకున్నాను. శ్వేత పత్రంలో పేజీ నెం.20, టేబుల్ నెం.9 లో చాలా స్పష్టంగా మేం ఇచ్చిన నోట్ ప్రకారమే FRBM Loans రూ.3,89,673 కోట్లు, Government Guaranteed loans raised by SPVs but are serviced by Government రూ.1,27,208 కోట్లు, Government Guaranteed Loans which are raised by SPVs but are serviced by them Rs.95,462 Crores, Non-Guaranteed loans raised and are serviced by SPVs/ Corporations/ Institutions Rs.59,414 Crores. వాస్తవంగా మేమారోజు ఉన్నటువంటి అప్పుకు సంబంధించి చూపించింది, రూ.6,71,157 కోట్లు, వాస్తవానికి దీనికంటే ఇంకా ఎక్కువుంది. దానిని కూడా పెండింగ్ బిల్స్ సంబంధించి పేజి నెం.30... సపరేట్‌గా చూపించాము...దాంట్లో ఏముంది pending bills రూ.40,154 కోట్లుంది. ఈ తెచ్చిన అప్పులు కాకుండా ప్రజలకి, కార్పొరేషన్లకి, మిగతా వాటికి, మిగతా సంస్థలకి, ఉద్యోగస్తులకి, చిన్న చిన్న కాంట్రాక్టులకి, మిగతా చిన్న చిన్న ఉద్యోగస్తులకు కావలసినటువంటి పెన్షన్స్, ప్రావిడెంట్ ఫండ్స్‌కి, లాస్ట్ టైం మెస్ బిల్స్‌కి, లాస్ట్ ఇయర్ ఆసుపత్రి నుంచి వచ్చే మందులకి అన్నింటికీ కలిపి రూ.40 వేల కోట్లు అప్పులు పెట్టి పోయారు. ఆ అప్పు కూడా ప్రభుత్వం కట్టాల్సింది. అవీ, ఇవి కలిపితే రూ.7,11,911 కోట్ల రూపాయలు ఆనాడు ఉన్నటువంటి అప్పు. దీనికి సంబంధించి ఈ మూడు అంశాల్లో వారికేదీ అభ్యంతరం లేదనట్లుగానే సభలో మాట్లాడారు, బయట కూడా మాట్లాడారు. వారు అభ్యంతరం చెప్పేది ఒక దానిలోనే వీటన్నింటిలో, Government Guaranteed Loans raised by SPVs but are serviced by Government రూ.1,27,208 కోట్లు లేవు, అది మీరు ఎక్కువగా చూపిస్తా ఉన్నారు, అదేదో రూ.38,000 కోట్లుంది కదా ఎక్కువైలా చూపిస్తున్నారు, సభను తప్పుదోవపట్టిస్తున్నారు, ఇది కరెక్టు కాదన్నారు. దాని గురించి కూడా సవివరంగా సభకి రాష్ట్ర ప్రజలకు వివరిస్తాను. దానితోబాటు ఇంకో అంశం కూడా చెప్పారు. ఈ సంవత్సర కాలం నుంచి లక్ష కోట్ల పైగా అప్పు చేశారు. ఆస్తులు సృష్టించ లేదు, దుబారా చేశారు, ఎవరికీ ఏమి చేయలేదన్నారు. దానికి సంబంధించి ఒకదాని తరువాత ఒకటి వివరిస్తూ వస్తాను. ముందుగా సంవత్సర కాలం నుంచి మేమేమి చేశామనేది నీ దృష్టికి తీసుకొని వస్తాను. సంవత్సర కాలం నుంచి వారు చెప్పినట్లుగా ఏ దాంట్లో ఎంత తీసుకున్నదనేది చాలా స్పష్టంగా సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఉదాహరణకి FRBM లోన్స్ మేము తీసుకువచ్చింది రూ.52118 కోట్లు. మేము ప్రిన్సిపల్ అమౌంట్ కట్టింది రూ.17,018, interest కట్టింది రూ.26,298 కోట్లు..

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా)మేము ఆర్‌బిఐ పేపర్ తెచ్చాము, మూడున్నర వేల కోట్లు తక్కువ చెబుతున్నారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- నేను చెబుతాను. నేను పూర్తిగా అన్ని వివరాలు ఇచ్చిన తరువాత మీకింకేమైనా డౌట్ ఉంటే, దానిని కూడా వివరించిన తరువాతనే సభలో నుంచి బయటకు వెళుతాను అధ్యక్షా. ఈరోజు సంపూర్ణంగా సమాచారం మీకివ్వడం కోసం నేనొచ్చాను. తప్పనిసరిగా ఆర్‌బిఐది కూడా మీకిస్తాను. రూ.43,317 కోట్లు మేము FRBM లోన్స్‌లో అప్పు రీపేమెంట్ కట్టినది వాస్తవం. దాదాపు దానితోబాటు Government Guaranteed Loans raised by SPVs but are serviced by Government దీనిలో రూ.2,823 కోట్లు తీసుకువస్తే, ప్రిన్సిపల్ అమౌంట్‌కు సంబంధించి రూ.10,821 కోట్లు కట్టాము. కేవలం తీసుకువచ్చింది రూ.2,823 కోట్లు మాత్రమే. అట్లాగే

interest కట్టింది రూ.9,668 కోట్లు, మొత్తంగా రూ.20,479 కోట్లు కట్టాం. తీసుకువచ్చింది రూ.2,823 కోట్లు, కట్టింది రూ.20,470 కోట్లు . అంటే, అదనంగా రూ.17656 కోట్లు తీర్చాము. ఈ రెండు కలిపితే మేము అదనంగా రూ.8,855 కోట్లు, ఇప్పటివరకూ అప్పు కాకుండా రాష్ట్రప్రభుత్వం నుంచి వచ్చిన ఆదాయం నుంచి కట్టింది. ఇకపోతే Government Guaranteed Loans which are raised by SPVs but are serviced by them గ్యారెంటీస్ ద్వారా రూ.40,203 కోట్లు, కట్టింది రూ. 41,118 కోట్లు అధ్యక్షా.

2.10 మ. వీళ్లు గ్యారెంటీ ద్వారా మేప్ చేసుకుంది 11,103 కోట్లు అయితే కట్టింది రూ.13,450 కోట్లు. అంటే అదనంగా రూ.2,347 కోట్లు అదనంగా సంవత్సర కాలంలో కార్పోరేషన్ ద్వారా క్లియర్ చేసింది. అంతిమంగా మొత్తంగా ఎఫ్.ఆర్.బి.ఎం, ఆ కార్పోరేషన్, ఈ కార్పోరేషన్ ద్వారా తీసుకొచ్చి దుబారా ఖర్చు చేశారు అంటే ఎవ్వరూ ఖర్చు చేయలేదు అధ్యక్షా. వీటన్నిటిద్వారా ఎఫ్.ఆర్.బి.ఎం బ్యాలెన్స్ క్లోజ్ కానీ ఎస్.పి.వి కానీ లేకపోతే గ్యారెంటీస్ ద్వారా వచ్చినటువంటి, క్లియర్ చేసినటువంటి లేకపోతే తీసుకుని వర్కింగ్ క్యాపిటల్ కోసం ఖర్చు పెట్టినటువంటివి అన్నీ అన్నీ చూస్తే 1 లక్ష 6247 కోట్లుగా ఉంటే, కట్టింది 1 లక్ష 18 వేల 364 కోట్లు. అంటే అదనంగా తెచ్చిన అప్పు వీటికంటే కూడా అదనంగా రూ. 12 వేల 117 కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వం అప్పుల పేరు మీద వడ్డీల పేరుమీద కట్టింది అధ్యక్షా.

దీనితోపాటు నేను ఇంకొకటి కూడా చెప్పదలచుకున్నాను. మీరు 40 వేల కోట్ల రూపాయల పెండింగు బిల్లులు పెట్టిపోతే రూ.12 వేల కోట్ల రూపాయల బిల్లు క్లియర్ చేసి ఆ 44 వేల కోట్ల రూపాయలని 28 వేల కోట్ల రూపాయలకు కుదించాము. అంటే అక్కడ రూ.12 వేల కోట్ల రూపాయలు ఇక్కడ రూ.15 వేల కోట్ల రూపాయలు. అంటే దాదాపు 24 వేల కోట్ల పైబడి మేము చేసేటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మిగతా కార్యక్రమాలు ఉద్యోగస్తులకు మొదటి నెల ఇచ్చే జీతలతో పథకాలు ఇవన్నీ కాకుండా మీరు చేసిన అప్పులకు సంబంధించిన భారం మోస్తూ ఆ అప్పుల భారాన్ని నేను తీర్చింది రూ.24 వేల కోట్ల పైబడి. ఇది సంవత్సర కాలం నుంచి మీరేంచేశారు, మీరేంచేశారు అంటే ఇది అధ్యక్షా. పోనీ ఇంతటితోనే ఆగామా? అధ్యక్షా మేము ఇంతటితో ఆగలేదు. ఈ అప్పులు కడుతూనే రాష్ట్ర ప్రజల కోసం మేము చాలా కార్యక్రమాలు చేయాలి కదా! చాలా కోరికతో రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం కదా. తెచ్చుకున్న రాష్ట్రాన్ని వాళ్ళు ఏమీ చేయకుండా పదేళ్ళుగా అప్పుల పాలు చేసి గాలికి వదిలేస్తే, నిరుద్యోగ యువతీ యువకులను వదిలేయలేము కదా.

అలాగే ఉద్యోగస్తులకి ప్రతి నెలా జీతం వస్తుందని, మా రాష్ట్రంలో మేము గౌరవంగా తలెత్తుకుని బ్రతుకుతున్నామని సకల జనుల సమ్మెలో పాల్గొన్న లక్షలాదిమంది ఉద్యోగస్తులు 15వ తారీఖు తరువాత జీతాలు వస్తావుంటే తట్టుకోలేక చెప్పుకోలేక ఇబ్బందిపడుతున్న వాళ్లకి జీతాలు ఇవ్వాలి కదా! వారందరినీ కూడా దృష్టిలో పెట్టుకుని మేము మార్చి నెల నుంచి ఒకటవ తారీఖు నుంచి ఈ రాష్ట్రంలో ఉన్న ఉద్యోగస్తులందరికీ అధ్యక్షా 3లక్షల 69 వేల 200 మంది రెగ్యులర్ ఎంప్లాయీస్‌కి, 2 లక్షల 88 వేల పెన్షనర్లకి మన ప్రజాప్రభుత్వం వచ్చిన తరువాత మార్చి నెల ఒకటవ తారీఖు నుంచి ఈనాటి వరకు మొదటి తారీఖు నాడే జీతాలు వచ్చేటట్టుగా ఈ ఆర్థిక వ్యవస్థని గాడిలో పెట్టి జీతాలు ఇస్తున్నాము.

వాటితోపాటూ రైతు భరోసాకి రూ.7,628 కోట్లు కట్టాము, రైతు రుణమాఫీకి అధ్యక్షా వీళ్ళు చేసిన అప్పులు కాకుండా రైతు రుణమాఫీకి సంబంధించి రూ.20,615 కోట్ల రూపాయలు హార్డ్ క్యాష్‌ని మా ప్రభుత్వం రైతుల అకౌంట్లలోకి ట్రాన్స్‌ఫర్ చేశాము. రైతుల్ని వ్యవసాయపరంగా ఆర్థికంగా నిలదొక్కుకుని వారి పరిస్థితిని నిలబెట్టడం కోసం మేము ఇచ్చినటువంటి మాట ప్రకారం.

అధ్యక్షా, వాళ్లు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి 2014వ సంవత్సరం నుంచి 2018వ సంవత్సరం వరకు నాలుగు దఫాలుగా ఇన్‌స్టాల్‌మెంట్లు ఇస్తే వాటి ద్వారా పెరిగినటువంటి వడ్డీ చూస్తే ఆ వడ్డీకే వాళ్ళిచ్చిన డబ్బులు సరిపోయాయి తప్ప అసలు అట్లాగే ఉండిపోయింది. 2018 నుంచి 2023 వరకు మళ్ళీ లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలుగా చేయకుండా చివరి

సంవత్సరంలో అరకొరగా ఇచ్చి గాలికి వదిలేశారు. లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి అధిక బడ్జెట్‌తో ఈ రాష్ట్రాన్ని మీకు అప్పజెప్తే, నాలుగు కాదు పది సంవత్సరాలల్లో కూడా రుణమాఫీ చేయలేనటువంటి వీళ్ళు మేము రెండు లక్షలు ఉన్న వారందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి సంవత్సరంలోనే 20 వేల కోట్ల రూపాయలు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి ప్రజల కోసం నిలబడ్డాము అధ్యక్షా. రైతుల కోసం నిలబడ్డాం.

అధ్యక్షా, ఈ రుణమాఫీకి మేమేమీ రాష్ట్ర ఆస్తులు అమ్మలేదు. హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టునో, లేదా హైదరాబాదు చుట్టూ ఉన్న అవుటర్ రింగ్ రోడ్డునో ఎవరికో లీజుకి ఇవ్వలేదు. లేకపోతే హైదరాబాదు నగరాన్ని సగం పన్నులు మీరు వసూలు చేసుకోండి 30 ఏళ్ళ తరువాత అవి నాకు కట్టండని ఎవరికీ ఇవ్వలేదు వాళ్ళలాగ. అవేమీ చేయకుండానే మేము ఇవన్నీ చేసుకుంటూ ముందుకు వెళుతున్నాము. చేసుకుంటూనే 11 వేల 382 కోట్ల రూపాయలు ఇచ్చాము. రాజీవ్ ఆరోగ్యశ్రీ నిధులను వాళ్ళు చాలా పెండింగు పెట్టిపోతే 890 కోట్ల రూపాయల బిల్లులు క్లియరు చేసుకుంటూ వచ్చాము.

ఎల్.పి.జి సబ్సిడీ అండర్ మహాలక్ష్మీ స్కీము మన రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళలందరూ కూడా మహాలక్ష్ముల లాగా గౌరవించాలని కాంగ్రెస్ పార్టీ ఆనాడు ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకోవడం కోసం, అర్హత కలిగినటువంటి ప్రతి కుటుంబానికీ రూ.500లకే గ్యాస్ సిలిండరు ఇచ్చేటువంటి కార్యక్రమాన్ని సంపూర్ణంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తూ ఎప్పటికప్పుడు ఆ డబ్బును కూడా .. మేము పెండింగు పెట్టడం లేదు మేము సివిల్ సప్లైస్‌కి రూ.442 కోట్ల కట్టాము.

గృహజ్యోతి – ఈ రాష్ట్రంలో ఉన్న పేదవారందరికీ కూడా 200 యూనిట్ల లోపున వాడుకునే వాళ్ళందరికీ ఉచితంగా కరెంటు ఇస్తామని ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకోవడం కోసం మార్చి నెల నుంచే ఈ రాష్ట్రంలో ఎంతమంది అర్హులైన వాళ్ళు ఉన్నారో వాళ్ళందరికీ ఈరోజు ఉచితంగా కరెంటు ఇస్తున్నాము. జీరో బిల్లు ఇస్తున్నాము. దానికి సంబంధించి ప్రతినెలా బిల్లులు క్లియర్ చేసుకుంటూ పోతున్నాము. పెండింగు పెట్టలేదు అధ్యక్షా. మేమేమీ అప్పు పెట్టలేదు వాళ్లకి., డిస్కంలకి. మేము రూ.1,234 కోట్లు ప్రభుత్వం నుంచి ప్రతీనెలా కడుతున్నాము అధ్యక్షా.

పవర్ సబ్సిడీ – వ్యవసాయానికి సంబంధించి రైతులకు క్వాలిటీ పవర్ ఇవ్వాలనే మా పేటెంట్ ఏదైతే ఉందో ఉచితంగా రైతులకు ఇచ్చే వ్యవసాయానికి సంబంధించిన కరెంటుని క్వాలిటీ పవర్ ఇస్తూ, వాళ్ళకి ఇబ్బంది లేకుండా చేయడం కోసం రూ.11 వేల 141 కోట్లు వారికి సబ్సిడీ పేరుమీద కట్టాము అధ్యక్షా. దీనికి సంబంధించిన డబ్బులను ప్రతినెలా మనమేమీ బకాయిలు పెట్టడం లేదు. ప్రతినెలా వారికి డబ్బులు కట్టుకుంటూ వచ్చాము. మీరెంత బకాయిలు పెట్టారో నేను చెపుతాను. (బి.ఆర్.ఎస్ సభ్యులను ఉద్ధేశించి).

ఇన్సూరెన్స్ టు ఫార్మర్స్– రైతు ప్రభుత్వాలు రైతుల గురించి చాలా గొప్పగా చెపుతుంటారు. వారు వచ్చిన దగ్గర నుంచి ఇన్సూరెన్సు బంద్ చేశారు. పంట నష్టపరిహారం బంద్ చేశారు, డ్రిప్ ఇరిగేషన్ బంద్ చేశారు . పాలీ హౌస్‌ని బంద్ చేశారు. మెకానైజేషన్ ఆఫ్ అగ్రికల్చర్ బంద్ చేశారు.

(బీఆర్ఎస్ సభ్యులు శ్రీ టి. హరీష్ రావు గారు.. తప్పు అని కామెంట్ చేశారు)

అధ్యక్షా, మొత్తాన్నీ అన్నిటినీ ఎత్తేసి గాలికి వదిలేస్తే మేము అధికారంలోకి రాగానే రైతులకి ఇన్సూరెన్సు ఉండాలని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు రైతు సన్నిహితులు, వ్యవసాయ శాఖ వారందరినీ కూర్చోపెట్టి ఇన్సూరెన్సు కట్టాల్సిందే అని మా అందరికీ చెపితే మేము రూపాయి రూపాయి పోగేసి రూ.1,514 కోట్ల రూపాయలు రైతుల కోసం ఇన్సూరెన్సు ప్రీమియం మేము కట్టాము అధ్యక్షా. వదిలేశారు వాళ్ళు గాలికి.

రైస్ సబ్సిడీ– రైస్ సబ్సిడీ అధ్యక్షా, ఎక్కడా ఒక్క రూపాయి కూడా పెండింగు పెట్టలేదు. రూ. 1,647 కోట్ల రూపాయలు రైస్ సబ్సిడీ బిల్లులను క్లియర్ చేసుకుంటూ వచ్చాము. ప్రతినెలా సబ్సిడీకి సంబంధించిన డబ్బులు ఇచ్చుకుంటూ పోతావున్నాము.

2.20 మ. అధ్యక్షా, నిన్న చాలా మాట్లాడారు. స్కాలర్‌షిప్స్ గురించి, డైట్ గురించి. డైట్ బిల్స్ గురించి చెప్పాలి. పదేళ్లు అధ్యక్షా. ఈ రాష్ట్రంలో ఏ పని చేసినా పెరిగిన ధరలకనుగుణంగా ధరలు పెంచుకుంటూ, వాళ్లకు బిల్లులిచ్చే సాంప్రదాయం ఉన్న ఈ ప్రభుత్వంలో, మరి పదేళ్లు హాస్టల్స్‌లో, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో,హాస్పిటల్స్ లేదా జైళ్లలో గాని పెట్టేటటువంటి భోజనాల విషయంలో పదేళ్లు వీళ్లు పెరిగిన ధరలకనుగుణంగా రూపాయి కూడా పెంచలేదు. అలా పెంచకపోవడం వలన వాళ్లకు సప్లై చేసేవాళ్లు కూరగాయలు, పాలు, గుడ్లు, బియ్యం ఇతరత్రా సామాగ్రి వాళ్లకు పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వకపోవడం వలన చివరికి ముక్కిపోయినవో, మురిగిపోయినవో సప్లై చేస్తుంటే, వాటినే వండిపెడుతుంటే చాలా చోట్ల అనారోగ్యానికి గురై, పిల్లలు బాధపడుతా ఉంటే కూడా వీళ్లకి కనికరం కలగలేదు. పెంచలేదు. మేమొచ్చిన తరువాత, ముఖ్యమంత్రిగారు యావత్ మంత్రిమండలి, అంతా కలిసి, కూర్చుని ఆలోచన చేశాము. ఈ బిడ్డల భవిష్యత్తే ఈ రాష్ట్ర భవిష్యత్తు. వీళ్ల భవిష్యత్తు బాగుండాలని చెప్పి, ఆరోగ్యకరంగా న్యూట్రిషియస్‌గా ఎదగాలంటే వాళ్ల డైట్ చార్జీలు పెంచాలని ఒకటే సారి 40 శాతం డైట్ చార్జీలు పెంచింది ఈ ప్రభుత్వం. అలాగే కాస్మటిక్ చార్జీలు 200 శాతం పెంచాము. ఇది ఈ రాష్ట్ర బిడ్డల పైన మాకున్న మమకారం, బాధ్యత. ఆ బాధ్యతను మేము నిర్వర్తించుకుంటూ పోతుంటే, వీళ్లు తగుదునమ్మా అని రెసిడెన్షియల్ స్కూల్స్‌కి పోతున్నారు. అక్కడ వాళ్లు స్కూల్ బిల్డింగ్స్ కట్టలేదు, వాళ్ల భోజనానికి అయ్యే డబ్బులూ పెంచలేదు, ఇప్పుడు తగుదునమ్మా అని వాళ్లకోసం పోరాటం చేస్తున్నామంటున్నారు. వాళ్లకోసమే ఉద్యమిస్తున్నాం, వాళ్ల కోసమే బతుకుతున్నామంటున్నారు. మేము కేవలం డైట్ బిల్లు పెంచడమే కాదు, ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌కి సంబంధించి మౌలిక వసతులు కూడా పెంచుతున్నాము. ఆనాడు అక్కడే భోజనం, అక్కడే పాఠాలు, అక్కడే పడుకోవడం. ఈ ఇబ్బంది ఏమిటని ఆలోచన చెసి, మొత్తం మంత్రి మండలి అంతా కూర్చుని, మొత్తం భారతదేశం మన వైపు చూడాలనే ఆలోచన కలిగే విధంగా గొప్పగా, గర్వంగా ఉండేటట్లు Young India Integrated Residential Schools ని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం డిజైన్ చేసి, ముందుకుపోతున్నది. అన్ని శాసన సభనియోజకవర్గాలకు శాంక్షన్ చేసి, ముందుకు పోతున్నాము. ఇది ఇంటర్నేషనల్‌స్టాండర్డ్స్‌లో ఉండే అద్భుతమైన రెసిడెన్షియల్ స్కూల్స్. ఇది ఈ రాష్ట్రప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్.

అలాగే ఆర్‌టిసికి సంబంధించి మహాలక్ష్మి పథకం క్రింద ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళలందరినీ మహాలక్ష్ములుగా మేము గౌరవిస్తున్నాం, పూజిస్తున్నాం, అది మన సాంప్రదాయం కూడా. అందుకని వాళ్లకోసం మేమొక పథకాన్ని తెచ్చాం. ఈ రాష్ట్రంలో ఏ మూల నుండి ఎక్కడికి ప్రయాణం చేసినా, ఆర్‌టిసి బస్సులో ఉచితంగా వాళ్లు ప్రయాణం చేయడానికి మేము అనౌన్స్ చేశాం. రాగానే, ఆలస్యమవుతుందేమోనని, ప్రమాణస్వీకారం చేసిన అరగంటలోనే, బయటకుపోతే ఆలస్యమవుతుందేమోనని, బస్సులు కూడా ఇదే అసెంబ్లీకి తెప్పించుకుని ఇక్కడినుంచే ఆర్టీసి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభం చేసి, దాని కోసం రూ.1376 కోట్లు ఆర్టీసీకి చెల్లించాము. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులు చెల్లించడం వలన రాష్ట్రంలో ఉన్న మహిళలు కోట్ల సార్లు ఆ బస్సుల్లో ఉచితంగా తల్లిగారింటికో, బిడ్డల దగ్గరకో, ఆసుపత్రులకో, పెళ్లిళకో, లేకపోతే దేవాలయాలకో ఎక్కడబడితే అక్కడికి ఉచితంగా ప్రయాణం చేయగలుగుతున్నారు. అలాప్రయాణం చేసిన టిక్కెట్ల ధరని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థకు ప్రతి నెలా డబ్బులు కట్టడం వలన, ఇప్పటివరకు రూ. 1376 కోట్లు తద్వారా ఆ సంస్థ operational profitsలోకి వచ్చి, ఆర్టీసి ఏమైపోతుందోననే ఆందోళన నుండి అద్భుతంగా ఈ రోజు ఎదుగుతున్నది. ఇలా రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్కన మహిళలకు మేలు చేస్తూ, మరోపక్క ప్రభుత్వ రంగ సంస్థను బతికించుకుంటూ ముందుకు వెళుతున్నాము. దానితో పాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌కి సంబంధించి రూ.2311 కోట్లు విడుదల చేశాము. అంటే వీటన్నిటితో పాటు, జీతాలకు సంబంధించి రూ.61,194 కోట్లు ఈ పది, పదకొండు నెలల్లో రాష్ట్రప్రభుత్వం ఖర్చుపెట్టింది. ఒక పక్కన అప్పులు కడుతూ, ఇంకో పక్కన ఇవన్నీ చేసుకుంటూ, ప్రజల కోసం ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసుకుంటూ, ముందుకుపోతున్నాము. ఏం జేసింది రాష్ట్ర ప్రభుత్వం,

డబ్బులన్నీ దుబారా చేసింది అంటున్నారు. ఏం దుబారా చేశాం? మీరు తీసుకొచ్చిన డబ్బులకి వడ్డీలు, అసలు కట్టలేక ఆ కట్టే కార్యక్రమంలో ఈ రాష్ట్రాన్ని, ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టుకుంటూ ముందుకుపోతున్నాము. ఇది నేను గత సంవత్సరంగా ఏం చేశారని అడగిన దానికి చెబుతున్నాను. ఇంకాఏదైనా సమగ్ర సమాచారం కావాలంటే నా దగ్గరుంది. హరీష్‌రావుగారు చాలా సంవత్సరాలుగా ఆర్థిక శాఖ మంత్రిగా చేశారు, అంతకుముందు హెల్త్ మినిస్టర్‌గా కూడా పనిచేశారు. అంతకుముందు మా ప్రభుత్వంలో కూడా యూత్ సర్వీసెస్ మంత్రిగా పనిచేశారు. 2004లో. సో వారికి అనుభవం ఉంది అధ్యక్షా. ఒక వేళ అనుభవం లేని మంత్రిగారు మాట్లాడారన్నా, గౌరవ సభ్యులు మాట్లాడారన్నా, నేను అర్థం చేసుకోగలను. మరి హరీష్‌రావుగారు,అంత అనుభవం ఉన్నటువంటి వారు RBIఇచ్చిన రిపోర్టును తీసుకొచ్చి ఈ రిపోర్టును చూపిస్తూ సభను తప్పుదోవపట్టిస్తున్నారని మాట్లాడుతున్నారు. Coming to that point only.

ఇప్పుడు RBI Report గురించి మాట్లాడుకుందాం. ఈ RBI Report అంటే ఏమిటి? ఈ పుస్తకం నుండే ఒక కాగితం తీసుకొచ్చి, వారు చూపిస్తున్నారు. Handbook of Statistics in Indian States 2023-24. ఇందులో గ్యారెంటీలకు సంబంధించిన ఒక column, FRBM Loans, and guarantees కి సంబంధించినది వారు ఉటంకిస్తూ ఆ కాగితాల్ని మీడియాలో, అలాగే సభలో చూపిస్తూ శ్వేతపత్రం పేరు మీద అన్నీ తప్పులు చూపించారు, వీళ్ల మీద ప్రివిలేజ్ మోషన్ ఇవ్వాలని చెప్పి బయట, లోపల మాట్లాడుతున్నారు. ప్రివిలేజ్ మోషన్ ఎవరి మీద ఇవ్వాలో వాస్తవాలు సభలో పెడితే, అంతా చెప్పిన తరువాత సభలో నిర్ణయం చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ముందుగా పేజీ నెంబర్ 478. Composition of outstanding liabilities in 2024 దానికి సంబంధించి అందులో outstanding liabilities రూ.3,89,673 కోట్లు. దీనికి సంబంధించి వారికేం ఇబ్బంది లేదనుకుంటాను. వారి ఇబ్బంది ఏమిటో నేను చూపిస్తున్నాను. ఈ RBI నివేదిక కూడాఎందుకు చూపించానంటే, దాని సోర్స్ కూడా చెబుతాను. దీని సోర్స్ ఏమిటంటే Budget Document of the State Governments, అంటే ఏ బుక్ అయితే మనం బడ్జెట్ రూపేణా, ఏ చట్టసభలో ప్రవేశపెడతామో ఆ బడ్జెట్ పుస్తకంలో ఉన్న దానినే ఇందులో పొందుపరుస్తూ, సోర్స్‌గా, ప్రింట్ చేశారు. ఇందులో సపరేట్‌గా ఆడిట్ చేసో, కరెక్టు ఉందనో, తప్పుందనో చూసి కాదు. ఈ బడ్జెట్ బుక్‌లో మనం ఏది చూపితే దాన్ని వారు ప్రింట్ చేసి, బయటకు ఇస్తుంటారు. అందుకోసం వాళ్లు చాలా పకడ్బందీగా సోర్స్ అని కూడా రాశారు. దీని గురించి నేను మరొకసారిచదివి వినిపిస్తాను. సోర్స్ అంటే Budget document of the State Government. అంటే ఆరోజు హరిష్‌రావు గారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ డాక్యుమెంటుని ఆధారంగా చేసుకుని RBI వాళ్లు ప్రింట్ చేసినటువంటి డాక్యుమెంటు. RBI seperateగా ప్రింట్ చేస్తే దాన్ని చూసి హరీష్‌రావు గారు చెప్పడం లేదిక్కడ. హరీష్‌రావు గారు ప్రింట్ చేసినదాన్నే RBI వాళ్లు ప్రింట్ చేసి, బయటకు ఇచ్చిన దాన్ని, వారు తీసుకొచ్చి, మళ్లీ అదే చెబుతున్నారు.

అలాగే గ్యారెంటీస్‌కి సంబంధించి. ఇందులో పేజి నెంబర్ 480 అందులో ఏం చెబుతున్నారంటే Telangana State ఇందులో రెండు అంశాలున్నాయి. 2023-24కి సంబంధించి ప్రింట్ చేసిచ్చారు. దీనికి కూడా సోర్స్ హరీష్‌రావు గారు పెట్టినటువంటి బడ్జెట్ బుక్కే అధ్యక్షా. ఆ పేజీలో చివరన సోర్స్ అని ప్రింట్ చేస్తారు. అందులో Budget Estimates..Source .. A Study of Budget by Reserve Bank of India on various issues అంటే మీరు, మీతో పాటు దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఆయా ఆర్థిక శాఖామాత్యులు పెట్టిన బుక్కుల్లో ప్రింట్ చేసిన లెక్కల్ని ఆర్‌బిఐ ప్రింట్ చేసిచ్చే బుక్కు ఇది. దానిలో ఏం చూపిస్తున్నారంటే 2022 వరకు తెలంగాణకు సంబంధించి State-wise Outstanding Gurarantees of State Governments. ఇప్పుడు హరీష్‌రావు గారి ఆవేదనంతా ఇదే. ఆందోళన కూడా ఇదే.

2.30 మ. వారి ఆందోళన దీనిలోనే ఉంది అధ్యక్షా. దీనిలో 2022లో యాక్చువల్స్ అంటే ఏమిటంటే అధ్యక్షా. మనం ప్రజెంట్ చేసిన తరువాత, వాటిని ఆర్‌బిఐ తీసుకున్న

తరువాత వాటన్నింటిని సిఏజి వారు ఆడిట్ చేసి యాక్చువల్స్ ఇస్తారు. వీరు ప్రవేశపెట్టిన దానికంటే ముందు సంవత్సరం యాక్చువల్స్ ఇదే గ్యారంటీలకు సంబంధించి ఇదే బుక్కులో రూ. 1,35,282 కోట్లు ఉంది.

SRI AKBARUDDIN OWAISI :- Hon'ble Speaker Sir, sorry for intervening. You have laid today's Agenda Sir, Thursday, the 19th December, 2024, Fifth day of the Fourth Session. The first item is Questions and Answers. The second item is Paper to be laid on the Table. The third is the Government Bills Sir. The first Bill is The Telangana Bhu Bharati (Record of Rights in Land) Bill, 2024, the second is The Telangana Municipalities (Amendment) Bill, 2024, the third is the Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2024 and the fourth is The Telangana Panchayat Raj (Amendment) Bill, 2024. Then the fourth item is Short Discussions. The first Short Discussion is on Outstanding Liabilities of the State and the second Short Discussion is on Rythu Bharosa. Sir, I do understand that the Government has a right and Hon'ble Speaker, you also have the right to take up any issue listed in the Agenda. But there is a parliamentary practice where the Floor Leaders are taken into confidence and they are informed that this is the reason we will jump in the order. Sir, I came to the Office of the Hon'ble Speaker and asked, and I was told that we will be taking up the Bills. Sir, I was sitting there preparing for the Bills and suddenly what we see is that you have taken up the Short Discussion. It is so unfair Sir. You have to come for our rescue Sir. I am not questioning your authority Sir. You can take up anything Sir but the Floor Leaders should be taken into confidence and I am not against the Short Discussion. Sir, three times, we have already had the discussion, three times the question has come and this is the 8th time that the House is discussing on the Finances and Loans Sir. And after 9 times, they say n-numbers Sir, n-numbers we are discussing on the finances, loans, liabilities and interests. Sir, this is 7th or 8th time. Sir, I am not against this but please take us into confidence. We have to prepare Sir. I was preparing for the Bills and suddenly I saw that the Short Discussion has commenced. I also want to know whether after this Short Discussion, are we going to continue with the second Short Discussion so that at least I will go and prepare for that? Are you doing that and not going for the Bills Sir? We need a clarification Sir so that we can at least prepare ourselves. I request you to please come for our rescue. And once again, I am saying that I am not questioning your authority at all Sir. You have all the rights to take up anything Sir, but it is a parliamentary practice where all the Floor Leaders are being taken into confidence. Hon'ble Chief Minister and the concerned Minister might have to go somewhere for attending some meeting and as such we will take up this issue first, so that we can go and prepare. At least, you do this much of co-ordination Sir.

Sir, in the Parliament, whenever a Session is announced, they announce that the Parliament Session will start on this day and it will end on this day but still we don't know when we are ending this Winter Session. Every time, the BAC is convened. Whatever the decision has been taken in BAC it is circulated. Up till now, we don't know about its decision. Only one sentence came that the Speaker will decide. Yes Sir, you have the authority, you can decide. But the question is that when are we going to decide? If the Government is unable to run the House, I can understand and imagine how they are running the Government Sir. Sir, please take us into confidence.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా. I fully agree with Akbaruddin Owaisi saheb. అక్బరుద్దీన్‌గారి మాటలతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. బెల్లు కొట్టడానికి పది నిమిషాల ముందు కూడా అసెంబ్లీ సెక్రటరీ గారి దగ్గరికి నేను వెళ్లి ఏ సబ్జెక్ట్ తీసుకుంటారు సెక్రటరీ గారు అంటే తెలవదు సార్, స్పీకర్ గారు డిసైడ్ చేస్తారని చెప్పారు. Is it the way? నేను విప్‌లను అడిగాను. యాక్చువల్‌గా ఎల్‌పి మినిస్టర్‌గారి డ్యూటీ, విప్‌ల డ్యూటీ విపక్ష సభ్యులకు ఎప్పటికప్పుడు వచ్చి చెబుతూ, ఈరోజు ఏం బిజినెస్ ఉంటుంది, రేపు ఏం బిజినెస్ ఉంటుందో చెప్పాలి సార్. అసలు బెల్ కొట్టేవరకు కూడా మీరు

ఛైర్‌లో కూర్చొని ఈరోజు ఫైనాన్స్ మినిస్టర్ స్టేట్‌మెంట్ అనే వరకు కూడా మాకు తెలియదు. అది కూడా మీరు స్టేట్‌మెంట్ అని చెప్పినంక స్టేట్‌మెంట్ మా చేతిలో లేదు సార్ అని మీకు చెబితే అప్పుడు స్టేట్‌మెంట్ కాపీ తెచ్చి మా చేతులో పెడుతున్నారు. This is not the way of running the House.

SRI AKBARUDDIN OWAISI:- I went there and asked them about the business that would be taken up. They said that they would be taking up the Bills.

SRI T.HARISH RAO:- I have also asked the Secretary about it 10 minutes back, but the Secretary said that he did not know. What is this? Is it the way of functioning the House? Speaker Sir, you have to give a ruling. సభ్యులకు, విపక్షాలకు చెప్పి అజెండా మార్చవలసి వస్తుంది, ఎమర్జెన్సీ ఉంది అని మాకు చెప్పి మా సహకారంతో .....,

(అంతరాయం)

MR. SPEAKER:- Akbar saheb, you please be seated. I will clarify the issue.

SRI AKBARUDDIN OWAISI:- Sir, if you can kindly clarify, it will be good.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- మీకు discretion ఉంది. మీరు ఏదైనా టేకప్ చేసి టేబుల్ బిల్ చేసిన తరువాత ఏదైనా సబ్జెక్ట్ టేకప్ చేసేటటువంటి discretion మీకు ఉన్నప్పటికీ మీరు సమాచారం అందించవలసిన బాధ్యత ఆ సెక్రటరీగారికి ఉంది అధ్యక్షా. నేను కూడా స్వయంగా సెక్రటరీ గారి దగ్గరికి వెళ్లి మేము దేనిమీద ప్రిపేర్ కావాలని అడిగితే బిల్స్ మీద డిస్కషన్ ఉంటుంది, నేను స్పీకర్‌గారితో మాట్లాడిన తరువాత చెప్తానని చెప్పారు సార్. మేము కూడా బిల్స్ మీద ప్రిపేర్ అయ్యాము. గత ప్రభుత్వం చేసిందని మీరు కూడా అదే మాదిరిగా చేస్తామని మీరు అనుకోవడం వల్ల మాలాంటి వారికి ఇబ్బంది అవుతుంది. దయచేసి మీరు ఏది చేసినా కూడా ఇన్‌ఫాం చేయండి సార్. మేము ఇక్కడ కూర్చున్న తరువాత కూడా మాకు అజెండా రావడం లేదు. ఇబ్బందిగా ఉంది. ప్రిపేర్ కావడానికి కూడా సమయం ఉండడం లేదు. ఈరోజు లంచ్ అవర్‌లో కూడా బ్రేక్ ఇస్తే ఇక్కడే కూర్చొని ప్రిపేర్ అవుతున్నాము. ఏం డిస్కషన్ జరుగుతుందో తెలియని పరిస్థితులో వారిని అడిగితే అన్ని ప్రిపేర్ అవ్వమని సెక్రటరీ గారు అన్నారు. అన్ని ప్రిపేర్ అవుతాము కానీ ముందు ఏది ప్రియారిటీ ఇవ్వాలో నాకు తెలియాలి కదా సార్. ఖచ్చితంగా చెప్పండి సార్ థ్యాంక్యూ అధ్యక్షా.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ప్రస్తావన వచ్చింది అధ్యక్షా. హరీష్‌రావుగారు ప్రివిలేజ్ మోషన్ నోటీస్ ఇచ్చారు.

(అంతరాయం)

సార్ వినండి సార్. దాని విషయంలో ఏ విధంగా బయట ప్రజలను పక్కదారి పట్టిస్తున్న అంశం. ప్రాధాన్యత తీసుకున్నాము అధ్యక్షా. అప్పులు ఎందుకు చేస్తున్నారో దాని పరంగా తీసుకెళతాము కార్యక్రమాన్ని. మేము చెబుతున్నాము ఈరోజు వారి ప్రస్తావన ముఖ్యము కాదు అంటే, వేరే సబ్జెక్ట్ తీసుకుందాము. మీ సబ్జెక్ట్ ఇష్యూ లేదు అంటే వేరే....., మీ దగ్గర సబ్జెక్ట్ లేదు అంటే ఏదో ప్రజలకు చెప్పాము అంటే చెప్పండి సార్. అదన్నా చెప్పండి. ఇది వద్దంటే ఊరుకుంటాము. అప్పుల విషయంలో ప్రత్యేకమైన ప్రస్తావన చేస్తాను, ప్రజలకు మేము జవాబుదారి అని .....,

(అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI:- Sir, all the Floor Leaders should be taken into confidence.

SRI D.SRIDHAR BABU:- Akbar bhai, I will also tell you. గౌరవ స్పీకర్‌గారికి ఉన్న discretionary powers గానీ, మీకు సంబంధించిన అంశం మీరు ఇచ్చారు, ఏ విధంగా ఇచ్చారు, ఎందుకు చేశారు, ఇదేంది సార్, ఇదేంది. వారు ఎన్నిసార్లు చేయలేదు. ఒక్కొసారి స్పీకర్ గారికి తెలియకుండా, మాకు కూడా తెలియకుండా మేము అనేక సందర్భాలలో చూశాము సార్. నేను ఏం చెప్తున్నాను అంటే ....., సార్ ఏం జరిగిందో నేను చెప్తాను. Whatever decision is taken by the Hon'ble Speaker, we are bound to implement it from the Government's

side. That is a legislative power which we are using Sir, we are using not beyond that and we are taking the permission of the Hon'ble Speaker.

SRI AKBARUDDIN OWAISI:- I am not questioning that. Our only submission is that, please take us into confidence and inform us.

SRI D.SRIDHAR BABU:- Sure Sir, we will definitely take all the Hon'ble Members into confidence. There may be sometimes a slight communication gap. I am not disputing it. Here, we have taken the priority keeping in view the issue which was not there and they have given the privilege notice to the Hon'ble Speaker Sir. I would like to tell Akbar bhai that this subject has been taken up on a priority keeping in view its importance. If the main opposition does not want that… Akbar bhai, we would definitely take you into confidence. Such things happen on some occasions.

2.40 మ. The main opposition does not want that వాళ్లకే రావాలనంటే, వద్దంటే ఫైనాన్స్ మినిస్టర్ గారు కూడా వద్దులే మేము చెప్పేదంతా అబద్ధం, సత్య దూరమైంది.

SRI AKBARUDDIN OWAISI:- Sir, please take us into confidence.

SRI D. SRIDHAR BABU (HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNIVATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS):- Akbar bhai, we will take you into confidence. Sometimes, such things happen. నిన్న రెవెన్యూ చట్టానికి సంబంధించి ప్రిపేర్ కావడానికి వారు సమయం అడిగారు. సమయం ఇవ్వాలనే దృక్పథంతో నిన్నటి నుండి దీని తరువాత ఇంకా సమయం దొరుకుతుందని.., సమయం ఎక్కువ ఇచ్చినా కూడా తప్పేనా సార్? మీరు సమయమిచ్చారు. ఇంకా ఎక్కువ ఇచ్చినా కూడా తప్పా? సమయం ఇస్తే ఎందుకిచ్చారని అడుగుతున్నారు. సమయమివ్వకుంటే ఎందుకు ఇవ్వలేదని అంటున్నారు. I always have the highest respect… Akbar bhai said that we should have told him. Okay, our office should have told him. There might have been some gap. Why should we say sorry when we have not done anything wrong? It is the Hon'ble Speaker's decision which is to be followed. That is not our job. It is not my job to take all of your views. Out of consideration and respect for the Floor Leaders, Akbar bhai being the Floor Leader, we are answerable to him. Who is the Floor Leader of the BRS there? BRS do not have their Floor Leader here. Where is their Floor Leader? How can you say that? Where is your Floor Leader? Sir, I have the highest respect…

వారు చర్చించాలని అనుకోవడం లేదు. నీళ్ళు నీళ్ళుగా పాలు పాలుగా తేల్చడానికి ఈ రోజు ఆర్థిక మంత్రి గారు చెబుతున్న ప్రతి అంశం విషయంలో ఇకవాళ్లకు మాట్లాడడానికి ఏమి లేనట్లుంది. వారు వచ్చి మీద పడే కార్యక్రమం చేస్తున్నారు. నేను ఏం అంటున్నాను.

SRI AKBAR UDDIN OWAISI:- Sir, please take us into confidence.

SRI D. SRIDHAR BABU:- Akbar bhai, I have already told you that we will take you into confidence. I am telling you that there might been some gap. హరీష్‌రావు గారికి కూడా అదే చెబుతున్నాము, చెబుతున్నప్పుడు మీరు ఎందుకు మాట్లాడుతున్నారు? సారీ ఎందుకు చెప్పాలండీ? సారీ చెప్పాల స్పీకర్ గారు? స్పీకర్ గారు సారీ చెప్తారా?

(అంతరాయం)

You are questioning the Speaker and the Institution. Who are you to speak against the Speaker?

SRI AKBARUDDIN OWAISI:- Sir, we have also asked in your Office, but no information was given to us.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, మీకున్న ఫంక్షన్స్ పరంగా మీ ఆఫీస్‌కు సంబంధించి ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి అనుగుణంగా ఈ రోజు మొత్తం శాసనసభ్యులు కూడా ఆ నిర్ణయానికి అనుగుణంగానే ముందుకు సాగాల్సిన సందర్భంలో, లేదు లేదు స్పీకర్ గారు చెప్పింది వినము అంటే

ఏంటి సార్ అది? వాళ్ళ ఇంటెన్షన్ ఏంటి? ప్రధానంగా మెయిన్ అపొజీషన్, బాధ్యత గల అపొజీషన్ సార్. అరే! మీరు ఎట్లా మాట్లాడుతారు మరి? సారీ చెప్పమని ఎట్ల మాట్లాడుతారు?

(అంతరాయం)

Who are you to ask me to say sorry? స్పీకర్ సార్, నేను మిమ్మల్ని కోరేది ఒక్కటే .ఈ రోజు ఇష్యూ సీరియస్‌నెస్ ఉందని మెయిన్ అపొజీషన్ పార్టీ సంబంధించి మీరొక నిర్ణయం తీసుకున్నారు. ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చారు గనుక మీరు సీరియస్‌గా తీసుకొని ఇచ్చారు. So, there is a small communication gap. Akbaruddin ji, the Speaker thought that it is definitely a matter of public importance and hence, we have taken that. Please be satisfied and have contentment. After that, Record of Rights in Land Bill, if you wish to take it, we will take it. If you want to discuss on the Bills, then the Hon'ble Speaker will take a decision. We will do it.

SRI AKBARUDDIN OWAISI:- Sir, I am not questioning the Chair. My only submission is: Please take us into confidence and inform us.

SRI D. SRIDHAR BABU:- I know that all are Hon'ble Members. హరీష్ రావు గారు సీనియర్ మెంబర్, అక్బరుద్దీన్ గారు సీనియర్ మెంబర్. You have to put a request. You can't order. You can't direct the Chair. నేను మీకు సారీ చెప్పాలని.., తప్పు చేస్తే తప్పకుండా సారీ చెప్తాము. మేము వెనక్కి పోము. తప్పు చేస్తే తప్పకుండా సారీ చెప్తాము. ఏం సార్ ఇది? ఇప్పుడు సబ్జెక్ట్ ఇంత సీరియస్‌నెస్ పెట్టుకొని దాన్ని డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.

SRI AKBARUDDIN OWAISI:- Sir, the Chair has the authority. I am not questioning the Chair. You can take up anything. Please inform us. This is my kind submission. I personally went to the Speaker's Office, but failed to get any information.

SRI D. SRIDHAR BABU:- Akbar bhai, I have not told you anything.

(ఈ సందర్భంగా హరీష్‌రావు గారు ఒక్క నిమిషం మైక్ ఇవ్వాలని కోరారు.)

సార్, మీరు వారికి మైక్ ఇచ్చారు. వారికి సంబంధించిన ఆలోచన మీకు చెప్పారు. ఈ రోజు నేను లెజిస్లేటివ్ మంత్రిగా ఎక్కడైనా కమ్యూనికేషన్ గ్యాప్ మాకు సంబంధించి, ట్రెజరీ బెంచ్‌కు సంబంధించి గాని, గవర్నమెంట్ పరంగా వస్తే, I am answerable if I have erred. Definitely, I stand by it. But, if it comes to the Hon'ble Speaker's Institution, when the Hon'ble Speaker's Institution ఏ నిర్ణయం తీసుకుంటే దాని పరంగా.., లేచి స్పీకర్ గారు సారీ చెప్పాలంటే ఎట్లా సార్? (ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ సభ్యులు స్పీకర్ గారు కాదు, సారీ చెప్పేది you అని అనడం జరిగింది.) స్పీకర్ గారు సారీ తీసుకోమంటే ఎట్లా సార్ ఇది? స్పీకర్ గారు నిర్ణయం తీసుకుంటారు. .... స్పీకర్ గారు నిర్ణయిస్తారు. స్పీకర్ గారు నిర్ణయం చేస్తారు. నేను సారీ చెప్పాలంటే, if I am wrong and have done any error I have audacity to say that I felt wrong, I am telling you, definitely if there is a gap in the communication, definitely. How can you say that? No one can dictate the business to the Hon'ble Speaker or the Treasury Benches sitting here. (ఈ సందర్భంగా హరీష్‌రావు గారు ఒక్క నిమిషం మైక్ ఇవ్వాలని కోరారు.)

మిస్టర్ స్పీకర్:- ఇస్తాను కూర్చోండి. ఒక్క నిమిషం. వన్ మినట్. నేనే చెప్పడం జరిగింది. నా పర్మిషన్‌తోనే షార్ట్ డిస్కషన్ తీసుకోవడం జరిగింది.

శ్రీ టి. హరీష్‌రావు:- స్పీకర్ గారూ, మీ పట్ల మాకు సంపూర్ణమైన గౌరవం ఉంది. మీ సూచనను, మీ ఆదేశాన్ని తప్పకుండా మేము పాటిస్తాము. కాని, మా మనవి ఏమిటంటే, నేను కూడా శాసన సభలో ఎల్.ఏ మినిస్టర్‌గా పనిచేశాను. గతంలో నేను శాసన సభ వ్యవహారాల మంత్రిగా ఇక్కడికి వచ్చి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని, మిమ్మల్ని, భట్టి గారిని ఇవాళ ఈ సబ్జెక్ట్ తీసుకొని రాత్రి వరకు సభను జరుపుతామని మీ బెంచస్ దగ్గరికి వచ్చి మీకు ఇన్‌ఫామ్ చేసేవాణ్ణి. ఇవాళా పరిస్థితి ఏంటంటే, మేము మీ సెక్రటరీ గారి దగ్గరికి, మీ విప్‌ల దగ్గరికి

వెళ్ళి మేము అడిగినా ఏ సబ్జెక్ట్ ఎప్పుడు తీసుకుంటారో చెప్పడం లేదు. స్పీకర్ గారు ఏ నిర్ణయం తీసుకున్నా, స్పీకర్ గారికి సభలో సభ్యుల మధ్య సమన్వయం చేయాల్సిన బాధ్యత విప్‌లది, ఎల్.ఏ మినిస్టర్ గారిది. అది నిర్వహించడంలో మీరు పూర్తిగా ఫైయిల్ అయ్యారు గనుకనే ఈ సమస్య వచ్చింది. (మైక్ కట్ చేయబడింది.)

SRI AKBARUDDIN OWAISI:- Speaker Sir, I have to clarify one very important point. Just one second Sir.

SRI MALLU BHATTI VIKRAMARKA (Hon'ble Deputy Chief Minister, Finance & Planning and Energy) :- I understood it and I just want to make an appeal.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I have never questioned your authority. You have all the powers to take any decision. You just read out and said that permission was taken and you have given the permission. As per the rules and the practice of the House, before starting the Agenda the Hon'ble Speaker announces the permission sought and the permission given. But, I am sad Sir, the permission sought and the permission given is being announced now. At least in future, let us not do like this. It is very important. As per rules and procedures you have all the authority. After you, the Treasury Benches have all the authority to take up any issue with you permission. That is absolutely right. But, I am just questioning the Parliamentary practice which is being adopted for years and years and decades, which is that leaders of all the political parties and the Members are taken into confidence, an understanding is reached and then the issue is being taken. So, let us stick to that Parliamentary practice. This is all my submission Sir.

MR.SPEAKER:- Okay.

2.50 మ. **శ్రీ మల్లు భట్టివిక్రమార్క**:- అధ్యక్షా, గ్యారెంటీల పైన మనం మాట్లాడుకుంటున్నాము. దీనికి సంబంధించి నేను మాట్లాడుతున్న సందర్భంలో కొంత సమయం వేరే సభ్యులు మాట్లాడడం వల్ల మళ్ళీ ఇంట్రడక్షన్ ఇవ్వవలసి వస్తోంది. దీనిలో చూపించిన సమాచారం పూర్తిగా ఆయా రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెట్ పుస్తకాల నుంచి ఆధారంగా తీసుకున్న అంకెల్నే ఆర్‌బిఐ వారు Handbook of Statistics on Indian States అని ఒక బుక్ ప్రింట్ చేసి బయటకు వదుల్తారు. దీనిలో చూపించింది అంతా...,

మిస్టర్ స్పీకర్:- రాజేశ్వర రెడ్డి గారు రన్నింగ్ కామెంట్రీ చేయకండి, ప్లీజ్..

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- హరీష్ రావు గారి కంటే ముందు ఆర్థిక శాఖా మంత్రిగా వారు పని చేసిన దానికంటే ముందు ఇంకా కొద్ది మంది కూడా ఈ రాష్ట్రవిభజన జరిగిన తరువాత ఆర్థికశాఖామాత్యులుగా పని చేశారు. ఈటల రాజేందర్ గారు, అలాగే మన కేసీఆర్ గారు కూడా చేశారు. అలాగే హరీష రావు గారు చేశారు, వారి తరువాత ఇప్పుడు నేను ఆర్థిక శాఖామంత్రిగా కొన్ని పుస్తకాలను ఈ సభలో పెట్టాను. ఈ సమాచారం సరే హరీష్‌రావు గారు ఇచ్చిన అంకెకి, సంఖ్యకి..., ఇప్పుడున్న సమస్య అంతా కూడా మేము చూపించిన లెక్క తప్పు, నేను చూపించిన లెక్క కరెక్ట్ అని వారు చెప్తున్నారు. దాని బేస్ ఆర్‌బిఐ రిపోర్టు అని వారు చెప్తున్నారు. ఆర్‌బిఐ రిపోర్టును కూడా నేను చదివి వినిపించాను. ఈ చదివి వినిపించిన దానిలో హరీష్‌రావు గారు ప్రజెంట్ చేసిన బడ్జెట్‌లో కేవలం గ్యారెంటీలు 38వేల 807 కోట్ల రూపాయలు మాత్రమే. వారి కంటే ముందు కే.చంద్రశేఖర్ రావు గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యాక్చువల్స్ వచ్చి 1లక్ష 35వేల282 కోట్ల రూపాయలు చూపిస్తుంది. అంటే ఒక సంవత్సర కాలంలో కేసీఆర్ గారి తరువాత హరీష్ రావు గారు వచ్చారు. వారు రాగానే ఈ సంవత్సర కాలంలో లక్ష కోట్ల రూపాయలు వారి లెక్కల ప్రకారం వారు తీర్చేశారు. అందుకే లక్ష మైనస్ అయి 38వేల కోట్లు మాత్రమే పుస్తకాల్లో చూపిస్తుంది. సరే నేను కూడా నిజమేనను కొని నమ్మాను. హరీష్ రావు గారు లక్ష కోట్ల రూపాయలు తీర్చేశారేమో అని లెక్కలు చూస్తే.. ఏ బ్యాంకును అడిగినా, ఏ కార్పోరేషన్‌ను అడిగినా ఆ డబ్బులు, ఆ అప్పులు అలాగే ఉన్నాయి. మరి అవి అలాగే ఉంటే హరీష్

రావు గారు పుస్తకంలో అలా ఎలా చూపించారని నాకు అనుమానం వచ్చింది. అసలు ఇలా ఎలా చూపిస్తారని నాకు అనుమానం కలిగింది. ఆర్థిక శాఖా మంత్రిగా వారు ఇందులో ఒక చిన్న వ్యవహారం చేశారు. వారు చూపించిన పుస్తకంలోనే (ఒక బుక్‌ను సభకు చూపిస్తూ ఇది హరీష్‌రావు గారు ఇచ్చిందే అధ్యక్షా అని అన్నారు) కాలమ్ నెం.9లో ఒక చిన్న outstanding at the end of the year లో వారు tentative risk weightage outstanding guarantee amount అని ఒక కొత్త దాన్ని ప్రవేశపెట్టారు. ఏంటంటే గ్యారంటీల ద్వారా తీసుకున్న అప్పుల్లో అసలు మొత్తాన్ని చూపించకుండా అందులో కొద్దిగే రిస్క్ ఉంది, కొద్దిగే రాష్ట్ర ప్రభుత్వం మీద పడుతుంది కానీ మిగతాది మనకేవి భారం పడదని లెక్క తగ్గించి చూపించడం కోసం దీనిలో ప్రింట్ చేశారు. ఉదాహరణకి షీప్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ గురించి చెబుతున్నాను. ఉదాహరణకి మాత్రమే చెబుతున్నాను, సభ్యులందరికి అర్థం కావడం కోసం చెబుతున్నాను. వారు ఏమి చూపించారు, వారు షీప్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి తీసుకున్న లోన్ 1,314.46 కోట్ల రూపాయలను అప్పు తీసుకున్నారు. దీని మీద మాత్రం ఆ అప్పు తీర్చడానికి కార్పొరేషన్ కట్టుకుంటుంది, అసలు రాష్ట్ర ప్రభుత్వం మీద భారమే లేదు, భారం మొత్తం కలిపితే కూడా ఐదు శాతం కూడా ఉండదు, కాబట్టి తీసుకున్న గ్యారెంటీలు ఐదు శాతానికే అని లెక్క వేసి చూపించారు. ఇది బహుశ ఎవరూ ఎక్కడ చేయరు. మరి ఐదు శాతానికే గ్యారెంటీ రిస్కు అని అంటే అధ్యక్షా నేను చెబుతున్నాను. ఈ షీప్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో 1,314 కోట్ల రూపాయలను తీసుకుంటే, మీరు చూపించింది ఐదు శాతమే అయితే, కట్టాల్సింది 65వేలు కోట్ల రూపాయలు మాత్రమే అయితే, ఇప్పటికీ ఈ షీప్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తీసుకొచ్చిన అప్పుకి 693 కోట్ల రూపాయలను రాష్ట్రప్రభుత్వం డబ్బులు కట్టింది. ఆ భారం ఎవరి మీద పడింది? మీరు రిస్కేమో ఐదు శాతం అన్నారు. ఐదు శాతం అంటే 65 కోట్ల రూపాయలే కట్టాలి. మరి 65 కోట్లు కట్టాల్సింది 693 కోట్లు ఎందుకు కట్టినట్టు? అది ఎవరి మీద భారం, రాష్ట్రం మీద భారమే కదా. అంటే ఇంత వాస్తవాన్ని తగ్గించి, చూపించి తద్వారా మాకు అప్పులిన్నిలేవని చెప్పి ఎఫ్ఆర్‌బియం యాక్ట్ ద్వారా వచ్చే అవకాశాన్ని ఇంకా అప్పులు తెచ్చుకోవాలని ఆశ, ఆత్రుత తప్ప దీనిలో ఏమన్న ఉందా అధ్యక్షా. ఎంత అప్పులు తీసుకుంటే మీ దాహం తీరుతుంది హరీష్ రావు గారు. ఎంత అప్పులు. ఏడు లక్షల కోట్లు దాటితే కూడా మీకు దాహం తీరక అందులో పెట్టిన గ్యారెంటీలను ఐదు శాతమే చూపించి, ఆ ఎఫ్ఆర్‌బియం లిమిట్‌లో ఇంకా అప్పు తెచ్చుకుందామని.., అది కూడా అధ్యక్షా, నేను ఉదాహరణకు ఇంకొకటి కూడా చెబుతున్నాను. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ క్రింద తీసుకొచ్చిన అప్పు దీనిలో చూపించింది వారి పుస్తకంలో అప్పుడు చూపించింది 64వేల 651.93 కోట్ల రూపాయలను చూపించారు. మరి దీన్ని 64వేల కోట్ల రూపాయలుగా చూపించాలి కదా. చూపించకుండా పక్కన కాలమ్‌లో నాకు రిస్క్ కేవలం 16వేల కోట్ల రూపాయలకే ఉంది, మిగతావి కాదని చూపించారు. మరి ఇప్పుడు కాళేశ్వరం కార్పొరేషన్ నుంచి ఎవరు కడుతున్నారు? డబ్బులు ప్రభుత్వం కడుతుందా, లేకపోతే కాళేశ్వరం కార్పొరేషన్ నుంచి వాళ్ళేమన్న డబ్బులు పోగేసి మరి వారు కడుతున్నారా అని నేను ఇరిగేషన్ మంత్రిగారిని అడుగుతున్నాను. నాలుగైదు సంవత్సరాలకు సంబంధించి రివ్యూ చేస్తున్నాను. కార్పొరేషన్ నుంచి ఒక్క రూపాయి కూడా కట్టలేదు. రాష్ట్ర ప్రభుత్వమే కడుతుంది. మరి మొత్తం లయబిలిటి మొత్తం రాష్ట్ర ప్రభుత్వానిదే కదా. పోనీ మీరు చెప్పినట్టు ఆ కాళేశ్వరంలోని నీళ్ళన్నింటికీ మీరేమన్న మీటర్లు పెట్టి వసూలు చేసి కట్టారా. కట్టలేదు కదా. ఉచితంగా ఇచ్చిందే కదా. ఫ్రీగా ఇచ్చేదే కదా. ఫ్రీగా ఇచ్చిన నీళ్ళకి ఆదాయం లేదు, మరి ఎక్కడి నుండి తీసువస్తారని నాకు రిస్కు లేదు, అది కార్పొరేషన్ కట్టుకుంటుంది, ప్రభుత్వం కట్టనవసరం లేదని తగ్గించి చూపించి దాన్ని లక్ష 29వేల 243 కోట్ల రూపాయలు ఉన్నదాన్ని కేవలం 38వేల కోట్ల రూపాయలు చూపించి ఈ పుస్తకంలో బడ్జెట్‌లో పెట్టి ఈ రకంగా తప్పుడు సమాచారం ఇచ్చి ఆనాడు బడ్జెట్‌లో ప్రజల్ని ఈ సభను తప్పు దోవ పట్టించడమే కాకుండా ఈ సభలో పాటు మీరు ఈ సంఖ్య ఇస్తే అది ఆర్‌బిఐ దగ్గరకు పోయి, ఆర్‌బిఐ వాళ్ళు అదే ప్రింట్ చేస్తే మళ్ళీ దాన్ని తీసుకువచ్చి సభని రాష్ట్రప్రజల్ని తప్పు దోవ పట్టించడానికి ప్రయత్నం ఈ లెక్కల సమ్మొనత్వంగా ఈ సభ ద్వారా బయటకు తెలిస్తే మీరు ఎంత ఈ సభను తప్పు దోవ

పట్టిస్తున్నారో, అసలు ప్రివిలేజ్ మోషన్ ఎవరికి ఇవ్వాలో, సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఎవరికి ఇవ్వాలో ఈ రాష్ట్ర ప్రజలే, సభా కూడా నిర్ణయించాలని నేను అంతా అయిన తరువాత కోరుతాను అధ్యక్షా.

3.00 సా. తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లై కార్పొరేషన్‌లో కూడా గ్యారెంటీ ఇచ్చి అప్పు తెచ్చారు. రూ.22427కోట్లు చూపించి ఇందులో 50శాతమే మాకు లయబులిటీ మిగతాది కాదు. అంటే మిగతా డబ్బులు ఇంటింటికి మీటర్‌పెట్టి మీరేమైనా వసూలు చేసి కట్టారా? కట్టలేదు కదా, ఎక్కడ కట్టారు. ఇలా గ్యారెంటీస్ పేరు మీద.. అధ్యక్షా, నేను మరో విషయం చెబుతున్నాను. చూడండి ఈరాష్ట్రాన్ని ఏమి చేయాలనుకున్నారో, 2019-2020లో ఎఫ్ఆర్‌బిఎమ్ యాక్ట్‌ను అమలు చేసుకుంటూ ఈ సభలో వాళ్లు ఏమి చేశారంటే అప్పటివరకు 90మాత్రమే గ్యారెంటీ ఇవ్వటానికి అవకాశం ఉన్నదాన్ని ఆ యాక్ట్‌ను ఇక్కడ అమెండ్‌మెంట్ చేసుకుంటూ గ్యారెంటీస్ ద్వారా ఇంకా ఎక్కువ డబ్బులు తెచ్చుకోవాలని దాన్ని200శాతం పెంచారు. On the previous year's revenue receipts, last year's revenue receipts మీద 200 శాతం గ్యారెంటీలు ఇచ్చుకునేట్లుగా వారు ఎఫ్ఆర్‌బిఎమ్ యాక్ట్‌ను అమలు చేశారు. ఇది ఎంత ఇబ్బందికరమైనదోనని ఉదాహరణకు నేను చెబుతున్నాను. previous year's revenue receipts 200 శాతం గ్యారెంటీస్ తెచ్చుకోవడానికి అంటే గ్యారెంటీ ఇచ్చి అప్పులు తెచ్చుకోవడాన్ని చూస్తే .. ఉదాహరణకు గత సంవత్సరం రెవెన్యూ రిసీట్స్ ఒక లక్షా అరవై తొమ్మిది వేల కోట్ల రూపాయలు. అంటే మీరు గ్యారెంటీస్ ద్వారా మూడు లక్షల ముప్పై ఎనిమిది వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకోవడం కోసం ఎఫ్ఆర్‌బిఎమ్ యాక్ట్‌లో దాన్ని అమెండ్‌మెంట్ చేసుకున్నారు. ఇది సరిపోదు అన్నట్లు ఇంకా తెచ్చిన గ్యారెంటీస్‌కు కొత్త క్లాజ్ ఒకదాన్ని పెట్టుకొని ఆ క్లాజ్‌ను ఇంతవరకు ఏ ఫైనాన్స్ మినిస్టర్ ఆ క్లాజ్‌ను వాడి దాంట్లో tentative risk weighted outstanding guarantee అని ఇంతవరకు ఎవరూ పెట్టలేదు. రాజేందర్‌గారు పెట్టలేదు, గతంలో ఉన్న కె.చంద్రశేఖర్‌రావుగారు పెట్టలేదు, మేము కూడా పెట్టలేదు. ఎందుకంటే అది వాస్తవం కాదు కాబట్టి. ఇలా తప్పుడు సమాచారం సభకు ఇచ్చి దాన్ని తగ్గించి చూపించి తద్వారా రాష్ట్రానికి అప్పులు లేవు, ఇంకా ఎఫ్ఆర్‌బిఎమ్ లిమిట్ ప్రకారం మాకు 12.5శాతం చేసుకోవడానికి అవకాశం ఉంది చేసుకున్నామని ఇంకా అప్పులు తెద్దామని ఆశ, యావ తప్ప ఇందులో ఏమీ లేదు. ఈ యావ నుంచి రాష్ట్రాన్ని కాపాడకపోతే చాలా ప్రమాదంలో పడతాము కాబట్టి మేము ఏమి చేశామంటే..... దాన్ని సరిచేస్తూ చాలా నిర్ణయాలు తీసుకున్నాము. సరిచేసే ముందు వారు ఆర్‌బిఐ అని అంటున్నారు కదా కేసీఆర్‌గారు ప్రజెంట్ చేసిన బుక్ కూడా ఉన్నది. నేను వట్టిగ చెప్పడం లేదు. వారు ప్రజెంట్ చేసినప్పుడు కూడా ఆ కాలమ్ వారు పెట్టారా అంటే ఏమి లేదు. అందులో వాళ్లు ఉన్నది ఉన్నట్లు చూపించారు. రూ.77314కోట్లు బడ్జెట్ బుక్‌లో ఆర్‌బిఐ also shown the same మన బడ్జెట్ బుక్‌లో ఏమి చూపిస్తే కె.చంద్రశేఖర్‌రావుగారు ఉన్నప్పుడు ఈ గ్యారెంటీస్ మీద 2019-20కి సంబంధించి ఏది ఇస్తే అదే ప్రింట్ చేశారు. ఆ తర్వాత సంవత్సరంలో మీరు ఏది ఇస్తే అదే ప్రింట్ చేశారు. దాన్ని తీసుకొచ్చి మళ్లీ ఆర్‌బిఐ ఇలా చూపించింది. మీరన్నీ తప్పుడు సమాచారం సభకు ఇస్తున్నారంటే .. తప్పుడు సమాచారం ఇచ్చింది మేమా, వారా? వారు కదా. వారు ఎంత తప్పుడు సమాచారం ఇస్తున్నారంటే.. వాళ్లిచ్చే తప్పుడు సమాచారంకు సంబంధించి కాగ్‌వాళ్లు కూడా తప్పు పట్టారు. ఇది మేము చెప్పడం కాదు. కాగ్ 2019-20లో however, it is not quantified the exact quantum of such borrowings in any of the budget or did it provide specific disclosure relating to the entities through which it planned to channelise the extra budgetary resources. వారు ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ తీసుకొని వివిధ కార్పొరేషన్ల మీద అడ్డగోలుగా బారోయింగ్స్ తీసుకున్న సమాచారం మాకు ఇవ్వడం లేదు, ఆడిట్ చేయడానికి కావాల్సిన సమాచారం లేదు. అధికారులు ఆ కార్పొరేషన్ ఈ కార్పొరేషన్ అంటూ తిరిగి సమాచారం తెలుసుకొని ఆడిట్‌లో చూపిస్తున్నామన్నారు. ఇది కరెక్ట్‌కాదని CAG 2019-20 ఆడిట్ రిపోర్టులో స్పష్టంగా ఐటమ్

నెం.4లో స్పష్టంగా చెప్పారు. వీటితోపాటు మరో అంశం కూడా ఉంది. భారత ప్రభుత్వం, ఫైనాన్స్ డిపార్టుమెంటు

13 ఏప్రిల్ 2022 రిపోర్టులో CAG in its report, has further observed (copy enclosed) that the State has mobilised half budget borrowings of Rs.21,802.87 crore during 2020-21 and Rs. 1,11,898.69 crores during the end of March, 2021 from various banks on behalf of the Government, for which the principle or the interest would be serviced out of the State Budget. However, the State has furnished Nil information in the Annexure 6 of the letter. Therefore, it is requested to furnish the details of borrowings of the State Public Sector Companies, Corporations, Special Purpose Vehicles (SPVs) and other equivalent institutions, where principle and the interest are to be serviced out of the State's Budget or assignment of taxes, cess or any other State's revenue in the prescribed annexure.

అధ్యక్షా, మేము తీసుకువచ్చిన అన్ని గ్యారంటీలకు రాష్ట్ర బడ్జెటునుంచి కట్టే ప్రతీ పైసాను బారోయింగ్స్ కిందనే చూపించాలి, లెక్కలతో సహా పంపించాలని ఫైనాన్స్ డిపార్టుమెంటు వారు, CAG డిపార్టుమెంటు చెప్పారు. ఇవన్నీ రాసిన తరువాత వాస్తవాలు బయటకు వస్తే మళ్లీ ఇంకా అప్పులు తెచ్చుకోవడానికి ఇబ్బంది వస్తుందని కొత్త కాలమ్‌ను వెతికి అందులో Outstanding కేవలం 5 శాతమే అని తగ్గించి చూపించి ఆ చూపించి దానిని ఆర్బీఐ అప్రూవ్ చేస్తే దానిని మళ్లీ తెచ్చి చూపిస్తున్నాము. ఇది మాజీ మంత్రి హరీష్‌రావు గారు చేసింది. మేము కూడా 5 శాతం తక్కువ చేసి చూపించి... హరీష్‌రావు గారు ఎట్లాగో చూపించారు మనకు ఆ వెసులుబాటు ఉంది కదా మేము కూడా ఇట్లాగే చూపించి ఇంకా ఎక్కువ అప్పులు తెచ్చుకొని మేము కూడా విచ్చలవిడిగా చేద్దామని చాలా మంది అనుకున్నారు. కానీ మా మంత్రి మండలి అందరం కూర్చొని ఈ రాష్ట్రం చాలా పోరాట ఫలితం తెచ్చుకున్న రాష్ట్రం, మన రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ అవకాశాలతోపాటు ఈ రాష్ట్రాన్ని బాగు చేసి అభివృద్ధిపథంలో ముందుకు తీసుకొనిపోవాలి. ఉన్నది ఉన్నట్లు రాష్ట్ర ప్రజలకు తెలియాలి. తెలిసేటట్లుగా ముందు మనం ఎక్కడ ఉన్నమో తెలుసుకొని అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం ప్లాన్ చేసుకోవచ్చని శ్వేతపత్రం పెట్టి ఉన్న వాస్తవాలను చెప్పాము తప్ప మళ్లీ అదే తప్పిదాలను చేయకూడదని శ్వేతపత్రాన్ని పెట్టడమే కాదు మేము పెట్టిన బడ్జెటులో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వంలా 5 శాతం, 2 శాతం, 10 శాతం చూపించలేదు. ఉన్నవి ఉన్నట్లుగా స్పష్టంగా చూపించాము. మీరు కూడా చూడండి నేనుకూడా ప్రవేశ పెట్టాను. పేజీ నెం.4 వాల్యూమ్ 5/2, Statement of Government Guarantees and debt position outstanding at the end of 31.3.2024 Rs. 1,20,944/- crore చాలా స్పష్టంగా Tentative risk weightage outstanding guarantee account. ఇక్కడ మేము ఏమీ తగ్గించలేదు. ఎందుకంటే ఇదంతా రాష్ట్రం అంటే మనం కట్టాల్సిందే. లక్షా 20 వేల కోట్లు లేదు, కేవలం 5 శాతమే ఉంది నేను ఇంకా లక్ష కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకోవచ్చు, గ్యారంటీ ఇవ్వవచ్చు. మేము కూడా మీలా చేసుకోవచ్చు. కానీ మేము అలా చేయదలచుకోలేదు. ఉన్నది ఉన్నట్లుగా రాష్ట్ర ప్రజలకు చూపించి, వాస్తవం ఏమిటో చెప్పి జరిగిన పొరబాట్లను సరిచేసి CAG వాళ్లు చెప్పిన లెక్కల ప్రకారం వాస్తవాలను బయటపెట్టుకుంటూ ముందుకు తీసుకొని వస్తున్నాము.

3.10 సా. ఇప్పుడు వచ్చి మళ్లీ భట్టి విక్రమార్క శ్వేతపత్రం పెట్టి తప్పు చేశాడు, సభను తప్పుదోవపట్టించాడు, ఈయన మీద సభా హక్కుల ఉల్లంఘన ఇవ్వాలని లోపల, బయట మాట్లాడుతున్నారు. అందుకు నాకు నవ్వు వచ్చింది. అధ్యక్షా, ఇదెక్కడి అన్యాయం. హరీష్‌రావు గారు ఒకసారి పొరపాటు చేస్తిరి, సభను తప్పుదోవ పట్టిస్తిరి. సరే అయిపాయే మళ్లీ రెండవసారి వచ్చి మళ్లీ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. మళ్లీ ఎందుకు అధ్యక్షా. హరీష్ రావు గారు సీనియర్ సభ్యులు. ఇలా తప్పుల మీద తప్పులు, తప్పుల మీద తప్పులు చేసుకుంటూ పోతా ఉండండి. సరే, ఓకే మీరు అన్నట్లు మీరే రైట్ అని అనుకుంటున్నారా? చెప్పండి. ఇప్పుడు నేను చెప్పిన దానిపైన ఏమైనా తప్పు ఉంటే, దీనిపైన ఎంక్వైరీ వేసి

ఇది వాస్తవమా? కాదా. తెచ్చిన గ్యారంటీస్ ఉన్నాయా? లేదా. ఈ ఇచ్చినటువంటి గ్యారంటీస్ కరెక్టా? కాదా. లేకపోతే మీరు చూపించింది ఆర్‌బిఐ వాళ్లు చూపించారా? లేదా. లేదంటే, ఆర్‌బిఐ వాళ్లు వారు చూపించింది కాకుండా కొత్తది ఏమైనా చూపించారా? చెప్పండి అధ్యక్షా, చేద్దాం. సభా నాయకులు గానీ, సభాపతి గారు గానీ లేకపోతే సభలో ఉన్న సభ్యులు గానీ, అందరూ ఆలోచన చేయాలి. ఎందుకంటే, ఇది రాష్ట్ర ప్రజలకు సంబంధించినటువంటి డబ్బు. ప్రతి రూపాయి జాగ్రత్తగా. మనమంతా ఏంటీ అధ్యక్షా. మనమంతా ఇక్కడ కస్టోడియన్స్. ప్రజలు కట్టినటువంటి డబ్బును రూపాయి, రూపాయి పోగేసి జాగ్రత్తగా ఖర్చు పెట్టేటప్పుడు గానీ, చూపించేటప్పుడు గానీ ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలి. అధ్యక్షా, ఈ సభ ప్రజాస్వామ్యంలో ఉన్న వ్యవస్థకి అత్యున్నతమైనటువంటి స్థానం ఇది. ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటిది. ఇక్కడ మనమంతా కూర్చొని ఎంతో పవిత్రంగా ప్రజల కోసం ఆలోచన చేసి ప్రతిదాన్ని నిర్ణయాత్మకంగా సహేతుకంగా ఆలోచించి నిర్ణయాలు చేయాలి. కానీ, కేవలం రాజకీయాల కోసమో, లేకపోతే తప్పుదోవ పట్టించి మనమేదో లబ్ధి పొందుదామనుకొంటూ చేస్తే అది పాలకులకు ఉండాల్సిన లక్షణం కాదు. నాకు తెలిసి పాలకులకు ఉన్నత భావాలుండాలి. ప్రజల కోసం ఆలోచన చేయాలి. శాశ్వత ప్రయోజనాల కోసం ఆలోచన చేయాలి. విశాల హృదయాలుండాలి. అలా లేకుండా ఈరకంగా చేసుకొంటూ పోవడం అనేది కరెక్ట్‌కాదు. నేను ఇంకో విషయం కూడా మీ దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను.

ఎఫ్.ఆర్.బి.ఎం. యాక్ట్ చాలా స్పష్టంగా చెబుతోంది. Wherever the State Government undertakes to unconditionally and substantially repay the principal amount or pay the interest separately to any legal entity, it has to reflect as the borrowings of the State. రేపే చేసే ప్రతి పైసా కూడా బారోయింగ్స్ లాగా రిఫ్లెక్ట్ కావాల్సిందే అని చెప్పి చాలా స్పష్టంగా ఎఫ్ఆర్‌బిఎం యాక్ట్ కూడా చెబుతోంది. కేంద్ర ప్రభుత్వం యొక్క ఆర్థిక శాఖ చెప్పింది. కాగ్ చెప్పింది, మేము చెప్పాం. ఉన్న వాస్తవాలని, అన్ని కార్పొరేషన్స్‌కి సంబంధించిన సమగ్రమైన సమాచారాన్ని తీసుకువచ్చి సభ ముందు పెట్టాం. ఇన్ని పెట్టి ఆరోజు అంతా చర్చ జరిగిన తరువాత సంవత్సర కాలం అయిన తరువాత మళ్లీ ఒక కాగితం పట్టుకొని హరీష్ రావు గారు సభకు వచ్చి అయ్యా మీరంతా సభను తప్పుదోవ పట్టించారు, మీమీద చర్య తీసుకోవాలని అంటున్నారు. అధ్యక్షా నేను రడీ. రాష్ట్ర ప్రజలకు సంబంధించినవి ఏమైనా వాస్తవాలు దాచి ఏమైనా ప్రయత్నం చేస్తా ఉంటే, ఆర్థిక శాఖ మంత్రిగా నా బాధ్యత. ఉన్న ప్రతి రూపాయిని లెక్కగట్టి ఉన్న దానిని ఉన్నట్లుగా ఈ సభ ముందు పెట్టి సభలో ఈ నిర్ణయం మీదని చెప్పి సభ సభ్యులందరికీ వివరించి వాళ్లు ఏ నిర్ణయం చెబితే ఆ నిర్ణయం చేయడానికి ఆర్థిక శాఖ మంత్రిగా నా బాధ్యత. అది నేను చేస్తా ఉన్నాను.

కానీ, నాకంటే ముందున్నటువంటి హరీష్‌రావు గారు ఆ పని చేయకుండా సభను తప్పుదోవ పట్టించి, అంకెలు తగ్గించి ఆ కాలంలో ఉన్నదానిని ఆర్‌బిఐకి పంపించి, ఆర్‌బిఐలు ప్రింట్ చేసిన దానిని తీసుకువచ్చి చూపించి మళ్లీ ఈ సభను మిస్‌గైడ్ చేస్తూ ఈ రకమైనటువంటి ధోరణి మంచిది కాదు. సభా హక్కుల గురించి ఆలోచన చేయాలి. అసలు ప్రివిలేజ్ మోషన్ ఎవరిమీద ఇవ్వాలనేది ఆలోచన చేయాలి. ఇన్నిసార్లు తప్పుదోవ పట్టిస్తూ ఈ అంకెల్ని తారుమారు చేసినందుకు ఎటువంటి ఎంక్వైరీ చేయాలో ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను.

పదేళ్ల తప్పులు, ఏడు లక్షల కోట్ల అప్పులు. ఇది వారి నిర్వాహకం. అది కాకుండా ఇంకా సభను, ప్రజల్ని తప్పుదోవ పట్టించడం. మా మంత్రులంతా 18 గంటలు కష్టపడి ప్రతి శాఖకు సంబంధించి అప్పులు ఎలా తీర్చుకోవాలనే ఆలోచన చేస్తున్నాము. అధ్యక్షా, వారు రూ.40,000కోట్లే కాకుండా, వాటితోపాటు ఇంకా ఉంది. వారు సింగరేణికి పెట్టిపోయిన అప్పు. జెన్కో వాళ్లకు పెట్టిపోయిన అప్పు, డిస్కంలకు పెట్టిపోయిన అప్పు, పౌర సరఫరాల శాఖకు పెట్టిపోయిన అప్పు. అవన్నీ కలిపితే అవి ఏడిదాకా పోతాయో అర్థం కావడం లేదు. వాటినంతా సరి చేసుకొంటూ వస్తున్నాము. నాకు తెలియక అడుగుతున్నాను. నిన్న హరీష్ రావు గారు అగ్రికల్చర్‌కు సంబంధించి మొత్తం డబ్బులు

రూ.64,000కోట్లు మేమే కట్టామని చెబుతున్నారు. ఏంటండీ పది సంవత్సరాల్లో రూ.64,000కోట్లేనా? నెలకు రూ.1500కోట్లు కదా కట్టాల్సింది. నెలకు రూ.1500కోట్లు అంటేనే సంవత్సరానికి రూ.18,000కోట్లు. పది సంవత్సరాలకి చూస్తే రూ.1,80,000కోట్లు. అంటే, వారు రూ.1,80,000కోట్లు కట్టాల్సింది. అందులో రూ.64,000కోట్లు కట్టి మొత్తం మేమే కట్టామని చెబుతున్నారు. మిగతా లక్షా నలభై వేల కోట్లు ఎవరు కడతారు? విద్యుత్ సంస్థ వారికి డబ్బులు కట్టారా? మాట్లాడితే బయటకుపోయి, కరెంట్ ఉచితంగా ఇచ్చామని చెబుతున్నారు. మేము ఇచ్చిన దానిని వాళ్లే ఇచ్చినట్లు. విద్యుత్‌ను రైతులకు ఉచితంగా ఇచ్చింది మేము. మేము ఇచ్చిన దానిని, మేము ఇస్తున్నాము. మేము ఇస్తున్నామని బయటకు చెప్పుకొని. ఇస్తున్నాము, ఇస్తున్నామని చెప్పి ఏమైనా డబ్బులు కట్టారా? అదీ కట్టలేదు. అప్పుడు మొదలు పెట్టి ఇచ్చింది మేము. వచ్చిన తరువాత బిల్లులు కట్టేది మేమే. వాటిని పెండింగ్ పెట్టి పోతిరి. ఇట్లా ప్రతి దగ్గర ..... గొర్రెలకి డబ్బులు ఇస్తున్నాం, ఇస్తున్నామని చెప్పారు. ఇచ్చారా? డబ్బులు కట్టారా? డబ్బులు కట్టారా అండి. రాష్ట్రాన్ని కుదువపెడితిరి. ఇష్టం వచ్చినట్లు చేసి వదిలేసి పోతిరి. అందులో 5శాతం రిస్క్. ఏమిలేదంటిరి మళ్లీ అది మేము కట్టాల్సి వచ్చింది.

పౌర సరఫరాల విషయంలో కూడా చూస్తే. పాపం ఉత్తమ్ కుమార్ రెడ్డిగారిని నేను చూస్తున్నాను. పౌర సరఫరాల శాఖ మీద రోజూ సమావేశమే? దాదాపు రూ.20వేల కోట్లకు పైబడికి సంబంధించి వడ్లు కొనుగోలు చేసి ఆడా, ఈడా పెట్టిపోయి, గోడౌన్లు లేక ముక్కిపోయి, వాసన పట్టి, అమ్మకుండా, క్లియర్ చేయకుండా యాడపడితే పెట్టి, గ్యారంటీ ఇవ్వకుండా, ఏ మిల్లర్స్ వద్ద గ్యారంటీ తీసుకోకుండా, వాళ్లు ఇవ్వకపోతే ఏమి చేయాలో చేయకుండా అట్లా గాలికి వదిలేసిపోతిరి. పాపం ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు వచ్చిన దగ్గర నుండి సరిచేయడం జరుగుతోంది. పోనీ, కేంద్రం దగ్గర నుండి ఏమైనా నిధులు తీసుకువచ్చారా? అంటే అవి తేలేకపోతిరి. పాపం వాళ్లు ఢిల్లీ దాకా పోయి రూ.11,000కోట్లు యాడినుండి పట్టుకొని వచ్చిరి.

ఇట్లా, మేము వచ్చిన సంవత్సర కాలంలో విధ్వంసం చేసిన ఆర్థిక పరిస్థితిని సరిచేసుకొంటూ, సరి చేసుకొంటూ, జాగ్రత్తగా చేసుకొంటూ రాష్ట్ర ప్రయోజనాల కోసం పునాదులు వేసుకొంటూ భవిష్యత్తుకు సంబంధించిన ప్రణాళికలు వేసుకొంటూ ముందుకుపోతున్నాము. కానీ, పదేళ్లు సర్వ నాశనం చేశాం, ఇంకా సరిపోదు, బయట ఉండి కూడా ఇంకా చేస్తాం. అని చెప్పి చేసుకొంటూ పోతే ఎట్లా అండి.

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చెప్పారు. జనరల్ ఎలక్షన్లో ఇటు ఉన్నవాళ్లను అటు పంపిస్తిరి అయిపాయే. పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి డిపాజిట్ కతం చేస్తిరి. మళ్లీ ఆరు నెలల తరువాత ఆలోచనే మరిచిపోతిరి. ఎట్లా అండి, ఇదెక్కడి అన్యాయం. ఇట్లా చేయబాకండి. హరీష్ రావు గారు ఆర్థిక శాఖ మంత్రిగా పని చేశారు. లెక్కలు తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేయకండి. సభలో ఉన్నటువంటి వాళ్లు అందరు కూడా లెక్కలపైనా, అంకెలపైనా నిష్ణాతులు ఉన్నారు ఇక్కడ. తప్పుడు సమాచారం ఇస్తే, ఆ సమాచారం నిజమే అనుకొని వెళ్లిపోయేటువంటి వారు ఎవరూ లేరు. అందరూ ప్రిపేరయి వచ్చారు. నేను వాస్తవాలు సభ ముందు పెట్టాను. దీనిపైన ఏమి చేయాలనేది సభాపతి గారుగా మీరు నిర్ణయం చేయండి. నిర్ణయం మీకే వదిలేస్తున్నాను. ధన్యవాదాలు.

3.20 సా. **మిస్టర్ స్పీకర్**:- డెప్యూటీ చీఫ్ మినిస్టర్ గారు మాట్లాడేటప్పుడే మీరు ఇంటర్వీన్ అయితిరి. రన్నింగ్ కామెంటరీ చేశారు. మీరూ చేశారు. కేటీఆర్ గారూ చేశారు.

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట్):- స్పీకర్ సర్, ఈ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఎట్లా ఉందంటే, అబద్ధాలు చెప్పు, అవే చెప్పు, పదే పదే చెప్పు, మళ్ళీ మళ్ళీ చెప్పు, దబాయించి చెప్పు, బెదిరించైనా చెప్పు, పెద్ద గొంతుతో చెప్పు, ఎదుటివారి గొంతు నొక్కి చెప్పు, ఎన్ని విధాలైనా చెప్పు గానీ అబద్ధమే చెప్పు, ఎట్టి పరిస్థితుల్లో నిజం చెప్పకు అన్నట్లుంది కాంగ్రెస్ ప్రభుత్వ తీరు. అధికారంలోకి రాకముందు ప్రతిపక్షంలో అదే తీరు. ప్రభుత్వంలో కూడా అదే తీరు ఈ కాంగ్రెస్ తీరు. బహుశా ఇంకో నాలుగేళ్ళు కూడా అదే తీరు కొనసాగిస్తారని కూడా మాకు అర్థమవుతోంది. కానీ, మా గొంతు నొక్కినా మేము

నిజమే చెప్తాం. మేము చెప్పేవన్నీ నిజాలు, అర్ధరాత్రి నిద్రలో అడిగినా నిజమే చెప్తామని చెప్తూ, నా ఉపన్యాసాన్ని ప్రారంభిస్తున్నాను.

అధ్యక్షా, సింపుల్... నేను లెక్కల్లోకి పోయే ముందు, I want to set right the House records and I want to challenge Bhatti garu. ఒకవేళ, నేనిక్కడ అడుగుతున్నాను అధ్యక్షా. (మైకు కట్ చేయబడింది)

(అధికార ప్రతిపక్ష సభ్యుల పరస్పర ఆరోపణలచే సభకు అంతరాయం)

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- ఛాలెంజ్ వద్దు. మీకూ నాకూ ఛాలెంజ్ ఎందుకు? ఛాలెంజ్ వద్దు. ఒక్కటే మాట అడిగి కూర్చుంటా. నేను ఒకటే మాట అడుగుతున్నాను. ఛాలెంజ్ చేయడం లేదు వారితో. నేనేమీ ఛాలెంజ్ చేయడం లేదు వారితో, ఒక మాట అడగదలచుకున్నాను, మీరు పర్మిట్ చేస్తే... నేను ఒకటే అడుగుతున్నాను..., ఈ Tentative Risk weightage Outstanding Guarantee Amount column ని మీకంటే ముందున్న ఆర్థిక మంత్రులు ఎప్పుడైనా పెట్టారా? మీ తరువాత వచ్చిన వాళ్ళు ఎప్పుడైనా పెట్టారా? ఈ రెండింటికి సమాధానం చెప్పమనండి. మీ ఒక్కళ్ళు వచ్చినప్పుడే ఇది ఎందుకు వచ్చింది? మీకంటే ముందున్నటువంటి ఆర్థిక శాఖామాత్యులు ఎప్పుడైనా పెట్టారా? including మీ హయాంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రశేఖర రావు గారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వారు కూడా పెట్టలేదు. మీరు ఒక్కళ్ళే ఎందుకు పెట్టాల్సి వచ్చింది? అది మీ టైమ్‌లోనే ఎందుకు ఇట్లా చేశారు? ఎందుకింత సభను ప్రజలను తప్పుదోవ పట్టించారు? మీరు దానొక్కదానికి సమాధానం చెప్పండి.

శ్రీ టి. హరీష్‌రావు:- అన్నీ చెప్తానధ్యక్షా, ఎందుకు రంది పడతారధ్యక్షా, మొత్తం ఖుల్లంఖుల్లా చెప్తా. ఏం రంది పడకుండ్రి.

(అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం)

[1] ***

(అధికార ప్రతిపక్ష సభ్యుల వాదోపవాదాలతో సభకు తీవ్రమైన అంతరాయం)

1*** "Expunged as ordered by the Chair".

మిస్టర్ స్పీకర్:- ఎల్.ఏ. మినిస్టరు గారూ...

(అధికార ప్రతిపక్ష సభ్యుల వాదోపవాదాలతో సభకు తీవ్రమైన అంతరాయం కొనసాగింపు)

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- గౌరవనీయులు హరీష్‌రావు గారు.. వారన్నారని చెబుతున్నది మైకులో మాట్లాడలేదు సార్, ఎవ్వరికీ కూడా వినబడలేదు. హరీష్‌రావు గారు మాట్లాడింది మైకులో వినబడింది. దాన్ని వారు తిరిగి వాపసైనా తీసుకోవాలి, లేదా expunge అయినా ఇవ్వండి.

(క్షమాపణ చెప్పాలంటున్న అధికారపక్ష సభ్యుల వలన సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది)

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్, నేను లేచి మాట్లాడుతుంటే అక్కడి నుండి ఒక గౌరవ సభ్యుడు [2] *** అని నన్నన్నడు. అన్నప్పుడు నేనేమనాలి? అది తప్పైనప్పుడు, నేనన్నది తప్పు. ముందు మరి ఆ [3] *** అని రన్నింగ్ కామెంట్రీ చేయడాన్ని శ్రీధర్‌బాబు గారు సమర్థిస్తారా?

(అధికార ప్రతిపక్ష సభ్యుల వాదోపవాదాలతో సభకు తీవ్రమైన అంతరాయం కొనసాగింపు)

అందువల్ల, అక్కడినుంచి ఎవరైతే నన్ను రన్నింగ్ కామెంటరీ చేసిన్రో, ఆయననుద్దేశించి నేనన్నా. If you want to expunge, you can expunge them both and Sridhar Babu should say... వాళ్ళకు కూడా చెప్పాలి, అట్లా కామెంట్ చెయ్యొద్దని.

(సభ్యులు హరీష్‌రావు గారు మాట్లాడిన మాటలు సభ రికార్డుల నుండి తొలగించాలని కోరుతున్న అధికార పక్ష సభ్యులచే సభకు తీవ్రమైన అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారు మాట్లాడిన మాటలు తొలగించడమైనది.

శ్రీ టి. హరీష్ రావు:- నేను... అన్నోడిని అన్నా. అనకపోతే లేదు.

2*** "Expunged as ordered by the Chair".
3*** "Expunged as ordered by the Chair".

అధ్యక్షా, గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు చెప్పినదాన్నే చెప్తూ అబద్ధాలను చెప్పే ప్రయత్నం చేశారు. భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ...

(అధికార పక్ష సభ్యులచే సభకు తీవ్రమైన అంతరాయం కొనసాగింపు)

వినాలి సార్. కూర్చోండి. శ్రీధర్‌బాబు గారూ కూర్చోమని చెప్పండి. నేను విత్‌డ్రా చేసుకున్నా కదా! ఇంకేంటి? [4] *** అనే పదాన్ని expunge చేయండి, [5] *** అనే పదాన్ని expunge చేయండి. నాకేమీ అభ్యంతరం లేదు. Ask them to sit down.

(ఆ సమయంలో శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు తమకు మైకివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

అట్లయ్యేరు సార్, మినిస్టర్‌లకిస్తారు. మీరు మినిస్టరయ్యాక.., రాజగోపాల్ రెడ్డి గారూ... నువ్వు హోం మినిస్టరయ్యాక ఇస్తారులే నీకు మైకు, ఇప్పుడు ఎలిజిబిలిటీ లేదులే, కూర్చోండి, దయచేసి. మీరు హోం మినిస్టరు కావాలి రాజగోపాల్ రెడ్డి గారూ... కూర్చోండి. I wish you should become Home Minister. Please sit down. స్పీకర్ సార్, మీరు సభను ఆర్డర్‌లో పెడితే మాట్లాడతాను. Ask them to sit down please.

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి, ప్లీజ్...

శ్రీ టి. హరీష్‌రావు:- శ్రీధర్ బాబు గారూ, సభను నడిపే పద్ధతి కాదు సార్, సభను నడిపే పద్ధతి ఇది కాదు సార్..., సార్... ప్లీజ్...

(అధికార ప్రతిపక్ష సభ్యుల వాదోపవాదాలతో సభకు తీవ్రమైన అంతరాయం కొనసాగింపు)

ఈరోజు చాలా ముఖ్యమైన అంశంపైన సభలో చర్చ జరుగుతోంది. గౌరవ ఉపముఖ్యమంత్రి గారు భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ కొన్ని అంశాలు సభ దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వం Farm Mechanization కు ఒక్కరూపాయి ఖర్చుపెట్టలేదన్నారు. అబద్ధం. డ్రిప్, స్ప్రింక్లర్స్‌కు ఒక్కరూపాయి ఖర్చు పెట్టలేదన్నారు, శుద్ధ అబద్ధం. రైతు ఇన్స్యూరెన్సు డబ్బులు కట్టలేదన్నారు, పచ్చి అబద్ధం. అదేవిధంగా మెస్ ఛార్జీలు పెంచలేదని చెప్పారు, అది ఇంకా పెద్ద అబద్ధం. అధ్యక్షా, ఆస్తులు అమ్మలేదు అని చెప్పారు.

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- హరీష్ రావు గారూ, ఒక్కనిమిషం. మీరు అంత సీనియర్ సభ్యులు.. ఎల్.ఏ. మినిస్టరుగా పనిచేశారంటున్నారు. నాకు వ్యక్తిగతంగా దగ్గరి మిత్రుడు అది వేరే విషయం. ప్రక్కన పెడదాం. కానీ, ఆన్ రికార్డు ఒక సభ్యుడిని [6] *** అనడం ఏమిటధ్యక్షా? అంటే మీరు ఏంది... ఈ అసెంబ్లీ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజల ఆశీర్వదించిన... మా ప్రభుత్వంలో మా ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో, మా ఉపముఖ్యమంత్రి గారి నాయకత్వంలో మీరు జీర్ణించుకోలేకపోతున్నారా? ఏం మాట్లాడుతున్నారు? అరే, తెలంగాణ ప్రజలు వింటున్నారు అధ్యక్షా. ఇందుకేనా మనం తెలంగాణ ప్రజలు కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నది? ఆత్మ గౌరవం కోసం.

ఆంధ్రప్రజలు తెలంగాణ ప్రజలని తెలంగాణ రాష్ట్రాన్ని నడపలేరు అన్నారు. కానీ, ఈరోజు.... మీరేమనుకున్నారు? మీరే పర్మనెంటు, ఇంకెవరూ రారనుకున్నారు. కానీ, ఇవాళ తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అసలు వీళ్ళు ప్రభుత్వాన్నే నడపలేరన్నారు. కానీ, ఇవాళ బ్రహ్మాండంగా ప్రభుత్వాన్ని నడిపి, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో బ్రహ్మాండమైన మంచి పనులు చేస్తుంటే జీర్ణించుకోలేక, అసహనంతోటి.. ఒక సభ్యుడిని పట్టుకొని [7] *** అనంటున్నారంటే... క్షమాపణ చెప్పాలి, అధ్యక్షా.

(సభకు తీవ్ర అంతరాయం)

క్షమాపణ చెప్పాలి, అధ్యక్షా. ఇది చాలా అన్యాయం. ఎందుకంటే, సభగౌరవాన్ని ఒకసీనియర్ సభ్యుడు ఆ విధంగా

4*** "Expunged as ordered by the Chair".
5*** "Expunged as ordered by the Chair".
6*** "Expunged as ordered by the Chair".
7*** "Expunged as ordered by the Chair".

ఒక సభ్యుడిని ఉద్దేశించి మాట్లాడుతుంటే, తెలంగాణ కోసం పోరాడింది... మీరొక్కరే అనుకుంటే తెలంగాణ రాలే. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఈ తెలంగాణలో మీరు ఏమి మాట్లాడినా నడుస్తుందని ఇన్ని రోజులూ అనుకున్నారు. ఇక మీ ఆటలు సాగవు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు. ఈ మాటలు హరీష్‌రావు గారూ, నేను చెప్తున్నా... మీకు సభ మీద ఏమాత్రం గౌరవమున్నా, తెలంగాణ రాష్ట్ర ప్రజల మీద ఏమాత్రం గౌరవమున్నా, సంస్కారం మీద గౌరవమున్నా బేషరుతుగా మీరు క్షమాపణలు చెప్పాలి.

(చెప్పాల్సిందే, చెప్పాల్సిందే అంటున్న అధికారపక్ష సభ్యులు బిగ్గరగా కోరడంతో సభకు అంతరాయం కలుగసాగింది)

చెప్పాల్సిందే, మీ ప్లేస్‌లో నేనున్నా చెప్తాను. మేరేమీ కింద పడిపోరు, మీ కిరీటమేమీ పడిపోదు. కానీ, మీలాంటి వ్యక్తి ఆ మాటనడం మాత్రం, ఇంకెవరైనా కొత్త సభ్యుడు అంటే మేము బాధపడి... కానీ, హరీష్‌రావు గారంటే ఉద్యమకారుడు, మంచి పేరుంది. ఇవాళేమో.... ఏం భాష అధ్యక్షా? తెలంగాణ సమాజం మొత్తం మన మీద ఎన్నో ఆశలు పెట్టుకొని, ఈ తెలంగాణ రాష్ట్రం కోసం వెయ్యిమంది యువకులు ఆత్మబలిదానం చేసి ఈ సభ నడుస్తుంటే, బ్రహ్మాండంగా వాళ్ళ సమస్యల కోసం మాట్లాడుతూ, ఒక మంచి పద్ధతిలో మాకు చెప్పాలి గానీ, మీకెప్పుడూ అధికారమే కావాలి, ప్రతిపక్షం వద్దు అనంటే, ప్రజలిచ్చిన తీర్పుని కూడా గౌరవించకుండా, మేము బ్రహ్మాండంగా పనిచేస్తుంటే, మేము ఇచ్చిన హామీలను కూడా... అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈరోజు ఇచ్చిన హామీలను ఒకటి తరువాత ఒకటి... అంటే ఉచిత బస్సు ఇవ్వడం తప్పా? రైతులకు రుణమాఫీ చేయడం తప్పా? కరెంటు ఇవ్వడం తప్పా? మన బడిపిల్లలకు మెస్ ఛార్జీలు పెంచడం తప్పా? ఇన్ని మంచి పనులు చేస్తుంటే, ఈయన కడుపులో మంట. జీర్ణించుకోలేక ఈ విధంగా మాట్లాడుతున్నారు. ఇది అన్యాయం అధ్యక్షా. క్షమించరాని నేరం. నేను చెప్తున్నా, మీరు ప్రతిపక్ష హోదాను కూడా కోల్పోతారు. మర్యాదగా మాట్లాడకపోతే కనీసం మాకు ప్రతిపక్షం లేకుండా ప్రజాస్వామ్యాన్ని మీరు ఖూనీ చేసినట్లు. దొంగ అనంటే, ఎవరు [8] *** మీరు అప్పులు చేశారు, అనవసరంగా అప్పులు చేశారు. మంచితనానికి, అవసరం కోసం, నిజంగా అవసరముంటే అప్పు చేయాలి.

(మళ్ళీ [9] *** అని అనడంపై బీఆర్ఎస్ సభ్యులు శ్రీహరీష్ రావు మరియు ఇతర బీఆర్ఎస్ సభ్యులు తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేయసాగారు)

ఒక హైదరాబాద్ తో కూడిన తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ గారిస్తే, అప్పులిచ్చే రాష్ట్రాన్ని...

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్.....

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, ఒక్క నిమిషం. హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ అంటే, అది ఇతర రాష్ట్రాలకు అప్పులిచ్చేటువంటి రాష్ట్రం. అటువంటి అప్పులిచ్చే రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, అడుక్కునేటట్టు చేసి, సర్పంచులకు బిల్లులీయలేని దౌర్భాగ్యులు... అంటే తప్పేముంది అధ్యక్షా? [10] ***

శ్రీ టి.హరీష్ రావు: (మైకు లేకుండా) ఎల్.ఏ. మినిష్టరు గారూ, అలా మాట్లాడవచ్చా. [11] *** అంటూ మళ్ళీ మాట్లాడవచ్చా సార్...

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- [12] *** హరీష్ రావు గారూ ఒక్కటే మాట చెప్పదలచుకున్నాను. మీరంటే గౌరవముంది.

(అధికార ప్రతిపక్ష సభ్యుల పరస్పర ఆరోపణలతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది)

3.30 సా.

(పలువురు అధికార మరియు ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యుల మధ్య వాగ్వివాదాలతో సభలో అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- రికార్డులకెళ్ళి తొలగించడమైనది. కూర్చోండి.

(అంతరాయం)

8*** "Expunged as ordered by the Chair".
9*** "Expunged as ordered by the Chair".
10*** "Expunged as ordered by the Chair".
11*** "Expunged as ordered by the Chair".
12*** "Expunged as ordered by the Chair".

శ్రీ టి.హరీష్ రావు:- సార్, గౌరవ శాసన సభ వ్యవహారాల మంత్రిని అడుగుతున్నాను, ఆయన ఇవాళ మైక్‌లో [13] *** అని 5 సార్లు మాట్లాడిండు. Is it permissible. అది రికార్డు నుంచి తొలగిస్తారా? ఆయన ముందు క్షమాపణ చెప్పాలా వద్దా అనేది you have to answer.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- Any unparliamentary remark made by any Minister or Member of this House should be expunged. Expunge చేయాల. ఎందుకంటే, సీనియర్...ఆవేశంతోనో, ఆవేదనతోనో అని ఉండవచ్చు. వారు మైక్‌లో... నాకైతే వినపడలేదు.

(అంతరాయం)

శ్రీ టి.హరీష్ రావు:- మీ మెంబర్ మాట్లాడితే ఆపాలి కదా? (మైక్ లేకుండా)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- మైక్‌లో మీరు చెప్పినది పెద్ద హృదయంతో you can take back Sir. There is nothing wrong in it. We are not disputing. ఎవరు unparliamentary మాట్లాడినా, I am on my legs to say, ఎవ్వరు unparliamentary మాట్లాడినా expunge చేయాల్సిందే.

శ్రీ టి.హరీష్ రావు:- శ్రీధర్ బాబుగారు రెండు వైపుల చెబితే బాగుంటది. ఎవరైతే [14] *** అన్నారో, వాళ్ళు వెనక్కి తీసుకుంటే మేము వెనక్కి తీసుకునేకి మాకు అభ్యంతరం లేదు.

(అంతరాయం)

Lets go to the subject అధ్యక్షా. నేను మీతో కోరేది ఒక్కటే. కొంతసేపు సబ్జెక్ట్ మీద మాట్లాడాలనుకున్న భట్టిగారు బయటకు పోయారు. I would like to speak on the subject. మిగతావి తరువాత మాట్లాడుకుందాం. ఈరోజు గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు సభలో మాట్లాడుతూ అన్ని కూడా పచ్చి అబద్దాలను, గోబెల్స్.. ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రకంగా చెప్పారో ఈ సభలో కూడా అదే చెప్పారు. I want to prove all those things. మొట్టమొదటిది ఆస్తులు అమ్మడం లేదు, ఇది అబద్ధమని డెప్యూటీ సీయంగారు చెప్పారు. I would like to show the record, G.O.No.54, dated 26.06.2024 ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రంగారెడ్డి జిల్లా Alienation of the Government land to an extent of 400 acres, Survey No. 25 situated in Gachibowli Village, Serilingampally Mandal in favour of Industrial Infrastructure Corporation for the purpose of development of IT and mixed use on payment of market value of Rs. 75 crores per acre.

రూ.75 కోట్లకు ఎకరానికి ప్రభుత్వ భూమిని రూ.30 వేల కోట్ల రూపాయలకు ఈ రాష్ట్రప్రభుత్వం ఈ జీ.ఓ. ద్వారా అమ్మింది. ఈ భూమిని కుదవ బెట్టి TGIIC వాళ్ళు బ్యాంకుల్లో రూ.20 వేల కోట్లు అప్పు తేవడానికి మూడు నెలల నుంచి కాళ్ళకు బలపం కట్టకుండా తిరుగుతున్నారు. గౌరవనీయులు ఉపముఖ్యమంత్రిగారేమన్నారు, మేము భూములు అమ్మలేదన్నారు. ఎకరానికి రూ.75 కోట్లకి భూమిని అమ్మినామని స్పష్టంగా జి.ఒ.లోనే ఇచ్చారు.

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి(గౌరవ రెవెన్యూ మరియు గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖామాత్యులు):- బాగా అనుభవమున్న మాజీ మంత్రివర్యులు సహచర శాసన సభ్యులు ఇప్పుడొక అభియోగం మోపారు. అది రెవెన్యూ సెక్టార్ నుంచి ఆ సెక్టార్‌కి ట్రాన్స్‌ఫర్ చేసి, దాని కాస్ట్ రియలైజ్ అయిన తరువాత అమౌంటును తీసుకునే ఉద్దేశ్యంతో దానిని చూపించామే తప్ప, అంటే, రూ.30 వేల కోట్లు ఆ సెక్టార్ నుంచి రెవెన్యూ సెక్టార్‌కో లేకపోతే ఆ ఖాతా నుంచి ఇటు వచ్చినట్లా? ఏదో పేపరు చూసి...మీరు అమ్మిన దానితో పోలిస్తే మేము అమ్మినదెంత అధ్యక్షా? ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాత ఈరోజు వరకూ మేము ఒక్క గజం అమ్మినట్లు మీరు రుజువు చేయండి. మీరు మాట్లాడే దాంట్లో ఒక బేస్‌తో మాట్లాడండి. అనుభవం ఉంది కదా. అసత్యమైనవన్నీ కూడా సత్యం లాగా మీరు ప్రెజంటేషన్ చేయడం కరెక్ట్ కాదని ఈ వేదిక ద్వారా వారికి చెబుతున్నాను.

13*** "Expunged as ordered by the Chair".
14*** "Expunged as ordered by the Chair".

శ్రీ టి. హరీష్ రావు:- వారు చెప్పినదే నేను చెప్పాను. వారేమన్నారు? మేము 30 వేల కోట్లకు భూమి అమ్మినాము. వాళ్ళు విడగొట్టినాక వచ్చినాక పైసలు తీసుకుంటాము అంటున్నారు. పైసలింకా రాలేదు, అమ్మిన మాట వాస్తవము TGIICకి పైసలు రియలైజ్ అయిన తరువాత రాష్ట్రప్రభుత్వం తీసుకుంటది. తీసుకోదా చెప్పండి. ఈ జీ.ఓ.ను క్యాన్సిల్ చేయండి. Free of cost చేయండి. TGIIC దగ్గర డబ్బులు తీసుకోరా? ఈ భూమి ఫ్రీగా ఇవ్వండి మరి?

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:- గౌరవ హరీష్‌రావుగారికి మరొకసారి చెబుతున్నాను. బుక్ ట్రాన్సాక్షన్ మీ టైంలో అంటే ఒక డిపార్ట్‌మెంట్ నుంచి ఒక డిపార్ట్‌మెంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేసేటప్పుడు, ప్రభుత్వం నుండి ప్రభుత్వంకి ట్రాన్స్‌ఫర్ చేసేటప్పుడు, జీరోతో ఎప్పుడన్నా మీరు చేస్తారా? చేసే వ్యవస్థ ఎక్కడన్నా ఉంటదా? ఎప్పుడూ లేదు. ఎక్కడైనా ఫ్రీగా ఇస్తే మీ ఆఫీసులు కట్టుకోడానికి ఫ్రీగా ఇచ్చారేమోగానీ ఎప్పుడూ ఆ రకంగా ఇవ్వలేదు. గౌరవ సభ్యులకు చెబుతున్నా..భూములెట్లా ట్రాన్స్‌ఫర్ చెసుకోవాలో తెలీదు, ప్రభుత్వ భూములన్నీ ధరణి పేరు చెప్పుకొని ఎట్లా కొల్లగొట్టాలో మాకు తెలీదు. తెలిస్తే తప్పకుండా చెబుతాం.

(హర్షధ్వానాలు)

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు TSIICకి ఉచితంగా భూములిచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే మీరు స్పష్టంగా చెప్పండి, మేము TSIIC భూములమ్మదు, ఈ భూములు కుదువ పెట్టదు. TSIIC దగ్గర రాష్ట్రప్రభుత్వం ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీసుకోమని స్పష్టంగా భట్టి గారిని చెప్పమనండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- హరీష్‌రావు గారూ... నేనిప్పటిదాకా చెప్పిందిదే. మీరన్నీ వాస్తవాలు సభకి చెప్పరు. సత్యదూరమైన మాటలు చెబుతారు. TSIICకి రెవెన్యూ శాఖవారు భూమి బదలాయించారు. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏం చేస్తుంది? పరిశ్రమలు తీసుకువస్తుంది తద్వారా రాష్ట్రానికి ఆదాయాన్ని తీసుకొస్తుంది. దానికిచ్చేటప్పుడు రెవెన్యూ శాఖ మీలాగా దారాదత్తం చేయకుండా, రాష్ట్రానికి కూడా ఆదాయం ఉండాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం శాఖ అయినప్పటికీ కూడా వారికిచ్చేటప్పుడు అక్కడి నుంచి మళ్ళీ కొంత ఆదాయం తీసుకొచ్చి రాష్ట్ర ప్రజల కోసం ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తా ఉంటే, అమ్మేసుకున్నామంటారు. అమ్మేసుకోవడం అంటే అవుటర్ రింగ్ రోడ్డు ప్రైవేటు వ్యాపారస్తులకి 30 ఏండ్లకి లీజ్‌కి ఇచ్చి అమ్మేసుకున్నారు చూడండి దానిని అమ్మేసుకోవడం అంటారు. రెవెన్యూ శాఖని ఇండస్ట్రియల్ కార్పొరేషన్‌కి ఇచ్చి ఆ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌లో పరిశ్రమలు పెట్టించి తద్వారా ఆదాయం ఇచ్చి మళ్ళీ అక్కడే ఆదాయం ఉంచేట్లు చేస్తే దానిని ఎలా అంటారు? ఇదెక్కడి అన్యాయం. హౌజింగ్ బోర్డులో ఇళ్ళు కట్టిస్తే వారు అమ్మేసుకున్నారంటారా?

శ్రీ టి. హరీష్ రావు :- ఫైనల్‌గా భట్టిగారు ఒప్పుకున్నారు కానీ, ముక్కెక్కడ ఉందంటే చుట్టూ తిరిగి చూపించారు. TSIICకి అమ్ముతున్నారు అంతే కదా?

(అంతరాయం)

మొత్తానికైతే 30 వేల కోట్ల రూపాయలు సమకూర్చుకోడానికి రాష్ట్రప్రభుత్వం ఎకరానికి రూ.75 కోట్ల చొప్పున TSIICకి అమ్మింది.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- గత 8 సంవత్సరాల నుండి మంత్రిగా ఆయనకున్న మొత్తం అనుభవంతో కూడా దానిని గ్రైండ్ చేసి, గ్రైండ్ చెసి, ఇటు తిప్పి, అటు తిప్పి చెబుతా ఉన్నాడు. ఇంతకు ముందు శ్రీనివాస్ రెడ్డిగారు మా రెవెన్యూ మంత్రిగారు చెప్పారు. It is transfer of a property to TGIIC. TGIIC ఏమి చేస్తుందని కేటీఆర్‌గారికి, హరీష్‌గారికి కూడా తెలుసు. ఈరోజు TGIIC ఆబ్జెక్టివ్ ఏమిటి ? అక్కడ ఇండస్ట్రియలిస్ట్‌లు వస్తే, మనం క్యాబినెట్ నిర్ణయం తీసుకొని, క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకొని ఎంతవరకు వారికి సబ్సిడీ రూపేణా వారికి భూములిచ్చి పరిశ్రమలు తీసుకురావాలి, ఉపాధి పెంచాలనే ప్రయత్నం చేస్తారు.

3.40 సా. ఆ ప్రయత్నంలో వారు మాకు ట్రాన్స్‌ఫర్ చేసినారు. ఐఐసికి ట్రాన్స్‌ఫర్ చేసిన తరువాత దానిపైన మేము ఏ విధంగా నిధులు సమకూర్చాలా అనే ప్రయత్నంలో ఉన్నాము తప్ప, అసలు ఈరోజు అమ్మకానికి పెడితే ఆక్షన్ అయిందా? ఆక్షన్ అయిందా అధ్యక్షా. ఆక్షన్ కావాలి కదా! వాళ్ళు ఆక్షన్ లేకుండా చేశారా? ప్రతీ భూమి కూడా ఆక్షన్ చేసి చేశారు. ఇప్పటి వరకు ఒక్క సెంటు భూమి కూడా ఆక్షన్ చేయలేదు. గజం భూమి కూడా ఆక్షన్ చేయలేదు. అమ్మనేలేదు. వారు అవమ్మారు, అవమ్మారు అంటున్నారు. అమ్మవంటే అమ్ముతాము. దానికేముంది అధ్యక్షా.

పరిశ్రమలు కావాలి, పరిశ్రమలకు సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ కూడా లాభం బాటలో నడవాలని ఒక ప్రయత్న భాగంలో ఈరోజు రెవెన్యూ మినిస్టరుగారు, క్యాబినెట్ అంతా కూడా నిర్ణయం చేసి దానికి ట్రాన్స్‌ఫర్ చేస్తే, ట్రాన్స్‌ఫర్ చేసిన దాన్ని అమ్మినామని.. ఎవరికైనా ట్రాన్స్‌ఫర్ చేస్తే వాల్యుయేషన్ అధ్యక్షా దానికి ఈ భూమి విలువ 75 వేల కోట్లకు సంబంధించి ఒక వాల్యుయేషన్ చేస్తే దాన్ని అమ్ముకున్నారు అమ్ముకున్నారు అని గోబెల్స్ ప్రచారం చేస్తే ఎట్లా అధ్యక్షా?

శ్రీ టి. హరీష్ రావు:- సార్, నేను ఇంకా డీటైల్డ్‌గా పోము. ఇంకొక ఫాంలో వస్తాము. కానీ, దండుమల్కాపూర్‌లో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు ఒక్కరూపాయి లేకుండా రాష్ట్రప్రభుత్వం టి.ఎస్.ఐ.ఐ.సికి 400 ఎకరాల భూమి ఇచ్చాము. మరి మీరు రూ.75 కోట్లకు ఎందుకు పెట్టారు? మీరు కూడా జి.ఓ మార్చి ఫ్రీ గా ఇస్తున్నామని చెపితే ఫ్రీ టి.ఎస్.ఐ.ఐ.సికి వస్తే ఇంకా ఎక్కువ ఇండస్ట్రీలను ఆకర్షించవచ్చు. ఫ్రీగా మీరు ఈ ల్యాండును ప్రపంచ ఇండస్ట్రియలిస్టులకు మీరు ఇచ్చినట్లయితే ఇంకా చాలా పెద్దపెద్ద కంపెనీలు మనకు వచ్చి ఉద్యోగాలు వస్తాయి కనుక ఈ జి.ఓను మార్చి ఫ్రీగా ఇస్తామని చెప్పండి, అప్పుడు మీరు భూమి అమ్మలేదు అంటే నేను నమ్ముతాను.

అధ్యక్షా, శ్రీధర్‌బాబుగారు ఎంతైనా ఇంటెలెక్చువల్ మినిస్టరు కదా, he can twist anyway. అధ్యక్షా, మిగతా విషయాలల్లోకి.. పోతే గౌరవ ఉపముఖ్యమంత్రిగారు ఫార్మ్ మెకనైజేషన్‌కు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్స్‌కు ఒక్క రూపాయి ఇవ్వలేదు అన్నారు, రైతులకు ఇన్సూరెన్సు డబ్బులు కట్టలేదు అన్నారు. ఎస్.సి., ఎస్.టి., బి.సిలకు మెస్ చార్జీలు పెంచలేదు అన్నారు. సభలోనే ఇప్పుడే మాట్లాడారు, దీనిమీద I want to challenge the Minister, ఎందుకంటే అన్నం ఉడికిందా లేదా చూడాలంటే ఒక్క మెతుకు ముట్టుకుంటే చాలు. అంటే ఈరోజు భట్టి విక్రమార్క గారి మాటల్లో నిజాయితీ ఎంత ఉందంటే – నేతి బీరకాయలో నెయ్యి ఎంతనో భట్టి గారి మాటల్లో నిజాయితీ అంత. నేను ఉత్తిత్తిగా అంటలేను. ఈ మాటల మీద నేనిప్పుడే నా రాజీనామా లేఖను స్పీకరు సారు మీదుగా మీకిస్తా. ఒకవేళ ఇవన్నీ వీటికి మేము ఇచ్చి ఉండకపోతే నా రాజీనామాని మీరు అంగీకరించండి, ఇచ్చి ఉంటే భట్టిగారు రాజీనామా లెటరు సీదా గవర్నరుగారి దగ్గరకు వెళ్ళి ఇస్తారా అని మీద్వారా వారిని అడుగుతున్నాను.

అంటే అన్నీ అబద్ధాలు. గోబెల్స్ ప్రచారం. మేము మెస్ చార్జీలు పెంచింది నిజం. ఫాం మెకనైజేషన్‌కు డబ్బులు ఇచ్చింది నిజం. డ్రిప్, స్పింకర్లకు డబ్బులు ఇచ్చింది నిజం, రైతు బీమాకు 2018-19వ సంవత్సరంలో రూ.883 కోట్లు, 2019-20 వ సంవత్సరంలో రూ.951 కోట్లు, 2020-21 సంవత్సరంలో రూ.1456 కోట్లు, 2021-22 వసంవత్సరంలో రూ.1166 కోట్లు, 2022-23వ సంవత్సరంలో రూ.1139 కోట్లు మేము కట్టాము. కాబట్టి దయచేసి సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడొద్దని గౌరవ భట్టి విక్రమార్క గారిని కోరుతున్నాను.

ఇకపోతే ఈరోజు చర్చ విషయానికి వద్దాము. గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు రెండు రూపాలుగా చర్చ నడిపారు. ఒకటి మీరు అసెంబ్లీలో పెట్టినటువంటి వైట్‌పేపరు మీద చర్చ ఒకవైపు నడిపారు, ఆర్.బి.ఐ రిపోర్టుమీద చర్చ ఇంకొకవైపు నడిపారు. I will discuss on both the sides. ఫస్టు మీ వైట్ పేపరు మీదనే మాట్లాడతా. సెకండ్ ఆర్.బి.ఐ మీద మాట్లాడతాను. మీ వైట్ పేపరు బుక్కు కూడా నేను తెచ్చుకున్నాను. అసెంబ్లీలో మీరు పెట్టిన వైట్ పేపర్, ఇందులో నుంచే చెపుతున్నాను తప్ప ఒక్క వర్డ్ కూడా వేరేది చెప్పను. This is your own report.

అధ్యక్షా, వైట్ పేపరు విషయానికొస్తే రూ.6,71,756 కోట్లు బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పు చేశారని ఈ వైట్ పేపరు ద్వారా మీరు చెప్పారు. ఈరోజు కూడా మీరు ఒక పేపరు సభలో పెట్టారు. మిమ్మల్ని అభినందిస్తా వున్నాను. కనీసం ఇక్కడ ఒక్క దగ్గరైనా నిజం చెప్పారు. ఏమి చెప్పారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో 1 లక్ష 27 వేల 208 కోట్ల రూపాయలు అప్పుచేశాము అని చెప్పారు. అంటే రూ. 1 లక్ష 27 వేల 208 కోట్లు మొదటి ఆర్థికసంవత్సరమే చేశారంటే వచ్చే సంవత్సరం నుంచి మన జి.ఎస్.డి.పి పెరుగుతది, మన ఎఫ్.ఆర్.బి.ఎం లిమిట్ పెరుగుతది, ఈ లెక్కన మీరు కాలిక్యులేట్ చేసుకుంటూ పోతే ఐదేండ్లలో ఒక్క 1 లక్ష 27 వేల 208 కోట్ల రూపాయలకు కాలిక్యులేట్ చేస్తేనే రూ.6 లక్షల 35 వేల కోట్లు అవుతుంది. జి.ఎస్.డి.పి పెరిగి మన ఎఫ్.ఆర్.బి.ఎం లిమిట్ పెరిగితే ఏమవుతది, ఐదేండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు చేస్తుందని మీరు ఒప్పుకున్నారు. ఈ సభసాక్షిగా మీరు పెట్టిన రికార్డులోనే బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.6 లక్షల 71 వేల కోట్లు చేస్తే ఐదేండ్లలోనే మీరు రూ.7 లక్షల కోట్ల రూపాయలు అప్పుచేయబోతున్నాము అని చెప్పకనే ఈ సభలో స్పష్టంగా మీ నోటి ద్వారా రాష్ట్ర ప్రజలకు చెప్పారు. అంటే ఐదేళ్లలో మమ్మల్ని మించిపోతున్నారు.

ఇకపోతే అధ్యక్షా ఈరోజు కొన్ని విషయాలు. భట్టిగారు కూడా మాట్లాడుతూ పదేపదే హరీష్‌రావు గారి బడ్జెట్ అని మాట్లాడారు. రేపు మేము కూడా భట్టిగారి బడ్జెటు, భట్టిగారి బడ్జెటు అని మాట్లాడాల్సి వస్తది. ఎప్పుడైనా ఎవరు బడ్జెట్ ప్రవేశ పెట్టినా అది ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ని ప్రవేశ పెడతారే తప్ప వ్యక్తులు పెట్టరు అనే విషయాన్ని సీనియర్ మంత్రులుగా వారు గుర్తించాలని కూడా కోరుతున్నాను.

ఇందాక భట్టిగారు మాట్లాడుతూ మిగులు రాష్ట్రంగా అప్పజెప్పాము, అప్పులు చేశారు అన్నారు. 2014వ సంవత్సరంలో రెవెన్యూ మిగులు రూ.369 కోట్లు అయితే, 2022-23వ సంవత్సరంలో రూ.5,994 కోట్లు మిగులు. మొన్న మీరు రీఅప్రొప్రియేషన్ క్రింద 2023-24 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ఆర్.ఇ. చేసినపుడు కూడా రూ.1704 కోట్ల రూపాయలు మిగులు అని ఈ భట్టిగారే ఈ శాసనసభలోనే పెట్టారు. అంటే మీరు ఆరోజు మాకు రూ.369 కోట్ల మిగులు రాష్ట్రాన్ని అప్పజెప్తే మీలెక్కల ప్రకారంగా మీరు ఈ శాసనసభలో పెట్టిన బడ్జెట్ బుక్కుల ఆధారంగా రూ.1704 కోట్ల రూపాయల మిగులుతో ఈ రాష్ట్రాన్ని మేము మీకు అప్పజెప్పాము. మేము కూడా సర్‌ప్లస్ స్టేట్‌గానే మీకు అప్పజెప్పాము. అయితే అధ్యక్షా, ఈరోజు ఈ మిగులు రాష్ట్రం సర్‌ప్లస్ బడ్జెట్ అంటే ఏంటి అధ్యక్షా? మనం మిత్తీలు, జీతాలు, పెన్షన్లు, అదేరకంగా అన్ని రకాల సబ్సిడీలు.. అన్నీ పోయిన తరువాత మిగిలే దాన్ని మనం ఖర్చులు పోగా మిగిలే దాన్ని రెవెన్యూ సర్‌ప్లస్ అంటాము. అంటే మేము కూడా మిగులు రాష్ట్రంగానే మీకు అప్పజెప్పాం ఇది నామాట కాదు, ఇది శాసన సభలో మీరు చెప్పిన మాట.

ఇకపోతే అధ్యక్షా, ఇందాక భట్టిగారు ఒక మాట మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో మీరు చాలా డబ్బులు కట్టాలి కదా, రూ.1 లక్ష 25 వేల కోట్లని పాపం లేని ఆవేశాన్ని తెచ్చుకుని చాలా ఆవేశంగా చెప్పారు. 2014-15 సంవత్సరంలో రాష్ట్రం ఏర్పడ్డపుడు ఈ రాష్ట్ర బడ్జెట్ రూ.68 వేల కోట్లు. ఈ 68 వేల కోట్ల నుంచి విద్యుత్ సబ్సిడీకి రూ.15 వేల కోట్లు కడతారా? ఆరోజు అవసరం ప్రకారం ఆరోజు కట్టాము. రూ.68 వేల కోట్లతో దశాదిశ లేని పరిస్థితిలో ఈ రాష్ట్రం ఏర్పడితే మేము ఈ రాష్ట్రాన్ని చాలా బాగా అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ మీరు రూ.2 లక్షల 93 వేల కోట్లు బడ్జెట్‌తో ఈ రాష్ట్రాన్ని మీకు అప్పజెప్పాము. రూ.68 వేల కోట్లు ఎక్కడ రూ.2 లక్షల 93 వేల కోట్లు ఎక్కడో ఈరోజు భట్టిగారు ఆలోచించాలి.

టాక్స్ రెవెన్యూ - 2014-15వ సంవత్సరంలో మేము అధికారంలోకి వచ్చిన నాడు ఈ రాష్ట్రప్రభుత్వం యొక్క సొంత ఆదాయం రూ.35 వేల 770 కోట్లు, కానీ మేము దిగిపోయిన నాడు ఈ రాష్ట్రప్రభుత్వ ఆదాయం రూ.1 లక్ష 53 వేల 837 కోట్లు. అంటే రాష్ట్రప్రభుత్వ సొంత ఆదాయం రూ.35 వేల కోట్ల నుంచి ఐదింతలు పెంచి రూ. 1 లక్ష 53 వేల కోట్లతో మీకు ఈ రాష్ట్రాన్ని అందించాము. అది మీరు మర్చిపోతున్నారు.

ఎక్స్‌పెండిచర్ - 2014-15వ సంవత్సరంలో ఎక్స్‌పెండిచర్ రూ.62 వేల కోట్లు ఉంటే , 2022-23వ సంవత్సరంలో రూ.2 లక్షల 4 వేల 82 కోట్లు వారు ఎక్స్‌పెండిచర్ చేశారు. పర్‌క్యాపిటా ఇన్‌కమ్ మేము వచ్చిన నాడు రూ.1 లక్ష 24 వేల రూపాయలు తలసరి ఆదాయం ఉంటే మేము మీకు అప్పజెప్పిన నాడు ఈ రాష్ట్రపౌరుని తలసరి ఆదాయం రూ.3 లక్షల 56 వేల 564తో అప్పజెప్పాము.

జి.ఎస్.డి.పి – మేము ప్రభుత్వం ఏర్పరచిన నాడు రూ.4 లక్షల 51 వేల కోట్లు ఉంటే మేము మీకు అప్పజెప్పిన నాడు ఈ రాష్ట్ర జి.ఎస్.డి.పి మూడొంతులకు పైగా పెంచి రూ.15 లక్షల 198 వేల కోట్ల రూపాయలతో ఈ రాష్ట్రాన్ని మేము మీకు అప్పజెప్పాము.

3.50 సా. అధ్యక్షా, రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయాం. ఈ పదేళ్లలో కూడా ఈ అప్పుల్లో కూడా మాకొక ప్రత్యేకమైన పరిస్థితి ఏర్పడింది. వరసగా రెండు కరోనా సంవత్సరాలు వచ్చినాయి. దేశమే కాదు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. అలాంటి రెండు వరస కరోనా సంవత్సరాలను కూడా మా పదేళ్లపాలనలో ఎదుర్కొన్నాము. అప్పుడొక ప్రత్యేక పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఈ దేశంలోని అని రాష్ట్రాలకు కూడా 1.75 పర్సెంట్ అదనంగా FRBM తీసుకుని మీరు ఖర్చుపెట్టండి, capital expenditure చెయ్యండి అని కేంద్రం ఆదేశిస్తే, దాని క్రింద 2021లో రూ.17,558 కోట్ల అప్పు, 2021-22 కరోనాలో రూ.10,724 కోట్ల అప్పు, ఉదయ్ స్కీం బలవంతంగా కేంద్రం మన మీద రుద్దితే రూ.9 వేల కోట్ల అప్పు, మనకు హక్కుగా రావలసిన Tax devolution అప్పుగా తీసుకోమని కేంద్రం ఇచ్చిన రూ.2459 కోట్లు, ఇవన్నీ కలిపితే దాదాపు రూ. 40 వేల కోట్లు, కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల, ఈ రాష్ట్రం మీద అదనంగా అప్పుల భారం వచ్చింది. ఈ విషయాన్ని వారు గమనించవలసిన అవసరం ఉంది.

భట్టిగారు రెండు భాగాలుగా చెప్పారు. ఒకటి మీరు చెప్పిన లెక్కలు, రెండు RBI లెక్కలు. నేను మీరు చెప్పిన లెక్కలు, white paper లోకే వస్తానిక. మీరు తెలంగాణ రాష్ట్రప్రభుత్వ అప్పు 6 లక్షల, 71 వేల కోట్ల రూపాయలని చెప్పారు. This is not correct అని మేమంటున్నాము. ఎలా అంటే నేను వివరించదలచుకున్నాను. ఈ 6 లక్షల 71 వేల కోట్లలో, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడే నాటికి మేము ప్రభుత్వం చేపట్టే నాటికే రూ.72,658 కోట్లు అప్పటి ఆంధ్రప్రదేశ్ అప్పు మాకు వారసత్వంగా వచ్చింది.

వివిధ సంస్థలకు గ్యారెంటీల రూపంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అప్పు రూ.15 వేల కోట్లు కూడా మాకు వచ్చింది. పైన చెప్పిన 6 లక్షల 71 వేల కోట్లలో, భట్టిగారు తెలివితేటలకు, మేధస్సుకు మొక్కాలి. ఎందుకంటే మీ ప్రభుత్వం వచ్చింది డిసెంబర్, 2023న. కాని బిఆర్ఎస్ పార్టీ అప్పులను ఎప్పటిదాకా చెప్పారు మార్చి 31,2024 దాకా మీరు చేసిన అప్పులు కూడామాకే కలిపినావు నాయనా. అదెంత అంటే 15 వేల, 118 కోట్లు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక తీసుకున్న అప్పులు 15 వేల 118 కోట్లు కూడా మాకే కలిపిన్రు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండివారసత్వంగా వచ్చిన 72 వేల 658 కోట్లు మా ఖాతాలోనే వేశారు. రెండూ కలిపితే రూ.87,776 కోట్లు. ఈ 87 వేల కోట్లు మాకు సంబంధమా? ఇది బిఆర్ఎస్ అప్పు కాదు కదా, అది వారసత్వంగా వచ్చింది ఒకటైతే, మీరు ప్రభుత్వంలోకి వచ్చినంక డిసెంబర్ 7 నుండి మార్చి 31,2024 వరకు చేసిన అప్పులు కూడా మా ఖాతాలో వేసి గోబెల్స్ ప్రచారం చేసిన భట్టిగారికి అభినందనలు.

ఇక గ్యారెంటీల విషయానికి వస్తే, 2014 కంటే ముందు , గ్యారెంటీల రూపంలో మాకు వారసత్వంగా వచ్చిన అప్పు 11 వేల 609 కోట్లు. ముందు చెప్పిన 15 వేల కోట్లేమో మీరు చేసింది, గ్యారెంటీల రూపంలో వారసత్వంగా వచ్చింది 11 వేల 609 కోట్లు, ఉమ్మడి వారసత్వంగా వచ్చిన అప్పు 78 వేల కోట్లు. ఈ మూడు జమ చేసుకోండి. ఈ మూడు కలిపితే ఎంత అయిందంటే రూ.99 వేల 385 కోట్లు. ఈ మొత్తంతో అసలు బిఆర్ఎస్ పార్టీకి ఏం సంబంధం? ఇది కూడా మా ఖాతాలో వేసి, మీ తెలివితేటలు ప్రదర్శించారు. మీకు అభినందనలు.

ఇకపోతే మీరు విడుదల చేసిన వైట్ పేపర్లో ఇందులో మీరేం రాశారు, సరే మీరు చెప్పిన కాళేశ్వరం, మిషన్ భగీరథ, గొర్రెలు తదితర మొత్తాలన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కడుతున్నదని చెప్పారు. అవన్నీ కలిపి, కార్పొరేషన్ల తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న అప్పు ఎంత అంటే లక్షా, 25 వేల 880 కోట్లు. I agree. ఇది తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టాలి, దీన్ని రాష్ట్ర ప్రభుత్వ అప్పుగానే చూద్దాం. FRBM అప్పు రూ.3,89,673 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న కార్పొరేషన్ల అప్పు రూ.1,27,208 కోట్లు. ఇకపోతే మూడవది Government guarantee loans which are raised by SPE and serviced by them.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, వారు చెప్పేది ఏందంటే బయటగాని, సభలో గాని స్పీకర్‌గారికి నోటీస్ ఇచ్చావమని చెప్పారు. అన్నీ కూడా ఆ గ్యారెంటీస్‌కి సంబంధించినవే కదా. ఆ గ్యారెంటీస్ ఇప్పుడు మీరు ఒకే అంటిరి కదా. నోటీసు ఇస్తాం, చర్యలు తీసుకోవాలని అంటిరి. ఇప్పుడేమో సభలో ఒప్పుకుంటిరి. ఒప్పుకున్న తరువాత చర్చ ఏముందసలు? ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, RBI లెక్క చెబుతా, మీ లెక్క చెబుతా. ఇప్పుడు మీ లెక్కలో ఉన్నా. ఇప్పుడు మీ లెక్కలో మీ బండారం బయటపెట్టా కదా. భట్టిగారు చేసిన అప్పు 15 వేల కోట్లు మా ఖాతాలో కలిపిండు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన రూ.72 వేల కోట్లు మా ఖాతాలో కలిపినవు. కార్పొరేషన్ల ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చినరూ.11 వేల కోట్లు మా ఖాతాలో కలిపినవు. అంటే లక్ష కోట్లు బిఆర్ఎస్‌కి సంబంధం లేని అప్పుని మా ఖాతాలో వేశారు, కుల్లం కుల్ల చెప్పిన, నువ్ ఒప్పుకున్నవ్. లక్ష కోట్లు మా బిఆర్ఎస్ చెయ్యని దాన్ని కూడా మా ఖాతాలో వేశామని ఒప్పుకున్నారు, ధన్యవాదాలు. గవర్నమెంటు గ్యారెంటీ ఇవ్వలేదు, గవర్నమెంటు కట్టవలసిన అవసరమూ లేదు. అదెంత అంటే 59 వేల కోట్లు. గవర్నమెంటు గ్యారెంటీ ఇచ్చింది, కట్టవలసి అవసరం లేనది 98 వేల కోట్లు. ఈ రెండూ కలిపితే ఎంతంటే గవర్నమెంటు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి కట్టవలసిన అవసరం లేనిది రూ.1 లక్షా, 54 వేల, 876 కోట్లు. అంటే మొత్తంగా శ్వేతపత్రంలో మీరు చూపించిన 6,76,780 కోట్ల నుండి మేము తీసుకోని అప్పు రూ.99 వేల కోట్లు, ప్రభుత్వం కట్టవలసిన అవసరం లేని రూ.1,54,876 కోట్లు తీసేస్తే, బిఆర్ఎస్ ప్రభుత్వం అచ్చంగా చేసిన అప్పు రూ. 4 లక్షల 17 వేల కోట్లు మాత్రమే. ఈ 4 లక్షల 17 వేల కోట్లలో కూడా కరోనా సమయంలో ఇందాక నేను చెప్పిన ఉదయ్ స్కీం కాని, రాష్ట్రానికి రావలసిన గ్రాంట్లుగాని, కరోనా సమయంలో తీసుకున్న 39 వేల కోట్లు కూడా ఇందులో ఉన్నాయి. మొత్తం పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తీసుకున్న అప్పు కేవలం 4 లక్షల 17 వేల కోట్లు మాత్రమే. కానీ మీరు మొదటి సంవత్సరమే లక్షా ఇరవై ఏడు వేలు చేసిన్రు. మేము పదేళ్లలో 4 లక్షల 17 వేల కోట్లు చేస్తే, మీరు .....

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- Sir, he is misleading the House. It is not correct. హరీష్‌రావు గారు చాలా తెలివిగా సభను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారేమంటున్నారు, మేమొచ్చిన మూడు నెలల పాలనలో తెచ్చిన అప్పులను కూడా మీరు కలిపి చెబుతున్నారంటున్నారు. ఒకసారి శ్వేతపత్రం పుస్తకం ఒకసారి చూడమని చెప్పండి అధ్యక్షా. అందులో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం, ఆర్థిక శాఖ అది ప్రవేశపెట్టినప్పుడు మూడు నెలలు మాకింకా రాలేదు. మూడు నెలల కంటే ముందే కదా ప్రవేశపెట్టింది? ఆ ప్రవేశపెట్టినప్పుడే ఇందులో చాలా స్పష్టంగా Outstanding debt Rs.6,71,757 కోట్లని చెప్పాము. రాబోయే మూడు నెలల్లో మేం చేసిన అప్పులను అందులో యాడ్ చెయ్యలేదు. మీరు యాడ్ చేసామని చెబుతున్నారు, it is not correct. శ్వేతపత్రమే కాకుండా, వివరంగా మరొక సందర్భంలో కూడా చెప్పాను. ఇందులో Outstanding debt as on 1-12-2023 అని చాలా స్పష్టంగా చెప్పాను. అందులో రూ.6,71,757 కోట్లు అని చెప్పాము. సో, శ్వేత పత్రంలో చెప్పింది అదే, ఇప్పుడు చెప్పేది కూడా అదే. సో, హరీష్‌రావు గారు అదంతా వదిలేసి, మాకు వారసత్వంగా వచ్చింది అంటూ చెప్పారు. మేమెప్పుడూ కాదనలేదు కదా. మొన్న చెప్పినప్పుడు కూడా ఏం చెప్పాం? రాష్ట్రవిభజన జరిగినప్పుడు రూ.6,400 కోట్లు అప్పు ఉంది, పదేళ్లమీ పాలనకు వచ్చే సరికి అది రూ.66

వేల కోట్లు అయింది. ఎందుకు రూ.6,400 కోట్ల నుండి రూ.66 వేల కోట్లు ఎందుకు పెంచారని అడిగాము. వారసత్వంగా వచ్చిన అప్పు గురించి కూడా చాలా సందర్భాల్లో మేం చెప్పాం. అప్పుడు అప్పు ఎంతుంది, మీరొచ్చిన తరువాత ఎంత చేసింది అన్నీ కాలిక్యులేట్ చేసే, ఆ లక్షల కోట్ల అప్పు ఎంత ఉందో చెప్పాం. దాన్ని వదిలేసి, పాతది ఇంతుంది, మీరొచ్చిన తరువాత ఇంతుంది, అని చాలా కన్వీనియంట్‌గా సభను తప్పుదోవ పట్టించడం కోసం చాలా సిస్టమేటిగ్గా, కన్వీనియంట్‌గా he is trying to misguide the House once again.

4.00 సా. నేను హరీష్‌రావు గారికి చెబుతున్నాను. మీరు గ్యారెంటీలకు సంబంధించి ఇందాక ఒప్పుకున్నారు. ఆర్‌బిఐలో మేము ఇచ్చిన దానినే వారు చూపించారు. సరే మీ లెక్క ప్రకారం ప్రభుత్వం కట్టాలి కాబట్టి కరెక్టే అని ఒప్పుకున్నారు. సంతోషం. అట్లనే ఇవి కూడా మీరు ఒప్పుకోవాలి. ఇవి కూడా ఆన్ రికార్డ్ ఉన్నవే. మేము ఆకాశం నుండి తీసుకొని ఇచ్చినవి కావు అధ్యక్షా. ఎఫ్‌ఆర్‌బీఎం లోన్ రూ. 3,89,673 కోట్లు అని చెప్పాము. దట్ ఇన్‌క్లూడ్స్ మార్చి 2024 లోపు అప్పులు వస్తాయి, ఆ సమాచారం కూడా ఇస్తాము. ఒక్క రూపాయి కూడా మీలాగా మేము దాయము, దయచేసి సత్యదూరమైన సమాచారాన్ని సభకు ఇవ్వండి.

శ్రీ టి. హరీష్‌రావు:- స్పీకర్ సార్, ఇప్పుడు రెండు అంశాలు అయితే క్లియర్ కదా అధ్యక్షా. వారసత్వంగా రూ.72వేల కోట్ల అప్పు గత కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అప్పు మాకు వారసత్వంగా వచ్చిన దానిని బిఆర్‌ఎస్ ఖాతాలో ఏ విధంగా వేస్తారు? రూ.11,609 కోట్లు కార్పొరేషన్లకు గ్యారెంటీల రూపంలో వారసత్వంగా వచ్చిన అప్పు అది బిఆర్‌ఎస్ ఖాతాలో ఏ విధంగా వేస్తారు? రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వలేదు, రాష్ట్రప్రభుత్వం కట్టనవసరం లేనటువంటి అప్పు రూ.1,54,876 కోట్లు ఉంది. వీటన్నింటిని తీసివేస్తే కరోనా సమయంలోప్రత్యేక పరిస్థితుల్లో తీసుకున్న అప్పు ఉదయ్ అప్పుల బాధ్యత గ్రాంట్ల రూపంలో కేంద్రం అప్పు రూపంలో ఇవ్వడం అన్ని కలిపితే కూడా రూ. 4 లక్షల 17 వేల కోట్లు మాత్రమే. అచ్చంగా బిఆర్‌ఎస్ పది సంవత్సరాల పాలనలో ఈ రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి చెల్లించవలసిన అప్పు కేవలం రూ. 4 లక్షల 17 వేల కోట్లు మాత్రమే. అంటే ఈ రూ. 4 లక్షల 17 వేల కోట్ల అప్పులో కాంగ్రెస్ పార్టీ నాయకులు పదే పదే బయటికి వెళ్లి ఏం చెప్పారు అధ్యక్షా? బిఆర్‌ఎస్ రూ. 7 లక్షల కోట్లు అప్పు చేసింది , 7 లక్షల కోట్లు అప్పు చేసిందని గోరంతలు, కొండతలు చేసి గోబెల్స్ ప్రచారం చేయడాన్ని నేను తప్పు పడుతున్నాను. అసెంబ్లీలో మొన్న మేము ఇచ్చిన సమాధానం గానీ, ఈరోజు మీరు ఇచ్చిన పేపర్ ప్రకారంగా నేను చాలా స్పష్టంగా మీ అప్పు రూ.1,27,708 కోట్లు, ఈవేళ ఒక్క సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అప్పు రూ.1,27,708 కోట్లు, పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో చేసిన అప్పు రూ. 4 లక్షల 17 వేల కోట్లు. అంటే రూ. 4 లక్షల 17 వేల కోట్లు పది సంవత్సరాలలో చేసిన అప్పు. ఒక్క సంవత్సరం రూ.1,27,708కోట్లు. ఇప్పుడు ఎవరు ఎక్కువ అప్పులు చేస్తున్నారు. పది సంవత్సరాలలో మేము నాలుగు పదిహేడులు చేసే, ఐదు సంవత్సరాలలో మీరు రూ. 7 లక్షల కోట్లు చేస్తున్నారనడానికి ఇంతకన్నా సాక్షం ఏం కావాలని నేను అడుగుతున్నాను.

శ్రీ భట్టి విక్రమార్క మల్లు:- I am sorry Sir, పదే పదే లేచి వారిని కరెక్ట్ చేయడానికి నాకే ఇబ్బందిగా ఉంది అధ్యక్షా. I am really feeling sorry for it. ఇంత blatant గా సభను తప్పు దారి పట్టించడం కరెక్ట్ కాదు. మేము లక్ష కోట్లు అప్పు చేశారు, అప్పు చేశారంటున్నారు. అసలు కట్టిందే రూ.1 లక్ష18 వేల కోట్లు అని నేను లెక్క చెప్పాను. రూ.1,18,364 కోట్ల ఈ సంవత్సర కాలంలో మేము చేసిన అప్పులకు సంబంధించి మేము బ్యాంకులకు, వారికి, వీరికి, అందరికీ అప్పు, అసలు వడ్డీ అన్ని కలిపి రూ.1,18,364 కోట్ల రూపాయలు అని అన్ని సార్లు చెబితే అది వదిలేసి ఇంక మీరు లక్ష కోట్లు అప్పు చేశారు, లక్ష కోట్లు అప్పు చేశారు , ఏంది, కట్టిన దాని గురించి చెప్తున్నాను మీకు. కట్టిన దానిని మీరు చూడరా? మీలాగా అప్పు చేసి అడ్డగోలుగా ఖర్చు పెట్టలేదు. మీరు చేసిన అప్పులు కట్టడం కోసం కొద్దిగా అప్పు చేశాము, దానితోబాటు రాష్ట్రంలో వచ్చిన ఆదాయాలను రెండింటిని కలిపి మొత్తం రూ.1,18వేల కోట్లను కట్టాము.

మీరు ఏం చేశారు అంటున్నాను. మీరు ఏం చేశారు? అప్పులు, అప్పులు, అప్పులు చేసి చివరికి రాష్ట్రం బ్రతకలేకుండా చేసే పరిస్థితి తీసుకొని వస్తే వాటిని గాడిన పెట్టి బాగు చేసి ముందుకు తీసుకొని పోతున్నాము. మీరు హర్షించవలసినది పోయి, మీ టైమ్‌లో ఎప్పుడైనా పది సంవత్సరాలు పరిపాలన చేశారు కదా, పది సంవత్సరాలలో ఎప్పుడైనా రూ. 1,18,364 కోట్లను ఎప్పుడైనా అప్పు కట్టారా? మీ జీవితంలో. అరే మీరు మొత్తం తెచ్చుకోవడం, తినడం, తెచ్చుకోవడం, తినడం. ఎట్లా? నేను అడుగుతున్నాను పది సంవత్సరాలలో ఎప్పుడన్నా సరే గత ప్రభుత్వ వారసత్వంగా వచ్చినది కొన్ని కోట్ల రూపాయలైనా సరే, ఆ రకంగానైనా మీరు చేసిన ఏడు లక్షల కోట్ల రూపాయలలో కట్టారా అప్పు? ఏడు లక్షల కోట్ల రూపాయలలో కట్టారా అప్పు? మేము కట్టాము, రూ.1,18కోట్లు అప్పు కట్టాము. రూ. 1,18,364 కోట్ల అప్పును కడుతూ, ఇంకా రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులో రూ. 12 వేల కోట్లు తీరుస్తూ, ఇంకా ఇవి కాకుండా మీరు పెండింగ్ పెట్టిన డిస్కమ్‌లు రూ. 29,629 కోట్ల పెండింగ్ బిల్లులు మీరు పెట్టి పోయారు. అదే విధంగా జెన్కోకు, సింగరేణికి కట్టవలసిన డబ్బులు రూ. 36 వేల కోట్లు పెండింగ్ పెట్టారు. ఇన్ని కోట్లు అప్పు పెట్టి పోయి ఏం చేయలేదు, ఏం చేయలేదని లెక్కలు చెబుతుంటే కడుపు తరుక్కుపోతుంది అధ్యక్షా. ఎన్ని సార్లు మీరు ఇట్లా సభను తప్పు దోవ పట్టిస్తారు. నేను పదే, పదే, దేనికి, దేనికి, కట్టానో కూడా చెప్పాను. కావాలంటే మళ్లీ చెబుతాను. రికార్డులలోకి, రిజిష్టర్‌లోకి ప్రాపర్‌గా వెళుతుందని చెప్పి చెప్పి తప్పుడు సమాచారం ప్రజలకు ఇస్తున్నారు. లక్ష కోట్లు అప్పు చేశారని. నేను ప్రతి సందర్భంలో ఎఫ్ఆర్‌బియం కోసం కట్టిన రూ. 43,317 కోట్లు, గవర్నమెంట్ గ్యారెంటీల క్రింద ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బ్యాంకులకు, వాటికి కట్టినవి రూ.20,479 కోట్లు, మొత్తం 63,795 కోట్లు , అదే విధంగా గవర్నమెంట్ గ్యారెంటీ లోన్స్ పేరు మీద ఈ ప్రభుత్వం రూ. 41,118 కోట్లు, Non-guaranteed loans which are paid by the Corporation రూ. 13,457 కోట్లు, మొత్తంగా రూ.1,18,364 కోట్ల అప్పును మేము కట్టాము, కట్టాము, కట్టాము అని లెక్కలతో సహా చెప్పి కంప్యూటర్‌లో కూడా ఉందని చెబుతుంటే మళ్లీ పదే, పదే రూ. లక్ష కోట్లు అప్పు చేశారు అని, మీరు తిన్నారు, తగలేశారంటే ఏడ అధ్యక్షా. ఇంతకన్నా ఇంక ఏం చెబుతాము. మీలాగ ఇందాక కూడా అట్లే అబద్ధం చెప్పారు. ఏదో ఆ భూములను బదలాయించి ఏదో చేశారని చెప్పారు. మీలాగ వాళ్లవి, వీళ్లవి భూములు గుంజుకోలేదు అధ్యక్షా. ఈ రాష్ట్రప్రభుత్వానికి చెందిన భూమిని ఎవడో కోర్టులో వేసి గుంజుకోని పోతుంటే మావి మావి అంటుంటే, మా ముఖ్యమంత్రి, కేబినెట్ అంతా కూర్చొని, ఇంచు కూడా పోవడానికి వీలు లేదని కోర్టులో కొట్లాడి భూములను తీసుకొచ్చి, ఆ భూములను అమ్మకుండా ఇండస్ట్రియల్ కార్పొరేషన్‌కు ఇచ్చి ఈ రాష్ట్రఆదాయం మొత్తం రాష్ట్ర ప్రజలకే దక్కాలని ఏమీ అమ్మకుండా జాగ్రత్తలు చేసి పెడితే ఎవరో అన్యాక్రాంతం అవుతున్న భూములను తీసుకొచ్చారు. తీసుకొచ్చిన భూములను అమ్మకుండా మళ్లీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్‌కే ఇచ్చారు. ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ద్వారా మళ్లీ పరిశ్రమల కోసం ప్రయత్నం చేస్తుంటే, ఇంత చేసి పోగు చేసి రాష్ట్రప్రభుత్వం కోసం మేము ఖర్చు పెడుతుంటే, మీలాగా అవుటర్ రింగ్ రోడ్ అమ్ముకోలేదు. లేకపోతే అక్కడ మేము కోకాపేట భూములు అమ్ముకున్నట్లు మీరెందుకు అమ్ముకోలేదంటే.. భ్రమలు ఊహించుకొని, ఊహించుకొని మీరు అమ్మారు, అమ్మారు అంటే ఎట్లా అధ్యక్షా? ఇది కరెక్ట్ కాదు. మీరు ఈ విధంగా డైవర్ట్ చేయడం కరెక్ట్ కాదు. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ టి. హరీష్ రావు:- Thank you very much Bhatti Anna. రూ.1 లక్ష 27 కోట్లు ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ అప్పు చేసింది, చేసింది, చేసింది, చేసింది అని భట్టీగారు పదే, పదే ఒప్పుకున్నందుకు అభినందనలు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మేము చేసింది నాలుగు లక్షల పదిహేడు వేల కోట్లయితే అయితే 5 సంవత్సరాలలోనే మమ్మల్ని మించి రూ. 7 లక్షల కోట్లు అప్పు చేయబోతున్నారని ఈ సభ ద్వారా బిఆర్ఎస్ పార్టీ రుజువు చేసింది. అయితే భట్టీ గారు మీరు ఏం చేశారు, ఏం చేశారు, ఏం చేశారు అని అడిగారు. ఏం చేశానో చెప్తాను వినండి ఇక. ఏం చేశాము అధ్యక్షా. ఈ రాష్ట్రరైతాంగానికి కేసీఆర్ గారి హయాంలో రూ. 4,08,902

కోట్లను ఇచ్చింది ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం. రైతు బంధుకు రూ. 73,162 కోట్లను ఇచ్చింది. రైతు బీమా క్రింద రూ. 5, 465 కోట్లను ఇచ్చాము.

4.10 సా. రైతు బంధు క్రింద రూ.73 వేల 162 కోట్లు, రైతు బీమా క్రింద రూ.5,465 కోట్లు, లోన్ వేవర్ క్రింద రూ.28 వేల కోట్లు, పవర్ సబ్సిడీ క్రింద రూ.65 వేల కోట్లు, ఇరిగేషన్ రంగంలో రూ. 2 లక్షల 37 వేల కోట్లు ఖర్చు పెట్టాము. ఈ రాష్ట్ర రైతాంగం మేలు కోసం రూ. 4 లక్షల 8 వేల కోట్లు ఈ రాష్ట్ర రైతుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టింది. దాని ఫలితమే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో అద్భుతంగా మేలు జరిగింది. ఎట్ల జరిగింది? బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో ఆనాడు ప్రభుత్వం చేపట్టిన నాడు 68 లక్షల టన్నుల ఉత్పత్తి ఉంటే, కోటి అర్వై ఎనిమిది లక్షల టన్నులకు వరి ఉత్పత్తి పెరిగిందంటే, మా ప్రభుత్వం రైతులకు చేసిన మేలు వల్ల జరిగిందని తెలుపుతున్నాను. సాగు విస్తీర్ణం కోటి ముప్పై ఒక్క లక్షల ఎకరాల నుండి రెండు కోట్ల 22 లక్షల ఎకరాలకు 68 శాతం పెరుగుదలతో సాగు విస్తీర్ణం మేము పెంచి చూపించాము.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మైకు లేకుండా):- ఓఆర్ఆర్ గురించి చెప్పవా?

శ్రీ టి. హరీష్ రావు:- మీకు ఇష్టం లేకపోతే ఓఆర్ఆర్ టెండర్ రద్దు చేయండి. We appreciate. టెండర్ క్యాన్సిల్ చేయండి.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి– పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి, సాధారణ పరిపాలన, శాంతి భద్రతలు మరియు ఇతర కేటాయించబడని శాఖలు):- అధ్యక్షా, చాలా రోజుల నుంచి ఓఆర్ఆర్ మీద చర్చ జరుగుతోంది. ఎన్నికల కంటే ముందు హడావుడిగా, సరైన విధివిధానాలు అవలంబించకుండా, టెండర్ ప్రాసెస్‌ను డీవియేట్ చేసి కొంత మంది వ్యక్తులకు అయాచిత లబ్ధి చేకూర్చడానికి ఓఆర్ఆర్‌ని అప్పజెప్పారని సమాజమంతా, తెలంగాణ రాష్ట్రమంతా దీని మీద తీవ్రమైన చర్చ జరిగింది. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి చెందిన డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుతోబాటు ఓఆర్ఆర్ కోసం జైకా నుంచి నిధులు తీసుకొచ్చి ఒక అద్భుతమైన మణిహారాన్ని తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాదు నగరాన్ని అంతర్జాతీయ నగరంగా, విశ్వ నగరంగా రాణించడానికి ఈ రెండు ప్రధానమైన కారణాలు. అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ఔటర్‌రింగ్ రోడ్డు, ఐటి కంపెనీలు, ఫార్మా కంపెనీలు ఈ తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 60,65 శాతం మన బడ్జెట్‌లో వస్తుందంటే, ఆనాడు కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాల వల్ల ఈ రోజు ఈ రాష్ట్ర ఆదాయం అత్యధికంగా పెరిగింది. ఇంతేకాకుండా ఈ నగరం ప్రజల యొక్క అవసరాలు, దాహార్తి తీర్చాలని ఆనాడు పీజేఆర్ గారు పదే పదే చేసిన నేపథ్యంలో కృష్ణా నది జలాలను ఫేజ్ 1, ఫేజ్ 2, ఫేజ్ 3 కావచ్చు. గోదావరి నది జలాలను హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికి, కృష్ణా, గోదావరి నది జలాలను తరలించి ఇక్కడికి వచ్చి నివసించే లక్షలాది మంది ప్రజల యొక్క అవసరాలను, త్రాగు నీటి సమస్యను కాంగ్రెస్ పార్టీ తీర్చడం జరిగింది. ఇంతేకాకుండా ప్రపంచ నగరంతో పోటీ పడాలంటే, ఈ దేశంలోనే అద్భుతమైన నగరంగా హైదరాబాద్ నగరం రాణించాలంటే, మెట్రో రైలు ఉండాలి. మెట్రో అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండాలని ఆనాడు పీపీపీలో ఈ నగరానికి మెట్రో రైలును తీసుకొచ్చి ఈ నగరాన్ని ప్రపంచ చిత్రపటంలో కాంగ్రెస్ పార్టీకి పెట్టింది. అంటే ఈ రోజు ఈ నగరం అంతర్జాతీయ నగరంగా రాణించడానికి కారణం కృష్ణా, గోదావరి నది జలాలు, ఓఆర్ఆర్, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, మెట్రో రైలు, ఐటీ కంపెనీలు, ఫార్మా కంపెనీలు, శాంతి భద్రతలను కాపాడడం, మత సామరస్యాన్ని పెంపొందించడం ఇలాంటి ఎన్నో విధానపరమైన కఠినమైన నిర్ణయాలు రోజుకు 24 గంటలు నిరంతరం విద్యుత్తు ఒక్క నిమిషం కూడా పరిశ్రమలు విద్యుత్తు కోతలు ఉండకూడదని నూటికి నూరు శాతం రోజుకు 24 గంటలు, సంవత్సరానికి 365 రోజులు విద్యుత్తు సరఫరాను నిరంతరంగా అందించినప్పుడే, ఈ నగరానికి ప్రపంచ స్థాయి పెట్టుబడులు, పరిశ్రమలు వస్తే, ఈ నగరం అభివృద్ధి చెందుతుంది ఇక్కడ చదువుకుంటున్న యువతీ యువకులు డాక్టర్లుగా, లాయర్లుగా, ముఖ్యంగా ఇంజనీర్లుగా, రాణించాలని ఆనాడు ఎన్నో కాలేజీలతోపాటు ఆనాటి ప్రభుత్వం తెచ్చిన ఐఎస్‌బి,

ఐఐఐటి, ఐఐటి.. ఇటువంటి అంతర్జాతీయ విద్యా సంస్థలను తీసుకొచ్చి ఆ సంస్థలను పెంపొందించి, ఒక క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని క్రీడా స్టేడియంలను కట్టడమే కాకుండా అంతర్జాతీయ స్థాయి క్రీడలను నిర్వహించడం హైదరాబాద్ నగరంలో ఆనాటి ప్రభుత్వాలు తీసుకురావడమంటే, హైదరాబాద్ నగరం రాణించింది. అందుకే ఈ రోజు మనం రూ.2లక్షల పైచిలుకు బడ్జెట్‌కు చేరినమంటే, ప్రధానమైన ఆదాయం ఇదేనని తెలుపుతున్నాను. వీటితోపాటు తెలంగాణ రాష్ట్రం ఎడారిగా మారిపోతుంది, ఈ రాష్ట్రంలో సాగునీటిని మొత్తం ప్రతి ఎకరాకు అందించాలనే లక్ష్యంతో జలయజ్ఞంలో భాగంగా కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, జూరాల పునరుద్ధరణ, ఆర్డీఎస్ ప్రాజెక్టులు, శ్రీరాం సాగర్, శ్రీపాద ఎల్లంపల్లి, ప్రాణహిత చేవెళ్ళ, తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టులు నిర్మించడం ద్వారా రూ.38 వేల కోట్లు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని, చేవెళ్ళ, ఆదిలాబాద్ తుమ్మిడిహట్టిలో మొదలు పెట్టిన గోదావరి జలాలను చేవేళ్ళ వరకు వికారాబాద్ తాండూరు మా నియోజకవర్గం, మీ నియోజకవర్గం వికారాబాద్ వరకు తరలించాలని చేవెళ్ళ దగ్గర దాదాపు వేల కోట్ల రూపాయలు ఖర్చు ప్రాజెక్టు చేపట్టారు. ఆనాడు మనతోపాటు ధర్నాలో పాల్గొన్నవాళ్ళు దురదృష్టవశాత్తు అటు పోయినా, చేవెళ్ళ, వికారాబాద్ ప్రాంతానికి తాండూరుకు, కొడంగల్‌కు నీళ్ళు తేవాలనే ఆలోచన కూడా చేయలేదు. ఈ నేపథ్యంలో అద్భుతమైన నగరంగా తీర్చిదిద్ది ఓఆర్ఆర్‌ను మనం అప్పు తెచ్చి మొత్తం హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసిఎల్) నేతృత్వంలో ఈ అద్భుతమైన ఆస్తిని, వేల లక్షల కోట్ల రూపాయల విలువైన ఆస్తిని రూ.6,500 కోట్లు అప్పు తీసుకొచ్చి నిర్మించి, అప్పు పూర్తి చేసి డెట్ ఫ్రీ చేశాము. డెట్‌ఫ్రీ చేసిన ఓఆర్ఆర్‌ని అప్పనంగా, (ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.) ఆయాచితంగా అమ్ముకొని ఎన్నికల ముందు హడావిడిగా వారికిక్లియర్‌గా తెలుసు. ప్రజలు తిరస్కరించారు. ప్రజలు ఓడించబోతున్నారు, ప్రజలు బొంద పెట్టబోతున్నారని తెలిసి ఉన్నదల్లా తెగనమ్ముకొని దేశం విడిచి పారిపోవాలన్న ఆలోచనతో ఓఆర్ఆర్‌ని అమ్ముకున్నారు. అయితే, ఈ రోజు మాజీ ఆర్థిక శాఖామంత్రి వారు ఆర్థిక శాఖామంత్రిగా ఉన్నప్పుడే అమ్మారు. ఓఆర్ఆర్ అమ్మకం మీద మీరు విచారణ వేయండని ఈ రోజు వారే డిమాండ్ చేస్తున్నారు. వారు మనస్ఫూర్తిగా విచారణ ఏదైతే అడిగారో, వెనకాల వారు సభకు వచ్చినా రాకున్నా వారు కూడా మద్దతు పలికినందుకు, వారిద్దరి కోరిక మేరకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమును ఏర్పాటు చేసి, ప్రధాన ప్రతిపక్షం కోరిక మేరకు ఓఆర్ఆర్ టెండర్‌కి సంబంధించి ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టిన విధానం మీద, ఈ సభ ద్వారా సభ్యులందరి ఆమోదంతో విచారణకు నేను ఆదేశిస్తున్నాను. తమరిని ఈ విచారణకు అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. హరీశ్‌రావు గారి కోరికమేరకు ఓఆర్ఆర్ టెండరు మీద పూర్తి స్థాయిలో విచారణకు ఆదేశిస్తున్నాను. విధివిధానాలు మంత్రివర్గంలో చర్చించి, మంత్రివర్గ సహచరుల సూచన మేరకు, మంత్రివర్గ తీర్మానం మేరకు ఓఆర్ఆర్ టెండరు మీద విచారణకు ఆదేశిస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, రికార్డు వెరిఫై చేసి చూడండి. ఇందాక నేను మాట్లాడుతూ, ప్రభుత్వానికి ఇష్టం లేకపోతే ఓఆర్ఆర్ టెండరును రద్దు చేయండి అన్నాను కానీ, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, ఓఆర్ఆర్ టెండరు మీద విచారణ చేద్దామని అన్నారు. ఈ విచారణకు మేము సిద్ధంగా ఉన్నాం.

4.20 సా. కానీ నేను ఈ సందర్భంగా కోరేది ఏంటంటే విచారణ చేసి రద్దు చేస్తామన్నారు. రద్దు చేసి ఆ విచారణకు ఆదేశించండి. ఆ టెండర్లు రద్దు చేసి విచారణకు ఆదేశించాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఇకపోతే అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయండి హరీష్ రావు గారు. మీరు 40 నిమిషాలు మాట్లాడారు.

(బీఆర్ఎస్ సభ్యులు తమకు ఎక్కువ సమయం ఇవ్వాలని కోరారు)

శ్రీ టి.హరీష్ రావు:- ఇప్పుడు ఎన్ని ఇంటరప్షన్స్ సార్? ముఖ్యమంత్రి గారు లేసిరి, భట్టి గారు మూడు సార్లు లేసిరి, పొంగులేటి గారు లేసిరి , రాజగోపాల రెడ్డి గారు లేసిరి ఇంత మంది డిస్టర్బ్ చేస్తే...,

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారు వాళ్ళు 20 నిమిషాలు డిస్టర్బ్ చేశారు, 40 నిమిషాలు మీరు మాట్లాడారు.

శ్రీ టి.హరీష్ రావు:- వాళ్ళకు సమాధానం ఇవ్వడానికే నా టైం అంతా పోయింది కదా సార్, ఇది ముఖ్యమైన సబ్జెక్ట్ సార్. అయితే అధ్యక్షా, గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ ఇప్పుడు ఏమంటారంటే వారేదో అప్పులు కట్టామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మేము సంపద పెంచాం, పేదలకు పంచాం. సంపద పెంచడమే కాదు, పేదలకు పంచాం.

అదే విధంగా మేము కూడా అప్పులు కట్టాము. మీరు వారసత్వంగా ఇచ్చిన అప్పులు మేము తిరిగి కట్టాము. మా ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులు కూడా తిరిగి కట్టాము. మా పది సంవత్సరాల పాలనలో దాదాపు 3లక్షల కోట్ల రూపాయల అప్పులు మిత్తీలు బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి చెల్లించింది. మేము అప్పులు కడుతున్నామని మీలాగా ఆరు గ్యారంటీలు ఎగగొట్టడమో, 13 హామీలు, 400 హామీలు, బీఆర్ఎస్ పేరు చెప్పి తప్పించుకునే ప్రయత్నం మీలాగా చేయలేదు. ఆనాడు మేము కాంగ్రెస్ పేరు చెప్పి తప్పించుకోలేదు. కాని, మీరు బీఆర్ఎస్ పేరు చెప్పి, అప్పుల పేరు చెప్పి 6 గ్యారంటీలను ఎగ్గొట్టాలని ఆరు గ్యారంటీలు వాయిదా వేసే ప్రయత్నం చేస్తున్నారు. గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు బాండ్ పేపర్ మీద సంతకం పెట్టిచ్చారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ముఖ్యమంత్రి గారి సంతకం, బాండ్ పేపర్ మీద భట్టి గారి సంతకం పెట్టి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది. మహాలక్ష్మి రూ.2,500 ఏమైంది. అవ్వా, తాతల రూ.4 వేల పింఛన్ ఏమైంది? రైతు భరోసా రూ.15 వేలు ఏమైంది? విద్యార్థి భరోసా కార్డు రూ.5 లక్షలు ఎక్కడికిపోయింది? వంద రోజులు కాదు, 365 రోజులైనా మీ గ్యారంటీల అమలు కాక, ప్రజల్లో వెళ్ళలేక రోజు రోజుకి మీ గ్రాఫ్ పడిపోతున్న పరిస్థితి ఉంది. మేము అప్పుడు పదేళ్ళ కాలంలో దాదాపు రూ.3 లక్షల కోట్ల అప్పులు తిరిగి చెల్లిస్తూనే, మేము ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా, రూ.73 వేల కోట్లు రైతు బంధు ఇచ్చాము. దాదాపు రూ.6 వేల కోట్లు రైతు బీమా ఇచ్చాము. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా రూ.11 వేల కోట్లు కళ్యాణ లక్ష్మీ పథకం కింద ఇచ్చాము. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం కలుపుతామని మీరు అన్నారు. మీ ప్రభుత్వం అధికారంలోకి ఏడాది పూర్తైనా అరతులం బంగారం కలిపే పరిస్థితి లేదు. భట్టి గారు ఆర్‌బీఐలోకి పోదాము. వైట్ పేపర్‌లో బీఆర్ఎస్ అప్పులు రూ.4 లక్షల 17 వేలు కాంగ్రెస్ అప్పులు ఏడాదిలో లక్షా 27 వేల రూపాయలు. This is clear.

Now I will come to the RBI. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అనేది దేశంలో అత్యున్నతమైన సంస్థ. ఆర్‌బీఐ చెప్తున్న అనేక విషయాల్లో రికార్డులు కూడా ఉన్నాయి. గౌరవనీయులు ఇక్కడ బుక్ కూడా ఉంది కావాలంటే, పేజ్‌వైజ్ కూడా నేను వారికి పంపిస్తాను పేజ్ నంబర్ కూడా చెప్తాను. ఆర్‌బీఐ రిపోర్టు బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలోని కొన్ని విషయాలు చెప్పింది. 2013-14లో ప్రతి వెయ్యికి 65 మంది నిరుద్యోగ రేటు ఉంటే, మేము దిగిపోయేనాటికి 35 మందికి తగ్గించాము. అర్బన్ ఏరియాల్లో అన్‌ఎంప్లాయిమెంట్ రేటు ప్రతి వెయ్యికి 94 ఉంటే, మేము దిగిపోయేనాటికి 73కి తగ్గించాము. మేము అధికారంలో వచ్చిన నాడు 13.18 శాతం పావర్టీ ఇండెక్స్ ఉంటే మేము దిగిపోయేనాటికి 5.88 శాతంగా ఉంది. అదే విధంగా పర్‌క్యాపిటా ఇన్‌కమ్ రూ.లక్ష 24 వేల నుండి రూ.3 లక్షల 56 వేల 564కు పెంచాము. జీఎస్‌డిపిని రూ. 4లక్షల కోట్ల 8వేల నుండి 15 లక్షల కోట్లకు పెంచాము. అగ్రికల్చర్ జీవీఏని రూ.45.9 వేల కోట్ల నుండి లక్షా రెండు వేల కోట్లకు పెంచాము. మ్యానుఫాక్చరింగ్ జీవీఏని రూ.57 వేల కోట్ల నుండి రూ. లక్షా 23 వేల కోట్లకు పెంచాము. ఇండస్ట్రీ జీవీఏని రూ.లక్షా 2 వేల నుండి రూ.2 లక్షల 45 వేల కోట్లకు పెంచాము. గ్రాస్ ఓన్డ్ ఏరియా ఇన్ 1000 హెక్టార్స్ .. 6,228 నుండి 9,278 కి పెంచాము. నెట్ ఇరిగేటెడ్ ఏరియా ఇన్ థౌజండ్ హెక్టార్స్..2,289 నుండి 3,866 థౌజండ్ హెక్టార్స్‌కు పెంచాము. థౌజండ్ టన్స్ రైస్ ప్రొడక్షన్‌ని 5,755 ఉంటే మూడింతలకు పైగా అంటే రూ.16,874 కోట్లకు పెంచాము. థౌజండ్ టన్స్ ఫుడ్ గ్రేన్ ప్రొడక్షన్‌ని 9,142 నుండి 20,276 థౌజండ్ టన్స్‌కు పెంచాము. క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌ని 90 లక్షల 71 వేల కోట్ల నుండి కోటి 87 లక్షల 82 వేల కోట్లకు పెంచాము. ఓన్ ట్యాక్స్ రెవెన్యూని 29 వేల నుండి లక్ష 31 కోట్లకు పెంచాము. పర్‌క్యాపిటా అవైలబులిటీ

ఆఫ్ పవర్‌ని 1,151 కిలోవాట్ అవర్ నుండి 2,398 కిలోవాట్ అవర్‌కు పెంచాము. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్..., ఇంకాచాలా ఉన్నాయి సార్.

మిస్టర్ స్పీకర్:- బెల్..

(బీఆర్ఎస్ సభ్యులు కొంత సమయం ఇవ్వాలని కోరారు.)

శ్రీ టి. హరీష్ రావు:- 4 లక్షల 17 వేల కోట్లు అప్పు తెచ్చి ఏం చేశారని అంటే, ఏం చేశామో చెప్పాలి కదా. పెరిగిన ఆదాయం చెప్పాలి. ఇంకా ఎన్నో విషయాలు చెప్పాలి. ఇందాక భట్టి అన్న మాట్లాడుతూ, ఉచిత కరెంట్‌ను మేమే ఇచ్చామన్నారు. ఇదే సీట్‌లో జానారెడ్డి గారు ఏల్‌ఓపిగా కూర్చున్నప్పుడు కేసీఆర్ గారూ అక్కడి నుండి లేచి ఒక్క ఏడాది లోపల 24 గంటలు కరెంట్ ఇస్తా రైతులకు ఇస్తానంటే, ఆ నాడు జానా రెడ్డి గారు ఏమన్నారు అరే ! అట్ల ఎట్లా అవుతుంది, 24 గంటలపాటు ఎట్లా ఇస్తారన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం 7 గంటల కరెంట్ ఇచ్చింది. పొద్దున దాకా మూడు గంటలు, దొంగ రాత్రి 4 గంటలు కరెంట్ ఇచ్చింది. ఉత్తుత్తి కరెంట్ కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు. ఈరోజు బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటలపాటు కరెంట్ ఇచ్చింది. అధ్యక్షా ఈరోజు బాధ కలిగేది ఎంటంటే, రేవంత్ రెడ్డి గారు గాని, ఈ ప్రభుత్వం గానీ ఏం చేస్తుంది, మేము ఏదైనా ప్రశ్నిస్తే, దబాయించడం ఎంక్వైరీ పేరు మీద అక్రమ కేసులు పెట్టడం ఇదే కదా మీరు చేసేది. ఈ రోజు మా కేటీఆర్ గారి మీద అన్యాయంగా..., రాష్ట్రం కోసం ఆయన పని చేస్తే రాష్ట్ర ఇమేజ్ పెంచే ప్రయత్నం చేస్తే కేటీఆర్ గారి మీద కేసు పెడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- డీవియేట్ కావద్దండి, డీవియేట్ కావద్దు. బడ్జెట్ మీద చర్చ నడుస్తున్నది, కేటీఆర్ గారి మీద చర్చ నడుస్తున్నదా.

(బీఆర్ ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా, హరీష్ రావు గారు అప్పుడేమో అప్పులు చేశారు, ఇప్పుడెమో అబద్దాలు చెబుతారు. అప్పుడేమో బకాయిలు పెట్టారు, ఇప్పుడేమో బుకాయింపులు చేస్తారు. అప్పుడేమో బంగారు తెలంగాణ అన్నారు, ఇప్పుడెమో రోజుకో వేషం వేసుకొని బాధలు ఉన్నాయని అంటున్నారు. మీరిచ్చిన సమస్యలే కదా అవన్నీ. మీరే అన్నారు రైతులకు ఇన్ని చేశామన్నారు. రైతులకు 30వేల కోట్ల రుణమాఫీ చేయకుండా ఎందుకు ఆపారు. అవన్నీ అట్లానే ఉన్నాయి కదా. ఉచిత కరెంట్ ఇచ్చామన్నారు. 40వేల కోట్లకు పైగా విద్యుత్తు బకాయిలు ఉన్నాయి కదా. లాస్ట్‌కి మేము ఔటర్ రింగు రోడ్డు 30 సంవత్సరాలు తాకట్టే కాకుండా సంవత్సరం ముందు కూడా మధ్యంతర టెండర్లు వేసుకొని వచ్చిన ఆదాయం కూడా మీరే తీసుకున్నారు. కాబట్టి మీరు ఇప్పటికైనా భజనలు మానుకొని వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది. మీదేమో గొప్పగా ఉంటుంది, ఇతరులదేమో తప్పు ఉంటుంది. ఇది కరెక్ట్ కాదు అధ్యక్షా. గౌరవనీయులు హరీష్ రావు గారు ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ హరీష్ రావు గారు సబ్జెక్ట్ మాట్లాడండి. డీవియేట్ కాకుండా సబ్జెక్ట్ మాట్లాడండి.

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, ఇప్పుడు నేను సభలో వాస్తవాలు చెప్పే ప్రయత్నం చేస్తుంటే డీవియేషన్, డిస్ట్రాక్షన్, డైవర్షన్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు. ఇప్పుడు ఎంత మంది డైవర్షన్ చేశారనేది చూస్తున్నారు. ఇదే రేవంత్ రెడ్డి గారు లేచి మాట్లాడుతున్నారు అధ్యక్షా. ఆ రోజు తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు ఇదే జలయజ్ఞం ధనయజ్ఞం అని మాట్లాడిన రేవంత్ రెడ్డి గారు ఈ రోజు మాట మార్చి జలయజ్ఞం అని మాట్లాడబట్టే. అదే ఓఆర్ఆర్‌ను అష్ట వంకరలు ఉంది అన్న రేవంత్ రెడ్డి గారు విమర్శలు చేసి ఈ రోజు రేవంత్ రెడ్డిగారు ఓఆర్ఆర్ గురించో, జలయజ్ఞం గురించి మాట్లాడే హక్కు ఉంటుందా. నాడు తెలుగుదేశంలో ఉంటేనేమో ధనయజ్ఞం అంటివి, అష్టవంకర అంటివి ఈ రోజు మాట మార్చి మాట్లాడబట్టివి. అధ్యక్షా,

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- హరీష్ రావు గారు, సబ్జెక్ట్ అంతా కూడా ఇప్పుడు మనం పెట్టిన దాంట్లో గ్యారెంటీలకు సంబంధించి నేను చూపించింది తప్పు, నేను చెప్పేది రైట్ అని వారొక కాగితం తీసుకొని వచ్చి సభ బయట మాట్లాడండి. అదంతా వదిలేసి ఏదేదో మాట్లాడుతున్నారు

అధ్యక్షా. కాంగ్రెస్ ముఖ్యమంత్రి గారు వారు అప్పుడెప్పుడో మాట్లాడారు అంటే అది అసంబద్ధమైనది. సంబంధం లేని అంశాలు ఈ రకంగా అంటే మన దగ్గర విషయం లేనప్పుడు మిగతావన్నీ మాట్లాడుతాము అధ్యక్షా. సబ్జెక్ట్ మనం పెట్టింది దీని కోసం. ఆర్‌బిఐ రిపోర్టు ఒక నెల ఆగితే అది వస్తుంది. ఒక నెల ఆగితే దానిపైన యాక్చువల్స్ సిఏజీ వాళ్ళు ఇస్తారు. అది వచ్చినప్పుడు అప్పుడు మళ్ళీ మాట్లాడవచ్చు. దయచేసి సార్, enough of discussion మిగతా సభ్యులకు కూడా ఇవ్వండి అధ్యక్షా. రొటేషన్ మీద మిగతా పార్టీ వాళ్ళు కూడా ఉన్నారు. మళ్ళీ కౌన్సిల్‌లో కూడా మాట్లాడాలి. అందరికీ అవకాశమిచ్చి ముగించండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:– ఐదు నిమిషాల్లో ముగించండి. ప్లీజ్.

శ్రీ టి. హరీష్ రావు:– అధ్యక్షా, నేను సబ్జెక్ట్ మీదనే మాట్లాడుతున్నాను. ఇప్పటి దాకా ఏమి చెప్పే ప్రయత్నం చేశానంటే కాంగ్రెస్ ప్రభుత్వం వారసత్వంగా ఇచ్చిన 72వేల కోట్ల రూపాయలను మా ఖాతాలో కలిపారు. 11వేల కోట్ల రూపాయల కార్పోరేషన్ అప్పు మా ఖాతాలో కలిపారు. అదే విధంగా రాష్ట్రప్రభుత్వ ఖజానా మీద భారం వేయండి, రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వని అప్పులు మా ఖాతాలో 1లక్ష54వేల కోట్ల రూపాయలను కలిపారు. అన్ని తీసేస్తే బీఆర్ఎస్ హయంలో కరోనా సహా, ఉదయ్ సహా, గ్రాంట్ రూపంలో రావాల్సింది కేంద్ర ప్రభుత్వం బలవంతంగా దిద్దినవి అన్నీ కలిపితే కూడా బీఆర్ఎస్ హయంలో చేసిన అప్పు 4లక్షల 17వేల కోట్ల రూపాయలని మళ్ళీ, మళ్ళీ, మళ్ళీ మీ వైట్ పేపర్ ఆధారంగానే చెప్పాను.

4.30 సా. అదేవిధంగా నేను ఏం చెప్పానంటే మీరు ఏడాది కాలంలో లక్షా ఇరవై ఏడు వేల కోట్ల రూపాయల అప్పు చేశారని మీ కాగితాల ఆధారంగానే చెప్పాను. అదే విధంగా వాస్తవాలు మాట్లాడితే మా గొంతు నొక్కడానికి ఇవాళ ఈ –కార్ రేసింగ్ మీద ...... (మైక్ కట్ చేయడమైనది)

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- వారు గంటసేపు మాట్లాడారు.

శ్రీ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి (నిర్మల్):- అప్పుల మీద గౌరవ ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కగారు ప్రవేశపెట్టిన వైట్ పేపర్ మీద ..

మిస్టర్ స్పీకర్:- రెండు నిమిషాలు మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, మేము మిమ్మల్ని కలిసి కూడా మీకు లెటర్ ఇచ్చాము. మేము పారదర్శకంగా గౌరవనీయులు కేటీఆర్‌గారు ఈ రాష్ట్ర ఇమేజ్ పెంచడం కోసం ఈ కార్ రేసింగ్ కోసం నిర్ణయం తీసుకున్నారు. ఒకవేళ మీకు భయం లేకపోతే మీరు చేసేది నిజమైతే ఈ శాసనసభలో రేపు కానీ ఎల్లుండి కానీ చర్చ పెట్టాలి. చర్చ పెట్టి నిజం.....(మైక్ కట్ చేయడమైనది)

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు ఈ రాష్ట్రం గతంలో చేసిన అప్పుల విషయంలో కాని ఇప్పుడు చేసే అప్పుల విషయంలో కాని ఆర్థిక శాఖ మంత్రి/ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారు ఈరోజు వైట్ పేపర్ ప్రజెంట్ చేయడం జరిగింది. నేడు కాంగ్రెస్ సర్కార్ ఏడాది కాలంలో దాదాపు లక్షా ఇరవై ఏడు వేల కోట్ల రూపాయలు అప్పు చేసి, గత ప్రభుత్వం చేసిన అప్పుల మీద మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. దొంగే దొంగ అన్నట్లుగా ఇందాక మాట్లాడుతూ వారు అన్నారు. అది ఇక్కడ తీసుకోవచ్చో తీసుకోకూడదో తెలియదు కానీ ఒకరి వైపు వేలు చూపిస్తున్నప్పుడు మూడు వేళ్లు మీవైపు కూడా చూపిస్తున్న సంగతి ఒకసారి గుర్తు చేసుకోవాలి. గత ప్రభుత్వం చేసిన తప్పుల బాటలోనే మీరు కూడా నడుస్తున్నట్లు చాలా స్పష్టంగా ఏర్పడుతున్నది. మీరు కూడా అన్ని డీవియేషన్లు చేస్తూ లక్షా ఇరవై ఏడు వేల కోట్ల అప్పు ఏ రకంగా చేశారో మీరు ప్రజానికానికి చెప్పాల్సిన అవసరం ఉన్నది. ఒకవైపు ఎఫ్ఆర్‌బిఎమ్ చట్టం చాలా స్పష్టంగా చెబుతున్నది. జిఎస్‌డిపిని కూడా పదిహేను లక్షల కోట్లని చెబుతుంటే దాన్ని పదహారు లక్షలా యాభై వేల కోట్లుగా చూపిస్తున్నారు. పదహారు లక్షలా యాభై వేల కోట్లకు గాను కేంద్ర ప్రభుత్వం అనుమతించింది 3.5శాతం మాత్రమే మీరు లోన్ తీసుకోవచ్చు అంటే ఏ రకంగా

చూసినా అది యాభై ఏడు వేల కోట్ల రూపాయలకు మించి రాదు. మీరు యాభై ఏడు వేల కోట్ల అప్పును లక్షా ఇరవై ఏడు వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చామని చాలా స్పష్టంగా సభాముఖంగా చెబుతున్నారంటే మీరు ఎఫ్ఆర్బిఎమ్ చట్టాన్ని ఉల్లంఘించిన మాట వాస్తవం కాదా. అంతేకాకుండా దీంట్లో చాలా స్పష్టంగా చెబుతున్నారు. ఎఫ్ఆర్బిఎమ్ చట్టం పరిధిలోని లోన్ 57వేల కోట్ల రూపాయలట. నిన్న మొన్న తీసుకున్న మూడు, నాలుగు వేల కోట్లు కలుపుకుంటే యాభై ఏడు వేల కోట్లు దాటుతుంది. ఎఫ్ఆర్బిఎమ్ పరిధిలో లేని అప్పులు అది కార్పోరేషన్ ఎస్పివిలు ఇతరత్రా లాంగ్ గ్యారంటీల ద్వారా తీసుకున్న అప్పులన్నీ కలిపితే లక్షా 27 వేల కోట్లు అయ్యిందని ఆర్థిక మంత్రి ఒప్పుకుంటున్నారు. ఈ రకంగా ఎఫ్ఆర్బిఎమ్ చట్టాన్ని ఉల్లంఘించి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తుంది, మేము కూడా ఇష్టానుసారంగా అప్పులు తీసుకువస్తాము, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తామని.... ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు కావా అని నేను అడుగుతున్నాను.

బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రహ్మాండంగా తారుమారు చేసింది, బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగారు తారుమారు చేశారు, మేము ఎందుకు తారుమారు చేయకూడదన్న విధంగా మాట్లాడుతున్నారు. అసలు విషయం కాదు, మీరు చేసిన అప్పులు ఏరకంగా తీరుస్తారు, అప్పుల భారాన్ని ఏరకంగా తీరుస్తారో చెప్పకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసిందని పదే పదే చెబుతూ వారిపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకోసం అప్పులు చేస్తుంది, ఎందుకు ఈ రకంగా అప్పుల భారాన్ని పెంచుతున్నారో చెప్పాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో మొత్తం బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపుగా ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులను తీసుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు నాలుగు లక్షల కోట్లు అంటున్నారు, కాంగ్రెస్ నేతలు ఏడు లక్షలు అంటున్నారు... ఏరకంగా తారుమారు చేసినా లక్షల కోట్ల రూపాయలు మన రాష్ట్రంలో అప్పులు తీసుకున్నారు. ఒకవైపు ఇంత పెద్దఎత్తున అప్పులు పెరిగితే ప్రభుత్వం అప్పుల భారాన్ని తగ్గించాల్సింది పోయి లక్షల కోట్ల రూపాయల అప్పులు తీసుకొచ్చి బీఆర్ఎస్ బాటలో నడిచే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. 2004వ సంవత్సరం నుంచి 2014 వరకు కేంద్ర ప్రభుత్వం Since Narendra Modi Government came into power, the tax devolution has increased from 32% to 42% within the total sum of Rs.1.60 Lakh Crores been allocated to the State of Telangana. Wherein 2004 to 2014 కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేవలం 45 వేల కోట్లు మాత్రమే ఇచ్చింది. కానీ 2014 నుంచి 2023వ సంవత్సరం వరకు మన రాష్ట్రానికి లక్షా 60 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. అంతేకాకుండా అదనంగా కేంద్ర మంత్రుల ద్వారా 5 లక్షలా 21 వేల కోట్ల రూపాయలు, GST compensation 15,329 వేల కోట్లు రూపాయలు, ఎంపీ లాడ్స్ ద్వారా వెయ్యి కోట్ల రూపాయలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం 2,850 కోట్ల రూపాయలు మొత్తం కలిపితే 6 లక్షల 81 వేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం గడచిన తొమ్మిది సంవత్సరాలలో మన రాష్ట్రానికి ఇచ్చిన సంగతి నేను ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఈ రకంగా కేంద్ర నుంచి లక్షల కోట్ల రూపాయలు వచ్చిన తరువాత మన రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయల బడ్జెటు ప్రవేశ పెట్టిన తరువాత ఈ లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసి ఇంకా లక్షల కోట్లు అప్పులు తీసుకువచ్చి దేనికోసం ఖర్చు చేశారో మన ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.

ఈ రోజు లక్షా 27 వేల కోట్ల రూపాయల అప్పులు తెచ్చాము, దాంట్లో నుంచి 66 వేల కోట్ల రూపాయలు తిరిగి చెల్లించామని చెబుతున్నారు. కానీ రీ పేమెంటు చేసిన దాంట్లో వడ్డీ ఎక్కువ ఉన్నది. అసలు కేవలం దాంట్లో 17వేల కోట్ల రూపాయలు మాత్రమే ఉండగా మిగిలిందంతా వడ్డీ కిందకు పోతున్నది. మన అప్పుల భారం తగ్గడం లేదు. మళ్లీ కొత్తగా తెచ్చిన లక్షా ఇరవై వేల కోట్ల రూపాయల అప్పు కొత్తగా యాడ్

అయిందనే సంగతిని నేను గుర్తు చేస్తున్నాను. ఏదో గారడి చేసినట్లుగా హరీష్‌రావు గారు చేసిన తప్పులను ఈ ప్రభుత్వం కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నది. గత ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టి మాకు కూడా లైసెన్సు ఉంది, మేం కూడా గత పాలకులు చేసిన తప్పులను చేస్తామన్నట్లుగా ఒకవైపు భట్టి విక్రమార్క గారు మాట్లాడుతుంటే....... ఈ రాష్ట్రం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భేషజాలకు పోకుండా ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి దివాలా తీసే దిశగా నడిపించే ప్రయత్నం చేస్తున్నారు తప్ప, గత పాలకుల బాటలోనే వీళ్లు నడుస్తామనే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏం చేశామనేది ఆలోచన చేయకుండా చాలా తప్పిదాలు చేస్తున్నారని తెలియజేస్తున్నాను.

కాగ్ కూడా మొన్న ఈ రాష్ట్రప్రభుత్వం ఎక్కువగా అప్పులు చేస్తున్నదని రిపోర్టు ఇచ్చింది. కాగ్ అక్టోబర్‌లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈసారి బడ్జెట్‌లో అన్ని రకాల రాబడుల కింద 2లక్షల74వేల 57 కోట్ల రూపాయల అంచనా వేయగా కేవలం 45.92 శాతం మాత్రమే నిధులు సమకూరాయి. ఇందులో రెవెన్యూ రాబడులు 2లక్షల21వెయ్యి 242 కోట్ల రూపాయల అంచనా వేయగా కేవలం 90 వేల 844 కోట్ల రూపాయలు మాత్రమే. మూలధనం రాబడులు 52 వేల815 కోట్ల రూపాయలు అంచనా వేయగా 35 వేల 145 కోట్ల రూపాయలు మాత్రమే సమకూరాయి. ఈ రకంగా రాబడులు తగ్గాయి. కేవలం అప్పుల మీదనే ఈ రాష్ట్రం ఆధారపడినప్పుడు ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఇదే నెపంతో ఎదుటి వారి మీద దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏ రకంగా ముందుకెళుతున్నారనేది తెలియజేయాల్సిన అవసరమున్నది.

4.40 సా. ఎఫ్ఆర్‌బిఎం ప్రకారం రాష్ట్రప్రభుత్వం చేసినటువంటి అప్పులు రూ.52,000కోట్లు అయితే, ఈ నెలలో ఇంకా తీసుకొనే రూ.4,000కోట్లు కలిపితే దాదాపు యాభై ఐదు, యాభై ఆరు వేల కోట్లు అవుతుంది. ఎఫ్ఆర్‌బిఎం పరిధిలో రాకుండా దొడ్డిదారిలో తీసుకున్న అప్పుల గురించి ఇంత స్పష్టంగా మీరు సభా ముఖంగా మాకు తెలియజేసిన తరువాత ఇది ఎఫ్ఆర్‌బిఎం చట్టంలోకి రాకుండా ఏ రకంగా ఉంటుందో తెలియజేయాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వంలోని ఆర్థిక శాఖ నుండి ఒక సర్క్యులర్ వచ్చింది. ఏ లోనైనా సరే ఎఫ్ఆర్‌బిఎంలో పరిధిలో తీసుకున్నా, కార్పొరేషన్ ద్వారా తీసుకున్న because any loan repayable to the Government should come under FRBM Limit. అవన్నీ కాకుండా వీళ్లు కేవలం ప్రైవేట్ లోన్స్ అనో, నాన్ గ్యారంటీ లోన్స్ అనో, గ్యారంటీ లోన్స్ అనో, ఎఫ్ఆర్‌బిఎం పరిధిలోకి రాకుండా ప్రయత్నం చేసి లోన్స్ తీసుకువచ్చేసి ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. అది నిజంగా కూడా ప్రజాస్వామ్య విరుద్ధమని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, దాదాపు 400 ఎకరాల భూమిని ఈరోజు ప్రైవేట్ సంస్థలకి తాకట్టు పెట్టి దానిద్వారా రూ.20,000కోట్లు అప్పుగా తీసుకువచ్చే ప్రయత్నం ఈ ప్రభుత్వం ఏదైతే చేస్తున్నదో. ఎకరానికి రూ.75కోట్లు విలువ చేసే కోకాపేట, రాయదుర్గంలోని భూమిని వీళ్లు టిజిఐఐసికి ధారాదత్తం చేసి దానిని encash చేస్తరా, తాకట్టు పెడుతరా, తద్వారా మాకు రూ.20,000కోట్లు లోన్ కావాలని చెప్పి శ్రీధర్‌బాబు గారు, భట్టి విక్రమార్క గారు కాళ్లకు గీరలు కట్టుకొని బొంబాయికి, ఢిల్లీకి తిరుగుతున్నారు. వాళ్లు రూ.20,000కోట్లు తీసుకురావడానికి బొంబాయి, ఢిల్లీ తిరుగుతూ కేవలం రూ.20,000కోట్లు ప్రైవేట్ మర్చంటైల్ బ్యాంకుల ద్వారా తీసుకురావడం కోసం కమీషన్లు. కేవలం బిల్లులు ఇవ్వడానికే కమీషన్లు అనుకున్నాను. ప్రభుత్వం లోన్స్ తీసుకురావడానికి కమీషన్స్ అనేది, మొట్టమొదటి సారీగా ఒక రాష్ట్రప్రభుత్వం అప్పుల కోసం కమీషన్లు ఇచ్చి అప్పులు తీసుకురావడం అనేది గతంలో ఎప్పుడూ చూడలేదు. రాష్ట్రప్రభుత్వానికి అప్పులు కావాలంటే మర్చంటైల్ బ్యాంకులకు బ్రోకర్లకు two, three per cent ఈరోజు లోన్స్ తీసుకుంటున్నటువంటి దుస్థితి, దుర్గతి ఈ రాష్ట్రానికి పట్టిందంటే ఇంతకన్న నీచం ఇంకొకటి లేదని తెలియజేస్తున్నాను. అప్పుల విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తోందని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, సత్యదూరమైన మాటలు వారంటే మాట్లాడారు కావచ్చు. గౌరవ సభ్యులు బీజేపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డిగారు మాట్లాడితే ఎలా అధ్యక్షా. వాళ్లతో నడుస్తూ, నడుస్తూ, నడుస్తూ వీళ్లకు కూడా అదే అలవాటు వచ్చింది. వారు మాట్లాడేదీ, వీరు మాట్లాడేది ఒకటే రీతిలో ఉంది. నేను ఇప్పటివరకు బాంబేకే వెళ్లలేదు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముంబాయి ప్రదేశానికే వెళ్లలేదు. ఢిల్లీకి వెళ్లి ఉంటానేమో గానీ, ఎప్పుడు బ్యాంకుల చుట్టూ తిరగలేదు.

Transfer of property to IIC అని రెవెన్యూ మంత్రి గారు తెలియజేయడం జరిగింది. దానికిసంబంధించి కోకాపేటలో ఆక్షన్ చేయలేదు. భూమిపై ఒక్క రూపాయి తీసుకోలేదు. తీసుకోని అంశాలను కూడా... ఎందుకు, తీసుకున్నా గానీ ఈరోజు ప్రొడెక్టీవ్ పర్పస్ గురించే ఉంటుంది. తిరిగి ఐఐసి ఏదైనా డెబెంచర్స్ ద్వారా గానీ, అప్పు గానీ తీసుకుంటే మళ్లీ మూడు వంతులు తిరిగి కార్పొరేషన్‌కు వచ్చే ప్రయత్నంలో ఉంటుంది. తీసుకొని ఎవరికైనా పంచుతా ఉన్నామా? అధ్యక్షా. కమీషన్ ఏందీ? బ్యాంక్ లోన్ ఏందీ? ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో వాళ్ల ప్రభుత్వం ఉంది. అక్కడ వాళ్ల ప్రభుత్వం డెబెంచర్స్ రెయిజ్ చేస్తా ఉన్నప్పుడు. ఎందుకంటే, ప్రత్యేకంగా రికార్డ్స్ అన్నీ తెచ్చుకోవడం జరిగింది. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఒక పబ్లిక్ పర్పస్ గురించి ప్రాపర్టీకి సంబంధించి అక్కడ వ్యాల్యుఏషన్ మేసి డెబెంచర్స్ ద్వారా వారు మనీ రెయిజ్ చేసుకోవడం జరిగింది.

That comes under the ambit and scope of our financial exercise. ఆ అంశం విషయంలో ఏదీ తీసుకురావద్దు. అనేక సందర్భంలో హరీష్‌రావు గారు కూడా చెప్పారు. అప్పులు కూడా మేము ఎందుకు చేశాం అధ్యక్షా. వారు చేసిన అప్పుల మిత్తీలను కట్టడానికి మేము అప్పులు చేయడం జరిగింది. వాళ్లు చేశారు, వాళ్లు చేశారని మహేశ్వర్ రెడ్డి గారు మళ్లీ అదే మాట్లాడుతున్నారు. ఈరోజు నేను పరిశ్రమల శాఖా మంత్రిగా, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రిగా మాట్లాడుతున్నాను. ఈరోజు Industrial Infrastructure Corporation కి సంబంధించిన అంశం విషయంలో... సత్య దూరమైన మాటలు వాళ్లు మాట్లాడుతా ఉంటే ఎల్‌పి మినిస్టర్‌గా వారిని సవరణ చేయాల్సిన బాధ్యత మాపై ఉంది. రికార్డులను స్ట్రెయిట్ చేయాల్సిన అంశం విషయంలో సభాపతి గారిని అనుమతి కోరాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, మంత్రి వర్యులు ఈ సభను మిస్‌లీడ్ చేస్తున్నారు. మంత్రిగారు చాలా ఇంటలీజెంట్‌గా ఈ సభను మిస్‌లీడ్ చేసుకొంటూ. నేను అడిగిన దాంట్లో తప్పేమి ఉంది? స్పష్టంగా నేను రెండే, రెండు ప్రశ్నలు అడిగాను. వాళ్లు ఎకరానికి రూ.70కోట్ల చొప్పున టిజిఐఐసి కి అమ్మిన మాట వాస్తవమా? కాదా. In turn, మీరు టిజిఐఐసి డబ్బులు ప్రభుత్వానికి ఇస్తదా? లేదా అని అడిగాను. వాళ్లు ఉచితంగా తేలే కదా. వాళ్లు అమ్మారు కదా. అమ్ముతారా? తాకట్టు పెడుతారా? Is it not part of the Government? టిజిఐఐసికి ట్రాన్స్‌ఫర్ చేసి, టిజిఐఐసి ద్వారా మీరు అమ్ముతరా? తాకట్టు పెడుతారా? లేకుంటే మర్చంటైల్ బ్యాంకులకు ఇస్తారా? దానికోసం ఏజెంట్‌ని ఐడెంటిఫై చేసి advertisement ఇచ్చిన మాట వాస్తవమా? కాదా అని అడుగుతున్నాను. అధికారికంగా advertisement ఇచ్చారు అధ్యక్షా. advertisement ఇచ్చి, two to three per cent commission ఇవ్వడానికైనా ముందుకు వచ్చారు. దాంట్లో తప్పేముందీ? మీరు ఇచ్చిన మాట వాస్తవం కాదా?

శ్రీ డి.శ్రీధర్ బాబు:- Advertisement is in public domain, దానిని వారు చూశారు, మీరు చూశారు. ప్రజలందరు కూడా చూశారు. Industrial Infrastructure Corporation ప్రభుత్వరంగ సంస్థనా? కాదా. టిజిఐఐసికి transfer of property చేసినప్పుడు వ్యాల్యుయేషన్ ఇంత ఉంటుందని..

శ్రీ కె. తారక రామారావు (మైకు లేకుండా):- మేము ఫ్రీగా చేశాము.

శ్రీ డి.శ్రీధర్ బాబు:- .....వాళ్లు ఫ్రీగా చేసి ఉండవచ్చు. Tomorrow to raise some debentures or to raise any loan, the valuation is required. ఇంకా చేయలేదు కదా. చేయకున్నా, వాళ్లెవరో వచ్చి వాళ్లకు కమీషన్ ఇస్తారు, వీళ్లకు కమీషన్ ఇస్తారని మాట్లాడుతున్నారు. ఎవరైతే who

can arrange the funds, the professional fee అనేది ఉంటుంది. ప్రొఫెషనల్‌గా దానిని ట్రాన్‌సాక్షన్ చేసేవారు ఉంటారు. మహేశ్వర్‌రెడ్డిగారు బిజినెస్ మ్యాన్. He knows better కానీ, ఆయనను పక్కదారి, తప్పుదారి పట్టించేందుకు వెనకాల కూర్చున్న కెటిఆర్ గారు తప్పు చెబుతున్నారు.

శ్రీ కె. తారక రామారావు (మైకు లేకుండా):- సార్ మైకు ఇవ్వాలి. వారు నా పేరు తీసుకున్నారు

శ్రీ డి.శ్రీధర్ బాబు:- అధ్యక్షా, వెనకనుండి సీనియర్ శాసనసభ్యులు prompt చేస్తా ఉన్నారు. ఒక ప్రభుత్వ శాఖ నుండి ఒక ప్రభుత్వ రంగ సంస్థకు ట్రాన్స్‌ఫర్ చేస్తే.. వారు ఏమంటున్నారు. వారు అమ్ముకున్నారని అన్నారు. అమ్ముకుంటుందా సార్. వ్యాల్యుయేషన్ చేసి, ఏదైనా వ్యాల్యుయేషన్ ఉంటే దానిని రాబోయే కాలంలో ఫండ్స్ రెయిజ్ చేయడానికి వాటితో రాబోయే కాలంలో industrial parks చేయడానికి సంబంధించి లోన్స్ ఏర్పాటు చేసుకోవడానికి, మళ్లీ తిరిగి కట్టడానికి దానికి వ్యాల్యుయేషన్ అయితే అవసరం ఉంటుంది. ఇంత వ్యాల్యుయేషన్ ఉన్న డిబెంచర్స్ రెయిజ్ చేసే వారో, అప్పులు ఇచ్చేవారో... దానికి సంబంధించి ఆవిధమైన ఒక ప్రస్తావన తీసుకురావడానికి చేశారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారు ఐఐసికి అమ్ముకోలేదు.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు సత్య దూరమైన మాటలు మాట్లాడుకొంటూ, మెనకనుండి అంటూ ఎవరో influence చేస్తే, influence అయ్యే పర్సనాలిటీకాదు నాది.ప్రపంచంలోనే అతి పెద్దపార్టీ, భారతీయ జనతా పార్టీ. ఆ పార్టీకి ఒక ఫ్లోర్ లీడర్‌ని. వెనకనుండి ఎవరో చెబితే వారి మాటలు మాట్లాడే వ్యక్తి కాదు నేను. వారు ఈ రకంగా మాట్లాడటం కరెక్ట్ కాదు. ముందు వారిని కరెక్ట్ చేయండి. ఆ మాటలు విత్‌డ్రా చేసుకోమని చెప్పండి. ఎవరో చెబితే నేను చెప్పడం లేదు. ఆన్ రికార్డు మాట్లాడుతున్నాను. నేను మాట్లాడేదాంట్లో తప్పు ఉంటే, వారిని మాట్లాడమనండి. చాలెంజ్ చేయమనండి, ఏ డిబేట్‌కైనా సిద్ధంగా ఉన్నాను. అంతే తప్ప, ఈ రకంగా వారు ఎవరో influence చేస్తే నేను మాట్లాడుతున్నట్లు వారు మాట్లాడటం మంచిది కాదు. మంత్రిగారికి అది తగదు.

4.50 సా. (బీఆర్ఎస్ సభ్యులు శ్రీ కె. తారక రామారావు గారు ఒక్క నిమిషం మాట్లాడేందుకు తమకు మైకివ్వవలసిందిగా గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్:- కేటీఆర్ గారూ, వన్ మినిట్ మాట్లాడండి.

శ్రీ కె. తారక రామా రావు:- స్పీకర్ సార్, ముందుగా ధన్యవాదాలు సార్. ఇంత దారుణంగా మొత్తం శాసనసభనీ, రాష్ట్రప్రజలనీ తప్పుద్రోవ పట్టించడమైతే ఎల్.ఏ. మినిష్టరు గారికి భావ్యం కాదు. వారు ఇండస్ట్రీస్ మినిస్టరుగా కూడా ఉన్నారు. ఇక్కడ వాళ్ళిచ్చిన జీఓలోనే క్లియర్‌గా ఉంది. చాలా క్రిస్టల్ క్లియర్‌గా జీఓ ఎం.ఎస్.నెం.54లో ఏమి రాశారో నేను ఒకసారి చదువుతాను. ఏం రాశారంటే, రంగారెడ్డి జిల్లా... "Alienation of the Government land to an extent of 400 acres in Survey No.25 at Kancha Gachibowli, Serlingampally Village in favour of TGIIC for the purpose of development of IT etc. at the cost of market value Rs. 75 crores per acre handing over advance position. రూ.75 కోట్ల చొప్పున 400ల ఎకరాలు ధారాదత్తం చేస్తున్నామని చెప్తే, రూ.75 కోట్లకు ఇస్తే, అది అమ్మినట్టు కాదా సార్? రెండవది- భట్టి విక్రమార్క గారేమో మేమొక్క గజం భూమి అమ్మలేదన్నారు. 400ల ఎకరాల భూమిని అమ్మినట్లుగా ఈ జీ.ఓ. ద్వారా చాలా స్పష్టంగా... అమ్మారు, అని మీరే చెప్తున్నారు. మూడవది- మంత్రి గారు ఎంత దారుణంగా మాట్లాడుతున్నారంటే అధ్యక్షా, ల్యాండ్స్ అమ్ముకొని వాటి ద్వారా వచ్చే ఆదాయానికి, పైనుంచి కమీషన్లు... మర్చంట్ బ్యాంకర్‌కి 3 శాతం కమీషన్ ఇచ్చే కార్యక్రమం కూడా. దాన్ని కూడా మళ్ళీ ఏదో గొప్ప పనిచేస్తున్నట్లుగా, ఉత్తర్ ప్రదేశ్‌లో చేస్తున్నారు... ఉత్తర్‌ప్రదేశ్ తప్పు చేస్తే మీరు చేస్తారా? ఉత్తర్‌ప్రదేశ్‌వాళ్ళు తప్పుడు పనులు చేస్తే మీరు తప్పుడు పనులు చేస్తారా? నేను ఏమంటున్నానంటే... ఒక్కటే ఒక్క మాట. ఇప్పుడే మా ఎమ్మెల్యే మిత్రులు వచ్చి చెప్తున్నారు, నేను తమరిని రిక్వెస్ట్ చేస్తున్నాను. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను, ప్రభుత్వాన్ని కూడా

కోరుతున్నాను. నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ప్రజలకు వాస్తవాలు తెలియాలనే విషయంలో ప్రభుత్వానికేమైనా ధైర్యముంటే, దయచేసి 'ఈ-రేస్'లో ఏదో కుంభకోణం జరిగిందన్నారు కదా! దానిమీద చర్చపెట్టండి, మొత్తం సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నానని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి:- అధ్యక్షా, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఈ రకంగా భూములు అమ్మలేదు. వారిని కరెక్టు చేయండి అధ్యక్షా. ఉత్తర్‌ప్రదేశ్‌లో మీరమ్మినట్లు.. 400 ఎకరాల భూమిని టి.జి.ఐ.ఐ.సి.కి అమ్మి, ఆ భూమిని మీరు లోన్ తెస్తారా? అమ్మేస్తారా? ఏదో ఒక రకంగా నాకు డబ్బు చెల్లించమని టి.జి.ఐ.ఐ.సి. కి ట్రాన్స్‌ఫర్ చేసిన మాట వాస్తవమా? కాదా? మీరు అడగండి అధ్యక్షా. వేరే రాష్ట్రాన్ని ఉదాహరణగా తీసుకున్నప్పుడు మీరు చాలా స్పష్టంగా తెలుసుకోవాలి. అక్కడ ఇలాంటి ట్రాన్సాక్షన్‌లు జరగలేదు, అక్కడ ఇలాగ భూములు అమ్మలేదు. అన్నింటికన్నా ముఖ్యంగా తెలియజేస్తున్నాను.. డిసెంబరు 2వ తేదీన ముఖ్యమంత్రి గారి ఆఫీసు నుండి ఒక ప్రకటన వచ్చింది. వాళ్ళు విడుదల చేసిన ప్రకటన ప్రకారం డిసెంబరు 2023 నుంచి 2024 నవంబరు నెలాఖరు వరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.52,118 కోట్లు అని చెప్పారు. మరోవైపేమో భట్టి విక్రమార్క గారు రూ. లక్ష 27 వేల కోట్లు తీసుకున్నట్లు వారు సభలో చెప్పారు. మరి ఏది వాస్తవమో ప్రజానీకానికి తెలియాలి. ఈ రకంగా ఒకవైపు రూ.64 వేల కోట్లని ముఖ్యమంత్రి గారు చెప్పడం, అదేవిధంగా ఉపముఖ్యమంత్రి గారు లేదు లేదు, లక్ష 27 వేల కోట్ల రూపాయలు తీసుకున్నామని చెప్పడం... ఈ రకంగా ద్వంద్వ స్టేట్‌మెంట్స్ రావడం వల్ల రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని చాలా స్పష్టంగా తెలుస్తోంది.

అంతేకాదు అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఏ అప్పు తీసుకున్నా, ఏ రాష్ట్రం అప్పు తీసుకున్నా ఒక చట్టం ఉంటుంది. ఎఫ్.ఆర్.బి.ఎం. చట్టం ఒకటి ఉంటుంది కదా! అధ్యక్షా. ఈ చట్టాలను ఉల్లంఘిస్తూ, ఇష్టానుసారంగా మీరు అప్పులు చేసి, ఇష్టానుసారంగా మీరు అప్పుల కుప్పగా మార్చి, ఎట్లాగూ మేము మళ్ళీ వచ్చేది లేదు, మేమెట్లాగూ గెలిచేది లేదు కాబట్టి, ఈ అప్పుల కుప్ప ఇక్కడ పడేసి పోతే, వచ్చిన వాడు ఎట్లైనా ఛావనీ అన్నట్లుగా, దొరికిన కాడికి దొరికినట్లుగా వీళ్ళు అప్పులు తీసుకుపస్తున్నారు కదా! మరి ఎఫ్.ఆర్.బి.ఎం. చట్టం వీళ్ళు పరిధిలోకి రాదా! లేకుంటే, భూములు అమ్ముకోడానికో, లేకపోతే ప్రైవేటు సంస్థలకు లోన్లు తీసుకురావడానికో, లేకుంటే, నాన్ గ్యారెంటీ అనో, గ్యారెంటీ అనో... రకరకాలుగా మీరు ఎఫ్.ఆర్.బి.ఎం. పరిధిని ఉల్లంఘించడానికి మీరు చేస్తున్నటువంటి ప్రయత్నాలు, మీ తెలివంతా కూడా ఎఫ్.ఆర్.బి.ఎం. పరిధిని ఉల్లంఘించి లోన్లు తీసుకోవడానికి మీరు పెట్టినటువంటి తెలివితేటలు, ఈ రాష్ట్ర ఖజానాకు కాదు... ఈ రాష్ట్రం మొత్తం దివాళా తీసి, నిన్న శ్రీలంకలో జరిగినట్లుగానో, లేకుంటే ఇతర దేశాలలో జరిగినట్లుగా మన రాష్ట్రంలో కూడా రేపు సంక్షోభాలు వచ్చే ప్రమాదం ఉన్నది. తెలంగాణ ఏర్పడినప్పుడు ధనిక రాష్ట్రమని చెప్పుకున్న తెలంగాణ రాష్ట్రం ఈరోజు అప్పుల కుప్పగా మారి... వాళ్ళు 7 లక్షల కోట్లు చేశారని మీరు ఇంకొక 7 లక్షల కోట్లు చేస్తారా? లేకుండా ఇంకొక 10 లక్షల కోట్లు చేస్తారా? ఈ రాష్ట్రం మొత్తం కూడా అప్పుల ఊబిలో కూరుకునిపోతే, రేపు భావితరాలకి ఈ రాష్ట్రం ఒక అప్పుల కుప్పగా ఉండి వలసలు పోయేటువంటి ప్రమాదముంది అధ్యక్షా. నిన్న శ్రీలంకలో జరిగినట్లుగానో, లేకుంటే ఇతర దేశాలలో జరిగినట్లుగా మన రాష్ట్రంలో కూడా రేపు జరగకుండా ఉండేందుకు నేను ముందుగా తెలియజేస్తున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. దయచేసి, మీరు పరిధి దాటి అప్పులు చేయకండి. పరిధి దాటి మీరు అప్పులు చేసి రేపు ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలో ముంచకండి. కేవలం గత ప్రభుత్వాలు చేశాయి కాబట్టి, మేము కూడా అలాంటి తోవలోనే నడుస్తాం, అలాగనే మేమూ తప్పులు చేస్తాం, అవసరమైతే భూములను తెగనమ్ముకుంటాం, అవసరమైతే సెక్రటేరియట్‌ను కూడా అమ్ముకుని ఈ రాష్ట్రానికి అప్పులు తీసుకొచ్చి, డబ్బులు తీసుకొచ్చి ఏదో ఒక రకంగా ఈ రాష్ట్రాన్ని నడుపుతామంటే నడవదు అధ్యక్షా. మీరు ఇన్ని అప్పులు చేసినా మీరు ఏ రకమైనటువంటి సంక్షేమ కార్యక్రమం చేయలేకపోతున్నారు. మీరిచ్చిన 6 గ్యారెంటీలు కూడా అమలు చేయలేకపోతున్నారు. ప్రజలంతా మీకు ఓటేసి గెలిపిస్తే, మీరు 6 గ్యారెంటీలకు చట్టబద్ధత ఇస్తారేమో, 6 గ్యారెంటీలు అమలు

చేస్తారేమోనని ఎదురుచూస్తే, కనీసం చట్టబద్ధత కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వముందంటే చాలా బాధాకరంగా ఉంది. ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేనటువంటి పరిస్థితిలో... కేవలం అప్పుల కుప్పగా మారుస్తున్నారు, వచ్చేటువంటి బడ్జెట్‌ని డీవియేట్ చేస్తున్నారు, మీరు కాంట్రాక్టర్లకు వర్కులిచ్చి, వాళ్ళకిచ్చేటువంటి పేమెంట్ల కోసం మాత్రమే పనిచేస్తున్నారు తప్ప, వాళ్ళకిచ్చే కమీషన్ల కోసం పనిచేస్తున్నారు తప్ప, వాస్తవంగా ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం, ఈ రాష్ట్ర సంక్షేమం కోసం ఏం పనిచేస్తున్నారో అని భట్టి విక్రమార్క గారు ఈ సభకు తెలియజేయాల్సిన అవసరమున్నది. భట్టి విక్రమార్క గారి ఆలోచనంతా కూడా కేవలం కాంట్రాక్టర్లకు, ఇప్పటి వరకు ఎంతమంది కాంట్రాక్టర్లకు.... (మైక్ కట్ చేయబడింది)

శ్రీ డి. శ్రీధర్ బాబు: సార్, మహేశ్వర్ రెడ్డి గారూ, ఏంది సార్ ఇది? మీరు చెప్పండి. ఎక్కువ అప్పులు చేయవద్దని మంచి సలహా ఇచ్చారు, మధ్యలో.. డిఫరెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్ ద్వారా మనం స్టేట్ ఎకానమీకి సంబంధించిన అంశం విషయంలో కొన్ని సందర్భాలలో అప్పులు తీసుకొస్తారు. కొన్ని సందర్భాలలో ఎమర్జెన్సీ నీడ్స్‌లో ఎప్పుడైతే ఆస్తులు అమ్మాల్సి వస్తుందో, అది నిరంతర ప్రక్రియ. ప్రతి రాష్ట్రంలో కూడా జరుగుతూ ఉంది. కావాలంటే, నేను అన్ని రాష్ట్రాలకు సంబంధించిన నివేదికను అందజేస్తాను. ఈరోజు నేను కూడా చెప్తున్నాను. డిఫరెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్ ద్వారా రాష్ట్ర ప్రజలకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమం విషయంలో చేయడం జరుగుతుంది. కానీ, ఎంతవరకు జుడీషియస్‌గా చేశారు? ఎంతవరకు సైంటిఫిక్‌గా చేశారు? నిజంగా రాబడి ఎంతున్నది? వ్యయం ఎంతున్నది అని చూసి చేయండని చెప్పండి. కానీ, దాన్ని తీసుకుపోయి.. ఎందుకు చేశారు? ఎవరు చేశారు? అని వ్యక్తిగతంగా మాట్లాడడం సరికాదండీ. వ్యక్తిగతంగా మాట్లాడడం సరికాదు.

అధ్యక్షా, ఈరోజు జాతీయస్థాయిలో బీజేపీ పార్టీ ప్రభుత్వంలో ఉంది. వారు కూడా ప్రభుత్వంలోకి వచ్చి ఆరు నెలలయ్యింది. వారు ప్రజలకిచ్చిన హామీలను ఏం నిలబెట్టుకున్నారు? తెలంగాణ రాష్ట్ర ప్రజలకిచ్చిన హామీలను ఏం నిలబెట్టుకున్నారు? ఏం నిలబెట్టుకున్నారని మేము మిమ్మల్ని అడుగుతున్నాం. ఆరు నెలలుగా మీరు ఏం నిలబెట్టుకున్నారు? ఈరోజు మహిళా సోదరీమణులు నిర్మల్‌లో ఫ్రీ బస్సుల్లో తిరగడం లేదా? ఆరు గ్యారెంటీలన్నారు. మహిళా సోదరీమణులంతా తిరగడం లేదా? కనబడడం లేదా? నిర్మల్ నియోజకవర్గంలోని పేద ప్రజలు 200 యూనిట్లలోపు విద్యుత్తుని వినియోగించుకునే పేద వారికి ఫ్రీ కరెంట్ ఇస్తున్నది కనబడడం లేదా? ఏం చేయలేదు, ఏం చేశారు అనేది... ఏంది అధ్యక్షా? ఇది. ఒకొక్కసారి వారికి ప్రక్కన కూర్చున్న పెద్దమనుషులు ఆ విధంగానే మాట్లాడతారు. బీజేపీ వారుకూడా అదే విధంగా మాట్లాడుతున్నారు. వెనక కూర్చున్న వారు కూడా అదేవిధంగా మాట్లాడతారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు తమ పార్టీకి మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్:- మంత్రి గారు, సీతక్క గారూ...

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా, గౌరవనీయులు భట్టిగారి మీద గానీ, ప్రభుత్వం మీద గానీ అటువంటి మాటలు మాట్లాడడం కరెక్టు కాదు. మీరు మా అప్పుల గురించి మాట్లాడుతున్నారు. మేము గత ప్రభుత్వం తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టడానికి, మీ పాత అప్పులు తీర్చడానికి కొన్ని అప్పులు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతోందని ఆల్‌రెడీ చెప్పడం జరిగింది. అయితే, ఈ 10 సంవత్సరాల కాలంలో కేంద్రంలో రూ.120 లక్షల కోట్లు అప్పులు చేసిన మాట వాస్తవమా, కాదా? అది మీ ప్రభుత్వం చేసింది. అదేవిధంగా, డబ్బులన్నీ కూడా మన రాష్ట్రం నుండి జీఎస్టీ రూపంలో, ఇతర రూపాలలో కేంద్రానికి పోతున్నాయి గానీ, రిటర్న్స్ మాత్రం ఉత్తరాది రాష్ట్రాలలో... ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాలలో, గుజరాత్‌లో... వేల కోట్లు, లక్షల కోట్లు పోతుంటే మీరు మాత్రం మాట్లాడడం లేదు.

మన రాష్ట్రం నుండి ఎంపీలను అడిగితే, 8 మంది ఎంపీలను వాళ్ళకిచ్చారు. ఇద్దరు కేంద్ర మంత్రులున్నారు.

కొట్లాడి మరీ తీసుకురావాలి కదా! మా ముఖ్యమంత్రే ఢిల్లీకి పోయి, అనేకసార్లు మీ కేంద్ర మంత్రుల చుట్టే తిరిగీ, తిరిగీ, తిరిగి.... కాళ్ళరుగుతున్నాయే గానీ అక్కడి నుండి రూపాయి కూడా వస్తలేదు. కాబట్టి, మా మహేశ్వర రెడ్డి గారు ఖచ్చితంగా నిధుల కోసం అక్కడ కూడా కొట్లాడాలి. కేంద్రం కూడా అప్పులు చేసుకొచ్చింది. మేము చేసిన అప్పులన్నీ కూడా నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయి. అప్పులు కట్టడానికే అప్పులు చేయవలసిన పరిస్థితి వచ్చింది. అంతకంటే వేరేది లేదు.

మిస్టర్ స్పీకర్:- మహేశ్వర్ రెడ్డి గారూ...

5.00 సా. **శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి**:- అధ్యక్షా...ఇంత mislead చేయడం మంచిది కాదు. మంత్రిగారు రాష్ట్రానికి మంత్రి, నిర్మల్ గురించి particular గా మాట్లాడడం అంటే కేవలం నిర్మల్‌లోనే ఫ్రీ బస్ నడుపుతున్నారా? ఇదేం కరెక్ట్ కాదు కదా? వారు రాష్ట్రానికి మంత్రి, వారు స్పెసిఫిక్‌గా నన్ను టార్గెట్ చేసి నిర్మల్ నియోజకవర్గం అని మాట్లాడడం ఎందుకు సమర్థిస్తాం అధ్యక్షా? నేను వారిని గౌరవిస్తున్నాను, నా మంచి మిత్రుడు. కానీ నేనీరోజు సబ్జెక్ట్ మాట్లాడుతున్నా, సబ్జెక్ట్‌లో ఏమి డీవియేషన్ కాలేదు. నేనొక్కటే ఏం చెప్పాను? మీరు రూ.125 వేల కోట్ల అప్పులు తీసుకువచ్చారు, దానిలో రూ.66 వేల కోట్లు మీరు కట్టలేదని చెప్పాను కదా? దాంట్లో రూ.15, 20 వేల కోట్లు అసలుంటే మీరేదో వడ్డీ కింద కట్టారు. మిగిలిన రూ.60 వేల కోట్ల రూపాయలు మీరు వాడుకున్నారు. అది బిల్లులిచ్చారా, ఏ రకంగా వాడుకున్నారా నాకు సంబంధించి లేదు. కానీ మీరు ఏదేదిచ్చిన్రో, కాంట్రాక్ట్ కోసం తెచ్చినా, లేకుంటే రీపేమెంట్ కోసం తెచ్చినారా, లేకుంటే డెవలప్‌మెంట్ కోసం అప్పు తెచ్చినారా, తీసుకువచ్చారు. దాని గురించి నేను మాట్లాడుతలేను. మేమిచ్చిన ఏ హామీ నెరవేర్చలేదో అడగండి అధ్యక్షా? మొన్న మహారాష్ట్రలో కేవలం లాడ్లీ బహ్నా అన్నందుకే కదా అంత గొప్పగా గెలిచినాం. మన రాష్ట్రం విషయమే చెబుతా. మన రాష్ట్రంలో BJP led Central Government's achievements in Telangana:

"Since Sri Narendra Modi ji's Government came to power, the tax devolution has been increased from 32% to 42% descending a total sum of Rs. 1,60,000 Crores being allocated to State of Telangana during the last 10 years. Earlier when UPA Government was in power during 2004-2014, the total amount given to Telangana is only Rs. 45,000 Crores. In addition to this, through various Central Ministries Rs. 5,21,000 Crores was allocated to the State of Telangana. Apart from that, GST compensation has also been given, as my brother was asking which is also Rs. 15,329 Crores. In addition to this, the MPLAD funds of Rs. 1,000 crores and Backward Area Development fund of Rs. 2,250 crores was given to Telangana"

తెలంగాణ మీద భారతీయ జనతా పార్టీకి ప్రేమ ఎక్కువ. అందుకే ఈ ప్రాంతానికి రూ.6 లక్షల 81 వేల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రానికి గత నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం ఇచ్చింది. ఇప్పుడు కూడా మేము అదే మాదిరిగా నిధులిస్తున్నాం. నిధులివ్వడానికి మేమెప్పుడూ వెనకడుగు వేయం. ఈ రకమైన అప్పులు ఈ రాష్ట్ర ప్రయోజనాన్ని దెబ్బతీస్తాయి. భావితరానికిది మంచిది కాదు. ఇది భావి తరాలు ఈరోజు మనవైపు ఎంతో ఆశగా చూస్తున్నారు. ఈ రాష్ట్రం ఈ రకంగా అప్పుల కుప్పగా మారి దివాళా తీసి, శ్రీలంక లాగా మారితే ఇక్కడున్నటువంటి నెక్స్ట్ తరాలు గతంలో మహబూబ్‌నగర్ నుండి ఎలాగైతే వలసలు పోయారో అదే విధంగా ఈ రాష్ట్రం నుంచి వలస పోయే పరిస్థితి వస్తుంది. అటువంటి ప్రమాదం రావద్దనే మాత్రమే నేను కోరుకుంటున్నాను. అంతకు మంచి నాకు వేరే ఉద్దేశ్యం లేదు. Thank you అధ్యక్షా.

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం):- ఈ లెక్కలు, వందల కోట్లు, వేల కోట్లు ఇవన్నీ అసెంబ్లీలో వింటా ఉంటే మనమంతా వేల కోట్లతో, లక్షల కోట్లతో నడుస్తున్నట్లు ఉంటది. మనం బజారుకెళితే, ఊర్లలోకి వెళితే పేదవాడి దగ్గరకు వెళితే వారికివేమీ అర్థం కావు. నాకేమైనా జీతం ఇస్తున్నారా? నాకేమైనా ఇళ్ళు ఇస్తున్నారా? నాకేమైనా సౌకర్యాలున్నాయా? అవి చూస్తారు. కానీ, ఇన్ని లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తే, ఈ డబ్బులంతా ఎక్కడికి పోయినాయి? ఎవరి దగ్గరకు పోయినాయి? ఎవరి చేతుల్లోకి పోయినాయి? ఇది నీళ్ళు అప్పుడు ఉన్నాయి, కరెంటు అప్పుడు ఉంది, అన్నీ ఉన్నాయి.

డబ్బులు ఇందులో ఎవరి చేతుల్లో ఎంత పోతుంది అనేది కూడా మనం లెక్క తీసుకుంటే పేదవాడు కట్టే డబ్బులన్నీ.. పేదవాడు GST దాదాపు రూ.18 లక్షల కోట్లు కడుతుంటే, అందులో ధనికులు కట్టేది మూడు శాతం. మిగిలిందంతా పేదవాళ్ళే. కానీ తిరిగి మళ్ళీ ఎవరికిస్తున్నారు? దాదాపు 18 లక్షల కోట్లు NPAలు, ఇవ్వాల్సిన బకాయిలు పెద్దపెద్ద వాళ్ళకి రద్దు, పెద్ద పెద్ద వాళ్ళకి రాయితీలు, అదానీలు, అంబానీలు వాళ్ళకి రాయితీలు, లేకపోతే రియలెస్టేట్‌లకు డబ్బంతా పోతోంది.

రాజీవ్ గాంధీ గారు ఒక మాట చెప్పారు. ఖర్చుపెట్టేటటువంటి రూపాయిలో పావలా కూడా న్యాయబద్ధంగా ఖర్చవట్లేదని ఆనాడే వారు చెప్పారు. అంత అవినీతిమయమైనటువంటి డబ్బులతో లెక్కలన్నీ కుప్పలుగా కనపడుతా ఉంటే, ఇది దేశ ప్రజలకు గానీ, రాష్ట్ర ప్రజలకు గానీ మంచి కాదనేది నేనొక కమ్యూనిస్టుగా స్పష్టంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మీరెంత పెట్టారు, మేమెంత పెట్టాం అని ఇక్కడ చెబుతున్నారు. మాకైతే అవన్నీ తెలియదు. మా కోటి ఎనభై లక్షల మంది చేతిపనులు చేసుకునే వాళ్ళున్నారు. వెయ్యి రూపాయలు జీతం అందుకునేవారున్నారు. ఏడు వేల రూపాయలు జీతంతో ఉండేవాళ్ళున్నారు. 13 వేల రూపాయలు జీతంతో ఉండేవాళ్ళున్నారు. Outsourcing పేరుతో ఇక్కడ పని చేస్తున్నారు. సచివాలయంలో పని చేస్తున్నారు. వాళ్ళ గురించి ఎప్పుడైనా ఆలోచన చేశామా? ఈ డబ్బులు వాళ్లకేమైనా పెట్టామా మనం? వాళ్ళకి కట్టకపోగా ప్రతి పేదవాడు గట్టే ప్రతి పైసా కూడా GST పేరుతో పోతోంది. రిక్షా తొక్కేవాడు కట్టే పన్ను కూడా GST పేరుతో పోతాయి. ఆ విధంగా ప్రతి పేదవాడి కాంట్రిబ్యూషన్ ఈ దేశ సంపద పెరగటానికి ఉంది తప్పితే, దేశ సంపదలో నుంచి వారికెంత కాంట్రిబ్యూషన్ ఉన్నదనేది లెక్క తీస్తే ఈ రాష్ట్రం ఏ విధంగా పయనిస్తుందో తెలుస్తుంది.

ఇప్పుడే కొంత క్లారిటీ తీసుకున్నాను. Actually, I am very poor regarding this mathematics. అయినా నాకు అర్థం కావడం లేదు. హరీష్‌రావుగారు చెప్పే లెక్క, భట్టిగారు చెప్పే లెక్క ఈ రెండింటిలో ఎక్కడో ఏదో క్లాష్ కనపడుతా ఉంది. హరీష్‌రావుగారేమి చెబుతున్నారు మేము చేసిన అప్పుల్లో వారు చెప్పింది..

శ్రీ టి. హరీష్ రావు:- ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అప్పు వారసత్వంగా వచ్చింది. (మైక్ లేకుండా)

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- ఆంధ్ర ప్రదేశ్‌కు అప్పు అలా రావడంలో తప్పేమీ లేదు. అప్పటి నుంచి మొత్తం కలిపే చెబుతారు ఎవరైనా.

శ్రీ టి. హరీష్ రావు:- అలా చెప్పలేదు, బీఆర్ఎస్ చేసింది, బీఆర్ఎస్ చేసింది అంటున్నారు. (మైక్ లేకుండా)

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- భారత దేశంలో కూడా మోడీగారి ప్రభుత్వం వచ్చేసరికి అప్పులు రూ.55 లక్షల కోట్లుండేవి. ఇప్పుడు లక్షా యాభై వేల కోట్లు చేశారని మేము చెబుతున్నాం. అట్లా మీరు చెప్పుకోండి, మేమింతే చేశామని చెప్పండి.

ఇక్కడ నా పాయింట్ ఏమిటంటే, వీరేమంటున్నారు మీరు నేరుగా చేసిన అప్పులు రూ.3 లక్షల 89 వేల చిల్లర, SPV Corporationలు గ్యారెంటీలిచ్చి ప్రభుత్వమే చెల్లించింది రూ.1 లక్ష 27 వేల కోట్ల చిల్లర. ప్రభుత్వ గ్యారెంటీకి కార్పొరేషన్ తీసుకున్న ఋణాలు కార్పొరేషన్ చెల్లించింది రూ.95 వేల కోట్ల చిల్లర, గ్యారెంటీ లేకుండా కార్పొరేషన్ తీసుకున్న ఋణాలు రూ.59,414 కోట్లు. దీనికి no disputes. మొత్తం కలిపి రూ.6,71,757 వేల కోట్లకు వారు కూడా అంగీకరిస్తున్నారు. మేము డైరెక్టు చేయలేదంటున్నారు. ఇప్పుడు వీరు రూ.1 లక్ష 27 వేల కోట్ల చిల్లర అప్పు ఎలా చేస్తారని వీరిని (అధికార పార్టీవారిని) మా మిత్రులు ప్రశ్నిస్తున్నారు. దీనిలో కూడా లాజిక్ ఉంది. దీనిలో FRBM పరిధిలో వచ్చేది రూ.52,118 కోట్లు, Government Guaranteed Loans to be paid by Government రూ.2,823 కోట్లు, ఇక్కడ Government Guaranteed Loans paid by SPV రూ.40,203 కోట్లు, అది మీకెట్లా సంబంధం లేదో, వీరికి కూడా సంబంధం లేదు కదా? వీరది తీసేసి లెక్క వేస్తున్నారు. మీరు కూడా అది తీసేసి లెక్క వేయండి. అదే విధంగా Non guaranteed loans

రూ.11,108 కోట్లు, ఈ 50 వేల కోట్ల రూపాయలు ఎలా కలుపుతున్నారు? భట్టి గారు వేరే ధ్యాసలో ఉన్నారేమో నాకు తెలువదు. ఇది క్లారిటీ కావాలి. ఇది వాస్తవమా, కాదా, తెలుసుకోవాలి. ఈ విధంగా మీరు చేస్తేనేమో దొరతనం, ఇంకొకరు చేస్తేనేమో దొంగతనం. నేనేమి మీ మీద ద్వేషంతో అనడం లేదు. నాకు లెక్కల కోసం అడుగుతున్నాను. ఉన్న లెక్కలు క్లారిఫై చేస్తున్నాను. నేనేమీ mislead చేయట్లేదు.

5.10 సా. ఉన్న వాస్తవాన్ని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే ఈ సంవత్సరం సుమారు రూ.1,27,000 కోట్ల రూపాయల అప్పు అని చెప్పారు. ఐదేళ్ళకన్నా ముందు నుంచే ఇది చెపుతున్నారు అధ్యక్షా. ఐదేళ్ళకు కూడా మొత్తం కలిపి ఇంత అప్పు అవుతుంది. ఈ సంవత్సరంది చెప్పకుండా ఐదేళ్ళది కూడా ముందే చెపుతుంటే..

నాకేమీ వాళ్ళు స్నేహ పార్టీకాదు. నేను లాజిక్‌గా ఆలోచన చేసి, నేనేదన్నా మాట్లాడేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచనచేసి చెపుతాను అధ్యక్షా. అదెలా కరెక్టు. అప్పు చేస్తారో చెయ్యరో ముందే ఎలా తెలుస్తుంది? దీనికి సంబంధించి ఎఫ్.ఆర్.బి.ఎం.కి సంబంధించి ఇంకెంతుందో నేనింకా తెలుసుకోలేదు. ఇంకా ఎంత అప్పు తీసుకునే అవకాశం ఉందో తెలుసుకోలేము. తెలుసుకోకుండా కూడా చెప్పగలము. కానీ అన్నీ కలిసి, సీతక్కగారు చెప్పింది కరెక్టు. అసలు వాస్తవం ఏంటి? మీరు చేసినా, పాత వాళ్ళు చేసినా, ఇంకొకరు చేసినా అప్పైతే ఉంది కదా? అప్పు ఎవరు తీర్చాలి? అప్పు తీర్చాలా? లేదా ఎగ్గొడతారా? ఇది గవర్నమెంటు కంటిన్యూయస్ ప్రాసెస్. ఎగ్గొట్టలేరు కదా? ఫీజు బకాయిలు ఇవ్వాలని మనమే గొడవ చేస్తున్నాము, కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించాలని, దాదాపు రూ.60 వేల కోట్లు ఉన్నాయని, ఇప్పుడైతే రూ.45 వేల కోట్లు అని చెపుతున్నారు. అది ఎవరు తీర్చాలి? అది ఎవరు కట్టాలి అధ్యక్షా.

అదేవిధంగా వారు చేసినకొన్ని వాగ్దానాలు ఉన్నాయి. చెయ్యాల్సిన ఆన్ గోయింగ్ స్కీములు ఉన్నాయి. మరి ఇవన్నీ కావాలి కదా? ఇవన్నీ కావాలంటే ఎక్కడన్నా లూటీ చేసి తీసుకురావాలా? ఎక్కడ లూటీ చేసి తీసుకురావాలి? ఏ బ్యాంకును లూటీ చేసి తీసుకురావాలి? పోనీ కేంద్రప్రభుత్వం ఏమైనా ఇస్తుందా? కేంద్రం ఏమైనా చేస్తుందా? మనం కట్టే డబ్బుల్లో రూపాయి మనం కడుతుంటే కేవలం 40 పైసలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం మనకు ఇస్తావున్నారు. కనీసం 40% అయినా జి.ఎస్.టిలో వెయ్యమని Fifteenth Finance Commission వారు సిఫారసు చేశారు. వాళ్ళు ఇప్పటికీ 24 శాతం, 25 శాతమే ఇస్తున్నారు.

సౌత్ స్టేట్స్ ఇచ్చే డబ్బులన్నీ ఎటో ఎటో పోతావున్నాయి. అందరం కలసి కేంద్రం దగ్గర ఫైట్ చేద్దాము. డబ్బులన్నీ అక్కడ ఉన్నాయి. అక్కడ తీసుకొద్దాం. మీరున్నప్పుడు కూడా సపోర్టుగా నేను మాట్లాడాను. అక్కడ నుంచి తీసుకొచ్చి మిషన్ భగీరధకు చేసిన బాకీ ఎంత? నీతిఆయోగ్ చేసిన సిఫారసు ఎంత? మొత్తం ఎంతెంత డబ్బులు మనకు కేంద్రప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వలేదు? హామీలు ఎన్ని అమలు చేయలేదు? దాని ప్రకారం మనకు ఎంత రావాలి? ఇవన్నీ చేయాలి. అప్పుడు కూడా నేను మాట్లాడాను, ఇప్పుడు కూడా నేను మాట్లాడుతున్నాను. ఇలా మనం చూసుకుంటా పోతే.. డబ్బులన్నీ ఒకచోట ఉన్నాయి, మనం ఘర్షణ పడితే ఏమి ఉపయోగం?

కానీ ఒకటి. మీరు ఏం చేశారు, ఏమి చెయ్యలేదు? మంచి చేశారా., చెడుచేశారా? దాని జోలికి నేను పోను అధ్యక్షా. కానీ వాస్తవంగా ఇందులో పేదవారికి ఎంతమేరకు మేలు జరిగిందనేది నా పాయింట్. ఎంతమేరకు పర్మినెంటు ఉద్యోగాలు వచ్చాయనేది నా పాయింట్. మా సింగరేణిలో ఇంతకు ముందు లక్ష మందికి పైగా పర్మినెంటు ఉద్యోగాలు ఉంటే ఈరోజు 30 వేల మంది ఉన్నారు అధ్యక్షా. అది వీరా? వారా? అని నేను అనను. అదేవిధంగా అవుట్ సోర్సింగ్, మినిమం వేజ్ లేనివాళ్ళు ఒక కోటి ఎనభై లక్షల మంది ఈ రాష్ట్రంలో ఉన్నారు. వాళ్లు మనుషులు కాదా? వారిని ఎలా బ్రతికించాలనే ఆలోచన మనకి ఉండాలి కదా?

పదేళ్ళల్లో హైదాబాదులో పాత ప్రభుత్వం అమ్మిన ఆస్తులు ఎంత ఉన్నాయో లెక్క తీయాలి. వారు అమ్మారు, వీరు అమ్మారు. వీరు ఇంకా అమ్మారో లేదో నాకు తెలియదు. దానిమీద తాకట్టు అని పేరుపెట్టుకుంటే అయిపోయేది. అదొక్క పేరు పెట్టలేదు అంతే. గవర్నమెంటు

ఛేంజ్ అది. అప్పులు అనేవి తప్పనిసరిగా చేయాల్సిన అవసరం వచ్చింది. అప్పులు చేయకుండా ఎంతకాలం మభ్యపెడతారు? ఎంతకాలం బకాయిలు తీర్చకుండా ఉంటారు? అప్పులు చేయకుండా స్కీములు ఎట్లా నడుపుతారు? ఇది తేల్చాల్సిన అవసరం ఉంది. నేను క్లియరుగా చెపుతున్నాను. అప్పు స్పష్టంగా చేయండి. అవి ఎఫ్.ఆర్.బి.ఎం పరిధిలోకి వస్తుందా? లేకపోతే అదనంగా ఇంకా వచ్చే స్కోపు ఉందా? కేంద్రం చేస్తుంది, అన్ని రాష్ట్రాలు చేస్తున్నాయి. అప్పులు చేసి ముందు ఈ బకాయిలు తీర్చండి. ఈ బకాయిలు తీర్చి ఫ్రీగా ఉండండి.

అదేవిధంగా మినిమం వేజ్ ఇవ్వడానికి ఎంత అప్పు అవసరం ఉంటుందో అంత అప్పు చేయండి. నేను క్లియరుగా చెపుతున్నాను. ఆ విధంగా జాగ్రత్తగా చేయండి. నీతి పరంగా పరిపాలన చేయండి. అవినీతికి పాల్పడల్సిన అవసరం లేదు. ఆ విధమైన పద్ధతుల్లో చేస్తే ఈ రాష్ట్రానికి మంచిపేరు వస్తుంది. అసలు సమస్య ఎక్కడికో పోయింది అధ్యక్షా. అసలు సమస్య ఏంటి? ఇప్పుడు జరుగుతున్నది ఏంటి? అప్పులు చేస్తే సమస్య అంతా పోతుందా? అభివృద్ధి ఏమి జరిగింది, ఇంకా ఏమి చేయాలి? అలాంటి సలహాలు ఉండాలి. ఇంతప్పు చేశావు నువ్వు, నేనింత చేశాను. ఈ అప్పులన్నీ సామాన్యులెవ్వరికీ పట్టవు.

దీనికి సంబంధించి ఒకమాట నేను మీకు చెప్పాలి అధ్యక్షా. ఈరోజు ఆర్థిక ఎక్స్‌పర్ట్స్ అందరూ కూడా చెపుతున్నారు. పేదవాడి చేతుల్లోకి డబ్బులు రావాలి. పేదవాడి చేతుల్లోకి డబ్బులు వస్తే, వాడికి ఖర్చుపెట్టే స్పెండింగ్ కెపాసిటీ పెరుగుద్ది. స్పెండింగ్ కెపాసిటీ పెరుగుతే మళ్ళీ సైకిలింగ్‌గై తిరిగి ప్రభుత్వానికి వస్తుంది. మనం ఎంత అప్పు చేసినా, ఈరోజు పేదవాడి చేతుల్లోకి డబ్బులు పోవడం లేదు. ఈ అప్పు అంతా .. అసమానతలు పెరిగిపోయాయి. ఈరోజు ఒక్క శాతం ప్రజల చేతుల్లో దాదాపు 80 శాతం సంపద ఉందని ఆక్స్‌ఫామ్ రిపోర్టు చెబుతోంది అధ్యక్షా. వాటిమీద మనం ఫైట్ చేస్తే ఈ రాష్ట్రానికి మంచి జరుగుతుంది. ఈ దేశానికి మంచి జరుగుతుంది. ఈరోజు ఎంత మందండీ?

శ్రీశ్రీ గారు చెప్పినట్లుగా ..తాజ్‌మహల్ చూడటానికి అందంగా ఉంటుంది. తాజ్‌మహల్ కట్టడం కోసం, దానికోసం కష్టపడిన కూలీలు, ప్రాణాలు కోల్పోయిన కూలీలు ఎంతమంది ఉన్నారు? ఎన్ని తాజ్‌మహల్‌లు కట్టారు? ఎన్ని చార్మినార్‌లు కట్టారు? ఇవి కాదు. ఎంత మంది పేదప్రజల మొఖాన నవ్వు చూస్తున్నాము అనేది బేసిక్‌గా మనకి ఉండాలి., సంపద ఒకళ్ళది, కష్టం ఒకళ్ళది, ఫలితం ఇంకొకళ్ళది. ఒకరికి ఇచ్చే జీతంతో ముగ్గురికి, నలుగురికి జీతాలు ఇస్తున్నారు. సొంత ఇళ్ళు లేనివారు ఎంతోమంది ఉన్నారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు పేరుతో ఎంత డబ్బులు అప్పు ఉందో? పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం డబ్బులు ఇవ్వదు. సింగరేణిలో ఎన్ని వేల కోట్ల కుంభకోణం జరుగుతుందో? జెన్‌కోలో ఎన్నివేల కోట్ల కుంభకోణం ఉందో? ఆఖరుకి పేదవర్కర్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయితీ, అంగన్‌వాడీ, మునిసిపాలిటీ, మధ్యాహ్న భోజనం..

అధ్యక్షా ఈ విషయమై భట్టిగారికి నేనొకటి చెప్పాలి అనుకుంటున్నాను. భట్టిగారు ప్రతి ఒక్కరికీ ఒకటవ తారీఖునే జీతం ఇస్తామంటున్నారు. కానీ వారు రెగ్యులర్, పర్మినెంటు ఉద్యోగస్తులకి మాత్రమే ఒకటవ తారీఖున జీతాలు ఇస్తున్నారు. మునిసిపాలిటీలలో పనిచేసే వారికి మూడు, నాలుగు నెలల నుంచి జీతాలు లేవు. పంచాయితీలల్లో పనిచేసేవారికి మూడు నెలల నుంచి జీతాలు లేవు. అలాగే అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం వండేవారికి మూడునాలుగు నెలల నుంచి జీతాలు లేవు. నేను ఆర్థిక శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. సార్ మీరు ఇవి కూడా చూడాలి. అవి చూడండి. మన లెక్కల కోసం, ఎవరినో సంతృప్తి పరచడం కోసం నెలనెలా జీతాలు ఇచ్చేస్తున్నామంటే, క్రింద ఉన్న వాళ్ళు నవ్వుకుంటున్నారు. మాకెప్పుడిచ్చారు జీతాలని వాళ్ళు అంటున్నారు. ప్రభుత్వ రంగంలో ఎంతమంది ఉన్నారో, దానికంటే ఎక్కువ మంది వీళ్ళు ఉన్నారు అధ్యక్షా.

ఇంకా తిండిలేని వాళ్ళు, పౌష్టికాఅహారం లేని వాళ్ళు, చాలీచాలని జీతాలతో బ్రతుకుతున్న వాళ్ళు, బస్టాండుల్లో పడుకునే వాళ్ళు, ఉద్యోగాలు లేక తిరిగే వాళ్ళు ఇలా లెక్కలు

వేసుకుంటూ పోతే ఎంతోమంది ఈ దేశంలో.. మనం మన సొంతంగా ఏమీ చేయలేము అధ్యక్షా.

మన రాష్ట్రంలో మనందరం కలిసి ఫైట్ చేద్దాము. ప్రతిపక్షంగా వారికి అడిగే హక్కు ఉంటుంది, అడగాల్సిందే. ఎందుకంటే ఒకసంవత్సరం అయితే ఊరుకున్నారు, తరువాత అడుగుతారు. కానీ అడిగే దానిలో లాజిక్ ఎక్కడో మిస్ అవుతుందని నా పాయింట్. అడిగే దానిలో లాజిక్. అప్పు ఎందుకు చేశారు అని ఆ లాజిక్‌లో అడగకుండా, వీళ్ళందరికీ ఎప్పుడిస్తారు అని అలా అడిగితే మేము మీకు చప్పట్లు కొట్టేవాళ్లం.

నిన్న ఖాకీ డ్రెస్ వేసుకొచ్చారు, నేను సంతోషపడ్డాను, ఎర్రజెండా వేసుకొచ్చారు, సంతోషపడ్డా. అటువంటివి చేయండి సంతోషపడతాం. అప్పెందుకు చేశారు, అప్పెందుకు చేశారు అంటే, ఏదో సామెత ఉంది, మనం ఇక్కడ అనకూడదు. పాత అప్పుల వడ్డీ తీర్చాలా, లేదా? పాత అప్పులు కొంత కట్టాలా, లేదా? అందువల్ల మరింత సమయం నేను తీసుకోను.

థామస్ ఫికెట్ అనే ఒకతను భారతదేశానికి సంబంధించి ఒకటి రాశాడు 'From British Raj to Billionaire's Raj.. భారతదేశం ఆ స్థితిలో ఉంది.

5.20 సా. అధ్యక్షా, From British Raj to Billionir Raj అంటే బ్రిటిష్ వాళ్ల కాలం నుండి ఇప్పుడు బిలియనీర్‌ల చేతుల్లోకి భారతదేశం పోతా ఉంది అధ్యక్షా. దీని నుండి ఎలా బయటపడాలి, ఆ అసమానతలు పూర్తిగా తొలగించలేకపోయినా, మినిమం సమానత్వం కొరకు కృషి చేయవలసిన అవసరం ఉంది. ఆఖరుగా ఒక మాట చెప్పి నేను సెలవు తీసుకుంటాను. మనది కోఆపరేటివ్ ఫెడరల్ వ్యవస్థ. ఈ వ్యవస్థలో రాష్ట్రాలు లేకపోతే కేంద్రం లేదు. ఎన్టీఆర్‌గారు చెప్పారు కేంద్రం మిథ్య అని. డబ్బులన్నీ మనవి అక్కడికి పోతున్నాయి. అక్కడ నుండి తిరిగి మనవాటా మనకు రావడం లేదు. మమ్మల్ని కూడా పిలిసే మేం కూడా కలిసి వస్తాం. మేము ఒక్కళ్లమే ఉన్నా, మా వెనక జనం చాలామంది ఉన్నారు. అందరం కలుద్దాం, మన వాటా కొరకు మనం ఫైట్ చేద్దాం. కేంద్రం నుండి రావలసిన నిధుల కొరకు పోరాటం చేద్దాం. ఆ విధంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేద్దాం. ఆర్థిక శాఖ మంత్రి పెద్దలు భట్టిగారికి చెబుతున్నా. మీరు అప్పు చెయ్యండి సార్. అప్పు చెయ్యమని నేను కోరుతున్నా. అప్పు చెయ్యకపోతే మీరు ఈ రాష్ట్రాన్ని ఎలా నడుపుతారు, అప్పు చేసి, ఒకసారి బాకీలు చేసి ఇక నుండి జాగ్రత్తగా నడపడానికి ప్రయత్నం చెయ్యండి. ఆదాయం పెంచుకోవడానికి ప్రయత్నం చెయ్యండి. కుంభకోణాలు వెలికితియ్యండి, దొంగభూములు పట్టుకోండి. ఎక్కడ నల్లడబ్బు ఉందో పట్టుకోండి. సింగరేణి వంటి చోట్ల కుంభకోణాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టండి. ఇవన్నీ చేస్తే కొంత డబ్బులు వస్తాయి. ముందు అప్పు తీర్చి, బకాయిలు చెల్లించి, ఇక నుండి ఫ్రీ అయిపోయి, చేతులు కడిగేసుకుని, భవిష్యత్తులో మాత్రం జాగ్రత్తగా ఈ రాష్ట్రాన్ని నడపండి, మేమందరం పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తామని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను, నమస్తే.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి (మునుగోడు):- ధన్యవాదాలు అధ్యక్షా. ఇంతకుముందు కూడా నాకు మాట్లాడే అవకాశం ఇచ్చారు. మా సీనియర్ సభ్యులంతా slow and steady అంటున్నారు. ఎప్పుడూ కూడా ఆవేశం పనికి రాదు, నాకు తెలుసు. మధ్యమధ్యలో కొన్నిసార్లు అది కూడా అవసరమే. ఆవేదన కొన్ని సార్లు ఆవేశం రూపంలో బయటకొస్తేనే అటు ప్రజల హృదయాలను తాకుతుంది, ప్రతిపక్ష సభ్యులకు కూడా అర్థమవుతుంది. ఒక ఆవేశంతోటి, ఆవేదనను చెప్పాల్సిన విషయాన్ని మామూలుగా చెబితే అది వాళ్లకు అర్థం కాదు అధ్యక్షా. అందుకనే కొంత ఆవేశంకూడా అవసరం. So emotion is very important in our life. సో ఎమోషన్స్‌లో మన ఫ్యామిలి లైఫ్, అదే ఎమోషన్ ప్రజలతో ఉన్న బాండింగ్ వల్లనే ప్రజలు మనకు ప్రేమ, అధికారం ఇస్తారు కాబట్టి emotions are very important in our life. ఇంతకుముందు హరీష్‌రావు గారు మాట్లాడుతుంటే, నేను మధ్యలో మాట్లాడాల్సివచ్చింది, ఎమోషనల్‌గా. ఒప్పుకుంటా అధ్యక్షా. ఎందుకంటే ఆయనలాంటి సీనియర్ వ్యక్తులు అలా మాట్లాడేసరికి బాధ అనిపించి, మధ్యలో మిమ్మల్ని మైకు అడిగి, మీ పర్మిషన్‌తో అలా మాట్లాడవలసిన అవసరం వచ్చింది, అలా

మాట్లాడాను. హరీష్‌రావు గారు మాట్లాడిన తరువాత, సభ్యులు శ్రీ మదన్‌మోహన్‌గారు మాట్లాడారు. కొన్ని సార్లు సభ హుందాతనం తగ్గుతుంది కాబట్టి, కొన్ని సందర్భాలలో నేను ఆవేశపడి ఉండొచ్చు. ఎందుకంటే ప్రజలు మనని ఎన్నుకుని, వారి సమస్యల గురించి ఇక్కడ మాట్లాడతారని భావించి మనని ఇక్కడికి పంపిస్తే .....

శ్రీ టి. హరీష్‌రావు:- మిత్రులు రాజగోపాల్‌రెడ్డిగారు తమ ఆవేదన వ్యక్తం చేశారు, I appreciate. నిజంగా కూడా ఆ ఎమోషన్‌ని నేను అర్థం చేసుకున్నాను. కాని వారితో నేను ఒకటే మాట అంటాను. న్యాయం అనేది అందరికీ ఒకే రీతి ఉండాలి, సభ అనేది అందరికీ ఒకే విధంగా ఉండాలి. ముఖ్యమంత్రిగారు ఇందాక లేచి నేను ORR tender రద్దు చేయమని నేను అన్నాను. కాని ముఖ్యమంత్రిగారు ఏమన్నారు, హరీష్‌రావు గారు ఎంక్వైరీ వేయమన్నారు. నేను అనని మాటను అని, ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. ఏమనంటే–హరీష్‌రావు గారి డిమాండ్ మేరకు ఎంక్వైరీ వేస్తున్నాము అని సభను, ఈ రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టించారు. హౌస్ రికార్డ్స్ వెరిఫై చెయ్యండి, హౌజ్ adjourn చేసి వాస్తవాలు తెలుసుకోండి. ఇలా mislead చేయడం ఎవరికి కూడా మంచిది కాదు.

శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి:- అధ్యక్షా, ఇందాక హరీష్‌రావు గారు ఏదైతే మాట్లాడారో అది నిజం. ఒక సారి అగ్రిమెంటు అయిన టెండరు రద్దు చెయ్యాలి అంటే, దాని మీద విచారణ జరగాలి. విచారణ జరగకుండా ఎట్లా రద్దు చేస్తారు? భారతదేశ చరిత్రలో ఉందా? ఒక టెండరు రద్దు చెయ్యాలి అంటె, ముందు విచారణ చెయ్యాలి. అంటే మీరు ఇన్‌డైరెక్టుగా అడిగింది ఏమిటి? విచారణ చేసిన తరువాతనే రద్దు చేయగలుగుతారు. దానిలో తప్పులు తేలిన తరువాతనే రద్దు చేయగలుగుతారు. అది విస్మరించి, గౌరవ ముఖ్యమంత్రిగారు ఏదో మాట్లాడారు అంటున్నారు. మీరు రద్దు చేయమన్న మాట నిజం కాదా? దాని అర్థమేంటి? విచారణ చెయ్యమనే. ఒకసారి అగ్రిమెంటు చేసిన తరువాత దాన్ని ఎలా రద్దుచేస్తారు? విజిలెన్సు ఎంక్వైరీనా, ఇంకొకటా, మరొకటా, ఎంక్వైరీ చెయ్యకుండా ఎలా రద్దు చేస్తారు? వారు చాలా సీనియర్ మోస్ట్ మంత్రిగారు. అనుభవం ఉన్నవారు, వారికి అన్ని విషయాలు తెలుసు. ఒకటి ఏదన్నా రద్దు చెయ్యాలి అంటే ఏదో గాల్లో పేపర్ వస్తే రద్దు చెయ్యలేరు. అది మాజీ మంత్రిగారు గమనించాలని కోరుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- పొంగులేటి గారూ, ఆ రోజు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి రాగానే ఈ టెండర్లు రద్దు చేస్తాము అని ప్రకటించింది మీరు, నెంబర్ వన్. నెంబర్ టు– భట్టిగారు లేచి పదే పదే మేము మీలాగా అమ్ముకోలేదు అంటున్నారు. అంటే మీకు అంత ఇష్టం లేకపోతే రద్దు చెయ్యండి, వాపసు తీసుకోండి అని నేను అన్నాను. దాంట్లో తప్పేముంది?

శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:- మాజీ మంత్రిగారూ, మీరు అన్నదానినే నేను repeat చేస్తున్నా. రద్దు చేయమని ఆయన అన్న దానినే నేనిప్పుడు చెబుతున్నా. రద్దు చెయ్యాలి అంటే ముందు ఎంక్వైరీ చెయ్యాలి. సో రద్దు చేయడానికి ముందు కమిటీ వెయ్యాలి కాబట్టి మీ కోరిక రద్దు చేయడం అనేది ఏదైతే ఉందో అది చెయ్యాలంటే, ఇది ముందు చెయ్యాలని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, మాజీ మంత్రి హరీష్‌రావు గారూ, లోతుగా చర్చ వద్దండీ. నేను కూడా ఆ మాటను వాపసు తీసుకుంటున్నా. నేను అనలేదుగాని, పక్క సభ్యులెవరో అన్నట్లు ఆ మాటను తనే ఉచ్చరించి, on the record, మైకులో ఆ wordని ఉపయోగించినందుకు నాకు బాధనిపించి, మాట్లాడినా. ఆ మాట అనడం తప్పే, మీరు ఆ మాటని నేను మైకులో ఉచ్చరించడం కూడా తప్పే కాబట్టి ఆ మాటని వెనక్కు తీసుకుంటున్నా. ఎందుకంటే ఇంకా ప్రభుత్వానికి నాలుగేళ్ల సమయం ఉంది. ఒక సంవత్సరం అయిపోయింది, ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది. సినిమా అంటే, ఇప్పటికిది ఓన్లీ ట్రెయిలరే. ప్రజలెనుకున్న ప్రభుత్వానికింకా నాలుగేళ్ల సమయం ఉంది. ప్రజలు మీకు పదేళ్లు అవకాశం ఇచ్చినప్పుడు, మేం పదేళ్లు భరించినం. వాళ్లు

ఎన్ని చెప్పినా విన్నం. మా ప్రతిపక్షాన్ని లేకుండా చేసినా, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినా, భట్టిగారి నాయకత్వంలో మేం అవమానాలు భరించి, అక్కడ కూర్చుని, తెలంగాణ ప్రజల కోసం ఆరోజు భరించుకున్నం. మా పదవి తీసుకున్నారు. పోరాటం చేసినం, ప్రజల గొంతు వినిపించినం. కాని పదేళ్లు మీరు అధికారాన్ని అనుభవించి వాళ్లకి ఆశ చూపించి, మాటిచ్చి, మోసగించి ఆఖరికి సర్పంచులకి బిల్లులు ఎగ్గొట్టి , రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన తరువాత మాకు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించి, ఇక్కడ కూర్చోబెట్టి ఒక సంవత్సరం కూడా కాలేదు, ఎంత హంగామా చేస్తున్నారు అధ్యక్షా. హరీష్ రావుగారు ఆ భాష మాట్లాడొద్దు, రోజుకొక డ్రెస్‌లో వచ్చి, నిరసన తెలుపుతున్నారు. ఏం మునిగిపోయిందని? ఏవన్నా స్కాములు జరిగినాయా, మేం మంచి పనులు చేస్తున్నాము. ఆగం చేసిన తెలంగాణను మా భట్టిగారు, మరియు ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో గాడిన పెడుతున్నాము. మేము అప్పులుచేస్తున్నామని హరీష్‌రావు గారు అంటున్నారు. మీలాగా మేము అనవసరంగా అప్పులు చేయడం లేదు. ప్రాజెక్టుల పేరు మీద, అనవసరంగా యాదాద్రి పవర్‌ప్లాంటు, కాళేశ్వరం ప్రాజెక్టు, కాంట్రాక్టర్ల కోసం, కమీషన్ల కోసం ఈ అప్పులు చేయడం లేదు. భట్టిగారు ఇప్పటికి వందసార్లు చెప్పారు. మళ్లా చెబుతున్నా, మీరు చేసిన అప్పులకు, మిత్తీ కట్టాలి, అసలు కట్టాలి. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలి.

5.30 సా. మీరు బడి పిల్లలను గాలికి వదిలేసారు. విద్య, వైద్యం విషయంలో పేదలను గాలికి వదిలేసారు. వారందరికీ బడి, ఆసుపత్రులు నిర్మించాలి. వారికి మీ సేవలు కావాలి. మంచి పనులు చేయాలి. దీని కోసం అప్పు చేస్తున్నాము కాని, కాంట్రాక్టర్ల కోసం, కమీషన్ల కోసం అనాలోచితంగా అవసరం లేకున్నా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అప్పు చేయదు. ఇది జాతీయ పార్టీ. తెలంగాణను ఇచ్చినపార్టీ. ఒకవ్యక్తిఅనుకుంటే నిర్ణయం తీసుకొని..., యాదాద్రి పవర్ ప్లాంట్ వద్దని అన్నాను. తక్కువ ధరకే కరెంట్ దొరుకుతుంది అన్నాను. ఎక్కువ ధరకు మిత్తికి తీసుకొచ్చి రూ.40 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టు కడితే, ఈ రోజు యూనిట్‌కు దాదాపు రూ.9/- పడుతుంది. బయట మార్కెట్‌లో తక్కువకు దొరుకుతుంది. అసలు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చేవి చాలా కాస్ట్‌లీ వాటర్. ప్రపంచంలో కాస్ట్‌లీ వాటర్ ఏదంటే కాళేశ్వరం నీళ్ళు. అనవసరంగా గ్రావిటీ ద్వారా వచ్చే తమ్మిడి హట్టిని కాదని మూడు లిఫ్ట్‌లు పెట్టి కూలిపోయే ప్రాజెక్టు కట్టి అప్పు చేశారు. అప్పుల కుప్ప చేసిన రాష్ట్రాన్ని బాగు పరుస్తున్నాము. మళ్ళీ మళ్ళీ చెప్తున్నామంటే,

اکبر صاحب نے کہا کہ آپ اس کے بارے میں کتنے بار بولوگے۔ ہمیں دکھ ہے۔ ہم نے حیدرآباد کے ساتھ ریاست تلنگانہ اس لئے حاصل کیا کہ یہ ایک مالدار ریاست ہے۔ اس ریاست کو قرض لینے کی ضرورت نہیں ہے۔

పలు రాష్ట్రాలకు అప్పులివ్వాల్సిన పరిస్థితుల్లో ఉండాల్సిన రాష్ట్రాన్ని వీళ్ళు చేసిన తప్పుల వల్ల అప్పులపాలైంది. ఆ బాధ మాకు ఉంది కాబట్టి, ఎన్నిసార్లు వారు మాకు అడ్డంకులు సృష్టించినా, అన్ని సార్లు ఈ సభ ద్వారా తెలంగాణ ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉండడంతో ఇదే చర్చను మళ్ళీ మళ్ళీ పెడుతున్నాము. మీరు ఎన్నిసార్లు అడ్డంకులు సృష్టించినా తెలంగాణ ప్రజలకు నిజాలు, నగ్నసత్యాలు మీరు చేసిన నిర్వాకం గురించి చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. దీనితోపాటు గాడిలో పెట్టాల్సిన బాధ్యత కూడా ఈ ప్రభుత్వంపై ఉంది. ఈ రోజు భట్టి గారి నాయకత్వంలో ప్రతి పని అనవసరంగా కాకుండా, ప్రయారిటీ ప్రకారం ప్రాజెక్టులను తీసుకొని వెంటనే సాగులోకి వచ్చే పనులే చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. అంటే అది మంచి పనే కదా అధ్యక్షా. వీళ్ళు పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును అప్పు తెచ్చి కట్టారు కానీ దానికి ఇంతవరకు ఎన్‌జీటీ క్లియరెన్స్ లేదు. సెంట్రల్ వాటర్ కమిషన్ అప్రూవల్ కూడా లేదు. ఎటువంటి అప్రూవల్ లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాజెక్టు స్టార్ట్ చేశారు. మా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా దేవరకొండ, మునుగోడుకు నీళ్ళు రావాలంటే, పైన టన్నెల్ హెడ్‌వర్క్స్ స్టార్ట్ చేయాలి. ఎక్కడి నుండి తేవాలో డిసైడ్ చేయలేదు. కాబట్టి రిజర్వాయర్ల పేరు మీద రూ.5 వేల కోట్లు మిత్తికి తీసుకొచ్చిన పైసలు ఖర్చు పెట్టారు. రిజర్వాయర్లు పూర్తైన కానీ, కాలవల నుండి నీరు రాలేదు. దీనికి మేం ఏం అనాలి అధ్యక్షా. రూ.5 వేల కోట్లకు మిత్తి ఏ విధంగా కడుతున్నావు. ఆ రూ.5 వేల కోట్లు కాస్త రూ.20 కోట్లకు చేరుకున్నది. అధ్యక్షా, నేను చదువుకున్న వ్యక్తిని. ఇరిగేషన్ ప్రాజెక్టులు గాని, రోడ్లు గాని, కరెంట్ విషయంలో కొంత

అనుభవం ఉంది. 2018వ సంవత్సరంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మా సభ్యులను తీసుకెళ్ళారు. మేము పూర్తి పక్షం 15 మంది సభ్యులుంటే కనీసం మాట్లాడేవాళ్లం కానీ, ప్రతిపక్షంలో మా గొంతు నొక్కేసి కనీసం మమ్మల్ని మాట్లాడనీయలేదు, ప్రతిక్షం లేకుండా చేశారు. మా సలహా, సూచనలు తీసుకోలేదు, కనీసం లెక్క కూడా చేయలేదు. ఎక్కువ మాట్లాడితే తీసుకెళ్ళి బయటపడేశారు. గతంలో ఈ నిర్వాకం జరిగింది. నేను ఏమి మాట్లాడలేను. హరీష్‌రావు గారో, కేటీఆర్ గారో మిగతా మంత్రులు ఆనాటి ముఖ్యమంత్రి ఈనాటి ప్రతిపక్ష నాయకుడికి చెప్పే దమ్ము వీళ్ళకు ఉందా? ఆయన కూర్చోమంటే కూర్చోవాలి, లేమ్మంటే లేవాలి. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ కూడా ఆయనే యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టాలా, వద్దా అనే నిర్ణయం కూడా ఆయనదే. ఒకే ఒక్కరు నిర్ణయాలు తీసుకునేవారు. పదిమందితో ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే ఈ రోజు ఈ రాష్ట్ర పరిస్థితి ఇట్లా ఉండేది కాదు, ఈ రాష్ట్రం ఆగం అయ్యేది కాదు, మనమందరం బాధపడేవాళ్ళము కాదు. (ఈ సందర్భంగా పలువురు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.) ఆయన వినడు అధ్యక్షా, అందుకే అన్నాను. హరీష్ రావు గారూ, మీకు కోపం వస్తుండొచ్చు. అప్పు చేసిన వారు, ఆగం చేసినవారు ప్రతిపక్ష నాయకుని హోదాలో ఫామ్ హౌస్‌లో ఉన్నారు. వీరు మనకు సహకరించడం లేదు. (బిఆర్ఎస్ పార్టీ సభ్యుల అభ్యంతరం వ్యక్తం చేశారు) మరీ మాకు సహకరించండి. ఆయన తప్పు చేసిండు దాన్ని మేము చక్కదిద్దుతున్నాము. ఆయన పెద్దమనిషి రానని అన్నారు. మంచి పనులు చేస్తే, కనీసం మీరైన సహకరించండి. ఇదేంటండి మాకు బాధ అనిపిస్తుంది? అధ్యక్షా, ఈ రోజు తెలంగాణ రాష్ట్రప్రజలు మా మీద నమ్మకంతో మాకు అధికారం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మాండంగా, నిజాయితీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్ణయాలు తీసుకుంటాం. వాళ్ళు తీసుకున్నట్లుగా మేము నిర్ణయాలు తీసుకోము. కాంగ్రెస్ పార్టీలో నిర్ణయం ఒక వ్యక్తి చేతిలో ఉండదు. మంత్రి వర్గం, ముఖ్యమంత్రి గారు అందరు కలిసి కూలంకషంగా చర్చించి అఖిలపక్షం వారిని సంప్రదించి ఏ ఏ నిర్ణయాలు తీసుకోవాలో ఒకటికి వందసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు. అది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఆ పని మీరు చేయలేదు. మేము ఆ పని చేస్తాము. అధ్యక్షా, వారికి మా మాటలు నచ్చవు. ఎందుకంటే, ఇవి నిజాలు, నగ్నసత్యాలు. యాదాద్రి పవర్ ప్లాంట్ గాని, కాళేశ్వరం గాని, సీతారామ ప్రాజెక్టు ఏదైనా గాని అనవసరంగా ఎస్టిమేటెడ్ కాస్ట్ పెంచి లక్షల కోట్ల రూపాయలు అప్పుల పాలు చేశారు. ఓఆర్ఆర్ విషయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు క్లారిటీ ఇచ్చారు. ఎంక్వైరీ చేస్తే నిజనిజాలు తెలిస్తే టెండర్ రద్దు చేయవచ్చు. పెద్ద కుంభకోణం ముప్పై సంవత్సరాలు ఆదాయం వచ్చే కామదేనువును రాజకీయాల కోసమని, ఓట్ల కోసమని అప్పటికప్పుడు రైతు రుణమాఫీ చేసేందుకు తక్కువ ధరకు అమ్ముకున్నారు. అదే ఉంటే 30 ఏండ్లలో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.2 లక్షల కోట్లు ఆదాయం వచ్చేది. రూ.2 లక్షల కోట్లు ఆదాయం వచ్చే ఓఆర్ఆర్ ప్రాజెక్టును వారు రూ.7 వేల కోట్లకే తప్పుడు ఆదాయం చూపించి ఖర్చు ఎక్కువ అవుతుంది, ఇన్‌కమ్ తక్కువ అవుతుందని చెప్పి బాంబే పార్టీకి, మహారాష్ట్ర వ్యక్తికి చీకటి ఒప్పందం చేసుకొని అమ్మేశారు. ఈ రోజు తప్పకుండా అది బయటికి వస్తుంది. ఏ విషయమైనా నిజం నిప్పులాంటిది. అన్ని విషయాలు బయటికి వస్తాయి అధ్యక్షా. హరీష్‌రావు గారు మళ్ళీ మాట్లాడుతారు.

మిస్టర్ స్పీకర్:- పూర్తి చేయండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, రెండు నిమిషాలు అయిపోయింది. ఎందుకంటే, గతంలో చెప్పిన మళ్ళీ చెప్తున్నాను. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఎవరైనా సరే, మాటల్లో వారిని మించిన వారు ఎవరూ లేరు. మాటల చతురతను హరీష్‌రావు, కేటీఆర్ గార్లకు ఎందుకో భగవంతుడు అట్ల ఇచ్చుండు. హరీష్‌రావు గారు మోస్ట్ క్యాపబుల్ పర్సన్. ఆయన్ని ఎందుకు మెచ్చుకుంటున్నానంటే, ఆయన మామ మాట జవదాటడు అధ్యక్షా. పర్సనల్‌గా పోవట్లేదు. వ్యక్తి గతంగా ఏమి పోవడం లేదు. మీరు ఆశలు చూపించి పదేళ్ళ పాలనలో చేయలేదు. ఈ కాంగ్రెస్ పార్టీ అభయహస్తం ఇచ్చి ఐదేళ్ళలో చేస్తుంది. (చెయ్యి మరి అని బిఆర్ఎస్ సభ్యులు అన్నారు) మీరు సమయం ఇవ్వండి. హరీష్ రావు గారూ, మేము కూడా చదువుకున్నాము. తెలంగాణ ఉద్యమంలో ఉన్నాము. పార్లమెంట్ సభ్యునిగా తెలంగాణ కోసం

కొట్లాడాను. మాకు కూడా తెలంగాణ అంటే కమీట్‌మెంట్ ఉంది. మీకు సమయమిచ్చినప్పుడు మీరు ఏం చేశారో ప్రజలు చూశారు. మాకు ఇప్పుడిప్పుడే అవకాశం వచ్చి సంవత్సరం పూర్తి అయింది. ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో, మా డిప్యూటీ సీఎం భట్టి గారి నాయకత్వంలో, ఉత్తమ్ కుమార్ నాయకత్వంలో చాలామంది సీనియర్ సభ్యులున్నారు. మీ దగ్గర వన్‌మ్యాన్ షో. ఇక్కడ మేము చాలా చదువుకున్న వాళ్ళం. భట్టి గారి దగ్గర మా మాటను మాట్లాడే స్వేచ్ఛ మాకుంది. మా ముఖ్యమంత్రి గారి ఏదైనా నిర్ణయం తీసుకుంటే అట్ల కాదు ఇట్లా అని మాట్లాడి విద్య, వైద్యం, రోడ్ల వంటి విషయంలో ఇప్పుడే వెళ్ళి వారిని కలిసి వచ్చాను. గతంలో గ్రామాల్లో రోడ్లు బస్సులు, కార్లు వెళ్ళడానికి ఉండేవి కావు. గ్రామాల్లో రోడ్లు 3.75 మీటర్ల విడ్త్ ఉండాలి. ఇప్పుడు గ్రామాల్లో బస్సులు, ట్రాక్టర్లు, కార్లు నడుస్తున్నాయి కాబట్టి కనీసం రోడ్డు విడ్త్ 7 మీటర్లకు పెంచాలని ముఖ్యమంత్రి గారికి చెప్తే వెంటనే ఒప్పుకొని రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీరాజ్ ద్వారా రోడ్లు వేద్దామని చెప్పడం జరిగింది. (ఈ సందర్భంలో పలువురు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.) నేను ఫీల్డ్ నుండి వచ్చిన అనుభవంతో చెప్పాను కాబట్టి, ముఖ్యమంత్రి గారు వెంటనే ఒప్పుకున్నారు. అంటే, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్ళి సలహాలు, సూచనలు ఇచ్చే స్వేచ్ఛా ఈ కాంగ్రెస్ పార్టీ సభ్యులకు, ప్రతి పౌరునికి, ప్రతిపక్ష పార్టీలకు ఉన్నది. కానీ, గతంలో ఈ విధంగా లేదు. మూడున్నర ఏండ్ల ఎమ్మెల్యేగా ఉంటే ఒక్కసారి కూడా సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదంటే అది ఎంతో బాధాకరమైన విషయం అధ్యక్షా. ఇంకోక బాధాకరమైన విషయం ఏమిటంటే, ఈ తెలంగాణ రాష్ట్రంలో నేను సభ్యునిగా ఉన్నాను. పోలీసులను పెట్టి బలవంతంగా మా రిజర్వాయర్ కడుతున్నారు. ల్యాండ్ ఎక్విజేషన్ యాక్ట్ కాదని చెప్పి 120 జీఓ తెచ్చి రైతులను ఆగం ఆగం చేశారు. పోలీసులను పెట్టి బలవంతంగా రైతులను ఖాళీ చేయించారు. వినతి పత్రం ఇద్దామంటే అపాయింట్‌మెంట్ దొరకలేదు. ముఖ్యమంత్రి గారు శాసనసభకు వచ్చినప్పుడు కలుద్దామని ముఖ్యమంత్రి గారి డోర్ బయట రిప్రజెంటేషన్లు తీసుకొని గంటసేపు నిలబడ్డాను. ముఖ్యమంత్రి గారు లోపల ఉంటే ఒక సభ్యునిగా నేను గంటసేపు బయట నిలబడితే, అక్కడున్న అటెండర్, సార్, మిమ్మిల్ని చూస్తే నాకు బాధ అనిపిస్తుంది, కానీ ఏం చేస్తాం సార్ అని అన్నాడు. నేను లోపలికి పోలేదు. మూడున్నర ఏండ్లలో ఒక్కసారి కూడా ప్రజాభవన్‌లో అడుగుపెట్టలేదు. ఆయనకు అవసరం ఉన్నప్పుడు నన్ను, భట్టి గారిని ఒకసారి పిలిపించుకున్నారు. మాకు అపాయింట్‌మెంట్ గాని, చెప్పుకునే అవకాశం గాని ఇవ్వలేదంటే అది మీ పాలన. అంటే, ప్రజలు ఎన్నుకున్న ప్రతిపక్ష సభ్యుని సమస్యలు చెప్పడానికి కూడా అవకాశం ఇవ్వలేదు.

5.40 సా. **SRI AKBARUDDIN OWAISI** (CHANDRAYANGUTTA):- Hon'ble Panel Speaker Sir, I take the opportunity to participate in the Short Discussion on the Outstanding Liabilities of the State. We have discussed this issue umpteen times in the State Assembly. In the first Session of the current Assembly in December 2023, we have discussed this issue. We have also discussed this issue in the Debates of the Motion of Thanks to the Governor's Address, then White Paper on Telangana State Finances and Telangana State Power Sector. Again in February, 2024 we discussed this issue in the Debates on the Motion of Thanks for the Governor's Address, Vote on Account on Budget, Supplementary Estimates, White Paper on Telangana State Irrigation Sector and again in two Appropriation Bills. In the Budget Session in July, 2024, we again debated this issue in the Discussion on the State Budget, Demands of various departments and the Appropriation Bills in the said Session also, Hon'ble Panel Speaker Sir, we have discussed this issue at length during the Question Hour a couple of days ago. And then a privilege motion was given but the Note which was tabled has not mentioned it. This subject is again being taken up because of the privilege motion. But the Minister for Legislative Affairs had come on record stating that is has been taken up because of the privilege motion Sir. Sir, now what I really fail to understand is that there are two things. First and foremost, the important thing is that Sir, when we say that the state finances are in a very bad condition,

loans are increasing and we are facing much hardship and inconvenience, at least I would like to ask whether we are not wasting public money debating the same issue repeatedly again and again. At least we can save that money and spend it on six guarantees. At least, we can do that Sir. This is one thing Sir. The second most important thing is that Sir, there are RBI's figures, there are CAG figures and these are Budget on Account figures. I was going through all that and found that no figures are matching with each other Sir. And in all these debates, there is one thing that we are debating and the Government is trying to convince the opposition parties by saying that the number of loans is not what the opposition has mentioned but the actual number of loans is this. The loans are also being taken from the Corporations. RBI gives a loan figure, but the Government does not accept it and say that it is wrong. All the opposition parties say that this is there in the RBI's Book. So I would say that Hon'ble Minister saheb had spent so much of his energy, effort, and his learnedness and whatever information he has, he passes on to convince all of us. I request him Sir, whatever energy and time we are spending to convince all the opposition parties, from that, 10%, take out some time and why don't you convince the RBI Sir and say that no, my figures are right, RBI, you are wrong. You say that, at least do that Sir, it will save our time, because what is happening Sir, the Government is saying no, this is this and this is this, and the RBI is saying this is that, this is that. Sir, we need to save our time because I don't know how much of money, I am not sure Sir, but we spend lakhs of rupees on one single minute for running this House. So, that money can be spent or can be distributed to the poor and the needy or can be spent on six guarantees. That is very important Sir because it has been promised. Sir, what I feel is that the Government is trying to build a picture by saying that our financial condition is bad, our financial condition is bad. For developmental works there is no money. But what I think is that, it is not true, State has the money Sir, I will just prove it.

Going further ahead Sir, last Sunday, Chief Minister saheb addressed a press conference of the Government to brief about the State's liabilities. By discussing this issue so many times so far, we may set the record as we discussed it so many times. Sir, I may recall that a veteran Congress leader who I used to respect and love him and I would say that I have learned so much from him, Late Janab Konijeti Rosaiah saheb, had set the record by presenting the State Budget sixteen times including seven times in a row, a record in the country. He was the Finance Minister under five Congress Chief Ministers, Dr. Marri Chenna Reddy, N.Janardhana Reddy, Kotla Vijaya Bhaskara Reddy, and Dr.Y.S.Rajasekhara Reddy Sir. I may also point out that Rosaiah saheb as a Finance Minister and later as a Chief Minister, had set the record as the State did not resort to overdraft for a single day during his tenure. Sir, I was young then. When Dr.Y.S.Rajasekhara Reddy saheb was the Chief Minister, I think it was my second term then. So, I used to admire him and he was also the Minister for Legislative Affairs Sir. One man was responsible for the finances of the State and he was also the Minister for Legislative Affairs. We have two people succeeding him, one Mr. Mallu Bhatti Vikramarka saheb as a Finance Minister and the other, Sri D.Sridhar Babu as a Legislative Affairs Minister. So I hope that the legacy and the foundation which has been laid by Rosaiah saheb will continue with these two individuals. Sir, going further ahead, on the other hand, Sri N.Chandrababu Naidu, first as the Finance Minister and later as the Chief Minister in united Andhra Pradesh, and again in Andhra Pradesh after the bifurcation of the State Sir, I was also there in the House when Mr. Chandrababu Naidu was also the Chief Minister Sir, he had set the record as the State Government resorted to overdraft almost every day except for the holidays Sir. Sir, I am going further ahead. Through you, I would like to ask the Hon'ble Finance Minister, Deputy Chief Minister, Mr. Bhatti saheb to tell us as to how many times the State Government has resorted to overdraft during his tenure as Finance Minister

so far. I would like to know about this Sir. We know that the previous Government had also resorted to overdraft and ways and means for most of the working days during its rule, making Telangana one of the top States resorting to this facility from the RBI Sir. Sir, I would like to know the details of the outstanding debt as per the FRBM norms. I know Hon'ble Minister saheb, when he was speaking has mentioned many things, but the Note which has been given, doesn't provide the information. So I want things to come in writing. That is why I am requesting you to kindly let us know the outstanding public debt as per the FRBM norms, Appropriation in Telangana State on its formation on 2nd June, 2014 and the State debt as on 31st March, 2024 and 30th November, 2024 with the data on borrowing, repayments and outstanding debt on the dates Sir. Sir, when I go further, I would also like to tell the Hon'ble Finance Minister that I did my best and tried my best to gather all the figures from all the records which are available in public domain. Sir, if I am wrong, I may be corrected by two learned people here, one is Bhatti saheb as the Finance Minister and Harish Rao saheb as the Ex-Finance Minister. Sir, there is one component i.e. compulsory payments which we have to make. The compulsory payments are interest payments, salaries, wages, pensions and subsidies Sir. Subsidies mean farmers subsidies, electricity subsidies or any other subsidies like bus travel subsidies etc. And if I have to see Sir, the total receipts which include the loans for the last seven months have been Rs.1,25,990 crores. And if we have to see the compulsory payments which we have to make i.e. the interest payments, salaries, wages, pension and subsidies for the last seven months, that comes to Rs.75,728 crores. Sir, the compulsory payment of Rs.75,728 crores which we have to do, if we deduct the same from Rs.1,25,990 crores, the total receipts for the seven months as per the records available is Rs.1,25,990 crores. If we deduct the compulsory payments for the seven months, we are left with Rs.7,180 crores. Sir, this includes Loan, of course it includes loan. If I am wrong, I am sure Hon'ble Finance Minister saheb will correct me and pass on the right information to the people through me or through this House and you can say that Akbar Saheb, this is wrong and this is right so that I can also correct myself Sir. Sir, but if we see the total receipts for the last seven months it has been Rs.1,25,990 crores and the total expenditure has been Rs.1,23,799/- crores. Sir, if we take this seven months receipt with loans and expenditure also, still we are saving Rs.2,190.71 crores.

5.55 సా. So, I really want to understand as to where is the pathetic condition of the State's finances. Every State has a similar condition. Now, I was just listening to the Hon'ble Finance Minister saheb's speech. With all the due apologies to the bureaucrats, I would say Sir that if the BRS Government had failed to manage the finances of the State and they have really brought the State into a dept trap, I would say that the people have rejected them and sent them here to the opposition benches. I fail to understand as to why the same bureaucrat who was leading, is still continuing in the same post.

SRI KOMATIREDDY VENKAT REDDY:- The entire power lies with the Leader and nothing is there is the hands of the bureaucrat.

SRI AKBARUDDIN OWAISI:- Yes, I agree with you. That is why I have said that the people have sent them here towards the opposition and have selected a new Leader by giving him the new responsibility. The people have decided this in the Democracy, but now I am trying to understand as to why the Leader has not changed that bureaucrat who has really created a financial mess in the State.

SRI KOMATI REDDY VENKAT REDDY:- Their leader never used to listen to that bureaucrat.

SRI AKBARUDDIN OWAISI:- It is alright. This is my opinion. Hon'ble Panel Speaker Sir, again I may be wrong, but I would say that I have a Team. People think that Mr.Akbar Uddin

Owaisi comes prepared and delivers good speeches, he has all the facts and figures and everything, but, I am dependent on my Team Sir. In spite of me being the leader of the team, I depend on my Team. Right or wrong information, whatever the information comes to me, I try to verify it to the maximum capacity of my ability. Still if I fail somewhere I am responsible for that since I am the leader. But at the same time, when I go back to my home, I call my Team and I ask them as to why did they provide me this information. Why did you not check this information again and again? Why you did like this? Because of your findings, I have to feel embarrassed. Now, the embarrassment which we are having or which you are saying, is an embarrassment about the State's finances. I would say that the entire Team which was working behind the Finance Minister, the Chief Minister and the Government, should also be held responsible. This is what I think. But still I leave it for your wisdom. The people have given you the verdict to rule the State and have given you the opportunity. You have the right to select the bureaucrats. You can select anybody. You can make anybody work. It is your authority and I cannot interfere in that and I will never interfere in that. I am just airing my view Sir.

While going further ahead, I would also like the Hon'ble Deputy Chief Minister to give the details of the outstanding debt of the State public undertakings for which the State Government has stood guarantee as well as the outstanding debt of the State PSUs for which the State Government did not stand guarantee including the data on the borrowings and repayments and the outstanding debt on the State as on date. Sir, I would like to know the details of the interest payment made by the State Government as well as the State PSUs on guaranteed and non-guaranteed loans in all the financial institutions since the formation of the Telangana State.

(Hon'ble Speaker in the Chair)

Hon'ble Speaker Sir, here I may point out that in the White Paper on the State Finances as well as in his Budget speech on Vote-on-Account Budget and full fledged Budget for the year 2024-25, the Hon'ble Deputy Chief Minister has blamed the previous Government for pushing the State into a debt trap and cited the rise in the State debt from Rs.75,577 Crores at the time of the State formation in July, 2014 to Rs.6,71,751 Crores by the end of 2023-24 financial year. Hon'ble Speaker Sir, now, there is one important point. I know that it is humanly impossible for one individual to really get all the information, but through you I want to make an appeal and a request to the Government and the Finance Minister saheb. When you rise to give the reply, kindly don't give a reply from your own figures. I was listening to the speeches of the Hon'ble Finance Minister, the Ex-Finance Minister, my BJP friends and everybody. Everybody was quoting the CAG and all the other books. The books which they were quoting were right. But, I don't know if they are aware of an important point. Today, the RBI has released this book Sir, State Finances - A study on Budget for the year 2024-25. If you want to give the figures, kindly give the figures from this Book Sir. You don't have to read it Sir. The bureaucrats are there to read the book for you. You don't worry. They will give it to you Sir. Very competent and nice people are there. They can read it and can give it to you. I and my Team do some little bit of research Sir. We are a very small party and not very learned and educated Sir, but we try our level best and do a proper research. Sir, the Hon'ble Deputy Chief Minister addressed a Press Conference in Khammam District on 15th December, 2024 and claimed that the State debt rose to Rs. 7,11,911 Crores as on 31-03-2024. But, according to this Book, now I don't know whether the Bureaucrats might come and tell the Hon'ble Finance Minister about it, he is a very good friend of mine and we have been there for so long, right from Dr.Y.S. Rajasekhara Reddy's time. He was the Chief Whip of the Congress Party, then the Deputy

Speaker and then the Floor Leader. We have worked together and have travelled together to Delhi etc., Mallu Bhatti Vikaramaka saheb is a very close friend of mine. According to RBI's State Finances - A Study on Budget for the Year 2024-25 released by the RBI today i.e. on 19th December, 2024, the total outstanding liabilities including outstanding guarantees rose from Rs.4,32,154 Crores as on 31-3-2024. This is what this Book is saying Sir. But still if we say that no, this is incorrect, I request you to kindly convince the RBI, or else we will ourselves go to the RBI and tell them to believe our figures i.e. your figures. The Hon'ble Deputy Chief Minster has stated that the public debt of the State rose to Rs.72,658 Crores as on 31-3-2014 to Rs.3,89,673 Crores as on 31-3-2024. But, again according to this Book, the RBI's State Finances - A Study on the Budget for the Year 2024-25 released by the RBI today i.e. on 19th December, 2024, the total outstanding liabilities of Telangana State rose to Rs. 72,658 Crores as on 31-3-2014 to Rs.3,93,287 Crores as on 31-3-2024. This is what they are saying Sir. So, the loans of State PUC with the Government guarantee rose from Rs.5,893 Crores in 2014 to Rs.95,462 Crores as on 31-3-2024.

6.05 రా. Sir, lot of time would go in saying that. I am just cutting short with this. But according to R.B.I.'s State Finances, a Study Budget of 2024-25 released by the R.B.I. today i.e. on 19th December, 2024, the Government guarantees rose from zero in 2014 to Rs. 38,867 crore as on 31.3.2024. Sir, the Government's outstanding dues towards Irrigation, Roads & Buildings, Panchayat Raj, Aarogyasree employees, GPF, Mid-Day meals, fees reimbursement bills etc. the total is Rs.40,150 crore as on 31.3.2024. Sir, if we include all these figures quoted by Hon'ble Finance Minister and Dy.Chief Minister, the total outstanding liabilities come to Rs.5,84,070 crore, Rs. 3,89,673 plus Rs. 95,462 plus Rs. 59,414 plus 40,154 but it does not add up to our Deputy Chief Minister saheb's magic figure I would say, of Rs. 7,11,811 crores. It is not matching this magic figure. I don't know from where this magic figure has come. Kindly clarify on that. When you are clarifying on that, first time we had a debate, second time debate, third time debate, fourth time debate, White Paper, Appropriation Bill, Budget, Demands, Questions and again now after 9th time, they say en-number of times. En number of times, we had a discussion on this. Again I repeat, let us go to the RBI and convince our figures. We should convince them or we should send our bureaucrats to the RBI. They are very intelligent and I think that they are the people we should send them and say: Go to the RBI, tell them, fight with them, explain them and make sure that they agree with our figures and change their RBI figures. They should change it. They should do it Sir. Our Minister saheb is trying his level best to convince us, but he is not able to do so, because of the RBI. Now the Bureaucrats would go to the RBI and correct it.

However, the budget documents including the Budget in Brief and the Statement of fiscal policy under FRBM Act shows the State's outstanding public debt at Rs, 4,01,844 crore at the end of March 2024 and it is estimated to rise to Rs. 4,50,918 crore by the end of March 2025. The Hon'ble Deputy Chief Minister saheb and the Finance Minister saheb adds the outstanding debts. Here it is. As the outstanding debt of the State's Public Undertakings with and without the Government guarantees as well as the liabilities of major works and unpaid bills of works and supplies to the State own debt to influence the total debt figure. How is it Sir? Sir, if we are going to continue this, this is going to affect us. It is going to affect us. When we really require loans, because of this blunder and the mistakes, we will not get the loans Sir. Please try to understand this. Just to corner a Government, the Ex-Government, I would say, just to corner the previous BRS Government, please do not risk the future of the State. Do not put the future of the State in dark. This is my appeal to you Sir. Earlier also I had spoken and

said that we want the investors to come to our State. We want the development to come to our State. We want people to come here, because our State is very beautiful. With this stricture you are sending and pushing away the investors from our State. What is happening Sir, the fear of HYDRAA, HYDRAA is so much that the real estate has collapsed. No real estate investor wants to come here. The Government may disagree with me, but there are many of my learned friends here, who are in real estate also. Are you able to sell your small plots? Do you have the buyers? No Sir. Please Sir, don't do this. At the same time, through you I would also add on one more point. When the BRS was in power, which I was fighting for and I remember at that time, KCR saheb the then Chief Minister,s got up and said Akbar saheb, you are right. You can take out the records Sir. Sir, I am coming on record. This is nothing but following the footsteps of BJP led Central Government which has been seeking to restrict Telangana State's borrowing under FRBM Act by clubbing the State borrowing and the loans paid by the State Public Undertakings with the Government guarantee. This is the major point. I would like to repeat this once again. This is nothing but following the footsteps of BJP led Central Government which has been seeking to restrict Telangana State's borrowing under FRBM Act by clubbing the State's borrowing and the loans raised by the State's Public Sector Undertakings with Government guarantees. Sir, the question now arises is that, earlier also I have spoken like if anybody comes to me asking for a loan, what would I see? Does this person has the repaying capacity or not? Is he giving me a proper guarantee or not? When both the things are there, I lend money. I give money. Sir, there is nothing wrong. World over, the economies are run by taking loans. What is the debt and the loan of U.K.? I have those figures, and many developed nations seek loans from the World Bank and from here and there. Sir, we have to take loans and build the infrastructure. But if we have to criticise each other, it wouldn't be right Sir. I really want to caution the Government. Sir, we cannot follow the same yardstick of the Central Government which is harmful to the State's fiscal interests while calculating the State's public debt. Moreover a major complaint of the Congress Members while in Opposition was that, the BRS Government was not showing transparency in the State's finances and it was hiding facts and figures about the actual state of affairs and the State's finances. I remember when Mr. Bhatti saheb was there in the Opposition, he used to say this again and again. He used to come and show me stating: See Akbar saheb, they are hiding this. Sir, now the present Government also seems to be following the footsteps of the earlier Government. When one is not in power, they can tell anything, can demand anything, can show any dream and can make any promises. But when one comes to power, they are compelled and forced to follow the footsteps of the previous Government.

Now, you might feel upset as to what Akbar saheb is telling. I will tell you now. Sir, the fiscal policy statement under FRBM has to give all details required under the A.P. FRBM Act and Rules framed thereunder adopted by the Telangana Government. These include a series of forms. Harish Rao saheb might also know this. He might know this as they also used to hide important information.

Sir, the Forms include F1, F2 and F3 and Forms D1 to D10. Sir, many Members would not know as to what I am telling about these Forms. But Sir, these include.... However the statement of fiscal policy tabled by the Dy. C.M. saheb now and earlier by the BRS, full details are not provided in F1, F2 and F3 Statements as per the Rules and the Laws. If I am wrong please correct me. Why are you hiding this information? Why don't you table this? Let the people know. When you are having this debate again and again, I think this is the 9th or more than the 9th time where I was here seeking a clarification, demanding and requesting the Government to kindly include a series of Forms F1, F2 and F3 and Forms D1 to D10. I have

also been requesting for full details to be provided in F1, F2 and F3 Statements as per the Rules.

6.20 రా. I know that Bhatti saheb is a staunch follower of Dr. Y.S. Rajasekhara Reddy saheb because I have seen him and it was Dr. Y.S. Rajasekharara Reddy saheb who came in power and I was there and I still remember Dr. Y.S. Rajasekhara Reddy saheb's speeches and Roshiah saheb's speeches about IMG Bharata. They were the people who wanted to cancel the allotment of land. What was the reason for it Sir? The Company formed today and land was given to it two days later. Am I right Sir? Only within two days Sir. Many stalwarts were there behind it who are not in this House now. They went away and are there somewhere. I do not want to name them. My friend, Bhatti saheb has understood it. Sir, the legal dispute dates back to 2003 when the then the TDP Government allotted 850 acres of land on the outskirts of Hyderabad to the company for development of standard sports facilities. However, three years later the Congress Government headed by Dr. Y.S. Rajasekhara Reddy labelled the allotment as a scam and cancelled the land allotment along with the MoU. Pronouncing its verdict, the High Court found no merit in the Writ Petition and dismissed it. An extent of 400 acres of land was allotted at Gachibowli in Serilingampally Mandal and 450 acres were allotted at Mamidipally in Saroonagar Mandal apart from the land admeasuring 01 to 06 acres in the area of main road from Banjara Hills to Shilpavaram at a throwaway rate of Rs.50,000/- per acre Sir! So, the current land price in Gachibowli and Mamidipally areas, I don't know, because I am not into real estate business. So, I really don't know, but I think it is above Rs.50,000 per acre and 850 acres are worth of Rs.42,500 Crores. KTR saheb has mentioned its price even more. So, now the Telangana Government can auction these parcels of land which were allotted to IMG Bharata. This may fetch the Government about Rs.42,500 Crores. This may also provide the much needed relief to the cash trap Government. When I come to the subject of Revenue, I will give you all the details of the precious lands. One such land was there in the gap area which means a government land, but regularization has also been done for the Government land. I will give you all the details when speaking on the subject of Revenue. You have mentioned about the allotment of land for the IMG Bharata, but Hon'ble Speaker Sir, the matter is sub judice Sir. They have gone to the Supreme Court. I am saying this with the intention that the bankers may listen to me and that their Commission would be stopped. Sir, through you, I would like to demand the Telangana Government to take steps to oppose the appeal of IMG Bharata in Supreme Court against the High Court's verdict. Sir, it is very important. We cannot lose such a precious land and at the same time Sir, I request the Hon'ble Finance Minister when he rises to give me the reply, kindly give me the replies as per the release of the RBI. Sir once again we say that we are here to support him if needed. Let us go to the RBI and say that our State's Deputy Chief Minister, Finance Minister saheb's statements and our Finance Department's Bureaucrat's statements are these, kindly accept this and delete your figures. All our co-operation and support is there to Delhi. Sir, I thank you very much for giving me this opportunity.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు, శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు.

శ్రీ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి (మహబూబ్‌నగర్):- ధన్యవాదాలు అధ్యక్షా, ఇదే హౌస్‌లో గత సంవత్సరం ఆర్థిక రంగం మీద గౌరవ ఆర్థిక శాఖామాత్యులు శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. ఆరోజు చర్చ కూడా జరిగింది. శ్వేత పత్రం చూసిన తరువాత, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో గతంలో పని చేశాను కాబట్టి, ఎక్కువ లేకున్నా కొద్దో గొప్పో అనుభవం ఉంది. అది చూసి కొద్దిగా భయం వేసింది. అరే, ఇన్ని రకాల ఆటుపోటులు మనకు కనబడుతున్నాయి, వీటిని ఎదుర్కొని, ఈ 6 గ్యారెంటీలు, రుణమాఫీ, రైతుబంధు, ఇతర సంక్షేమ

కార్యక్రమాలు ఎలా చేస్తాము? చేయగలుగుతామా? మన గవర్నమెంట్ successful అవుతుందా అని చాలా భయాలున్నాయి. కానీ, ఒక సంవత్సరం తిరిగిన తరువాత ఆర్థిక క్రమశిక్షణతో గతంలో చేసిన తప్పులు మళ్ళీ జరగకుండా, చాలా ఆచీతూచీ, దుబారా ఖర్చులు చేయకుండా ఒక గాడిన పెట్టడానికి విశ్వప్రయత్నం చేశారు మన గౌరవ ముఖ్యమంత్రి గారు, మన గౌరవ ఆర్థిక శాఖామాత్యులు గారు. ఆ రిజల్టే ఈరోజు మనం చూస్తున్నాం.

6.30 రా. కానీ ఒక సంవత్సరం తిరిగిన తరువాత ఆర్థిక క్రమశిక్షణతోటి గతంలో చేసిన తప్పులు మళ్ళీ జరుగకుండా చాలా ఆచీ, తూచీ దుబారా ఖర్చులు చేయకుండా ఒక గాడిన పెట్టడానికి విశ్వ ప్రయత్నం చేశారు మన ముఖ్యమంత్రిగారు, మన గౌరవ ఫైనాన్స్ మినిస్టర్‌గారు. ఆ రిజల్ట్ ఈరోజు మనం చూస్తున్నాం. ఆరోజు వాస్తవంగా తెలంగాణలో ఒకటే అనుకుంటా ఉంటారు సాధారణంగా, క్లిష్టమైన పరిస్థితి ఉన్నప్పుడు దానికి ఎలా పోలుస్తారంటే, చేతులు కట్టేసి, మెడకు బండరాయిని పెట్టి నీళ్లోలోకి తోసేసిండన్న చందాన మాట్లాడుతా ఉంటారు. అటువంటి పరిస్థితే తెలంగాణ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చింది. గతంలో కూడా మనం సభలో ఎన్నో సార్లు చర్చించుకున్నాం. లెక్కలు కొన్ని అటూ ఇటు కావచ్చు, పొరపాట్లు కావచ్చు, కొన్ని మిస్ కావచ్చు ఇవన్నీ కూడా అవుతాయి. వాటిని పాయింట్ ఔట్ చేయడంలో ప్రతిపక్షంవారు తమ పాత్ర పోషిస్తారు. దానిని మేము కాదనట్లేదు, అది వారి హక్కు. కానీ, ఈరోజు కొన్ని వాస్తవాలు కూడా ఈ సభ ద్వారా తెలంగాణ ప్రజలు చూస్తా ఉన్నారు. వాస్తవంగా సమాజంలో చాలా మందికి ఈ ఆర్థిక ప్రయోజనాలు, ఇంట్రెస్ట్‌లు, లోన్స్, FRBM, RBI గైడ్ లైన్స్ ఇవన్నీ తెలియవు. వాళ్ళకు తెలిసింది ఒకటే, ప్రభుత్వం మాకేమి చేస్తా ఉంది? మేము ఆర్థికంగా ఎంత ఎదుగుతా ఉన్నాం? భవిష్యత్తు మాకు మంచిగా అనిపిస్తుందా? మా పిల్లల భవిష్యత్తు ఎలా ఉండబోతోంది? స్కూల్స్ సరిగా నడుస్తా ఉన్నాయా? మా ఊరికి రోడ్లు వస్తున్నాయా? ఇటువంటి వాటి మీద వాళ్ళు ఎక్కువ శ్రద్ధ పెడుతారు, వీటికి డబ్బులెక్కడి నుంచి వస్తాయనేది వాళ్ళకు లీస్ట్ కన్సర్న్ అధ్యక్షా. కానీ, వాటన్నింటినీ ప్రజల యాస్పిరేషన్స్‌ని గ్రామాల్లో ఉన్న ప్రజల ఆలోచనల్ని, మనకొస్తున్న ఫైనాన్సెస్‌ని రెగ్యులేట్ చేసుకుంటూ వాళ్ళకు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కరికి అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఈ బాధ్యతను మేము సక్రమంగానే నిర్వహిస్తున్నామని చెప్పి ఈ ఒక్క సంవత్సర పరిపాలనలో సాధారణంగా ఎవరిని అడిగినా చెబుతారు. ఎందుకు చెబుతారంటే, గతంలో మేమింత అప్పు చేయలేదు అంత చేయలేదని కొన్ని డిస్ప్యూట్స్ ఉండొచ్చు, కానీ, వాస్తవంగా, సంపన్న రాష్ట్రంగా ఉండాల్సిన తెలంగాణ, దేశంలో నెం.1 స్థానంలో ఉండాల్సిన తెలంగాణ, అద్భుతమైన వనరులతో హైదరాబాదుతో కూడిన రాష్ట్రాన్ని మనం ఉద్యమాకార్లమంతా, అన్ని పార్టీలు కలిసి తెచ్చుకున్నాం. ఇటువంటి రాష్ట్రంలో మనం ఇన్ని అప్పులు చేయాల్సిన అవసరం లేకుండేది. ఇదే నేను గౌరవ ప్రతిపక్ష శాసన సభ్యులకు, అప్పుడు అధికారంలో ఉన్న వాళ్ళకు ఖచ్చితంగా ప్రజల మాటగా చెప్పదలచుకున్నాను. ఎందుకంటే, 16 వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌తోని మనం వచ్చాం. అది వాస్తవం. అయితే ఈరోజు ఇంకొక వాస్తవం ఏమిటంటే రూ.66 వేల కోట్లు అసలు, వడ్డీ, instalment plus interest ..సంవత్సరానికి కడుతా ఉన్నామని చెప్పి సాక్షాత్తు మన గౌరవ ఆర్థిక శాఖ మంత్రిగారు చెప్పినారు. దీనిలో ఎక్కడా డిస్ప్యూట్ లేదు కదా, అది వాస్తవమే కదా? మనకున్న వివాదమంతా ఎంత అప్పు మేము చేశాం, ఎంత అప్పు మీరు చేశారు, వారసత్వంగా ఎంత అప్పు మాకొచ్చిందనే పాయింట్ ప్రూవ్ చేయడానికే ఈరోజు వాదోపవాదాలు జరుగుతా ఉన్నాయి. కానీ, ఈరోజు ప్రజల concern ఏమిటంటే, సంపన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ఈరోజు రూ.6,500 కోట్ల రూపాయలు సంవత్సరానికి వడ్డీ instalment కడుతున్న రాష్ట్రం, ఈరోజు రూ.66 వేల కోట్లు వడ్డీ instalments కడుతున్న స్థితికి వస్తే, ఈ రాష్ట్రానికి పది సంవత్సరాల పాలనలో లాభం జరిగిందా, నష్టం జరిగిందా అన్నదే ఈరోజు తెలంగాణ ప్రజల్లో ఆలోచన అధ్యక్షా. గౌరవ సభ్యులు details తో మాట్లాడారు. కొన్ని అప్పులు మావి కావు రూ.72 వేల కోట్లు వారసత్వంగా వచ్చాయన్నారు.

వాస్తవమే, అప్పులు వారసత్వంగా వచ్చినాయి, కానీ, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తరువాత అధికారం ఐతే మనకు వచ్చింది. ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్నారు, మంత్రివర్గంలో కూర్చున్నారు, అధికారం, హంగు, ఆర్భాటం అన్ని వచ్చాయి కదా? మరి మన బాధ్యత కాదా ఆ రూ.72,000 కోట్ల అప్పును తగ్గించి తెలంగాణను సుసంపన్న రాష్ట్రంగా చేయాల్సిన బాధ్యత మన మీద లేకుండేనా అధ్యక్షా? ఈరోజు అది నాలుగు లక్షల కోట్ల రూపాయలని వాళ్ళంటున్నారు, రూ.6 లక్షల 71 కోట్లని అధికారికంగా సాధికారిత లెక్కలతోటి ఈరోజు శ్వేత పత్రంలో అదే చెబుతున్నాం, ఇప్పుడు కూడా అదే చెబుతా ఉన్నాం.

అప్పులు మనవి కావని అంటున్నారు. అలాగే, గతంలో టీఆర్ఎస్ కూడా మాది కాదు, దానిని బీఆర్ఎస్‌కు మార్చివేయమని కూడా వాళ్ళే చెప్పారు. సంతోషం. తెలంగాణ పోయి, భారతం వచ్చింది. తెలంగాణ రాష్ట్రసమితి పోయి భారతీయ రాష్ట్ర సమితి వచ్చింది. అప్పుడు disown చేసుకున్నారు కదా తెలంగాణను. తెలంగాణ వద్దు, కర్నాటక, మహారాష్ట్రాల్లో ఎన్నికల్లో పోటీ చేస్తాం, ఢిల్లీ దాకా పోతాం అని వాళ్ళే అనుకున్నారు, కాదన్నామా? ఈ అప్పులను మాత్రం కాదంటున్నారు. అప్పులతో వచ్చిన అధికారాన్ని మాత్రం పదేండ్లు వాళ్ళు అనుభవించిను, ఇది వాస్తవమా కాదా?

బిడ్డను కన్నాక, బిడ్డ మనది కాకుండా పోతుందా అధ్యక్షా? అందుకే ఈరోజు ఈ రూ. 66 వేల కోట్ల మిత్తీ లేకుండా ఉండి ఉంటే వాళ్ళు అప్పులు క్రమశిక్షణతోటి జాగ్రత్తగా తీసుకొని ఉండి ఉంటే ఆ రూ.66 వేల కోట్లతోటి మనం ఎన్ని పాఠశాలలు బాగుచేసుకుంటుంటిమి, ఎన్ని రోడ్లు వేసుకుంటుంటిమి, ఎన్ని స్కూల్స్, యూనివర్శిటీలు కట్టుకుంటుంటిమి, ఎన్ని అసుపత్రులు కట్టుకుంటుంటిమి? ఇక్కడనే తెలంగాణ ప్రజలు బాధపడుతా ఉన్నారు. అందుకే, గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు ఆరోజు ఒక మాట చెప్పారు. అంబేద్కర్‌గారిని స్ఫూర్తిగా తీసుకున్నారు. తీసుకున్న ప్రతి అప్పు కూడా ప్రజలకు నేరుగా ఉపయోగపడాలి, మేము implement చేసే ప్రతి స్కీం కూడా దళారులు లేకుండా ప్రజలకెళ్లాలె, ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలి, వాళ్ళకు కలకాలం నిలబడే ఆస్తులను వాళ్ళకివ్వాలని చెప్పి ఆరోజు చెప్పడం జరిగింది. ఎన్నోసార్లు ముఖ్యమంత్రిగారు కూడా ఇదే మాట చెప్పారు.

అప్పుల విషయానికి వస్తే ప్రతిపక్షంలోని పెద్దలు ఆస్తుల మాట చెబుతారు. ఏం ఆస్తులు అధ్యక్షా? నిజమైన ఆస్తులంటే మేము ఒక సంవత్సరంలో మేము మా బాటను గతంలో కంటే వేరేలాగ చూపినాం. ఆస్తులంటే పిల్లవాడికి విద్యనివ్వాలి, వాళ్ళకి నైపుణ్యం ఇవ్వాలి. బడులలో infrastructure పెంచాలి, అది 50,60 సంవత్సరాలు నిలబడే ఆస్తులు. అంతేకానీ, కాళేశ్వరమో, ఇంకొకటో రెండు, మూడు సంవత్సరాలలో ఇబ్బందులైపోయి క్రాక్స్ వచ్చిన ఆస్తులు, తెలంగాణ సమాజానికి శాశ్వతంగా నిలిచిపోయే ఆస్తులు కావు. అందుకే, ఈరోజు మేము బడ్జెటులో పెట్టుకున్నప్పుడు కూడా ఒక దార్శనికతతోటి మా మొదటి బడ్జెట్ వచ్చింది, ఇదే వేదిక మీద ఆరోజు కూడా మేము చెప్పుకున్నాం. ఆ బడ్జెట్‌లో ఈ అప్పుల గుదిబండ మాకొస్తదని మాకు ఆరోజు తెలుసు. అయినా కూడా మా బాధ్యతగా తెలంగాణ సమాజం మీద కొన్ని సెక్టార్స్‌లో మేమెప్పుడు కూడా కేటాయింపులు తగ్గించలేదు. వ్యవసాయం, విద్య, వైద్యం కావచ్చు, వీటిలో కేటాయింపులు పెంచుకున్నాం. ఈరోజు దాదాపుగా మార్చి వస్తే సంవత్సరం అవుతుంది, కానీ ఇప్పుడు మనం డిసెంబరులో ఉన్నాం. ఇంకా మూడు నెలలుంది. ఖచ్చితంగా మాకు పూర్తి నమ్మకం ఉంది. ఏదైతే బడ్జెట్‌లో మా ప్రాధాన్యత రంగం అనుకుని కేటాయింపులు చేసుకున్నామో వ్యవసాయం, వైద్యం, విద్య కేటాయింపులు చేసుకున్న దానికంటే ఎక్కువనే ఖర్చుపెడుతాం. ఆ నమ్మకం, విశ్వాసం మాకుంది. ఎందుకంటే, గత పది సంవత్సరాలలో ఏవైతే పొరపాట్లు జరిగినాయో ఆ పొరపాట్లు జరగవద్దని చెప్పి మేము అనుకుంటా ఉన్నాం.

గతంలో కొన్ని అప్పులు మాకు వారసత్వంగా మిగిల్చినారు. ఈరోజు ప్రతిపక్ష సభ్యులు కొన్ని అప్పులు మావి కావు, అవి వేరేవాళ్ళవని అంటున్నారు. తెలంగాణ ప్రజల అప్పులే కదా అది? తెలంగాణ ప్రజల అప్పులున్నప్పుడు కొత్త అప్పు తీసుకునేటప్పుడు ఈ అప్పును

మనం తీర్చుకోవాలని చెప్పి మనం ప్రాక్టికల్‌గా ఆలోచన చేసి ఉంటే, ఈరోజు ఇంత పెద్ద డిబేట్ మనం చేసుకోవాల్సిన అవసరముండేది కాదు. ఒక్కటి మాత్రం వాస్తవం. ఇంత కష్టక ఉన్నా కూడా, ఇంత ఇబ్బందులు రాష్ట్రానికి వస్తున్నా కూడా మా డెప్యూటి సి.యం. మాత్రం ఒక అద్భుతమైన కార్యక్రమం చేశారు. నాకొకటి గుర్తుకొస్తుంది, నేను చెబుతాను.. గతంలో బృందావనంలో దేవేంద్రుడు వాళ్ళ మీద కసితో రాళ్ళ వర్షం కురిపించి, మెరుపులు, పిడుగులు వాళ్ళ మీద పడేట్లు చేసిండు. ఈరోజు కూడా మన ఆర్థిక పరిస్థితి మీద అప్పుల బండలను గత ప్రభుత్వం మన మీద వేస్తా ఉంటే, ఆరోజు శ్రీ కృష్ణుడు గోవర్ధనగిరిని ఎత్తి ఆ బృందావనం ప్రజలను రక్షించినట్లు మా ఆర్థికశాఖా మంత్రిగారు క్రమశిక్షణతోటి, బాధ్యతతోటి ఈ అప్పుల సుడిగుండంలో తెలంగాణ రాష్ట్రం చిక్కుకోకుండా మన తెలంగాణ ప్రజలను కాపాడిండు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. దానికి చాలా నిగ్రహం కావాలి. మాటల గారడి ఏదైనా ఉండవచ్చు. అంకెలల్లో ఏవైనా చూపవచ్చు. కానీ, వాస్తవ పరిస్థితులకనుగుణంగా ఏ రూపాయి ఎక్కడ ఖర్చుపెట్టాలో, కడుపుకట్టుకొని ఈ ఒక్క సంవత్సరం చాలా ఇబ్బందులు పడ్డాం. ఎన్నో సార్లు మా ఆర్థిక మంత్రిగారి దగ్గరకు పోయినాం. మాకు బిల్స్ పెండింగ్‌లో ఉన్నాయి, అవున్నాయి, ఇవున్నాయి అంటే చాలా ఓర్పుగా చెప్పారు.. అయ్యా ఆర్థిక పరిస్థితి ఇలా ఉంది. ఈ ఒక్క సంవత్సరం మీరు ఓపిక పట్టండి. మేము రైతు ఋణ మాఫీ చేసుకున్నాం, అలాగే పెండింగ్ బిల్స్ కూడా వారసత్వంగా వచ్చినాయి. వాటన్నింటినీ క్లియర్ చేసుకుందాం. Next year మీకు మంచిగా ఇస్తానని సర్ది చెప్పి వారు మమ్మల్ని సర్ది చెప్పి ఇంత ఆవేశంగా ఎమ్మెల్యేలున్నా కూడా వారు చాలా నిబ్బరంగా, నిగ్రహంతోటి మాకు వివరాలు చెప్పి పంపించారు. ఎమ్మెల్యేలందరం కూడా అర్థం చేసుకున్నాం.

6.40 రా. మా ఎం.ఎల్.ఏలు అందరం కూడా అర్థం చేసుకున్నావము అధ్యక్షా. వాస్తవంగా ఒక సంవత్సరంలో మా కొత్త ప్రభుత్వం వచ్చింది ఎన్నో నిధులు మా నియోజకవర్గానికి వస్తాయని మేమెంతో ఆశ పడ్డాము. కానీ ఉన్న ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని ఇచ్చిన దానితో తృప్తి పడి మేము ప్రజలకు సేవ చేసుకుంటున్నాము.

రూ.40 వేల కోట్ల పెండింగు బకాయిలు ఉన్నాయి అధ్యక్షా. ఇది చాలా క్రిస్టల్ క్లియర్‌గా .. దానిమీద పెద్దగా ఎవరూ డిస్కషను పెట్టలేదు. అన్నీ బిల్లుల పెండింగులు కూడా దీనిలోకి వస్తాయి. ఈ సభలో అనేక సార్లు చాలా మంది చర్చ చేశారు. పంచాయితీలకు బిల్స్ ఇవ్వడం లేదు. చిన్న కాంట్రాక్టర్లకు ఇబ్బంది అవుతావుంది. ఆఖరుకి మెస్ చార్జీలు, డైట్ చార్జీలు సప్లై చేసే వాళ్లకు కూడా మనకు వస్తలేవు అంటే మరి ఎట్లా వస్తాయి? రూ.40 వేల కోట్ల బిల్లులు పెండింగులో పెట్టిన తరువాత వాళ్ళే వచ్చి ఎందుకివ్వలేదు ఎందుకివ్వలేదు అంటే ఏమి సమాధానం చెప్తాము? చంపిన వాడే వచ్చి సంతాపం చెబుతావుంటే ఏమైతది? సమాజం ఎక్కడకి పోతావుంది? ప్రతిపక్షాలు, రాజకీయ పార్టీలు ఏ కోణంలో ఆలోచిస్తున్నాయి?

మా సిపిఐ నాయకుడు సాంబశివరావు గారు చాలా మంచి మాట చెప్పారు. అప్పులు చెయ్యొద్దు, చెయ్యొద్దు అంటే అప్పులు చేయకూడదనా? ఏంది ప్రతిపక్షం వాళ్ల ఉద్దేశ్యం అని? అప్పులు ఉన్నాయి, అది వాస్తవం. ఈ శాసన సభ ఉన్నది అన్నది ఎంత వాస్తవమో, మన ఎం.ఎల్.ఏలు ఇక్కడ కూర్చున్నది ఎంత వాస్తవమో, మీ సమక్షంలో సభ జరుగుతున్నది ఎంత వాస్తవమో, మనం అప్పులు చేశామన్నది అంత వాస్తవం. దానికి మిత్తీలు కడతావున్నాం అది వాస్తవం. 66 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఎవరికీ ఉపయోగపడకుండా ఆ మిత్తీల కొరకు ఫైనాన్సియల్ ఇనిస్టిట్యూషన్లకు, బ్యాంకులకు పోతున్నది అంత వాస్తవం. మరి ఏరోజైనా వాళ్ళు ఒప్పుకున్నారా అధ్యక్షా? ఒప్పుకోవాలి కదా! సరే మేము పొరపాట్లు చేశాము, మీరు చేయకండి అని నాలుగు మంచి సూచనలు ఇవ్వాలి కదా!

నిన్న మాజీ మంత్రివర్యులు గంగుల కమలాకర్ గారు కొన్ని మంచి సూచనలు ఇచ్చారు ఎడ్యుకేషన్ సబ్జెక్టు మీద. మేము ఇవి చేశాము, మీరు ఇవి చేయండని సూచనలు ఇచ్చారు. మేము స్వీకరిస్తాం. అక్బరుద్దీన్‌గారు గౌరవ శాసన సభ్యులు వారూ ఎన్నో సూచనలు ఇస్తావున్నారు. అవి కూడా

మేము తీసుకుంటాం. కానీ ఈరోజు కేవలం చేసిన మంచి పనిని అడ్డం పెట్టుకుని మేము చేసిందే కరెక్టు, మేము చెప్పిందే లెక్క కరెక్టు అని వితండవాదం, విఫల ప్రయత్నం చేయడానికి వారు ప్రయత్నిస్తున్నారు అధ్యక్షా. అది తెలంగాణ సమాజం అంతా కూడా గమనిస్తావుందనే విషయాన్ని నేను మీ దృష్టికి ప్రజల దృష్టికి తీసుకురావాలి అనుకుంటున్నాను అధ్యక్షా. మరి మేము అప్పులు కట్టలేదా అధ్యక్షా? మాకు మెసులుబాటు లేదు. చేతులు కట్టేసి ఉన్నాయి. మెడలో బండరాయి ఉంది. అప్పుల గుదిబండలు ఉన్నాయి. అయినా కూడా ఆర్థిక వ్యవస్థను గాడీలో పెట్టడానికి మేమొక ప్రయత్నం చేశాము. ఇది నిజం కాదా అధ్యక్షా? చేసిన అప్పే చేసి మేము అడ్జెస్టు చేసి మేము రీప్లేస్ చేయలేదా అధ్యక్షా?

కాంట్రాక్టర్ల బిల్లులు రూ.40 వేలు ఉంటే రూ.14 వేల బిల్లులు మేము కట్టలేదా అధ్యక్షా? ఇంకా పెండింగులో ఉన్నాయి వాస్తవమే. అవికూడా మెల్లగా కడతాము. ఇప్పుడు కాకపోతే రెండు నెలల్లో, మూడు నెలల్లో కడతాము. రూ.20 వేల కోట్ల రూపాయలు మా రైతుల రుణమాఫీ తీర్చడానికి మేము కట్టింది వాస్తవమా? కాదా? 25 లక్షల మంది రైతు కుటుంబాలకి వెళితే అర్థం అవుతది. మేము ఎంత కడుపు కట్టుకుని, పైసాపైసా కూడబెట్టుకుని వాళ్ళనీ వీళ్ళని అడిగి, తిప్పలు పడి మా రైతులు రుణమాఫీ చేయాలి, వారిపై ఆర్థిక భారం లేకుండా చేయాలని మా ఆర్థిక మంత్రిగారు చాలా కష్టపడి నిధులు సమకూర్చారు. అవి పూర్తిగా రైతులకు చేరేటట్టుగా మా వ్యవసాయ శాఖా మంత్రిగారు కూర్చుని దాన్ని మెయింటేన్ చేశారు.

కొంతమంది రైతులకు రుణమాఫీ రాలేదు. వాస్తవమే అధ్యక్షా. 25 లక్షల మంది రైతు కుటుంబాలు రుణభారం నుంచి బయట పడ్డాయంటే అది గొప్ప విషయ కాదా? అది కూడా ఇన్ని అప్పులుండి, ఇన్ని కిస్తీలు కట్టుకుంటూ మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే నిజాయితీతో శ్వేతపత్రం ప్రకటించి మాకున్న పరిస్థితి ఇది అని చెప్పి అయినా సరే రైతులకు 20 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ ఇచ్చామంటే ఎంత పెద్ద హృదయం మాకు ఉండాలి అధ్యక్షా. రైతుల పట్ల మాకెంత ప్రేమ ఉండాలి.

మళ్ళీ ఎలక్షన్లు వస్తుంటే కూడా రైతు భరోసా ఇచ్చాము కదా అధ్యక్షా. ఒక్కసారి మిస్ అయిందేమో మన ఆర్థిక పరిస్థితి బాగుండకపోవడం వల్ల. దాన్ని పెద్ద రాద్ధాంతం చేసి, కాంగ్రెసు ప్రభుత్వమే విఫలం చెందింది అనే చందాన వారు ప్రయత్నం చేస్తావుంటే, నిజంగా ప్రజలకోసం పనిచేస్తున్న మా ప్రభుత్వాన్ని ప్రజలు నమ్ముతున్నారు కాబట్టే ఈరోజు మాకిన్ని సీట్లు వచ్చాయి అధ్యక్షా.

ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. అందుకే ఒక చిన్న..లెక్కలు చాలా చెప్పొచ్చు కానీ., హరీష్‌రావుగారు చాలా లెక్కలు చెప్పారు, వారి లెక్కలను కూడా ప్రభుత్వం స్వీకరిస్తుంది. భట్టి విక్రమార్క గారు అతెంటిక్‌గా, అఫీషియల్‌గా వారికి ఉన్న సమాచారాన్ని కూడా సభకు సమర్పించారు. తెలంగాణ పజలకు తెలియజేశారు. మళ్ళీ ఈ అప్పుల డిబేట్ ఈ సభలో రాకూడదనినేను కోరుకుంటున్నాను.

అయితే ఒక్కటి మాత్రం వాస్తవం అధ్యక్షా. 2014వ సంవత్సరంలో రుణాల రీఫైనాన్సింగ్, లోను రీఫైనాన్సింగ్, లోన్ ఫైనాన్సింగ్ కేవలం 14 శాతమే ఉండేది అధ్యక్షా. అంటే లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ దాదాపుగా 14 శాతం లోన్ ఫైనాన్సింగ్‌కు ఉంటే, ఈరోజు దాదాపుగా 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్‌లో 34 శాతం దాకా లోన్ రీఫైనాన్సింగ్‌కు మనం పెట్టాల్సి వస్తుంది అంటే, మన ప్రజలకు చెందాల్సిన డబ్బు అనుసరంగా ఇంకొకరి దగ్గరకు పోతుందనే కదా అర్థం అధ్యక్షా. ఇది బ్యాడ్ మేనేజ్‌మెంట్ కాదా? బ్యాడ్ ఫిస్కల్ మేనేజ్‌మెంట్ కాదా? అని నేను అడుగుతున్నాను.

కానీ భవిష్యత్తులో అటువంటివి జరగ కూడదనే జాగ్రత్తగా ఈరోజు మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. చాలా సోర్సెస్ ఉన్నాయి, రిసోర్సెస్ రెయిజ్ చేసుకోవడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. భూవములు అమ్ముకోవచ్చు, అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం అయింది, కానీ ఇప్పటిదాకా ఒక్క ఎకరా భూమిని కూడ అమ్ముకోలేదు. గవర్నమెంటు టు గవర్నమెంటు చాలా ట్రాన్సర్లు ఉన్నాయి, దాన్ని పెద్దగా భూతద్దంలో చూపించి మేమేదో తప్పు చేస్తున్నాము అని మా మీద బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారు.

సరే, బిఆర్ఎస్ వాళ్ళు సమర్థించుకుంటారు. ఎందుకంటే గతంలో వాళ్ళు భూములు అమ్మారు, కోకాపేట అమ్మారు, అన్నీ పేటలు అమ్ముకున్నారు. కానీ బిజెపి వాళ్ళు కూడా దీనిలోకి రావడమనేది కొద్దిగా ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. ఎందుకంటే వాళ్ళకి గుర్తు చేయాలి, నిర్మలా సీతారామన్ గారు పార్లమెంటులో ఎన్నోసార్లు చెప్పారు. రైల్వే ఆస్తులను మేము మానిటర్ చేస్తామని ఒక అందమైన పదాన్ని వాడితే, రైల్వేస్టేషన్లన్నీ ప్రైవేటీకరణ చేస్తే వాళ్ళు చాలా గొప్పగా చెప్పుకున్నారు. ఎల్.ఐ.సిని ప్రైవేటీకరణ చేస్తే చాలా గొప్పగా చెప్పుకున్నారు. ఎయిర్ ఇండియాని ప్రైవేటీకరణ చేస్తే వాళ్ళు చాలా గొప్పగా చెప్పుకున్నారు, దాన్ని అమ్మకబడ్డరు అధ్యక్షా.

ఒక గవర్నమెంటు డిపార్టుమెంటు నుంచి ఇంకొక గవర్నమెంటు డిపార్టుమెంటుకి రిసోర్సెస్ రెయిజ్ చేయడానికి ఇండస్ట్రియల్ పార్కు చేయడానికి ఇండస్ట్రీస్ తేవడానికి వేల లక్షల మంది మన తెలంగాణా బిడ్డలకి ఉపాధి కల్పించడానికి ఒక వినూత్నమైన ఆలోచనతో ఒక కార్యక్రమం చేస్తుంటే దాన్ని కూడా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. దీనితో ఎవరికి నష్టం అధ్యక్షా?

ఈరోజు వాస్తవంగా రాష్ట్రాల మధ్య పోటీ ఉంది. అటు కర్ణాటక, ఇటు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మధ్యలో పరిశ్రమలకోసం విపరీతంగా పోటీ ఉంది. ప్రాపర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలి. మా శ్రీధర్‌బాబు గారు ఇండస్ట్రీస్ మినిస్టరు అయిన తరువాత అసెంబ్లీ సమావేశాలప్పుడే మనకు కనిపిస్తారు తప్ప ఎప్పుడు చూసినా ఫారెన్ డెలిగేట్స్‌తో, ఇండస్ట్రియలిస్ట్‌తో లేదా విదేశాలల్లో వారితో మాట్లాడుతూ ఉంటారు, ఇదే పని చేస్తుంటారు.

వాస్తవంగా రేపు వారు లెక్కలు సమర్పించాలని కోరుకుంటున్నాను. ఎంతమంది మల్టీనేషనల్ కంపెనీలతో, దేశీయ కంపెనీలతో వారు మీటింగులు పెట్టుకున్నారు. ఎన్ని సఫలీకృతం అవుతావున్నాయి ఎన్ని గ్రౌండింగ్ అవుతున్నాయి ప్రతీరోజూ అల్టర్నేట్ డే మేము పేపర్లో ఒకటి చూస్తున్నాము అధ్యక్షా. వాళ్ళందరూ వచ్చినప్పుడు ఇన్ఫ్రాస్ట్రక్చర్ పార్కులు క్రియేట్ చేయాలి, దానికోసం మనం టిజిఐఐసి ని సెల్ఫ్‌సఫీషియంట్ మోడల్‌లో తీసుకోవాలి. వాళ్ళు డెవలప్ చేసిన తరువాత అది అమ్మితేనే కదా గవర్నమెంటుకు డబ్బులు వచ్చేది. ఇది భూమిని అమ్మడం ఎట్లా అయితది అధ్యక్షా? కొద్దిగైనా.. ఐటి మినిస్టరుగా గతంలో పనిచేసిన వాళ్ళు వాళ్ళకి కూడా అర్థంఅవుతది కదా! అంటే విమర్శ చేయాలి అంతే. ప్రభుత్వాన్ని రాంగ్ సైడ్‌లో చూపించాలి. అంతే తప్ప ఒక మంచిపని చేయబోతున్నారు, వాళ్ళకి సహాయం చేద్దాము, కొద్దిగా కామ్‌గా ఉందాము అని కూడా లేదు.

అవన్నీ ఏమీ అనొద్దట, మన రాష్ట్రం ఫైనాన్సియల్ స్ట్రెస్‌లో ఉందని కూడా అనొద్దట. అదేమో మొదట చెప్పిండట అధ్యక్షా. మొదటి శాసన సభలో ఎందుకు హైదరాబాదు బ్రాండ్ ఇమేజ్, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ తగ్గిస్తున్నారు అని వాళ్ళు మాకు నీతులు చెపితే, అయ్యో పాపం వీళ్ళకి ఎంత కన్సర్న్ ఉంది, హైదరాబాదు మీద నెగిటివ్‌గా బయటకు వెళ్ళొద్దని వాళ్ళు చెపుతున్నారేమో అనుకున్నా కానీ ఈరోజు ప్రివిలేజ్ మోషన్లు ఇచ్చి, డిబేట్లు పెట్టి అప్పులెక్కువ చేస్తున్నారు, అప్పులెక్కువ చేస్తున్నారు అని వాళ్ళే ఇల్లెక్కి అరుస్తునారు. ఇది సబబా అధ్యక్షా? ఇది రెండు నాలుకల ధోరణి కాదా?

అందుకే నేను ఒకటే చెపుతున్నాను. ఎక్కువ స్టాటిస్టిక్స్ నేను చెప్పదలుచుకోలేదు. ఎందుకంటే ఆల్రెడీ చెప్పారు. మేము బాధ్యతతో అప్పులు చేస్తాము, బాధ్యతతో వాటిని తీర్చే ప్రయత్నం చేస్తాము. కొత్త అప్పులు తీసుకోకుంటే ఇన్ని రీపేమెంట్లు ఎట్లా చేస్తాము అధ్యక్షా? ఇంకొక విషయం అధ్యక్షా, గత పది సంవత్సరాలలో కొన్ని సార్లు చూశాము, అప్పుడే అనుకున్నాము. పది శాతం వడ్డీరేటుతోని లోన్లు తీసుకువచ్చారు. ఎప్పుడైనా అమౌంటు పెద్దదైనపుడు, అది వేల కోట్లు దాటినపుడు ఏడు, ఎనిమిది శాతం తోనే అప్పు దొరుకుతుంది. కరెక్టుగా మనం వెతుకుతే ఏడు, ఎనిమిది శాతం వడ్డీతో అప్పులిచ్చే సంస్థలు చాలా ఉన్నాయి. కానీ కొన్నిటికి అప్పటికప్పుడు కావాలనుకున్నారో ఏమనుకున్నారో తెలియదు కానీ పది శాతం వడ్డీతో అప్పులు తీసుకువచ్చిన సందర్భం.. అందుకే అక్బరుద్దీన్ గారు కూడా అన్నారు కదా, ముఖ్యమంత్రిగారు కూడా ఎన్నోసార్లు చెప్పారు. ఈ అప్పులను రీ-ఫైనాన్సు చేసుకుంటాము, కొన్ని వేలకోట్లు వడ్డీరూపంలో ఇన్‌స్టాల్‌మెంట్ రూపంలో మాకు మిగులుతాయని చెప్పారు. ఆ ప్రయత్నం చేస్తున్నాము.

అంటే మొత్తం పొక్కిలి చేసి పోతే, ఒక్కొక్కటీ మెల్లిగా చేసుకుంటూ పోతే అది మా తప్పా అధ్యక్షా మేము చేస్తున్నది? కానేకాదు. ఖచ్చితంగా.. ఇప్పుడు ఒకటే సంవత్సరం అయింది. ఎన్నో విషయాలలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కాదని మెరుగ్గా నిర్ణయాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నాము. రాబోయే రోజుల్లో ఈ ఒక్క సంవత్సరం అనుభవంతో మా గౌరవ ప్రతిపక్షసభ్యులు మా మహేశ్వర్‌రెడ్డి విసురుతా ఉన్నారు కొన్ని. దానిలో సహేతుకమైనవి పాటించదగ్గవి తీసుకుంటాము అధ్యక్షా. ఎందుకంటే రాజగోపాల్ రెడ్డిగారు ఆవేదనతో మాట్లాడారు. తెలంగాణ తెచ్చుకోవడంలో, తెలంగాణ కోసం పోరాటం చేయడంలో, తెలంగాణ కోసం త్యాగం చేయడంలో ఇక్కడ కూర్చున్న వాళ్ళెవరూ తక్కువ పోరాటం చేయలేదు, తక్కువ త్యాగం చేయలేదు, అది ఒకరి పేటెంట్ కాదు అధ్యక్షా. అందుకే బాధ అనిపిస్తది. మిగులు రాష్ట్రంగా దేశంలో గొప్పగా నెం.1 రాష్ట్రంగా ఉండాల్సింది.

6.50 రా. అధ్యక్షా, అందుకే బాధనిపిస్తుంది. దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగాఉండాల్సింది, ఈ రోజు మనం అసెంబ్లీలో చర్చ పెట్టుకోవాల్సింది మీరు ఎన్ని ఇండస్ట్రీలు తెచ్చారు, మేము ఎన్ని ఇండస్ట్రీలు తెచ్చాము, మా మొదటి సంవత్సరంలోనే మేము ఇన్ని పరిశ్రమలు తెచ్చామని, మీరు ఎందుకు తేలేకపోయారనే చర్చ పెట్టుకోవాల్సింది పోయి, మేము ఇన్ని అప్పులు తెచ్చాము, మీరు అంతకంటే ఎక్కువ అప్పులు తెచ్చారు అనే చర్చ చేయడం అనేది చాలా విచారకరం. తప్పు దారిలోకి పోతున్నాం. దయచేసి మా ప్రతిపక్ష సభ్యులందరినీ కోరుతున్నాను. నిర్మాణాత్మకంగా ఉందాం, జరిగిన నష్టం జరిగిపోయింది. తెలంగాణ వెనక్కు నెట్టివేయబడింది. గతంలో ఉద్యమంలో మనం అనుకునే వాళ్లం, మా పాలమూరు గురించి అనుకునేవాళ్లం. పాలమూరుకు అద్భుతమైన వనరులున్నాయి, నీళ్లున్నాయి, నిధులున్నాయని. మానవ వనరులున్నాయి. కాని సీమాంధ్ర పాలనలో పాలమూరు వెనక్కు నెట్టివేయబడింది. ఇప్పుడు కూడా అదే చెబుతున్నా.

తెలంగాణకు అద్భుతమైన వనరులు, human resources ఉన్నాయి. కాని అడ్మినిస్ట్రేషన్‌లో, ఆలోచనలో సరైన దారిలో వెళ్లక, ఈరోజు తెలంగాణ వెనక్కు నెట్టివేయబడింది. కావలిస్తే దీని మీద డిబేట్ పెట్టుకుందాం. Human Resources development is the biggest resource. అది మన తెలంగాణాకు పుష్కలంగా ఉంది. మన తెలంగాణలో ఉన్న వందలాది డిగ్రీ కాలేజీలు, ఇంజనీరింగు కాలేజీల నుండి కోహినూర్ వజ్రాల్లాంటి పిల్లలు వస్తా ఉన్నారు. ఆ పిల్లల గురించి మనం ఆలోచిద్దాం. వాళ్ల భవిష్యత్తు గురించి ఆలోచిద్దాం. అందుకే మేం అప్పులు తెస్తున్నాం, వాటినిఎక్కడ ఖర్చు పెడుతున్నాం? మన పిల్లల మీద, స్కూళ్లమీద, కాలేజీల మీద, ట్రెయినింగ్ సెంటర్ల మీద, ఐటిఐల మీద, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీల మీద ఖర్చు పెడుతున్నాము. దీనినిమనం ఈ నాలుగు సంవత్సరాలలో చేసుకుంటే కచ్చితంగా తెలంగాణ నెంబర్ వన్ స్టేట్ అవుతుంది. ఈరోజు హైదరాబాద్, బెంగుళూరు మరియు పూనేలను తలదన్నే విధంగా మన నగరం ఉండాలని కోరుకోవాలి. అందుకే ఫోర్త్ సిటీ అని మొదలుపెట్టుకున్నాము. Yes, fourth city కి పెట్టుబడులు రావాలి, ప్రభుత్వపరంగా నిధులు లేకపోతే మా భట్టిగారు అప్పు తీసుకొస్తారు. కాని అప్పు అక్కడ ఇండస్ట్రీ డెవలప్ చేయడానికి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పించడానికి చేస్తే, విదేశాల నుండి పారిశ్రామిక దిగ్గజాలు ఇక్కడికితరలి వస్తారు. పరిశ్రమలు పెడతారు. విదేశాల్లో ఉండే గొప్ప కంపెనీలు ఇక్కడికొస్తాయి. వేల మందికి ఉపాధి దొరుకుతుంది. ఆ మార్గాన మేం పోతా ఉంటే, ఫోర్త్ సిటీ కాదు అది ఫోర్ బ్రదర్స్ సిటీ అంటున్నారు. అసలు సిటీయే కాలేదు, ఫోర్ బ్రదర్ సిటీ ఎలా అవుతుంది? ఎందుకు ఆ కురుచ బుద్ధి నాకు అర్థం కాదు. మొదటి సంవత్సరంలో టిఆర్ఎస్‌పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు మా ఉద్యమకారులుగాని, ప్రతిపక్షంవాళ్లు గాని ఇలా పర్సనల్ అలిగేషన్స్ చేశారా అని అడుగుతున్నాను. ఓపిక పట్టినం కదా. రెండు,మూడు సంవత్సరాల తరువాత సీరియస్‌గా అలిగేషన్స్ చేశాము. తప్పులుంటే ఎత్తిచూపాము కాని, ఇప్పుడు ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసిన మొట్టమొదటి రోజు నుండే మా మీద విషపూరితమైన మాటలు, డైలాగ్సు, వ్యంగ్యము ఇవన్నీ చేస్తున్నారు. రకరకాలుగా అంటున్నారు, మేము వింటున్నాము. ఇది తెలంగాణకు మంచిది కాదు. ముఖ్యమంత్రిగారి భాషమీద, ఇంగ్లీషు రాదు అని ట్రోలింగ్ చేశారు. ఎంత బాధాకరం?

ప్రతిపక్షాలన్నాక అధికారంలోకి రావడానికి వారి ప్రయత్నాలు వారికుంటాయి. అధికార పక్షంలో ఉన్న మేము మీరు చేసిన పొరపాట్లు చేయకుండా మేం మంచిగా పరిపాలన చేశామని ప్రజలతో కితాబు పొందాలనే తపన మా అందరిలో ఉంది. ఇక్కడ అనుభవం లేని మంత్రులు ఎవరన్నా ఉన్నారా అధ్యక్షా? ఆ కాలంలో వారి మంత్రులు, ప్రస్తుతం మా పాలనలో ఉన్న మంత్రుల అనుభవాన్ని ఒక్కసారి బేరీజు వేసుకోవాలని కోరుతున్నాను. ఈరోజు భట్టి విక్రమార్కగారు కావచ్చు, శ్రీధర్‌బాబుగారు కావచ్చు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు కావచ్చు, వాళ్లంతా సీనియర్ మోస్ట్ శాసనసభ్యులే కదా, అపారమైన అనుభవం ఉంది కదా. కేవలం ఒకరో, ఇద్దరో మొదటిసారి మంత్రులుగా చేస్తున్నారు తప్ప, ఈరోజు మా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులందరూ కూడా అపారమైన రాజకీయ అనుభవము, అపారమైన సామాజిక కోణాలు, తెలంగాణ సమాజం గురించి అర్థం చేసుకున్న వాళ్లు ఈరోజు పరిపాలనలో ఉన్నారు. అందుకే కచ్చితంగా తెలంగాణ సమాజానికి మేలు జరుగుతుంది. ఎప్పుడూ కూడా నిర్ణయం ఒక వ్యక్తి తీసుకుంటే తప్పులు జరిగే అవకాశముంటుంది. ఎంత మేధావి అయినా సరే, ఎంత గొప్ప వ్యక్తి అయినా సరే, అది నరేంద్ర మోది కావచ్చు, X కావచ్చు, Y కావచ్చు, కేసీఆర్‌గారు కావచ్చు, రేవంత్‌రెడ్డిగారు కావచ్చు ఎవ్వరూ కూడా అతీతులు కారు. కాని ఎప్పుడైతే స్వేచ్ఛాయుత వాతావరణంలో, డిబేట్ పెట్టుకుని ఇది మంచిది, ఇది కాదు అని చర్చించుకుంటే, జరిగే తప్పులు మినిమైజ్ అవుతాయి. ఆ ప్రక్రియనే ఈరోజు మా కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతా ఉంది. ఒక ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు కావచ్చు, ఒక శ్రీధర్‌బాబు గారు కావచ్చు, ఒక భట్టిగారు కావచ్చు, కోమటిరెడ్డిగారు కావచ్చు, దామోదర్ రాజనర్సింహ గారు కావచ్చు. వీళ్లకు అపారమైన రాజకీయ అనుభవం ఉంది. తప్పులేం జరగవు. ఒకవేళ జరిగినా మా ప్రతిపక్ష నాయకుల్లో అనుభవం ఉన్న వాళ్లు చాలామంది ఉన్నారు. వాళ్లు మాకు కరెక్టుగా గైడెన్సుఇస్తే, మేం ఏ భేషజాల్లేకుండా, తెలంగాణ ప్రజల కోసం ఆ తప్పులన ఒప్పుకుని, సరిదిద్దుకునే కార్యక్రమాన్ని కచ్చితంగా మేం చేస్తాం. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజాస్వామ్యాన్ని వంటబట్టించుకున్న పార్టీ. అందుకే మా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తా ఉంది. ఎందుకు చెబుతున్నానంటే తెలంగాణ ప్రజలు ఏ కోణంలో ఆలోచిస్తున్నారో ఆ పనిని మేం ఒకటొకటగా చేస్తా ఉన్నాం. గతంలో కొన్ని విషయాలు చెప్పాం, కొత్త విషయాలు కూడా చెప్పాలి. ఎందుకంటే ఇటీవల 9 మంది దిగ్గజాలు, తెలంగాణ సమాజం గురించి ఆలోచించి , తెలంగాణ ప్రజల దశ, దిశను మార్చడానికి తమ రక్తాన్ని చెమటగా మార్చిన గొప్ప వ్యక్తులను సన్మానం చేసుకున్నాము అధ్యక్షా. అందులో ఒక వ్యక్తి ఉన్నాడు, పేరు చెప్పకూడదు. నిత్యము మా కాంగ్రెస్ పార్టీని, మా నాయకులను విమర్శిస్తుంటాడు. లాజిక్‌గా మాట్లాడతాడు,ఆయన తెలంగాణకు ఎన్‌సైక్లోపీడియా లాంటివాడు. అయినా సరే,మా మీద విమర్శ చేసినా సరే, విమర్శ వేరు, టాలెంట్ వేరు. విమర్శ వేరు, కర్తవ్యం వేరు. విమర్శ వేరు, వారు చేసిన కంట్రిబ్యూషన్ వేరు. అది గుర్తించి, వారిని కూడా గౌరవించుకున్నాము. పేరు చెప్పం భావ్యం కాదు, అది అందరికీ తెలిసే ఉంటుంది.

అటువంటి పారదర్శకతతో, ఓపెన్ మైండ్‌తో ఈరోజు మా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో పనిచేస్తా ఉంది అధ్యక్షా. కాబట్టి దయచేసి ఈ అప్పుల విషయం మరిచిపోదాం. ఛాలెంజిలు, కౌంటర్ ఛాలెంజిలు వద్దు. తెలంగాణ పునర్నిర్మాణంలో మనందరం మమేకమై, పనిచేద్దాం. ఒక మూడువేల కోట్లు ఎక్కువ ఖర్చు పెట్టారనో, లేదా ఇంకొక తప్పు వచ్చిందనో మాట్లాడుకుంటే ఏం ఒరిగేది లేదు. వాస్తవానికి మనం రూ.66 వేల కోట్ల కిస్తీ కట్టాలి సంవత్సరానికి. మరోపక్క సంక్షేమ కార్యక్రమాలు చెయ్యాలి. రైతు బంధు వేశాము, రైతు భరోసా వెయ్యాలి. మహిళల కోసం ఇప్పటికే ఆర్టీసి లో ఉచిత బస్సు ప్రయాణం కల్పించాము. వాళ్లుచాలా ఆనందంగా ఉన్నారు. చాలా మందికి అర్థం కావడం లేదు. ఇదొక గొప్ప రెవల్యూషన్. గ్రామాల్లో ఈరోజు ఆడపిల్లలు పెద్ద చదువులు చదువుకోవడానికి, ఈరోజు నలుగురైదుగురు కలిసి బస్సెక్కి వెళుతున్నారు. మొన్ననే ఏడాది పాలన సెలబ్రేషన్స్‌కు మేము మహబూబ్ నగర్ బస్టాండుకి పోతే, ఆ బస్టాండు మొత్తం మహిళలతో కిటకిటలాడుతున్నది, అందులో అధిక శాతం విద్యార్థినులే ఉన్నారు. నేను నలుగురుతో మాట్లాడాను ఎక్కడ నుండి వస్తున్నారు మీరు

అంటే, మేము నారాయణ్‌పేట నుండి వస్తున్నామన్నారు. ఎక్కడికిపోతున్నారంటే, మేము హైదరాబాద్‌కి అని చెప్పారు. ఎందుకు వెళుతున్నారని అడిగితే, మేము అక్కడ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్నామని చెప్పారు. గతంలో మేము నెలకి ఒకటి, రెండుసార్లు మాత్రమే ఇంటికి వచ్చేవాళ్లం, కాని ఇప్పుడు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం ఉండడం వలన, మేము రోజూ అప్ అండ్ డౌన్ చేస్తున్నామని చెప్పారు. మా ఇళ్లలో ఒకచోట తండ్రి పక్షవాతంతో ఉన్నాడు, వాళ్లకు సేవ చేసుకుంటున్నాము, మేము రోజూ టికెట్ చార్జీ రోజు భరించలేని స్థితిలో ఉన్నాము అన్నారు. ఇంకో అమ్మాయిని అడిగితే ఆ మైనారిటీ మహిళా సోదరీమణి చెప్పింది, ఫ్రీ బస్సు లేకపోతే ఆమెను ఇంట్లో తల్లిదండ్రులు మహబూబ్‌నగర్ దాటి వెళ్లనిచ్చేవారు కాదని చెప్పారు. కాని ఈ రోజు ప్రతి బస్సులో కనీసం ఇరవై మంది మహిళలు ఉంటున్నారు, వారికి సేఫ్టీ ఉంటున్నది కాబట్టి వాళ్లని బయటకు పంపగలుగుతున్నారు. ఒకసారి మహిళలు బయటకు వస్తే, దేశంలో ప్రొడక్టివిటీ పెరుగుతుంది. దేశంలో మహిళలు యాభై శాతం ఉన్నారు. కనీసం పదిశాతం మంది బయటకు వస్తే, ప్రొడక్టివిటీ పెరుగుతుంది. ఆ మార్పు ఈ మొదటి సంవత్సరంలోనే మేం చేశాము, ఇంకా నాలుగు సంవత్సరాల సమయం ఉంది. కచ్చితంగా తెలంగాణ ప్రజలు ఆశించిన దానికంటే మెరుగ్గా మా performance ఉంటది. మా మంత్రివర్గసభ్యులు కూడా ఎప్పుడూ ఇంట్లో కూర్చోవడం లేదు. జిల్లాలు తిరుగుతా ఉన్నారు, సమీక్షలు చేస్తా ఉన్నారు. మనసులో ఎంత ఆరాటం ఉన్నా, మనసులో ఎంత చెయ్యాలని ఉన్నా ఆర్థిక వనరులు అనుకున్నంతగా ఈ సంవత్సరం మాకు అందుబాటులో లేవు. కాని వచ్చే సంవత్సరం రుణ మాఫీ ఉండదు, అందుకొరకు వెచ్చించిన రూ20 వేల కోట్ల నిధులు మాకు అందుబాటులో ఉంటాయి. మా ప్రాజెక్టులు పూర్తవుతాయి, మా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తవుతుంది. ఇంకా మిగిలపోయిన ఇతర ప్రాజెక్టుకు కూడా పూర్తవుతాయి. కచ్చితంగా కొత్త తెలంగాణకు నాందీ పలుకుతాము. నాలుగు సంవత్సరాల తరువాత మాట్లాడుకుందాం. మాకు ఒకటే సంవత్సరం అయింది కదా, ఇన్ని అభాండాలు, ఇని ఫెయిల్యూర్స్ చేశామని అంటున్నారు కదా. మనం ఒక్క విషయాన్ని గట్టిగా చర్చకు పెట్టుకుందాం. అది ఏమిటంటే ఒక్క సంవత్సరం టిఆర్ఎస్ పాలన, ఒక్క సంవత్సరం కాంగ్రెస్ పాలన. వారు దేనికి ఎన్ని నిధులు కేటాయించారు, మేము ఎన్ని నిధులు కేటాయించాము, విప్లవాత్మకమైన మార్పులు వాళ్లు ఎన్ని తెచ్చారు, మేము ఎన్ని తెచ్చాము అనే విషయాల గురించి, ఒకటే సంవత్సరానికి మనం డిబేట్ పెట్టుకుందాం అధ్యక్షా. పదిసంవత్సరాల్లో ఒక సంవత్సరానికి డిబేట్ చెయ్యకుండా వాళ్లు నానా తిప్పలు పడతా ఉన్నారు. ఆ పది సంవత్సరాల కాలాన్ని, ఒక సంవత్సర విజయాలతో సరిపోల్చుకోలేక వాళ్లు నానా ఇబ్బందులు పడతాఉన్నారు.అదే మాకు 4 సంవత్సరాల సమయం ఇస్తే మేము అద్భుతాలను చేసి చూపిస్తాము, ధన్యవాదాలు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, ధన్యవాదాలు. జరిగినటువంటి చర్చ పైన గౌరవ సభ్యులంతా కూడా చాలా సుదీర్ఘంగా వారివారి అనుభవాలు, వారి ఆలోచనల్ని సభలో పంచుకున్నారు. వాళ్లందరికీ ధన్యవాదాలు. నేను చెప్పాల్సిన సమాచారం అంతా కూడా మొదట్లోనే సవివరంగా చెప్పడం జరిగింది. మిత్రులు హరీష్‌రావుగారు మాట్లాడేటప్పుడు, అప్పుడే నేను వారికి సమాధానం చెప్పాను.

7.00 రా. ఇకపోతే మిత్రులు అక్బరుద్దీన్‌గారు మాట్లాడుతూ, అప్పుల గురించి చాలాసార్లు సభలో మాట్లాడుకున్నాము, పదే పదే దీని గురించి మాట్లాడుకోవడం అంత అవసరం లేదన్నారు. కరెక్టే నేను కూడా వారితో ఏకీభవిస్తాను. పదే పదే అవసరం లేదు. కానీ తప్పనిసరి పరిస్థితుల్లో మేము చెప్పినటువంటి వాస్తవాలను గౌరవ ప్రతిపక్షపార్టీకి సంబంధించిన నాయకులు సభ లోపల, బయట ఛాలెంజ్ చేస్తున్నప్పుడు మేము తప్పులు ఇవ్వలేదు వాస్తవాలే ఇచ్చాము కాబట్టి, వాస్తవాలు ఇచ్చినప్పుడు మేము చర్చకు రెడీ అని చెప్పి ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్లకుండా, ఉన్న వాస్తవాల్నే ప్రజలకు తెలియచెప్పాలని ఈ చర్చకు మేము ఒప్పుకున్నాము. ఈ చర్చలో అన్ని అంశాల్ని వారి దృష్టికి తీసుకొని వచ్చాము. అట్లాగే గౌరవ సభ్యులు అక్బరుద్దీన్‌గారు సీనియర్ శాసన సభ్యులు చాల సంవత్సరాల నుండి ఈ సభలో ఉన్నారు. వారు మాట్లాడుతూ, మీ ఎనర్జీ మొత్తాన్ని మమ్మల్ని convince చేయడం కోసం ట్రై చేస్తున్నారు, దాని

బదులు మీరు ఆర్‌బిఐని convince చేస్తే బాగుంటుందని కొంత వారికున్న మేధస్సుతో, కొంత sarcasticగా చెప్పడం కోసం ప్రయత్నం చేశారు. Okay, I will leave it to his wisdom only. కానీ నేను చెప్పింది ప్రతీది కూడా ఆర్‌బిఐని convince చేయడానికి అని నేను చెప్పలేదు అధ్యక్షా. ఆర్‌బిఐ రిపోర్ట్‌లో సభలో మనం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు సంబంధించిన సమాచారాన్నే వాళ్లు ఇస్తారు, మీరు పెట్టిన దానినే వాళ్లు ఇచ్చారని చెప్పాను. అంతేగానీ ఆర్‌బిఐ రిపోర్ట్ తప్పు అని లేదా దానిని నేను సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నానని చెప్పలేదు. ఆర్‌బిఐ ఇచ్చిన రిపోర్ట్‌ను మీరు చూపిస్తూ, మాట్లాడుతున్నారు. ఆ చూపించి మాట్లాడే సమాచారం వాళ్లు క్రింద సోర్స్ కూడా బుక్‌లో మెన్షన్ చేశారు. దానిని కూడా నేను చదివి వినిపించాను. గౌరవ ఆర్థికశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ బుక్‌లో ఉన్న సమాచారాన్ని వాళ్లు ప్రింటు చేసి చూపించారు తప్ప వేరే కొత్తది ఏం కాదు. ఆ ప్రింటు చేపించి చూపించిన విధానాన్నే మీరు సరిగా చూపించలేదు. చూపించిన విధానం కరెక్ట్ కాదని మీకంటే ముందు ఆర్థిక మంత్రులు గానీ, మీ తరువాత వచ్చిన వాళ్లు గానీ అది ఎవరూ చేయలేదు. ఉన్న వాస్తవాల్ని మనం దాచుకోవడం వల్ల ఇబ్బంది కరమైన పరిస్థితులుంటాయి అది కరెక్ట్ కాదని, స్పష్టంగా వివరించి సభ ముందుంచాను.

అట్లాగే, అప్పులు ఎక్కువ కావాల్నా అని మీరు పదే పదే ప్రచారం చేసుకోవడం వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందని అన్నారు. కరెక్టే, రాష్ట్రానికి అప్పులు కావాలి, అప్పులు తెచ్చుకోవాలి, పెట్టుబడులు పెట్టాలి, అభివృద్ధి చేయాలి. అలా అని ఇబ్బడి, ముబ్బడిగా అప్పులు చేసి తెచ్చిన అప్పుల్ని రాష్ట్ర అభివృద్ధి కోసం లేక రాష్ట్రంలో ఉత్పత్తి కోసం వినియోగించకుండా అది వేరే రకంగా దుర్వినియోగం జరిగితే అది రాష్ట్ర ప్రజలకు గానీ, రాష్ట్రానికి గానీ మేలు జరగదు. అందుకోసమే మేము ఏం చేశామంటే ఉన్న వాస్తవ పరిస్థితుల్ని ప్రజల ముందు ఉంచి, దాని మీద నుండి మనం నిర్మాణం చేసుకొని పోవడానికి కావలసిన ప్రణాళిలు తయరు చేసుకొని ముందుకు పోదాము. ఏది అవసరమైతే దాని కోసం అప్పు తెస్తాం, ఏది అవసరమో దాని కోసం ఖర్చు పెడతాము. ఏది అవసరమో దాని కోసం సంపాదన అంటే సంపద సృష్టికోసం ప్రయత్నం చేస్తామని చెప్పాము. మొదటి నుండి మేము చెబుతున్నాము. ఉన్న వాస్తవాల్ని అంటే భారత రాజ్యాంగం ద్వారా ఏర్పాటైన వ్యవస్థల్ని ఎక్కడా తప్పుదోవ పట్టించడం కోసం మాత్రం ఎవరూ ప్రయత్నం చేయకూడదు. మేము చేయము. ఉన్న వాస్తవాల్ని ప్రతిబింబించే విధంగా చేస్తాము. రాష్ట్రఅవసరాల నిమిత్తం మా పరిధి, మా పరిమితి ఎంత వరకు వెసులుబాటు ఉంటుందో అంతవరకే అప్పు తీసుకొని వస్తాము, అంత వరకే ఖర్చు చేస్తాము తప్పా ఉన్న పరిధిని దాటి ఇంకా అప్పు తెచ్చి, ఉన్న వాస్తవ పరిస్థితుల్ని మరుగున పెట్టి ఈ రాష్ట్రానికి నష్టం జరిగే కార్యక్రమాన్ని మాత్రం చేయము.

సమాచారాన్ని hide చేస్తున్నారని అంటున్నారు. D1,D2,F1,F2,F3కి సంబంధించి బడ్జెట్ సమావేశాలప్పుడు, బడ్జెట్‌లో పెట్టే సమాచారాన్ని వారు అడిగారు. తప్పనిసరిగా వాటికి సంబంధించిన సమాచారాన్ని బడ్జెట్ ప్రవేశపెట్టెటప్పుడు ఖచ్చితంగా వాటిని పొందుపరుస్తాము. సమగ్రమైన సమాచారం వారికి అందుబాటులోకి రాకపోతే తప్పనిసరిగా మీరు అడిగేటువంటి వాటికి మేము రాతపూర్వకంగా పంపించగలము. హరీశ్‌రావు గారికి ఇచ్చి ఇచ్చి అలసిపోయాను సార్. ఉదయం నుండి సాయంత్రం దాకా మీకు ఇచ్చిది అదే సార్. చెప్పాను కదా సార్. మీ సమస్య మొత్తం ఒక గ్యారెంటీ సమస్యనే. ఆ సమస్యను ప్రాపర్‌గా అన్ని పుస్తకాలను కోట్ చేసి చెప్పాను. ఇంకా ఇంత చెప్పిన తరువాత కూడా చెప్పలేదంటే, మీకు సంవత్సరం నుండి సమాధానము చెప్పి చెప్పి అలసిపోతున్నాను. నేను లెక్కలతో సహా చెప్పిన తరువాత కూడా మీరు నేను ఇట్లనే, నాది ఇట్లనే అంటే నేను చేయగలిగింది లేదు.

అదే విధంగా మహేశ్వరరెడ్డి గారు కొంత సమాచారాన్ని అడిగారు. వారు అడిగిన దానికి సమాధానంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తప్పనిసరిగా చూసుకొని .....

(అంతరాయం)

మీరు మాట్లాడింది గ్యారెంటీల గురించి, నూటికి నూరు పాళ్లు తప్పని, పదే పదే వంద సార్లు చెప్పాను. మీరు లేవనెత్తిన రెండు అంశాలలో ఒకటి గ్యారెంటీల గురించి, సంవత్సర కాలం నుండి మీరు ఏం చేశారని అడుగుతున్నారు. ఆ రెండింటి

గురించి మీకు స్పష్టమైన సమాచారాన్ని, సమాధానాన్ని కూడా ఇచ్చాను. ఇప్పుడు కూడా రీసెంట్‌గా వచ్చిన ఆర్‌బిఐ సమాచారాన్ని కూడా అడిగారు. దానికి సంబంధించిన బుక్ కూడా విడుదల అయ్యింది. దానిలో 2023, 2024 మరియు 2025కి సంబంధించిన ఎస్టిమేట్స్‌ను స్పష్టంగా మెన్షన్ చేశారు. దానిలో అప్పులు రూ.4,42,297 కోట్లు చూపించారు. గ్యారెంటీలు 2025 ఎస్టిమెట్స్‌కి సంబంధించి రూ.2,20,606కోట్లను కూడా చూపించారు. ఇవి మేము బడ్జెట్‌లో పెట్టినవే. వాస్తవాలను దాయకుండా చూపించినవే. ఇవి వాస్తవ అంకెలు. వచ్చిన సమాచారాన్ని సభ ముందు ఉంచుతున్నాము. మిగతా సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డిగారు, ఇతర సభ్యులు మాట్లాడిన వాటికి సమాధానంగా సమగ్రసమాచారాన్ని వారు ఇచ్చిన సలహాలను, సూచనలను ఈ రాష్ట్రప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటది. మేము ఇచ్చిన సమాచారం పూర్తిగా సభకే కాకుండా, సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు కూడా సంపూర్ణంగా సమాచారాన్ని అందించాము. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ టి. హరీష్ రావు:- గౌరవనీయులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని సూటిగా ఒక మూడు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను, సమాధానం చెప్పండి. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 7 నుండి మార్చి 31వ తేదీ వరకు చేసిన అప్పు రూ.15,118 కోట్లు కూడా మా ఖాతాలో వేశారని నేను చెప్పాను. మీరు విడుదల చేసిన ఆర్థిక శ్వేత పత్రంలో పేజి నెం. 20 , టేబుల్ నెం. 9 , ఐటమ్ నెం. 1 ఎఫ్ఆర్‌బిఎమ్ లోన్స్ 2023-24 B.Eలో రూ. 389.673 కోట్లు అని చూపించారు.

7.10 రా. అదే కాకుండా రిజర్వ్ బ్యాంక్ స్టేట్‌మెంట్ తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిసెంబర్ 7 నుండి మార్చి 31, 2024 వరకు తెచ్చిన అప్పు రూ.15,118 కోట్ల అప్పును కూడా బీఆర్ఎస్ ఖాతాలో వేశారు. డిసెంబర్ 12, రూ.500 కోట్లు, డిసెంబర్ 19, రూ.900 కోట్లు, డిసెంబర్ 16, రూ.1000 కోట్లు, డిసెంబర్ 23, రూ.1000 కోట్లు, డిసెంబర్ 19, రూ.900 కోట్లు ఒక నిమిషం అయ్యా బాబు. లెక్కలు చెబితే అంత భయం ఎందుకు? (ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులచే అంతరాయం) సార్, నేను ముగిస్తాను. సభ ఆర్డర్‌లో పెట్టండి సార్. డిసెంబర్ 11 రూ.1000 కోట్లు, డిసెంబర్ 21 రూ.1000 కోట్లు, డిసెంబర్ 22 రూ.1000 కోట్లు, డిసెంబర్ 19 రూ.1000 కోట్లు, డిసెంబర్ 25 రూ.1000 కోట్లు, మార్చి17 రూ.1000 కోట్లు, మార్చి 26 రూ.1718 కోట్లు, మార్చి 06, రూ.1000 కోట్లు, రూ.15,118 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు కూడా బీఆర్ఎస్ ఖాతాలో వేశారు. ఇది తప్పు. మొత్తంగా ఈ రోజు తరువాత రాష్ట్రప్రజలకు, గౌరవ మంత్రి గారికి నేను చెప్పేదేమంటే, బీఆర్ఎస్ పదేళ్ళ హయాంలో చేసిన కేవలం రూ.4 లక్షల 17 వేల కోట్లు మాత్రమేనని తెలుపుతున్నాను. ఇందులో ఏదైనా తప్పుంటే, ఈ సభలోనే మంత్రి గారిని క్లారిఫై చేయమనండి. ఈ రోజు తరువాత ఎవరైనా రూ.7 లక్షల కోట్లు అప్పు చేసిందని అంటే, మేము కోర్టుకు వెళతాము, లిగల్ నోటీస్ ఇస్తాము, సభలో ప్రివిలేజ్ మోషన్ ఇస్తాము. పదేళ్ళ బీఆర్ఎస్ హాయంలో అప్పు రూ.4 లక్షల 17 వేల కోట్లు మాత్రమేనని తమ ద్వారా తెలుపుతున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, ఈ సభలో నాకు చాలా బాధ వేస్తుంది. అప్పుల గురించి రుణాల గురించి పదే పదే ఎన్నిసార్లు చెప్పినా గాని, ఇంకా చెప్పండి, ఇంకా చెప్పండి, ఇంకా చెప్పండి అని హరీష్ రావు గారు అడుగుతున్నారు. నేను వాస్తవాలు ఆరోజు శ్వేత పత్రంలో చెప్పాను. మళ్ళీ ఈరోజు చెప్పాను. నిన్న, చెప్పాను, మొన్న చెప్పాను. వాస్తవాలన్నీ చెప్తే కూడా లేదు మాది ఇట్లానే అని వారంటే నేను చేయగలిగింది ఏమిలేదు. నేను చాలా స్పష్టంగా వారికి సమాధానమిచ్చాను. వారు మొదటి నుండి ....

(ఈ సందర్భంలో శ్రీ టి. హరీష్‌రావు గారు ఒకసారి మాట్లాడేందుకు అవకాశమివ్వాలని స్పీకర్ గారిని కోరారు.)

మిస్టర్ స్పీకర్:- రాష్ట్ర రుణాలపై స్వల్ప వ్యవధి చర్చ పూర్తి అయ్యింది. Now, I will take up Government Bills. "The Telangana Bhu Bharati (Record of Rights in Land) Bill, 2024 (L.A. Bill No.12 of 2024)" will be taken-up tomorrow. Now, I will take-up the following three Government Bills:

1) The Telangana Municipalities (Amendment) Bill, 2024.

2) The Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2024.

3) The Telangana Panchayat Raj (Amendment) Bill, 2024.

Now, I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister and the Minister for Panchayat Raj to move the Motion.

SRI D. SRIDHAR BABU (MINISTER FOR LEGISLATIVE AFFAIRS):- Hon'ble Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to introduce.

"That the leave be granted to introduce the Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2024."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Sub-rule 4 of Rule 90 and Rules 97, 98 and the second proviso to 99 Rules of Procedure and the Conduct of Business of the Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application. The Telangana Municipalities (Amendment) Bill, 2024. The Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2024. The Telangana Panchayat Raj (Amendment) Bill, 2024 listed in the Agenda for today, the 19th December, 2024 for its introduction, consideration and passing.

Those who are for the Motion, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes have it, 'Ayes' have it,

The Motion is carried and Sub-rule 4 of Rule 90 and Rules 97, 98 and the second proviso to 99 Rules of Procedure and the Conduct of Business of the Telangana Legislative Assembly are suspended under Rule 358 of the said Rules for the time being in its application for the afro said Bills.

Now, I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to introduce "the Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2024."

SRI D. SRIDHAR BABU (MINISTER FOR LEGISLATIVE AFFAIRS):- Hon'ble Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to introduce:

" That the leave be granted to introduce the Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2024."

MR.SPEAKER:- Motion moved. The Bill is introduced.

Now, I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the motion for taking into consideration of "the Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2024."

SRI D. SRIDHAR BABU (MINISTER FOR LEGISLATIVE AFFAIRS):- Hon'ble Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2024, be taken into consideration."

MR.SPEAKER:- Motion moved.

Now, I request the Minister for Legislative Affairs to explain the salient features of the Bill.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, ఈ రోజు గ్రేటర్ హైదరాబాద్‌కు సంబంధించి ప్రధానంగా మారుతున్న మన పట్టణ ప్రాంతాలకు సంబంధించి అదే విధంగా అనేక గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి ఇక్కడున్న ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ గురించి, విపత్తు నిర్వహణకు సంబంధించి మరియు విపత్తుకు సంబంధించిన స్పందన దాని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని G.O.Ms.No.99 MA&UD 19.07.2024 నాడు హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ ఆస్తులకు పరిరక్షణకు సంబంధించి విపత్తు నిర్వహణలో గాని, విపత్తు స్పందనకు సంబంధించిన గాని, అనేక సందర్భంలో

ప్రభుత్వ ఆస్తులు కాపాడుకోవాలి. ఈ రోజు పరిధిలో ఉన్న చెరువులు, రోడ్లు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, అదే విధంగా కెనాల్స్‌కు సంబంధించి పరిరక్షణకు సంబంధించి వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాము. ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) లోపలి ప్రాంతం అంతా కూడా అధికార పరిధిగా పరిగణించబడతాయి. హైడ్రా ఏర్పాటు జీఓలోని 7వ పేరా ప్రకారం ఈ రోజు హైడ్రా ఇతర సంబంధిత అథారిటీలకు అప్పగించిన పనులు లేదా నియంత్రణ అధికారులను వినియోగించుకోవాల్సిన అవసరం వచ్చినప్పుడు, అటువంటి అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ హైడ్రా పనిచేయవచ్చు. లేదా సందర్భాన్ని అనుసారంగా చేసుకొని సంబంధిత చట్టాలు నియమాల ప్రకారం వారి అధికారాలు మరియు బాధ్యతలు హైడ్రాకు అప్పగించాలని నిర్దేశించవచ్చు. పైన పేర్కొన్న ప్రకారం క్రింది చట్టాల్లోని సంబంధిత అధికారులు హైడ్రాకు బదాలాయించడం జరిగింది. దాని ప్రతిపాదనలు కూడా గౌరవ సభ ముందు పెడుతున్నాము. ఈ రోజు insertion of this 374-B సెక్షన్‌ని జిహెచ్ఎంసి చట్టంలో.., అదే విధంగా కొన్ని అధికారాలను.., బ్రాడర్ ఆబ్జెక్టీవ్ ఏమిటంటే, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ చేయాలని, విపత్తు నిర్వహణ విషయంలో గాని, విపత్తు స్పందన విషయంలో గాని ప్రత్యేకమైన కాన్సన్‌ట్రేషన్ ఉండాలి. జిహెచ్ఎంసి నుండి హైడ్రా సంస్థకు కొన్ని అధికారాలు బదిలి చేయడం జరిగింది. జిహెచ్ఎంసికి సంబంధించి అక్కడ ఉన్న అధికారాలకు కూడా ఆ విధంగా ఉంటాయి. వారు కూడా పని చేయవచ్చు. కాని స్పెసిఫిక్ ఇన్‌స్టిట్యూషన్ ద్వారా concentrated effort పెట్టాలనే ఉద్దేశంతో insertion of this 374-B జరగడం, ఈ రోజు దీని ప్రధాన లక్ష్యం కూడా ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కొత్త రోడ్ల నిర్వహణ చేయడంతో బాటు విస్తరించడానికి కార్పోరేషన్‌కు సంబంధించి వారికి హెల్పింగ్ హ్యాండ్‌గా ఉండాలి, సులభతరంగా కావాలి, ఈ సెక్షన్ చేర్చడం వల్ల రోడ్ల విస్తీర్ణత మరియు జంక్షన్ల అభివృద్ధి చేసే పనులను పరిపాలన పరంగా ఇబ్బందులు లేకుండా జిహెచ్ఎంసీ కూడా చేపట్టగలగడానికి ఉపయోగపడుతుందనే దీని ఉద్దేశం అధ్యక్షా. సెక్షన్ 374-B ను చేర్చి మరియు జిహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా చేర్చిన ఈ విభాగం క్రింద హైడ్రా కమిషనర్‌కి అధికారాలను బదిలీ చేస్తూ నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేస్తుంది. నేనింతకు ముందు చెప్పినట్టు ఈ చట్ట సవరణను ప్రతిపాదిస్తూ, దీనికి ఏవేవి అధికారాలు.., ఈ రోజు మున్సిపాలిటీలను పర్యవేక్షించడానికి అధికారులను నియమించే అధికారం ఎదైతే ప్రభుత్వంలో ఉందో ప్రాతినిధ్యం కూడా డెలిగేషన్ చేశాము. కమీషనర్ లేదా ఎవరైనా ఆధికృత అధికార సమాచారాన్ని కోరడానికి మరియు ఆ ప్రాంతంలో ప్రవేశించడానికి అధికారం దాన్ని కూడా ఈ సంస్థకు డెలిగేట్ చేయడం జరుగుతుంది. అదే విధంగా ఈ రోజు జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్ మరియు హిమాయత్‌సాగర్ రక్షణ విధులు మరియు విధులను నిర్వహించడానికి హైడ్రాకు అధికారం ఇవ్వడం జరిగింది.

7.20 రా. ఔటర్ రింగ్ రోడ్డు మరియు పట్టణ ప్రాంతాలకు ఆనుకొని ఉన్న తెలంగాణ కోర్ అర్బన్ రిజీయన్ కోసం ప్రత్యేకంగా లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేయబడ్డది. ఎగ్జిక్యూటీవ్ కమిటీ పరంగా హెచ్ఎండిఏ ఎగ్జిక్యూటీవ్ కమిటీ హైడ్రా కమీషనర్‌ను కూడా సభ్యుడిగా నోటిఫై చేయబడింది. అదే విధంగా హైడ్రా కమిషనర్‌ను Unified Metropolitan Transportation Authority సభ్యుడిగా నోటిఫై చేయబడింది. ఈ క్రమంలో మరి తెలంగాణ నీటి పారుదల చట్టం 1357(సి) 37,40,50,51 మరియు 52 సెక్షన్ల కింద కలెక్టర్ నీటిపారుదల అధికారికి ఉన్న అధికారాలను హైడ్రా కమీషనర్‌కు కూడా కల్పించడం జరిగింది. తెలంగాణ భూ ఆక్రమణల చట్టం 1905, సెక్షన్ 367 మరియు 7(ఏ) కింద జిల్లా కలెక్టర్ మరియు తహశీల్‌దారు, డెప్యూటీ తహశీల్‌దారుకు ఉన్న అధికారాలు కూడా హైడ్రా కమీషనర్‌కు కూడా కల్పించడం జరిగింది అధ్యక్షా. వాల్టా చట్టం 2002లో ఉన్న సెక్షన్ 5(1) అండ్ 2 ఈ రోజు సెక్షన్-23, 1 అండ్ 2 క్రింద నీటి వనరులున్న ప్రాంతంలోని అక్రమాలను తొలగించడానికి హైడ్రా కమీషనర్‌కు కూడా అధికారాలను కల్పించడం జరిగింది. ఇవి ప్రాథమికంగా ఈ అధికారాలన్నింటినీ కూడా బదాలాయింపు చేస్తూ, బదాలాయింపే కాదు అధ్యక్షా, ఇప్పుడున్న సమస్యలు కూడా ఏదైతే చట్టాల కింద ఉన్నాయో వారికి కూడా ఉంటాయి. వారికి ఇంకా బలంగా అమలు చేసే ప్రయత్నంలో

ఈ రోజు హైడ్రా వ్యవస్థకు కూడా బదాలాయింపు జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, ఈ అమెండ్‌మెంట్‌కు సంబంధించి కొన్ని వారికి సంబంధించిన అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. అమెండ్‌మెంట్స్‌ను ప్రతిపాదించారు. అన్నింటినీ కూడా విత్‌డ్రా చేసుకొని..., ఇది చిన్న బిల్లు అధ్యక్షా. వారందరూ కూడా దీన్ని మాతోని ఏకీభవించి బిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.పి.వివేకానంద్ (కుత్బుల్లాపూర్):- అధ్యక్షా, సీనియర్ మంత్రివర్యులు, అపారమైన అనుభవం ఉన్న మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారు గతంలో కూడా మంత్రిగా, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. హైడ్రా అనేది చిన్న అంశం కాదు. హైదరాబాద్ నగర ప్రజల్లో భయందోళనలు సృష్టించి, బీభత్సం సృష్టించి ఈ రోజు రియల్ ఎస్టేట్ వ్యాపారమే కాక పేద ప్రజల ఇండ్లల్లో కూడా ఒక భయంకరమైన వాతావరణం ఈ హైడ్రా సృష్టించింది. మరి హైడ్రా ఇంట్రడ్యూస్ చేసిన రోజే దీనికి చట్టబద్ధత ఉందా, దీనికి వర్కింగ్ మ్యాన్యువల్ ఉందా, దీని వర్కింగ్ ప్రోసీజర్ ఏంటి అని పదే పదే బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా మేము గానీ, అనేక సంఘాలు కూడా బయట పరిశీలించడం జరిగింది. ఈ హైడ్రా అనేది ఒక ఆలోచన లేకుండా, ఒక లోతైన అధ్యయనం జరగకుండా జస్ట్ హైడ్రా అని ఒక భూతాన్ని తీసుకొచ్చి నగర ప్రజల పైన రుద్దిన సంఘటనను గుర్తు చేసుకుంటున్నాను అధ్యక్షా. ఎందుకంటే ఈ హైడ్రా మూలంగా అమాయకులైన వారి ప్రాణాలు పోయిన సంగతి ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. చాలా చాలా సీరియస్ ఇష్యూ అధ్యక్షా ఇది. మరి ఈ విషయంలో Hon'ble High Court కూడా జోక్యం చేసుకొని హైకోర్టు కూడా మొట్టికాయలు వేసిన తరువాతనే ప్రభుత్వం తన ఆలోచన విధానాన్ని మార్చుకున్నదని చెప్పడానికి నేను బాధపడుతున్నాను. మనం చట్టాలు తయారు చేసేవాళ్ళము, చక్కగా ప్రజల్లో ముందుకు వెళ్ళేవాళ్ళము, హైకోర్టు చెప్పే వరకు ప్రభుత్వం ఎందుకు దీన్ని కాలయాపన చేసుకుంటూ ఈజీగా ఎందుకు ముందుకు పోయిందని నేను ప్రశ్నిస్తున్నాను. ఒకటి కాదు, రెండు కాదు, అసలు రోజువారిగా, ఏ రోజు ఎవరి బంగ్లా కూలుస్తారు, ఎవరి ఇల్లు కూలుస్తారో అని ఆ టైంలో ముందుకుపోయిన సంగతి గుర్తు చేస్తున్నాను.

నేను ప్రభుత్వాన్ని మీ ద్వారా ఒకటే కోరుతున్నాను. మీరు నిజంగానే ఆ రోజు చట్టబద్ధతకి అసెంబ్లీ సమావేశంలో గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు హైడ్రా యొక్క విధివిధానాలు గురించి చెప్పుకుంటూ, మరి దీని ద్వారా నగరానికి లాభం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఏ రకంగా అనే ఒక్క ఉదాహరణ కూడా చెప్పారు. గతంలో హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ కంట్రోల్ కాలేదు, ఒక టాస్క్ ఫోర్స్ ఇది పని చేస్తుంది, ఆ టాస్క్ ఫోర్స్ వచ్చిన తరువాత కోర్టులో ఏ.ఎస్ రెడ్డి గారు ఉన్నప్పుడు టాస్క్‌ఫోర్స్ వచ్చిన తరువాత లా అండ్ ఆర్డర్ కంట్రోల్ అయిందని వారు చెప్పిన మాట ఇప్పటికీ గుర్తుంది అధ్యక్షా. కానీ ఈ హైడ్రా అనే టాస్క్‌ఫోర్స్ అధ్యక్షా, ఏ రకంగా అంటే ఒక విచ్చలవిడి శక్తిగా, ఒక అరాచకంగా ఇంట్లో ఉన్న పేద ప్రజలని బయటకు లాగి ఇళ్ళు కూలగొట్టిన సంఘటనలు నేను చెబుతున్నాను. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నా, స్టే ఆర్డరున్న కూల్చివేశారు. ఇదే విషయంలో నేను ఒకటి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. నాగర్‌కర్నూల్‌లో కూడా ఇటువంటి సంఘటన జరిగితే, చట్ట విరుద్ధంగా స్టే ఆర్డర్లని బేకాతారు చేస్తూ కూల్చి వేసినందుకు మరి సియం గారి నాగర్‌కర్నూల్ డిటిఏకి మీ సొంత ఖర్చులతో ఆ కూల్చేసిన ఇళ్ళను పునఃనిర్మించాలని హైకోర్టు ఆదేశమిచ్చింది. హైకోర్టు అలైన్ నెం..., అచ్చంపేటలో కూడా అదే రకంగా హైకోర్టు అనుమతి ఉన్న ఇంటిని కూల్చి వేస్తే, ఆ కూల్చి వేసిన ఇంటిని మళ్ళీ కట్టాలని హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. అధ్యక్షా, నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. సున్నం చెరువు గానీ, ఇంకా వేరే ప్రాంతాల్లో గానీ ఈ హైడ్రా ఇష్టానుసారంగా ఎలాంటి ప్రోసీజర్ లేకుండా, ఎలాంటి పద్ధతి లేకుండా, ఎలాంటి నోటీసు లేకుండా కూల్చివేసింది. నేను కోరుతున్నాను అధ్యక్షా, హైడ్రా కమీషనర్ ఎవరైతే ఉన్నారో, నేను మీ అనుమతితో వారి పేరును తీసుకుంటాను, రంగనాథ్ గారు ఆన్ రికార్డు that any new structures will be affected, ఏ పేరు ఉన్నా కాని మొత్తం కూల్చివేస్తామని, నోటీస్ ఇవ్వకుండా కూల్చివేస్తామని ఆన్ రికార్డు చెప్పిన మాట నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అంటే ఏంటి? అధ్యక్షా, పాతవి ఉంటే వాళ్ళు ఇంట్లో ఉన్నా కూల్చివేస్తామని చెప్పారు. అధ్యక్షా, నేను మీ ద్వారా ముఖ్యమంత్రి గారి చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్నాను. నిజంగా మీరు

హైడ్రా ఆ రోజు అన్ని పవర్స్ ఇచ్చి ఉంటే మీ సొంత సోదరుడి ఇంటికి నోటిసు ఎందుకిచ్చారు. పేదలకు నోటీసు ఎందుకివ్వలేదని అడుగుతున్నాను. మీరు హైకోర్టు ఆర్డరు ఇచ్చిన ప్రకారం తిరిగి ఆ ఇళ్ళు కట్టివ్వాలి, ఎన్ని ఇళ్ళు కూలగొట్టారో, కూలగొట్టిన ఇళ్ళను కూడా ఖచ్చితంగా తిరిగి నిర్మాణం చేయాల్సిన బాధ్యత మరి ప్రభుత్వం తీసుకోవాలి అధ్యక్షా. ఎందుకంటే వారు తీసుకున్న అనలోచిత నిర్ణయంతో ఈ డ్యామేజ్ అంతా జరిగింది కాబట్టి తప్పకుండా బాధ్యత తీసుకోవాలని కోరుతున్నాను. స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు రాజ్యాంగం సవరణ 73,74 ఎందుకు తీసుకొచ్చారు. స్థానిక సంస్థలకు అధికారం ఉండాలని చెప్పి డిసెంట్రలైజ్ చేశారు అధ్యక్షా. మరి హైడ్రాని తీసుకొచ్చి అధికారం కేంద్రీకృతం అంటే సెంట్రలైజ్ ఎందుకు చేస్తున్నారు అధ్యక్షా. ఎక్కడిక్కడ అధికారాలిచ్చి 6.25 బలోపేతం చేసి అక్కడున్న కార్పోరేషన్స్‌ని బలోపేతం చేసి అక్రమ నిర్మాణాలను కంట్రోల్ చేయాలని చూడాలే తప్ప మీరు సెంట్రలైజ్ చేసి ఎందుకు మీరు బయపెట్టించే ప్రయత్నం చేస్తున్నారని నేను ప్రశ్నిస్తున్నాను. కాబట్టి దీని పైనస్పష్టత ఇవ్వాల్సిన అవసరమున్నది. ఈ హైడ్రా ద్వారా చాలా అంటే చాలా కూల్చివేతలు, చాలా అన్యాయాలు చాలా మంది ప్రాణాలు కూడా కోల్పోయారు. ప్రాణాలైతే తీసుకురాలేరు కానీ, ఆత్మహత్యలు జరిగాయి. కూల్చివేసిన ఇళ్ళలో మాత్రం..., అక్టోబర్,3వ తేదీన చట్టబద్ధత వచ్చింది. అంతకు ముందు దీనికి చట్టబద్ధత లేదు. బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా మేము గానీ, నగరంలో ఉన్న అన్ని పార్టీల నాయకులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. నష్టం జరిగిన తరువాత హైకోర్టు జోక్యం చేసుకున్న తరువాత, హైకోర్టు మొట్టికాయలు వేసిన తరువాత ప్రభుత్వం తన తీరు మార్చుకున్నది. కాబట్టి జరిగిన నష్టానికి తప్పకుండా నష్టపరిహారంగా వారి ఇళ్ళను కట్టివ్వాలి. ప్రాణలు కోల్పోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుకుంటున్నాను.

7.30 రా. ఈ హైడ్రాను సెంట్రలైజ్ కాకుండా డీ-సెంట్రలైజ్ చేయాలి. అదే విధంగా రింగు రోడ్డుకు సంబంధించిన మునిసిపాలిటీల గురించి కూడా మంత్రిగారు చెబుతారనుకున్నాను. రింగురోడ్డు లోపల ఉన్న గ్రామ పంచాయతీలన్నింటిని కూడా మళ్లీ ఒకటే కార్పోరేషన్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లుగా తెలుస్తున్నది. ఈ అంశాన్ని నెక్స్ట్ బిల్లులో తీసుకుంటారా లేదంటే ఈ బిల్లులోనే కంటిన్యూ చేస్తారా అనేది కూడా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, గౌరవ బీఆర్ఎస్, బీజేపి మరియు ఎం.ఐ.ఎం సభ్యులను నేను రిక్వెస్టు చేస్తున్నదేమంటే మూడు బిల్లులకు సంబంధించి ప్రధానమైన ఉద్ధేశం అన్ని కూడా ఇంటర్ రిలేటెడ్‌గా ఉన్నాయి కాబట్టి అన్నింటిని క్లబ్ చేసి తీసుకుంటే..........

(ఈ దశలో గౌరవ ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఏదైనా ఒకటే. గ్రావం పంచాయతీలను మునిసిపాలిటీలలో యాడ్ చేస్తున్నప్పుడు ఈజీ అవుతుంది.

శ్రీ కె.పి. వివేకానంద్:- అధ్యక్షా, మూడు క్లబ్ చేశారు కాబట్టి హైడ్రా గురించి క్లియర్‌గా చెప్పాను. హైడ్రాను మాత్రం చాలా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం, దాని పద్ధతి బాలేదు. హైడ్రా విధి విధానాలు బాలేవు. దానికి వర్కింగ్ మ్యాన్యువల్ లేదు, దానికొక ప్రొసీజర్ లేదు. హైడ్రాను డీ-సెంట్రలైజ్ చేయాలి. ఎందుకంటే సెంట్రలైజ్ చేసి మీరు ఒకటే అధికారి చేతిలో పెడితే అది మొత్తం రియల్ ఎస్టేట్ రంగానికి నష్టం వాటిల్లుతుంది. ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగానికి చాలా ప్రాబ్లంగా తయారైంది.

రెండవ అంశం - మన గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించింది. రింగురోడ్డు లోపల ఉన్న గ్రామాలను ఓవర్‌ల్యాపింగా ఉన్న గ్రామాలను పక్కనుండే మునిసిపాలిటీలలో కలుపుతూ గతంలో ఆర్డినెన్స్ తీసుకొచ్చారు, ఇప్పుడు దానినే చట్టరూపంలో తీసుకొచ్చేందుకు సభ ముందుకు తీసుకొచ్చారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ఆలోచన ఏముందనేది స్పష్టంగా తెలియడం లేదు. ఈ గ్రేటర్ హైదరాబాదు కూడా గతంలో ఎంసిహెచ్‌గా ఉండేది, చిన్న కార్పోరేషన్‌గా ఉంటే శివారులోని గ్రామాలన్నింటిని కలిపి 1987లో మొదటగా మునిసిపాలిటీలుగా మార్చారు. కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, ఆల్వాల్, మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్.బి.నగర్‌లు 1987లో

మునిసిపాలిటీలయ్యాయి. ఈ మునిసిపాలిటీలు కొత్తగా ఏర్పాటైనప్పుడు చాలా ఇబ్బందులు ఉండేవి. మెల్ల మెల్లగా వాటిని అభివృద్ధి చేసుకుంటూ 2007 వరకు వచ్చిన తరువాత థర్డ్ గ్రేడ్‌గా ఉన్న ఈ మునిసిపాలిటీలన్నింటిని కూడా ఫస్ట్ గ్రేడ్, సెకండ్ గ్రేడ్ మునిసిపాలిటీలుగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు పోతుంటే 2007లో అప్పుడు డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారి మంత్రివర్గంలో శ్రీధర్‌బాబు గారు మంత్రిగా ఉన్నారు, ఈ మునిసిపాలిటీలన్నింటిని కూడా గ్రేటర్‌లో విలీనం చేసే ప్రయత్నం చేశారు, స్టేక్‌హోల్డర్లందరూ దానికి ప్రపోజ్ చేయడం జరిగింది. కార్పొరేషన్‌లో కలిపిన తరువాత శివారు ప్రాంతాలకు చాలా ఇబ్బందికర పరిస్థితి ఉండేది. ఎక్కడో కుత్బుల్లాపూర్, సూరారంలో ఉన్న వ్యక్తి ఏ పని కావాలన్నా హెడ్ ఆఫీసుకు వెళ్లే పరిస్థితి ఉంటుంది. 2007వ సంవత్సరంలో సర్కిల్‌లో జోనల్ వ్యవస్థ లేకుండా ఉండేది. 2007వ సంవత్సరంలో ప్రారంభమైన శివారు ప్రాంతాల యొక్క బాధ 2014వరకు కొనసాగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కూడా ఇబ్బందిగా ఉండేది.. 2016వ సంవత్సరం వరకూ కొనసాగింది. సుమారుగా పదేళ్ల పాటు నామమాత్రంగా ఉన్న మాట వాస్తవం. మన రాష్ట్రంలో కేసీఆర్‌గారి ప్రభుత్వం వచ్చిన తరువాతే, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌గారు బాధ్యతలు చేపట్టిన తరువాతనే కొత్త సర్కిళ్లను, కొత్త జోన్‌లను ఏర్పాటు చేసి వాటికి అధికారాలను ఇచ్చి, బడ్జెటు శాంక్షన్ కెపిసిటీ ఇచ్చి జిహెచ్ఎంసి చక్కగా అభివృద్ధి చెంది రాణించడానికి 650 చదరపు కిలోమీటర్ల జిహెచ్ఎంసి అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన సంగతి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

గడచిన అయిదేళ్ల క్రితం జిహెచ్ఎంసికి బయట ఉన్న అన్ని గ్రామాలను కలిపి దాదాపుగా 20 మున్సిపాలిటీలు, 8 కార్పొరేషన్లు చేశాము అవి ఇప్పుడిప్పుడే అభివృద్ధిలో అడుగులు వేస్తున్నాయి. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ మున్సిపాలిటీకి దగ్గరగా ఉన్న గ్రామాలన్నింటినీ కూడా పక్కనే ఉన్న మున్సిపాలిటీలోకి కలిపి... అక్కడ ఇంకా గ్రామీణ వాతావరణం ఉంది. ఎక్కడో మారుమూల ఉన్న మేడ్చల్ నియోజకవర్గం, మహేశ్వరం నియోజకవర్గంలో గాని ఇప్పటికీ గ్రామీణ వాతావరణంతో ఉపాధి హామీ పథకాలపై ఆధారపడే కుటుంబాలు ఉంటాయి. ఆ గ్రామాలన్నింటినీ మున్సిపాలిటీలో కలుపుతున్నారు. ఇలా జరిగితే అక్కడ ఉన్న పేద ప్రజలందరూ అన్యాయం అవుతారని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ 20 మున్సిపాలిటీలను బలోపేతం చేసే ప్రయత్నం చేయాలి, ఆ గ్రామీణ వాతావరణంలో ఉన్న గ్రామాలను ప్రత్యేక మండలంగా చేసి వారిని అక్కడే ఉంచి ఇంకా స్ట్రెంగ్తెన్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

మీ ద్వారా మంత్రిగారిని సూటిగా ఒక ప్రశ్న అడగదలచుకున్నాను, దానికి వారి నుంచి క్లారిఫికేషన్ కావాలి. ఇది ప్రభుత్వం మెమో, మెమో నెం.5924/MA/2024 dated. 26-06-2024. దీని యొక్క ఉద్దేశం ఏమిటంటే creation of a unified single urban local body by extending the jurisdiction of GHMC up to ORR కాబట్టి దీంట్లో The region comprises several Municipalities, Municipal Corporations and Gram Panchayats, apart from GHMC, అంటే యూనిఫైడ్ లోకల్‌బాడీ చేస్తామని క్లియర్‌గా పొందుపరిచారు. పూర్తిగా ఇది పూర్తిగా లోకల్‌బాడీలు ఉన్నాయో దానికి అధికార వికేంద్రీకరణ విరుద్ధమైనదిగా ఉంది దీన్ని సెంట్రలైజేషన్ చేసే ప్రయత్నం జరుగుతున్నది. 625 చదరపు కిలోమీటర్లు ఉన్న జిహెచ్ఎమ్‌సిని చేయడానికే మనం చాలా కష్టపడుతున్నాము. ఇంకా దీన్ని విస్తరించే ప్రయత్నం చేస్తున్నారు. నేను చెప్పేది చాలా ముఖ్యమైన సబ్జెక్టు. ఎందుకంటే ఇది నగర పౌరుల భవిష్యత్తు. ఈ నగరంపైనే తెలంగాణ అభివృద్ధి ఆధారపడింది కాబట్టి... ముంబయి లాంటి నగరంలో అక్కడ దగ్గర దగ్గరగా 9 మున్సిపల్ కార్పొరేషన్లు, 9 మున్సిపాలిటీలు, ఒక నగర పంచాయితీ ఉన్నాయి.

అదే విధంగా టోక్యో నగరం, మొత్తం ప్రపంచంలో బెస్ట్ సిటీ అంటే టోక్యో నగరాన్ని తీసుకుంటారు. అక్కడ 28 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. మనమేమో వికేంద్రకరణ చేయబోయి అన్నింటినీ డివైడ్ చేస్తున్నాము. ముంబై సిటీ ఏరియా ఎంత ఉందంటే 369 స్క్వేర్ కిలోమీటర్లు ప్లస్ సిటీ 157 స్క్వేర్ కి.మీ. అంటే దాదాపు 500 స్క్వేర్ కిలోమీటర్లు, అదే విధంగా చెన్నైకిసంబంధించినది 426 స్క్వేర్ కిలోమీటర్లు,

అందులో ఒకే ఒక కార్పొరేషన్ ఉన్నది. ఢిల్లీ కాని ముంబాయి కానీ ఇప్పుడు నేను చెప్పిన ఏరియా.. ఢిల్లీ మాత్రం 1483 మూడు కార్పొరేషన్లు ఉండే అందులో ఎమ్‌సిడి, ఎన్‌ఎమ్‌డిసి అండ్ ఢిల్లీ కంటోన్మెంట్ ఉంది కానీ హైదరాబాద్ 2053.44 స్క్వేర్ కిలోమీటర్లకు ప్రపోజ్ చేస్తున్నది. ఇది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి కాబట్టి దీన్ని యూనిఫైడ్ చేయడం కరెక్ట్ కాదు. దీన్ని డీసెంట్రలైజ్ చేయాలని కోరుతున్నాను. కాబట్టి ఈ తీరుని అన్యాయం మాత్రం నగర ప్రజలకు చేయవద్దని కోరుకుంటున్నాను. చివరగా కొత్తగా మున్సిపల్ యాక్ట్‌లు తీసుకొచ్చారు. మున్సిపల్ యాక్ట్‌లో అన్నీ పంచాయతీలలోకానీ మున్సిపాలిటీలలో కొత్తకొత్త మార్పులు చేర్పులు తీసుకొచ్చారు. అందులో కొన్ని మారుస్తున్నారు. ఇద్దరు పిల్లలు ఉన్నవాళ్లకు కాన్‌సెక్యూటివ్‌గా అంటే కంటిన్యూగా రెండు సంవత్సరాలు ఉన్నవాళ్లకు సేమ్ వేరియేషన్స్ వర్తించదు, మారుస్తామని అంటున్నారు. ఈ స్థానిక సంస్థల బిల్లుల సవరణపై కొన్ని అభ్యంతరాలు ఉన్నాయి. సవరణ చేయాల్సిన అవసరం ఉన్నది. కాబట్టి ఈ స్థానిక సంస్థల బిల్లులు ఏదైతే మున్సిపాలిటీ కానీ పంచాయతీలు కానీ..... ఎక్కడ కూడా బిసిలకు 42శాతం రిజర్వేషన్ అంశాన్ని ప్రస్తావించకపోవడం చాలా బాధాకరమైన విషయం. ఎందుకు చెబుతున్నానంటే ఆరు నెలలలో ప్రభుత్వం ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్‌లో చాలా స్పష్టంగా నేను ఆరు నెలలలో బిసి కమిషన్ నివేదికతో 23శాతం ఉన్న బిసి రిజర్వేషన్‌ను 42శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చిన సంగతి గుర్తు చేస్తున్నాను.

7.40 రా. కాబట్టి, కొత్తగా 23,973 మందికి బి.సి.లకు రాజకీయ ప్రాతినిధ్యం వస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట గుర్తు చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ... ప్రభుత్వం తీసుకువస్తున్నటువంటి కొత్త చట్టంలో 2010 నాటి సుప్రీంకోర్టు తీర్పును ఇప్పుడు ప్రస్తావిస్తున్నారు. ఈ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలంటే..... ట్రిపుల్ టెస్ట్ పెట్టాలని చెప్పడం చాలా దారుణమైన విషయం. ఇప్పుడు కమిషన్ పేరుతో కాలయాపన చేస్తే మాత్రం ఈ బిల్లుకు మేము సమర్థించం. పైగా, ఈరోజు తెచ్చిన సవరణలో ప్రత్యేక కమిషన్ సిఫార్సుల ద్వారానే రిజర్వేషన్స్ వచ్చేల చేయడం అంటే, శాశ్వతంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లకు ఎగనామం పెట్టే కార్యక్రమం తీసుకున్నట్లే అని భావిస్తున్నాను. ఎన్నికల సమయంలో మీకు సుప్రీంకోర్టు తీర్పు గుర్తుకు రాలేదు. కమీషన్ ప్రస్తావన చేయకుండా, ఆరు నెలల్లో మువ్మాటికి బిసిలకు మేము ఇస్తామని మీరు చెప్పడం జరిగింది.

వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఏ రకంగానైతే మోసం చేశారో, అదేరకంగా ఇప్పుడు మోసం చేసే ప్రయత్నం చేస్తుంది ఈ ప్రభుత్వం. కాబట్టి, 42శాతం బిసి రిజర్వేషన్ సవరణ ఖచ్చితంగా చేసి పంపించాల్సిందే. లేకపోతే, బిఆర్ఎస్ పార్టీ తరఫున ఈయొక్క బిల్లును సమర్థించమని ఈ సందర్భంగా మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి (మహేశ్వరం):- అధ్యక్షా, హైడ్రా గురించి మాట్లాడుతూ, జిహెచ్ఎంసి పరిధిలోని ప్రాంతాలతోపాటు, రింగురోడ్డు లోపల ఉన్నటువంటి అన్ని కార్పొరేషన్స్‌లలో దీనికి అధికారం ఇస్తున్నామని చెప్పారు. రింగు రోడ్డు లోపల ఉన్నటువంటి ప్రాంతాలన్నింటిని హైడ్రాకు అప్పజెబుతున్నప్పుడు, హైడ్రా వచ్చిన కొత్తలో హైదరాబాద్‌లో ఏవిధంగానైతే నష్టం జరిగిందో, అలాంటి నష్టం జరగకుండా ఉండాలంటే ప్రభుత్వ పరంగా కొన్ని డైరెక్షన్స్ ఇవ్వాల్సి వస్తుంది. రింగురోడ్డు లోపల అంటే, ఉదాహరణకు మల్కాజ్‌గిరి నియోజకవర్గం, మేడ్చల్, ఉప్పల్, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలు వస్తాయి.

ఇవన్నీ నియోజకవర్గాల్లో చెరువులు, కుంటలు దాదాపుగా వెయ్యికిపైగానే ఉంటాయి. ఈ చెరువులు, కుంటల చుట్టు పక్కన గతంలో గ్రామ పంచాయతీలు ఉన్నప్పుడు, 20, 25 సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీల తీర్మానాలతోనే ఇండ్లు నిర్మించుకున్నారు. వాళ్లంతా దాదాపుగా మిడిల్ క్లాస్ ఫ్యామిలీసే ఉంటారు. ఒకసారి హైడ్రా వచ్చిన తరువాత ఎఫ్‌టిఎల్ ఫిక్స్ చేస్తాం, వాటి ప్రకారం అన్ని కొట్టేస్తామని చెబుతున్నప్పుడు అక్కడున్నటువంటి ప్రజలు ఒక రకమైన భయాందోళనలతో ఉంటారు. నాకు తెలిసి ఈ నియోజకవర్గాలలో అంతా కలిపి అలాంటివి ఒక లక్ష కుటుంబాలైనా ఉంటాయి. కాబట్టి, ప్రభుత్వం ఒక క్లారిటీతో

హైడ్రాకి ఒక డైరెక్షన్ ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే, ఇంకోటి ఏమిటంటే, హైడ్రాకి ఎవరైనా కంప్లైంట్ ఇస్తే, వెంటనే అక్కడికి హైడ్రా విజిట్ చేసి అక్కడ ఒక రకమైన టెర్రర్ సృష్టిస్తున్నారు. మున్సిపాలిటీలతో కోఆర్డినేట్ చేసుకొని పోవాలని ప్రభుత్వం చెబుతుంది. కాబట్టి, అట్లా కోఆర్డినేట్ చేసుకొంటూ పోతేనే ఒక క్లారిటీ ఉంటుంది. అంతే తప్ప, లేకపోతే స్వార్థంతో ఎవరంతట వారు కంప్లైంట్ ఇస్తారు. దాంతో హైడ్రా అక్కడికి వెళ్తుంది. హైడ్రా వెళ్లగానే అక్కడి ప్రజలు ఒక రకమైన భయాందోళనలకు గురవుతున్నారు. ఈ హైడ్రా ఇప్పుడు యాక్ట్ చేస్తున్నట్లుగానే, భవిష్యత్తులో కూడా యాక్ట్ చేస్తే ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుంది. కాబట్టి, ఈ హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలపై దయచేసి ప్రభుత్వం డెప్త్‌లోకి వెళ్లి ఆలోచించాలని కోరుతున్నాను.

అలాగే, పరిసర మున్సిపాలిటీల్లో వస్తున్న సమస్య ఏమిటంటే, గతంలో గ్రామ పంచాయతీ లేఅవుట్స్ చేయడం జరిగింది. వాటిల్లో కొంత ఓపెన్ ప్లేస్ అని, కొంత గ్రీన్ ఏరియా అని పార్కులకి వదిలిపెట్టిన ప్రాంతాల్లో ఓనర్స్ వేరుగా మళ్లీ లేఅవుట్స్ చేసి మళ్లీ అమ్మేసిన పరిస్థితులు కూడా ఉన్నాయి. కాబట్టి, అటువంటి ప్రాంతాలపై ఓపెన్ ప్లేస్ అని, కొంత గ్రీన్ ఏరియా అని, పార్కుల ప్రాంతమని ఎవరైనా ఒకరు కంప్లైంట్ ఇస్తే ఇరవై ఏండ్ల కింద కట్టుకున్న ఇండ్లకు కూడా నష్టం చేసినట్లు అవుతుంది. అటువంటి వారంతా కూడా అక్రమంగా ఏమీ కట్టుకోలేదు. వాటన్నింటినీ గ్రామ పంచాయతీ అనుమతులతోనే రిజిస్ట్రేషన్స్ చేసుకోవడం జరిగింది. ఈ సమస్య కేవలం నా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యనే కాదు. ఈ అన్ని నియోజకవర్గాల్లో ఈ సమస్య ఉత్పన్నం అవుతుంది.

కాబట్టి, ప్రభుత్వం హైడ్రాకు అధికారాలు, డైరెక్షన్స్ ఇస్తున్నప్పుడు దాని వెనకాల ఉన్నటువంటి నష్టాన్ని కూడా చెప్పి పంపించాల్సిన అవసరం ఉంది. దాంతోపాటు వాళ్లందరికీ ఒక భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా హెచ్ఎండిఏ మాస్టర్‌ప్లాన్-2003 అని ఒక మాస్టర్ ప్లాన్ చేయడం జరిగింది. ఆ మాస్టర్‌ప్లాన్ చేస్తున్నప్పుడు ఫీల్డ్‌లోకి వెళ్లకుండా గ్రీన్ ఏరియా గ్రీన్ జోన్ అని, ఓపెన్ ఏరియా ఓపెన్ జోన్ అని మామూలుగా మ్యాప్ గీశారు. కానీ, ఆవిధంగా క్రియేట్ చేసి మ్యాప్‌లో చూపించిన నాటికే అక్కడ ఇండ్లు ఉన్నాయి. ప్రతి దగ్గర రాజేంద్రనగర్ కావచ్చు, మహేశ్వరం కావచ్చు, మిగితా ఏరియాల్లో అంతా కూడా అలాగే ఇండ్లు ఉన్నాయి. అట్లాంటివి నా నియోజకవర్గంలోని బడంగ్‌పేట్‌లోని మూడు నాలుగు వార్డులు.... వార్డ్ నంబర్-4, వార్డ్ నంబర్-24, వార్డ్ నంబర్-26 మరియు వార్డ్ నంబర్-30లల్లో కనీసం ఒక రెండువేల ఇండ్లు ఉంటాయి. వీళ్లంతా వారి ఇండ్లను 1989లో కట్టుకోవడం జరిగింది. తరువాత గ్రీన్ జోన్, ఓపెన్ జోన్ అని హెచ్ఎండిఏ వారు మ్యాప్ గీయడం జరిగింది. దానివల్ల దాదాపు 2,000 కుటుంబాలు ఉన్నాయి, ఇంతమంది నష్టపోతున్నారని గతంలో ఉన్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దాంతో అప్పుడున్నటువంటి ప్రభుత్వం అక్కడున్నటువంటి గ్రీన్ జోన్‌ను రెసిడెన్షియల్ జోన్‌గా మారుస్తూ ఒక ఆర్డర్ కూడా ఇవ్వడం జరిగింది. అది ప్రస్తుతం హెచ్ఎండిఏ వద్ద ఉంది. దానిని ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను. లేకపోతే ఇట్లాంటి కంప్లైంట్స్ వచ్చినప్పుడు ఈ హైడ్రా వాళ్లు వచ్చి వెంటనే దానిమీద పడుతారు. కాబట్టి, ఈ అంశాలను జాగ్రత్తగా చూసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా మరో బిల్లులో ప్రభుత్వం కొత్త మున్సిపాలిటీలను ఏర్పాటు చేస్తుంది. మొయినాబాద్, చేవెళ్ల పెట్టారు. అట్లాగేపరిగిలోని కొన్ని గ్రామాలను కలుపుతున్నారు. సాధారణంగా మున్సిపాలిటీలను ఏర్పాటు చేసినప్పుడు గ్రామపంచాయతీల తీర్మానం తీసుకుంటాం. ఇప్పుడు గ్రామ పంచాయతీలు లేవు. కాబట్టి, మామూలుగా పంచాయతీ సెక్రటరీల నుండి తీసుకుంటున్నట్లు ఉన్నారు. ఇది చేస్తున్నప్పుడు, ఒక్కొక్క గ్రామ పంచాయతీ ఎంత దూరం ఉందనేది అర్థం అవుతుంది. అలాంటి ఒక్కొక్క గ్రామాల్లో దాదాపుగా 300, 400 మంది ఉపాధి హామీ కూలీలుగా పని చేస్తుంటారు. అలాగే, ఈ గ్రామాలల్లో మిషన్ భగీరథ ద్వారా ఇప్పటివరకు ఉచితంగా మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నాం.

అవి మున్సిపాలిటీలుగా మారగానే వాటర్ బిల్లులు కలెక్ట్ చేస్తారు, అది లేకుండా చూసుకోవాలి. అలాగే ఇప్పుడున్నటువంటి ట్యాక్సెస్ పెంచకుండా, ఇప్పుడున్న దానిని ఒక పది సంవత్సరాలు ఉండేటట్లు చూసుకోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి, ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

అలాగే మున్సిపాలిటీలల్లో కొన్ని ఆర్‌పిల సమస్యలున్నాయి. ఆ ఆర్‌పిలకు ఆరు మాసాల నుండి వేతనాలు రావడం లేదని అడుగుతున్నారు. వారికి చాలా రకాలైన పనులు చెబుతున్నారు. వారిని రెగ్యులరైజ్ చేయాలని అడుగుతున్నారు. వారిని రెగ్యులరైజ్ చేసే అంశాన్ని కూడా ప్రత్యేకంగా పరిశీలించాలని కోరుతున్నాను. మొయినాబాద్‌ను మున్సిపాలిటీగా చేస్తున్నారు. అజీజ్ నగర్ ప్రాంతం వరకు మొయినాబాద్ మున్సిపాలిటీలో మెర్జ్ చేయాలని అనుకుంటున్నారు. రాజేంద్రనగర్ గానీ, మొయినాబాద్ గానీ, చేవెళ్లలో కొన్ని గ్రామాలు, శంకర్‌పల్లి ప్రాంతాల్లో 111 జి.ఓ. ద్వారా గత ముప్పది సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. దాని ద్వారా అక్కడున్నటువంటి రైతులు వారి భూములను అమ్ముకోలేరు. గతంలోనైతే ప్రారంభంలో బోర్‌ను కూడా వేయించుకొనే వారు కాదు, బ్యాంక్‌లో లోన్స్ ఇచ్చేవారు కాదు. కానీ, మెల్లమెల్లగా కొంత ధైర్యంతో బోర్లు వేసుకొంటు వచ్చారు. అదేవిధంగా చెక్‌డ్యామ్స్ కూడా కట్టడానికి అవకాశం లేకుండా ఉండేది.

గతంలో ఉన్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఇక్కడున్నటువంటి వారి సమస్యలను అర్థం చేసుకొని ఈ 111జీ.ఓ.ను రద్దు చేసి జి.ఓ.నెంబర్ 69ని ఇవ్వడం జరిగింది. కానీ, ఇప్పటికీ కూడా 111జి.ఓ.ను ఇంప్లిమెంట్ చేస్తూ అక్కడున్న వారికి అదే ఇంప్లిమెంట్ అవుతుందని చెబుతున్నారు. కాబట్టి, కొత్తగా తీసుకు వచ్చినటువంటి జి.ఓ. నెంబర్ 69 యొక్క విధివిధానాలు నిర్ధారించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా గండిపేట, హిమాయత్‌సాగర్ అను రెండు లేక్స్ యొక్క నీటిని కాపాడటానికి ఇబ్బంది కాకూడదని క్యాచ్‌మెంట్ ఏరియాగా ఈ 111 జి.ఓ.ను తీసుకురావడం జరిగింది. ఇప్పటికే కొండపోచమ్మ సాగర్ నుండి నీటిని తీసుకువచ్చి హిమాయత్‌సాగర్ మరియు గండిపేట లేక్స్‌ని నింపుదామని అనుకుంటున్నాము. కాబట్టి, ఈ 111జి.ఓ. అక్కడున్న వాళ్లకి ఒక గుదిబండ లాగా తయారయింది. కాబట్టి, రద్దయినటువంటి ఈ 111జి.ఓ.ని అమలు చేయకుండా, దాని స్థానంలో కొత్తగా వచ్చినటువంటి జి.ఓ.నెం.69ని ఇంప్లిమెంట్ చేయాలని, దానికి విధివిధానాలు నిర్ధారించి అక్కడున్నటువంటి రైతులకు రిలీఫ్ కల్పించాలని మీద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చామకూర మల్లారెడ్డి (మేడ్చల్):- అధ్యక్షా, మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, నాకు ఏమి చేయాలో, ఎట్ల చెప్పాలో అర్థం కావడం లేదు. నేను పాలమ్మిన, పూలమ్మిన అధ్యక్షా. పెద్ద, పెద్ద విద్యా సంస్థలు తెరిచాను. ప్రపంచంలోనే, భారతదేశంలోనే, తెలంగాణలో పెద్ద, పెద్ద విద్యా సంస్థలు ఎవరికైనా ఉన్నాయా అంటే, అవి మల్లారెడ్డికే ఉన్నాయి. కానీ, ఇప్పుడంతా అయోమయం, ఆగమాగం ఉంది. ఎట్లా అంటే, భారతదేశంలోనే ఏకైక పెద్ద నియోజకవర్గం నా మేడ్చల్ నియోజకవర్గం. 7 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్స్, 61 గ్రామ పంచాయతీలున్న ఏకైక నియోజకవర్గం మల్లారెడ్డిది అధ్యక్షా. దానిని జిహెచ్‌ఎంసి పేరు చెప్పి అతలం, కుతలం చేస్తున్నారు. ఇప్పుడు నాతాన 7 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్స్, 61 గ్రామాలున్నాయి. అందులోని 28 గ్రామాలు తీసేసి మున్సిపాలిటీలో కలిపేశారు. ఇప్పుడు జనవరి 27కు ఆ మున్సిపాలిటీల పీరియడ్ అయిపోగానే 28 గ్రామాలు జిహెచ్ఎంసిలో కలుపుతారంటా. వాళ్లు గెలిచి నా టైమ్‌లో ఒక్కటే పీరియడ్ అయింది. నా ఒక్క మేడ్చల్ నియోజకవర్గంలోనే కార్పొరేటర్స్, కౌన్సిలర్స్, మేయర్స్, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్స్, వీళ్లంతా కలిసి దాదాపు 444 మంది లీడర్స్ నాతాన ఎదిగారు.

7.50 రా. ఇయాల వాళ్ళంతా మటాష్ అయిపోయింద్రు, మొత్తం. సగం మంది కాంగ్రెస్‌లోకే వచ్చిన్రు. అయినా వెనకపడిపోయిన్రు... మొత్తం...కాంగ్రెస్‌లోకే వచ్చిన్రు. ఎందుకంటే, మళ్ళా ఎలక్షన్స్ వస్తాయి, మళ్ళా మునిసిపల్

ఎలక్షన్స్ వస్తాయి, మళ్ళా సర్పంచ్ ఎలక్షన్స్ వస్తాయనంటే..., యే... మునిపల్ లేదు, కౌన్సిలర్లు లేరు, అన్ని జీ.ఓ.లు కూడా వచ్చేసినాయి అధ్యక్షా, ఆల్‌రెడీ. మునిసిపాలిటీలలో గ్రామాలు కలిసిపోయినట్టు, మునిసిపాలిటీలు కూడా జీహెచ్ఎంసీలో కలిసిపోయినాయి అధ్యక్షా.

అధ్యక్షా, కలుపుండ్రి, తప్పులేదు. 9 మునిసిపాలిటీలు... అప్పుడు సరౌండింగ్స్ శేర్ లింగంపల్లి గానీ, కుత్బుల్లాపూర్ గానీ... ఇవన్నీ కలిపినప్పుడు, ఏ...మీ... లేదు. ఇప్పుడు మాతాన కూడా లేదు మునిసిపాలిటీవోళ్ళు ఏమీ చేయలే. ఇప్పుడిప్పుడే ఈ ఐదేళ్ళలోనే డెవలప్ చేసినాం, మేము. కానీ, అక్కడ ఇప్పటికీ కూడా గ్రామీణ వాతావరణమే ఉంది. ఇంకా పొలాలే ఉండాయి. ఇంకా సరిగ్గా బాత్‌రూమ్‌లు కూడా లేవు, ప్రజలకు. ఇంకా పెంకుటిళ్ళే ఉన్నాయి. అవన్నీ కూడా జీహెచ్ఎంసీలో కలిపితే, పరిస్థితి... ఇప్పుడు బంజారాహిల్స్, జూబిలీహిల్స్‌లో కూడా అదే ట్యాక్స్ ఉంటది, మా గ్రామాలల్లో అదే ట్యాక్స్ ఉంటది అధ్యక్షా. ఈ పైసలన్నీ కూడా తీసుకపోయి, ఏవైనా పెద్ద పెద్ద ఫ్లైఓవర్లు వేయాలన్నా ఏం చేయాలన్నా మళ్ళా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లలోనే ఖర్చు పెడతారు అధ్యక్షా. జర, మా పుణ్యాన మా మునిసిపాలిటీలను అట్లనే ఉండనియ్, ఇంకో పీరియడ్ ఉండనియ్. శ్రీధర్ బాబు గారూ, మా సీఎంకి కూడా చెప్పండి మీరు, దయచేసి, ఈ సభ ద్వారా. ఇంకో పీరియడ్ ఉంటే మా మునిసిపాలిటీలు మంచిగైతయి. ఎందుకంటే, గ్రామీణ ప్రాంతాలున్నాయ్, ఇంకా వ్యవసాయాలున్నాయ్, ఇంకా పెంకుటిళ్ళున్నాయి. అయన్నీ కూడా జీహెచ్ఎంసీలో కలిసినట్టే ఇక. గ్రామాల్లో ఊరోడు లేడు, ఎంపీటీసీ లేడు, సర్పంచ్ లేడు, కౌన్సిలర్ లేడు, ఓన్లీ కార్పొరేటరే. అది కూడా 25,30 వేలకు ఒకళ్ళయితారు. 484 మందిపోయి 40 మందికూడా కారు. ఓ... ఎనిమిది పదిమంద్దైతరు నా నియోజకవర్గంలో. 6 లక్షల 48 వేల ఓట్లున్నాయి అధ్యక్షా. అదయిపోయిందా, ఈ పాటికి అయిపోయింది, దయచేసి అది చెప్పినా, మీకంతా విన్నవించుకున్నా.

హైడ్రా. భారతదేశంలోనే మన హైదరాబాద్ అంటే, తెలంగాణ రాష్ట్రమంటే... ప్రపంచమంతా మ్రోగిపోయింది అధ్యక్షా. ఐ.టి. రంగంలో గానీ, ప్రతి ఒక్క డెవలప్‌మెంట్లో గానీ, ప్రతి దానిలో కూడా హైడ్రా వచ్చినంక ఒక్కసారి... హైడ్రా ఏమీ పెద్ద తప్పుపని చేయలే. కానీ, హైడ్రా వచ్చినంక ఒక భయాందోళనతోటి మొత్తం కుప్పకూలిపోయింది అధ్యక్షా. హైదరాబాద్‌సిటీ... దిష్టితగిలిపోయింది అధ్యక్షా. ఏమన్ననుకో, వెనకన నాకు పెద్ద ల్యాండ్ బ్యాంక్ ఉంది. నాకు పెద్ద విద్యాసంస్థలున్నయి. నాకేం నష్టం లేదు. నేను ఎఫ్.టి.ఎల్.లో లేను, బఫర్ జోన్‌లో లేను. జనరల్‌గా చెప్తున్నా, అభివృద్ధి... అమేజాన్, గూగుల్, ఫేస్‌బుక్, యాపిల్ లాంటి కంపెనీలను అమెరికా తరువాత ఇక్కడ మన హైదరాబాదుకు తెచ్చిండు, మన కేటీఆర్ అధ్యక్షా. హెడ్‌క్వార్టర్స్ ఈడనే ఉండె అధ్యక్షా. ఐ.టి.లో మనం కర్ణాటక బెంగళూరుని మించినం అధ్యక్షా, ఈడ. 9 లక్షల మంది ఐ.టి. ఉద్యోగాలు చేస్తున్రు. ప్రపంచం లోని పెద్ద పెద్ద కంపెనీలను కూడా హైదరాబాద్‌కు తెచ్చిన్రు. హైడ్రా తీసుకొచ్చి... పెద్దపెద్దోళ్ళకు గుబులుపట్టిపోయింది అధ్యక్షా. గరీబోళ్ళవైతే గుండెలు పగిలిపోయినయ్, అధ్యక్షా. మరి అది ఎందుకు తెచ్చిన్రో, ఏమో మల్ల... నాకర్థం కాదు.

ఇప్పుడు... ఒకటి అధ్యక్షా, ఇప్పుడు నాయే కొన్ని ఎఫ్.టి.ఎల్.లో ఉన్నాయనుకో... ఎగ్జాంపుల్ చెప్తా శ్రీధర్‌బాబన్నా, మన ఇంట్లో మన సెల్‌ఫోన్‌లో చూస్తే... (గౌరవ సభ్యుల మాటలకు స్పందిస్తున్న గౌరవ శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారినుద్దేశిస్తూ) అన్నా జరసేపు... ఈ ఫ్లో ఆగిపోతదన్నా, నీకు దండం పెడతా. మీరంతా చాలా మేధావులు. మన ఇంట్లో కూర్చొని కూడా మన పొలం హైడ్రాలో ఉందా, చెరువు ఎఫ్.టి.ఎల్.లో ఉందా, బఫర్‌జోన్‌లో ఉందా అని చూసుకోవచ్చు. అంత టెక్నాలజీ వచ్చింది. గూగుల్‌లోకి పోతే చూసుకోవచ్చు. చూసి, ఎవరెవరికి ఉందో ముందే నోటీసులిచ్చి ఓపికతో.... అర్జెంట్ ఏముంది? తెల్లారి శుక్రవారం పొద్దుగాలనే పోయి, శనివారం పొద్దుగాలనే పోయి కూలగొట్టాలని ఏముంది? అధ్యక్షా. నిదానంగా..., వాళ్ళు కూడా మన తెలంగాణ ప్రజలే. వాళ్ళంతా కూడా ఓటు వేస్తేనే మనం మంత్రిగా కూర్చున్నాం . అంత ఆదరాబాదరా... ఆదరా ఆదరా చేసేది , టెన్షన్ టెన్షన్ చేసేది, ఏమవసరం? మంచిగా నోటీసిచ్చి, బాబూ ఛేంజ్ చేసుకో, మార్చుకో, చూసుకో,

నీకిస్తాం, గరీబోళ్ళుంటే ఇదిస్తాం, ఈ బెడ్రూమ్‌లిస్తామని నిమ్మలంగా చేస్తే అయిపోయె కదా! ఇంకా, నాలుగేళ్ళుంది కదా, మీకు. ఇయాలనే, ఫస్ట్ ఇయర్‌లోనే చేయాలనేముంది అన్నీ. కొన్ని చేసుకుంటూ పొండి. రియల్ ఎస్టేట్ అయితే, అధ్యక్షా...., అధ్యక్షా..., రియల్ ఎస్టేట్ అయితే కుప్పకూలిపోయింది. ఎవరైనా పెళ్ళికి అమ్ముదామన్నా, కొంటలేరెవ్వరూ. పైసల అలొకేషన్ లేదు. వ్యాపారాలు లేవు. బిజినెస్‌లు లేవు. ఏ...మీ.. లేవధ్యక్షా. దయచేసి మీరన్నీ కూడా ఆలోచన చేయాలని..., మంత్రులు కూడా సభలో ఉన్నారు. అందరికీ కూడా దండంపెట్టి చెప్తున్నా, థ్యాంక్యూ అధ్యక్షా.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గంగుల కమలాకర్ గారు తమకి మైకివ్వవలసిందిగా గౌరవ సభాపతి గారిని కోరారు)

మిస్టర్ స్పీకర్ :– ఒక్క నిమిషం మాట్లాడండి.

శ్రీ గంగుల కమలాకర్:– అధ్యక్షా, నేను తమరి ద్వారా ఒక్కటే చెప్పదలచుకున్నాను. ఏ ప్రభుత్వాలైనా ప్రజల మనోభావాలకనుగుణంగా, ప్రజలకు న్యాయం జరిగేవిధంగా చేయాలి. లేకపోతే ప్రభుత్వాల మీద ప్రజాస్వామ్యం మీద ప్రజలు నమ్మకాన్ని కోల్పోతారు. అధ్యక్షా, కరీంనగర్ జిల్లాల్లో, నా కరీంనగర్ కాన్స్టిట్యుయన్సీలో, కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్లో 4 గ్రామాలు కలిపారు. వింతేందంటే, కరీంనగర్ కార్పొరేషన్ ప్రక్కనున్న మునిసిపాలిటీ వాళ్ళకు వచ్చింది. అధ్యక్షా, ఇది ఎవరి లాభం కోసం చేశారు? కనీసం నేనొక ఎమ్మెల్యేని ఉన్నాను. మా ఎమ్మెల్యే కాన్సెంట్ కూడా లేదు. గ్రామ పంచాయతీ కాన్సెంట్ లేదు. నేను ఒక్కటే చెబుతున్నాను శ్రీధర్ బాబుగారూ, మీరు కూడా జిల్లాకు మంత్రి గారు. మీరు అమెండ్‌మెంట్ చేసి, మీరు ఆ గ్రామాలకు వెళ్ళి, 20 శాతం మంది ప్రజలు కలపమంటే, మీరు కలపండి. 20 శాతం మందే అంటున్నాను. నేను 50 శాతం మంది అంటలేను. మీ ప్రజాప్రతినిధులెవ్వరూ లేకుండా ఆఫీసర్లు వెళ్ళి 20 శాతం మంది ప్రజలు మెర్జింగ్‌కు ఇష్టమంటే, మీరు కలపండి, లేకపోతే రిజెక్ట్ చేయండి. అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో సర్పంచ్‌లు ఇప్పటికీ... ఇందులో డి–94 కెనాల్‌పోతుంటది. మొత్తం పచ్చని పొలాలున్నాయి. ఇందులో దుర్‌షెడ్ పి.ఏ.సి.ఎస్–ప్యాక్స్ సెంటరున్నదిక్కడ, ఐకెపి సెంటర్లున్నాయి, ఇందులో గ్రామాలన్నింటినీ కూడా మునిసిపల్ కార్పొరేషన్‌లో కలపడానికి కారణమేమంటే, ఈ రాజకీయ కక్ష అధ్యక్షా. ఇక్కడ మూడు సార్లు కాంగ్రెస్ పార్టీని తుక్కు తుక్కుగా మూడవ ప్లేస్‌లో ఇచ్చినందుకు ఆ కక్ష సాధింపు చర్యలు తప్ప, ఎందుకేశారిందులో?

(అధికార పక్ష సభ్యులచే అభ్యంతరాలు)

మీరు కోపంతో రాకండి. మీకేం లేవు. మీ గ్రామం ఒక్కటి లేదిందులో. మాదున్నది. మావున్నాయి. మీవి లేవు గ్రామాలు. ఉస్నాబాద్‌లో మునిసిపాలిటీలో ఒక్క గ్రామం కలువది. అధ్యక్షా, దయచేసి మా ఆవేదన వినండి. ఈ గ్రామాలను కలపాలంటే, గ్రామ సభ పెట్టండి. గ్రామ సభ పెట్టండి. ప్రజల మనోభావాలు చూసుకోండి. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకెళ్ళాలేగానీ, దయచేసి, మీరు అధికారముందని ప్రజలకు వ్యతిరేకంగా, ప్రజలమీద భారం మోపకండి. మంత్రి గారు, శ్రీధర్ బాబు గారు దయచేసి మీరు మా మాట వినాలి. మీరు ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా వెళ్ళకండి. కరీంనగర్ కార్పొరేషన్‌లో విలీన గ్రామాలను కలపకండి. మీరు ప్రజల మనోభావాలకు అనుగుణంగా ముందుకెళ్ళాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I take the opportunity to participate in the discussion on the Telangana Municipalities (Amendment) Bill, Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill and Telangana Panchayat Raj (Amendment) Bill. I am clubbing them together and just trying to cover all the points. Firstly, about the Panchayat Raj, Municipalities and GHMC (Amendment) Bills, I would like to say that they are interrelated and part of replacing the 3 Ordinances promulgated by the Government. These Bills contain provisions relating to Reservation and the Rural and Urban Local Bodies. The Bill has also mentioned about formation of an Agency.

Hon'ble Speaker Sir, a word 'Agency' has been used but when you had given an opportunity

to the Hon'ble Minister for Legislative Affairs, he went beyond that and said not only the Agency but also told the name of the Agency that would be there Sir. So, I thank him very much for naming that agency. The Bill does not have the name 'Hydra' or anything. It has mentioned only an 'Agency'. So, I need a clarification on that. Firstly the provision in both the Amendment Bills are related to the merger of 51 Gram Panchayats and nearby Municipalities as part of the Government's plan to expand the Hyderabad Urban Area up to the Outer Ring Road to form the Telangana Core Urban Region. When we talk about the Hyderabad Urban areas and Outer Ring Road to form the Telangana Core Urban Region, I would like to bring to your kind notice that when we raised this issue during the Budget Session of the Assembly, a Cabinet Sub Committee of the Council of Ministers was constituted under the Chairmanship of Hon'ble Minister for Legislative Affairs, D. Sridhar Babu saheb. D. Sridhar Babu saheb and other Cabinet Sub Committee Members held consultations with the public representatives. We had also attended the meetings.

8.00 రా. Sir, thereafter on the recommendations of the Cabinet Sub-Committee, Ordinance No.1 and 3 were promulgated on 31st August 2024. Sir, now the Bill has been introduced by the Government to replace the ordinance and include some additional provisions. Sir, before going ahead with that, I would like to mention that firstly I will go on the agency which was named by the Hon'ble Minister for Legislative Affairs as Hydra later on, but first I think that the most important thing is that, when the GHMC limits would be expanded Sir, there are few major issues which need to be attended at the earliest, and the first and foremost important issue which needs to be addressed in the GHMC area is about the traffic jams. Sir, wherever we try to commute, go and reach a destination, earlier we used to think that we will be covering this area in 15 to 20 minutes and we will reach our destination, but now the city has grown and thus it is taking much more time. Before this bill was introduced, in the GHMC area or other areas, outer ring road expansion was not there. Sir, if we have to see the population of GHMC area as of now, before the introduction of this Bill, because the Bill has been introduced and it has to be passed, so the total population is 1.6 Crore people and the number of vehicles in this area is 88,00,000 or almost 90 lakhs, and without counting the vehicles which come from the other States and those belonging to the tourists, if we have to calculate that and probably I think, it might touch up to 1 crore vehicles. So, nobody is taking care of this. This is a very important issue. Everywhere there is traffic jam and people do not reach their destination in time. Moreover, it is not just the issue of traffic. Sir, every day as per the version of some people, it is said that people are just spending crores of rupees on fuel because of traffic jams Sir, because they don't put off their ignition and the ignition is on, so crores of rupees are being spent on fuel. Not only that Sir, the emission which is happening through the vehicles, whether from the diesel vehicles or the petrol vehicles, the pollution levels are also increasing. So, it is a very serious issue which needs to be attended Sir. Hon'ble Speaker Sir, through you, I would like to bring to your kind notice about the total roads which we have in GHMC area Sir. This House would be really surprised and shocked to know that we have 11,000 vehicles per kilometre. Sir, for one kilometre there are 11,000 vehicles. Sir, the City has 800 kilometres of main roads. Sir, now after some road widenings etc., after that also, it is continuously increasing, and in 2019 there has been 41% increase in the vehicles. Sir, Hyderabad has a density of 1,332.7 kilometres per 100 square kilometres. Hyderabad has topped the list of the Districts in Telangana on Road Density. Sir, if we have to see, there is a very shocking thing which I want to bring to the notice of the Government. Sir, as per researchers who have researched, they have said that Hyderabad is expected to see the number of vehicles reaching 1,60,46,853 by the year 2033-34. Sir, it is better for us to get down from our vehicle and go by

walk. So, it is a very serious problem which needs to be attended. We need parallel roads, alternate roads, underpasses and flyovers and we need to encourage the people to use public mode of transport more. Sir, I welcome the move of the Government by fulfilling the promise of providing free buses to the women of the State of Telangana. Sir, I might be wrong, but I hardly see any RTC buses now. Sir, people are forced to use their own mode of transport. Buses and Metro Rails etc. are not there Sir. We need to encourage the people to use the public mode of transport and public mode of transport needs to be improved. Sir, if we are having Metro Rail, I welcome the announcement of Hon'ble Chief Minister for having a Metro Rail but at the same time, Bus Rapid Transit System is also required, and wherever needed, we can also introduce some trams. I would say that we need to have some experts. Buggoto is supposed to be the most congested city in the world and now what has happened is that they are decongesting the traffic and are creating new methods of having a smooth flow of traffic. So, these are the issues which need to be attended Sir. Smart traffic signalling, Smart parking management, road pricing and road expansion improves the safety and incident response time. Sir, at the same time, the most important issue is that you have to synchronise the signals on the main roads. If I get one green signal, continuously I should be getting green signals. Sir, this will ease the traffic, but this is not happening. So it is a very important issue which I am trying to bring to your kind notice. Hyderabad city is facing great hardship on account of the issue of traffic. Moreover, as per the Police Act, the Traffic Police is supposed to manage the traffic, but now what we see is that the Traffic Police is busy having the challans, fines and taking pictures rather than regulating the traffic. Again if we have to see the traffic personnel Sir, they are 40% less than their requirement, and as per the sanctioned strength, 40% are not there. The posts are lying vacant. How will you manage the traffic Sir? It is very important. We need to encourage the people to have more electric cars and battery operated cars. This is very important. We need to give them some incentives saying that, yes, if you have this car, the insurance, the registration and the road tax are going to be reduced. We have to think about the city Sir. The reason is that we do not want Hyderabad to become like other Metro cities such as Bombay or Bangalore or any other city. If our roads are congestion-free, then we will have lot of investors coming to the city, and at the same time, I have also seen this so-called Hydra. I think the name was not given in that Bill. Hon'ble Minister saheb gave the name Hydra. Sir, this so-called Hydra is also removing the encroachments from the roads.

SRI PONNAM PRABAKAR:- Akbar bhai, as you have mentioned about the Smart traffic signalling, Smart parking management etc. in Hyderabad, in the coming days, we would like to bring in many changes. There will be 100% E.V. vehicles till the year 2026 and they would be totally tax free. We are going to issue a G.O. accordingly.

SRI AKBARUDDIN OWAISI:- Thank you Sir, thank you very much for your intervention and for the clarification. Sir, I was mentioning about the issue of traffic. It is seen that hawkers and vendors are being evicted. Hydra is doing that also Sir, Hydra is also removing the encroachments without any intimation and notice. Sir, HMDA Department in the year 2020, if I am not wrong, I may be corrected by the then Finance Minister, Harish Rao saheb that HMDA have done some survey and they have identified that in the GHMC area there are almost 6,68,000 hawkers on the roads.

8.10 రా. And now, I am sure that in the last four or five years, it might have doubled. If not 6 lakhs, it can be 10 lakhs. Sir, 10 lakh hawkers are there who are doing some petty business for their livelihood earning bread for themselves by sitting at a corner of a street. Sir, Government cannot give a job to all the people. If a person is doing some business by erecting a small *dabba*, if he is removed from that place, if we take about

4 lakh persons into account, if such a family consists of husband, wife and two children, as per this calculation, houses of 40 lakh persons are brought up through these *dabbas*. We have to think about them also. Sir, I am not saying that you have all the hawkers, *dabbas*, *bandies* everywhere encroaching on the roads and jamming the traffic. No Sir. But at the same time, the issue should be seen on humanitarian grounds. Sir, we need to look at the issue on humanitarian grounds because there is a Hawkers' policy which was approved by the Parliament. Judgement was also given by the Hon'ble Supreme Court and the guidelines were also issued that hawker zones can be created. We can identify roads where there is no congestion and no traffic problem. We can identify them and say that you can have your hawking business and hawkers over here. We can have a kiosk over there and we can have a Hawkers' policy. I would also like to remind that the Congress had also announced in the manifesto about the Hawkers, that you would be giving them some licences and identity cards and that you would also be giving them some money. So Sir, it is a very important issue. Hydra is just going ahead without any policy in spite of the fact that there is a complete policy. Sir, who are the Hawkers and the Street Vendors? Who shall regulate this Street Vending and Hawking? Supreme Court has given all the guidelines Sir. Who shall be the members of TVCs? It is a Committee to be headed by the Municipal Commissioner. Do we have TVCs? No Sir. Do we have those Committees? No Sir, we don't have. How will a Street Vendor and a Hawker be identified? How many Hawkers can be accommodated in a town? Where can the Hawking and Street Vending be done? Sir, it is very important. The Supreme Court has also said and the Parliament has passed the legislation as to how can an area be declared a 'No Vending Zone'. The Act states that till such a time that the survey is done and a proper plan for Street Vending formulated, no area can be declared as 'No Vending Zone'. Sir, First Schedule III/A of the Act which was passed by the Parliament, also clearly states as to when can a Hawker and a Street Vendor be evicted? How should the eviction be done? Where will the hawker or the street vendor be relocated and where can a hawker or street vendor conduct the business? Sir, there are clear regulations for the same. No eviction or relocation may be carried out unless 30 days notice is given. Chapter 4, Section 18/3, it is very clear in this. Madam was saying that notices are being given. This is a violation of the Supreme Court's order. Sir, right from the existence of Hydra, the Hydra has been continuously violating and taking the law in its own hand, and Hydra is acting as if it is not a Telangana Government's agency, but it is acting as if it is some Bharatiya Janata Party's bulldozer government, which is bulldozing the structures wherever it goes. Sir, it can't happen like that.

Then provide the list and the challans of item 'c', Chapter 4, Section 19/1 Sir. Items to be returned within two days of claim after the fine, but same day of the claim in case of perishable items, Chapter 4, Section 19/3. Sir, everything is there. Have we created an agency to violate the Supreme Court's order Sir? Sir, not only this, I want to question and ask about the enforcement of Vigilance and Disaster Management of GHMC. I would like to know when and why he was posted as the EVDM. I don't want to name the Officer because it doesn't look nice to name an Officer. So, I am not naming him Sir. Sir, I want to know when was he posted and why was he posted there? When was the G.O. with regard to Hydra issued? Can the Minister tell me as to when was the G.O. on the formation of Hydra was challenged in the High Court? What were the orders given by the High Court and what are the powers of the GHMC? Sir, it is as if it is an independent authority moving forward and demolishing structures wherever it is going. When was the judgement delivered by the Telangana High Court stating that the Hydra lacks statutory backing and powers? Today we

are bringing in the law to give the statutory backing to Hydra. It is very sad.

I would like to ask that if any illegal structure is coming up, why are we not initiating the action on the negligence of the Officers who had closed their eyes and allowed the structure to come into existence? When the building was being constructed, what were the Officers doing? When the construction of a building is complete and people live in it, then it is demolished. A person constructs a house investing the earnings of his entire life, and within one night or during the early morning hours, Officers come along with the Police which arrests the people and the house of the poor man is demolished using the bulldozer. We were thinking that after the Congress comes into power, a poor person would live with happiness, satisfaction and contentment. Something would be formed, Telangana would grow and spring and Telangana would progress, but if we have seen something in the last about one and a half years, we have only seen houses and buildings being demolished. Everything is being demolished. If we have seen something being made, it is the erection of Telangana Talli. It is not known as to what has been done except this.

Then I would also like to know Sir, under GHMC Act, the statutory functioning cannot be assigned to an outside agency. So why has this work been allotted to an outside agency called as Hydra? Why was it allotted? I would like to know when was the ordinance promulgated by the Governor to amend the GHMC Act to insert new Section 374B. When did this took place Sir? It never happened. GHMC Act is there. This is purely illegal Sir. Whatever activity and the demolishing action taken by the Hydra after its formation on 20th July, 2024 and till the promulgation of ordinance on 30.09.2024, what is the legality of this action Sir? Who is responsible for this action Sir? Did they have the legal powers to take up the demolition? No. Whether they are authorized to take the action? No. When was the ordinance given? Ordinance was issued later on. But before that so many demolitions happened. After the ordinance, now the Bill has been introduced and it will become an Act when the Governor gives his assent. Let me correct you and say that if today also, this Bill is passed and the Act is enacted, the Act will not come into force unless and until the Governor signs and assigns on that. Am I right or wrong? Yes. Thank you Sir. What about the advertisement in today's newspapers? Is it right? The Bill has not yet been passed and it has been termed as an Act. This is what is happening Sir. The Bill has not yet been passed and it has been mentioned in the newspaper advertisement that it is an Act. Bhu Bharati Act. There is no respect for us Sir. What about the privilege of this House Sir? I want to question Sir. The House is there, you haven't enacted the Act, the Governor has not signed it, and you mentioned it in the Newspapers saying Bhu Bharati Act. How can it be an Act? Rise to the occasion Legislators, rise to the occasion, your rights have been snatched. Your privilege has been hurt. It cannot be an Act. Who issued the Act? You should take an action on this Sir. The portfolio of Information & Public Relations is also held by the same Minister. Is that an Act given by the Congress? Is that an Act given by the State Government?

8.20 రా. Who is giving the money for this Sir? Please do not humiliate this House Sir. You are the custodian of this House Sir. The Chair has to protect the rights of the Members.

A Bill is being introduced and it has been termed as an Act. I would like to state that the Government and the Information & Public Relations Department should seek forgiveness from this House. They have to say sorry to the Legislators and to this House for this blunder and mistake. How can you do that?

Things are happening in such a way. The activities of the HYDRA are also going on in a similar fashion. Take the bulldozer and start demolishing the structures. Akbar saheb speaks much in the Assembly. So, there is a school building belonging to Akbar saheb, we would

demolish it. You may go ahead with its demolition, I do not have any fear. But, I would like to tell that I would not refrain from speaking the truth. I have constructed that building for the education of poor children with all legality and with all the permissions. I have not constructed my house there. I impart free education to the students. Everyone including my BJP colleagues say that Akbar Uddin Owaisi has constructed a building over there. I would request them to come along with me and see as to how many students are studying in the school free-of-cost. I would also like to invite you. But, I would like to tell that today you intend to frighten and terrify the people. In Delhi, we see E.D, I.T. Enforcement, etc. I have stated 'Delhi' and have not taken anybody's name. They frighten the people by saying all these. Here, these people frighten us in the name of HYDRA Sir, you may certainly frighten us. I have one educational institution with all the required documents. It is not illegal. That building is there with all the legality. But, we see the frightening of the poor people and the educational institutions. It is alright. You may do so. We are not of those who fear. Akbar Uddin Owaisi has neither been scared by anyone nor will he be scared but will state whatever that is true and works for the poor people. See, I have stated 'Delhi'. Delhi also belongs to me and not only to you. Delhi belongs to all of us, not only to you. I have stated 'Delhi'. I have invited my BJP colleauges to kindly come to my school and see it. I have not told you anything else.

(Interruptions from the BJP Members)

There is no *gunjaaesh* (accommodation and capacity) Sir. I would request the Members from BRS, BJP, CPI and Congress Party to please come and have breakfast or lunch in my school, talk to the under privileged students and see whether they are provided free education or not? I am telling all this only because you (BJP Members) have interrupted me. You have carried on false propaganda. You have defamed me by telling a false thing. You have played with my honour by saying so. However, I have all the permissions. I would like to tell you that it is a Patta land Sir. The bill was passed in this House Sir. This is only frightening the people by saying something. We are not of those who fear. Sir, I would like to tell you and also to my BJP colleagues that whether it is Uttar Pradesh or Madhya Pradesh, everywhere Bulldozer Government is being run. You people not only hate the Muslims, but I have to tell with sorrow that these people have insulted even Baba Saheb Ambedkar. What have they done with Baba Saheb Ambedkar? Sir, how their leader has disgraced and defamed the position of Baba Saheb Ambedkar? Baba Saheb Ambedkar is the one who made this country a paradise by giving it a Constitution wherein equal rights have been given to all the citizens. But today, arrogance is being metted in the dignity of that Baba Saheb Ambedkar. So, I would say today standing here with pride that Baba Saheb Ambedkar is my hero. If someone says something unfair about Baba Saheb Ambedkar, we would not tolerate. And also whatever activities and the demolition actions have been taken by HYDRA, the demolition which took place after the formation of the HYDRA till the promulgation the ordinance are illegal and unlawful Sir. How many properties and structures were demolished by the HYDRA after its formation and till promulgation of the ordinance and how many Court cases are pending against the action of HYDRA in the Hon'ble High Court of Telangana?

(INTERRUPTIONS FROM BJP MEMBERS)

MR. SPEAKER:- Akbar uddin owaisi saheb did not take anybody's name.

(At that juncture, the MIM party Members gave slogans saying: Baba Saheb, Baba Saheb… Jai Bheem… Jai Meem ….)

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:– అధ్యక్షా, వారు మాట్లాడేది ఉంటే, సబ్జెక్టుమీద మాట్లాడమనండి. కాని మా వైపు చూపించి, బీజేపి వాళ్లు అని మా మీద ఎలిగేషన్ పెడుతున్నాడు. సభలో ఒక సభ్యుడి వైపు వేలు చూపించి ఎలిగేషన్ చేస్తున్నాడు. ఒక

వేళ పట్టా ల్యాండ్ అయితే, ఆయన ఎందుకు భయపడుతున్నాడు సార్? అది ఎఫ్‌టిఎల్ కాకుంటే, ఎందుకు భయపడుతున్నాడు సార్ ఆయన? ఒకవేళ నిజంగనే చెరువులో కట్టుకొని, నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే ఈరోజు ఆ పేపర్ చూపించమనండి. బిల్డింగ్ కూలగొడతారనే భయంతో......(అంతరాయం) బాబా సాహెబ్ అంబేద్కర్ మా హీరో. బాబా సాహెబ్ అంబేద్కర్‌గారు భారత దేశానికి హీరో సార్. He is the Father of the Nation Sir. బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి మేము రెస్పెక్ట్ ఇస్తాము.కాని ఈరకంగా మాట్లాడడము, మమ్మల్ని వేలెత్తి చూపించడము, ఏదన్నా ఉంటే వారిని ప్రొటెస్ట్ చేయమనండి. పట్టాల్యాండ్ అక్కడ ఎక్కడుంది? చెరువులో బిల్డింగ్ కట్టుకున్నాడు. మరి ఈరోజు అక్కడ చదువు చెబుతున్నామంటున్నాడు కద సార్. నిజంగా చదువు చెబితే, ఎంతమంది హిందూ పిల్లలకు అక్కడ చదువు చెబుతున్నారో చెప్పమనండి. కేవలం మైనారిటీ పిల్లల కోసం చెరువులో బిల్డింగ్ కట్టుకుని, ఇష్టానుసారం ప్రభుత్వ ఆస్తుల మీద, చెరువులను కబ్జా చేసి ఈరోజు ఆ బిల్డింగులను కూలగొడతారనే భయంతోటి, దమ్ముంటే కూలగొట్టమంటున్నాడు కద సార్. భారతీయ జనతా పార్టీ తరపున మేము అలిగేషన్ చేసినాం. అబద్ధమైతే డాక్యుమెంట్లను చూపించమనండి. అంతేగాని మా పార్టీ మీద వేలెత్తి చూపించి, అలిగేషన్ చేయడం మంచి పద్ధతి కాదు సార్. గౌరవ సభ్యుడు కాబట్టి గౌరవిస్తున్నాం. బాబా సాహెబ్ అంబేద్కర్‌గారిని వారొక్కరే కాదు, మొత్తం భారతదేశం గౌరవిస్తుంది. భారతదేశానికి ఆయన మూలపురుషుడు సార్. మేం వారిని గౌరవిస్తాం, అంతేగాని అనవసరమైన అలిగేషన్ చేసి, మా భారతీయ జనతా పార్టీ మీద బురద చల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునే సమస్యే లేదు. వారు ఈ రకంగా మాట్లాడడం తప్పు సార్. వారు అన్న మాట వెనక్కు తీసుకోవాలని కోరుతున్నాను

SRI AKBAR UDDIN OWAISI:- I would like to clarify and say for the information of my learned friend, the Floor Leader of BJP and the Legislators of BJP and I want to come on record and say that a PIL (Public Interest Litigation) was filed against the construction of my school. After filing of the PIL, the Hon'ble High Court gave an order to the Irrigation Department, Municipal Department and also various other Departments to go, verify and check whether this school building which has been constructed, comes under the Buffer Zone or is encroaching the lake. A Committee was also constituted. They went there and inspected the entire area and then submitted a report in the Court. As per the findings of that report, it is clear that the said building is neither encroaching the lake nor is under the Buffer Zone and the permission is there. Accordingly, the PIL was dismissed. So, is the BJP more than the Court Sir? I would like to know this through you Sir. I will tell you why I am saying this. Because, I do not want to name the Leader of your party who was demanding for demolition of that school building which has been constructed for the poor children and is providing free education to the students. That is the reason why I am saying this. One of your Leaders had demanded for demolition of that building. Now, I have given you all the clarifications regarding the ownership of that land which is a Patta land. We have enacted a Law. The agricultural Patta land in the GHMC was completely finished after the Act which was passed in the year 2020 in this House.

8.30 రా. I am not afraid Sir, I am only clarifying because one political party is continuously demanding, having a false propaganda and spreading false information regarding one school. I had to clarify that. So, I have clarified that. So, what is wrong in that?

Sir, going further ahead, once again I say Sir: Do not look at the School with the eye of religion. I invite you to please come. Hindus and Muslims are studying there. I am providing free tuitions, free Engineering tuitions and free NEET coaching. You all come and see, I am inviting you. What's wrong in it? Accept my invitation, you can come there.

Sir going further ahead, now the Bill has been introduced. I would request and demand the Government to kindly withdraw this. We do not need any Hydra in this city Sir. Let us not give fear to the people. So we should not make the people fear, but make the people satisfied

and content, telling them to remain with satisfaction as this is the Indiramma Rajyam Government, this the Government which says "Ghareebi Hataao" and this the Government which does justice to all. It is alright, there might be some mistakes by the people, you kindly rehabilitate them, relocate them and shift them to some other place but within one night, depriving them of their homes is not correct. We and our Party oppose this Hydra.

Now, the Bill has been introduced by the Government to replace the Ordinance and include some additional areas like Chevella, Moinabad, Kohir, Kesamudram, Edulapuram, Ashwaraopeta and some other areas. Some Gram Panchayats are also been getting merged into some Municipalities and the Corporations and Mahabubnagar and Mancherial have been upgraded into Municipal Corporations. So, we welcome the move to form Chevella, Moinabad and Kohir Municipalities and to upgrade Mahabubnagar into a Municipal Corporation. Sir, there is no clarity on the objectives behind extending the Hyderabad Urban Area up to the outer Ring Road boundary which will form an urban sprawl of 2003 sq kms. with an estimated population of 1.29 crore. The GHMC comprises an area of 650 sq.kms and population of 68 lakhs. Sir, when I talk about the GHMC, one important issue I just remembered which I want to bring to your notice Sir, a festival of our Hindu brothers Sankranti is coming soon where they fly kites. Last Sankranti before that, Manjha used to come from China. Many people lost their lives on account of it. The throats of the passerbys and those who were riding on bikes, were cut. There was no kite but only Manjha due to which throats were cut. The Government should issue an Order banning the Manjha or the thread from China for this Sankranti. Many birds also succumbed to their injuries as a result of it. Even though the Manjha has been banned, it is coming in the black market. This is required to be stopped. We should not allow this China made Manjha to come in the market. It is very important.

Sir, also going further ahead, the statement of objects and reasons for Panchayat Raj Amendment Bill says that further it is proposed to establish common urban governed structures for these areas. Similarly, the statements, objects and reasons for the Municipalities Amendment Bill points out that that the Government envisaged to come up with a suitable administrative structure for the entire region with an outer ring road overlapping ORR areas near to the outside ORR which are having a similar urban growth.

The Statement further adds that the objective is to the have suitable administrative structures with the rapid urban growth taking place here. Sir, I have also raised my objection about the statements, objects and reasons for the GHMC Amendment Bill relating to formation of Hydra and also pointed out the importance and contribution of the State capital to the State's economy. Though in terms of geographical extent it constitutes just about 0.58 per cent of the entire State extending to 650 sq.kms. out of 1,12,077 sq.kms., the region contributes over one third of the State's tax revenue and GSDP besides being the main source of livelihood in economic and industrial activity the statement adds. Sir, I may point out that from time to time statements are made by the Ministers in the State Cabinet that GHMC will be expanded up to the outer ring road. One Hon'ble Minster has said that four Municipal Corporations will be formed in Hyderabad Metropolitan Region. I want to have a clarification on that also. Another Hon'ble Minister saheb has stated that three Municipal Corporations will be constituted in place of GHMC and other existing Municipalities and Municipal Corporations within the boundaries of outer ring road. Today, a question from a Ruling Party Member was listed in the Legislative Council with regard to the merger of a Municipality. I do not know the reason for the question to be withdrawn. It was postponed, I would say rather. The question whether it has been planned to merge seven adjoining

Municipalities, I want to have a clear answer on that. I would like the Government to clarify on these issues which concern lakhs of citizens in GHMC area, 7 Corporations and 30 Municipalities in the Telangana Core Urban Region. I once again want to repeat this by saying that the issue of traffic in Hyderabad is a very severe one. Similarly, there are issues of pollution. I hope that the Government would consider the issues with solemnity and gravity and would give an effective reply. Except the Hydra Bill, we support the other two Bills. I would also like to ask as to why there was such a haste. BC Commission would give its report and it would mention therein as to how to give reservations. So, you should have waited for the B.C. Commission's Report and its recommendations, and thereafter you could have passed this Bill. But it is not known as to why there is such a haste. You have mentioned a clause in it that whatever would be the recommendations, the same would be accepted, but still Sir, I do not know the hurry and the rush for this Bill. I thank you very much for giving me this opportunity.

8.40 రా. **శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి**:- ఇలాంటి పరిస్థితిలో అన్నింటికన్నా ముఖ్యమైనది ఏమిటంటే, జూలై నెలకు ముందున్న నిర్మాణాలను ముట్టుకునేది లేదని మొన్ననే హైడ్రా కమిషనర్ గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇప్పటివరకు పేద, నిరుపేదల వందలాది భవనాలను కూలగొట్టారు. పాపం వారు దినమంతా కష్టపడి కూలి, నాలీ చేసుకొని కట్టుకొన్న ఎన్నో నిర్మాణాలను మీరు కూలగొట్టారు కదా. వారికి ఏమైనా నష్టపరిహారం ఇస్తారా? బడాబాబుల భవనాలను జూలైకి ముందున్న వాటిని కూలగొట్టరు. బడాబాబుల బిల్డింగులు, పెద్ద పెద్ద గుత్తేదారుల బిల్డింగులు, రియల్టర్ల బిల్డింగులు కూల్చడానికి జూలైకి ముందు, తరువాత అని రకరకాల గైడ్‌లైన్స్ వస్తున్నాయి. పాపం నిరుపేదలకు ఎలాంటి నోటీసులు లేకుండా రాత్రికి రాత్రే కూలగొట్టిన బిల్డింగులకు ఈ ఏ రకంగా నష్టపరిహారం చెల్లిస్తారు, వారిని ఏ విధంగా కాపాడతారనే అంశాన్ని సభకు తెలపాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే హైడ్రా ఆవిర్భవించినప్పటి నుండి కూడా పేదవారు నిద్రలేని రాత్రిళ్ళు గడుపుతున్నారు. మీరు ఈ విధంగా ఎంపవర్ చేస్తూంటే, చాలామంది భయపడుతున్నారు. రేపు మళ్లీ అధికారంలో వచ్చిన తరువాత హైడ్రా ఏ రకంగా harm చేస్తుందోనని చాలా మందికి భయం పట్టుకుంది. అదే కాకుండా గిట్టని వారి మీద హైడ్రాను ప్రయోగించడానికి ఎంపవర్ చేస్తున్నారా? లేకుంటే టార్గెట్ చేసి కొంతమంది కోసమే ఎంపవర్ చేస్తున్నారా అనే అనుమానాలు వస్తున్నాయి. అన్నింటికన్నా ముఖ్యమైనది హైడ్రా వల్ల చెడ్డ పేరు వస్తుందని స్వయంగా శ్రీధర్ బాబు మంత్రి గారే పేర్కొన్నట్లు పేపర్‌లో వచ్చింది. ఐటీ శాఖ మంత్రి గారు హైడ్రా వల్ల తమ ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చిందని, దాన్ని సరిచేసుకోవాల్సి ఉందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తాజాగా మాట్లాడారు. హైడ్రా రాగానే కొంతమంది అత్యుత్సాహంగా పని చేశారని, దానివల్ల తమకు ప్రభుత్వానికి ఇబ్బంది వచ్చిందని, ఈ విధంగా జరగకూడదని సామాన్య ప్రజలకు ఇబ్బందులు రాకూడదని శ్రీధర్ బాబు గారు అభిప్రాయపడినట్లు పేపర్లో వచ్చింది. అంటే హైడ్రా ఏ స్థాయిలో ప్రజలను భయపెడుతున్నదో స్వయంగా మంత్రి గారే చెప్పారంటే, దీనిని బట్టి అర్థమవుతుంది. మరి అలాంటి పరిస్థితుల్లో హైడ్రాను ఇంకా ఎంపవర్ చేయడం వల్ల, హైడ్రాకు ఈ విధమైన యాక్ట్ తీసుకురావడం వల్ల దానిని ఏ విధంగా హైడ్రాను సమర్థిస్తారో లేదో చెప్పాల్సిన అవసరం ఉంది. అప్పుడు అనుమతులిచ్చి ఇప్పుడు కూల్చేయడం ఏంటి? అనుమతులిచ్చినప్పుడు.., (ఈ సందర్భంగా పలువురు అధికార పార్టీ సభ్యులు ఏ పేపర్లో ఆ వార్త వచ్చిందని అన్నారు.) అవి కూడా చూపిస్తను. టీవీలో వచ్చింది, పేపర్‌కు ఇచ్చింది కూడా చూపిస్తాను. ఖచ్చితంగా నేను సబ్‌మిట్ చేస్తాను.

శ్రీ ఆది శ్రీనివాస్:- (మైక్ లేకుండా) నమస్తే తెలంగాణ పేపర్లో వచ్చిందా?

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- నమస్తే తెలంగాణ పేపర్ కాదా. అంటే, రికగ్నైజ్డ్ పేపర్ కాదా అరే! భలే ఉన్నారు మీరు. (అంతరాయం) అప్పుడు అనుమతులిచ్చి కూల్చివేయడం సరికాదని హైకోర్టే చెప్పింది. హైకోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. అనుమతులు మీరే ఇస్తారు, మీరే కూలగొడతారు. ఇదెక్కడి లెక్క అని హైకోర్టు చెప్పింది. చెరువులు,

కుంటలు, జనావరణ పరిధిలో భవన నిర్మాణాలకు అనుమతులు మీరే ఇచ్చారు. ఇప్పుడు మీరే కూలగొట్టడం వల్ల ఏ విధమైన సమాధానం చెప్తారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని స్వయంగా అడిగిన అంశం కూడా మీకు తెలుసు. అక్రమ నిర్మాణాలకు అనుమతిచ్చిన అధికారులపై ఏం కేసులు పెట్టారు, ఏం చర్యలు తీసుకున్నారు అధ్యక్షా? ఇది నేను అడుగుతున్నది కాదు, హైకోర్టు అడుగుతున్నది. మీరే అనుమతులు ఇచ్చారు. ఏ రకమైన చర్యలు అధికారుల మీద తీసుకుంటున్నారని హైకోర్టు అడిగే పరిస్థితి ఏర్పడిందంటే మీరే అర్థం చేసుకోండి అధ్యక్షా.

నేను ఎక్కువ టైం తీసుకోకుండా రెండు నిమిషాల్లో ముగిస్తాను. అక్రమ నిర్మాణాల అనుమతి ఇచ్చేటప్పుడు ఆ రోజు చెరువులు మీకు గుర్తుకు రాలేదా అని హైకోర్టు చెప్పింది. ఆ రోజు గుర్తు రానటువంటి చెరువులు, కుంటలు ఈరోజు ఎందుకు గుర్తుకు వచ్చాయి? నోటీసులిచ్చారా మీరు, నోటీసులివ్వకుండా ఈ రకంగా కూలగోడుతున్నారని హైకోర్టు అడిగింది. మా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గారు దీనిపై ప్రజంటేషన్ ఇస్తూ, చాలా స్పష్టంగా చెప్పారు. చెరువులు అక్రమిస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థల మీద ఏ రకమైన చర్యలు తీసుకున్నారు, అలాంటి వారి మీద లేని చర్యలు పేద వారి మీద ఎందుకని వారు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన సంగతి కూడా మీకు తెలుసు. రియల్ ఎస్టేట్ సంస్థల నుండి చెరువులను కాపాడండి అని కూడా బీజేపీ పార్టీ చాలా స్పష్టంగా మాట్లాడింది. అంతేకాదు, వంద రోజుల్లో 300 నిర్మాణాలు పేద, అతిపేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ఇండ్లను కూల్చినప్పుడు, ఎలాంటి నోటీసులు ఇవ్వని వాళ్ళు, జూలై 30 తారీఖు గుర్తుకు రానిది ఈ రోజు బడా వ్యాపారస్తులకు, కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు వాళ్ళు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మాత్రమే నిబంధనలు ఎందుకు వర్తిస్తున్నాయి, పేదవారికి ఎందుకు వర్తించడం లేదు? వారికి ఏ విధమైన నష్టపరిహారం ఇస్తారో ఖచ్చితంగా సభకు తెలపాల్సిన అవసరం ఉంది. హైడ్రాకు చట్టబద్ధత గురించి ప్రశ్నించడంతో ఆర్డినెన్స్ తీసుకొస్తున్నారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి దీనిని ఎంపవర్ చేయడం వలన ఏ విధమైన గైడ్‌లైన్స్ ఉంటాయి, నోటీసులు ముందే ఇస్తారా? ఇవన్నీ స్పష్టంగా సభ ద్వారా తెలపాల్సిన అవసరం ఉంది. హైడ్రాకు ఎన్ని అధికారాలు ఇచ్చినా కూడా జీహెచ్ఎంసీ అధికారాలు తగ్గుతాయి. ఇదే ఒక్కటే కాదు, దీనికి సంబంధించి రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గారు, పొన్నం ప్రభాకర్ గారు హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి గారు ముఖ్యంగా ఈ ప్రాంతంలోనే హైడ్రా పని చేస్తుంది కాబట్టి, అక్కడున్న ఐఏఎస్ ఆఫీసర్లు జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ, వాటర్ బోర్డు, హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి లాంటి జిల్లా కలెక్టర్లు ఐఏఎస్ అధికారులు, వారి పరిధి ఏమిటి? వారికున్న అధికారాన్ని తీసుకొని వీరికి ఇస్తారా? వారు ఎక్కడ పనిచేయాలి? హైడ్రా క్రింద పనిచేయాలా? లేకుంటే వారికున్న ఇండివిడ్యుల్ పవర్స్‌ను స్పెసిఫిక్‌గా మెన్షన్ చేస్తారా? ఇవేమి లేకుండా ఈ విధమైన హైడ్రా సంస్థను ఎంపవర్ చేసి, కేవలం టార్గెట్ చేసే ఏయిమ్‌తో పనిచేస్తున్నారు. ఈ టార్గెట్ వల్ల భయపెట్టడానికో, భయభ్రాంతులకు గురిచేయడానికో, లొంగదీసుకోవడానికి తీసుకున్న అరాచక ప్రక్రియగా ఇది కనపడుతున్నది తప్ప, ఇది ప్రజానీకం కోసం ఇక్కడున్న ప్రాంత అభివృద్ధి కొరకు చేస్తున్నట్లు కనపడట్లేదు.

అదే మాదిరిగా మా బిల్డింగు కూలగొడతానని బీజేపీ పార్టీ అలగేషన్ చేసిందని ఈరోజు అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ అన్నారు. మేము ఈ ప్రాంతంలో చెరువుల్లో ఇల్లీగల్‌గా కన్‌స్ట్రక్షన్స్ చేసినటువంటి ఏ నిర్మాణాలపై అయినా చర్య తీసుకోవాలి, పేద బడుగు బలహీన వర్గాల మీద కాదు, పేద బడుగు బలహీన వర్గాల మీద చేస్తున్న చర్యలు, మరి ఓవైసీ చేసిన నిర్మాణాల మీద ఎందుకు చేయడం లేదని బీజేపీ పార్టీ అడిగింది, అడిగి తీరుతుంది. ఎందుకంటే చెరువులో నిర్మాణం చేసి, ప్రభుత్వ ఆస్తులైన కుంటలను కొల్లగొట్టి, చెరువులను కొల్లగొట్టి ఎఫ్‌టిఎల్‌లో నిర్మాణం చేసుకొని ఆ రోజు మీ ఇన్‌ఫ్లూయన్స్‌తో పర్మిషన్ తీసుకొని ఈరోజు నిర్మాణం చేసి, మీకు దమ్ముంటే మా బిల్డింగులు కూలగొట్టండి అని మాట్లాడుతున్నారు. బీజేపీ పార్టీ అధికారంలో వచ్చాక ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలుపుతున్నాను. ఈ విధంగా వీరు భయపెట్టి, భయభ్రాంతులకు గురిచేసి మా వైపు వేలెత్తి చూపుతున్నారు. ఢిల్లీలో ఈడీ, సీబీఐ అంటున్నారు

కదా తప్పు చేస్తే, బరాబర్ ఈడీ, సీబీఐ వచ్చి మీ బ్యాండ్ బజాయిస్తుంది జాగ్రత్త అని తెలుపుతున్నాను. ఈ విధంగా మీరు పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడటం మంచిది కాదు. ఇది సమంజసం కాదు. బీజేపీ పార్టీ నాయకులకు వ్యతిరేకంగా, మా నాయకులకు మాట్లాడితే ఊరుకునే సమస్యే లేదని తెలుపుతున్నాను. (అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మహేశ్వర్ రెడ్డి గారూ, I have cut your mike.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- ఈ రోజు అక్బరుద్దీన్ గారు మా పేరు తీసుకొని వేలు చూపించుకుంటూ మాట్లాడితే we will not tolerate.

MR. SPEAKER:- Akbar bhai, I have cut his mike. You go to your seat and speak. You go and speak. I have cut his mike. Maheshwar Reddy garu, Sri Akbaruddin Owaisi క్లారిఫికేషన్ చేశారు, మళ్ళీ మళ్ళీ దానిని తీసుకురాకండి ప్లీజ్.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! ان لوگوں کا کام ہی یہی ہے۔ مثال کے طور پر ان لوگوں نے اس سے پہلے ہمارے فلور لیڈر کو بدنام کیا تھا۔ ہمارے فلور لیڈر نے اس معاملہ کو واضح کرنے کیلئے اپنی بات رکھی۔ بات ختم ہوگئی۔ اب آکر اور اکبرالدین اویسی کا بار بار نام لے کر یہ لوگ اپنی غلطیوں کو چھپا رہے ہیں۔ ان کا کام یہ ہے کہ یہ ہر طرف ظلم کی سرکار چلا رہے ہیں اور یہ ظلم کی بات کرتے ہیں۔ یہ ہر طرف نہ دلتوں کی عزت کرتے ہیں، نہ مسلمانوں کی، نہ عیسائیوں کی اور نہ سکھوں کی عزت کرتے ہیں، یہ کسی کی عزت نہیں کرتے سوائے اپنے اقتدار کے۔ یہ لوگ اپنے اقتدار کے لئے کچھ بھی کر سکتے ہیں۔ جب ایک مسئلہ کی ہمارے فلور لیڈر نے وضاحت کر دی تھی، تو وہ معاملہ ختم ہو گیا تھا۔ اب وہ کس طرح سے وارننگ دے سکتے ہیں؟ یہی ہے ان کا معاملہ۔ ان کی حکومت جہاں بھی آتی ہے، یہ لوگ اسی طرح کام کرتے ہیں۔ اس لئے وہ بول رہے ہیں کہ اگر یہاں ان کی حکومت آئے گی تو وہ اسکول کی اس عمارت کو منہدم کر دیں گے۔

MR. SPEAKER:- Akbar bhai, I will give you the mike after the Minister of Legislative Affairs speaks.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- నేను గౌరవ బీజేపీ లీడర్ గారికి, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ గారికి అప్పీల్ చేస్తున్నాను. నేను మహేశ్వర్ రెడ్డి గారిని, అక్బరుద్దీన్ గారిని అప్పీల్ చేస్తున్నాను. It's our responsibility to answer the questions. Whatever the objections you have raised against the educational institution, I am there as a Minister to answer it. I would like to appeal to Sri Maheshwar Reddy garu, let us restrict to the subject. మీరు మంచి సలహాలు సూచనలు ఇచ్చి మీ అభిప్రాయాలు తెలపండి. కానీ, ముఖ్యమైన సబ్జెక్ట్ అని మీరే అంటున్నారు.

8.50 రా.

(అంతరాయం)

(At this juncture, Sri Akbaruddin Owaisi and Sri A. Maheswar Reddy asked for the mike and requested the Hon'ble Speaker to permit them to speak for a minute to clarify their points)

We would like to discuss this important subject. That is the real reason why we are here even till these late hours.

SRI AKBARUDDIN OWAISI:- (without mike) My name was mentioned. It is on record. That's why I want to have a clarification. Give me the permission first Sir.)

SRI A. MAHESHWAR REDDY:- (without mike) - Balala saheb has spoken on behalf of MIM. Now give me permission to clarify Sir.)

(At this juncture, there was also an argument between BJP and MIM Members)

SRI D. SRIDHAR BABU:- On behalf of the Government, we will take the responsibility to answer it.

(Both Sri Maheshwar Reddy and Sri Akbaruddin Owaisi continued to ask for the mike and sought permission to speak a few words to give clarification in spite of Hon'ble Speaker's repeated requests to sit)

(Argument between BJP and MIM Members continued)

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I just want to have a clarification and that is because my name was mentioned by the Honourable Member who said that if BJP forms the Government, they will demolish the school building. My only question is that if the building is legal, has been constructed on a legal land and the Court has given a judgement and dismissed the PIL, then also, will you demolish

the building? It is really sad that in spite of being a senior Legislator he is frightening and scaring us stating that BJP Government will come to power. Sir, we are there under the BJP rule since last 10 years. Bulldozers are being run, Shariat is being snatched, but even after this, Muslims love the soil of this country and will continue to do so staying in this country. We are not of those who fear and get scared by anybody. We totally believe in Allah. Whatever Allah decides, that will happen. Thereafter, we believe in the Constitution made by Baba Saheb Ambedkar. We believe in the Courts and the judiciary. If anyone causes us injustice, the Constitution and the Courts will do justice. I also hope that my BJP colleagues will also understand the importance of the Constitution, will honour the Constitution made by Baba Saheb Ambedkar, will honour Baba Saheb Ambedkar and will honour the Courts and the judgements of the Courts.

(Objections from BJP Members and applause from MIM Members)

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ఇక్కడున్న ప్రతి సభ్యుడు రాజ్యాంగం మీద గౌరవంతో ప్రమాణస్వీకారం చేస్తున్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం పరిధిలోనే మనం ఈ రోజు ఇక్కడ కూర్చునాం అధ్యక్షా. వారు ఈ దేశానికి ఆదర్శము, వారు దేశానికి ఒక జాతిపిత సార్. అలాంటి ఒక గొప్ప నాయకుడ్ని అందరూ గౌరవిస్తారు. గౌరవించని వారు లేరు. ఈ రోజు సబ్జెక్ట్‌ను డీవియేట్ చేయడానికి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని వారు వాడుకుంటే అభ్యంతరం లేదు. ఖచ్చితంగా బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని ఈ భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు గౌరవిస్తారు. వారు రచించిన రాజ్యాంగాన్ని ఆదర్శంగా తీసుకొని ఈ రోజు భారతదేశం నడుస్తుంది. నేను ఒకటే అడుగుతున్నాను. మేము ఎవరిని బయపెట్టడానికో, ఎవరి గురించి పర్సనల్‌గా మాట్లాడడానికో..., వారెందుకో మతం మీదకు వెళ్ళారు. మేము మతం గురించి ఎప్పుడు మాట్లాడలేదు.

(ఎంఐఎం పార్టీ నుంచి ఆందోళన)

ఇల్లీగల్‌గా నిర్మాణమైనటువంటి ఎఫ్‌టిఎల్‌లో, చెరువుల్లో నిర్మాణమైన బిల్డింగులు ...,

(ఈ సందర్భంలో శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి మైక్ కట్ చేయగా, తనకు అవకాశం ఇవ్వవలసిందిగా డా. పాల్వాయి హరీష్‌బాబు కోరారు)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, బిజేపికి సంబంధించిన ఫ్లోర్ లీడర్ గారిని కూడా Please restrict to the subject Sir అని కోరుతున్నాము. వారు చెప్పారు అయిపోయింది. మీరు చెప్పారు అయిపోయింది. బిఆర్‌ఎస్‌కు సంబంధించిన నలుగురైదుగురు శాసన సభ్యులకు అవకాశమిచ్చారు as it is an important subject. వారు మాట్లాడారు, పాల్వాయి హరీష్‌బాబు గారు కూడా మాట్లాడతామంటున్నారు. మా దానిలో కూడా ముగ్గురు, నలుగురు మాట్లాడాలి అంటున్నారు. సమయం రాత్రి 9.00 గంటలు అవతోంది. ప్రత్యేకమైన ప్రస్తావన అని.., మేము కూడా ఈ రోజు హైడ్రాకి సంబంధించిన అంశం కనుక, కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు కావాలి గనుక, ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్‌కు సంబంధించిన అంశాలపై ఈరోజు ప్రజలకు, ఇక్కడున్న మా శాసన సభ్యులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఎంత సమయం తీసుకున్నా గాని మాట్లాడాలంటున్నాను. దయచేసి డైవర్ట్ చేయకుండా ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేయండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, అదే సబ్జెక్ట్ మాట్లాడుతాను. నేను ఒకటే విషయం తెలియజేస్తున్నాను సార్. నేను ఏ ఒక్కరి పర్సనల్ విషయంలో చెప్పలేదు. మీరు కూలగొట్టిన అన్ని బిల్డింగ్స్‌కు పర్మిషన్స్ ఉన్నాయి. మీరు కూలగొట్టిన నాగార్జున గారి కన్వెన్షన్ బిల్డింగ్‌కు కూడా పర్మిషన్ ఉంది. కేవలం అది ఇల్లీగల్ అని చెప్పి డిమాలిష్ చేశారు. మేము అనేది ఏంటంటే ఒక కమిటి వేయండి. ఇక్కడ ఉన్న హౌస్ కమిటీ వేసి అది ఎఫ్‌టిఎల్‌లో ఉందా, చెరువులో ఉందా, బఫర్ జోన్‌లో ఉందా చూసి ఇల్లీగల్‌గా ఉంటే డిమాలీష్ చేయండి. నేను డిమాలిషన్ గురించి మాట్లాడాను కానీ, అక్కడ మతం ఎందుకొచ్చిందో నాకు అర్థం కాలేదు. ఎవరికి సంబంధించిన ఆస్తి అయినా సరే ఒక వేళ వారికేమున్న ఆబ్లిగేషన్ ఉండి, ఈ

ప్రభుత్వానికి ఏమైనా ఆబ్లిగేషన్ ఉండి కూలగొట్టకుంటే మా ప్రభుత్వం వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని అన్నాము కానీ తప్పేమి అనలేదు కదా సార్. నేను చాలా స్పష్టంగా అది ఎవరికి సంబంధించిన అంశమైనా వాస్తవాలు వాస్తవాలే సార్. ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్ మీద హైడ్రా తీసుకునే చర్యలు అందరికీ సమానమేనని మాత్రమే నేను చెప్పాను సార్.

డా. పాల్వాయి హరీష్ బాబు:- అధ్యక్షా, రాత్రి 9.00 గంటలు కావస్తోంది. ఇంత సమయాతీతమైనా మీరు సహనంతో సభను నడిపిస్తునందుకు, కొత్త శాసన సభ్యులమైన మాకు అవకాశం ఇస్తున్నందుకు మిమ్మల్ని మొదట అభినందించాలి అధ్యక్షా. ఇంత సాయంత్రం పూట కూడా మీరు మాకు అవకాశమిచ్చారు. తప్పకుండా దాన్ని సద్వినియోగం చేసుకుంటాము అధ్యక్షా. కొత్త సభ్యులకు అవకాశమిచ్చారు.

ఈ రోజు ఈ యాక్ట్ పేరు జిహెచ్ఎంసీ అమెండ్‌మెంట్ యాక్ట్ 2024. గతంలో అక్టోబర్ 3వ తేదీన ఆర్డినెన్స్ తీసుకొచ్చారు. ఇప్పుడు దానికి క్లాజ్-2 జోడిస్తున్నారు. ఆర్డినెన్స్‌కు చట్ట రూపం కల్పిస్తున్నారు. ఈ 374-బి అనేది ఎంత ఆర్బిట్రరీ ఉందంటే "It shall be competent for the Government to empower any Officer, any Agency or any Authority to exercise any of the powers of the Corporation and the Commissioner vested in them by or under this Act to protect public assets. ఏంటి అధ్యక్షా ఇది? What is this language? This Act gives scope for multiple interpretations. I don't know who has written this Act. ఇది ఆఫీసర్ అంటే ఏ క్యాడర్ ఆఫీసర్ అండీ?. (IAS Officer అని అధికార పక్షసభ్యులు అన్నారు) IAS Officer అని మీరు మెన్షన్ చేయలేదు. మెన్షన్ చేయాలి కదా. ప్రైవేట్ ఏజన్సీనా, పబ్లిక్ ఏజన్సీనా, అథారిటీని ఎట్లా క్లాసిఫై చేస్తారు అధ్యక్షా? ఎంత దారుణమంటే హైడ్రా అనే సంస్థకు సర్వాధికారాలు కట్టబెడుతున్నామంటున్నారు. దాని పేరే లేదు. ఈ చట్టంలో హైడ్రా అనే పేరు లేదండి. అ Statements of Objects and Reasons లో హైడ్రా అనే పేరు లేదండి. మీరు హైడ్రా అని పేరు పెట్టి ఒక సంస్థను తయారు చేసి దానికి చట్టబద్ధత ఇచ్చే క్రమంలో మీరు కనీసం హైడ్రా అని ఈ చట్టంలో మెన్షన్ చేయలేదంటే ఎంత లోపభూయిష్టంగా ఉందో ఒకసారి మీరు అర్థం చేసుకోండి అధ్యక్షా. నేను ఏమంటున్నానంటే... ఈ బిల్లులు ఎవరు తయారు చేస్తున్నారు, ఎవరు చదువుతున్నారు, ఇక్కడ learned Members ఉన్నాము. మమ్మల్నందరిని అవహేళన చేస్తున్నారు అధ్యక్షా.

9.00 రా. మమ్మల్నందరినీ మీరు అవహేళన చేస్తున్నారు.ఇంత అనాలోచితంగా, లోపభూయిష్టంగా ఎలా తయారు చేస్తారు అధ్యక్షా? ఇది హైడ్ అండ్ సీక్‌లా, దోబూచులాటలాగ ఉన్నది. This Bill is arbitrary, fraud, unwarranted and uncalled for. Who is accountable for this Bill? Who will be held accountable Sir? This Bill won't stand in any Court of Law. ఎవరైనా కోర్టుకు పోతే కోర్టు కొట్టివేయడం ఖాయం. ఎందుకంటే ఎంత లోపభూయిష్టంగా ఉందంటే your Law department needs an overhaul Sir. అసలు ఎవరు చేస్తున్నారు, ఏం చేస్తున్నారు అనేది మీరొకసారి అర్థం చేసుకోవాలి. నేను కొత్త సభ్యుడిని, ఈ చట్టం చదివిన తరువాత ఎంత ఆవేదనతో చెప్తున్నానంటే ఇది నేను sorry to say అధ్యక్షా, ఇది చెత్త బుట్టలో వేయాలని ఎందుకు అంటున్నానంటే There is no reason why this Bill is presented. దీనికొక క్లియర్ కట్ డెఫినేషనే లేని పరిస్థితి. ఒక నానుడి ఉన్నది. "What legitimizes power is the manner in which it is exercised" మీరు అధికారాన్ని ఎలా ఉపయోగిస్తారనే దాన్ని బట్టి దాని వన్నె పెరుగుతుంది కానీ ఇక్కడ వన్నె తగ్గే క్రమం కనపడుతుంది. జీహెచ్ఎంసీ అధికారాలు, కమిషనర్ అధికారాలను సర్వాధికారాలను వేరే వాళ్లకి ఎట్లా కట్టబెడుతరు అధ్యక్షా? మేయరు ఉంటారు, ఇక్కడ ఎలెక్టెడ్ బాడీ ఉంటుంది, కమీషనర్ గారు ఉంటారు, మొత్తం సర్వాధికారాలు ఆర్బిట్రరీగాం దానికొక డెఫినేషన్ లేదు అధ్యక్షా.. ఈ బిల్లు చదివిన వాళ్లకు ఫ్యూజులు లేచిపోవాలి. అసలు ఏ క్రమంలో తయారు చేశారనేది నాకు ఇంకా అర్థం కావడం లేదు. కాబట్టి

నేను కోరేదొక్కటే బెట్టర్ వర్డింగ్ కావాలి, బెట్టర్ క్లారిటీ కావాలి. ఈ చట్టాన్ని తీసుకురమ్మనండి మేమందరం సహకరిస్తాం. సెలక్ట్ కమిటీకి పంపించండి మేమందరం ఒక బెట్టర్ డ్రాఫ్ట్ చేసి సబ్మిట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఎవరు చేసారనే దానిమీద you should have thorough enquiry. Anybody who reads this Act will feel it as arbitrary.

(ఈ దశలో కొందరు కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

చెప్తున్న కదా? That is what I am saying. మీరు నాతో మాట్లాడుతున్నరు కదా? కాబట్టి నేను ఏం చెప్తునాన్నంటే ఈ చట్టాన్ని సెలక్ట్ కమిటీకి పంపించండి, తప్పకుండా బెట్టర్ వర్డింగ్‌తో, బెట్టర్ క్లారిటీతో ముందుకు వద్దాం. అడ్వకేట్ గారు... మన మంత్రి గారు ఉన్నారు, వారి ఆధ్వర్యంలో తప్పకుండా ఒక మంచి చట్టాన్ని తీసుకు వచ్చే అవకాశం ఉంటుంది. హైడ్రా అనేది ఒక పెనుభూతంలా ఒక భయానక వాతావరణం తయారు చేస్తుంది. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్ అని మనం చాలా చెప్పుకుంటున్నాం దీనికి కూడా ఒక ఎస్ఓపి చట్టం తీసుకురావాలి. బుచ్చమ్మ అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది ఇదే జీహెచ్ఎంసీ పరిధిలో వారికి తప్పకుండా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది కాబట్టి ఈ చట్టానికి ఏదైతే అమెండ్‌మెంట్ చేస్తున్నరో దీన్ని వెనక్కితీసుకొని సెలక్ట్ కమిటీకి పంపించి ఒక బెట్టర్ వర్డింగ్‌తో, బెటర్ క్లారిటీతో దీనికి ప్రత్యామ్నాయంగా ఇంకో చట్టం తీసుకురావాలని మనస్ఫూర్తిగా వేడుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- ధన్యవాదాలు అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోకుండా రెండు నిమిషాలలో పూర్తి చేస్తాను. ఈ హైడ్రాకు సంబంధించి ప్రతి పేదవారిలో ఒక ఆందోళన, ఆదుర్దా కనపడుతున్నాయి. దీనికి సంబంధించి ఈ రోజు ప్రవేశపెట్టిన ఈ బిల్లులో చాలా పవర్స్ ఈ హైడ్రాకు ఇచ్చినట్లుగా కనిపిస్తున్నది. హైదరాబాద్‌లో మనందరికి తెలుసు ఏ చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ మునిగిపోవడం, వేలకొలది చెరువులు ఇల్లీగల్‌గా ఆక్రమణలు అవడం ఇవన్నీ మనకు తెలుసు. దాన్ని ప్రక్షాళన చేయాలి, ఎలా చేయాలి, చేసే క్రమంలో ఆ చెరువులను పేదవాడు ఇళ్లు కట్టుకుంటే ముందుగా ఆ ఇళ్లు కట్టుకోవడానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారో ఆ అధికారిని గుర్తించాలి. ఏ సంవత్సరంలో ఇచ్చారు అప్పుడున్న పాలకులు ఎవరు అవన్నీ పరిశీలనలోకి తీసుకోవాలి. పరిశీలనలోకి తీసుకున్నాక ముందు దానికి సంబంధించిన వారిపై ఏ చర్యలు తీసుకుంటామనేది కూడా ఇందులో పెట్టాలి, వారిపైన కేసులు పెడుతారా ఏం చేస్తారనేది కూడా ఉండాలి.

రెండవది రియల్‌గా ఒక అబ్‌స్ట్రక్టివ్‌గా అయితే చెరువు ఫ్లోకి డ్రైనేజికి అడ్డం అయితే మాత్రమే వాటిని తొలగించాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు ఆ పేదవారికి తప్పకుండా ప్రత్యామ్నాయంగా చూపెట్టాలి, ఆ స్థలానికి డబ్బులివ్వాలి, ఆ స్థలాలు ఏదో ఇందిరమ్మ ఇళ్ల మాదిరిగా కాదు. నన్ను ఈ మధ్య ఒకరు పిలిస్తే నేను ఆ ప్రాంతానికి వెళ్లాను. పటియాల్‌గూడ ఆర్మూర్ పూర్ మండల్ వివిఎస్ఆర్ కాలనీ అక్కడ కొత్తగా పెండ్లయినటువంటి భార్యాభర్తలు ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, వారి ఇళ్లు కూల్చి వేయడానికి రీజన్ ఏంటి వారికి ఈసి ఉంది, ఇన్‌కమ్‌టాక్స్ సర్టిఫికేట్ అన్నీ ఉన్నవి సర్వే నంబరు 6తో వారికి అమ్మడం జరిగింది. గవర్నమెంటుది 12 సర్వే నెంబరు రెండు అనుకొని ఉన్నాయి, రెండూ పక్కనే పక్కనే ఉన్నాయి. బెనిఫిట్ ఆఫ్ డౌట్ గవర్నమెంటుదని హైడ్రా ఆఫీసర్లు ఆరవ సర్వే నంబరని వారు కొనుక్కున్నారు. అంత హడావిడిగా కూల్చేస్తే వారిద్దరు ఏడుస్తున్నరు. ఎందుకంటే లైఫ్‌లాంగ్ వారి జీతం లోన్ కింద తాకట్టు పెట్టి ఇళ్లు కట్టుకున్నారు. స్థలం కొనుక్కున్నారు కాబట్టి ఇంత హడావుడిగా పనులు జరుగకుండా ఉండాలి, అలా జరుగకుండా ఉండాలంటే దీనికిస్పష్టంగా ఒకవేళ మీ ప్రభుత్వం తప్పనిసరిగా ఒక లక్ష్యంతో, ఒక ఆబ్జెక్టివ్‌తో ఒక బిల్లు తీసుకురావాలని అనుకుంటే ఈ ఫ్రేజెస్ అన్నీ పెట్టాలి తప్ప హడావిడిగా చేయడానికి వీలు లేదు, ఒక అధికారి నిర్ణయం ప్రకారం జరుగడానికి వీలు లేదు. దానికి స్పష్టంగా ముందు వారికి నోటీసులు ఇవ్వాలి, వారిని పిలవాలి, వారు ఏ పద్ధతిలో ఇల్లీగల్ అనేది తేల్చిన తరువాత వారు కునుక తప్పు లేకుండా మరెవరో

అమ్మి ఉంటే దానికి ప్రత్యామ్నాయం ఏ విధంగా చూపిస్తారో అవన్నీ అయిన తరువాత చేస్తే బాగుంటుందని మా అభిప్రాయం. హైదరాబాద్ నగరమైతే ప్రక్షాళన కావాల్సిందే. అదే విధంగా మూసీది ఇక్కడ సబ్జెక్టు కాకపోయినా వారు కూడా పిలిచారు. సహజంగా పేదవారందరూ పిలిచిన చోటికల్లా వెళ్తాం. అక్కడ చైతన్యపురి, పడిగిరి కాలనీ, ఎల్‌బీనగర్ ప్రాంతాల వారు కూడా అదే ఆదుర్దాతో ఉన్నారు. ఏదైనా సరే అక్కడైనా ఇక్కడైనా కచ్చితంగా వారికి సెక్యూర్డ్‌గా అవకాశం లేకుండా తొందరపడి చేయవద్దని తెలియజేస్తున్నాను.

ఇంతకుముందు అక్బరుద్దీన్ ఓవైసీ గారు ఒక పాయింట్ రైజ్ చేశారు నాకు అందులో ఎక్కడ తప్పు కనపడిందో తెలియలేదు. దీనిలో ఈ నాలుగు బిల్లులు క్లియర్‌గా చుశాను. యాక్ట్ అనేది ఏం లేదు. "A Bill further to amend the Telangana Municipalities Act, 2019" అంటే బిల్లు అని specifically it is mentioned as a Bill. ఇక రెండవది "A Bill to consolidate and amend the Law relating to the Record of Rights in Land in the State of Telangana". Here also that is mentioned as a Bill. తరువాత "A Bill further to amend the Greater Hyderabad Municipal Corporation Act, 1955". Here also it is mentioned as a Bill. అట్లా నాలుగింటికి కూడా ఇంకొటి ఇది కూడా పంచాయితీరాజ్‌ది "A Bill further to amend the Telangana Panchayat Raj Act, 2018" మరి యాక్ట్ అని ఎక్కడ రాసి లేదు. లోపల ఏముందంటే మనందరికి తెలుసు శాసనసభ సమావేశాలు లేనప్పుడు ప్రభుత్వం బయట ఏదైనా స్టేట్‌మెంట్ చేస్తే that is called as Ordinance. When it is introduced in the House, then it is automatically called as Bill. When the Bill is accepted and passed in the House, then it will be enacted, then it becomes an Act. But, here it is introduced in the form of Bill. That's why I don't find any fault. Why they developed such kind of notion, I cannot understand.

9.10 రా. **శ్రీ జె. అనిరుధ్ రెడ్డి (జడ్చర్ల)**:- అధ్యక్షా, ఈరోజు ఈ హైడ్రా గురించి సభ్యులందరూ మాట్లాడారు. చిన్నప్పుడు మా నాన్న మమ్మల్ని గండిపేట తీసుకొనిపోయేవారు. అక్కడున్నటువంటి జన్వాడ గ్రామం, మా గ్రామమే. నిజాం సర్కార్ అక్కడ డ్యాం నిర్మించినప్పుడు మా వేల ఎకరాలు ఆ డ్యాం కింద మునిగిపోవడం జరిగింది. నార్సింగి వెళేటప్పుడు మూసీ రివర్‌ని గమనించుకొంటూ వెళ్లేవాళ్లం. గత పది సంవత్సరాల్లో కొంచెం, కొంచెంగా మూసీ రివర్‌ని సగం కబ్జాకు గురి చేయడం జరిగింది. రోడ్లు గానీ, డ్రెయిన్స్ గానీ, పబ్లిక్ స్ట్రీట్స్ గానీ, వాటర్ బాడీస్ గానీ, ఓపెన్ స్పేసెస్, పబ్లిక్ పార్క్స్ లాంటివి ప్రొటెక్ట్ చేసుకునేందుకే ఈ హైడ్రాను తీసుకురావడం జరిగింది. బిఆర్ఎస్ నాయకులు కూలగొడుతున్నారని అంటున్నారు. కానీ, బఫర్ జోన్‌లో గానీ, చెరువుల్లో గానీ అసలు కట్టడమే తప్పు. వారి పది సంవత్సరాల ఏలుబడిలో చెరువులు కబ్జా అయ్యాయి. మొత్తం గ్రావెల్ నింపేసి ఒక్క చెరువుకి, ఇంకో చెరువుకి ఉన్న లింక్ ద్వారా వాటర్ ఫ్లో కాకుండా బ్లాక్ చేయడం వల్ల హైదరాబాద్ నగరం మొత్తం మునిగిపోయి వర్షాలు వస్తే బయటకు కూడా వెళ్లలేని పరిస్థితి. అటువంటి వాటిని కాపాడాలని గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి ఆలోచనతో హైడ్రాను తీసుకువస్తే, వారికి నిద్ర పట్టడం లేదు. హైడ్రా కమిషనర్ గారితో నేను కూడా మాట్లాడటం జరిగింది. ఖాజాగూడా లేక్‌ను కబ్జా చేసిన వారిపై యాక్షన్ తీసుకోమని చెప్పడం జరిగింది.

అదేవిధంగా మూసీ నదిపై వారి హయాంలో ఎన్నో భవనాలు నిర్మించడం జరిగింది. వాటిపై యాక్షన్ తీసుకుంటామంటే వారికి నిద్ర పట్టడం లేదు. రోడ్డు నుండి వస్తుంటే ఆదిత్య టవర్స్‌ని మూసీ రివర్‌పై కడుతున్నారు. దానిపై క్వశ్చన్‌ను కూడా రెయిజ్ చేశాను. దానిపై యాక్షన్ తీసుకోవాలని ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చినా మీరు వినడం లేదని జ్యుడీషియల్ సిస్టమ్ గురించి వారు ఇంతకుముందు మాట్లాడటం జరిగింది. అధ్యక్షా, జ్యుడీషియల్ సిస్టమ్‌పై మాకు నమ్మకం ఉంది. మేము దానిని గౌరవిస్తాం. వాళ్ల పదేండ్ల కాలంలో ఎన్ని contempt of cases ఉన్నాయో తెలపాలని నేను అప్లికేషన్ పెట్టడం

జరిగింది. ఈరోజు మమ్మల్ని వారు అడుగుతున్నారు. అయ్యప్ప సొసైటీలో కూడా భవనాలను కూలగొట్టారు, వాటిని కట్టించారా వారు? ఈరోజు మమ్మల్ని అడుగుతున్నారు. రాబోయే తరానికి చెరువులు కనిపించాలని చెప్పి వాటిని ప్రొటెక్ట్ చేస్తూ ఉంటే వారికి నిద్ర పట్టడం లేదు.

హైడ్రా ఎందుకు అంటే, law should be above everyone. ఈ ధరణి తీసుకువచ్చి మొత్తం చెరువుల సర్వే నెంబర్స్ మార్చివేయడం జరిగింది. చెరువులను కనిపించకుండా చేశారు. ఈరోజు ఆ చెరువులను కాపాడాలని మేము ముందుకు వస్తే వాళ్లకి నిద్ర పట్టడం లేదు.

ఇదే కాకుండా, లింకింగ్ కెనాల్స్ లేవు. అధ్యక్షా, మొదటగా హైడ్రా ఇంప్లిమెంట్ చేసింది నేను. పోయిన సంవత్సరం నా స్వంత గ్రామం నుండి ప్రారంభించడం జరిగింది. ఇరిగేషన్ అధికారులను పిలిపించి ప్రతి చెరువును సర్వే చేయించాను. అందులో కూడా నా రెండు ఎకరాల భూమి పోయింది. అయినా గానీ, ఆ చెరువులన్నీ సర్వే చేయించి మార్క్ చేయించి పెట్టడం జరిగింది. అందుకని ఈ బిల్లు పాస్ చేయించాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని మరియు శ్రీధర్ బాబు గారిని కోరుతున్నాను. ఎవరైనా, ఎంతటి పెద్దవారైనా వారిపై యాక్షన్ తీసుకోవాల్సిందే. పెద్ద భవనాలు అనుమతులు లేకుండా నిర్మిస్తే, వాటిని ఖచ్చితంగా కూలగొట్టాల్సిందే. ఈరోజు అమాయకులైన ప్రజలు బాధపడుతున్నారు. ఈ పది సంవత్సరాల్లో ఈ భవనాలు కట్టకుండా ఆపి ఉండి ఉంటే ఈరోజు ఈ సమస్యలు వచ్చి ఉండేవి కాదు. ముందు వాల్టా యాక్ట్ కూడా ఉంది. దానిని వారు ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదో తెలపాలని వారిని నేను కోరుతున్నాను. చెరువులన్నీ ఎందుకు మాయమయ్యాయో తెలిపాలని కోరుతున్నాను. వాళ్ల పదేండ్లల్లో వారి పాలన కరెక్ట్ ఉండి ఉంటే, ఈరోజు ఈ పరిస్థితి రాకుండా ఉండేదని తెలియజేస్తున్నాను.

డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ:- హైడ్రాపై వారు మాట్లాడుతూ, హైడ్రా లేదని, హైడ్రా ఏజెన్సీ అని, అథారిటీ అని, నానా విధాలుగా రభస చేయడం ప్రారంభించారు. అది మంచిదని గతంలోనే దానిని తీసుకురావడం జరిగింది. దానికి ఆర్డినెన్స్ ద్వారా అధికారాలను కట్టబెట్టడం జరిగింది. ఇప్పుడు అనిరుధ్ రెడ్డి గారు మాట్లాడారు. అక్బరుద్దీన్ ఓవైసీ గారు సుదీర్ఘంగా మాట్లాడారు. మహేశ్వర్ రెడ్డి గారు, కూనంనేని సాంబశివ రావు గారు మాట్లాడారు. కబ్జా పెట్టినటువంటి చెరువులను పునరుద్ధరించాలా వద్దా? వారికి ఎందుకు ఇబ్బంది అనిపిస్తుందో నాకు తెలియడం లేదు. పోయినసారి వరదలు వచ్చినప్పుడు పాతబస్తీలో ఒకవ్యక్తి ఆ వరదలో కొట్టుకుపోతుంటే అందరూ చూస్తూ నివ్వెరపోయారు. ఏదో భగవంతుడి దయవల్ల అతను అప్పుడు బతికి బట్ట కట్టాడు. ఇవన్నీ వారి కళ్లకు కనపడటం లేదా? ఇవన్నీ మానవ తప్పిదాలు కాదా? అని నేను అడుగుతున్నాను. గత పాలకులు అని మేము పదే, పదే చెప్పడం మాకే సిగ్గు అనిపిస్తుంది. నా నియోజకవర్గంలోని అనంతగిరి సాగర్ ప్రాజెక్ట్‌లో ల్యాండ్ అక్విజిషన్ చేస్తే చెరువులను కూడా వాళ్ల స్వంత భూముల్లాగా చేసి మనీ క్లెయిమ్ చేసినారు.

ఇక్కడ, ఈ హైదరాబాద్/భాగ్యనగరాన్ని సుందరంగా ఉంచాలనే ఉద్దేశంతో ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. ఈరోజు నిజంగా కబ్జాదారులు ఎవరైతే ఉంటారో వారికి భయం అవుతుంది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఒక మంచి హృదయంతో, మంచి మనసుతో చెరువులను పునరుద్ధరించాలని, అక్రమ కట్టడాలను నిలువరించాలని, కబ్జాకోరులను ఖతం చేయాలనే ఉద్దేశంతో ఈరోజు హైడ్రా చట్టాన్ని తీసుకువచ్చి, దానిని శాసనసభలో పాస్ చేయించి, అధికారాలను కట్టబెట్టే బిల్లును మేము అందరం కూడా సమర్థిస్తున్నాం. వారు, అంతగా గొంతంతా చించుకొని ఎందుకు మాట్లాడుతున్నారో మాకైతే అర్థం కావడం లేదు. ఆక్రమణదారులు ఎంతమంది ఉన్నారు? ఎఫ్‌టిఎల్ లెవల్‌లో వారే నిర్మించారు. జన్వాడా లాంటి పేర్లన్నీ మేము తీసుకోదలచుకోలేదు. కానీ, ఎక్కడ కబ్జా చేశారో వారికి తెలియదా? వారి అంతరాత్మకు తెలియదా? ఈ చట్టం అంతా కూడా ఫాల్త్ చట్టం, ఇది ఈవిధంగా ఉంటుంది అంటున్నారు. మూసీ నదీ గర్భంలో ఉన్నటువంటి పేదవాళ్ల గురించి ఎప్పుడైనా వారు ఆలోచించారా? పేద ప్రజలు వారి

జీవితమంతా దుర్భరంలో గడిపేస్తున్నారు. ఏనాడైనా వారి పదేండ్ల పాలనలో ఒక్క రోజైనా మూసీ నదీ పక్కనున్న గుడిసె వాసుల గురించి ఆలోచించారా? వారికేమైనా డబుల్ బెడ్‌రూమ్స్ కట్టించారా? వారికేమైనా ఉద్యోగ కల్పన చేశారా? మరెందుకు వారు ఈరోజు మాట్లాడేది. వారికి ఈరోజు మాట్లాడే నైతిక హక్కు లేదు. వారికి ప్రొటెస్ట్ చేసే హక్కు కూడా లేదు. దయచేసి ఈ చట్టాన్ని స్ట్రిక్ట్‌గా అమలు చేయాలని కోరుతున్నాను. ఎవరేమన్నా, ఎంతమంది గొంతు చించుకున్నా, హైడ్రా చట్టాన్ని సమర్థించాలని కోరుతున్నాను. ఈ చట్టం వల్ల, ఎక్కడైనా కబ్జా చేయాలంటే గుండెల్లో రైళ్లు పరుగెట్టాలి, వెన్నులో చలి పుట్టాలి. అప్పుడే గానీ వాళ్లకు భయం ఉండదు. లేకపోతే, ప్రభుత్వం అంటే భయం లేదు. ప్రభుత్వ భూములను యదేచ్ఛగా కబ్జా పెడుతున్నారు. 60 గజాల్లో చిన్న గుడిసె వేసుకుంటే, ఆ గుడిసెను పీకేస్తున్నారు. ఆ దృశ్యాలు అందరికీ కనపడటం లేదా? వాళ్లు యదేచ్ఛగా పోయి ఐదంతస్తుల భవనం నిర్మించుకుంటున్నారు. పేదవాడి గురించి బాధ లేదా? పేదవాడికి ఉండటానికి గుడిసె కూడ లేదు. చలిలో పడుకుంటున్నాడు, వర్షంలో తడుస్తున్నాడు. వాళ్ల గురించి మీకు బాధ లేదా? ఈ చట్టాన్ని మేమందరం సమర్థిస్తున్నాం. We welcome this.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

Madam see, we also came from all those places.

మిస్టర్ స్పీకర్ :- సత్యనారాయణ గారు, సత్యనారాయణ గారు, సత్యనారాయణ గారు....

డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ:- నేను ఏది చెప్పినా కూడా పేదవాడి హృదయ ఆవేదన చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- సత్యనారాయణ గారు, సత్యనారాయణ గారు, సత్యనారాయణ గారు....

డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ :- మా ఆక్రోశం, మా ఆవేదనంతా పేదవాడిని బ్రతికించాలని చేస్తున్నాము. కబ్జాల గురించి చెబుతున్నాము. ధన్యవాదాలు అధ్యక్షా.

డా. జాటోత్ రాంచందర్ నాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, నేను ఒక చిన్న కథతో ప్రారంభిస్తాను. తరువాత భాగ్యనగరం గురించి మాట్లాడుతాను. ఒక మార్జాలం(పిల్లి), ఒక మర్రి చెట్టుమీద నివశిస్తున్న గద్ద గూడు దగ్గర ఉన్నటువంటి గుడ్లను చూసి, ఆ గుడ్లను తినేటువంటి ప్రణాళికతో ఆ గద్దను నమ్మించే ప్రయత్నం చేస్తుంది. నేను జీవితంలో చాలా పొరపాట్లు చేశాను. కానీ, మారిపోయానని చెప్పి ఆ చెట్టు తొర్రలో దూరి ఆ గుడ్లను మరియు పిల్లల్ని కూడా మాయం చేస్తుంది. ఈ పది సంవత్సరాల్లో హైదరాబాద్ ఆస్తులు 2018కి ముందు, 2018 తరువాత అని రెవెన్యూ మంత్రి గారు చెప్పినట్లు చాలా ఆస్తులు మాయం అయ్యాయి. అందులో ముఖ్యంగా మూసీ, అదేవిధంగా చెరువు పరివాహక ప్రాంతాలు. హైదరాబాద్ అని పిలవబడే భాగ్యనగరం, ఇప్పుడు హైదరాబాద్ 400 సంవత్సరాల చరిత్ర గల హైదరాబాద్.

9.20 రా. కులీ కుతుబ్ షాహీ వంశం దగ్గరి నుండి 400ల సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన హైదరాబాద్, 40 సంవత్సరాల క్రితం నేను ఉస్మానియా మెడికల్ కాలేజీలో చదువుతున్నపుడు, కోఠి, సుల్తాన్ బజార్ రోడ్ల మీద షాపులుండేవి. ఆ షాపులు ఓపెన్ చేసినప్పుడు ట్రాఫిక్ జామ్ అయ్యి, వెహికిల్స్ వెళ్ళడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటే, ఆ షాపులను తీసినప్పుడు కూడా ఇట్లానే... అన్ని ప్రతిపక్షాలు కూడా రాద్ధాంతం చేశాయి. మరి, గత 30, 40 సంవత్సరాలుగా హైదరాబాద్ పెరుగుతున్న పరిస్థితులను చూస్తే, దేశంలోనే అతి వేగంగా పెరుగుతున్న పట్టణాలలో హైదరాబాద్ ఒకటి. ఈ హైదరాబాద్ ఒకప్పుడు సిటీ ఆఫ్ లేక్స్ అండ్ రాక్స్. మన పూర్వీకులు మనకు అందించిన సంపదను, రేపు మన భవిష్యత్తు తరాలకు అందించవలసిన బాధ్యత మనదే. అధ్యక్షా, ఇప్పుడు మనకున్న ట్రాఫిక్ పరిస్థితి చూస్తే, ఒక గర్భిణీ స్త్రీ పెయిన్స్‌లో ఇంటి నుండి బయలుదేరితే, ఆసుపత్రికి పోయేలోపు ఇబ్బంది పడేటువంటి పరిస్థితి ఉంది. అదే విధంగా ఒక కార్డియాక్ చెస్ట్ పెయిన్‌తో వచ్చే ఒక పేషెంటు ఆసుపత్రికి చేరే పరిస్థితి లేదు.

ఒక కాంక్రీట్ జంగిల్ లాగా, ఒక జనారణ్యంలా మారిపోతున్న మన హైదరాబాద్‌ని ప్లానింగ్‌గా ఒక విజన్‌తో

మనం సరిచేసుకోకపోతే, రేపు భవిష్యత్తు తరాలు మనల్ని క్షమించవు. అదేవిధంగా మనం గత పది సంవత్సరాలుగా చూసినట్లైతే, నేరాలు-ఘోరాలు కూడా అక్కడక్కడా పెరిగినాయి. రాత్రిళ్ళు క్యాబ్‌లలో అత్యాచారాలు జరిగాయి. అదేవిధంగా విద్యాసంస్థలు సిటీ అవుట్‌స్కర్ట్స్‌లో ఉన్నాయి. సెంటర్ నుండి పోవాలంటే, ఏ మూల నుండి ఎటు పోయినా గానీ గంట, గంటున్నర జర్నీ... ఈరోజు హైదరాబాదులో మనం చూస్తున్నాం. కాబట్టి, ట్రాఫిక్, నేరాలు, అభివృద్ధి, జలవనరులు... వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రేపటి తరానికి, ఇంకొక 50, 100 సంవత్సరాల ప్రణాళికతో హైదరాబాద్‌ని అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత అన్ని పార్టీల వారిదని నేను తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా, మొన్న చూస్తే భద్రాచలం దాకా కూడా భూకంపాలు, భూమి దాదాపు అన్ని ఇళ్ళలో వస్తువులన్నీ షేక్ అయిన పరిస్థితిని మనం చూశాం. పూణె, ఛండీఘర్, న్యూఢిల్లీ... ఒక ప్లానింగ్‌తో 40, 50 సంవత్సరాల క్రితమే వారు ఒక ప్లాన్డ్ సిటీలుగా కట్టినా కూడా ఇప్పటి ట్రాఫిక్ సమస్యలను అధిగమించలేక పోతున్నారు. గ్రీన్ సిటీ అనుకునే మన బెంగళూరు సిటీ, ఎలక్ట్రానిక్ సిటీలో దాదాపు రెండు మూడు గంటలు జర్నీకే సమయం తీసుకుంటుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని, జైపూర్.... కేవలం ఫోర్ట్ సిటీ, కేవలం టూరిజంతో బ్రతుకుతుంది. అలాంటివన్నీ దృష్టిలో పెట్టుకొని, అన్ని పరిసరాల ప్రాంతాల గురించి తెలిసిన మన రాష్ట్రముఖ్యమంత్రి గారు... మరి ఎవరో ఒకరు మొదలు పెట్టకపోతే ఏనాటికైనా ఇది అధ్వాన్నంగా మారే పరిస్థితి ఉంది కాబట్టి, మన ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వం ఒక మంచి ఆలోచన చేసింది. మనం దానిని స్వాగతించాలి. పల్లెల దగ్గరి నుండి మొదలుపెడితే అమెరికా దాకా కూడా ఎన్.ఆర్.ఐ.లు కూడా దీనిని హర్షిస్తున్నారు. స్వాగతిస్తున్నారు. మా మెహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 40 చెరువులు కబ్జాలు కాబడ్డాయి. మా జగదీష్ రెడ్డి గారు సూర్యాపేటలో రెండు చెరువులు అభివృద్ధి చేసిన తరువాత, వాకింగ్ ట్రాక్ మరియు ట్యాంక్ బండ్ చేసిన తరువాత... బుచ్చిరెడ్డి గారు వారు ఏ పార్టీలో ఉన్నా అది అభినందించాల్సిన విషయం.

ఈ హైదరాబాద్‌లో వాకింగ్ ట్రాక్‌లు లేవు, జలాశయాలు లేవు, పిల్లలతో ఆడుకోవడానికి..., ఒకప్పుడు ఏదైనా కొనాలన్నా ఆబిడ్స్‌కు రావలసి వచ్చేది. ఇప్పుడు ఎక్కడిదక్కడ డీసెంట్రలైజ్ అయ్యింది. ఆ విధంగా సిటీని మనం డెవలప్ చేసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలి. దీనిలో కూడా రాజకీయం చేసుకుంటూ పోతే, రేపు భవిష్యత్తు తరాలు మనల్ని క్షమించవు. అదేవిధంగా ప్రభుత్వానికి, మంత్రి గారికి, అధికారులకూ నేను సూచించేదేమంటే, హైడ్రా అంటే కేవలం పోలీసు వ్యవస్థ కాదు. దానిలో హెచ్ఎండిఏ, జీహెచ్ఎంసీ, రెవిన్యూ, ఫైనాన్స్... అందరూ కలిసి ఒక ప్రణాళికా బద్ధంగా... చెరువుల విస్తీర్ణం ఎంత? అందులో నిజంగా ఆక్యుపైడ్ ఎంత? అని.... కొంత ప్రణాళికాబద్ధంగా ముందుకుపోతే ఈ విమర్శల నుంచి కూడా మనం బయటపడవచ్చు. తప్పకుండా హైదరాబాద్... మనం ఇంకో 20 సంవత్సరాల్లో... దాదాపు అటు చౌటుప్పల్, అటు భువనగిరి, అటు షాద్‌నగర్, అటు సంగారెడ్డి కూడా రీచ్ అయ్యే పరిస్థితి ఉంది. ఇప్పుడు మన కోకాపేటలో ఉన్న రోడ్లు చూస్తే, 100 ఫీట్ల రోడ్లు కూడా సరిపోవడం లేదు. తప్పకుండా 200ల అడుగుల రోడ్లను మనం విస్తరించుకోవలసిన అవసరం మన హైదరాబాద్‌కు ఉంది.

కాబట్టి, దీనిలో మీరు సలహాలివ్వండి గానీ, మీరు విమర్శించి, పెట్టుబడులు హైదరాబాద్‌కు రావడం లేదని మన ప్రతిపక్షాలే మాట్లాడితే, పెట్టుబడులు ఎలా వస్తాయి? ఈ రోజు పెట్టుబడులు రావాలన్నా, హైదరాబాద్ టూరిజం హబ్‌గా మారాలన్నా, హైదరాబాద్‌లో ఇన్‌స్టిట్యూట్స్ రావాలన్నా, భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని సలహాలివ్వండి గానీ, దీనిని వ్యతిరేకించవద్దని తెలియజేస్తూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. థ్యాంక్యూ అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- డా. రామ్మోహన్ రెడ్డి గారూ.... 5 నిమిషాలే మాట్లాడండి. ప్లీజ్...

DR. T. RAMMOHAN REDDY (PARIGI):- Thank you Speaker Sir, a bill further to amend the Telangana Municipalities Act, 2019. 06 villages of my Pargi Municipality have been

merged, going to be merged today viz., Sulthanpur, Naskal, Nazeerabad, Shakapur, Syedmalkapur, Rukumpally. Sir, in my Pargi Municipality limits Wind Power Projects have come and Solar Power Projects have come and Rakab Charla industrial area by Telangana in the DGIIC Industrial Infrastructure Corporation established in the industrial area, so we are going towards urbanization of our Pargi Municipality. So, in this connection, I requested our Hon'ble Chief Minister, Revanth Reddy Ji to merge these villages into Pargi Municipality. So, today I am very happy and I have a request with Hon'ble Chief Minister Sir, to make an Outer Ring Road around my Pargi and apart from this Sir, Outer Ring Road because my Pargi Municipality is number one in Telangana in very low pollution city. Sir, I got award from Times of India. So, I want to keep that award in future also. So, because of that I am requesting Hon'ble Chief Minister Sir, to sanction me an Outer Ring Road around Pargi and apart from this, I have one more request Sir, whenever the villages are being merged with municipalities Manthriga Scheme we are canceling it Sir. So, I request from our House we should move a resolution to the Government of India that wherever the villages are being merged into one area, urban municipality, at least 5 years relaxation should be given to those villages because all poor people are there. Dr. Manmohan Singh Ji, has brought this Manthriga Scheme in the country. All weaker sections SCs, STs and BCs are getting wages of minimum hundred days. So, I request this resolution from our House and one more thing Sir, Vikarabad Urban Development Authority, our Hon'ble Chief Minister has sanctioned along with Vikarabad Urban Development Authority, many authorities in Telangana Sir, because Jaipal Reddy Sir, when he was Urban Development Minister in Government of India under Manmohan Singh Ji, Prime Minister Ji, we got Satellite Township to our Vikarabad Municipality. So, we developed underground drainage and so many facilities will be developed. So, similarly to attract Central Government programmes, we require the urbanization of the municipalities. So, I request once again Sir for making the Vikarabad Urban Development Authority because planned development will be there Sir, electricity, water everything in a planned way, we can develop the urban areas, for that our government has given the Vikarabad Urban Development Authority. And one more thing Sir, regarding Hydra in my Pargi Municipal limits, one Kotha Cheruvu is there, that is grabbed by BRS leaders. I have already given complaint to all the Irrigation Officers and everybody but no action has been taken. Definitely now I already wrote a letter to our Irrigation Minister Sri Uttam Kumar Reddy Ji, we are going to rebuild that Kotha Cheruvu because I want to make a boating facility there in Kotha Cheruvu. When our Irrigation Minister in the previous Government Harish Rao Ji was there, I gave a letter to him to make this as a mini tank bund, but BRS people objected that we could not construct mini tank bund there. I shifted to one more project by name Laknapur Project. So, now we are going to make one more tourism center in our area Laknapur and Kotha Cheruvu. So all these things can happen only if we have Hydra, otherwise all lakes will be grabbed, pollution will be there and for our future generations, we will be doing injustice. So, I welcome HYDRAA Sir, Thank you.

9.30 రా. **శ్రీ డి. శ్రీధర్ బాబు(గౌరవ సాంకేతిక సమాచార, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు మరియు వాణిజ్యం మరియు శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు)**:- గౌరవ సభ్యులు వివేకానంద్‌గారు, గౌరవ సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిగారు, మల్లారెడ్డిగారు, కమలాకర్‌గారు, ఓవైసీగారు, మహేశ్వర్ రెడ్డిగారు, పాల్వాయి హరీష్‌గారు, సాంబశివరావుగారు, అనిరుద్ రెడ్డిగారు, కవ్వంపల్లి సత్యనారాయణ రెడ్డిగారు, డా.నాయక్‌గారు, రాంమోహన్ రెడ్డిగారు ఈరోజు మూడు ప్రధానమైన బిల్స్‌కు సంబంధించిన విషయం మీద సూచనలు, సలహాలిచ్చారు, కొన్ని విమర్శలు చేశారు. ఈ బిల్లే వద్దని కొంతమంది చెప్పడం జరిగింది. కానీ, మనమందరం ఈ శాసన

సభలో కూర్చోవడానికి ప్రధాన కారణం ప్రజల సంక్షేమం, సంక్షేమంతోబాటు ఈరోజు ప్రజలకు సంబంధించిన ఆస్తులు కాపాడాలని, జవాబుదారీతనంతో శాసన సభ్యునిగా గానీ, మంత్రిగా గానీ ముందుకు నడవాలనే ఒక ప్రధానమైన లక్ష్యంతో అందరం వెళుతా ఉన్నాం. ఆ సందర్భంలో ఈ బిల్లుపై ఇంతకు ముందే సాంబశివరావుగారు చెప్పారు, ఈ బిల్లు యాక్ట్ చేసి, పరిగణనలోకి తీసుకొని గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించిన మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ కానీ, తెలంగాణ మున్సిపాలిటీ చట్టం-2019కు సవరణలు తీసుకురావడానికి, పంచాయతీ రాజ్‌కు సంబంధించిన ఆ చట్టాన్ని తీసుకురావడానికి ప్రజాస్వామికమైన పద్ధతిలో అందరి సూచనలు, సలహాలు తీసుకొని ముందుకు వెళ్ళాలనే ప్రయత్న భాగంలో ఈరోజు ముందుకు నడుస్తా ఉన్నాం. ప్రధానంగా అన్ని బిల్స్‌కు సంబంధించి క్లబ్ చేసి మేము కోరగానే సభ్యులందరూ కూడా వారి సలహాలిచ్చారు.

ఇంతకు పూర్వం HYDRA, basically is an enabler. I need to say సోదరులు మొదటిగా మాట్లాడిన దానికి చెబుతున్నాను. హైడ్రా అనేది ఏదో పేరు పెట్టి, పేరుకు సంబంధించిన అంశం విషయంలో ఈ పేరు ఎలా వచ్చింది, ఈ పేరు ఏ విధంగా తీసుకోవాలని అన్నారు. అసెట్స్ కాపాడాలి, అసెట్స్ కాపాడే ప్రయత్నంలో హైడ్రా అంశం వచ్చింది కనుక ప్రస్తావన చేస్తే అందరూ కూడా దీనిలో పాల్గొనాలి, అప్పుడు చట్టం సరిగ్గా అర్థమై ఈరోజు కూడా మాట్లాడుతారని ఇది Just enabler. Tomorrow so many other functions also will be part and parcel of this. Then, we can mention another enabler. ఇంకొక environmentకి పెద్ద క్రైటీరియా వస్తుంది. దానికి సంబంధించి ఈరోజు హైడ్రా అనేది చట్టం కాదు. This is just an enabler to make this official machinery move. దానికి సంబంధించి ప్రస్తావన చేస్తు వస్తున్నా.

సోదరులు డా. పాల్వాయి హరీష్‌బాబు గారు బాగా చదువుకున్నాడు, ఆయనకు బాగా తెలుసు When a Bill gets introduced in the House, first of all the Department Officers will vet. దాని తదుపరి లీగల్ డిపార్ట్‌మెంట్‌కు వెళుతుంది. లీగల్ డిపార్ట్‌మెంట్‌లో experienced legal luminaries దానిని వెట్ చేస్తారు. వెట్ చేసి దానికి అనేక క్లాజెస్ ఉంటాయి. When financial burden is there on the State, then we have to enclose the financial obligation also. There are different steps you should have also known about it. In the recent orientation classes, how a Bill is being made, how a Bill is being presented and how Bill becomes an act and everything was made clear. As a non-practicing advocate, I am just telling. Sir, many of the statutes and many of the laws enshrined in IPC, CRPC and all will be in that commencement of the title or in the execution of the title to this short precise and it will be mentioned in the legal language. ఎందుకంటున్నానంటే, the manner in which all our officers ఈరోజు చాలా మంది మాజీ మంత్రులు కూడా ఉన్నారు. Officers sit hours together to prepare a Bill. Please don't demean them. My point is, we have to respect the institutions. దానికి సంబంధించి ఇంకేమైనా ఇబ్బందులుంటే రాబోయే కాలంలో తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

తెలంగాణ మున్సిపాలిటీ చట్టానికి సంబంధించి ఈరోజు మంత్రిమండలి తీసుకున్న నిర్ణయం ప్రకారం, తెలంగాణ మున్సిపాలిటీ చట్టం, 2019లో చేసిన సవరణలకు సంబంధించి, దానికి సంబంధించిన అంశం విషయంలో కొన్ని సవరణలు చేశాం. ఆ ముఖ్యమైన సవరణల గురించి.. ఎందుకంటే సమయం చాలా అయింది, సభ్యులు కూడా చాలా విషయాలు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈరోజు ఈ ముఖ్యమైన సవరణలకు సంబంధించి మున్సిపల్ ఎన్నికల్లో వెనుకబడిత తరగతులకు రిజర్వేషన్లు కల్పించడానికి వీలుగా మున్సిపాలిటీ చట్టంలోని సెక్షన్ 2ను ప్రభుత్వం సవరించింది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వార్డు మెంబర్లు, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లేదా మేయర్, డెప్యూటీ మేయర్‌కు వెనుకబడిత తరగతుల ప్రత్యేక కమిషన్ సూచనల ఆధారంగానే రిజర్వేషన్లు నిర్ణయిస్తారు.

రెండవది, తెలంగాణ మున్సిపాలిటీ చట్టం, 2019లోని సెక్షన్లు 7, 28, 29లు వరుసగా రెండు పర్యాయాలు రిజర్వేషన్ స్థానాలు కొనసాగాలని నిర్దేశించాయి. ఇప్పుడు ఆ నిబంధనలు తొలగించబడుతాయి. ఈ సవరణ

ప్రకారం వార్డ్ సభ్యులు, ఛైర్మన్ లేదా మేయర్ స్థానాలకు రిజర్వేషన్లు ప్రతి ఎన్నికకు కొత్తగా నిర్ణయం చేయడం జరుగుతది. ఇప్పటి వరకు భారత ఎన్నికల కమిషన్ జనవరి ఒకటి నాడు విడుదల చేసిన అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా మున్సిపాలిటీ ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ చేయబడుతుంది. ఈ సవరణలో ECI January 1, April 1, July 1, October 1 తేదీలను అర్హత తేదీలుగా గుర్తించి, ఓటర్ జాబితా ఆమోదించడానికి వీలు కల్పించబడుతుంది. గతంలో ప్రభుత్వం ఆర్డినెన్స్ నెం. 4/2024ను జారీ చేసింది. దీని ప్రకారం GHMC చట్టం, 1955లో కొత్త సెక్షన్‌కు సంబంధించి 374-బి చేర్చబడింది. ఈ సెక్షన్ ద్వారా కార్పొరేషన్ లేదా కమిషనర్‌కు అప్పగించిన అధికారాలను ప్రజా ఆస్తుల రక్షణ మరియు విపత్తుల స్పందన లక్ష్యంతో ఏదైనా అధికారి ఏజెన్సీ లేదా అథారిటీకి ప్రభుత్వం అప్పగించేందుకు అధికారం కల్పించబడింది. చట్టంలో సవరణ చేయడం ద్వారా ఈ ఆర్డినెన్స్ రిప్లేస్ చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దీనిలో భాగంగా, ఈ చట్టానికి సంబంధించి ORR లోపల, ORRకు ఆనుకొని ఉన్న, ORR సమీపంలో ఉన్న 13 మునిసిపాలిటీలలో విలీనం చేసిన గ్రామ పంచాయతీల జాబితా గౌరవ సభ్యులకు కూడా తెలియజేయడం జరుగుతుంది. ఈరోజు మేడ్చెల్-మల్కాజ్‌గిరీకి సంబంధించి, ఏదైతే అర్బన్ లోకల్ బాడీకి సంబంధించి గుండ్లపోచంపల్లిలో రెండు గ్రామాలను.. మేడ్చెల్ ULBకి సంబంధించిన రెండు గ్రామాలను, తూముకుంటకు సంబంధించిన మూడు, దమ్మాయిగూడెంకు సంబంధించిన 6, అదే విధంగా నాగారానికి సంబంధించిన 4, పోచారానికి సంబంధించిన 5, ఘట్‌కేసర్‌కు సంబంధించిన 6. మేడ్చెల్-మల్కాజ్‌గిరిలో మా మల్లా రెడ్డిగారి నియోజకవర్గం 28 గ్రామాలకు సంబంధించి, అదే విధంగా రంగారెడ్డి జిల్లా పెద్దంబర్‌పేటకు సంబంధించిన మున్సిపాలిటీకి సంబంధించిన కొత్తవి నాలుగు గ్రామాలు, తుక్కుగూడలో మరొక గ్రామం, శంషాబాదుకు సంబంధించిన ఆరు గ్రామాలు, నార్సింగీకి సంబంధించిన 1 గ్రామం, అదే విధంగా ఈరోజు సంగారెడ్డికి సంబంధించి తెల్లాపూర్ మున్సిపాలిటీకి సంబంధించిన 5 గ్రామాలు, అమీన్‌పూర్‌కు సంబంధించిన 6 గ్రామాలు, దానితోబాటు కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పాటు చేయాలని చాలా మంది గౌరవ ప్రజాప్రతినిధులు కోరడం జరిగింది. ప్రజలకు సంబంధించి అక్కడ కూడా కొన్ని సందర్భాలలో ఎమోషన్‌గా మాకు మునిసిపాలిటీ కావాలి, అదే విధంగా, అక్కడున్న అర్బన్ సానుకూలతకు సంబంధించి, అర్బనైజేషన్‌కు సంబంధించి, మాకు మునిసిపాలిటీ అయితేనే తప్పకుండా అభివృద్ధి చెందుతుందని, ఒకటి, వారి సెంటిమెంటును దృష్టిలో పెట్టుకొని, అక్కడున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని, శాస్త్రీయబద్ధంగా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది.

9.40 రా. కొన్ని సందర్భాలలో ఎమోషనల్‌గా మాకు మునిసిపాలిటీ కావాలి, అదేవిధంగా అక్కడ వున్న అర్బన్ సానుకూలతకు, అర్బనైజేషన్‌కు సంబంధించి మాకు మునిసిపాలిటీ అయితేనే తప్పకుండా అభివృద్ధి చెందుతుందని ఒకటి, వారి సెంటిమెంటుని దృష్టిలో పెట్టుకుని, అక్కడున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒక నిర్ణయం శాస్త్రీయబద్ధంగా తీసుకోవడం జరిగింది.

ఇది ఈరోజు మేము చెపితే కాదు. కలెక్టర్ల దగ్గర నుంచి రిపోర్టులు తీసుకుని, సంబంధిత గ్రామాలకు సంబంధించిన.. ఇప్పుడు స్పెషల్ ఆఫీసర్లు ఉన్నారు, వారి దగ్గర నుంచి కూడా రిపోర్టులు తీసుకుని కొత్త అర్బన్ లోకల్ బాడీలను ఏర్పాటు చేయడం జరిగింది. సంగారెడ్డి జిల్లాలో కోహీర్ కొత్త మునిసిపాలిటీ, మహబూబాబాద్ జిల్లాలో కేసముద్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట, జనగాం జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్, నారాయణ్ పేట్ జిల్లాలో మద్దూర్, ఖమ్మం జిల్లాలో ఏదులాపురం, మహబూబ్‌నగర్ జిల్లాలో దేవరకద్ర, సంగారెడ్డిజిల్లాలో గడ్డపోతారం, గుమ్మడిదెల, ఇస్నాపూర్ మూడు మునిసిపాలిటీలు, రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ళ, మొయినాబాద్ ఇవి కొత్తగా ఏర్పాటు చేస్తావున్న కొత్త మునిసిపాలిటీలు అధ్యక్షా. దానికి తోడు ఈరోజు కొన్ని మునిసిపల్ కార్పోరేషనలో అందరి సూచనలు తీసుకుని ఒక ప్రయత్నం చేసి., మహబూబ్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్‌లో కొన్ని గ్రామాలు విలీనం చేయడం జరిగింది. కరీంనగర్‌లో గౌరవ శాసన సభ్యులు ఇక్కడున్న గంగుల కమలాకర్ గారు

ప్రస్తావన తీసుకురావడం జరిగింది. దీనిలో ఆరు గ్రామాలను మునిసిపల్ కార్పోరేషన్‌లో విలీనం చేయడం జరిగింది. మంచిర్యాల మునిసిపల్ కార్పోరేషన్‌ని ఏర్పాటు చేస్తాము.

గతంలో కూడా మునిసిపల్ కార్పోరేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. మానకొండూరు ఇప్పుడే మా శాసన సభ్యులు చెప్పారు. మానకొండూరు సదాశివపల్లి, వల్లంపాడు నగునూరు దగ్గర ఉంటుంది, ఆరేపల్లి. మీకు తెలుసు కరీంనగర్ ప్రక్కనే ఉంటుంది బొమ్మకల్. దాన్ని కలపలేదు. పక్కనే ఉంటుంది. ఆనాడు అక్కడున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, ఏ ప్రిన్సిపల్‌తో పెట్టారో, ఆనాడున్న కలెక్టరుగారు ఇచ్చిన నివేదికను పెట్టుకుని ఇచ్చారని మా అభిప్రాయం.

ఈరోజు కూడా ఆ ప్రయత్నంలో భాగంగానే ఇంకొన్ని కొత్త మునిసిపాలిటీలు ఏర్పాటు చేయాలని అనేక సందర్భాలలో మంచిచెడులు ఆలోచన చేసి కొన్ని సందర్భాలలో మునిసిపాలిటీలు అయితే ఆ గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన ఉపాధిపరంగా ఉన్న కొన్ని అంశాల విషయంలో గౌరవ సభ్యులు చెప్పారు. మా సీతక్క గారు ములుగును మునిసిపాలిటీ చేయాలని కోరుతున్న సందర్భంలో అక్కడ సాంకేతికపరమైన ఇబ్బంది రావడంతో కొద్దిగా ఆలస్యమైంది.

వీటన్నిటినీ మునిసిపాలిటీలు ఎందుకు చేస్తాము? ఒక అర్బనైజేషన్ అవుతావుంది. పెద్దఎత్తున అర్బనైజేషన్ అవుతున్న సందర్భంలో, గ్రామము రూపాంతరమై మార్పు జరుగుతావుంది అధ్యక్షా. ఆ మార్పు జరుగుతున్న సందర్భంలో అక్కడున్న జనాభా సంఖ్య, అక్కడున్న జనాభా డెన్సిటీ, అక్కడ వ్యవసాయంపై ఆధారపడి ఉన్న ఆదాయాలు తక్కువై పరిశ్రమలపై ఆదాయం పెరుగుతూ, పరిశ్రమలపై ఆధారపడి ఉపాధి పొందుతున్న యువతీయువకులు కానీ, ఆ కుటుంబాలు కానీ పెరగడం వల్ల అర్బనైజేషన్ జరుగుతావుంది. అర్బనైజేషన్ జరుగుతావుంటే దాని character of the village, character of that place is being changed. ఆ సందర్భంలో మనం చేయాల్సి వస్తుంది. ఆ సందర్భంలోనే ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటాయి. ఇది నిరంతర ప్రక్రియ. వారు వున్నప్పుడు వారు కూడా కొన్ని మునిసిపాలిటీలు చేశారు. ఈ అర్బనైజేషన్ చేస్తావున్నప్పుడు ఈ సందర్భాలను దృష్టిలో పెట్టుకునే ముందుకు వెళ్లడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను అధ్యక్షా. నేను మా సోదరులు చాలా మంది మాట్లాడారు. ఈరోజు చాలా సందర్భాలలో ..

శ్రీ చామకూర మల్లారెడ్డి:- అధ్యక్షా, ఒక్క మాట. చాలా ఇంపార్టెంట్ సార్. చిన్న రిక్వెస్టు సార్.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, మీరు తరువాత మాట్లాడండి. ఇప్పుడు తొమ్మిది నలభైఐదు అవుతుంది. మీరు చాలా ఇంట్రెస్టింగ్‌గా మాట్లాడతారు మా మల్లారెడ్డిగారు. చాలా ఇంట్రెస్టింగ్ మాట్లాడతారు, జనం కూడా అంతే చాలా ఇంట్రెస్టింగ్‌గా చూస్తారు సార్. Definitely we will give , let me complete.

శ్రీ చామకూర మల్లారెడ్డి:- అధ్యక్షా, చాలా ఇంపార్టెంటు సార్. మునిసిపాలిటీలకు సంబంధించిందే సార్. పది మునిసిపాలిటీలు సార్ (మైకు లేకుండా).. మూడు కార్పోరేషన్లు, ఏడు మునిసిపాలిటీలు ఉన్నాయి. అవి అట్లానే పెడుతూ 25 గ్రామాలను కలిపారు.

మిస్టర్ స్పీకర్:- మల్లారెడ్డి గారూ.. మల్లారెడ్డి గారూ..

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, వివేక్ గారు మాట్లాడారు, మల్లారెడ్డిగారు మాట్లాడారు. మీ ఆలోచన తప్పకుండా పరిగణన లోనికి తీసుకుంటాము. జి.హెచ్.ఎం.సిలో కలపాలని ఇప్పటివరకు దాని విషయంలో మాట రాలేదు. ఆ అంశమే లేదు.

శ్రీ సి. మల్లారెడ్డి:- మీకు పాలాభిషేకం చేస్తాం సార్.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- వద్దు వద్దు నేను మంచిగున్నాను. ఈరోజు మా గౌరవ సభ్యులు వివేకానంద్ గారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. చాలా కఠినంగా చెప్పారు. వరదలొస్తే ఒక బీభత్సం ఏర్పడ్డట్టు, హైడ్రా వస్తే ఒక బీభత్సం వచ్చినట్టు మొత్తం రాష్ట్రంలో భయాందోళన కలిగించినట్లు రియల్‌ఎస్టేట్ పై ప్రభావితం చేసిందని, ఎందుకు

బీభత్సం? ఆ వాతావరణం కలిపించింది ఎవరు? భయాందోళనకు గురి చేసింది ఎవరు? అవన్నీ కూడా స్పష్టంగా చెప్పాల్సి వస్తుంది. దయచేసి నేను మిత్రులను కోరుతున్నాను.

ఈ హైకోర్టు చెప్పిన అనేక అంశాలు ఉన్నాయి. I have everything. హైకోర్టుకు సంబంధించిన జడ్జిమెంటుకు సంబంధించి నూటికి ఎనభై శాతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలని హైకోర్టు అప్రిషియేట్ చేసింది. I will definitely say that, that few precautions whart High Court has directed us Sir, that we will take into account.

నాకేమీ భేషజాలు లేవు. మేమొక మంచి ప్రయత్నంతో పోతున్నాము. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి దగ్గరే మునిసిపల్ శాఖ ఉంది. వారికొక మంచి ఆలోచన ఉంది. ఒక మంచి ఆబ్జెక్టివ్ ఉంది. Hyderabad is a beautiful city. దాన్ని రాబోయే కాలంలో ఇంతకు ముందు మా రామచంద్రనాయక్ గారు చెప్పినట్లు భావితరాలకు సంబంధించి ఒక గొప్ప నగరంగా ఎదగాలి, ఆ నగరానికి సంబందించి మనకున్న వనరులను ఏ విధంగా వినియోగించుకుని ముందుకు పోవాలనే ఒకగొప్ప ఆలోచనతో అనేక కార్యక్రమాలకి నాంది పలికాము.

మేము ఒక్క అడుగు వేస్తే అరే వీళ్ళు ఏదైనా చేస్తే మా రాజకీయ ఉనికికే ప్రమాదం జరుగుతుందని బీభత్సం, భయాందోళనలు సృష్టించే ప్రయత్నంలో కొంతమంది ముందుకు వెళుతున్నారు. అవన్నీ మేము పట్టించుకోము. ప్రజల సంక్షేమం, ప్రజలకు సంబంధించిన ప్రభుత్వ ఆస్తులు కాపాడాలి. మనకున్న వనరులను కాపాడుకోవాలి. మన సాగునీటి వ్యవస్థకు సంబంధించి ఆనాడు మన పూర్వీకులు మనకు వదిలిపెట్టిన ఈ వనరులను కాపాడుకోవాలనే ప్రయత్నంలో భాగంగానే ఎన్ని ఇబ్బందులు వచ్చినా చేస్తామనే ధృడ సంకల్పంతోని ముందుకు పోతావున్నాము అధ్యక్షా.

హైడ్రా ప్రజా ఆస్తులు. ప్రత్యేకంగా విపత్తు నిర్వహణ చేయడానికి మాత్రమే నిర్దేశించబడ్డాయి. ఒక ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి జరగాలి, ప్లాన్డ్ డెవలప్‌మెంట్ జరగాలి. ఆ ప్రయత్నంలోనే ఒక కాన్సెప్టు తీసుకువచ్చి ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తున్నాము. అర్బన్ లోకల్ బాడీస్‌కు సంబంధించి... ఇవన్నీ కూడా మరింత సమర్ధవంతంగా పనిచేయడానికి ఈ ఇనిస్టిట్యూషన్ ఉపయోగపడాలని మా ఆలోచన.

ఈరోజు గౌరవ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఉన్నాయి. తప్పకుండా మేము గౌరవిస్తాము. చట్టాలపై మాకు నమ్మకం ఉంది. చట్టానికి సంబంధించి ఎక్కడైనా తెలిసో, తెలవకో అరా,కొరా చిన్న పొరపాటు జరిగితే ఇబ్బంది పడ్డ ఆ ప్రజానీకానికి సంబంధించి ఎవరైనా కోర్టుకు వెళితే, కోర్టు ఏదైనా అబ్జర్వేషన్ ఆదేశిస్తే తప్పకుండా మేము అమలుచేసే బాధ్యతాభాగంలోనే పోతాము.

ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి హైదరాబాదు ఒక ఆర్థిక రాజధాని. దీనియొక్క ప్రాముఖ్యతను కాపాడాలని చేస్తున్న ప్రయత్నంలో భాగమే ఈ ఇనిస్టిట్యూషన్. 51 గ్రామపంచాయితీలకు సంబంధించి ఓఆర్ఆర్‌కు ఆనుకుని లోపల ఉన్న అర్బన్ they have become more like urban places.

9.50 రా. అధ్యక్షా, హైదరాబాద్ నగరానికి ఉన్న ప్రాముఖ్యతని కాపాడడానికి చేస్తున్న ప్రయత్నమే ఈ హైడ్రా ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం. 51 గ్రామ పంచాయతీలకు సంబంధించి ORR ఆనుకొని, లోపల ఉన్న అర్బన్ ప్రాంతాలు వచ్చాయి. They have become more like an urban places. సో ఆ ప్రాంతాలను మరింత డెవలప్ చేయడం కోసం ఇదంతా. ఎందుకంటే గ్రామ పంచాయతీలను మీరు చూస్తుంటారు, ప్రత్యేకంగా మీ ప్రాంతంలోగాని, మా మల్లారెడ్డిగారి ప్రాంతంలోగాని, మరి సబితా ఇంద్రారెడ్డిగారి ప్రాంతంలో గాని. ఈరోజు లేఔట్ లేకుండా పర్మిషన్లు, ఇర్రెగ్యులర్‌గా, unplanned గా జరుగుతా ఉన్న సందర్భంలో ఎవరు కూడా ఎవరికీ జవాబుదారీతనం లేకుండా పోతా ఉంది. అలాంటి సందర్భంలో డెవలప్‌మెంట్ తీసుకురావాలనే ప్రయత్నంలో ముందుకు పోతాఉన్నాం. చుట్టు ఉన్న గ్రామ పంచాయతీలను కలిపాము. ఇప్పటివరకు ఒక కమిటీ వేసి, పెద్దలు దామోదర్ రాజనర్సింహగారు, పొన్నం ప్రభాకర్‌గారు సభ్యులుగా ఉన్నారు.చాలమందితో మాట్లాడి, ఈ విధమైన

ఒక ప్రయత్నం చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈరోజు పెద్దలు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డిగారు ORRలో ఉన్న లక్షమంది ప్రజలకు ఒక హామీ ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రిగారు స్పష్టంగా అనేక సందర్భాల్లో చెప్పారు. వారు అడిగారు కనుక, మాకు కూడాబాధ్యతలో భాగంగా చెబుతున్నాను. హైడ్రా ఈరోజు తప్పనిసరిగా ప్రజాసంక్షేమం కోసమే పనిచేస్తది,అమాయక ప్రజలకు, పేదవారికి, మధ్యతరగతి కుటుంబీకుల సంక్షేమం కోసమే పనిచేస్తుంది. వారికి ఎటువంటి అన్యాయం జరగకుండా చూసే బాధ్యత మాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తా ఉన్నాం. మా HMDA Master Planకి సంబంధించి కూడా వారి నియోజకవర్గంలో ఉన్న conservation zone కిసంబంధించి ఆందోళన చెందుతా ఉన్నారు. ఈరోజు ఇందుకు సంబంధించి కూడా మీరు చెప్పిన ప్రతి అంశాన్ని దృష్టిలో పెట్టుకుని, ఎవరికీ ఇబ్బంది రాకుండా చూసే కార్యక్రమం తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తాఉన్నాం. కొన్ని అంశాలుంటాయి, మున్సిపాలిటిలు కావాలని కొంతమంది ప్రజలు కోరుతున్నారు. అక్కడున్న మౌలిక వసతులు డెవలప్ చేయడానికి, ఆ పరిసర ప్రాంతాలు, ఆ ULB పరిధిలో ఉన్న మెరుగైన రీతిలో సౌకర్యాలు కల్పించే ప్రయత్నంలో ఇప్పటివరకు ఉన్న అంశం taxes కి సంబంధించి, లేకుంటే కొన్ని అవసరాలు మనం కోరుకుంటాం. Definitely, I can say that ఉపాధి హామీ కూడా పోయే ప్రమాదం ఉంటుంది. కాని అక్క డ ఉపాధి పెంచే ప్రయత్నం దాంతోపాటు అక్కడ infrastructure పెంచేకార్యక్రమం, taxes కి సంబంధించి ఏ విధంగా చేయాలనే అంశాన్ని కూడా పరిశీలనలో పెట్టుకునే ముందుకెళ్లే ప్రయత్నం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

అలాగే జీ.ఓ. 111 గురించి చెప్పారు. మీకు తెలుసు మేడం, ఈ రోజు ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది. ప్రస్తుతం ఇది sub judice. మీరు తీసుకొచ్చిన జీ.ఓ. 69 విధి విధానాలకు సంబంధించి, ఎన్‌జీవోకి సంబంధించిన వారు మరొక్కమారు పిల్ వేశారు. విధి విధానాలు ఖరారు అయినాయి. అందుకే జీ.ఓ. ఎంఎస్ 69, G.O. exists, but there is NGT మరియు సుప్రీం కోర్టులో కూడా వారు పిల్ వేయడం జరిగింది. But, the Hon'ble Supreme Court has to give relaxation. So, we will try to do whatever is best for conservation of the environment. అదే విధంగా అధ్యక్షా, పెద్దలు మల్లారెడ్డిగారు మాట్లాడుతూ చెప్పారు ఈ ప్రాంతంలో 28 గ్రామాలున్నాయి. మున్సిపాలిటీలో కలిపినారని చెప్పారు. ఎందుకు కలిపామంటే ఇప్పుడే చెప్పాను urban nature వచ్చింది దాంట్లో. Density పెరిగింది. అర్బన్ ప్లానింగ్ చేయవలసిన అవసరం ఉంటుంది. అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశం ఉంటుంది. పెద్ద పెద్ద కంపెనిలు వస్తాయి, లేకుంటే మల్లారెడ్డిగారే రెండు, మూడు institutions పెట్టే అవకాశం ఉంటుంది. కాని ఈరోజు మరల చెబుతున్నాం. లీగల్ ప్రాసెస్ ఫాలో అవుతాము, ఏదైనా గాని. ఒక అలోచన చేసినప్పుడు, initial step is the first step. Sir, we will know what is right and what is wrong. అవన్నీ సవరణ చేసుకుని ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తాము. ఒక ప్రయత్నం చేస్తా ఉన్నప్పుడు మీరందరూ కూడా ముందుకు వచ్చి బాగా చేస్తున్నారని చెబుతారనుకున్నాము. సరే, ఈ వరద వలన, మీకు కూడా తెలుసు. అనేక సందర్భాల్లో చూశాము 2021-22 లోవచ్చిన వరదల వల్ల ఏ విధమైన ఇబ్బంది జరిగింది. ఈరోజు అనేకమంది ఇబ్బంది పడ్డారు. అప్పుడు వారు చేసిన ప్రయత్నం సరిపోలేదు అధ్యక్షా. Because in future ఎప్పుడు, ఏ విధంగా వరదలు వస్తాయో తెలవదు. మన చేతిలో ఈరోజు వాతావరణం లేదు. ఎండాకాలం వర్షాలు పడుతున్నాయి, వర్షాకాలంలో ఎండ వస్తా ఉంది. సో ఈ సందర్భంలోఇవన్ని దృష్టిలో పెట్టుకొని, we have to be very vigilant. మనకున్న పరిధిలో మనం చేయాల్సి వచ్చినప్పుడు మంచి చెయ్యాలనే ఉద్దేశంతో పోతా ఉన్నాం.

ఈరోజు గౌరవ శాసనసభ్యులు అక్బరుద్దీన్‌గారు Agency and Officer not mentioned అని చెప్పారు. ఈ రోజు ఏజెన్సీకి సంబంధించి we don't want to mention the Agency. Because, I mentioned the Agency basically to get identified that Agency is nothing but, HYDRA. That will never be

mentioned in the Bill and it would not come in the Act. So, this enables us what we mentioned and what is being specified will never be mentioned in the Bill. I would like to mention here, Officer, who is competent enough, who can do, think, who can visualise what is good and what is bad, what is right and what is wrong. A competent Officer need not be an IAS Officer and he need not be an IPS Officer. He need not be an Officer who got a three letter word. Any Officer, whom the Government will think that he is a competent to manage and administer the affairs of the concerned objective will be placed. So, you need not worry. We are going with a noble objective and know how to place our Officers in different institutions and extract the work and make them work. We have competent and able Officers who are not from either streams of IAS or IPS.

So, my point here is that Sir, I would like to mention.. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్‌కి సంబంధించి మనం పొల్యూషన్‌కి సంబంధించిన అంశాలు వారు మా దృష్టికి తీసుకొచ్చారు అధ్యక్షా. అందరికి కూడా తెలుసు. ప్రతిరోజు, ప్రతి నిత్యం, west side of Hyderabad పోతుంటే. ఎంత ఇబ్బంది పడుతున్నారో, ఎన్ని ఇష్యూస్ వస్తుంటాయో మనమందరం కూడా చూస్తున్నాం. ట్రాఫిక్ జామ్స్‌కిసంబంధించి, we agree. జనాభా పెరుగుతా ఉంది. Migration from villages to Hyderabad. పెద్ద ఎత్తున వలసలు వస్తున్నారు. పొల్యూషన్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతా ఉంది.వారు చెప్పిన ప్రతి అంశం, దాన్ని ఏ విధంగా కంట్రోల్ చేసుకోవాలి, మొబిలిటీకి సంబంధించిన అంశంలో, రోడ్‌కి సంబంధించిన విషయంలో infrastructure ఏ విధంగా పెంచాలి, keeping in view. సో దాన్ని దృష్టిలో పెట్టుకునే మేం కూడా అండర్ పాసెస్‌గాని, ఫ్లై ఓవర్స్‌గాని ప్లాన్ చేస్తూ, కొన్ని ఈ మధ్యలో కూడా శాంక్షన్ చేయడం జరిగింది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అనేది చాలా ఇంపార్టెంట్. We are thinking about Bus rapid system. మనకున్న రోడ్ విస్తీర్ణంలో ట్రాన్స్ నడిస్తే ఏ విధంగా ఉంటే బాగుంటుందని ఆలోచిస్తున్నాం. దీనికి సంబంధించి latest parking mechanism we are putting in place,putting as an experiment or as an example. So, we will see Sir. సిగ్నలింగ్ సిస్టంలో కూడా కొత్త టెక్నాలజీని మరియు Artificial Intelligence ని కూడా ఉపయోగించుకుంటూ ఈ సిగ్నలింగ్ విషయం కూడా పరిశీలనలో ఉంది. దానికి సంబంధించి ప్రభుత్వం ఒక పక్షాన comprehensive mobility Plan HMDA ద్వారా ఈ రోజు ట్రాఫిక్ స్టడీ చేస్తూ, Mobility and Transport విషయంలో భవిష్యత్తు గురించి ఆలోచన చేస్తున్నాము. ఆ సందర్భంలో రాబోయే కాలంలో ట్రాఫిక్ ఇష్యూస్‌ను సాల్వ్ చెయ్యాలని, మెట్రో రైలు రెండవ దశకి సంబంధించి అందరికీ తెలుసు. దాని కొరకు రూ.24,269 కోట్లు శాంక్షన్ చేసుకోవడం జరిగింది. ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం.మా ప్రాజెక్టు రిపోర్టుని కూడా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాము. గౌరవ బీజేపి శాసన సభ్యులను కోరుతాఉన్నాం. వారు 8 మంది పార్లమెంటు సభ్యులు, 8 మంది శాసన సభ్యులు కూడా, ఈరోజు అక్కడ ఉన్న ప్రభుత్వపరంగా వారు కూడా సహకరించి, కేంద్ర ప్రభుత్వం యొక్క అప్రూవల్ కొరకు వేచి చూస్తున్నాము. తొందరగా దాని పరంగా స్పష్టత వస్తుందనే నమ్మకంతో పోతా ఉన్నాం. Hyderabad Comprehensive and Innovative Infrastruture Project క్రింద రూ. 3,460 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు శాంక్షన్ అయింది. ఫస్ట్ ఫేజ్‌లో 38 ప్రాజెక్టులను చేపట్టాలనే ఆలోచనతో పోతా ఉన్నాం. రెండు Elevated corridors, ఒకటి ఉత్తర తెలంగాణకి సంబంధించి North corridor కి సంబంధించి రాజీవ్ రహదారికి కలిపే ప్రయత్నంలో డిఫెన్స్‌కి సంబంధించిన ఒక సమస్య ఉంటే దానికి పరిష్కారం తీసుకురావడం జరిగింది.

10.00 రా. దాదాపు రూ. 5 వేల కోట్లతో ఆ కారిడార్‌ను కూడా అతి త్వరలో మేము మొదలు పెట్టడం జరుగుతుందని చెప్తున్నాము. మిస్సింగ్‌లింక్స్ రోడ్‌కి సంబంధించి వారు ప్రస్తావించారు. 39 మిస్సింగ్ లింక్స్ రోడ్డును దాదాపు రూ.5వేల కోట్లతో వీటిని కూడా చేయాలని....., అక్బరుద్దీన్ గారు ఇచ్చిన సజేషన్స్‌కు సంబంధించి తప్పకుండా వీలున్నంత వరకు పరిశీలన చేసి మా వరకు సానుకూలంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాము. డెడికేటేడ్ కమీషన్ ఎందుకని

వారు అడిగిన ప్రశ్నకు మేము స్పష్టంగా చెప్పదలుచుకున్నాము. ఈరోజు మా నాయకుడు రాహుల్ గాంధీగారు ఒకటే మాట చెప్పారు. ఎంత జనాభా ఉంటే, ఆ జనాభాకు తగినట్లుగా బడ్జెట్‌లో గానీ, ఇతర అంశాలకు సంబంధించి మన వనరులను మనం ఉపయోగించుకోవాలని చెప్పారు. మేము ఎన్నికల సమయంలో చేసిన ప్రామిస్‌ల గురించి సోదరులకు తెలుసు. కాదనడం లేదు. ఈరోజు బడుగు, బలహీన, మైనార్టీవర్గాలకు సంబంధించిన సంఖ్యను బేరీజు చేసుకొని మనకున్న వనరులను, మనకున్న బడ్జెట్‌ను కేటాయించాలనే అంశంతో, ఈరోజు జరుగుతున్న సర్వే కులగణన చేపట్టిన కార్యక్రమం మొట్టమొదటి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బలహీన వర్గాలకు సంబంధించిన వారందరికీ న్యాయం జరగాలనే ఉద్దేశంతో కొన్ని ఇబ్బందులు ఎదురైనా, డెడికేటెడ్ కమీషన్‌కు సంబంధించి ఎలక్షన్స్‌కు ఆలస్యం అయి ఉండవచ్చు. కానీ బలహీన వర్గాలకు న్యాయం జరగాలి. బడుగు వర్గాలకు న్యాయం జరగాలి. డెడికేటేడ్ కమీషన్ పరంగా ముందుకు తీసుకెళ్లే కార్యాచరణను తీసుకోవాలని, ఈరోజు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ఆధారంగా రేపు రాబోయే కాలంలో లిటిగేషన్స్‌కు సంబంధించి ఎక్కడా కూడా డెడికేటేడ్ కమీషన్ వెయ్యాలనుకునే వారు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశానుసారం దాని ప్రకారమే ముందుకెళ్లి, ఒక శాస్త్రీయబద్ధంగా రిజర్వేషన్ కల్పించడానికి ఒక ప్రయత్నం చేస్తున్నాము. రిజర్వేషన్లకు సంబంధించి రేపు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీకి సంబంధించిన పెద్దలందరూ కూడా రాజ్యాంగ సవరణ తీసుకువచ్చే అంశంలో మేము కూడా తప్పకుండా అక్కడున్న కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతాము. డెడికేషన్ కమీషన్ ఇచ్చిన రిపోర్టును కోర్టుకు ఇచ్చి, ఆ కోర్టు ఇచ్చే ఆదేశానుసారం రేపు మేము ఎలక్షన్ ప్రక్రియను కూడా చేపడతామని మనవి చేస్తున్నాను.

అదే విధంగా, ఆర్డినెన్స్ ఎప్పుడు ఇచ్చారు, ఏ తేదీన జరిగిందనే విషయాలను ప్రస్తావన చేశాము. మేము లిగాలిటీకి సంబంధించి అక్బరుద్దీన్‌గారు, డా. పాల్వాయి గారు మాట్లాడారు. You know, I would like to indicate to our Hon'ble Members that the Hon'ble High Court has already upheld the legality of the formation of this Institution through a Common Order on 12-11-2024. లిగాలిటీకి సంబంధించిన అంశం విషయంలో మాకు స్పష్టత ఉంది అధ్యక్షా. కొన్ని ప్రికాషన్స్ తీసుకొని చేయమని వారిని కోరడం జరిగింది. మేము ఇచ్చిన ఆర్డినెన్స్‌కు సంబంధించి చాలా మంది కోర్టుకు వెళుతూ ఉంటారు. దానిని ఎవ్వరూ ఆపలేరు. దానికి సంబంధించి కూడా ఒక స్పష్టత ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా, పతంగులకు సంబంధించిన మాంజా విషయానికి వస్తే, వారి ప్రభుత్వ హయాంలోనే China నుంచి దిగుమతి చేసుకుంటున్న మాంజాను నిషేధించడం జరిగింది. GHMC expansion up to ORR or three or four Corporations. I would like to tell the Hon'ble Member Sri Akbar Uddin Owaisi that any such move, if it is taken up, will be with consultation only. We will also take the House into confidence and then only we will move forward. This much we can give. మహేశ్వర రెడ్డిగారు మరలా అదే ప్రస్తావన చేశారు. మా సత్యనారాయణ గారు చెప్పారు. I am very clear on this. This Agency is a Government Agency. The Government with lots of commitment puts this before the House. We specify Agency about the Government Agency itself. Please, don't keep any doubts or any Officer who is a competent Officer. ఇది జీహెచ్‌ఎంసికి సంబంధించి ఐఏఎస్ అధికారులున్నారు. వారిని వేయకుండా వేరే వారిని వేసారని అడుగుతున్నారు. This is the competency and we see the availability of the IAS Officers. We need officers and we need the services in different capacities in different institutions. ఈరోజు విపత్తుల నిర్వహణ, ప్రజా ఆస్తుల పరిరక్షణ చాలా specialized focusedగా function.....

(Interruptions from the Opposition Members)

We are not here..... Nobody can judge. They can only be judged by their performance.

We are here not to judge and you may be having some sort of opinion. We respect your opinion. But, there is no measurement, who is the competent and who is not the competent? Who can be competent? You can make an observation through their functioning. We have a perception. We believe in Officers. We will work with them and everybody who worked with the Government knows how to take the confidence of the Officers and make them work. So, this is how our perception Sir.

నేను ఈరోజు చెబుతున్నాను. Akbar Uddin Owaisi Saheb, you can talk after my completion. I will sit here even up to 11-00 P.M. Sir. ఈ రోజు విపత్తుల నిర్వహణ, ప్రజా ఆస్తుల పరిరక్షణకు సంబంధించి గౌరవ మహేశ్వర్ రెడ్డిగారికి తెలియజేస్తున్నాను. విపత్తుల నిర్వహణ, ప్రజా ఆస్తుల పరిరక్షణ గానీ it is a very specialized and very focused functions Sir. Here, we are not taking away the function of the GHMC. We are also giving the powers to this Institution. ఈ ఇనిస్ట్యూషన్స్‌కి పవర్ ఇవ్వడం వల్ల We are not taking the powers of the existing Officers. We are giving them the double strength to work. వారు confuse కావొద్దనే నేను అంటున్నాను. వారు మంచి ప్రశ్న వేశారు కాదనడం లేదు. కాని, పవర్ అంతా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు, ఇనిస్టిట్యూషన్‌ను వీక్ చేస్తున్నారనే confuseలో ఉన్నారు. అలా కావద్దని చెబుతున్నాను. ఇనిస్టిట్యూషన్‌కు సంబంధించిన పవర్స్ ఆ విధంగానే ఉంటాయి. దానికి సంబంధించి ఇంకా పవర్‌ఫుల్‌గా మెకానిజం నడవాలంటే వారికి కూడా ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము తప్ప we will double the force Sir. ఈరోజు ప్రత్యేక విపత్తుల నిర్వహణ సంస్థలున్నాయి. కలెక్టర్లు, జీహెచ్ఎంసి కమీషనర్ ఆఫ్ పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సిబ్బందితో వారిని కలుపుకొని పని చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ మహేశ్వర రెడ్డిగారు చాలా విషయాలు తెలియజేశారు. మీకు తెలుసు I don't want to mention about our big Leader. When it has been found, అక్కడ వాళ్ల ఆస్తులకు సంబంధించి, ఆ ఇనిస్టిట్యూషన్‌కు సంబంధించిన అధికారి ప్రభుత్వ పరంగా ఉన్న మ్యాప్స్‌ను తీసుకొని వెళ్లినప్పుడు మా సీనియర్ నాయకుడు అయిన ఒకరి ఆస్తికి కూడా నష్టం జరిగింది. We don't have any vindictive attitude. We are not targeting anybody. We don't want to target anybody. నోటీసులు ఇచ్చి దాని పరంగా తీసుకునే కార్యక్రమం జరిగింది. We are so clear and specific. We are broad enough. We are not going to spare anybody who goes against the Law. I am here on my legs on this Floor of this House and to say that ఇప్పుడు అక్బరుద్దీన్ ఓవైసీ సొసైటీలు, ఇనిస్టిట్యూషన్స్ రన్ చేసే అంశానికి సంబంధించి హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పుడు we have to go by the Hon'ble High Court Order and when it is not against the బఫర్‌జోన్, రివర్‌బెడ్ జోన్ చేయాలంటే ఎట్లా అధ్యక్షా?

10.10 రా. హైకోర్టు నిర్ణయం తీసుకున్న తరువాత ఏమి మాట్లాడలేము. బీజేపీకి సంబంధించిన మరో శాసన సభ్యులు పాల్వాయి హరీష్‌గారు కూడా మాట్లాడారు. వారికి అనేక సందర్భాల్లో చెప్పాను. ఇప్పుడు మరొక్కసారి కూడా చెప్తాను. It is only to safeguard the public assets and it is for the Disaster Management. As a Progressive and young Legislator. I thought you would be the first Legislator who would be coming forward saying that keeping aside the political ideologies, young and educated, a Doctor by profession, who knows the problems of the citizens of this City, would come forward and tell that this is a beautiful Legislation which is coming up. But I am so sad that he is also being driven by the Press and he is also driven by the Media, but hopefully after hearing all these, he would come and welcome to move this Bill. దీనికి సంబంధించి అనేక విషయాలు కూడా వారికి చెప్పడం జరిగింది. హైకోర్టుకు సంబంధించి..,

శ్రీ గంగుల కమలాకర్:- (మైక్ లేకుండా) కరీంనగర్ గురించి చెప్పలేదు.

శ్రీ డి.శ్రీధర్ బాబు:- దాని తరువాత చెప్పండి నేను ఉంటాను. మీరు మళ్ళీ చెప్పండి. we will give you an opportunity. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ప్రభుత్వం గౌరవిస్తుందని మరొక్కసారి హరీష్‌గారికి చెబుతున్నాను. మన రాష్ట్రానికి ఆర్థిక రాజధాని. దీని ప్రాముఖ్యతను కాపాడే బాధ్యత మా ఒక్కరిదే కాకుండా మనందరిది, రాష్ట్ర ప్రజలందరిదని తెలుపుతున్నాను. ఈ అంశం విషయంలో ఇవన్నీ కూడా మన ప్రత్యేక దృక్పథంతో ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం చేయాలని మా సోదరులను కోరుతున్నాను.

పర్మిషన్ ఎవరిచ్చారు అధికారులపై చర్యలు తీసుకోవాలని పెద్దలు సాంబశివ రావు గారు మాట్లాడారు. over a period of 30 to 40 years, జరిగిన ఉదంతాలు. జరిగింది రాబోయే కాలంలో జరగకూడదు. ప్రికాషన్స్ తీసుకోవాలి. ఎవరైనా కావాలని చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. ఉదాహరణ చెబుతున్నాను. Not to offend any party. 50 మీటర్లు బఫర్ జోన్ అని మీరు జీఓ ఇచ్చారు. అయినా వారు తెలియకుండానే క్రింద స్థాయిలో ఒకరిద్దరు అధికారులు ఆ బఫర్ జోన్‌కు సంబంధించి 50 మీటర్లలో కూడా అనేక పర్మిషన్లు వచ్చాయి. అకౌంటబులిటీ క్రింద now we are here, to answer the Officers misdeeds. కానీ ఈ సందర్భంలో, we don't want to victimize, నిజంగానే చేశారు. ఏ విధంగా చేశారు. రాబోయే కాలంలో చేస్తే, ప్రభుత్వం గాని, ప్రజలు గాని, కటింగ్ ఎక్రాస్ పార్టీలైన్స్.. లెజిస్లేటర్స్ ఎవరు కూడా ఊరుకోరని ఒక మేసెజ్ ఇచ్చే ప్రయత్నం అధ్యక్షా.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- (మైక్ లేకుండా) సఫర్ అయిన వాళ్ళకి..

శ్రీ డి.శ్రీధర్ బాబు:- నిజంగా అన్యాయానికి గురైన వాళ్ళకి ఏం చేయాలనే ప్రయత్నం చేస్తాను. మొన్న ముఖ్యమంత్రి గారికి కూడా చెప్పడం జరిగింది. మీరు పవన్ రాజుకు సంబంధించి చెప్పారు. బెనిఫిట్ ఆఫ్ డౌట్ అక్కడున్న వారికి ఇవ్వాలని మీరు చెప్పారు. Definitely Sir, it is a reasonable thought by the Learned Legislator. బెనిఫిట్ ఆఫ్ డౌట్ వారికి ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ఏ విధంగా ఫ్రేమ్‌వర్క్‌లో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాము. Sir, a young Legislator who is also a Technocrat and who is also a big businessman here, Mr.Anirudh Reddy. I thank Mr. Anirudh Reddy for welcoming this move because he has seen from his childhood and he has grown up in this area. He knows what is Musi and how Musi has been dissipated. నేను గౌరవ ఎమ్మెల్యే గారు యాక్షన్ తీసుకోవాలని కోరారు. Definitely madam, we are here. 'ఎక్కడైనా ఏదైనా తప్పు జరిగితే, ఉపేక్షించేది లేదు. మా వరకు న్యాయపరంగా, లీగల్‌గా ఏ విధంగా యాక్షన్ తీసుకోవాలో ఆ విధంగా తీసుకుంటామని ప్రజలకు తెలియజేస్తున్నాము. ఈ రోజు కవ్వంపల్లి సత్యనారాయణ గారు మాట్లాడారు.

శ్రీ గంగుల కమలాకర్:- (మైక్ లేకుండా) నేను మాట్లాడిన దానిపై చెప్పాలి కదా సార్. గవర్నమెంట్ స్టేట్‌మెంట్ ఇచ్చింది. కొత్తపల్లిని కరీంనగర్ కార్పోరేష్‌లో కలిపారా లేదా?

శ్రీ డి.శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కమలాకర్ గారు అడిగిన అంశం గురించి చెప్పడం జరిగింది. ఆ ప్రాంతంలో పూర్తి స్థాయిలో అర్బనైజేషన్ జరిగిందని కలెక్టర్ గారు నివేదిక ఇచ్చారు.

శ్రీ గంగుల కమలాకర్:- (మైక్ లేకుండా) మునిసిపాలిటీ అర్బనే కాదు సార్.

శ్రీ డి.శ్రీధర్ బాబు:- అధ్యక్షా, కార్పోరేషన్‌కు సంబంధించి దగ్గర్లో ఉంది. Administrative convenience గురించి దగ్గరలో ఉంది. ప్రత్యేకంగా కొత్తపల్లి మునిసిపాలిటీ plus five G.Ps. this is Collector's..., proposals received from the District Collector, దీనిలో బాగంగానే Administrative convenience ఉంటుందని అభిప్రాయపడి..,

శ్రీ గంగుల కమలాకర్:- (మైక్ లేకుండా) కరీంనగర్‌కు వస్తే ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం సార్.

శ్రీ డి.శ్రీధర్ బాబు:- సరే మీ అభిప్రాయాన్ని కూడా దృష్టిలో పెట్టుకుంటాము. కార్పోరేషన్ చేస్తే దాని బెనిఫిట్స్ దానికి

ఉంటాయి. వారికి కూడా తెలుసు, because he has functioned as a Hon'ble Minister, కాదని అనడం లేదు. అక్కడికి సంబంధించి ఏ విధంగా దానికి ఉపయోగకరమైన కార్పోరేషన్‌కు సంబంధించిన అంశం ఉంటుందో తీసుకెళ్ళడం జరుగుతుంది. I am telling you, we will try to examine his request. My point here is that when proposals have already come, when Ordinance has come, how to deal it. ఇప్పుడు మా మంథని మునిసిపాలిటీ ఉంది. చేసేశాము. దానిని డీమర్జ్ చేయాలనుకుంటే, we have that process. ఆ ప్రాసెస్‌కు సంబంధించి ఏ విధంగా ఉంటుందో పరిశీలన చేద్దాము. దానికి సంబంధించి నేను కోరుతున్నాను.

కృవ్వంపల్లి సత్యనారాయణ గారు అనేక విషయాలు చెప్పారు. ఈ రోజు తీసుకురావల్సిందే ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆస్తులు కాపాడాలి. విపత్తులకు సంబంధించిన ప్రత్యేకమైన అంశంతో మంచి సూచనలు కూడా ఇచ్చారు. డా.రాంచందర్ నాయక్ గారైతే వారి విషయంలో చెప్పడం జరిగింది. రామ్మోహన్‌రెడ్డిగారు పరిగి మున్సిపాలిటీకి సంబంధించి merger of few...., వారు కూడా సంతోషం వ్యక్తం చేసినందుకు. అనేక విషయాలున్నాయి. జడ్జిమెంట్‌కు సంబంధించిన అంశంలో జస్టిస్ సి.వి. భాస్కర్ రెడ్డి గారు ఆనాడు ఇరిగేషన్ యాక్ట్‌కు సంబంధించి నిజాం ఎరా యాక్ట్‌కు సంబంధించి ఈ రోజు PIL ద్వారా గాని, individual ద్వారా గాని, లిగాలిటీకి సంబంధించిన అంశం విషయంలో అనేక లిటిగేషన్స్ వచ్చిన సందర్భంలో this legitimacy of our ordinance has been upheld and when they questioned the legal authority of this Institution, an Hon'ble Judge noted that the Hydra's function aligns with the State obligations to manage and protect the community resources for public benefit. So, this is the Hon'ble High Court's statement and observation. I think I have almost answered all the questions.

ఇంకో రెండు, మూడు అంశాలున్నాయి. వారు ఇంకేమైనా సమాధానం కోరితే, we will give them reply. ఈ రోజు తము ద్వారా గౌరవసభ్యులందరికీ తెలియజేస్తున్నాను. ఎవరో చెప్తే వెనకకు పోయారు, ముందుకు పోయారని కాదు. సమాజంలో ఉంటున్న సమస్యలను తెలుసుకునే ప్రయత్నంలో ప్రజలు ఏ విధంగా అభిప్రాయపడుతున్నారు. ప్రజల అభిప్రాయం మేరకు ప్రజలు కోరితే, మేము ఒక స్టెప్పు క్రిందికి దిగి వారి శ్రేయస్సు గురించి మా పాలసీ నిర్ణయాలు తీసుకుంటాము. ఎక్కడా కూడా భేషజాలు లేవు. ఈ రోజు మరొక్కసారి మనవి చేస్తున్నాను. ఆందోళన వద్దు, భయాందోళనలు వద్దు, దయచేసి ప్రత్యేకించి టీఆర్ఎస్ మిత్రులను, బీజేపీ సోదరులను కోరుతున్నాను. ఈ రోజు భయాందోళనలను క్రియేట్ చేయకండి. మీరు సహకరించండి. ఈరోజు నేను కోరేదే ఒక్కటే ఒక సంఘటన ఎక్కడైనా జరిగితే, ఆ సంఘటనను నివారించడానికి ఏ విధమైన ప్రయత్నం చేయాలో చెప్పండి. సార్, సిస్టమ్‌లో ఎక్కడైనా ల్యాప్‌సెస్, సిస్టమ్‌లో ఎక్కడైనా ఫెయిల్యూర్స్ ఉంటే, you can't generalise it. I am making an appeal. People want clean water.

(ఈ సందర్భంలో శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి గారు మాట్లాడడానికి ప్రయత్నించగా.. మంత్రి గారు మాట్లాడుతున్నప్పుడు మీరు మధ్యలో ఎందుకు లేస్తున్నారని గౌరవ సభాపతి అన్నారు.)

పరిశుభ్రమైన నీరు త్రాగాలని, పరిశుభ్రమైన గాలిని పిలవాలని ప్రజలు కోరుతున్నారు. వారి పక్షానా మేము మీ అందరినీ కోరుతున్నాను. Please co-operate with us. నేను ఈ రోజు కూడా కోరుతున్నాను అధ్యక్షా. ఈ రోజు రెండు ప్రధానమైన రిజర్వాయర్స్ ద్వారా మీరు ఒకసారి చూడండి అధ్యక్షా. వారికి కూడా తెలుసు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- (మైక్ లేకుండా) మా పార్టీపై అలగేషన్ చేశారు సార్. మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ డి.శ్రీధర్ బాబు:- రెండు ప్రధానమైన రిజర్వాయర్స్‌లో ఈ రోజు అక్కడపైన ఉన్న కొంతమంది ఇళ్ళకు సంబంధించిన సీవరేజ్ సిస్టమ్ డ్రైనేజ్ సిస్టమ్ ఫ్లో అవుతుంటే, ఉస్మాన్ సాగర్‌కు సంబంధించింది గాని, అక్కడున్న నిజాం

సాగర్‌కు సంబంధించి గాని, వీటి నుండి మంచినీరు త్రాగే అనేక వేలాది, లక్షలాది ప్రజానీకానికి జవాబుదారిగా వెళ్ళాల్సిన బాధ్యత మనపైన ఉంది. అది విస్మరించకుండా I didn't level any allegations. మీరు కోఆపరేట్ చేయాలని కోరుతున్నాను. నేను ఏమీ అలిగేషన్ చేయలేదు.

10.20 రా. అధ్యక్షా, బీభత్సం క్రియేట్ చేశారంటే భయం క్రియేట్ చేసినట్టే కదా సార్? ఎందుకు భయం క్రియేట్ చేస్తున్నారు? I am appealing అధ్యక్షా, మనందరం కలిసి ప్రజలకు పరిశుభ్రమైన నీరు తాగడానికి, పరిశుభ్రమైన గాలిని పీల్చడానికి వాతావరణాన్ని కల్పించాలి అని అనుకునే వారు అందరూ సహకరించాలని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, నేను మీ ద్వారా ఈ బిల్లులకు సంబంధించి వారందరూ సహకరించి దీనిని ఆమోదింప చేయాలని కోరుతున్నాను .

శ్రీ కె.పి. వివేకానంద్:- అధ్యక్షా, ఒక రెండు, మూడు పాయింట్ల మీద క్లారిఫికేషన్ కావాలి. హైడ్రా పేరు మీద, పేదల ఇళ్ళు కూల్చడానికే బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకం. హైడ్రా పేరు మీద ప్రజా ఆస్తుల పరిరక్షణ చేస్తానంటే 100 శాతం అందరం స్వాగతిస్తాం, అందరం కూడా చేయాల్సిందే. అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పది సంవత్సరాలే బిఆర్ఎస్ పాలన ఉంది. హైదరబాద్ నగరం మీకు తెలుసు అధ్యక్షా.

(అంతరాయం)

పూర్వం పెద్దలు ..., ఇది సీరియస్ ఇష్యూ బ్రదర్. ఓపిక ఉండాలి మరి. ప్రజల గురించి మనం ఉన్నాం కదా. మంత్రి గారూ..., అంటే ఒక బుచ్చమ్మ లాంటి వ్యక్తి లెటర్ రాసి ఆత్మహత్య చేసుకుంది. అది మా బాధ. మేము బస్తీలో ఉంటాం కాబట్టి, వాళ్ళ బాధ మాకు తెలుస్తుంది కాబట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్నాం. వారు సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. Please co-operate చేయండి. హైదరాబాద్ నగరంలో పూర్వం అందరూ కూడా పొట్ట చేతిలో పెట్టుకొని దేశం నలుమూలల నుంచి వచ్చి ఇక్కడ గుడిసెలు వేసుకున్నారు. ఈ రాష్ట్రాన్ని, హైదరాబాద్ నగరాన్ని కాంగ్రెస్ పార్టీనే అత్యంత ఎక్కువ సంవత్సరాలు పాలించింది. కాంగ్రెస్ ముఖ్యమంత్రులున్నప్పుడే, కాంగ్రెస్ నాయకులున్నప్పుడే, కాంగ్రెస్ నాయకుల పేరు మీదనే ఈ చెరువుల్లో, కుంటల్లో బస్తీలు ఏర్పాడ్డాయి. ఈ రోజు అందరి పేరు మీద రాజీవ్ గాంధీ నగర్, ఇందిరా గాంధీ నగర్, పిజేఆర్ నగర్, వెంకటస్వామి నగర్, టి.అంజయ్య నగర్..., వారందరూ మహానాయకులు. నేను కాదనడం లేదు. ఆ రోజు పరిస్థితి అది అధ్యక్షా. కాబట్టి అలాంటి వారికి భయాందోళనలు కలిగించవద్దని నేను మంత్రి గారిని కోరుతున్నాను. హైడ్రా పేరు మీద పేదల ఇళ్ళు కూల్చవద్దు. నిజంగా రివర్ బెడ్‌లో ఉంటే compensation ఇచ్చి చేయండి. కానీ వాస్తవంగా నేను మంత్రి గారికి కూడా తెలియాలని చెబుతున్నాను. నిజంగా చాలా మంది భయపడ్డారు, వేల మంది పడుకోలేదు. దీన్ని మేము క్రియేట్ చేయలేదు. అధికారి ఎప్పుడు వస్తారో, ఎప్పుడు పోతారో తెలియదు. స్థానికంగా ఉన్న జిహెచ్ఎంసి మరియు రెవెన్యూ అధికారులకు ఏమి తెలియదు. ఎక్కడనో హైడ్రాకి సపరేట్ పవర్స్ ఇచ్చి హైదరాబాద్‌లో కూర్చోంటే పోలీసు వాళ్ళను తీసుకువచ్చి పెద్దపెద్ద జెసిబిలను తెచ్చి ఇళ్ళు కూల్చారు. అధికార పార్టీ నుంచి ఒక ఎమ్మెల్యే పోతే ఆయన పేరు మీద కేసు బుక్ చేశారు అధ్యక్షా. అంతకంటే బాధాకరమైనది విషయం ఏముంటుంది? శాసనసభ్యుడు అందరి తరుపున శాసనసభ్యుడే కదా. కాబట్టి దాని పైన క్లారిఫికేషన్ ఇవ్వాలి.

అధ్యక్షా, మా మల్లారెడ్డిగారు, సబితక్క అడిగినట్లుగా శివారు ప్రాంతంలో రింగ్‌రోడ్డు పైన ఉన్న మున్సిపాలిటీలను, కార్పోరేషన్లని జిహెచ్ఎంసీలో కలపము, ఆ ఆలోచన లేదని మంత్రిగారన్నారు. ఈ మెమో మీద క్లారిఫికేషన్ ఇవ్వమని నేను నా స్పీచ్‌లో అడిగాను అధ్యక్షా. Memo No.5924 M.A./2024, dated 26th July 2024, MA&UD Dept., ORR Governance plan, creation of a unified single urban local body by extending the jurisdiction of GHMC upto ORR. The attention of the Director of Municipal Administration is invited to subject cited. He is informed that the Government has taken a decision, to extend the jurisdiction of the GHMC upto ORR Limits. The region comprises several Municipalities, Municipal Corporations

and Gram Panchayats apart from GHMC. దీని పైన క్లారిఫికేషన్ ఇవ్వాలి అధ్యక్షా. నిజంగా 20 మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు కలపకుండా చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా మంత్రిగారు రెండుమూడు విషయాలు చెప్పారు. ఎలివేటెడ్ కారిడార్ గురించి చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చి ప్యాట్నీ నుండి రాజీవ్ రహదారి వరకు, సికింద్రాబాద్ పార్యడైజ్ నుంచి మా బోయిన్‌పల్లి చెక్‌పోస్ట్ వరకు ఫౌండేషన్ వేసి తొమ్మిది నెలలు అయ్యింది. ఇప్పటి వరకు వారు చెప్పిన అన్ని క్లియరెన్స్ వచ్చింది. తొమ్మిది నెలలు అయ్యింది, ఏమి పని కాలేదు. రెండవది, వారు మెట్రో గురించి కూడా చెప్పారు. గతంలో నార్త్ సిటి చాలా వేగంగా అభివృద్ధి చెందింది. ఉత్తర తెలంగాణ జిల్లాలన్నింటికి కనెక్టింగ్ ఉన్నటువంటి మన బోయిన్‌పిల్లి నుంచి, సుచిత్ర మీద నుంచి కొంపల్లి వరకు మెట్రో ఉంటే..., అధ్యక్షా, గతంలో ఆ ప్రపోజల్‌కి ప్రభుత్వం అన్ని consultantsను పాయింట్ చేసి అన్ని అయిన తరువాత దాన్ని క్యాన్సిల్ చేశారు. మీరు ఎక్కడైనా పెట్టుకోండి, కానీ దీన్ని కాన్సిల్ చేయకుండా తిరిగి ప్రారంభించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, చివరిది మరియు ముఖ్యమైనది, స్థానిక సంస్థల్లో వచ్చే ఆరు నెలల్లోనే 42 శాతం బీసీలకి ఖచ్చితంగా రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి వారు మ్యానిఫెస్టోలో పెట్టింది వారు ఒప్పుకున్నారు. దానికి సంతోషం. నవంబర్ చివరకల్లా కులగణన అయిపోవాలని వారు చెప్పారు. ఇంకా కాలేదు. కానీ, డెడికేటెడ్ కమిషన్ రిపోర్టు తరువాత వస్తుందని చెప్పారు. After submission of Dedicated Commission Report that 42% reservations will be included to the BCs, అని చెప్పిన తరువాతనే ఈ బిల్లును తీసుకురావాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున మేము కోరుతున్నాము. ఖచ్చితంగా అలా అయితేనే we support this Bill. బిల్లుకు 42 శాతం రిజర్వేషన్ అమలు లేకపోతే మేము ఈ బిల్లుకు సపోర్టు చేయము. దయచేసి ఈ బిల్లును ఆపండి. ఈ Dedicated Commission Report ప్రకారం 42 శాతం అయిన తరువాతనే జరుగుతుంది కాబట్టి ఆ దిశగా లేరు కాబట్టి, ఆ దిశగా చేయడం లేదు కాబట్టి మీరిచ్చిన మాట ప్రకారం 42 శాతం మీరు నిలబెట్టుకోలేదు కాబట్టి బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రొటెస్ట్ చేసుకుంటూ వాకౌట్ చేస్తున్నాము అధ్యక్షా.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు చాలా చక్కగా ప్రజెంటేషన్ ఇస్తూ, నేనడిగిన ఏ ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయారు. ఈ రోజు చాణక్య నీతి గురించి వారు బ్రహ్మాండంగా ప్రజెంటేషన్ ఇచ్చినందుకు వారిని నేను అప్రిషియేట్ చేస్తున్నాను గానీ, నేను అడిగిన ప్రశ్నలకు మాత్రం సమాధానం చెప్పలేదు సార్. నేను రెండె రెండు ఇష్యూలు వారిని అడుగుతున్నాను. అప్పుడు అనుమతులిచ్చిన అధికారుల మీద ఏలాంటి చర్యలు తీసుకుంటారో చెప్పలేదు. అప్పుడు అనుమతులిచ్చిన వాటిని ఎందుకు కూల్చారో చెప్పలేదు. కూల్చిన వాటికి కంపెన్సేషన్ ఇస్తారో లేదో చెప్పలేదు. పోనీ మీరు కలుపుతున్న గ్రామాల్లో నష్టపోతున్న ఉపాధి హామి కూలీలకు మీరు ఏ రకమైన కంపెన్సేషన్ ఇచ్చి మీరు ఏ రకమైన ఉపాధి కల్పిస్తారో చెప్పలేదు.

అదే మాదిరిగా ఇతరులు అక్రమ మార్గంలో చేజిక్కించుకున్న చెరువులను కాపాడటానికి మీరు ఏమి చర్యలు తీసుకున్నారు? ఆల్‌రెడీ తీసుకున్న వాటిని మీరు ఎట్లా రికవరీ చేస్తారు అనే అంశం మీద మీరు చెప్పలేదు. మరి ఈ రకంగా హైడ్రాకి ఇన్ని రకాల అధికారాలిచ్చేసి ఐఎఎస్ ఆఫీసర్ల నుంచి మీరు సీజ్ చేసిన అధికారాలు ఏ విధంగా రిస్టోరేషన్ చేస్తారో, ఈ రకంగా హైడ్రాకి సూపర్ పవర్ క్రియేట్ చేసి అధికారాన్ని తగ్గించడం వలన మీరు మరి వారి పవర్స్‌కు ఏ రకంగా న్యాయం చేస్తారనే అంశాల మీద మీరు మాట్లాడలేదు.

అన్నింటికన్న ముందు భయాందోళనలకు గురి చేస్తున్నామని చెప్పి ఒక కామెంట్ చేశారు అధ్యక్షా. మీ బుల్‌డోజర్ ద్వారా, హైడ్రా ద్వారా భయాందోళనలు చేపడుతున్నారు తప్ప, మేము వారికి న్యాయం చేయమని అడుగుతుంటే భయాందోళనలకు గురి చేయవద్దని ఒక కాన్‌స్టిట్యూషనల్ పొజిషన్‌లో ఉండి మంత్రిగారు ఈ రకంగా

మాట్లాడడం చాలా బాధాకరంగా ఉంది. దయచేసి వారు విత్‌డ్రా చేసుకోవాలి. మీరు వీటికి ప్రాపర్‌గా ఆన్సర్ చేయకపోవడం, సమాధానం చెప్పకపోవడంతో మేము కూడా ప్రొటెస్ట్ చేస్తూ, వాకౌట్ చేస్తున్నాము సార్.

(భారతీయ జనతా పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

10.30 రా. **శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి**:- భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్న మాటకి అర్థం చెబుతున్నాను. వరంగల్ జిల్లాలో గతంలో కూడా దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది, నడి పట్టణంలో ఎకరం, ఎకరమున్నర కబ్జా పెట్టుకొని పార్టీ ఆఫీసు కట్టుకున్నారు దాన్ని కూలగొడుతరా, హ్యాండోవర్ చేసుకుంటరా అని గతంలో అడగడం జరిగింది. మరి ఇట్లాంటి వాటిని అడ్డం పెట్టుకొని వారి పబ్బం గడుపుకోవాలనే ఆలోచన తప్ప మరి ఎకరంన్నరకు ఇంటి అడ్రస్ లేదు, కరెంటుకు ఇది లేదు ఎనిమిదేండ్ల నుండి హౌస్ టాక్స్ రూపాయి కట్టట్లేదు. నగరం నడిబొడ్డున, పట్టణ సెంటర్‌లో అక్కడ రెండులక్షల రూపాయలకు గజం ఉంటుంది. దాన్ని అడిగిన వారు లేరు, చేసిన వాళ్లు లేరు. మరి హైడ్రా తీసుకువస్తే ఇట్లాంటివన్నీ పోతవి. వీటిని కాపాడుకోవడానికి పేదల బతుకులు అడ్డం పెట్టుకొని బతుకుతున్నరు ఇంకా పేదల బతుకులు అడ్డం పెట్టుకొని బతకడానికేనా ఏమైనా అంటే వాకౌట్ , జైల్లో పెట్టండి మరి ఈవిధంగా చేస్తే జైల్లో పెట్టకుంటే తీసుకొచ్చి ఇంట్లో పెట్టుకుంటారా? అధ్యక్షా మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను వరంగల్ జిల్లా పార్టీ ఆఫీసు తీసుకొని దాని పక్కకే క్యాంపు ఆఫీసు గోడకు ఆనుకొని కట్టారు. నేను క్యాంపు ఆఫీసులో ఉన్నప్పుడు వాళ్లు రోజు తిడుతుంటే నేను వింటున్నాను, వాళ్లు మీటింగ్ అందులో పెట్టుకొని రోజు తిట్టడం వింటున్నాను కాబట్టి దాని మీద శ్రద్ధ తీసుకుంటే ప్రజలకు తెలుస్తుంది.

శ్రీ జి. మధుసూదన్ రెడ్డి:- అధ్యక్షా, ఈరోజు ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గాన్ని మునిసిపాలిటీగా ప్రకటించినందుకు దేవరకద్ర పట్టణ ప్రజల తరుపున, దేవరకద్ర పట్టణం తరుపున ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే దేవరకద్ర నియోజకవర్గం హెడ్‌క్వార్టర్, దేవరకద్రతోబాటు ఒక నాలుగు గ్రామాలను కలుపుతూ మినుగొనుపల్లి, బలుసుపల్లి, చౌదర్‌పల్లి, పెద్దగోపలాపూర్ ఈ నాలుగు గ్రామాలను కలుపుతూ మునిసిపాలిటీ చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా గౌరవ ఐటి మినిస్టర్ గారు చాలా చక్కగా హైడ్రా గురించి క్లియర్‌గా, కోర్టు ఆర్డర్ విషయంలో కూడా చాలా స్పష్టంగా చెప్పినందుకు గౌరవ మంత్రిగారిని అభినందిస్తూ హైడ్రాను కూడా స్వాగతిస్తున్నాము.

శ్రీ జారె ఆదినారాయణ:- ధన్యవాదాలు అధ్యక్షా, నాది అశ్వారావుపేట నియోజకవర్గం. అశ్వారావుపేట మండలం, అదే విధంగా అశ్వారావుపేట, గుర్రాలచెరువు, పేరాయిగూడెం.. ఈ మూడు మండలాలను మునిసిపాలిటీగా చేయాలని స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు నేను ప్రభుత్వానికి సిఫారసు చేసిన యెడల ప్రభుత్వం ఈ రోజు మునిసిపాలిటీగా ప్రకటించినందుకు ఆ మూడు గ్రామ ప్రజల తరపున మీకు మరియు మీద్వారా ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ భూక్యా మురళీ నాయక్:- ధన్యవాదాలు అధ్యక్షా, ముఖ్యంగా మా మహబూబాబాద్ నియోజకవర్గంలో కేసముద్రం మండలం హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న కేసముద్రాన్ని మునిసిపాలిటీగా ప్రకటించినందుకు మా కేసముద్రం ప్రజల తరపున మీకు మీ ద్వారా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మా మహబూబాబాద్ మునిసిపాలిటీ కేటగిరి-IIలో ఉంటుంది. ఇప్పుడు దగ్గర దగ్గర 36 వార్డులున్నాయి. మొత్తం 80వేల ఓటర్లుండి లక్షా ముప్పై అయిదు వేల జనాభా ఉన్న మహబూబాబాద్ మునిసిపాలిటీ ఇది మా నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌తోబాటు, జిల్లా హెడ్‌క్వార్టర్స్, పార్లమెంట్ హెడ్‌క్వార్టర్ కూడా మొత్తం ఇరుకు రహదారులు, అదే విధంగా పాతపట్టణం. గతంలో మన దాశరథిగారు కూడా మహబూబాబాద్ పట్టణాన్ని చూసి మానుకోట అంటే దిట్టమైన చెట్లతో అల్లుకున్న కోటలాగా ఉందని మానుకోట అని గతంలో వారు చెప్పిన మానుకోట ఇప్పుడు

మునిసిపాలిటీగా ఆవిర్భవించింది. అందుకే అక్కడ ఔటర్ రింగ్‌రోడ్ నిర్మిస్తే బాగుంటుంది. ఎందుకంటే నేషనల్ హైవే 930-పి ఏదైతే వస్తుందో అది మహబూబాబాద్ మీదుగా వస్తుంది. అదే విధంగా మహబూబాబాద్ మునిసిపాలిటీకి ఒక ఔటర్ రింగ్‌రోడ్ తీసుకొస్తే బాగుంటుంది. ఎందుకంటే నేషనల్ హైవే 930-పి సగం ఔటర్‌రింగ్ రోడ్‌ను కవర్ చేస్తుంది. శనగపురం, మల్లాల, రజల్‌పేట, ఇల్లందు, బైపాస్ రోడ్డును కవర్ చేస్తుంది. మిగతా యాభై శాతం ఏదైతే ఉందో అది మొత్తం ప్రభుత్వ భూమి, 287 సర్వే నంబరులో ఉంది. అందుకే కేవలం 125కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్‌రోడ్ పూర్తయ్యే ప్రక్రియ ఉన్నందున మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డి గారికి, మరియు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి తెలియజేయునది ఏమనగా మా మహబూబాబాద్ మునిసిపాలిటీకి ఔటర్ రింగ్‌రోడ్ తు.చ తప్పకుండా శాంక్షన్ చేయాల్సిందిగా కోరుకుంటూ, మా మహబూబాబాద్ మునిసిపాలిటిలో 29 చెరువులు, కుంటలున్నాయి, అందుకే హైదరాబాద్‌లో హైడ్రా మాదిరిగా మహబూబాబాద్‌లో మాడ్రా కూడా ప్రకటించాలని కోరుతూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా. కవ్వంపల్లి సత్యనారాయణ:- ఒక్కటే నిమిషం తీసుకుంటాను, సార్ మీరు చెప్పినట్లు నా నియోజకవర్గంలో ఉన్నటువంటి సదాశివపల్లి కరీంనగర్‌కు చాలా దూరం ఉంటుంది. ఇర్రేషనల్‌గా ఆరోజు కలిపారు. అల్గునూరు కూడా చాలా దూరంలో ఉంటుంది, దీని గురించి హైకోర్టులో వేశాము. చాలా మంది ల్యాండ్‌గ్రాబర్స్.... శ్రీధర్‌బాబు గారూ మీరు తప్పకుండా వినాలి. పది మంది ల్యాండ్‌గ్రాబర్స్‌ని కమిషనర్ గారు జైల్లో పెట్టారు, వీరందరిని ప్రొటెక్ట్‌చేయడానికి కొత్తపల్లి అనే మునిసిపాలిటీని అడ్డుకుంటున్నారు. మీరు కొంచెం పరిగణలోకి తీసుకొని ఒక సిట్ వేసి ఈ యొక్క ల్యాండ్‌గ్రాబర్స్ అందరిని కూడా జైలుకు పంపించే ప్రయత్నం చేసి కొత్తపల్లిని తప్పకుండా కలపాలని కోరుతున్నాను.

శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, మహబూబ్‌నగర్ మునిసిపాలిటీని కార్పోరేషన్‌గా మార్చడానికి ఈ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపాలిటీ అమెండ్‌మెంట్ బిల్లులో చేర్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ, మా కలెక్టరు గారు, మిగతా అధికారులు, సైంటిఫిక్ ఎనాలసిస్ చేసి కొన్ని గ్రామాల విలీనానికి కూడా ప్రతిపాదనలు పంపారు. అధికారులు చేసే కార్యక్రమంలో మా రాజకీయ జోక్యం ఉండకుండా భవిష్యత్తులో మా మహబూబ్‌నగర్ మునిసిపల్ కార్పోరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చెందాలని కోరుకుంటూ మాకు కార్పోరేషన్ ఇస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా హైడ్రాలాంటి ప్రకృతిని కాపాడుకునే ఒక మంచి బిల్లును, ఒక విప్లవాత్మకమైన గేమ్ ఛేంజర్‌లా ఉండే ఒక బిల్లును ప్రవేశపెడుతున్నందుకు రాష్ట్రమంతటా దీన్ని గట్టిగా ఇంప్లిమెంట్ చేయాలని కోరుకుంటూ మహబూబాబాద్ హైడ్రా అంటున్నరు, మహబూబ్‌నగర్‌లో కూడా హైడ్రా అయితది. ఈ విధంగా కార్పోరేషన్, మునిసిపాలిటీలలో కూడా ఈ హైడ్రా అధికారులను నియమించి చెరువులను కబ్జా చేసిన వాటికి సంబంధించి ప్రతి ఒక్క రికార్డు వెరిఫై చేసి 2014 నుండి ఇప్పటివరకు ఎవరెవరు ఎక్కడెక్కడ చెరువులను, ప్రభుత్వ భూములను, కబ్జా చేశారో వారి లిస్ట్ వెలికితీసి వారందర్ని కూడా సొసైటీలో హ్యుమిలియేట్ చేసే విధంగా శిక్షలు పడాలని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. ఆర్. నాగరాజు. కె:- ధన్యవాదాలు అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వం అధ్యక్షా, గరీబ్ వాళ్లకు, బడుగు బలహీన వర్గాలను కాపాడేదే మా ఇందిరమ్మ ప్రభుత్వం. మేము ఏ కోశాన కూడా ఎవరికి అన్యాయం జరుగకుండా మా గౌరవ ముఖ్యమంత్రిగారు వారిని కాపాడే దిశగా మరియు ప్రకృతిని కాపాడే దిశగా పోతున్నరు కనుక హైడ్రాను తప్పనిసరిగా స్వాగతిస్తున్నాం. మరో ఢిల్లీలాగా ఐఏఎస్, ఐపిఎస్ చదువుకునే పిల్లల్లాగా ఒక వాయనాడులా, హైదరాబాద్ అంటే మన తెలంగాణకు తలమానికం కాబట్టి దాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపైన ఉంది, ప్రజలను కాపాడే దిశగా ఈ హైడ్రా వస్తుంది. మా వరంగల్ జిల్లాలోని నా వర్ధన్నపేట నియోజకవర్గంలో సుమారుగా 30

నుండి 35 చెరువులను గత పాలకులు దిగమింగేశారు కాబట్టి అక్కడ ప్రజలు కూడా హైడ్రా రావాలని కోరుకుంటున్నారు. గౌరవ సభాధ్యక్షుని ద్వారా ముఖ్యమంత్రిగారిని, మరియు మంత్రిగారిని కోరేదేమంటే మాకు కూడా త్వరలో హైడ్రాను నియమనిబంధనలతో వరంగల్‌కు కూడా ఇస్తే సంతోషిస్తామని తెలియజేస్తున్నాను.

10.40 రా. **మిస్టర్ స్పీకర్**:- ఆది శ్రీనివాస్ గారూ...

శ్రీ ఆది శ్రీనివాస్:- అధ్యక్షా, ఈరోజు పంచాయతీ రాజ్ చట్టము, తెలంగాణ పురపాలికలకు సంబంధించి నటువంటి చట్టసవరణలు, మహానగరపాలికలకు సంబంధించినటువంటి చట్ట సవరణల్లో చక్కటి డిబేట్ జరిగినటువంటి సందర్భంలో పాల్గొని, చట్ట సవరణ అమలు జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ గానీ, బీజేపీ గానీ వాకువుట్ చేసిపోవడమంటే..., చెరువులు కబ్జాలు కావాలని కోరుకుంటున్నారా? మీరు చేసింది బయట పడుతుందనుకుంటున్నారా? చెరువులు, నాలాలు, బఫర్‌జోన్‌లు అన్నీ కూడా ఇంకా ఆక్రమణలకు గురికావాలని కోరుకుంటున్నారా? అసలు, ఈ సమాజానికి ఏ సంకేతమిస్తున్నారని ఈ సభ ద్వారా వారిని ప్రజలు కూడా అడగవలసినటువంటి సందర్భంలో..., ఈరోజు వర్షాకాలం వస్తుందనంటే మహానగరం మునిగిపోతుందనేటువంటి పరిస్థితి నుంచి కబ్జాకు గురైనటువంటి నాలాలు, చెరువులను తిరిగి తేవాలనే ఉద్దేశంతో ఒక హైడ్రాని తీసుకునివస్తే, జీహెచ్ఎంసీకి అధికారాలు కుదిస్తున్నారని చెప్పి అంటారు. కానీ, ఇది జీహెచ్ఎంసీకి అదనంగా అధికారాలు కల్పించేటువంటి కార్యక్రమం.

ఒక పోలీస్ స్టేషన్ ఉంటే, ఒక ఎస్పీ కార్యాలయముంటే, ట్రాన్స్‌కో కు ఒక పోలీస్ అధికారిని పెట్టుకుంటున్నాం. దొంగతనాలు చేసేటువంటి వారిని నియంత్రించడం కోసం ఒక సిసిఎస్ పోలీస్ స్టేషన్ ఉంటుంది. మహిళా పోలీస్ స్టేషన్స్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్స్.... ఆ విధంగా ఏ విధంగానైతే మనం భద్రత అంశంలో వివిధ రకాలుగా ఆలోచన చేసి మనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామో, అందులో భాగంగా మహానగరం అనే అంశంలో జీహెచ్ఎంసీకి తోడుగా హైడ్రాను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తీసుకొచ్చి దానిని చట్టసవరణతో ముందుకు తీసుకుని వస్తే, వాళ్ళు దీన్ని వ్యతిరేకిస్తూ తప్పుపడుతున్నాను.

ఈరోజు పేదలకు ఏ ఇబ్బందీ కూడా కలుగకుండా కార్యక్రమం చేయడం జరుగుతుందని ప్రభుత్వం ఒక వైపునుండి చెప్తున్నప్పటికీ కూడా, పరిపాలనా సౌలభ్యంలో భాగంగా అనేక మునిసిపాలిటీలను ఏర్పాటు చేస్తే కూడా తట్టుకోలేక ప్రతిపక్షాలకు సంబంధించినటువంటి వాళ్ళు గింజుకునేవిధంగా మాట్లాడడం సరికాదు. నేను ఈ సందర్భంగా ఒక విషయాన్ని గుర్తు చేయదలచుకున్నాను.

సిరిసిల్ల మునిసిపల్ పరిధిలోని ఏడు గ్రామాలు, మేము మునిసిపాలిటీలో చేరమని అప్పటికి 7 గ్రామాలు అంటున్నప్పటికీ, అప్పటి మునిసిపల్ శాఖామాత్యులు సిరిసిల్లలో ఆ 7 గ్రామాలను కలుపుకున్నారు. ఇప్పుడు ఆ ఏడు గ్రామాలు మళ్ళీ గ్రామపంచాయతీలుగా విడిపోతామంటున్నారు. అంటే, వాళ్ళ హయాములో ఆ విధంగా... నా నియోజకవర్గం వేములవాడలోని అయ్యోరుపల్లి గ్రామ పంచాయతీని కూడా బలవంతంగా కలుపుకున్నారు. మాకు అవసరం లేదు, మేము విడిపోతామని వాళ్ళంటున్నారు. వాళ్ళు ఆనాడు బలవంతంగా కలుపుకున్నటువంటి సందర్భం. కానీ, ఈనాడు కలెక్టర్ల ద్వారా వచ్చినటువంటి నివేదికల ఆధారంగా ఇలాంటి చట్టసవరణలు చేసే సందర్భంలో వాళ్ళు వాకువుట్ చేసి వెళ్ళిపోవడాన్ని మేము తప్పు పడుతున్నాం. ఈరోజున ఈ చట్ట సవరణలు ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగపడతాయని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- మంత్రి గారూ...

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, వివరంగా సమాధానం చెప్పినప్పటికీ, ఈరోజు బీఆర్ఎస్‌కు సంబంధించినటువంటి గౌరవ శాసనసభ్యులు వివేకానంద్ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకుల పేరిట బస్తీలు ఏర్పాటు చేశారన్నారు. దానికి నిదర్శమేంటి అధ్యక్షా? పేదవారి గురించి ఆ నాయకత్వం, ఆ సందర్భంలో నిలబడ్డదని ఒక ప్రధానమైన నిదర్శనం.

అంజయ్యగారి నగర్ గానీ, పీజేఆర్ నగర్ గానీ... మీకూ తెలుసు, ఈ నగరంలో ఉంటున్నటువంటి ప్రతి ఒక్కరికీ తెలుసు. పేదవారికి సంబంధించి వారికి గూడు కల్పించాలనే ఉద్దేశంతో ఆ నాడు ఏ ప్రభుత్వాలున్నా, కొట్లాడి, బస్తీలు ఏర్పాటు చేసి వారికి గూడు కల్పించారు. దాన్నికూడా తప్పుపడితే ఎట్లా అధ్యక్షా? ఈరోజు ఆ బస్తీల్లో ఉంటున్నవారు నిజంగానే బఫర్‌జోన్‌లో ఉన్నారా? రివర్‌బెడ్ జోన్‌లో ఉన్నారా? చూసి, ఆ సందర్భం వచ్చినప్పుడు వారికి నష్టపరిహారం ఇస్తూ, ఈరోజు 309 మందికి, మూసీ పరీవాహక ప్రాంతంలో అందరికీ డబుల్ బెడ్రూమ్‌లు ఇచ్చి, 25 వేల రూపాయలు వారికిస్తూ, వారి లైవ్లీహుడ్ గురించి రెండు లక్షల రూపాయల వరకు..., దాంట్లో లక్షానలభైవేల రూపాయల వరకు గ్రాంట్‌గా ఇస్తూ, ఇంకో అరవై వేల రూపాయలు జీరో వడ్డీతో ఇస్తోన్న తరుణంలో, మా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంబంధించి, అక్కడ ఉంటున్న వారి పేరుమీద ఉంటున్న పేదవారి గురించి ఏ దూరానికైనా వెళ్ళి, మాకు ఎన్ని ఇబ్బందులొచ్చినా వారికి న్యాయం చేసే కార్యక్రమం చేస్తాం. వారి గురించి వాళ్ళు చెప్పనక్కర లేదు.

ఈరోజు మెమో గురించి చెప్పారు. ఈరోజు మేము చెప్తున్నాం. మా ప్రభుత్వం పక్షాన గానీ, మునిసిపల్ డిపార్ట్‌మెంట్ పక్షాన గానీ మేము మెమో ఇవ్వలేదు. మాకున్న సమాచారం మేరకు...., అయినా గానీ సభ్యులు చెప్తున్నారు కనుక, పవిత్రమైన ఈ అసెంబ్లీలో చెప్తున్నారు కనుక, ఏదైనా సమాచారం వారి వద్దనుంటే, లేదా ఆ జీఓ కాపీని మాకిస్తే, ఏ సందర్భంలో అది వచ్చిందనేది తప్పకుండా ఎగ్జామిన్ చేస్తాం, ఎంక్వైరీ చేస్తాం.

అధ్యక్షా, ఈరోజు మేమొకటి చెప్తున్నాం. ఎందుకంటే, ప్రజలకు కూడా తెలియాలి. ఆరోజు మా నాయకుడు రాహుల్‌గాంధీ గారు బడుగు, బలహీనవర్గాలకు సంబంధించి, జనాభా ప్రాతిపదికన నిధులు, వనరులు వారికే ఉండాలనే యోచనతో కులగణన కార్యక్రమం చేపడతామని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ కార్యక్రమంలో భాగంగానే, మీరూ, మేమూ, ఇక్కడున్న వారందరూ కూడా ఈ కులగణన కార్యక్రమం జరుగుతూ ఉన్న సందర్భంలో, ఆ నివేదిక వచ్చిన తరువాత ఈరోజు రాజ్యాంగబద్ధంగా వీలున్నంత వరకు వారికి న్యాయం చేసే కార్యక్రమం, చేసే ప్రయత్నం కూడా జరుగుతోంది. వట్టిగనే గాలిమాటలు మాట్లాడి, ఇక్కడున్న వారు 42 శాతం ఇస్తామన్నారు..., రేపొద్దున్న నివేదిక వచ్చిన తరువాత రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకెళ్ళాలని ఒక ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ఈరోజు మేము రాజ్యాంగ సవరణ చేస్తాము, మా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత, 50 శాతం పైన కూడా ఎక్కడ అవసరముంటే అక్కడ ఇస్తామని మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడిన తరువాత రాజ్యాంగ సవరణ చేస్తామని మొన్న రాహుల్‌గాంధీ గారు వచ్చి చెప్పిపోయారు. రాజ్యాంగానికి సంబంధించిన స్ఫూర్తితో, రాజ్యాంగం ఇచ్చిన వెసులుబాటు ఎంతుందో, దాని క్రమంగా బడుగు, బలహీన వర్గాలకీ సంబంధించిన రిజర్వేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

దానిలో స్పష్టంగా పోతుంటే...., కాంగ్రెస్ పార్టీకి సంబంధించి పేదవారికీ, బడుగు, బలహీన వర్గాల వారికి న్యాయ జరగాలనే ఉద్దేశంతో ముందుకు పోతున్నప్పుడు, ఈరోజు ఆనరబుల్ సుప్రీమ్ కోర్టు ఏమి చెప్పింది? మీ ద్వారా బయటున్న సభ్యులకు కూడా తెలియజేయాలి.... ట్రిపుల్ టెస్ట్..., ఈరోజు బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి సంబంధించి లోకల్‌బాడీ ఎలక్షన్స్‌లో రిజర్వేషన్లు కల్పించబడాలంటే, ట్రిపుల్ టెస్ట్ జరగాలి, అది ప్రీరిక్విజిట్ అన్నారు. ఆ ట్రిపుల్ టెస్ట్‌కి సంబంధించిన అంశాల విషయంలో ఎక్కడా కూడా మనం పొరపాటు చేయొద్దు. ఎందుకంటే, మా ఉద్దేశం, మా లక్ష్యం... బలహీనవర్గాలకు న్యాయపరంగా వారికి పెద్ద ఎత్తున రిజర్వేషన్లు కల్పించాలనే ఒక ప్రయత్నభాగంలో, సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశానుసారం ముందుకుపోవాలనే ఆలోచనతోనే చేస్తున్నాం అధ్యక్షా. సుప్రీం కోర్టు నుంచి వచ్చిన దాన్ని కూడా ప్రక్కన పెట్టమంటారు. అందుకోసమే, ఈరోజు డెడికేటెడ్ కమిషన్‌ను వేసి, మా సంకల్పం, మా చిత్తశుద్ధి.., రెండు నెలలో మూడు నెలలో ఆలస్యమై ఎలక్షన్లకు పోతుంటే, నిజంగానే డెడికేటెడ్ కమిషన్‌ను వేసి, సుప్రీమ్ కోర్టుకు సంబంధించిన ఆ నిబంధనల్లో ఎంత వరకు వీలుంటే అంత వరకు, ఇంకా ఎక్కువ స్థాయిలో రిజర్వేషన్లు కల్పించే...., ఆ యొక్క కోర్టు ద్వారా

నిర్ణయం జరిగితే, మేము ఇయ్యాలనే ఒక సంకల్పంతో ముందుకుపోతున్నాం. ఆ విషయాన్ని మేము ప్రత్యేకంగా స్పష్టంగా వారికి తెలియజేస్తున్నాం.

అదేవిధంగా, మహేశ్వర్ రెడ్డి గారడిగారు, ఆఫీసర్లపైన చర్య తీసుకోవాలి, దానిగురించి ఎక్కడా మాట చెప్పలేదన్నారు. అధ్యక్షా, ఎక్కడైనా స్పెసిఫిక్‌గా మా మునిసిపల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఎవరైనా రిప్రజెంట్ చేసినా, ఆ బిల్డింగుకు సంబంధించిన ఎవరికైతే అనుమతులుండి, పూర్తిస్థాయిలో బఫర్ జోన్‌లో లేకున్నా, గవర్నమెంట్ భూములో ఉన్నప్పటికీ, ఇంకేదైనా వారికి సంబంధించిన పర్మిషన్స్ ఉంటే వారిని తెలియజేయమనండి. మేము వాటిపైన ఎంక్వైరీ చేస్తాం. ఆ అధికారులపైన యాక్షన్ కూడా తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

మహేశ్వర్ రెడ్డి గారు ఇంకా రాజకీయపరమైన అంశాలు మాట్లాడారు. నేను వాటిజోలికి పోదలచుకోలేదు. ఎందుకంటే, ఇది ప్రధానమైనటువంటి బిల్లు. ఈ బిల్లుకి సంబంధించి ముందుకువెళ్ళే ప్రయత్నంలో ఉన్నాం. ఈరోజు మేము వారికి ఒక్కటే అప్పీల్ చేశాం. వారు వాకవుట్ ఎందుకు చేశారు అధ్యక్షా? ఈరోజు జంట నగరాలకు సంబంధించిన మన ప్రజానీకానికి త్రాగేందుకు పరిశుభ్రమైన నీరు అందించడానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఒక ప్రయత్నం, ఒక పాలసీ యాక్షన్ మొదలుపెట్టిన తరుణంలో పరిశుభ్రమైన గాలి, మన అన్నలు, తమ్ముళ్ళు చెల్లెళ్ళు ఈ భాగ్యనగరంలో ఉంటున్న వారందరూ కూడా పరిశుభ్రమైన గాలి పీల్చాలని ఒక ఆలోచన చేస్తోంటే, ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని చెరువులు కాపాడాలని ఒక ప్రయత్న భాగంలో ముందుకెళ్తుంటే, మాకొద్దు..., ఇంతకు ముందు మా ఆది శ్రీనివాస్ చెప్పినట్టు..., మేము కబ్జాలు చేస్తాం, మేము ఇదేవిధంగా ఉంటాం, జనాన్ని మంచినీరు త్రాగనివ్వం, పరిశుభ్రమైన గాలి పీల్చనివ్వమనే ఆలోచనతో వారు వాకవుట్ చేసిన తీరు సరికాదు అధ్యక్షా. ఈరోజు రాజకీయాలకు అతీతంగా, రేపు రాబోయే కాలానికి సంబంధించిన ఫ్యూచర్ జనరేషన్‌కు, బాధ్యతలో భాగంగా ఈరోజు సద్వినియోగం చేసుకోమని మనకు ఒక అవకాశం ఇచ్చిన తరుణంలో ముఖ్యమంత్రి గారి ఆలోచన అవకాశమిచ్చింది. ప్రజలకు మేలు చేయాలి, ప్రజలకు మంచి జరగాలి అనే వారి ఆలోచనా రీతిని కూడా గమనించకుండా ఈవిధంగా వాక్ అవుట్ చేయడం... బీఆర్ఎస్ వాళ్ళు వాకవుట్ చేశారు, వారి స్నేహ పార్టీ అయిన వారి మిత్రపక్షమైనా బీజేపీ కూడా వాకవుట్ చేసింది.

10.50 రా. సో, ఇద్దరూ ఈ విధంగా వాకవుట్ చేయడం చాలా బాధాకరం, దురదృష్టకరం. ఈరోజు మంచి ఆలోచనలు, మంచి సూచనలిచ్చిన పెద్దలు, గౌరవ సభ్యులు సాంబశివరావు గారికి గానీ, ఎంఐఎం సోదరులకు గానీ హృదయపూర్వకంగా..., ఈ డిబేట్‌లో పాల్గొన్న మా గౌరవ శాసనసభ్యులకు అందరికీ మంచి సూచనలు ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మరి, అందరి ఆమోదంతో ఈ బిల్లుని పాస్ చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

MR.SPEAKER:- The discussion on the Bill is completed. The question is:

"That the Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2024" be taken into consideration.

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is considered.

VOTING ON CLAUSES:

CLAUSE 2

I shall now put the Clauses to vote. There is one Non-Official amendment to Clause 2 given notice by Dr. Palvai Harish Babu.

In Clause 2:

DR.PALVAI HARISH BABU:- Speaker Sir, I beg to move:

"**Substitute** for the words "it shall be competent for the Government to empower any officer or agency or authority to exercise any of

the powers" with "it shall be competent for the Government to empower specified officer/ agency/ authority to exercise any of the powers" is before the House.

MR.SPEAKER:- Non Official Amendment moved. The question is:

"**Substitute** for the words "it shall be competent for the Government to empower any officer or agency or authority to exercise any of the powers" with "it shall be competent for the Government to empower specified officer/ agency/ authority to exercise any of the powers" is before the House.

Those who are for the Non-Official Amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it.

The Motion is negatived and the Non-Official Amendment is lost.

The question is:

"That Clause 2 do stand part of the Bill".

Those who are for Clause 2, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is adopted and Clause 2 was added to the Bill.

CLAUSE 3 CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:- There are no amendments to Clauses 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

"That Clause 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

I shall now request the Minister for Legislative Affairs to move the Motion for passing the Bill.

SRI D.SRIDHAR BABU:- (HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2024" be passed"

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2024" be passed.

Those who are for the Motion, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is passed.

MR.SPEAKER:- I shall now request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to introduce the Telangana Municipalities (Amendment) Bill, 2024.

SRI D.SRIDHAR BABU (HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to introduce:

"That leave be granted to introduce the Telangana Municipalities (Amendment) Bill, 2024".

MR.SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Municipalities (Amendment) Bill, 2024".

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is introduced.

I shall now request the Minister for Legislative Affairs to move the Motion for taking into consideration of the Telangana Municipalities (Amendment) Bill, 2024.

SRI D.SRIDHAR BABU (HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Municipalities (Amendment) Bill, 2024 be taken into consideration".

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Municipalities (Amendment) Bill, 2024 be taken into consideration.

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is considered.

CLAUSES 2 AND 3

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3 and they are before the House. The question is:

Those who are for Clauses 2 and 3, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

"That Motion is adopted and Clauses 2 and 3 were added to the Bill."

CLAUSE 4

There is one Non-Official Amendment No.1 to Clause 4 given notice by Sri Kalvakuntla Taraka Rama Rao and others.

SRI KALVAKUNTLA TARAKA RAMA RAO:- Speaker Sir, I beg to move:

In sub-clause (ii) of Clause 4:

Substitute for the words "reservations shall be made as per the recommendations of such Commission," with "reservations shall be made without the recommendations of such Commission.".

MR.SPEAKER:- Non Official Amendment moved. The question is :

In sub-clause (ii) of Clause 4:

Substitute for the words "reservations shall be made as per the recommendations of such Commission," with "reservations shall be made without the recommendations of such Commission.".

Those who are for the Non-official amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it.

The Motion is negatived and the Non-Official Amendment is lost.

The question is:

"That Clause 4 do stand part of the Bill."

Those who are for Clause 4, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is adopted and Clause 4 was added to the Bill.

CLAUSE 5

There is one Non-Official amendment No.2 to Clause 5 given notice by Sri Kalvakuntla Taraka Rama Rao and others.

SRI KALVAKUNTLA TARAKA RAMA RAO:- Speaker Sir, I beg to move

In sub-clause (ii) of Clause 5:

Substitute for the words "reservations shall be made as per the recommendations of such Commission," with "42% reservations shall be made to BCs without the recommendations of such Commission," is before the House.

MR.SPEAKER:- The question is:

In sub-clause (ii) of Clause 5:

Substitute for the words "reservations shall be made as per the recommendations of such Commission," with "42% reservations shall be made to BCs without the recommendations of such Commission," is before the House.

Those who are for the Non-official amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it.

The Motion is negatived and the Non-Official Amendment is lost.

The question is:

"That Clause 5 do stand part of the Bill".

Those who are for Clause 5, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is adopted and Clause 5 was added to the Bill.

CLAUSES 6 to 8, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

There are no amendments to Clauses 6 to 8, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 6 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

"That Clauses 6 to 8, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

I shall now request the Minister for Legislative Affairs to move the Motion for passing the Bill.

SRI D.SRIDHAR BABU (HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Municipalities (Amendment) Bill, 2024 be passed."

MR.SPEAKER:- The question is:

"That the Telangana Municipalities (Amendment) Bill, 2024 be passed."

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is passed.

I shall now request the Minister for Panchayat Raj to move the Motion for leave to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2024.

SMT. ANASUYA SEETHAKKA DANSARI (HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE):- Hon'ble Speaker Sir, I beg to introduce:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2024.

MR.SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2024.

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is introduced.

I shall now request the Minister for Panchayat Raj to move the Motion for taking into consideration of the Telangana Panchayat Raj (Amendment) Bill, 2024.

SMT. ANASUYA SEETHAKKA DANSARI (HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2024 be taken into consideration".

MR.SPEAKER:- Motion moved. Now, I request the Minister for Panchayat Raj to explain the aims and objects and salient features of the Bill.

Now Discussion on consideration of the Bill

శ్రీమతి డి. అనసూయ (గౌరవ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖామాత్యులు):- ఈ గ్రామ పంచాయతీ చట్టంలో కొన్ని ముఖ్య సవరణలు తీసుకురావడం జరిగింది సార్. హైదరాబాదు చుట్టు ప్రక్కలున్నటువంటి ORR పరిధిలో ఉన్న 51 గ్రామ పంచాయతీలు పట్టణ ప్రాంతాలకు దగ్గరగా ఉండి, పట్టణ లక్షణాలను కలిగి ఉండడంతోటి వాటిని సమీప మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడం జరుగుతుంది. రాష్ట్రంలో మిగతా ప్రాంతాల్లో పట్టణ ప్రాంత లక్షణాలు కలిగి ఉన్నటువంటి 80 గ్రామ పంచాయతీలను మిన్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లుగా మార్చడం జరుగుతుంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలను జరపడానికి డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగినది. దీనికి సంబంధించిన సవరణను ఈ పంచాయతీ రాజ్ చట్టంలో చేయడం జరిగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు పంచాయతీ ట్రిబునల్ సలహా మేరకు సవరణలను పంచాయతీ చట్టంలో చేయడం జరుగుతుంది. పంచాయతీ చట్టంలో షెడ్యూల్ 8లోని 147 పంచాయతీలకు సంబంధించిన తప్పులను సవరించుటకు గానూ కొన్ని సవరణలను ప్రతిపాదించడమైనది.

అదే విధంగా, ఇంతకుముందు శ్రీధర్‌బాబు గారు ఎందుకు హైదరాబాదు చుట్టు ప్రక్కలున్నటువంటి గ్రామాలను మున్సిపాలిటీలోకి, లేదా కార్పొరేషన్‌లోకి చేర్చడం జరిగిందో చాలా వివరంగా చెప్పడం జరిగింది. కొంత మంది సభ్యులు కొన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన డౌట్స్ లేవనెత్తడం జరిగింది. గ్రామ సభలు లేకుండా గ్రామాలలో విలీనం చేయొద్దని, లేదా గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయొద్దని 2018 – పంచాయతీ రాజ్ యాక్ట్ ప్రకారం, సెక్షన్ 3 ప్రకారం ఖచ్చితంగా ప్రభుత్వానికి అధికారం ఉంది కాబట్టి వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీలోకి, కార్పొరేషన్‌లోకి గ్రామాలను కలపడం జరుగుతుందని తెలియజేయడం జరుగుతుంది.

MR.SPEAKER:- The question is:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2024" be taken into consideration.

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The motion is carried and the Bill is considered.

CLAUSES 2 AND 3

There are no amendments to Clauses 2 and 3 and they are before the House. The question is:

"Those who are for Clauses 2 and 3, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is adopted and the Clauses 2 and 3 were added to the Bill.

CLAUSE 4

There is one Non-Official amendment No.1 to Clause 4 given notice by Kalvakuntla Taraka Rama Rao The question is:

SRI KALVAKUNTLA TARAKA RAMA RAO:- Speaker Sir, I beg to move:

In sub-clause (b) of Clause 4:

Substitute for the words "reservations shall be made as per the recommendations of such Commission," with "42% reservations shall be made to BCs without the recommendations of such Commission,"

MR.SPEAKER:- Motion moved. The question is:

In sub-clause (b) of Clause 4:

Substitute for the words "reservations shall be made as per the recommendations of such Commission," with "42% reservations shall be made to BCs without the recommendations of such Commission."

Those who are for the Non-official amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it.

The Motion is negatived and the Non-Official Amendment is lost.

The question is:

Those who are for Clause 4, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

Clause 4 do stand part of the Bill.

The Motion is adopted and Clause 4 was added to the Bill.

CLAUSES 5 TO 10

There are no amendments to Clauses 5 to 10 and they are before the House. The question is:

Those who are for Clauses 5 to 10, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is adopted and Clauses 5 to 10 were added to the Bill.

CLAUSE 11

There is one Non-Official amendment No.2 to Clause 11 given notice by Sri Kalvakuntla Taraka Rama Rao and others"

SRI KALVAKUNTLA TARAKA RAMA RAO:- Speaker Sir, I beg to move:

In sub-clause (b) of Clause 11:

Substitute for the words "reservations shall be made as per the recommendations of such

Commission," with "42% reservations shall be made to BCs without the recommendations of such Commission.".

MR.SPEAKER:- Motion moved. The question is:

In sub-clause (b) of Clause 11:

Substitute for the words "reservations shall be made as per the recommendations of such Commission," with "42% reservations shall be made to BCs without the recommendations of such Commission.".

Those who are for the Non-official amendment, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it.

The Motion is negatived and the Non-Official Amendment is lost.

The question is:

Those who are for Clause 11, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is adopted and Clause 11 was added to the Bill.

CLAUSE 12

There is one Non-Official amendment No.3 to Clause 12 given notice by Sri Kalvakuntla Taraka Rama Rao and others".

SRI KALVAKUNTLA TARAKA RAMA RAO:- Speaker Sir, I beg to move:

In sub-clause (b) of Clause 12:

Substitute for the words "reservations shall be made as per the recommendations of such Commission," with "42% reservations shall be made to BCs without the recommendations of such Commission."

MR.SPEAKER:- Motion moved. The question is:

In sub-clause (b) of Clause 12:

Substitute for the words "reservations shall be made as per the recommendations of such Commission," with "42% reservations shall be made to BCs without the recommendations of such Commission."

Those who are for the Non-official amendment, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it.

The Motion is negatived and the Non-Official Amendment is lost.

The question is:

Those who are for Clause 12, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is adopted and Clause 12 was added to the Bill.

CLAUSES 13 to 18, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

There are no amendments to Clauses 13 to 18, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 13 to 18, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

"That Clauses 13 to 18, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

I shall now request the Minister for Panchayat Raj to move the motion for passing the bill.

SMT. ANASUYA SEETHAKKA DANSARI (HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2024" be passed".

MR.SPEAKER:- Motion moved. The question is :

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2024 be passed".

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is passed.

వాయిదా ప్రతిపాదనలు

1. శ్రీ కె. తారక రామారావు గారు మరియు ఇతరులు... రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం బోనస్ అందించాలని, మరియు ఋుణ మాఫీ చేయాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి మరియు పాయల్ శంకర్ గార్లు.... జి.ఓ.నెం.317 మూలంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. శ్రీ కూనంనేని సాంబశివరావుగారు... విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో చెల్లించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

The House is adjourned to meet again on Friday, the 20th December, 2024 at 10.00 A.M.

(The House then adjourned at 11.11 P.M. to meet again at 10.00 A.M. on 20th December, 2024.)

*****

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana Legislative Assembly and Printed
at Assembly Press, Public Gardens, Hyderabad."